# గణక శాస్త్రం

## ఖండికలు – III-IV

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
CM0341

డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాదు

1993

CM-0341
31-3-97

## కోర్సు టీమ్

**సంపాదకుడు**
ఆచార్య వి. విశ్వనాథం

**రచయితలు**
ఆచార్య డి. ఓబుల్ రెడ్డి
డా॥ యం. సత్యనారాయణ
డా॥ పి.వి.వి.యస్. సూర్యనారాయణ
డా॥ పి. మల్లికార్జున రావు
డా॥ ఆర్.పి. త్రివేది
డా॥ వి.బి. శాస్త్రి
డా॥ పి.దివాకర్ రావు

**సహసంపాదకులు**
ఆచార్య వి.నాగరాజ నాయుడు
డా॥ ఇ. చంద్రయ్య

**ముఖ చిత్రకారుడు**
చంద్ర

డా॥ బి. ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు
ప్రథమ ముద్రణ 1985
పరిష్కృత ముద్రణ 1990

1985 డా॥ బి. ఆర్. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం, అన్ని హక్కులు విశ్వ విద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగాన్నయినా ఉపయోగించుకోదలచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠ్యభాగాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం, పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో వున్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్, (అకాడమిక్) డా॥ బి. ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
సార్వత్రిక విశ్వ విద్యాలయం, హైదరాబాదు. (ఆం. ప్ర).

Printed at: Siddeshwar Printers, Market Street, Secunderabad

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No. CM-0341
Date 31-3-97
Call No 657

# పీఠిక

ఈ పుస్తకం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం బి.కాం రెండో సంవత్సరం 'గణక శాస్త్రం' కోర్సు పాఠ్య ప్రణాళిక ననుసరించి రాయబడింది. మూడు సంవత్సరాల బి.కాం. డిగ్రీ కోర్సునందు గణక శాస్త్రంలో విద్యార్థి చదువుకొనే మౌలికాంశాలను ఇందులో పొందుపరచడమైంది. ఈ కోర్సు పాఠ్య ప్రణాళికను సౌకర్యం కోసం కొన్ని బ్లాకులుగా మరల ఒక్కొక్క బ్లాకును కొన్ని భాగాలుగా విభజించడం జరిగింది. విద్యార్థులు చదువుకొని తేలికగా అర్థం చేసుకోడానికి వీలుగా ఉండేటట్లు, ఒక నిర్దిష్ట నమూనా ప్రకారం, అనుభవజ్ఞులైన వ్యక్తులు ఈ పాఠ్య భాగాలను రాసారు. ప్రతి భాగం ఉద్దేశాలతో మొదలవుతుంది, దాని తరువాత ఆ భాగంలో ఉన్న ముఖ్యాంశాలు ఇవ్వబడ్డాయి. ప్రతి భాగం చివరలో విద్యార్థుల గ్రహణ శక్తిని పరీక్షించుటకు ప్రశ్నలు, అభ్యాసాలు ఇవ్వడమైంది. అంతేగాక, ఆ భాగం సారాంశం, విద్యార్థికి అంతగా పరిచయం లేని సాంకేతిక పద జాలాన్ని కూడా ఇవ్వడమైంది.

గణక శాస్త్రం సంపదను కొలిచే శాస్త్రం. ఇది వ్యాపార వ్యవహారాలను గుర్తించడం, కొలవడం, వర్గీకరించడం, రాయడం, సంగ్రహించడం, వ్యాఖ్యానించడం, ఫలితాలను నివేదించడం మొదలైన విషయాలతో వ్యవహరిస్తుంది. ఈ కోర్సులో వ్యాఖ్యానించడం, నివేదించే విషయాలు మినహా మిగతా గణక ప్రక్రియ యావత్తూ చర్చించడమైంది. ఈ కోర్సును ప్రవేశ పెట్టడంలోని ముఖ్య ఉద్దేశం విద్యార్థి విశ్వ విద్యాలయం నుంచి డిగ్రీ తీసుకొన్న తరువాత అతను వ్యాపార వ్యవహారాలను రాయ గలిగి మామూలుగా గణకుడు నిర్వర్తించే విధులను నిర్వర్తించ గలిగే నైపుణ్యాన్ని సంతరించు కొనేటట్లు చేయడం. ఇందులో చెప్పిన విషయాలను బాగా అర్థం చేసుకొన్నట్లయితే విద్యార్థి గణక ప్రక్రియతో క్షుణ్ణంగా ఉన్న గణక సూత్రాలను బాగా ఆకళింపు చేసుకోగలడు. అవసరమైతే సందర్భాను సారంగా వాటిని అన్వయించుకోనూ వచ్చు.

గణక శాస్త్రం లోని భావనలు, సూత్రాలు, ప్రక్రియను విద్యార్థి అవగాహన చేసుకోడానికి ఈ పుస్తకం/కోర్సు సహాయ పడగలదని విశ్వ విద్యాలయం ఆశిస్తుంది.

• • •

BRAOU

# విషయ సూచిక


| | | పేజీ నం. |
|---|---|---|
| **ఖండం - III మూగింపు లెక్కలు** | | |
| భాగం - 12 : | పెట్టుబడి, రాబడి | 1 |
| భాగం - 13 : | వర్తకపుఖాతా, ఉత్పత్తి ఖాతా | 7 |
| భాగం - 14 : | లాభ నష్టాల ఖాతా | 24 |
| భాగం - 15 : | ఆస్తి అప్పుల పట్టీ | 33 |
| భాగం - 16 : | సర్దుబాట్లు - I | 44 |
| భాగం - 17 : | సర్దుబాట్లు - II | 68 |
| భాగం - 18 : | సమగ్ర అభ్యాసాలు | 81 |
| భాగం - 19 : | దోషాలు, వాటిసవరణ | 104 |
| భాగం - 20 : | అనామతు ఖాతా - లాభంపై సవరణ ప్రభావం | 119 |
| **ఖండం - IV** | **ఇతర అకౌంటింగ్ అంశాలు** | |
| భాగం - 21 : | ఏర్పాట్లు, రిజర్వులు | 134 |
| భాగం - 22 : | సింకింగ్ ఫండ్ లు | 164 |
| భాగం - 23 : | తరుగుదల | 174 |
| భాగం - 24 : | తరుగుదల ఏర్పాటుకు పద్ధతులు | 182 |
| భాగం - 25 : | కన్ సైన్ మెంటు ఖాతాలు - I | 220 |
| భాగం - 26 : | కన్ సైన్ మెంటు ఖాతాలు - II | 254 |
| భాగం - 27 : | ఉమ్మడి వ్యాపార ఖాతాలు | 273 |


BRAOU

# ఖండం – III ముగింపు లెక్కలు

## భాగం – 12 : పెట్టుబడి, రాబడి

విషయసూచిక

12.0 ఉద్దేశాలు
12.1 పరిచయం
12.2 పెట్టుబడి, రాబడి
12.3 పెట్టుబడి ఖర్చు
12.4 రాబడి ఖర్చు
12.5 ఖర్చు, చెల్లింపు
12.6 విలంబిత రాబడి ఖర్చులు
12.7 పెట్టుబడి వసూళ్ళు
12.8 రాబడి వసూళ్ళు
12.9 సారాంశం
12.10 అభ్యాస ప్రశ్నలకు జవాబులు
12.11 మాదిరి పరీక్ష ప్రశ్నలు
12.12 పదకోశం.

## 12.0 ఉద్దేశాలు

ఈ భాగం ఉద్దేశాలు :

i) పెట్టుబడి, రాబడి అంశాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించడం

ii) లాభాన్ని నిర్ధారించడంలోనూ, ముగింపు లెక్కలు తయారు చేయడంలోను, వీటి ప్రాముఖ్యాన్ని గురించి తెలియచేయడం.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- పెట్టుబడి, రాబడి అంటే ఏమిటో వివరిస్తారు.
- పెట్టుబడి ఖర్చు, రాబడి ఖర్చుల మధ్య భేదాన్ని గుర్తిస్తారు.
- ఖర్చు, చెల్లింపుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.
- విలంబిత రాబడి ఖర్చు అంటే ఏమిటో వివరిస్తారు.
- పెట్టుబడి వసూళ్ళు, రాబడి వసూళ్ళ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.

BRAOU

## 12.1 పరిచయం

గత పాఠ్య భాగంలో అకౌంటు పుస్తకాల అంకగణితపు కచ్చితత్వాన్ని నిర్ధారించడానికి అంకణాను తయారుచేస్తారని, తెలుసుకొన్నాం. దీని తరవాత తెలుసుకోవలసింది ఏమంటే, వ్యాపార కార్యకలాపాల ఫలితం (లాభం లేదా నష్టం), వ్యాపారానికి సంబంధించిన ఆర్థిక స్థితి. అంకణా కేవలం ఆవర్జా ఖాతాల నిల్వల జాబితా, కాబట్టి లాభనష్టాలను, వ్యాపార స్థితిని తెలుసుకోడానికి ఈ సమాచారాన్ని మరికొంత విచారించవలసిన అవసరం ఉన్నది. దీనికోసం లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ తయారు చేస్తారు. లాభనష్టాల ఖాతా (ఆదాయ నివేదిక అని కూడా అంటారు) లాభం లేదా నష్టం కనుక్కోడానికి, ఆస్తి అప్పుల పట్టీ (స్థితి నివేదిక అనికూడా అంటారు) వ్యాపారం ఆర్థిక స్థితిని తెలుసుకోడానికి తయారు చేస్తారు. లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీలను కలిపి ముగింపు లెక్కలంటారు. సామాన్యంగా, ప్రతి సంవత్సరాంతాన ముగింపు లెక్కలు తయారు చేస్తారు .

ముగింపు లెక్కల తయారీకి సంబంధించిన వివిధ అకౌంటింగ్ గణక సూత్రాలను, ఆనవాయితీలను ఇంతకు ముందే 1వ భాగంలో చర్చించాం. ఆ విషయాలను మరోసారి చదివిన తరవాత ముందుకు సాగమని మీకు సలహా ఇవ్వడమైంది.

## 12.2 పెట్టుబడి – రాబడి

వ్యవహారాల ప్రయోజనం అదే గణక (అకౌంటింగ్) సంవత్సరంలో ముగిసే టప్పుడు, వాటిని రాబడి స్వభావమైన వ్యవహారాలుగా వర్గీకరించడం జరుగుతుంది. రాబడి ఖర్చులను రాబడి వసూళ్లతో సరిపోల్చి చూసి వ్యాపారానికి చెందిన నికర ఫలితాన్ని నిర్ణయిస్తారు. వ్యవహారాల ప్రయోజనం, వ్యవహారం జరిగిన అకౌంటింగ్ సంవత్సరం తరవాత కూడా ఉన్నట్లయితే, వీటిని పెట్టుబడి స్వభావమున్న వ్యవహారాలుగా వర్గీకరిస్తాం. ఇట్లాంటి వ్యవహారాలు సంస్థ ఆర్థిక స్థితిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వ్యాపార కార్యకలాపాల వాస్తవిక ఫలితాలను తెలుసుకోడానికి పెట్టుబడి, రాబడి అంశాల అంతరాన్ని గుర్తించడం అవసరం.

BRAOU

అంకణాలో ఉన్న వివిధ అంశాలు, ముగింపు లెక్కలు తయారు చేయడానికి ప్రాతి పదికగా ఉంటాయి. రాబడి స్వభావమున్న అంశాల నన్నింటినీ (అంటే, రాబడి వసూళ్ళు, రాబడివ్యయం ) లాభ నష్టాల ఖాతాకు, పెట్టుబడి స్వభామున్న అంశాల నన్నింటినీ (పెట్టుబడి వసూళ్ళు, పెట్టుబడి ఖర్చులు ) ఆస్తి అప్పుల పట్టీకి మళ్ళించాలి. కాబట్టి వ్యాపారం ముగింపు లెక్కలను సరిగా తయారుచేయాలంటే పెట్టుబడి, రాబడి అంశాల వ్యత్యాసం అనుసరించక తప్పదు.

## 12.3 పెట్టుబడి ఖర్చు

ఒక ఖర్చు ప్రయోజనం అనేక అకౌంటింగ్ సంవత్సరాలకు విస్తరించి ఉంటే పెట్టుబడి ఖర్చు అవుతుంది. కింద ఇచ్చిన వివిధ రకాలైన ఖర్చులు ఈ కోవకు చెందినవే.

1. వ్యాపార నిర్వహణలో ఉపయోగించే స్థిరాస్తులను సంపాదించడానికయ్యే ఖర్చు. ఉదా॥ భూములు, భవనాలు, యంత్రాలు, పనిముట్లు, ఫర్నీచర్ మొ॥ వాటి ఖర్చు పెట్టుబడి ఖర్చు.

2. స్థిరాస్తి సేకరణ, అందుకోడం , స్థాపనలకు సంబంధించి చేసిన ఖర్చులు. ఉదా॥ భూమి కొన్నప్పుడయ్యే రిజిస్ట్రేషను, న్యాయానుసార ఖర్చులు, యంత్రాలపై రవాణా, వాటి స్థాపనకు చెల్లించే వేతనాలను పెట్టుబడి ఖర్చులుగా తీసుకోడం జరుగుతుంది.

3. స్థిరాస్తులను మెరుగు పరచడానికి లేదా విస్తరింప చేయడానికయ్యే ఖర్చులు, ఉత్పత్తిని పెంచి లేదా వ్యయాన్ని తగ్గించి వ్యాపార లాభార్జన శక్తి పెంపొందించడానికి అయిన ఖర్చులు పెట్టుబడి వ్యయాలు.
4. గనులు, టీ తోటలు (Plantation), వీటికి సంబంధించిన అభివృద్ధి ఖర్చులు (Development expenditure) పెట్టుబడి వ్యయాలు.

అవగాహన ప్రశ్న – 1
పెట్టుబడి ఖర్చుకు ఏవేని రెండు ఉదాహరణలిమ్ము ?

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

## 12.4 రాబడి ఖర్చు

ఒక ఖర్చు ద్వారా లభించే ప్రయోజనం అదే అకౌంటింగ్ సంవత్సరానికి మాత్రమే కలిగినప్పుడు, అట్లాంటి ఖర్చును రాబడి ఖర్చుగా పేర్కొంటాం.

1. ఒక వ్యాపార పరిపాలన, నిర్వహణలకు అయ్యే దైనందిన ఖర్చులు. ఉదా॥ జీతాలు, వేతనాలు, అద్దె, భీమా మొదలైనవి.
2. స్థిరాస్తులను సామర్థ్యంగా పనిచేసే స్థితిలో కొనసాగించడానికయ్యే ఖర్చులు. ఉదా॥ యంత్రాలు, భవనాల మరమ్మత్తులు, భర్తీలు (Repairs and renewals) ఇట్లాంటి వ్యయం ప్రస్తుత ఆర్జన శక్తిని కొనసాగించడానికుపయోగిస్తుంది కాని పెంచదు.
3. విక్రయం కోసం కొన్న సరుకు, ఉత్పత్తి ప్రక్రియలో వాడే ముడిసరుకు ఆ సంవత్సరంలో వాస్తవంగా అమ్మకమయిన లేదా వాడుక చేసిన మేరకు రాబడి ఖర్చులుగా పరిగణించడం జరుగుతుంది.
4. స్థిరాస్తుల తరుగుదల (విలువలో క్షీణత), వ్యాపారం కోసం తీసుకొన్న ఋణాలపై వడ్డీరాబడి ఖర్చులు

B R A O U

అవగాహన ప్రశ్న – 2
రాబడి ఖర్చుకు ఏవేని మూడు ఉదాహరణలిమ్ము

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

## 12.5 ఖర్చు, చెల్లింపు

ఖర్చుకు, చెల్లింపుకు మధ్య ఉన్న వ్యత్యాసం గమనించాలి. ఖర్చు అంటే చెల్లించిన చెల్లించకపోయినా జరిగిన మొత్తం వ్యయానికి చెందింది. చెల్లింపు కర్థం వాస్తవంగా చెల్లించిన మొత్తం ఉదా॥ Z & Co. వారినుంచి రూ 30,000ల ఫర్నీచరు కొన్నందుకు రూ. 15,000ల నగదు ఇచ్చి మిగతా మొత్తం తరవాత చెల్లించడానికి వాగ్దానం చేశామనుకోండి. అప్పుడు రూ. 30,000 ఖర్చు అనీ, రూ. 15,000 లు చెల్లింపు అనీ తెలుసుకోవాలి.

## 12.6 విలంబిత రాబడి ఖర్చులు

అప్పుడప్పుడు ఒక ఆర్థిక సంవత్సరంలో జరిగే భారీ రాబడి వ్యయం, ఆ సంవత్సరం తర్వాత కూడా ప్రయోజనాన్నిస్తుంది. అట్లాంటి దాన్ని విలంబిత రాబడి ఖర్చు అంటాం. ఉదా: ఒక కొత్త వస్తువును మార్కెట్టులో ప్రవేశ పెట్టినప్పుడు చేసే భారీ ప్రకటన ఖర్చులు, వ్యాపార స్థలాన్ని మార్చినప్పుడు చేసే ఖర్చులు మొదలైనవి. అట్లాంటి సందర్భంలో ఆ వ్యయం ప్రయోజనం ఎన్ని సంవత్సరాలకు విస్తరించే అవకాశముంటే, ఆ సంవత్సరాలన్నింటిపై మొత్తం ఖర్చును సముచిత రీతిలో పంచడం వాడుకగా ఏర్పడింది.

అవగాహన ప్రశ్న – 3

విలంబిత రాబడి ఖర్చు అనగా మీకు ఏమి అర్థమైంది.

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

## 12.7 పెట్టుబడి వసూళ్ళు

స్థిరాస్తులను అమ్మగా వచ్చిన మొత్తం, వ్యాపారస్థుడు మూలధనంగా పెట్టుబడి పెట్టుకున్న మొత్తం, లేదా అప్పుగా స్వీకరించిన మొత్తాలు పెట్టుబడి వసూళ్ళవుతాయి. ఈ వసూళ్ళు తరచు జరగవు. సాధారణంగా ఈ వసూళ్ళను తిరిగి చెల్లించాలి.

BRAOU

## 12.8 రాబడి వసూళ్ళు

సరుకు లేదా సేవల అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాలు వ్యాపార కార్యకలాపాల నుంచి వచ్చిన మొత్తాలు రాబడి వసూళ్ళవుతాయి. ఇవి తరచూ జరుగుతుండేవి, తిరిగి చెల్లించనవసరం లేనివి.

ఉదాహరణ

క్రింద ఇచ్చిన ఖర్చు అంశాలు పెట్టుబడా, రాబడా తెలిపి కారణాలు ఇవ్వండి.

1. కొన్న సరుకుపై చెల్లించిన రవాణా రూ. 2,500 లు.
2. నూతన భవనంకోసం పాత భవనం కూలగొట్టడానికయిన ఖర్చు రూ. 2,000లు.
3. కొన్న పాత యంత్రానికి మరమ్మత్తులు రూ.3,000 లు
4. సరుకు నష్టానికి సంబంధించిన ఒప్పందానికి భంగం వాటిల్లిన కారణంగా ఏర్పడిన వ్యాజ్యానికయిన న్యాయ సంబంధం (Legal ) ఖర్చులు రూ. 1,500
5. రైల్వే పక్కలైను (Railway Siding) నిర్మాణానికి పెట్టిన ఖర్చు రూ. 60,000 లు.

జవాబు

1. మళ్ళీ అమ్మకంకోసం కొన్న సరుకుపై చెల్లించిన రవాణా అయినందువల్ల రూ. 2,500 లు రాబడి ఖర్చు.
2. నూతన భవన నిర్మాణార్థం పాత భవనాన్ని కూలగొట్టడానికయిన రూ. 2,000లను కొత్త భవన నిర్మాణపు ఖర్చుగా పరిగణించాలి. ఈ ఖర్చును మూలధనీకరణ చేయాలి. అంటే పెట్టుబడి ఖర్చుగా

తీసుకోవాలి

3. పాత యంత్రానికి అయిన మరమ్మతు ఖర్చులు రూ। 13,000ను పెట్టుబడి ఖర్చుగా పరిగణించాలి. ఎందుకంటే ఈ ఖర్చు యంత్రాన్ని పనిచేసే స్థితికి తేవడానికి అయింది.
4. సాధారణ వ్యాపార కార్యక్రమంలో జరిగిన ఖర్చు అయినందువల్ల, ఒప్పంద భంగానికి సంబంధించిన వ్యాజ్యానికయిన న్యాయసంబంధం ఖర్చులు రూ। 1,500లు రాబడి ఖర్చు.
5. ఒక స్థిరాస్తిని సేకరించడానికి పెట్టిన ఖర్చు అయినందువల్ల రూ.। 50,000లు పెట్టుబడి ఖర్చు.

## 12.9 సారాంశం

వర్తకం, లాభనష్టాల ఖాతాను, ఆస్తి అప్పుల పట్టిని కలిపి సమిష్టిగా ముగింపులెక్కలంటారు. వ్యాపార కార్యకలాపాల ఫలితాన్ని, వ్యాపారపు ఆర్థిక స్థితిని తెలుసుకోవడానికిగాను వీటిని తయారు చేస్తారు.

రాబడి అంశాలన్నింటిని లాభనష్టాల ఖాతాలోను, పెట్టుబడి స్వభావమున్న అంశాలన్నింటిని ఆస్తి అప్పుల పట్టీలోను చూపుతారు. దీర్ఘకాలం ప్రయోజనాన్ని ఇచ్చే వ్యయాన్ని పెట్టుబడి వ్యయం అంటారు. ఖర్చువల్ల వచ్చే ప్రయోజనం అది పెట్టిన సదరు సంవత్సరానికే పరిమితమైతే దాన్ని రాబడి ఖర్చు అంటారు.

రాబడి స్వభావం ఉన్న వ్యయం వల్ల ఒనగూడే ప్రయోజనం అది పెట్టిన సంవత్సరానికే కాక తరవాత సంవత్సరాలకు కూడా విస్తరించే అవకాశముంటే దాన్ని విలంబిత రాబడివ్యయమంటారు.

పునరావృతమయ్యే స్వభావమున్న వసూళ్ళను రాబడి వసూళ్ళగాను, పునరావృత్తం కాని వసూళ్ళను పెట్టుబడి వసూళ్ళగాను భావిస్తారు.

## 12.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. i) వ్యాపార నిర్వహణకు ఉపయోగించే స్థిరాస్తులను సంపాదించుటకయ్యే ఖర్చు. ఉదా। భూమి, భవనాలు, యంత్రాలు, [illegible] ఫర్నిచర్, ట్రేడ్‌మార్క్‌లు, మొదలగునవి.

   ii) స్థిరాస్తులను మెరుగు పరచుటకు లేదా విస్తరింపచేయుటకయ్యే ఖర్చు ఉదా। పాత యంత్రాలను మెరుగుపరచుటకయ్యే ఖర్చు.
2. i. ఒక వ్యాపార సంస్థను, నిర్వహణకు అయ్యే దైనందిన ఖర్చులు ఉదా। జీతాలు, వేతనాలు.
   ii) తిరిగి అమ్మకానికై కొన్న సరుకు, iii) స్థిరాస్తుల తరుగుదల మొదలగునవి.
3. అప్పుడప్పుడు ఒక ఆర్థిక సంవత్సరంలో జరిగే భారీ రాబడి వ్యయం, ఆ సంవత్సరం తరవాత కూడా ప్రయోజనాన్నిస్తుంది. అట్లాంటి దాన్ని విలంబిత రాబడి ఖర్చు అంటాం. ఉదా। భారీ ప్రకటన ఖర్చులు, ప్రాథమిక ఖర్చులు మొదలగునవి.

## 12.11 మాదిరి పరీక్ష ప్రశ్నలు

A చిన్న ప్రశ్నలు

1. ముగింపు లెక్కలు అంటే ఏమిటి ?
2. ముగింపు లెక్కల తయారు చేయడంలో ఉన్న ఉద్దేశమేమిటి?
3. విలంబిత (deferred ) రాబడి ఖర్చు అంటే ఏమిటి ?
4 పెట్టుబడి వసూళ్ళకు రాబడి వసూళ్లకు గల తేడాని వివరించండి?

BRAOU

B వ్యాసరూప ప్రశ్నలు

5. కింది వాటిని గురించి వివరంగా రాయండి

a) పెట్టుబడిఖర్చు, రాబడి ఖర్చు

b) పెట్టుబడి వసూళ్ళు, రాబడి వసూళ్ళు

c) విలంబిత రాబడి ఖర్చు

అభ్యాసాలు

1. కింది వాటిలో ఏ అంశాలను పెట్టుబడి ఖర్చుగా, ఏ అంశాలను రాబడి ఖర్చుగా రాస్తారో తెలపండి.

a కొత్త యంత్రాన్ని స్థాపించడానికి పనివారికి చెల్లించిన వేతనాలు రూ. 1,000/-

b సరుకు సప్లయి చేయడంలో భంగం కలిగినందువల్ల చెల్లించిన నష్ట పరిహారం రూ. 2,000/-

c భూమి కొనుగోలులో చెల్లించిన కోర్టు ఖర్చులు రూ. 1,000/-

d ప్లాంటు యంత్రాలను, విడదీసి, తొలగించి, తిరిగి స్థాపించడానికి చెల్లించిన ఖర్చులు రూ. 4,200/

e అరిగిపోయిన యంత్రానికి బదులుగా మరొక దానికి అయిన ఖర్చు రూ. 800/-

జవాబు

(b),(e) అంశాలు రాబడి ఖర్చులు (d) అంశం విలంబితరాబడిఖర్చు (a),(c) అంశాలు పెట్టుబడి ఖర్చులు.

## 12.12 పదకోశం

| | | |
|---|---|---|
| 1. పెట్టుబడి వ్యయం | : | దీర్ఘకాలం ప్రయోజనాన్ని ఇచ్చే వ్యయం |
| 2. పెట్టుబడి వసూళ్ళు | : | తరుచు రానివి, సాధారణంగా, తిరిగి చెల్లించవలసిన వసూళ్ళు |
| 3. విలంబిత రాబడి వ్యయం | : | రాబడి స్వభావం ఉన్న వ్యయమైనప్పటికీ, ఆ వ్యయం ప్రయోజనం తరవాత సంవత్సరాలకు కూడా విస్తరించే అవకాశం ఉంటే దాన్ని విలంబిత రాబడి వ్యయం అంటారు. |
| 4. ముగింపు లెక్కలు | : | వ్యాపార కార్యకలాపాల ఫలితాన్ని, వ్యాపారపు ఆర్థిక స్థితిని తెలుసు కొనేందుకు ముగింపు లెక్కలను తయారు చేస్తారు. లాభ నష్టాలఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని సమిష్టిగా ముగింపు లెక్కలు అంటారు. |
| 5. రాబడి వ్యయం | : | ఖర్చు పెట్టిన గణక సంవత్సరంలోనే ఆ ఖర్చు ప్రయోజనం అయిపోతే దాన్ని రాబడి వ్యయం అంటారు. |

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ.
అనువాదం : శ్రీ పి. దివాకరరావు.

B R A O U

# భాగం – 13 : వర్తకపు ఖాతా , ఉత్పత్తి ఖాతా

విషయ క్రమం


13.0 ఉద్దేశాలు

13.1 పరిచయం

13.2 వర్తకపు ఖాతా

13.3 అమ్మిన సరుకుల వ్యయం

13.4 వర్తకపు సంస్థ వర్తకపు ఖాతా నమూనా

13.5 వర్తకపు ఖాతాలో ఉండే వివిధ అంశాల వివరణ

- 13.5.1 ప్రారంభసరుకు
- 13.5.2 కొనుగోళ్ళు
- 13.5.3 ప్రత్యక్ష ఖర్చులు
- 13.5.4 అమ్మకాలు
- 13.5.5 ముగింపు సరుకు
- 13.5.6 వర్తుబాటు చేసిన కొనుగోళ్ళు
- 13.5.7 స్థూల లాభం / స్థూల నష్టం.

13.6 వర్తకపు ఖాతా ప్రత్యామ్నాయ నమూనా

13.7 ఉత్పత్తి ఖాతా

13.8 ఉత్పత్తి ఖాతా నమూనా

13.9 ఉత్పత్తి సంస్థకు చెందిన వర్తకపు ఖాతా నమూనా

13.10 వర్తకపు ఖాతా ముగింపు పద్దులు

13.11 వర్తకపు ఖాతా లాభాలు

13.12 సారాంశం

13.13 అవగాహన ప్రశ్నలకు జవాబులు

13.14 మాదిరి పరీక్షా ప్రశ్నలు

13.15 పదకోశం.


## 13.0 ఉద్దేశాలు

మీరు, ఈభాగంలో వర్తకపు ఖాతా, వర్తకపు ఖాతాను తయారు చేయడానికి అవసరమైన ముగింపు పద్దులను గురించి తెలుసుకొంటారు.

ఈ భాగం చదివి ఇందులో ఇచ్చిన ఉదాహరణలను అకళింపు చేసుకొన్న తరవాత మీరు :

- వర్తకపు ఖాతాను తయారు చేస్తారు
- ఉత్పత్తి ఖాతాను తయారు చేస్తారు.
- వర్తకపు ఖాతాకు, ఉత్పత్తి ఖాతాకు గల భేదాన్ని గుర్తిస్తారు.

BRAOU

## 13.1 పరిచయం

అంకణా ద్వారా అకౌంటు పుస్తకాల అంకగణితపు ఖచ్చితత్వాన్ని నిర్ధారించిన తరవాత వ్యాపారస్థుడు i) వ్యాపారం లాభదాయకంగా ఉందా లేదా ii ) వ్యాపార ఆర్థిక స్థితి ఏవిధంగా ఉంది అని తెలుసుకోవలసి ఉంటుంది. లాభం లేదా నష్టాన్ని తెలుసుకోడానికి లాభనష్టాలఖాతా తయారు చేయాలి. ఆ ఖాతాను రెండు విభాగాలుగా విభజించడమైంది. 1. వర్తకపు ఖాతా 2. లాభనష్టాల ఖాతా
ఈ పాఠ్య భాగంలో మీరు వర్తకపు ఖాతా గురించి, తెలుసుకొంటారు.

## 13.2 వర్తకపు ఖాతా

మనం గత పాఠ్యభాగంలో వ్యాపార కార్య కలాపాల ఫలితాన్ని తెలుసుకోడానికి (లాభం లేదా నష్టం) లాభనష్టాల ఖాతా తయారు చేయాలని నేర్చుకుని ఉన్నాం. సాధారణంగా లాభ నష్టాల ఖాతా సంవత్సరాంతాన తయారు చేస్తారు. రాబడి అంశాల నన్నిటినీ, అంటే ఖర్చులు, ఆదాయాలు, లాభనష్టాల ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది. దీన్ని రెండు విభాగాలుగా విభజించడమైంది.

1. వర్తకపు ఖాతా
2. లాభనష్టాల ఖాతా

వ్యాపార కార్యకలాపాల స్థూల ఫలితాన్ని (అంటే స్థూల లాభం లేదా స్థూలనష్టం) తెలిపేది వర్తకపు ఖాతా. ఒక వర్తక సంస్థలో (సరుకుకొని అమ్మకం చేసే సంస్థ) సరుకు అమ్మకాలను, అమ్మిన సరుకు వ్యయంతో పోల్చి స్థూల లాభం లేదా స్థూల నష్టం కనుక్కొంటారు. అమ్మకాలమొత్తం, అమ్మిన సరుకు వ్యయం కంటే ఎక్కువ ఉన్నప్పుడు ఆ వ్యత్యాసం స్థూల లాభాన్ని సూచిస్తుంది. ఒకవేళ సరుకువ్యయమే మొత్తం అమ్మకాల కంటే అధికంగా ఉంటే, ఆ వ్యత్యాసం స్థూల నష్టం.

ఉత్పత్తి సంస్థ విషయంలో (ముడిపదార్థాలు కొని తయారయిన సరుకుగా మార్చి అమ్మకం చేసే సంస్థ ) స్థూల లాభం కనుక్కోడానికి మొత్తం అమ్మకాలను ఆ సరుకు ఉత్పత్తి చేయడానికయ్యే వ్యయంతో పోల్చటం జరుగుతుంది. సరుకు ఉత్పత్తికి అయ్యే వ్యయం కంటే అమ్మకాలు అధికంగా ఉంటే, ఆ వ్యత్యాసాన్ని స్థూల లాభం అంటారు. అట్లాకాక ఉత్పత్తి వ్యయమే అమ్మకాల కంటే ఎక్కువగా ఉంటే ఆ వ్యత్యాసం స్థూల నష్టాన్ని తెలియజేస్తుంది.

అమ్మిన సరుకు వ్యయాన్ని ఎట్లా లెక్కించాలో మనమిప్పుడు తెలుసుకొందాం.

BRAOU

## 13.3 అమ్మిన సరుకు వ్యయం

స్థూల లాభం లేదా స్థూల నష్టం కనుక్కోడానికి, దృష్టిలోకి తీసుకోవలసింది అమ్మిన సరుకు వ్యయం (అమ్మకాల వ్యయం కూడా అంటారు) కాని కొన్న సరుకు వ్యయం (కొనుగోళ్ళ వ్యయం అనికూడా అంటారు.) కాదని జ్ఞాపకముంచుకోవాలి. కొన్న సరుకు వ్యయంలో సరుకుకోసం చెల్లించిన ధరే కాక కొనుగోలుకి సంబంధించిన ఇతర ఖర్చులు కూడా కలిసి ఉంటాయి. ఇట్లాంటి ఖర్చులను ప్రత్యక్ష ఖర్చులంటారు. రవాణా (carriage) సముద్రపు (రైలు లేక రోడ్లు) రవాణా (freight) ఆక్ట్రాయ్ సుంకం, క్లియరింగ్ ఖర్చులు మొదలైనవి. మొత్తం సరుకంతా అమ్మకమై

పోయినప్పుడు సంవత్సరాంతాన సరుకు నిల్వ ఏమీ ఉండదు. అప్పుడు కొన్న సరుకు వ్యయం, అమ్మిన సరుకు వ్యయం, ఒకటే అవుతాయి. సంవత్సరాంతాన కొంత సరుకు మిగిలిపోతే (ముగింపు సరుకు అంటారు) దాని విలువను కొన్న సరుకు వ్యయంనుంచి తగ్గించి, అమ్మిన సరుకు వ్యయం కనుక్కోవాలి. సాధారణంగా ముగింపు సరుకును కొన్న ధరకు లేదా మార్కెట్టు ధరకు, ఏది తక్కువయితే దానికి, విలువ కడతారు. ఒక సంవత్సరం ముగింపు సరుకు మరుసటి సంవత్సరానికి ప్రారంభ సరుకు అవుతుంది. అమ్మిన సరుకు వ్యయాన్ని కనుక్కోడానికి ముగింపు సరుకు విలువను సర్దుబాటు చేసే ముందు, కొన్న సరుకు వ్యయానికి ప్రారంభ సరుకు విలువను కలపాలి.

**ఉదాహరణ 1**

కింద ఇచ్చిన వివరాలనుంచి అమ్మిన సరుకు వ్యయాన్ని కనుక్కోండి.

| | రూ |
|---|---|
| ప్రారంభ సరుకు | 30,000 |
| కొనుగోళ్ళు | 2,00,000 |
| ప్రత్యక్ష ఖర్చులు | 15,000 |
| ముగింపు సరుకు | 35,000 |

**సాధన**

| | | రూ. |
|---|---|---|
| | ప్రారంభ సరుకు | 30,000 |
| | కొనుగోళ్ళు | 2,00,000 |
| | ప్రత్యక్ష ఖర్చులు | 15,000 |
| | | 2,45,000 |
| తీసి | ముగింపు సరుకు | 35,000 |
| | అమ్మిన సరుకు వ్యయం | 2,10,000 |

**అభ్యాస ప్రశ్నలు – 1**

i) కింద ఇచ్చిన వివరాలనుంచి అమ్మిన సరుకుల వ్యయాన్ని కనుక్కోండి.

| | |
|---|---|
| కొనుగోళ్ళు --- | 21,500 |
| ప్రారంభ సరుకు --- | 10,800 |
| ముగింపు సరుకు --- | 8,300 |
| అమ్మకాలు --- | 9,900 |

ii) కింద ఇచ్చిన వివరాలనుంచి అమ్మిన సరుకుల వ్యయాన్ని కనుక్కోండి.

| | |
|---|---|
| ప్రారంభ సరుకు --- | 10,800 |
| కొనుగోళ్ళు --- | 21,500 |
| పరోక్ష ఖర్చులు --- | 6,900 |
| ప్రత్యక్ష ఖర్చులు --- | 7,700 |
| ముగింపు సరుకు --- | 10,000 |

BRAOU

iii) కింది వివరాలనుంచి కొనుగోళ్ళను కనుక్కోండి.

అమ్మిన సరుకుల వ్యయం ---90,500

ప్రారంభ సరుకు --- 6,000

ముగింపు సరుకు --- 8,500

-----------------------------------------------------------------

-----------------------------------------------------------------

-----------------------------------------------------------------

-----------------------------------------------------------------

-----------------------------------------------------------------

-----------------------------------------------------------------

## 13.4 వర్తక సంస్థ వర్తకపు ఖాతా నమూనా

ఒక వర్తక సంస్థకు సాధారణంగా వర్తించే వర్తకపు ఖాతా నమూనా ఈ విధంగా ఉంటుంది.

.......................................న అంతమయ్యే కాలానికి ....................................

(తేదీ వగైరా) (వ్యాపారస్తుని పేరు)

....................................................... వర్తకపు ఖాతా

(యజమాని లేదా సంస్థ పేరు)

Dr. Cr.

| వివరాలు | మొత్తం రూ. | మొత్తం రూ. | వివరాలు | మొత్తం రూ. | మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | | .......... | By అమ్మకాలు | .......... | |
| కొనుగోళ్లు | .......... | | తీతి వాపసులు | .......... | .......... |
| తీతి వాపసులు | .......... | .......... | By ముగింపు సరుకు | | .......... |
| To ప్రత్యక్ష ఖర్చులు | | .......... | By స్థూల నష్టం (ఏదైనా ఉంటే) | | .......... |
| To స్థూల లాభం | | .......... | | | |
| | | .......... | | | .......... |

సూచన : వర్తకపు ఖాతాకు ఇరువైపుల ఉన్న రెండు మొత్తాల వరుసలను క్రమంగా లోపలి వరుస, వెలుపలి వరుస అంటారు. లోపలి వరుస ఏవైనా మొత్తాలను కూడటానికి లేదా తీసివేయడానికి ఉపయోగిస్తారు. వెలుపలి వరుస అంతిమ విలువలను చూపడానికి ఉపయోగిస్తారు.

## 13.5 వర్తకపు ఖాతాలో ఉండే వివిధ అంశాల వివరణ

వర్తక పు ఖాతాలో వచ్చే వివిధ అంశాలను గురించి తెలుసుకొందాం.



BRAOU

**13.5.1.** ప్రారంభ సరుకు : ఇది గత సంవత్సరాంతాన అమ్మకం కాక మిగిలి ప్రస్తుత సం॥ నికి తెచ్చిన సరకు విలువ, ప్రారంభ సరుకును సాధారణంగా అంకణాలో ఇవ్వడం జరుగుతుంది.

**13.5.2** కొనుగోళ్ళు : ఈ అంశం మళ్ళీ అమ్మకం కోసం కొన్న సరుకును తెలియజేస్తుంది. నగదు అరువు కొనుగోళ్లు రెండింటినీ, కొనుగోలు వాపసులేవైనా ఉన్నట్లయితే మినహా యించి, వర్తకపు ఖాతాకు డెబిట్ చేయడం జరుగుతుంది.

యజమాని సొంతవాడకంకోసం తీసుకొన్న సరుకు సిబ్బందికి కొన్న ధరపై ఇచ్చినటువంటి సరుకు, మచ్చుకి ఉచితంగా ఇచ్చిన సరుకు (Samples) అమ్మకాలుగా తీసుకో రాదు. వీటిని కొనుగోలు ఖాతాకు క్రెడిట్ చేయాలి.

కొన్ని సమయాల్లో సంవత్సరాంతానికి ముందర వచ్చిన సరుకును ముగింపు సరుకు విలువలో తీసుకొన్నా, దానికి సంబంధించిన కొనుగోలు ఇన్వాయిస్ వచ్చి ఉండదు. అటు వంటప్పుడు కొనుగోలు ఖాతాను డెబిట్ చేసి సప్లయరు ఖాతాను క్రెడిట్ చేస్తూ పద్దు రాయాలి. సప్లయర్ ఖాతా (క్రెడిట్) నిల్వ ఆస్తి అప్పుల పట్టీలో అప్పుగా చూపడం జరుగుతుంది.

కొన్ని సందర్భాలలో కొనుగోలు ఇన్వాయిస్ సంవత్సరాంతానికి ముందుగా వచ్చి సరుకు మాత్రం రాదు. ఈ విధంగా రవాణాలో ఉండిపోయిన సరుకును 'రవాణాలో ఉన్న సరుకు' అంటారు. 'రవాణాలో ఉన్న సరుకు' ఖాతా డెబిట్ చేసి సప్లయరు ఖాతా క్రెడిట్ చేయాలి. ఈ సరుకును కొనుగోళ్ళలో చేర్చరాదు. 'రవాణాలో ఉన్న సరుకు' ఖాతాను ఆస్తిగా సప్లయరు ఖాతాను అప్పుగా ఆస్తి అప్పుల పట్టీలో చూపుతారు.

**13.5.3** ప్రత్యక్ష ఖర్చులు : సరుకును అమ్మకానికి వీలయినటువంటి స్థితికి తేవడానికి వినియోగించిన ఖర్చులను ప్రత్యక్ష ఖర్చులంటారు. వీటిని కొన్న సరుకు ధరలో భాగంగా పరిగణిస్తాం. ఉదా॥ కొనుగోలు రవాణా, సముద్ర బీమా, లోపలికి రవాణా, దిగుమతి సుంకం, ఆక్ట్రాయ్ సుంకం, క్లియరింగ్ కర్చులు మొ॥ నవి. వీటిలో ఏవైనా ఖర్చులకు చెల్లింపు జరగకపోతే తగిన సర్దుబాటు పద్దుల ద్వారా పుస్తకాలలోకి తేవాలి. ఈ విషయాన్ని 16వ భాగంలో వివరంగా చర్చిద్దాం.

**13.5.4** అమ్మకాలు : ఈ అంశం, మళ్ళీ అమ్మకంకోసం కొన్న సరుకు నగదు, అరువు అమ్మకాలకు చెందింది. అమ్మకపు వాపసులేవైనా ఉంటే తగ్గించి అమ్మకాలను వర్తకపు ఖాతాలో క్రెడిట్ వైపు చూపుతాం. కొన్ని సమయాల్లో సరుకును ఖాతాదారులకు 'అమ్మకం లేదా వాపసు' పద్ధతిపై (లేదా అంగీకారం ప్రాతిపదికపై) పంపడం జరుగుతుంది. ఖాతాదారులు ఈ సరుకును తమ ఇష్టప్రకారం ఉంచుకోవడంగాని, ఒక నిర్ణీత కాల వ్యవధి లోపల వాపస్ చేయడం గాని చేయవచ్చు. ఈ కాల వ్యవధి ముగిసే పూర్వం ఇట్లాంటి సరుకును అమ్మకాలుగా పరిగణించరాదు. అయితే, ఈ సరుకును కొన్న ధరకు ముగింపు సరుకులో చేర్చాలి. ఏదేని కారణం వల్ల, అమ్మకాలుగా తీసుకోవటంజరిగితే ఎదురుపద్దు (Reverse Entry) రాసి రద్దు చేయాలి.

**13.5.5** ముగింపుసరుకు : సంవత్సరాంతాన అమ్మకం కాక మిగిలిన సరుకు ముగింపుసరుకు. యధార్థంగా అమ్మకమయినటువంటి సరుకు వ్యయాన్ని నిర్ణయించడానికి ముగింపు సరుకును పరిగణనలోకి తీసుకోవాలి. అమ్మకం కాక మిగిలిన ప్రతీవస్తువు భౌతికంగా నిరూపించి, అమ్మకంకాని మొత్తం వస్తువుల జాబితా తయారు చేయడం జరుగుతుంది. ( ఈ పనిని స్టాకు తీసుకోడం లేదా ఇన్వెంటరీ తీసికోడం అంటారు ); తరవాత వీటిని కొన్న ధర లేదా మార్కెటు ధర, ఏది తక్కువైతే దానికి లెక్కకడతారు. ముగింపు సరుకును పుస్తకాలలో తేడానికి కింది పద్దు రాయాలి.

ముగింపు సరుకు ఖాతా Dr.

To వర్తకపు ఖాతా

(ముగింపు సరుకు విలువను పుస్తకాలలోకి తెచ్చినందుకు)



BRAOU

ముగింపు సరుకు అంకణాలో ఉండదు. ఎందువల్లనంటే, ఇది ఏ ఖాతా నిల్వకాదు. పై పద్దుద్వారా పుస్తకాలలోకి తేవటం జరుగుతుంది.

13.5.6 సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు: ఒక్కొక్కప్పుడు కొనుగోళ్ళను ప్రారంభ ముగింపు సరుకులకు సర్దుబాటు చేయడం జరుగుతుంది. అట్లాంటప్పుడు ప్రారంభ సరుకును వర్తకపు ఖాతా బదులు కొనుగోలు ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది. దీనికి రాయవలసిన పద్దు:

కొనుగోలు ఖాతా .......... Dr.
To ప్రారంభ సరుకు ఖాతా

పై పద్దువల్ల ప్రారంభ సరుకు ఖాతా ముగిసి కొనుగోలు ఖాతా ఆ మేరకు పెరుగుతుంది. ముగింపు సరుకును పుస్తకాలలో తెస్తూ రాసిన పద్దు ఈ విధంగా మార్పు చెందుతుంది.

ముగింపు సరుకు ఖాతా Dr.
To కొనుగోలు ఖాతా

పై పద్దువల్ల కొనుగోళ్ళు ముగింపుసరుకు విలువమేరకు తగ్గిపోయి, ముగింపు సరుకు పుస్తకాలలోకి వస్తుంది. కొనుగోలు ఖాతా లో ఇప్పుడున్నటువంటి నిల్వ 'సర్దుబాటు చేసిన' కొనుగోళ్ళను సూచిస్తుంది. ఈ కారణంగా పై పద్ధతి అవలంబించినప్పుడు సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు ముగింపు సరుకుకూడా అంకణాలో వస్తాయి. (అంకణాలో ప్రారంభ సరుకు ఉండదు. ఎందువల్లనంటే ఆ ఖాతా ముగిసిపోయింది.) సర్దుబాటు చేసిన కొనుగోలు ఖాతా వర్తకపు ఖాతాలో డెబిట్ వైపు, ముగింపు సరుకు ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగాను చూపడం జరుగుతుంది. కొనుగోలు ఖాతాతో సర్దుబాటు చేసినందువల్ల ముగింపు సరుకును మళ్ళీ వర్తకపు ఖాతాలో చూపము.

13.5.7 స్థూలలాభం/స్థూలనష్టం: ఇది వర్తకపు ఖాతాలోని ఇరువైపుల ఉన్న వ్యత్యాసం. క్రెడిట్ వైపు డెబిట్ వైపుకంటె ఎక్కువగా ఉన్నప్పుడు స్థూల లాభాన్ని సూచిస్తుంది, ఒకవేళ డెబిట్ వైపు క్రెడిట్ వైపు కంటె అధికమైతే ఆ వ్యత్యాసం స్థూలనష్టాన్ని తెలుపుతుంది. ఇట్లాంటి లాభాన్ని (లేదా నష్టాన్ని) స్థూలలాభం (లేదా స్థూల నష్టం) అనడానికి కారణమేమంటే, నికరలాభాన్ని తెలుసుకోవడానికి మరికొన్ని ఖర్చులను (కార్యాలయ ఖర్చులు, అమ్మకపు ఖర్చులు మొదలైనవి) తీసివేయవలసి ఉంటుంది. దీన్ని రెండో భాగానికి అంటే లాభనష్టాల ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది.

## 13.5 వర్తకపు ఖాతా ప్రత్యామ్నాయ నమూనా

వర్తకపు ఖాతాను కింది విధంగా కూడా తయారు చేయవచ్చు.

................................న అంతమయ్యే కాలానికి ....................................యొక్క

................................ వర్తకపు ఖాతా

Dr. Cr.

| వివరాలు | మొత్తం రూ. | మొత్తం రూ. | వివరాలు | మొత్తం రూ. | మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| To అమ్మిన సరుకు వ్యయం : | | ........ | By అమ్మకాలు (నికర) | | ........ |
| ప్రారంభ సరుకు | ........ | | " స్థూల నష్టం (ఉంటే) | | ........ |
| కూ: కొనుగోళ్ళు (నికర) | ........ | | | | |
| ప్రత్యక్ష ఖర్చులు | ........ | | | | |
| | ------ | | | | |
| | ........ | | | | |
| తీ: ముగింపు సరుకు | ........ | | | | |
| | ------ | ........ | | | |
| To స్థూల లాభం | | ........ | | | ------ |
| | | ------ | | | ........ |
| | | ........ | | | ====== |
| | | ====== | | | |

BRAOU

ఈ విధంగా :

| | | |
|---|---|---|
| | ఆ కాలంలోని కొనుగోళ్ళు | .............. |
| కూడ | ప్రారంభ సరుకు | .............. |
| | | .............. |
| తీసి | ముగింపు సరుకు | .............. |
| | సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు | .............. |

**ఉదాహరణ – 2**

కింది వివరాలను డిసెంబరు 31, 1989న గణేష్ పుస్తకాల నుంచి గ్రహించడమైంది :

| | రూ. |
|---|---|
| సరుకు జనవరి 1, 1989 ........................ | 30,000 |
| కొనుగోళ్ళు ........................ | 2,00,000 |
| అమ్మకాలు ........................ | 3,25,000 |
| కొనుగోలు వాపసులు ........................ | 5,000 |
| అమ్మకాల వాపసులు ........................ | 7,000 |
| లోనికి రవాణా ........................ | 12,000 |
| మోతకం, క్లియరింగ్ ఖర్చులు ........................ | 3,000 |

అదనంగా వివరాలు ఇవ్వడమైంది :

(a) డిసెంబరు 31, 1989న సరుకు 25,000

(b) ఇంతవరకు ఇన్వాయిస్ అందని కారణంగా రికార్డు చేయని సరుకును ముగింపు విల్వలో చేర్చడమైంది. 7,000

(c) 'అమ్మకం లేదా వాపసు' పద్ధతిపై పంపిన రూ. 8,000ల విలువగల సరుకు అమ్మకాలలో చేరి ఉన్నది ఖాతాదారులు సరుకు వాపసు చేసే హక్కు గడువు ఇంకా తీరిపోలేదు. అమ్మకాలపై 25% లాభానికి ఈ సరుకును ఇన్వాయిస్ చేయడమైంది.

డిసెంబరు 31, 1989 న అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు ఖాతా తయారు చేయండి.

BRAOU

**జవాబు**

1. ఇన్వాయిస్ రానందువల్ల రూ. 7,000ల సరుకును పుస్తకాలలో రాయలేదు అందువల్ల దీన్ని కొనుగోళ్ళలో తీసుకోవాలి.

2. అమ్మకం లేదా వాపసు పద్ధతిపై పంపిన రూ. 8,000 విలువగల సరుకు అమ్మకాలుగా తీసుకోవడం జరిగింది. ఖాతాదారు ఈ సరుకును వాపసు చేయవచ్చు. కాబట్టి అమ్మకాలుగా తీసుకోవడం సరికాదు. అమ్మకాలనుంచి రూ. 8,000 లను తగ్గించాలి. అంతేగాక రూ. 6000 విలువకు దీన్ని ముగింపు సరుకులో తీసుకోవాలి. (రూ 8,000–25% లాభం)

డిసెంబరు 31, 1989వ అంతమయ్యే సం॥నికి గణేష్

వర్తకపు ఖాతా

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | | 30,000 | By అమ్మకాలు | 3,25,000 | |
| | | | తీ॥ వాపసులు | 7,000 | |
| " కొనుగోళ్ళు | 2,00,000 | | | 3,18,000 | |
| తీ॥ వాపసులు | 5,000 | | | | |
| | 1,95,000 | | తీ॥ అమ్మకం లేదా | | |
| కూ॥ రికార్డు చేయనివి | 7,000 | 2,02,000 | వాపసుపై పంపిన సరుకు | 8,000 | 3,10,000 |
| To లోనికి రవాణా | | 12,000 | By ముగింపు సరుకు | 25,000 | |
| To సుంకం క్లియరింగ్ ఛార్జీలు | | 3,000 | కూ॥ ఖాతాదారుల వద్ద ఉన్న సరుకు | 6,000 | 31,000 |
| To స్థూల లాభం- (లా. న. ఖాతాకు మళ్లింపు) | | 94,000 | | | |
| | | 3,41,000 | | | 3,41,000 |

## 13.7 ఉత్పత్తి ఖాతా

ఇంతవరకు ఒక వర్తకపు సంస్థకు సంబంధించిన వర్తకపు ఖాతా గురించి తెలుసు కొన్నాం. వర్తకపు సంస్థ సరుకు కొని అమ్మకం చేయగా, ఒక ఉత్పత్తి సంస్థ ముడి సరుకు కొని, దాన్ని వస్తువులుగా మార్చి ఆ వస్తువులను లేదా తయారయిన సరుకును (Finished goods) అమ్మకం చేస్తుంది. అందువల్ల ఒక ఉత్పత్తి సంస్థ స్థూల లాభం కనుక్కొనే పూర్వం, ఆ సంస్థ ఉత్పత్తి ఆ సంవత్సరంలో ఉత్పత్తి చేసిన సరుకు వ్యయాన్ని తెలుసుకోవాలని అనుకోవచ్చు. అట్లాంటప్పుడు ఉత్పత్తి వ్యయాన్ని కనుగొనే నిమిత్తం ఉత్పత్తి ఖాతా అనే ఖాతాను తయారు చేస్తారు.

## 13.8 ఉత్పత్తి ఖాతా నమూనా

ఉత్పత్తి ఖాతా ఈ విధంగా ఉంటుంది.

........................కాలానికి అంతమయ్యే....................

BRAOU

Dr. ఉత్పత్తి ఖాతా Cr.

| వివరాలు | మొత్తం రూ. | మొత్తం రూ. | వివరాలు | మొత్తం రూ. | మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| To తయారీలో ఉన్న సరకు (ప్రారంభ నిల్వ) | | ........ | By తుక్కు అమ్మకం | | ........ |
| | | | By తయారీలో ఉన్న సరకు – ముగింపు నిల్వ | | ........ |
| To ఉపయోగించిన మెటీరియల్స్ : ముడిసరుకు ప్రారంభ నిల్వ | | ........ | By ఉత్పత్తి అయిన సరకు వ్యయం-వర్తకపు ఖాతాకు మళ్ళింపు | | ........ |
| కూ॥ ముడి సరుకు కొనుగోళ్ళు (నికరం) | ........ | | | | |
| తీ॥ ముడి సరుకు ముగింపు నిల్వ | ........ | ........ | | | |
| To ముడి సరుకు కొనుగోలు పై రవాణా | | ........ | | | |
| To సుంకం క్లియరింగ్ ఛార్జీలు | | ........ | | | |
| To ఉత్పత్తి వేతనాలు (ప్రత్యక్ష వేతనాలులేదా ఉత్పాదక వేతనాలు) | | ........ | | | |
| To ప్రవర్తక శక్తి (Motive Power) | | ........ | | | |
| To బొగ్గు, ఆవిరి, నీరు | | ........ | | | |
| To ఇంధనం, ఉష్ణీకరణ [illegible] | | ........ | | | |
| To ఫ్యాక్టరీ బీమా | | ........ | | | |
| To ప్లాంటు యంత్రాల మరమ్మతులు | | ........ | | | |
| To ఫ్యాక్టరీ భవనాల మరమ్మతులు | | ........ | | | |
| To ప్లాంటు యంత్రాల తరుగుదల | | ........ | | | |
| To ఫ్యాక్టరీ భవనంపై తరుగుదల | | ........ | | | |
| To ఇతర ఫ్యాక్టరీ ఖర్చులు | | ........ | | | |
| | | ........ | | | ........ |

ఉత్పత్తి ఖాతా తర్వాత స్థూల లాభం కనుక్కోడానికి వర్తకపు ఖాతా తయారు చేయాలి.

Dr. BRAOU LIBRARY
Acc. No: CM-034
Class No: 657
9 820

## 13.9 ఉత్పాదక సంస్థ యొక్క వర్తకపు ఖాతా నమూనా

ఒక ఉత్పాదక సంస్థ వర్తకపు ఖాతా ఈ విధంగా ఉంటుంది.

....................న అంతమయ్యే కాలానికి...............................

Dr. వర్తకపు ఖాతా Cr.

| వివరాలు | మొత్తం రూ. | మొత్తం రూ. | వివరాలు | మొత్తం రూ. | మొత్తం రూ. |
|---|---|---|---|---|---|
| To తయారైన సరుకు ప్రారంభ నిల్వ | | | By తయారైన సరుకు అమ్మకాలు (నికరం) | | |
| " ఉత్పత్తి అయిన సరుకు వ్యయం ఉత్పత్తి ఖాతా నుంచి మళ్ళింపు | | | " తయారైన సరుకు- ముగింపు నిల్వ | | |
| " తయారైన సరుకు కొనుగోళ్ళు(ఉంటే) | | | " స్థూల నష్టం (ఉంటే) (లా. న. ఖాతాకు మళ్ళింపు) | | |
| " తయారైన సరుకు పై రవాణా | | | | | |
| " స్థూల లాభం (లాభనష్టాల ఖాతాకు మళ్ళింపు) | | ------- | | | ------- |
| | | ======= | | | ======= |

BRAOU

కింద ఇచ్చిన ప్రత్యేక అంశాలను గమనించాలి.

1. ఒక వర్తకపు సంస్థలోని ప్రారంభ, ముగింపు సరుకు నిల్వలు సాధారణంగా తయారయిన సరుకుకు చెంది ఉంటాయి. ఉత్పాదక సంస్థలోని సరుకు నిల్వలు మూడు విధాలుగా ఉంటాయి. (ఎ) తయారయిన సరుకు ఉత్పత్తిలో వాడే ముడిపదార్థాలు; (బి) పాక్షికంగా తయారయిన సరుకు (లేదా సగం తయారయిన సరుకు లేదా తయారీలో ఉన్న సరుకు), అంటే ఇటు ముడిపదార్థమూ, అటు ఉత్పత్తి అయిందీ కానటువంటి సరుకు లేదా ఇంకా కొంతపని మిగిలిఉన్న సరుకు (సి) తయారైన సరుకు, అంటే అమ్మకానికి సిద్ధంగా ఉన్న సరుకు. ముడిసరుకు నిల్వ తయారీలో ఉన్న సరుకు నిల్వ ఉత్పత్తి ఖాతాకూ, తయారయిన సరుకు నిల్వ వర్తకపుఖాతాకు తీసుకోవడం జరుగుతుంది.

2. 'ఉపయోగించిన మెటీరియల్సు' అనే అంశం ఉత్పత్తి ఖాతా డెబిట్ వైపు వేరుగా చూపడం జరుగుతుంది. ముడిసరుకు ప్రారంభనిల్వకు కొన్న ముడిసరకును కలిపి, ముడిసరుకు ముగింపు నిల్వను తీసివేయడం ద్వారా దీన్ని కనుక్కోవచ్చు. కొన్ని సమయాల్లో ముడి సరుకు ప్రారంభనిల్వ, కొనుగోళ్ళు ఉత్పత్తిఖాతా డెబిట్ వైపుచూపి, ముడి సరుకు ముగింపు నిల్వను తయారీలో ఉన్న సరుకుతో పాటు క్రెడిట్ వైపు చూపటం జరుగుతుంది.

3. ముడి సరుకు కొనుగోళ్ళపై జరిగిన రవాణా, సుంకం, క్లియరింగ్ ఛార్జీలు మొదలయిన ప్రత్యక్ష ఖర్చులేకాక, ముడిపదార్థాలను వస్తువులుగా మార్చడానికయ్యే వేతనాలు, ప్రవర్తక శక్తి ఇత్యాది అన్ని ఖర్చులనూ ఉత్పత్తి ఖాతాకు డెబిట్ చేయడం జరుగుతుంది. తయారయిన సరుకు కొనుగోళ్ళపై జరిగిన ప్రత్యక్ష ఖర్చులేవైనా ఉంటే వర్తకపు ఖాతాకు డెబిట్ చేయడం జరుగుతుంది.

4. తుక్కు (ఉత్పత్తి ప్రక్రియలో ఏర్పడే పనికిరాని పదార్థాలు) అమ్మగా వచ్చిన మొత్తమేదైనా ఉంటే ఉత్పత్తిఖాతాకు క్రెడిట్ చేయాలి. తయారయిన సరుకు అమ్మకాలు యథావిధిగ వర్తకపు ఖాతాకు క్రెడిట్ అవుతాయి.

5. ఉత్పత్తి ఖాతాలో ఉత్పత్తి అయిన సరుకు వ్యయాన్ని తెలిపే (తేల్చిన) నిల్వను, వర్తకపుఖాతా డెబిట్ వైపుకు మళ్ళించడం ద్వారా ఉత్పత్తి ఖాతాను ముగిస్తారు.

6. వర్తకపుఖాతా తెలియజేసిన స్థూల లాభం (లేదా స్థూలనష్టం) లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది.

7. ప్లాంటు, యంత్రాలు, భవనాలపై మరమ్మతు ఖర్చులు, తరుగుదల, ఈ రెండు అంశాలను ఉత్పత్తి ఖాతా వేరుగా తయారుచేసేటప్పుడు ఆ ఖాతాలో చూపాలి. అయితే పరీక్షా పత్రంలో వర్తకపు, లాభనష్టాల ఖాతాలు తయారు చేయమని అడిగినపుడు, ఈ రెండు అంశాలను లాభనష్టాల ఖాతాలో చూపటం ఆనవాయితీ (స్థూలలాభం కనుక్కొనే ముందు ఉత్పత్తి చేసిన సరుకు వ్యయాన్ని కనుక్కో వలసిన అవసరం లేనప్పుడు).

**ఉదాహరణ – 3**

రమణపుస్తకాలలో డిసెంబరు 31, 1989 నాటికి కింద పేర్కొన్న నిల్వలు ఉన్నాయి.

| జనవరి 1, 1989 న నిల్వలు : | రూ. |
|---|---|
| ముడిసరుకు | 15,000 |
| తయారీలో ఉన్న సరుకు | 8,000 |
| తయారయిన సరుకు | 25,000 |
| ముడిసరుకు కొనుగోళ్ళు | 90,000 |
| పై దానిపై రవాణా | 2,500 |
| ఉత్పాదన వేతనాలు | 48,000 |
| ఫ్యాక్టరీ ఆవిరి, నీరు | 2,000 |
| ప్లాంటు యంత్రాల పై తరుగుదల | 3,000 |
| ప్లాంటు యంత్రాలకు మరమ్మతులు | 500 |
| ఫ్యాక్టరీ అద్దె | 6,000 |
| అమ్మకాలు | 2,00,000 |
| లోనికి వాపసులు | 2,000 |
| వెలుపలికి వాపసులు | 2,500 |
| విద్యుచ్ఛక్తి | 3,500 |
| **డిసెంబరు 31, 1989 న నిల్వలు :** | |
| ముడిసరుకు | 12,000 |
| తయారీలో ఉన్న సరుకు | 10,000 |
| తయారయిన సరుకు | 30,000 |

పై వివరాల నుంచి డిసెంబరు 31, 1989 న అంతమయ్యే సంవత్సరానికి ఉత్పత్తి ఖాతా, వర్తకపు ఖాతా తయారు చేయండి.

BRAOU

డిసెంబరు 31, 1989న అంతమయ్యే సం॥నికి రమణ

ఉత్పత్తి ఖాతా

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To తయారీలో ఉన్న సరుకు – ప్రారంభ నిల్వ | | 8,000 | By తయారీలో ఉన్న సరుకు-ముగింపు | | 10,000 |
| To ఉపయోగించిన మెటీరియల్సు ప్రారంభ నిల్వ | 15,000 | | By ఉత్పత్తి అయిన సరుకు వ్యయం- (వర్తకపు ఖాతాకు మళ్ళింపు) | | 1,54,000 |
| కూ. కొనుగోళ్ళు (వాపసులు తీసి వేయగా) | 87,500 | | | | |
| | 1,02,500 | | | | |
| తీ॥ ముగింపు నిల్వ | 12,000 | 90,500 | | | |
| To రవాణా | | 2,500 | | | |
| To ఉత్పాదనవేతనాలు | | 48,000 | | | |
| To ప్రవర్తక శక్తి | | 3,500 | | | |
| To ఆవిరి, నీరు | | 2,000 | | | |
| To ఫ్యాక్టరీ అద్దె | | 6,000 | | | |
| To ప్లాంటు, యంత్రాల మరమ్మతులు | | 500 | | | |
| To ప్లాంటు యంత్రాలపై తరుగుదల | | 3,000 | | | |
| | | 1,64,000 | | | 1,64,000 |

డిసెంబరు 31, 1989న అంతమయ్యే సం॥నికి రమణ

ఉత్పత్తి ఖాతా

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To తయారైన సరుకు ప్రారంభపు నిల్వ | | 25,000 | By అమ్మకాలు | 2,00,000 | |
| | | | తీ॥ వాపసులు | 2,000 | |
| | | | | | 1,98,000 |
| " ఉత్పత్తి వ్యయం | | 1,54,000 | | | |
| " స్థూల లాభం (లాభనష్టంఖాతాకు మళ్ళింపు) | | 49,000 | By తయారైన సరుకు ముగింపు నిల్వ | | 30,000 |
| | | 2,28,000 | | | 2,28,000 |

BRAOU

## 13.10 వర్తకపు ఖాతా ముగింపు పద్దులు

ఇది వరకే చెప్పినట్లుగా, వివిధ నామ మాత్రపు ఖాతాలు (రాబడి అంశాలు) వర్తక లాభ నష్టాల ఖాతాలకు మళ్ళించడానికి అవసరమయ్యే చిట్టా పద్దులను ముగింపు పద్దులని అంటాం. ఈ పద్దులు ఖాతాలను ముగించటానికి ఉపయోగపడతాయి. అందుకే ముగింపు పద్దులని అంటాం. ఒక ఖాతాలోని నిల్వను మరొక ఖాతాకు మళ్ళించేటప్పుడు, డెబిట్ నిల్వ ఉన్న ఖాతాను క్రెడిట్ చేసి, క్రెడిట్ నిల్వ ఉన్న ఖాతాను డెబిట్ చేయాలి. ఈ విధంగా ఖాతాలను ముగించవచ్చు. వర్తకపు ఖాతాలో వచ్చే అంశాలకు సంబంధించిన ముగింపు పద్దులు ఈ విధంగా ఉంటాయి.

1. కొనుగోలు వాపసుల ఖాతా Dr.
   To కొనుగోళ్ళ ఖాతా
   (కొనుగోలు వాపసులను కొనుగోలు ఖాతాకు మళ్ళించినందువల్ల)

2. అమ్మకాల ఖాతా Dr.
   To అమ్మకాల వాపసుల ఖాతా
   (అమ్మకాల వాపసులను అమ్మకాల ఖాతాకు మళ్ళించి నందువల్ల)

3. వర్తకపు ఖాతా Dr.
   To ప్రారంభ సరుకు ఖాతా
   To కొనుగోళ్ళ ఖాతా (నికరం)
   To ఖర్చుల ఖాతాలు (వేర్వేరుగా)
   (పై ఖాతాలను వర్తకపు ఖాతాకు మళ్ళించి నందుకు)

4. అమ్మకాలు(నికరం) ఖాతా Dr.
   To వర్తకపు ఖాతా
   (అమ్మకాల ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు)

గమనిక :– ముగింపు సరుకు ఏ ఖాతాకు చెందిన నిల్వకాదు. సంవత్సరాంతాన అమ్మకం కాక మిగిలిన సరుకు విలువ. దీన్ని సర్దుబాటు పద్దు ద్వారా పుస్తకాలలోకి తేవడం జరుగుతుంది. అందువల్ల ఈ అంశానికి ముగింపు పద్దు లేదు.

5. ఇప్పుడు వర్తకపు ఖాతా స్థూల లాభం (లేదా స్థూల నష్టం) తెలియ జేస్తుంది. దీన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది.

స్థూల లాభానికి పద్దు :

వర్తకపు ఖాతా Dr.
   To లాభ నష్టాల ఖాతా
   (స్థూల లాభాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)

స్థూల నష్టం ఉన్నట్లయితే పై పద్దును తిప్పి రాయాలి (Reverse Entry)

ఉదాహరణ –4.
ఉదాహరణ 2 లోఉన్న అంశాలకు ముగింపు పద్దులు రాయండి.

BRAOU

జవాబు

చిట్టా

| | | | | |
|---|---|---|---|---|
| 1989 | | | రూ. | రూ. |
| డిసెం. 31 | కొనుగోలు వాపసుల ఖాతా Dr. | | 5,000 | |
| | To కొనుగోళ్ళ ఖాతా | | | 5,000 |
| | (కొనుగోలు వాపసులను కొనుగోళ్ళకు మళ్ళించినందుకు) | | | |
| | అమ్మకాల ఖాతా Dr. | | 7,000 | |
| | To అమ్మకాల వాపసుల ఖాతా | | | 7,000 |
| | (అమ్మకాల వాపసులను అమ్మకాల ఖాతాకు మళ్ళించి నందుకు) | | | |
| | వర్తకపు ఖాతా Dr. | | 2,47,000 | |
| | To ప్రారంభ సరుకు ఖాతా | | | 30,000 |
| | To. కొనుగోళ్ళ ఖాతా | | | 2,02,000 |
| | To రవాణా ఖాతా | | | 12,000 |
| | To సుంకం,. క్లియరింగ్ ఛార్జీల ఖాతా | | | 3,000 |
| | (పై ఖాతాలను వర్తకపు ఖాతాకు మళ్ళించి నందుకు) | | | |
| | అమ్మకాల ఖాతా Dr. | | 3,10,000 | |
| | To వర్తకపు ఖాతా | | | 3,10,000 |
| | (అమ్మకాల ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు) | | | |
| | వర్తకపు ఖాతా Dr. | | 94,000 | |
| | To లాభ నష్టాల ఖాతా | | | 94,000 |
| | (స్థూల లాభాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | | |

## 13.11 వర్తకపు ఖాతా లాభాలు

1. అమ్మిన సరుకు వ్యయంపై స్థూల లాభ శాతాన్ని లెక్కకట్టి, తద్వారా అను కొన్న మేరకు స్థూల లాభం వచ్చిందీ, లేనిదీ వ్యాపారస్తుడు తెలుసుకోగలుగుతాడు.
2. సరుకు ప్రారంభ, ముగింపు నిల్వలను పోల్చి చూడటం ద్వారా కొనుగోళ్ళు సరయిన పద్ధతిలో జరిగిందీ లేనిదీ తెలుసుకో వచ్చు.
3. వ్యయాలకు, రాబడికి ఉన్న సంబంధాన్ని తెలుసుకోడానికి వర్తకపు ఖాతా వ్యాపారస్తునికి దోహదం చేస్తుంది.

BRAOU

4. ఒక సంవత్సరపు అమ్మకాలను వెనుకటి సంవత్సరపు అమ్మకాలతో పోల్చి చూడటానికి ఉపయోగపడుతుంది.

5. స్థూల లాభానికి అమ్మకాలకు గల నిష్పత్తి సంస్థ లాభార్జన శక్తి, నిర్వహణ సామర్థ్యాలను కొలిచేందుకు ఉపయోగిస్తుంది. ఈ నిష్పత్తి ఎంత, ఎక్కువగా ఉంటే అంత ఎక్కువ సామర్థ్యమున్నట్లు.

## 13.12 సారాంశం

స్థూల లాభాన్ని (లేదా స్థూలనష్టాన్ని) తెలుసుకొనేందుకుగాను ప్రతిగణక సంవత్సరాంతానా వర్తకపు ఖాతాను తయారు చేస్తారు. వర్తకపు సంస్థల వర్తకపు ఖాతా డెబిట్ వైపు ప్రారంభపు సరుకు, వాపసులు పోగా మిగిలిన కొనుగోళ్ళు,కొనుగోళ్ళ మీద ప్రత్యక్ష ఖర్చులు చూపుతుంది. వర్తకపు ఖాతా క్రెడిట్ వైపు వాపసులుపోగా మిగిలిన అమ్మకాలను, ముగింపు సరుకును చూపుతుంది. ఖరీదు ధర లేదా మార్కెట్ ధర ఈ రెండింటిలో ఏది తక్కువ ఉంటే దాని ప్రకారం ముగింపు సరుకు మూల్యాంకనం జరుగుతుంది. వర్తకపు ఖాతాలో నిల్వ స్థూలలాభాన్ని లేదా స్థూలనష్టాన్ని తెలుపుతుంది. దీన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్లిస్తారు. ఉత్పత్తి చేసిన సరుకుల కాస్ట్‌ను కనుక్కొనేందుకు ఉత్పత్తి ఖాతాను తయారు చేస్తారు.

ప్రారంభంలో ఉన్న కొనసాగుతున్నవని, వినియోగించిన ముడిపదార్థాలు, కొనుగోళ్ళమీద ప్రత్యక్ష ఖర్చులు, మిగతా ఉత్పత్తి ఖర్చులు ఉత్పత్తి ఖాతా డెబిట్ వైపున చూపుతారు. తుక్కు అమ్మకంపై వచ్చిన ఆదాయం, ముగింపునాడు కొనసాగుతున్నవని ఉత్పత్తి ఖాతా క్రెడిట్ వైపున చూపుతారు. ఉత్పత్తి ఖాతానిల్వ ఆ సంవత్సర కాలంలో ఉత్పత్తిచేసిన సరుకులు కాస్ట్‌ను తెలుపుతుంది. దీన్ని వర్తకపు ఖాతాకు మళ్ళిస్తారు

## 13.13 అవగాహన ప్రశ్నలకు జవాబు

(1) (i) జవాబు - రూ. 24,000
(ii) జవాబు - రూ. 30,000
(iii) జవాబు - రూ. 93,000

## 13.14 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A) చిన్న ప్రశ్నలు

1. వర్తకపు ఖాతా అంటే ఏమిటి ?
2. ప్రత్యక్ష ఖర్చులు అంటే ఏమిటి ?
3. వర్తకపు ఖాతాలో క్రెడిట్ వైపున ఏఏ అంశాలను తీసుకొంటారు.
4. సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు అంటే ఏమిటి ?
5. ఖాతా పుస్తకాలలో ముగింపుసరుకును ఏ విధంగా రికార్డు చేస్తారు ?
6. స్థూల లాభం అంటే ఏమిటి ?
7. ఉత్పత్తి ఖాతా అంటే ఏమిటి ?
8. వర్తకపు ఖాతాలో డెబిట్ వైపున చూపే అంశాలను పేర్కొనండి
9. వర్తకపు ఖాతాను ముగించే పద్దులు ఇవ్వండి.

B) వ్యాస రూప ప్రశ్నలు

10. ఒక ఉత్పత్తి సంస్థ ఉత్పత్తి ఖాతా, వర్తకపు ఖాతాల నమూనాను ఇవ్వండి.
11. వర్తకపు ఖాతాను తయారు చేయడం వల్ల ప్రయోజనాలేమిటి ?

BRAOU

అభ్యాసాలు

1. ఈ కింది వివరాలనుంచి అమ్మిన సరుకుల విలువను లెక్కించండి.

| | రూ. |
|---|---|
| ప్రారంభ సరుకులు | 22,000 |
| కొనుగోళ్ళు | 1,75,000 |
| కొనుగోలు రవాణా | 5,000 |
| ముగింపుసరుకు | 25,000 |
| అమ్మకాలు | 2,30,000 |

(జవాబు : రూ. 1,77,000)

1. ఈ కింది వివరాలనుంచి మార్చి 31, 1989 తో అంతమైన సంవత్సరానికి వర్తకపు ఖాతాను తయారు చేయండి

| | రూ. |
|---|---|
| 1988 ఏప్రిల్ 1న ఉన్న సరుకు | 25,000 |
| కొనుగోళ్ళు | 1,90,000 |
| అమ్మకాలు | 3,10,000 |
| ఫ్రైట్, రవాణా | 10,500 |
| ఆక్ట్రాయి ఖర్చులు | 300 |
| అమ్మకాల రవాణా | 3,000 |
| కొనుగోలు రవాణా | 2,000 |

1989 మార్చి 31 న రూ. 21,000 ల సరుకు ఉన్నది. పై వాటికి ముగింపు పద్దులను కూడా ఇవ్వండి.

(జవాబు : స్థూల లాభం రూ. 1,06,200)

3. 1989 డిశంబరు 31వ వెంకటేష్ పుస్తకాలలో కింది నిల్వలు ఉన్నాయి.

| | |
|---|---|
| 1989, జనవరి 1 న నిల్వలు : | |
| ముడిసరుకులు | 18,000 |
| తయారీలో ఉన్నపని | 9,000 |
| తయారైన సరుకులు | 30,000 |
| ముడి సరుకుల కొనుగోలు | 1,00,000 |
| పై వాటి పై రవాణా | 2,000 |
| వేతనాలు | 60,000 |
| శక్తి | 4,000 |
| యంత్రాలకు మరమ్మతులు | 500 |
| అమ్మకాలు | 2,50,000 |
| యంత్రాలపై తరుగుదల | 2,500 |
| కర్మాగార భవనాలపై తరుగుదల | 2,000 |
| కర్మాగార భీమా | 800 |
| కర్మాగార చిల్లర ఖర్చులు | 1,200 |
| తుక్కు అమ్మకం | 1,500 |

1989 డిసెంబరు 31న సరుకు విల్వలు ఈ విధంగా ఉన్నాయి :

| | |
|---|---|
| ముడి సరుకులు | 15,000 |
| తయారీలో ఉన్న పని | 10,000 |
| తయారైన సరుకులు | 25,000 |

ఉత్పత్తి ఖాతాను తయారు చేయండి

(జవాబు : తయారైన సరుకుల ధర : 1,73,500, స్థూల లాభం : రూ. 71,500)

## 13.15 పదకోశం

1. ముగింపు పద్దులు : నామ మాత్రపు ఖాతాలను – వర్తకపు లాభనష్టాల ఖాతాలకు బదిలీ చేయటానికి గాను రాసే పద్దులే ముగింపు పద్దులు.

2. అమ్మిన సరుకుల వ్యయం : ఇది కొనుగోలు చేసిన సరుకుల ఖరీదుకు, అమ్ముడు పోకుండా మిగిలి ఉన్న సరుకుల విలువకు మధ్య ఉన్న వ్యత్యాసం.

3. స్థూల లాభం : అమ్మిన సరుకుల వ్యయం కంటే అధికంగా ఉన్న అమ్మకాల ఆదాయం.

4. ఉత్పత్తి ఖాతా : ఉత్పత్తి చేసిన సరుకుల వ్యయాన్ని తెలుకొనేందుకుగాను తయారు చేసే ఖాతా .

5. వర్తకపు ఖాతా : స్థూల లాభాన్ని లేదా స్థూల నష్టాన్ని తెలుసుకొనేందుకు తయారు చేసే ఖాతా.

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ.
అనువాదం : శ్రీ పి. దివాకరరావు.

BRAOU

# భాగం – 14 : లాభ నష్టాల ఖాతా

విషయ క్రమం


14.0 ఉద్దేశాలు

14.1 పరిచయం

14.2 లాభనష్టాల ఖాతా నమూనా

14.3 లాభ నష్టాల ఖాతా కొత్తనమూనా

14.4 కొన్ని ముఖ్యాంశాలు

- 14.4.1 వేతనాలు, జీతాలు
- 14.4.2 అనుత్పాదక వేతనాలు
- 14.4.3 యంత్రాల స్థాపనకు, లేదా ఫర్నీచరు తయారుకు లేదా భవన నిర్మాణానికి చెల్లించిన వేతనాలు.
- 14.4.4 రవాణా
- 14.4.5 వినియోగ పరచబడిన సామాగ్రి
- 14.4.6 రాయల్టీలు
- 14.4.7 ప్యాకింగ్ ఖర్చులు
- 14.4.8 బీమా
- 14.4.9 వర్తకపు ఖర్చులు, కార్యాలయపు ఖర్చులు
- 14.4.10 శాంపిల్స్ (నమూనా)
- 14.4.11 అప్రెంటిస్ ప్రీమియం
- 14.4.12 ఆదాయపు పన్ను

14.5 లాభ నష్టాలఖాతా ముగింపు పద్దులు

14.6 సొంతవాడకాల ఖాతా ముగించడం

14.7 సారాంశం

14.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

14.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

14.10 పదకోశం.


B R A O U

## 14.0 ఉద్దేశాలు

ఈ భాగంలో లాభనష్టాల ఖాతా, దాన్ని తయారుచేయడానికి అవసరమయ్యే ముగింపు పద్దుల గురించి వివరించడమైంది. ఈ భాగం చదివి ఇందులో ఇచ్చిన ఉదాహరణలను అర్థం చేసుకొన్న తరువాత మీరు :

- లాభ నష్టాల ఖాతా తయారు చేస్తారు,
- లాభ నష్టాల ఖాతాకు ముగింపు పద్దులు రాయగలుగుతారు.

## 14.1 పరిచయం

గత భాగంలో, మీకు, లాభనష్టాల ఖాతా మొదటి విభాగం అంటే వర్తకపు ఖాతాతో పరిచయమైంది. ఈ భాగంలో రెండో విభాగమైన లాభనష్టాల ఖాతా గురించి, దాన్ని తయారు చేయడానికి అవసరమయ్యే ముగింపు పద్దుల గురించి తెలుసుకొంటారు.

లాభ నష్టాల ఖాతాను వ్యాపార కార్యకలాపాల నికర ఫలితాన్ని అంటే నికర లాభం లేదా నికర నష్టం చూపటానికి ఉద్దేశించడమైంది. ఇది వర్తకపు ఖాతా నుంచి మళ్ళించిన స్థూల లాభం లేదా స్థూల నష్టంతో ప్రారంభమవుతుంది. స్థూల లాభాన్ని క్రెడిట్ వైపు చూపించడం జరుగుతుంది. ఒకవేళ వర్తకపు ఖాతా స్థూల నష్టాన్ని చూపితే, దాన్ని డెబిట్ వైపు చూపుతాం. ప్రస్తుత అకౌంటింగ్ కాలానికి సంబంధించిన అన్ని ఖర్చులు, నష్టాలు (ఇదివరకే వర్తకపు

ఖాతాకు డెబిట్ అయినవి తప్ప) లాభనష్టాల ఖాతా డెబిట్ వైపుకు మళ్ళిస్తారు. సాధారణంగా, కార్యాలయ ఖర్చులయిన జీతాలు, అద్దె, పన్నులు, ముద్రణ, స్టేషనరీ మొ॥నవి మొదట తీసుకోవటం జరుగుతుంది. ప్రకటన ఖర్చులు కమీషను, అమ్మకాలపై రవాణా మొ॥నవి అమ్మకపు / పంపిణీ ఖర్చులు, ఇచ్చిన డిస్కౌంట్, చెల్లించిన వడ్డీ మొదలయిన ఆర్థిక పరమైన ఖర్చులు, అగ్ని ప్రమాదం , దొంగతనం మొ॥ వాటివల్ల నష్టాలను తరవాత తీసుకోవడం జరుగుతుంది. మొత్తం ఆదాయాలు, లాభాలను (అమ్మకాలు తప్ప) లాభ నష్టాల ఖాతా క్రెడిట్ వైపుకు మళ్ళించడం జరుగుతుంది. ఉదా॥ వచ్చిన కమీషను, వచ్చిన డిస్కౌంట్, వచ్చిన వడ్డీ మొ॥నవి. ఇప్పుడు, లాభ నష్టాల ఖాతాలోని నిల్వ నికర లాభాన్ని కాని నికర నష్టాన్ని కాని తెలియచేస్తుంది. క్రెడిట్ వెరసి డెబిట్ వెరసి కంటే ఎక్కువగా ఉన్నప్పుడు, ఆ వ్యత్యాసం నికర లాభాన్ని తెలుపుతుంది. దీన్ని డెబిట్ వైపున "నికరలాభం – మూలధనం ఖాతాకు మళ్ళింపు" అని రాస్తాం. డెబిట్ వెరసి క్రెడిట్ వైపు వెరసి కంటే అధికంగా ఉంటే, ఆ వ్యత్యాసం నికర నష్టాన్ని సూచిస్తుంది. దీన్ని క్రెడిట్ వైపు, "By నికర నష్టం – మూలధనం ఖాతాకు మళ్లింపు" అని రాస్తాం. ఈ విధంగా ఖాతా నిల్వ, నికర లాభం కాని, నికర నష్టం కాని, యజమాని మూలధనం ఖాతాకు మళ్ళించడం ద్వారా లాభ నష్టాల ఖాతాను ముగిస్తాం.

## 14.2 లాభ నష్టాల ఖాతా నమూనా

లాభ నష్టాల ఖాతా నమూనా ఈ విధంగా ఉంటుంది.

----------- న అంతమయ్యే కాలానికి -------------

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

| వివరాలు | మొత్తం | మొత్తం | వివరాలు | మొత్తం | మొత్తం |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | రూ. | రూ. |
| To స్థూలనష్టం (ఏదైనా ఉంటే | | | By స్థూల లాభం | | |
| " జీతాలు | | | " వచ్చిన కమీషను | | |
| " అద్దె, రేట్లు, పన్నులు | | | " వచ్చిన వడ్డీ | | |
| " ముద్రణ స్టేషనరీ | | | " వచ్చిన డిస్కౌంటు | | |
| " తంతి తపాలా | | | " ఇతర ఆదాయాలు లాభాలు | | |
| " న్యాయ సంబంధమైన ఖర్చు (legal expenses) | | | " నికర నష్టం(ఏదైనా ఉంటే) -- మూలధనం ఖాతాకు మళ్లింపు | | |
| " బీమా | | | | | |
| " లైటింగ్ | | | | | |
| " ప్రకటనలు | | | | | |
| " చెల్లించిన కమీషను | | | | | |
| " అమ్మకాలపై రవాణా | | | | | |
| " ప్రయాణపు ఖర్చులు | | | | | |
| " ఇచ్చిన డిస్కౌంటు | | | | | |
| " ఇచ్చిన వడ్డీ | | | | | |
| " మరమ్మతులు, నవీకరణాలు | | | | | |
| " ఆస్తులపై తరుగుదల | | | | | |
| " అగ్నివల్ల నష్టం | | | | | |
| " దొంగతనం వల్ల నష్టం | | | | | |
| " ఇతర ఖర్చులు నష్టాలు | | | | | |
| " నికర లాభం –మూలధనం ఖాతాకు మళ్లింపు | | | | | |

సూచనలు (1) పైన చూపిన అంశాలే కాక రాని బాకీలకోసం ఏర్పాటు, డిస్కౌంట్లకోసం ఏర్పాటు, మూలధనం పై వడ్డీ, సొంతవాడకాలపై వడ్డీ మొదలయిన ఇతర అంశాలను కూడా లాభ నష్టాల ఖాతాలో వేస్తాం.



BRAOU

వర్తకపు లాభ నష్టాల ఖాతాలు తయారు చేసే ముందు చేయ వలసిన కొన్ని సర్దుబాట్ల కారణంగా ఈ అంశాలు వస్తాయి. వీటి గురించి 16,17 భాగాలలో తెలుసుకుందాం

2. వర్తకపు ఖాతా, లాభ నష్టాల ఖాతా కలిసి గానీ వేర్వేరుగా గానీ తయారు చేయవచ్చు. ఒకే ఖాతాగాతయారు చేస్తే దాని శీర్షిక ఈ విధంగా ఉంటుంది

(తేదీ) న అంతమయ్యే కాలానికి (పేరు)

----------- ----------

వర్తకపు లాభ నష్టాల ఖాతా

## 14.3 లాభ నష్టాల ఖాతా కొత్త నమూనా

పై పద్ధతిలో వివిధ రాబడి అంశాలను నిలువుగా, అంటే ఖాతా వలె, ప్రదర్శించడం జరిగింది. నవీనకాలంలో వివిధ వివరాలను నివేదిక రూపంలో ప్రదర్శించే ఉద్దేశం కనిపిస్తున్నది. ఈ నివేదికను ఆదాయపు నివేదిక అంటారు. దీని నమూనా ఈ విధంగా ఉంటుంది.

(తేదీ) న అంతమయ్యే కాలానికి (పేరు)

----------- ----------

ఆదాయపు నివేదిక

| వివరాలు | మొత్తం | మొత్తం | మొత్తం |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| అమ్మకాలు | | | ... |
| తీ. అమ్మకాల వాపసులు | | | ... |
| తీ. అమ్మిన సరుకు వ్యయం | | | ... |
| ప్రారంభ సరుకు | | ... | |
| కూ. కొనుగోళ్ళు | ... | | |
| తీ. కొనుగోలు వాపసులు | ... | ... | |
| ప్రత్యక్ష ఖర్చులు | | ... | |
| తీ. ముగింపు సరుకు | | ... | .... |
| స్థూల లాభం | | | .... |
| తీ. పరిపాలనా ఖర్చులు జీతాలు | ... | | |
| అద్దె, రేట్లు, పన్నులు | ... | ... | |
| అమ్మకపు ఖర్చులు | | | |
| ప్రకటనలు | ... | | |
| కమీషను మొ॥వి. | ... | ... | ... |
| పనుల వల్ల నికర ఆదాయం (Income from operations) | | | |
| కూ : ఇతర ఆదాయాలు : | | | |
| వచ్చిన వడ్డీ | ... | | |
| వచ్చిన కమీషను | ... | | |
| తీ. ఇతర తగ్గింపులు | | .... | |
| అగ్ని వల్ల నష్టం | | | ... |
| నికర ఆదాయం (Net Income) | | | ... |

BRAOU

## 14.4 కొన్ని ముఖ్యాంశాలు

వర్తక లాభ నష్టాల ఖాతాలను తయారు చేయడంలో క్రింది అంశాలను జాగ్రత్తగా గమనించాలి.

14.4.1 **వేతనాలు, జీతాలు :** వేతనాలను వర్తకపు ఖాతా డెబిట్ వైపు అంశంగా (ఉత్పత్తి ఖర్చు కాబట్టి), జీతాలను లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపు అంశంగా (పరిపాలన ఖర్చు కాబట్టి) తీసుకోవడం చూస్తాం. ఈ రెండూ కలిపి ఒకే అంశంగా ఇచ్చినప్పుడు ఏ విధంగా తీసుకోవాలో గమనించాలి. ఫ్యాక్టరీలో పనిచేసేవారి జీతాలు వేతనాలతో చేర్చినప్పుడు 'వేతనాలు జీతాలు' అనే మిశ్రమ అంశంగా ఇవ్వడం జరుగుతుంది. ఇట్లాంటి అంశాన్ని వర్తకపు ఖాతా డెబిట్ వైపు వేయాలి. ఇదే విధంగా, ఫ్యాక్టరీలో కాక ఇతర పనులు చేసే పని వారి వేతనాలు జీతాలతో చేర్చినప్పుడు, 'జీతాలు వేతనాలు' అనే మిశ్రమ అంశంగా ఇవ్వడం జరుగుతుంది. దీన్ని లాభ నష్టాల ఖాతాకు డెబిట్ వేయాలి.

14.4.2 **అనుత్పాదక లేదా ఉత్పాదన కాని వేతనాలు (un productive or Non-productive wages) :** ఉత్పత్తికి సంబంధం లేని పని చేసే కార్మికులకు చెల్లించే వేతనాలను అనుత్పాదక వేతనాలని వ్యవహరిస్తారు. వీటిని లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపున తీసుకోవాలి.

14.4.3 యంత్రాల స్థాపనకు, లేదా ఫర్నీచరు తయారుకు లేదా భవన నిర్మాణానికి చెల్లించిన వేతనాలు ఇది పెట్టుబడి ఖర్చు కాబట్టి వర్తకపు ఖాతాకు గాని లాభ నష్టాల ఖాతాకు గాని తీసుకోకూడదు. ఈ ఖర్చును సంబంధిత ఆస్తికి కలపాలి. ఈ ఖర్చు వేతనాల ఖాతాకు ఇది వరకే డెబిట్ అయివుంటే, ఆస్తి ఖాతా డెబిట్ వేసి వేతనాల ఖాతా క్రెడిట్ చేయడం ద్వారా రద్దు చేయాలి. అంటే ఈ మొత్తాన్ని వేతనాల నుంచి తగ్గించి (వర్తకపు ఖాతాలో), ఆస్తి అప్పుల పట్టీ లోని ఆస్తికి కలపాలి.

14.4.4 **రవాణా :** ఇది ప్రత్యక్ష ఖర్చు లేదా అమ్మకపు ఖర్చు కావచ్చు. కొన్న సరుకుపై చెల్లించినదయితే ప్రత్యక్ష ఖర్చుగా వర్తకపు ఖాతాలో తీసుకోవటం జరుగుతుంది. కొనుగోలు పై చెల్లించిన రవాణాను కేవలం 'రవాణా' అనిగాని 'లోపలికి లేదా లోనికి రవాణా' అని కూడా పిలుస్తారు. అమ్మకాలపై చెల్లించిన రవాణా అమ్మకపు ఖర్చు అయిన కారణంగా లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేయడం జరుగుతుంది. దీన్నే బయటకు లేదా వెలుపలికి రవాణా అని కూడా అంటారు.

14.4.5 **వినియోగ పడదగిన సామగ్రి లేదా కన్స్యూమబుల్ స్టోర్సు :** ఈ అంశం ఇంజిన్ ఆయిలు, కాటన్ వేస్టు ఇత్యాది సామగ్రికి ప్రాతినిధ్యం వహిస్తుంది. వాస్తవంగా వినియోగించిన స్టోర్సు విలువను వర్తకపు ఖాతాకు (లేదా ఉత్పత్తి ఖాతాకు) డెబిట్ చేస్తారు. చేతిలో ఉన్న లేదా మిగిలిన స్టోర్సును ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగా చూపిస్తారు.

14.4.6 **రాయల్టీలు :** ఇతరులకు చెందిన కొన్ని రకాలైన ఆస్తులను వాడుకొనే హక్కును ఇచ్చినందుకు గాను చెల్లించవలసిన మొత్తాన్ని "రాయల్టీ" అంటారు. ఉదా: భూమి నుంచి బొగ్గు తవ్వి తీసే హక్కు. ఈ చెల్లింపులు పరిమాణం లేదా అమ్మకాల ప్రాతిపదికగా జరుగుతాయి. పరిమాణ ప్రాతిపదికగా చెల్లించిన రాయల్టీలను వర్తకపు ఖాతాకు (ప్రత్యక్ష ఖర్చు అయినందున) మళ్ళించాలి. అమ్మకాల ప్రాతిపదికగా చెల్లింపు జరిగితే లాభ నష్టాల ఖాతాకు మళ్ళించాలి (అమ్మకపు ఖర్చు కాబట్టి). లెక్కలో ఏ విషయమూ స్పష్టంగా తెలియకపోతే వర్తకపు ఖాతాకు డెబిట్ చేసి తదనుగుణంగా సూచన రాయడం మంచిది.

14.4.7 **ప్యాకింగ్ ఖర్చులు :** ఇవి అమ్మకాలకు సంబంధించిన ఖర్చులు కాబట్టి, లాభ నష్టాల ఖాతాలో వేయాలి. అయితే అమ్మకానికి అనువయిన స్థితిని కల్పించేందుకైన తప్పని సరి ప్యాకింగు ఖర్చులను వర్తకపు ఖాతాకు మళ్ళించాలి.

14.4.8 **భీమా :** ఈ అంశం సముద్ర, అగ్ని ప్రమాదాల కోసం తీసుకొన్న పాలసీలపై చెల్లించే ప్రీమియములకు చెందింది. రవాణాలో ఉన్న కొన్న సరుకు, ఫ్యాక్టరీ భవనాలు, యంత్రాలు, వీటిపై చెల్లించే భీమాను ప్రత్యక్ష ఖర్చులుగా పరిగణించి వర్తకపు ఖాతాలో (లేదా ఉత్పత్తి ఖాతా) చూపించాలి. కార్యాలయ భవనం, ఫర్నీచరు పై చెల్లించే భీమా లాభ నష్టాల ఖాతాకు మళ్ళిస్తారు. కేవలం "భీమా" అని లెక్కలో ఇచ్చినప్పుడు లాభ నష్టాల ఖాతాలో చూపటం వాడుకగా వస్తున్నది.

14.4.9 **వర్తకపు ఖర్చులు, కార్యాలయపు ఖర్చులు :** సాధారణంగా ఈ రెండిటికీ వ్యత్యాసం పాటించరు. ఇవి వ్యాపారంలో సామాన్యంగా జరిగే సాదరు, స్వల్పమైన ఖర్చులు. అందువల్ల లాభ నష్టాల



BRAOU

ఖాతాలో వేస్తాం. అయితే అంకణాలో ఈ రెండు అంశాలు, "వర్తకపు ఖర్చులు" "కార్యాలయపు ఖర్చులు" ( లేదా చిల్లర ఖర్చులు లేదా సాధారణ ఖర్చులు లేదా సాదరు ఖర్చులు) ఉన్నాయనుకోండి వర్తకపు ఖర్చులను (ఉత్పత్తి ఖర్చుగా భావించి) వర్తకపు ఖాతాలో రెండో దాన్ని లాభ నష్టాల ఖాతాలో చూపాలి.

**14.4.10** శాంపిల్స్ (మచ్చు) : సాధారణంగా, అమ్మకాలను వృద్ధి చేయడానికి శాంపిల్స్‌ను ఉచితంగా పంచి పెడ్తారు. అట్లాంటప్పుడు శాంపిల్సుకయ్యే ఖర్చును లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తారు. (ఇది అమ్మకపు ఖర్చు అయినందున ) శాంపిల్స్ ముగింపు నిల్వ ఏదైనా ఉంటే ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగా చూపిస్తారు.

**14.4.11.** అప్రెంటీసు ప్రీమియం : ఇది అప్రెంటీసుల (సంస్థలో శిక్షణ పొందేవారు) నుంచి వసూలు చేసే ప్రీమియం. దీన్ని ఆదాయంగా పరిగణించి లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు చూపటం జరుగుతుంది. ఒకప్పుడు ప్రీమియం అప్రెంటీసులకు చెల్లించడం జరుగుతుంది. అప్పుడు ఖర్చుగా లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేయాలి.

**14.4.12** ఆదాయపు పన్ను : వ్యాపారంలోని లాభాలపై యజమాని చెల్లించే ఆదాయపు పన్నును వ్యక్తిగత ఖర్చుగా పరిగణించి సొంతవాడకాల ఖాతాకు డెబిట్ చేయాలి. లెక్కలో ప్రత్యేక అంశంగా ఇచ్చినప్పుడు మూలధనం నుంచి తగ్గించాలి (ఆస్తి అప్పులు పట్టీలో)

## 14.5 లాభ నష్టాల ఖాతా ముగింపు పద్దులు

ముగింపు పద్దుల ద్వారా సంవత్సరాంతాన గల వివిధ నామ మాత్రపు ఖాతాల నిల్వలను వర్తక లాభ నష్టాల ఖాతాలకు మళ్ళించాలని ఇది వరకే తెలుసుకొన్నాం. 13వ భాగం వర్తకపు ఖాతాను తయారు చేయడానికి అవసరమయ్యే పద్దులను గురించి చర్చించాం ఇప్పుడు లాభ నష్టాల ఖాతాకు చెందిన అంశాల ముగింపు పద్దులను గురించి తెలుసుకొంటాం.

1. లాభ నష్టాల ఖాతా Dr.
   To ఖర్చులు, నష్టాల ఖాతాలు (వేర్వేరుగా)
   (పై ఖాతాలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)
2. ఆదాయాలు లాభాల ఖాతా Dr. (వేర్వేరుగా)
   To లాభ నష్టాల ఖాతా
   (పై ఖాతాలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)

3. ఇప్పుడు లాభనష్టాల ఖాతా నికర లాభం (లేదా నికర నష్టం) చూపిస్తుంది. దీన్ని యజమాని మూలధనం ఖాతాకు మళ్ళించాలి.

   <u>నికర లాభానికి పద్దు :</u>
   లాభ నష్టాల ఖాతా Dr.
   To మూలధనం ఖాతా
   (నికర లాభాన్ని మూలధనం ఖాతాకు మళ్ళించినందుకు)

   <u>నికర నష్టానికి పద్దు :</u>
   మూలధనం ఖాతా Dr.
   To లాభ నష్టాల ఖాతా
   (నికర నష్టాన్ని మూలధనం ఖాతాకు మళ్ళించినందుకు)

## 14.6 సొంతవాడకాల ఖాతాను ముగించడం

యజమాని వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన మూలధనం, సొంత వాడకాల కోసం తీసుకున్న మొత్తాలు రికార్డు చేయడానికి యజమాని పేరున రెండు ఖాతాలు రాయడం జరుగుతుందని ప్రారంభంలో తెలుసుకున్నాం. ఈ రెండు ఖాతాలు మూలధనం ఖాతా, సొంత వాడకాల ఖాతా ప్రతిసంవత్సరం ఆఖరున సొంతవాడకాల ఖాతా మూలధనం ఖాతాకు మళ్ళించడం ద్వారా ముగుస్తుంది.

మూలధనం ఖాతా Dr.
To సొంతవాడకాల ఖాతా
(సొంతవాడకాల ఖాతాను మూలధనం ఖాతాకు మళ్ళించినందుకు)

సామాన్యంగా, మూలధనం సొంతవాడకాలు అంకణాలో వేరుగా ఇస్తారు. అట్లాంటప్పుడు, ఆస్తి అప్పుల పట్టీలో మూలధనం ఖాతా నుంచి సొంతవాడకాల ఖాతాను (అప్పుల వైపు) తగ్గించి చూపటం జరుగుతుంది.

ఉదాహరణ

కింద ఇచ్చిన R. రత్నాకర్ విల్వల నుంచి డిసెంబరు 31, 1989న అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు లాభనష్టాల ఖాతాలను తయారు చేయండి. అవసరమయ్యే ముగింపు పద్దులను కూడా రాయండి.

| | రూ. |
|---|---|
| ప్రారంభ సరుకు విల్వ | 15,000 |
| జీతాలు | 24,000 |
| సాదరు ఖర్చులు | 1,800 |
| అద్దె పన్నులు | 3,000 |
| కొనుగోళ్ళు | 92,000 |
| లోనికి రవాణా | 2,500 |
| ప్రకటనలు | 1,500 |
| అమ్మకాలు | 1,85,800 |
| ఇచ్చిన డిస్కౌంటు | 1,200 |
| వచ్చిన డిస్కౌంటు | 1,000 |

ముగింపు సరుకు రూ. 18,500 లకు విలువ కట్టడమైంది.

జవాబు

31-12-1989 న అంతమయ్యే సంవత్సరానికి R. రత్నాకర్
వర్తకపు లాభ నష్టాల ఖాతా

| Dr. | | | Cr. | | |
|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | | 15,000 | By అమ్మకాలు | | 1,85,800 |
| " కొనుగోళ్ళు | | 92,000 | " ముగింపు సరుకు | | 18,500 |
| " లోనికి రవాణా | | 2,500 | | | |
| " తేల్చిన స్థూలలాభం | | 94,800 | | | |
| | | 2,04,300 | | | 2,04,300 |
| To జీతాలు | | 24,000 | By తెచ్చిన స్థూల లాభం | | 94,800 |
| " అద్దె పన్నులు | | 3,000 | " వచ్చిన డిస్కౌంటు | | 1,000 |
| " సాదరు ఖర్చులు | | 1,800 | | | |
| " ప్రకటనలు | | 1,500 | | | |
| " ఇచ్చిన డిస్కౌంటు | | 1,200 | | | |
| " నికర లాభం (మూలధనం ఖాతాకు మళ్లింపు) | | 64,300 | | | |
| | | 95,800 | | | 95,800 |

BRAOU

### ముగింపు పద్దులు

| తేదీ | వివరాలు | | ఆ.పు సం. | డెబిట్ మొత్తం | క్రెడిట్ మొత్తం |
|---|---|---|---|---|---|
| | | | | రూ | రూ |
| 1989 డిసెం, 31, | వర్తకపు ఖాతా | Dr. | | 1,09,500 | |
| | To ప్రారంభ సరుకు ఖాతా | | | | 15,000 |
| | To కొనుగోళ్ళు ఖాతా | | | | 92,000 |
| | To లోపలి రవాణా ఖాతా | | | | 2,500 |
| | (పై ఖాతాలను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు) | | | | |
| | అమ్మకాల ఖాతా | Dr. | | 1,85,800 | |
| | To వర్తకపు ఖాతా | | | | 1,85,800 |
| | (అమ్మకాల ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు) | | | | |
| | లాభనష్టాల ఖాతా | Dr. | | 31,500 | |
| | To జీతాల ఖాతా | | | | 24,000 |
| | To అద్దె, పన్ను ఖాతా | | | | 3,000 |
| | To సాదరు ఖర్చుల ఖాతా | | | | 1,800 |
| | To ప్రకటనల ఖాతా | | | | 1,500 |
| | To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా | | | | 1,200 |
| | (పై ఖాతాలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | | | |
| | వచ్చిన డిస్కౌంట్ ఖాతా | Dr. | | 1,000 | |
| | To లాభనష్టాల ఖాతా | | | | 1,000 |
| | (వచ్చిన డిస్కౌంట్‌ను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | | | |
| | లాభ నష్టాల ఖాతా | Dr. | | 64,300 | |
| | To మూలధనం ఖాతా | | | | 64,300 |
| | (నికర లాభాన్ని మూలధనం ఖాతాకు మళ్ళించినందుకు) | | | | |

అవగాహన ప్రశ్న – 1

క్రింది వివరాలనుండి నికర లాభాన్ని కనుక్కోండి.

| | | |
|---|---|---|
| స్థూల లాభం ............ | రూ. | 80,000 |
| అమ్మకాలు ............ | రూ. | 1,30,500 |
| వివిధ ఖర్చులు ............ | రూ. | 60,500 |

అవగాహన ప్రశ్న – 2

క్రింది సమాచారం నుండి స్థూలలాభం, నికర లాభాలను కనుక్కోండి.

| | |
|---|---|
| ప్రారంభ సరుకు ................ | 20,500 |
| కొనుగోళ్ళు ................ | 45,000 |
| కొనుగోలు రవాణా ................ | 500 |
| అమ్మకాలు ................ | 65,500 |
| పరోక్ష ఖర్చులు ................ | 6,500 |
| కొనుగోలు వాపసులు ................ | 1,000 |
| అమ్మకాల వాపసులు ................ | 500 |



B R A O U

ముగింపు సరుకు . . . . . . . . . . . . 30,500

---

## 14.7 సారాంశం

నికర లాభాన్ని లేదా నికర నష్టాన్ని తెలుసుకోవడానికి లాభనష్టాల ఖాతాను తయారు చేస్తారు. వర్తకపు ఖాతానుంచి వచ్చిన స్థూలలాభాన్ని లాభనష్టాల ఖాతా క్రెడిట్ వైపున, స్థూలనష్టాన్ని డెబిట్ వైపున చూపుతారు. వర్తకపు ఖాతాలో డెబిట్ చేయని వినహా, అన్ని ఖర్చులను, నష్టాలను లాభనష్టాలఖాతా డెబిట్ వైపున చూపుతారు. అమ్మకాలు మినహా, మిగతా ఆదాయాలన్నింటిని క్రెడిట్ వైపున చూపుతారు.

లాభనష్టాల ఖాతానిల్వ నికరలాభాన్ని లేదా నికర నష్టాన్ని తెలుపుతుంది. దీన్ని మూలధనం ఖాతాకు బదిలీ చేస్తారు. లాభనష్టాల ఖాతా క్రెడిట్ నిల్వ నికర లాభాన్ని, డెబిట్ నిల్వ నికర నష్టాన్ని తెలుపుతుంది. వర్తకపు, లాభనష్టాల ఖాతాను విడివిడిగా తయారు చేయడం ఆధునిక ప్రవృత్తి.

## 14.8 అభ్యాసన ప్రశ్నలకు జవాబులు

1. జవాబు : రూ. 19,500
2. జవాబులు : i) స్థూల లాభం రూ. 30,500
   ii) నికర లాభం రూ. 24,000

## 14.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు
1. లాభ నష్టాల ఖాతా అంటే ఏమిటి ?
2. నికర లాభం అంటే ఏమిటి ?
3. లాభ నష్టాల ఖాతా ప్రయోజనాలు ఇవ్వండి ?

B. వ్యాస రూప ప్రశ్నలు
4. లాభనష్టాల ఖాతాకు ముగింపు పద్దులను రాయండి.

అభ్యాసాలు

1. Mr. సంజీవ్ ఎమ్.ఆర్ ట్రేడర్‌కు సంబంధించిన కింద ఇచ్చిన వివరాలతో 1987 సంవత్సరానికి - వర్తకపు ఖాతా, లాభనష్టాల ఖాతా లను తయారు చేయండి.

1987 జనవరి 31, న ఉన్న

| | | | |
|---|---|---|---|
| సరుకు - | 3,900 | ఆఫీస్ ఖర్చులు | 275 |
| కొనుగోళ్ళు | 6,425 | అమ్మకాలు | 16,800 |
| ఇచ్చిన డిస్కౌంట్ | 90 | జీతాలు | 347 |
| తపాలా | 248 | మరమ్మతులు | 215 |
| ఫ్రైట్ | 45 | వేతనాలు | 2,840 |
| వచ్చిన డిస్కౌంట్ | 85 | ఆర్జించిన కమీషన్ | 50 |
| కొనుగోలు వాపసులు | 200 | | |

(జవాబు : స్థూల లాభం - రూ. 2,542, నికర లాభం - 1,750 )



B R A O U

2. కింది వివరాలతో మార్చి 31, 1987 తో అంతమయ్యే సంవత్సరానికి Mr. రామకృష్ణ వర్తకపు, లాభ నష్టాల ఖాతాను తయారు చేయండి.

| | | | |
|---|---|---|---|
| ప్రారంభ సరుకు | 2,720 | వచ్చిన డిస్కౌంట్ | 627 |
| మూలధనం | 18,000 | తపాలా ఖర్చులు | 132 |
| అమ్మకాలు | 19,439 | భీమా | 119 |
| వాపసులు (Cr.) | 1,200 | ఆర్జించిన కమీషన్ | 390 |
| వేతనాలు | 1,510 | వచ్చిన వడ్డీ | 60 |
| వాపసులు (Dr.) | 1,000 | ఆస్తుల మీద తరుగుదల | 600 |
| రవాణా | 400 | | |
| కొనుగోళ్ళు | 10,492 | | |
| జీతాలు | 1,400 | | |
| ఫ్రైట్ | 120 | | |

(జవాబులు: స్థూల లాభం - రూ 4,397, నికర లాభం- రూ. 3,223)

## 14.10 పదకోశం

1. నికర లాభం : వ్యాపార నిమిత్తం ఖర్చుల మీద ఎక్కువగా ఉన్న మొత్తం రాబడి.

2. లాభ నష్టాల ఖాతా : నికర లాభాన్ని లేదా నికర నష్టాన్ని తెలుసుకొనేందుకు తయారు చేసే ఖాతా

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ.
అనువాదం : శ్రీ పి. దివాకరరావు.

B R A O U

# భాగం – 15 : ఆస్థి - అప్పుల పట్టీ

విషయక్రమం

15.0 ఉద్దేశాలు
15.1 పరిచయం
15.2 ఆస్థి అప్పుల పట్టీ
15.3 ఆస్తుల, అప్పుల వర్గీకరణ
15.4 ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను అప్పులను చూపే క్రమం
15.5 ఆస్తి అప్పుల పట్టీ స్వరూపం
15.6 ఆస్తి అప్పుల పట్టీ – ఆధునిక స్వరూపం
15.7 సారాంశం
15.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు
15.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
15.10 పదకోశం

## 15.0 ఉద్దేశాలు

i) వ్యాపార సంస్థ ఆర్థిక స్థితిని తెలియజేసే ఆస్థి అప్పుల పట్టీని గురించి,
ii) ఆస్తుల - అప్పుల వర్గీకరణల గురించి చర్చించడానికి ఈ భాగాన్ని ఉద్దేశించడమైంది.

ఈ భాగం చదివిన తరవాత మీరు :

- ఆస్తి అప్పుల పట్టీని తయారు చేస్తారు.
- ఆస్తుల, అప్పులను వర్గీకరించగలుగుతారు.

## 15.1 పరిచయం

గత భాగంలో లాభనష్టాల ఖాతా గురించి మీరు నేర్చుకొన్నారు. ఈ భాగంలో ఆస్థి అప్పుల పట్టీ గురించి తెలుసుకొంటారు.

వ్యాపారస్తుడు వర్తకపు, లాభనష్టాల ఖాతాలను తయారు చేసిన తరవాత అదనపు సమాచారాన్ని తెలుసుకోడానికి 'ఆస్తి అప్పుల పట్టీ' అనే ఒక నివేదికను కూడా తయారు చేస్తాడు. ఇది వ్యాపారపు ఆర్థిక స్థితిని తెలియ చేస్తుంది. కాబట్టి దీన్ని ఆస్థి అప్పుల పట్టీ లేదా స్థితి నివేదిక (Position Statement) అని అంటారు.

## 15.2 ఆస్థి అప్పుల పట్టీ (Balance Sheet)

BRAOU

వర్తకపు , లాభ నష్టాల ఖాతా ఒక నిర్దిష్ట కాలంలో జరిగిన వ్యాపారం కార్యకలాపాల నికర ఫలితాన్ని నిర్ణయించడానికి వ్యాపారస్తునికి సహాయ పడుతుంది. కాని వ్యాపారస్తుడు ఈ సమాచారాన్నే కాక వ్యాపారపు ఆర్థిక స్థితిని కూడా తెలుసుకోవాలని కోరుకుంటాడు. వ్యాపార కార్యకలాపాలను నడపడానికి ప్రస్తుతం ఉపయోగిస్తున్న నిధులు ఏఏ మూలాల నుంచి వచ్చింది, ఆ నిధులు ప్రస్తుతం ఏ రూపంలో ఉన్నదీ తెలుసుకోవాలనే ఆసక్తి వ్యాపారస్తునికి ఉంటుంది. కాబట్టి వర్తకపు, లాభ నష్టాల ఖాతాను తయారు చేసిన తరవాత వ్యాపారస్తుడు పైన పేర్కొన్న అదనపు సమాచారాన్ని కూడా తెలుసుకోడానికి 'ఆస్తి అప్పుల పట్టీ' అనే ఒక నివేదికను కూడా తయారు చేస్తాడు. ఇది వ్యాపారపు ఆర్థికస్థితిని తెలియజేస్తుంది. కాబట్టి దీన్ని (ఆస్తి, అప్పుల పట్టీ) 'స్థితి నివేదిక' (Position Statement) అనికూడా అంటారు. కాబట్టి ఆస్తి అప్పుల పట్టీని ఒక నిర్దిష్ట తేదీనాడు వ్యాపారపు ఆర్థిక స్థితిని చూపే నివేదికగా నిర్వచించవచ్చు. ఇది వ్యాపారంలో ఏమి ఉన్నదీ (ఆస్తులు), వ్యాపారం ఏమి ఇవ్వవలసి ఉన్నదీ (ఋణబాధ్యతలు) చూపుతుంది.

నికర లాభాన్ని లేదా నికర నష్టాన్ని కనుక్కోవడానికి వర్తకపు సరుకులకు సంబంధించిన అన్ని ఖాతాలను - అంటే ప్రారంభపు సరుకు, కొనుగోళ్ళు, అమ్మకాలు మొ॥ నామ మాత్రపు ఖాతాలన్నిటితో పాటు వర్తకపు, లాభ నష్టాల ఖాతాలో చూపించవలసివుంటుందని ఇంతకు ముందే తెలుసుకొన్నాం. నికర లాభాన్ని లేదా నికరనష్టాన్ని యజమాని మూలధనం ఖాతాకు బదిలీ చేస్తారు. వర్తకపు లాభనష్టాల ఖాతాలో చూపిన ఖాతాలు కాక ఇంకా అంకణాలో మిగిలివుండే ఖాతాలు వ్యక్తిగత ఖాతాలు, వాస్తవిక ఖాతాలు మాత్రమే. అవి గణక కాలపు చివరి రోజున ఉన్నటువంటి ఆస్తులకు లేదా అప్పులకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఇట్లాంటి ఆస్తులన్నింటిని, అప్పులన్నింటిని మూలధనంతో పాటు ఒక వర్గీకృత పద్ధతిలో ఆస్తి అప్పుల పట్టీలో చూపుతారు.

ఆస్తి అప్పుల పట్టీని నిలువుగా రెండు భాగాలుగా విభజిస్తారు. ఎడమ చేతి వైపు విభాగాన్ని "అప్పులు లేదా బాధ్యతల " వైపని , కుడి చేతివైపు విభాగాన్ని "ఆస్తుల" వైపని అంటారు. మూలధనం, అప్పులను ఎడమచేతివైపున వివిధ ఆస్తులను కుడిచేతివైపున చూపడం ఆచారం. ఆస్తి అప్పుల పట్టీలో విలంబితరాబడి ఖర్చుల వంటి కొన్ని అంశాలు కూడా ఉంటాయి. గమనించవలసిన విషయమేమిటంటే, ఆస్తి అప్పుల పట్టీ అనేది మీరు ఈ కోర్సు ప్రారంభంలో నేర్చుకొన్న గణక సమీకరణాన్ని అంటే మూలధనం + అప్పులు = ఆస్తులను సవివరంగా చూపడం మాత్రమే. వ్యాపారసంస్థకు ఉన్న ఆస్తులు అది చెల్లించవలసిన అప్పుల ( మూలధనంతో కలుపుకొని) కు సమానం కాబట్టి, ఆస్తి అప్పుల పట్టీ రెండు వైపులు సమానంగా ఉంటాయి.

గమనించవలసిన ఇంకొక విషయమేమిటంటే ఆస్తి అప్పుల పట్టీ అనేది ఆవర్జాలో ఉన్న ఒక ఖాతా కాదు. ఇది కేవలం ఒక నిర్దిష్ట తేదీనాడు ( అంటే ఒక నిర్దిష్ట సమయాన) సంస్థ ఆర్థిక స్థితిని చూపే నివేదిక మాత్రమే. ఆ నిర్దిష్ట సమయానికి ముందు లేదా తరవాత సంస్థ ఆర్థిక స్థితి వేరుగా ఉండవచ్చు. ఎందుకంటే సంస్థ ఆర్థిక స్థితిలో మార్పు తేవడానికి కేవలం ఒక్క వ్యవహారం చాలు. అందువల్లనే ఆస్తి అప్పుల పట్టీ శీర్షిక, ఫలానా తేదీతో అంతమైన కాలానికి అనిగాక, "ఫలానా తేదీనాడు ఉన్న ఆస్తి అప్పుల పట్టీ " అని ఉంటుంది.

## 15.3 ఆస్తుల అప్పుల వర్గీకరణ

ఆస్తులను వాటి స్వభావాన్ని బట్టి వివిధ తరగతుల కింద విభజించవచ్చు.

1. స్థిరాస్తులు (Fixed Assets) : ఇవి వ్యాపారాన్ని నడవడానికి ఉపయోగించే శాశ్వత స్వభావం ఉన్న ఆస్తులు. వీటిని తిరిగి అమ్మాలనే ఉద్దేశంతో కాక రాబడిని ఆర్జించేందుకు సమకూర్చుకొంటారు. ఇందుకు ఉదాహరణలు : భూమి భవనాలు, ప్లాంటు– యంత్రాలు, మోటారు వాహనాలు, ఫర్నీచరు మొ॥వి. వ్యాపారానికి చెందిన స్థిరాస్తులను బ్లాక్ (Block) అని కూడా అంటారు. " గ్రాస్ బ్లాక్ " ( Gross Block ) అంటే స్థిరాస్తుల అసలు వ్యయం ( అంటే వాటిని సమకూర్చుకొన్నప్పటి అసలు వ్యయం) అని, "నెట్ బ్లాక్ " (Net Block) అంటే గ్రాస్ బ్లాక్ నుంచి మొత్తం తీసివేసిన తరుగుదల పోగా మిగిలిన విలువ అని అర్థం.

2. కనిపించని ఆస్తులు (Intangible Assets) : కనిపించని ఆస్తులు అంటే రంగు, రుచి, వాసన, ఆకారం లేని స్థిరాస్తులు వీటిని చూడ లేం, ముట్టుకోలేం, ఆస్వాదించలేం ఉదా : గుడ్ విల్ (వ్యాపారపు పరువు ప్రతిష్ఠల విలువ) , కాపీ రైట్లు మొ॥ ఇట్లాంటి ఆస్తులకు భౌతిక రూపం లేక పోయినప్పటికీ విలువ ఉంటుంది.

3. తరుగుతున్న ఆస్తులు (Wasting Assets) : తరుగుతున్న ఆస్తులంటే వాటి లోని పదార్థాలు తరిగి పోయే కొద్దీ విలువ తగ్గిపోయే స్థిరాస్తులు, ఉదా : గనులు నూనె బావులు మొ॥

4. ప్రస్తుతపు ఆస్తులు (Current Assets) : ప్రస్తుతపు ఆస్తులంటే మామూలు వ్యాపారంలో భాగంగా నగదులోకి మార్చడానికి లేదా అమ్మడానికి లేదా వినియోగించడానికి ఉద్దేశించిన ఆస్తులు. సరుకుల నిల్వ, పుస్తక అప్పులు (ఖాతాదార్ల నుంచి రావలసిన మొత్తాలు), వసూలు హుండీలు మొదలైనవి ప్రస్తుత ఆస్తులకు ఉదాహరణలు. వీటిని స్థిరం కాని ఆస్తులని, చరాస్తులని (Floating Assets ) కూడా అంటారు.

BRAOU

5. **ద్రవ్యత్వపు ఆస్తులు (Liquid Assets) :** ద్రవ్యత్వపు ఆస్తులంటే నగదు రూపంలో ఉన్న లేదా వెంటనే నగదు లోకి మార్చుకోడానికి వీలైన ప్రస్తుత ఆస్తులు. ఉదా : చేతిలోని నగదు, బ్యాంకులోని నగదు, ప్రభుత్వ సెక్యూరిటీలు మొదలయినవి.

6. **కల్పిత ఆస్తులు (Fictitious Assets) :** రద్దు చేయని నష్టాలు, ఇంకా రాబట్టుకోవలసిన పెట్టుబడి వ్యయాలు, వినియోగించని ఆస్తులు మొదలయిన వాటిని కల్పిత ఆస్తులంటారు. కంపెనీని స్థాపించడానికయ్యే ప్రాథమిక ఖర్చులు, వసూలు కాని (షేర్ మార్జిన్లు) మొదలయినవి ఇందుకు ఉదాహరణలు.

ఆస్తులను వర్గీకరించినట్లుగానే, అప్పులను/ బాధ్యతలను కూడా (i) యజమానికి చెల్లించవలసిన బాధ్యతలు (లేదా అంతర్గత బాధ్యతలు) అని (ii) బయటివారికి చెల్లించవలసిన బాధ్యతలు (లేదా బాహ్య బాధ్యతలు) అని రెండు విధాలుగా వర్గీకరించవచ్చు. మొదటిది మూలధన రూపంలోను, ఆర్జ్యం (పంచిపెట్టని లాభాలు) రూపంలోను ఉన్న యజమాని ఈక్విటీని సూచిస్తుంది. రెండవది బయటివారి ఈక్విటీని సూచిస్తుంది. ఉదా: సరుకులను సప్లయ్ చేసిన వారికి ఇవ్వవలసిన మొత్తాలు, బ్యాంకు అప్పు, చెల్లించవలసిన ఖర్చులు మొదలయినవి.

బయటి వారికి చెల్లించవలసిన అప్పులు / బాధ్యతలను దీర్ఘకాలిక అప్పులు, స్వల్ప కాలిక అప్పులని రెండుగా విభజించవచ్చు. దీర్ఘకాలిక అప్పులను స్థిరమైన అప్పులని కూడా అంటారు. ఇవి దీర్ఘకాలం తరవాత చెల్లించవలసినవి. కంపెనీలు జారీ చేసే డిబెంచర్లు, ఆస్తుల తనఖాపై అప్పు మొదలైనవి దీర్ఘకాలిక అప్పులకు ఉదాహరణలు. స్వల్పకాలిక అప్పులు అంటే వెంటనే లేదా సమీప భవిష్యత్‌లో చెల్లించవలసిన అప్పులు. ఇవి సాధారణంగా ఒక సంవత్సరం లోపల చెల్లించవలసినవి. వీటిని ప్రస్తుతపు అప్పులు / బాధ్యతలు (Current Liabilities) అని కూడా అంటారు. వీటిని మామూలుగా ప్రస్తుతపు ఆస్తులనుంచి చెల్లిస్తారు. సరుకులను, సేవలను అందించిన ఋణదాతలు, చెల్లింపు హుండీలు మొదలైనవి ఇందుకు ఉదాహరణలు.

భవిష్యత్తులో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఉద్భవించే బాధ్యతలను 'ఆగంతుక ఋణబాధ్యతలు' (Contingent Liabilities) అంటారు. ఇవి ఆస్తి అప్పుల పట్టీ తయారు చేస్తున్న నాటికి అప్పులుగా పరిగణించలేదు. ఉదాహరణకు - వ్యాపారానికి వ్యతిరేకంగా నడుస్తు వ్యాజ్యానికి సంబంధించిన బాధ్యత (కోర్టు తీర్పు వ్యాపారానికి వ్యతిరేకంగా ఉన్నప్పుడు మాత్రమే ఇది వాస్తవంగా ఋణ బాధ్యత అవుతుంది), బ్యాంకు ఇతరులకిచ్చిన అప్పుకు వ్యాపారం ష్యూరిటీ ఇవ్వడం (ఆ ఇతర పార్టీ బ్యాంకుకు అప్పును చెల్లించక ఎగ కొడితేనే వ్యాపారానికి అది వాస్తవంగా ఋణ బాధ్యత అవుతుంది.) అందువల్ల ఆగంతుక ఋణ బాధ్యతలను ఆస్తి అప్పుల పట్టీ కింద పాదసూచికల రూపంలో చూపిస్తారు.

## 15. 4 ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను, అప్పులను మార్షక్రమం

ఆస్తి అప్పుల పట్టీలోని అంశాలను ఒక క్రమ పద్ధతిలో అమర్చాలి. ఆస్తి అప్పులను ఒక క్రమ పద్ధతిలో అమర్చి చూపడాన్ని "కోరుక్రమం" (Marshalling of assets and liabilities) అంటారు. ఆస్తులను రెండు విధాలుగా అమర్చవచ్చు (i) ద్రవ్యత్వ క్రమం (Order of liquidity) (ii) ఆస్తి స్థిరత్వక్రమం (Order of Permanence). మొదటి పద్ధతిలో, అత్యధిక ద్రవ్యత్వం ఉన్న ఆస్తిని మొదట గాను (పైన), ద్రవ్యత్వం తక్కువగా ఉన్న ఆస్తిని చివరిగాను (కింద) చూపుతారు. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఈ పద్ధతిలో నగదు, నగదులోకి త్వరగా మార్చగలిగిన ఆస్తులను ముందు చూపి, నగదులోకి మార్చడానికి కష్టతరమైన ఆస్తులను తరవాత చూపుతారు. రెండో పద్ధతి అంటే ఆస్తి స్థిరత్వక్రమం మొదటి పద్ధతికి వ్యతిరేకమైంది. అంటే ఇందులో స్థిరాస్తులను మొదట చూపి చర ఆస్తులను చివరగా చూపుతారు.

B R A O U

వివిధ ఆస్తులను పై రెండు పద్ధతుల ప్రకారం అమర్చినప్పుడు కింది విధంగా ఉంటాయి.

| (i) ద్రవ్యత్వ క్రమం | (ii) ఆస్థి స్థిరతా క్రమం |
| --- | --- |
| చేతిలోని నగదు | గుడ్ విల్ |
| బాంకులోని నగదు | భూమి భవనాలు |
| వసూలు హుండీలు | ప్లాంటు, యంత్రాలు |
| వివిధ ఋణగ్రస్తులు | ఫర్నీచరు |
| సరుకుల నిల్వ | సరుకుల నిల్వ |
| ఫర్నీచరు | వివిధ ఋణగ్రస్తులు |
| ప్లాంటు, యంత్రాలు | వసూలు హుండీలు |
| భూమి భవనాలు | బాంకు లోని నగదు |
| గుడ్ విల్ | చేతిలోని నగదు |

ఇదే విధంగా, అప్పులను కూడా వాటిని చెల్లించ వలసిన అవసరాన్ని బట్టి రెండు విధాలుగా అమర్చవచ్చు (a) అవి చెల్లించవలసిన క్రమం (Order of Dischargeability) (b) అప్పు స్థిరాతా లేదా దీర్ఘకాల, స్వల్పకాల క్రమం (Order of Permancence). మొదటి పద్ధతిలో స్వల్పకాల ఋణాలను మొదటగా చూపి తరవాత దీర్ఘకాల ఋణాలను చూపుతారు. అంటే ఋణాలను కాల ప్రాతిపదికపై చెల్లించవలసిన క్రమంలో చూపుతారు. రెండో పద్ధతిలో దీర్ఘకాల ఋణాలను మొదటగాను తరవాత స్వల్పకాల ఋణాలను చూపుతారు.

ఋణబాధ్యతలను పై రెండు పద్ధతుల ప్రకారం అమర్చినప్పుడు కింది విధంగా ఉంటాయి.

| (a) చెల్లించవలసిన క్రమం | (b) దీర్ఘకాల, స్వల్పకాల క్రమం |
| --- | --- |
| చెల్లింపు హుండీలు | మూల ధనం |
| ఋణదాతలు | రిజర్వులు |
| ఋణాలు (loans) | ఋణాలు |
| రిజర్వులు | ఋణదాతలు |
| మూలధనం | చెల్లింపు హుండీలు |

అవగాహన ప్రశ్నలు – 1

(i) కింది ప్రస్తుతపు ఆస్తులను ద్రవ్యత్వ (నగదుపొందే) క్రమంలో తిరిగి అమర్చండి.

(a) చేతిలో నగదు
(b) పెట్టుబడులు
(c) బాంకులో ఉన్న నగదు
(d) ముందుగా చెల్లించిన వ్యాపార ప్రకటనలు
(e) ఋణగ్రస్తులు
(f) వ్యాపారంలో ఉన్న సరుకు నిల్వ

(ii) కింద ఇచ్చినవి ఏరకమైన ఆస్తులు/ అప్పుల (ప్రస్తుతపు ఆస్తులు కనిపించని ఆస్తులు, ప్రస్తుతపు అప్పులు) కు సంబంధించినవో గుర్తించండి.

(a) నగదు
(b) గుడ్ విల్
(c) కాపీరైట్స్
(d) పేటెంట్ హక్కులు
(e) వసూలు బిల్లులు
(f) చెల్లింపు బిల్లులు
(g) ముందుగా చెల్లించిన ప్రకటనలు
(h) ప్రాప్తించిన వేతనాలు, చెల్లించ వలసిన జీతాలు

---



B R A O U

## 15.5 ఆస్తి అప్పుల పట్టీ స్వరూపం (Form of Balance Sheet)

ఆస్తి అప్పుల పట్టీ స్వరూపం కింది విధంగా ఉంటుంది :

.........తేదీ నాటి ఆస్తి అప్పుల పట్టీ

Dr. Cr.

| అప్పులు | రూ. | రూ. | ఆస్తులు | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| చెల్లింపు హుండీలు | | ........ | ప్రస్తుతపు ఆస్తులు : | | |
| వివిధ ఋణదాతలు | | ........ | చేతిలోని నగదు | | ........ |
| (సరుకు సప్లయ్‌దారులు) | | | బాంకులోని నగదు | | ........ |
| ఋణాలు | | ........ | వసూలు హుండీలు | | ........ |
| రిజర్వులు | | ........ | వివిధ ఋణదాతలు (లేదా | | |
| మూలధనం : | | | పుస్తక ఆస్తులు) | | ........ |
| ప్రారంభ విల్వ | ........ | | ముగింపుసరుకు | | ........ |
| కూ : ఈ సంవత్సరపు | | | స్థిరాస్తులు : | | |
| నికరలాభం | ........ | | మోటారువాహనాలు | | ........ |
| | | | పేటెంట్లు, ట్రేడ్ | | |
| తీ : సొంతవాడకాలు | ........ | ........ | మార్కులు | | ........ |
| | | | ఫర్నీచరు, బిగింపులు | | ........ |
| | | | విడిపరికరాలు | | ........ |
| | | | ప్లాంట్లు, యంత్రాలు | | ........ |
| | | | గుడ్‌విల్ | | ........ |
| | | ........ | | | ........ |

గమనిక : పైన చూపిన ఆస్తి అప్పుల పట్టీ స్వరూపంలో ఆస్తులను ద్రవ్యత్వక్రమంలోను, అప్పులను చెల్లించవలసిన క్రమంలోను అమర్చడం జరిగింది. ఈ క్రమాన్ని సాధారణంగా ఏకస్వామ్య సంస్థలోను, భాగస్వామ్య సంస్థలోను అనుసరిస్తారు. ఇందుకు వ్యతిరేకమైన క్రమాన్ని-అంటే స్థిరతాక్రమాన్ని-కూడా ఆస్తులను అప్పులను చూపడానికి అనుసరించవచ్చు. కాని జాయింట్ స్టాక్ కంపెనీలు మాత్రం స్థిరతా క్రమాన్ని (Order of Permanence) మాత్రమే అనుసరించాలి.

## 15.6 ఆస్తి అప్పుల పట్టీ – ఆధునిక స్వరూపం

ఇంతకు ముందు చూపిన ఆస్తి అప్పుల పట్టీ స్వరూపంలో ఆస్తులను అప్పులను అడ్డంగా (Horizontally) కనిపించేటట్లు విర్చరచడం జరిగింది. అయితే వీటిని నిలువుగా (Vertically) చూపించే ప్రవృత్తి ఈ మధ్య కనపడుతున్నది. ఆస్తులను అప్పులను సమర్పించే ఆధునిక స్వరూపం కింది విధంగా ఉంటుంది :

## ............ (తేది) నాటి ............ (పేరు) ఆస్తి అప్పుల పట్టీ

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| ప్రస్తుతపు ఆస్తులు : | | | |
| | నగదు | ....... | |
| | మార్కెటబుల్ సెక్యూరిటీలు | ....... | |
| | బ్యాంకు | ....... | |
| | వసూలు హుండీలు | ....... | |
| | ప్రాప్తించిన ఆదాయం | ....... | |
| | వర్తకపు ఋణగ్రస్తులు | ....... | |
| | ఇన్వెంటరీ (ముగింపు సరుకు మొదలవి) | ....... | |
| | సప్లయ్‌లు | ....... | |
| | ముందుగా చేసిన చెల్లింపులు | ....... | ....... |
| తీసివేయండి | : ప్రస్తుత ఋణ బాధ్యతలు : | | |
| | చెల్లింపు హుండీలు | ....... | |
| | చెల్లించవలసిన ఖర్చులు | ....... | |
| | వర్తకపు ఋణదాతలు | ....... | |
| | బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్ | ....... | |
| | సంస్థ ఆదాయపు పన్ను (చెల్లించవలసి ఉంటే) | ....... | |
| | అంచనావేసిన ఆదాయపు పన్ను | ....... | |
| | విలంబిత ఆదాయం | ....... | |
| | ప్రస్తుతపు ఋణబాధ్యతలు | | ....... |
| | నికర నిర్వహణా మూలధనం | | ....... |
| | స్థిరాస్తులు : | | |
| | వాహనాలు | ....... | |
| | పేటెంట్లు | ....... | |
| | ఫర్నీచరు, బిగింపులు | ....... | |
| | దీర్ఘకాలిక పెట్టుబడులు (సెక్యూరిటీలలో) | ....... | |
| | ప్లాంటు యంత్రాలు | ....... | |
| | కౌలుదారీ ఆస్తి | ....... | |
| | భవనాలు | ....... | |
| | భూమి | ....... | |
| | గుడ్ విల్ | ....... | |
| | స్థిరాస్తుల మొత్తం | | ....... |
| | వినియోగించిన మూలధనం (Employed Capital) | | ....... |
| | (యజమానుల, బయటివారి ఇద్దరిది) | | |
| తీయండి | దీర్ఘకాలిక ఋణబాధ్యతలు :- | | |
| | ఋణాలు (హామీ లేనివి) | ....... | |
| | ఫిక్స్‌డ్ డిపాజిట్లు | ....... | |
| | హామీ ఋణాలు | ....... | ....... |
| | నికర ఆస్తులు | | ....... |
| నికర ఆస్తుల ప్రాతినిధ్యపు మార్గాలు : | | | |
| | యజమానుల మూలధనం | ....... | |
| | నిల్వలు | ....... | |
| | యజమానుల క్లెయిమ్ | | ....... |

రామారావు యొక్క కింది అంకణా నుంచి డిసెంబరు 31, 1989తో అంతమైన సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను, ఆనాటి ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి.

డిసెంబరు 31, 1989 నాటి అంకణా.

| | రూ. | రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 1,28,500 |
| సరుకు (జనవరి 1, 1989) | 25,000 | -- |
| కొనుగోళ్ళు | 1,30,500 | -- |
| అమ్మకాలు | -- | 2,45,000 |
| అమ్మకాల, కొనుగోళ్ళ వాపసులు | 3,000 | 2,000 |
| వసూలుహుండీలు, చెల్లింపు హుండీలు | 50,000 | 6,000 |
| కొనుగోలు రవాణా | 7,500 | -- |
| ప్లాంటు యంత్రాలు | 60,000 | -- |
| ఆఫీసు ఫర్నిచరు | 3,500 | -- |
| వివిధ ఋణగ్రస్తులు, ఋణదాతలు | 70,000 | 46,000 |
| బొగ్గు, వాయువు, నీరు | 1,500 | -- |
| జీతాలు | 12,500 | -- |
| తపాలా, ప్రింటింగ్ ఖర్చులు | 1,500 | -- |
| ఆఫీసు అద్దె | 4,800 | -- |
| ముద్రణ, స్టేషనరీ | 1,000 | -- |
| బీమా | 400 | -- |
| అమ్మకాల రవాణా | 6,200 | -- |
| వేతనాలు | 27,000 | -- |
| కర్మాగారపు అద్దె | 2,400 | -- |
| విద్యుచ్ఛక్తి, దీపాలు | 1,200 | -- |
| బ్యాంకు ఖర్చులు | 90 | -- |
| సొంతవాడకాలు | 12,000 | -- |
| చేతిలో నగదు | 1,610 | -- |
| బ్యాంకులో నగదు | 5,800 | -- |
| | 4,27,500 | 4,27,500 |

ముగింపు సరుకు విలువ రూ. 80,000.

జవాబు

డిసెంబరు 31, 1989తో అంతమైన సంవత్సరానికి రామదాసు.

వర్తక, లాభ నష్టాల ఖాతా

Dr. Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | | 25,000 | By అమ్మకాలు | 2,45,000 | |
| " కొనుగోళ్ళు | 1,30,500 | | తీ. అమ్మకాల | | |
| తీ. కొనుగోలు | | | వాపసులు | 3,000 | |
| వాపసులు | 2,000 | | | ------- | 2,42,000 |
| | ------- | 1,28,500 | | | |
| " కొనుగోలు రవాణా | | 7,500 | " ముగింపుసరుకు | | 50,000 |
| " డ్యూటీ, క్లియరింగ్ ఛార్జీలు | | 1,500 | | | |
| " వేతనాలు | | 12,500 | | | |
| " బొగ్గు, వాయువు, నీరు | | 1,500 | | | |
| " కర్మాగారపు అద్దె | | 2,400 | | | |
| " స్థూల లాభం-తేల్చిన నిల్వ | | 1,13,100 | | | |
| | | 2,92,000 | | | 2,92,000 |
| To జీతాలు | | 27,000 | By స్థూల లాభం- | | |
| " ఆఫీసు అద్దె | | 4,800 | తెచ్చిన నిల్వ | | 1,13,100 |
| " ముద్రణ, స్టేషనరీ | | 1,000 | | | |
| " భీమా | | 400 | | | |
| " విద్యుచ్ఛక్తి, టెలిఫోను | | 1,200 | | | |
| " బాంకు ఛార్జీలు | | 90 | | | |
| " అమ్మకాల రవాణా | | 6,200 | | | |
| నికర లాభం (మూలధనం ఖాతాకు బదిలీ) | | 72,410 | | | |
| | | 1,13,100 | | | 1,13,100 |

డిసెంబరు 31, 1989 నాటి రామదాసు

ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | రూ. | ఆస్తులు | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| చెల్లింపు హుండీలు | | 6,000 | ప్రస్తుతపు ఆస్తులు : | | |
| వివిధ ఋణదాతలు | | 46,000 | చేతిలోని నగదు | | 1,610 |
| మూలధనం : | | | బాంకులోని నగదు | | 5,800 |
| జనవరి 1, 1989 | | | వసూలు హుండీలు | | 50,000 |
| నాటి నిల్వ | 1,28,500 | | వివిధ ఋణ గ్రస్తులు | | 70,000 |
| కూ॥ ఈ సంవత్సరపు నికర లాభం | 72,410 | | ముగింపుసరుకు | | 50,000 |
| | 2,00,910 | | స్థిరాస్తులు : | | |
| | | | ఆఫీసు ఫర్నీచరు | | 3,500 |
| తీ॥ సొంత వాడకాలు | 12,000 | 1,88,910 | ప్లాంటు యంత్రాలు | | 60,000 |
| | | 2,40,910 | | | 2,40,910 |

BRAOU

## 15.7 సారాంశం

ఆస్తి అప్పుల పట్టీ ఒక నిర్దిష్టతేదీ నాడున్న వ్యాపారసంస్థ ఆర్థిక స్థితిని తెలుపుతుంది. ఆస్తి అప్పుల పట్టీలో వివిధ ఆస్తులను కుడిచేతి వైపున, అప్పులను మూలధనాన్ని ఎడమచేతి వైపున చూపుతారు. ఆస్తి అప్పుల పట్టీ రెండువైపులు ఎల్లప్పుడూ సమానం కావాలి. ఆస్తులను (i) స్థిరాస్తులు (ii) కనిపించని ఆస్తులు (iii) తరుగుతున్న ఆస్తులు (iv) చరాస్తులు (v) ద్రవ్యత్వ ఆస్తులు (vi) కృత్రిమ ఆస్తులుగా వర్గీకరించ వచ్చు.

అప్పులు లేదా బాధ్యతలను (i) అంతర్గత బాధ్యతలు (ii) బయటివారి ఋణబాధ్యతలు అని రెండు విధాలుగా వర్గీకరించవచ్చు. బయటివారి ఋణబాధ్యతలను (a) దీర్ఘకాలిక ఋణబాధ్యతలని (b) స్వల్పకాలిక ఋణబాధ్యతలని రెండు ఉపవర్గాలుగా విభజించవచ్చు. భవిష్యత్ లో ఏదైనా సంఘటన, జరిగినప్పుడు ఉద్భవించే బాధ్యతలను ఆగంతుక ఋణబాధ్యతలంటారు.

ఆస్తిఅప్పుల పట్టీలో ఆస్తులను (i) నగదు పొందే క్రమంలోగాని లేదా (ii) ఆస్తి స్థిరతాక్రమంలోగాని అమర్చవచ్చు. అట్లాగే ఋణబాధ్యతలనుకూడా (i) నగదు చెల్లించవలసిన క్రమంలోగాని లేదా (ii) అప్పు స్థిరతాక్రమంలోగాని అమర్చవచ్చు.

ఆస్తులను, అప్పులను విలువుగా చూపించడం ఆధునిక ప్రవృత్తి.

## 15.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. (i)
   - (a) చేతిలో నగదు
   - (c) బాంకులో నగదు
   - (b) పెట్టుబడులు
   - (e) ఋణగ్రస్తులు
   - (f) వ్యాపారంలో ఉన్న సరుకునిల్వ
   - (d) ముందుగా చెల్లించిన వ్యాపార ప్రకటనలు

   (ii)

   | | | |
   |---|---|---|
   | ప్రస్తుతపు ఆస్తులు | – | a, c, g. |
   | ప్రస్తుతపు అప్పులు | – | f, h. |
   | కనిపించనిఆస్తులు | – | b, c, d. |

## 15.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు.

1, ఆస్తిఅప్పుల పట్టీ అంటే ఏమిటి ?
2. ఆస్తిఅప్పుల పట్టీని ఎందుకు తయారు చేస్తారు ?
3. దీర్ఘ కాల, స్వల్పకాల ఋణ బాధ్యతల మధ్య ఉన్న భేధాన్ని తెలపండి.
4. ఆస్తి అప్పుల పట్టీ నమూనాను ఇవ్వండి.
5. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను అప్పులను ఏర్పాటు చేసే వివిధ పద్ధతులేవి ?

అభ్యాసాలు

1. కింది సమాచారంతో (i) ద్రవ్యత్వ క్రమంలో (ii) ఆస్తిస్థిరతాక్రమంలో జూన్ 30, 1989 న ఉన్న దేవి ఎంటర్ప్రైజెస్ ఆస్తిఅప్పుల పట్టీని తయారు చేయండి.

BRAOU

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| చేతిలో నగదు | 100 | బ్యాంకులో ఉన్న నగదు | 1,000 |
| వసూలు బిల్లులు | 2,000 | చెల్లింపు బిల్లులు | 1,600 |
| వివిధ ఋణదాతలు | 4,000 | వివిధ ఋణగ్రస్తులు | 10,000 |
| ముగింపు సరుకు | 5,000 | బ్యాంకు ఋణం | 5,000 |
| మూలధనం | 25,000 | సొంత వాడకాలు | 5,000 |
| పెట్టుబడులు | 6,000 | నికర లాభం | 14,000 |
| భూమి, భవనాలు | 20,000 | ఫర్నీచర్ | 500 |

(జవాబు : ఆస్తి అప్పుల పట్టీ రూ. 44,600)

2. క్రింది సమాచారంతో డిసెంబరు 31, 1989 ఉన్న రెడ్డి (టైలర్) ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | | | |
|---|---|---|---|
| మూలధనం | 18,000 | చెల్లింపు బిల్లులు | 1,160 |
| చేతిలో నగదు | 620 | వివిధ ఋణదాతలు | 3,570 |
| సరుకు (31-12-1989) | 4,650 | వివిధ ఋణ గ్రస్తులు | 3,820 |
| ఫర్నీచర్ | 2,100 | సొంతవాడకాలు | 1,050 |
| బ్యాంకులో నగదు | 3,900 | | |
| భవనాలు | 3,800 | | |
| వసూలు బిల్లులు | 2,790 | | |

(జవాబు : ఆస్తి అప్పుల పట్టీ రూ. 21,680)

## 15.10 పదకోశం

| | | |
|---|---|---|
| 1. | ఆస్తి అప్పుల పట్టీ | : ఒక నిర్దిష్ట తేదీనాటు సంస్థ ఆర్థిక స్థితిని తెలుసుకొనేందుకు తయారుచేసే నివేదికే ఆస్తిఅప్పుల పట్టీ. |
| 2. | బ్లాక్ | : ఇది వ్యాపారపు స్థిరాస్తుల సమిష్టి పేరు. |
| 3. | ఆగంతుకఋణబాధ్యతలు | : భవిష్యత్తులో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఉద్భవించడానికి అవకాశమున్న ఋణబాధ్యతలు. |
| 4. | చరాస్తులు (ప్రస్తుతపు ఆస్తులు) | : సాధారణ వ్యాపార కార్యక్రమంలో భాగంగా నగదులోకి మార్చడానికి, అమ్మడానికి లేదా వినియోగించడానికి ఉద్దేశించిన ఆస్తులు. |
| 5. | ప్రస్తుత ఋణబాధ్యతలు | : ఇవి, వెంటనే చెల్లించ వలసిన లేదా సమీప భవిష్యత్తులో చెల్లించవలసిన ఋణ బాధ్యతలు |
| 6. | కృత్రిమ ఆస్తులు | : ఇవి విలువలేని ఆస్తులు లేదా రద్దు చేయని ఖర్చులు, నష్టాలు. |
| 7. | స్థిరాస్తులు | : వ్యాపారాన్ని నడపడానికి ఉపయోగించే ఆస్తులను స్థిరాస్తులంటారు. |

BRAOU

| | | | |
|---|---|---|---|
| 8. | స్థిర ఋణ బాధ్యతలు | : | దీర్ఘ కాలం తరవాత చెల్లించ వలసిన అప్పులు. |
| 9. | కనిపించని ఆస్తులు | : | కనిపించని ఆస్తులంటే అస్తిత్వం లేని, ముట్టుకోడానికి వీలే లేని కనిపించని స్థిరాస్తులు. |
| 10. | ద్రవ్యత్వ ఆస్తులు | : | నగదు రూపంలో ఉన్నటువంటి లేదా వెంటనే నగదులోకి మార్చుకోడానికి వీలుగా ఉన్న చరాస్తులు. |
| 11. | అమర్పు క్రమం (Marshalling) | : | ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను, అప్పులను ఒక క్రమ పద్ధతిలో అమర్చడాన్ని - ఆస్తి అప్పుల కోధవాను క్రమం అంటారు. |
| 12. | తరుగుతున్న ఆస్తులు | : | వాటిలో ఉన్న వస్తు సముదాయాన్ని తవ్వి తీయడం వల్ల విలువ కోల్పోయే స్థిరాస్తులు. |

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ
అనువాదం : ఆచార్య డి. ఓబుల్ రెడ్డి

BRAOU

# భాగం – 16 సర్దుబాట్లు – I

విషయక్రమం

16.0 ఉద్దేశాలు
16.1 పరిచయం
16.2 చెల్లించవలసిన ఖర్చులు
16.3 రావలసిన ఆదాయం
16.4 ముందుగా చెల్లించిన ఖర్చులు
16.5 ముందుగా వచ్చిన ఆదాయం
16.6 రాని బాకీలు
16.7 సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు
16.8 రాని బాకీల ఖాతాకు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాకు అనుసరించే పద్ధతి.
16.9 ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు
16.10 ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు
16.11 సారాంశం
16.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు
16.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు
16.14 పదకోశం

## 16.0 ఉద్దేశాలు

ఈ భాగం లో చెల్లించ వలసిన ఖర్చులు, ముందుగా చెల్లించిన ఖర్చులు, రావలసిన ఆదాయం, ముందుగా వచ్చిన ఆదాయాలు అనే సర్దుబాట్లు తో పాటు రాని బాకీలు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు, ఋణగ్రస్తులపై - ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాట్లు అనే సర్దుబాట్లను కూడా చర్చించడమైంది.

ఈ భాగం చదివిన తరువాత మీరు :

-- ముగింపు లెక్కలు తయారు చేసేటప్పుడు పైన చూపిన సర్దుబాట్లను చేయగలుగుతారు.
-- పై సర్దుబాట్లకు అవసరమైన సర్దుబాటు పద్దులను రాయగలుగుతారు.

B R A O U

## 16.1 పరిచయం

గత మూడు భాగాలలో ఒక సంస్థ ముగింపు లెక్కలను తయారు చేసే విధానాన్ని తెలుసుకొన్నారు. వర్తకపు, లాభనష్టాల ఖాతాలు తయారు చేయడంలో అవసరమైన సర్దుబాట్లను కూడా అప్పుడు చెప్పడం జరిగింది. తరవాత మూడు భాగాలను సర్దుబాట్లకు, ముగింపు లెక్కలలో సమగ్రమైన అభ్యాసాలకు కేటాయించడం జరిగింది. ఏ కాలానికైతే లాభం గాని, నష్టం గాని తెలుసుకో బోతున్నామో ఆ కాలానికి సంబంధించిన అన్ని మొత్తాలను లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది. లెక్కలోకి తీసుకోవడానికనుగుణంగా సర్దుబాటు చేయడం అవసరం. "సర్దుబాట్లు" అంటే అవసరమైన మార్పులు చేసి, విషయాలను క్రమపద్ధతిలో ఉంచడం. వీటికి రాయవలసిన పద్దులను, సర్దుబాటు పద్దులు అంటారు.

ఈ భాగంలో చెల్లించ వలసిన ఖర్చులు, రావలసిన ఆదాయం, ముందుగా చెల్లించిన ఖర్చులు, ముందుగా వచ్చిన ఆదాయం, రాని బాకీలు, సంశయాత్మ కబాకీల కోసం ఏర్పాటు, ఋణగ్రస్తుల పై డిస్కౌంటు కోసం ఏర్పాటు, ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు లకు సంబంధించిన సర్దుబాట్ల గురించి వివరంగా చర్చిద్దాం.



వాస్తవానికి అన్ని సర్దుబాట్లు చేసిన తరువాతే అంకణాను తయారు చేస్తారు. పరీక్షా ప్రశ్నలలో

మాత్రం, సర్దుబాట్లు చేయకముందు (అన్నీ కాక పోయినా, కొన్ని) తయారు చేసిన అంకణానుంచి ముగింపు లెక్కలను తయారు చేయ మని విద్యార్థులను అడుగుతూ ఉంటారు. చేయాల్సిన సర్దుబాట్లను అంకణా కింద ఇస్తారు. ఒక వేళ అంకణాలో కొన్ని సర్దుబాట్లు కనిపిస్తే ఆమొత్తాలను ఇది వరకే సర్దుబాటు చేయడమైందని గమనించాలి.

పెరుగుదలలు – చెల్లించవలసినవి

## 16.2 చెల్లించవలసిన ఖర్చులు (ప్రాప్తించిన ఖర్చులు)

అకౌంటింగ్, కాలాంతానికి చెల్లించ కుండా ఉండిపోయిన ఖర్చులను చెల్లించవలసిన ఖర్చులు అంటారు. సాధారణంగా ఒక నెలకు సంబంధించిన జీతాలు, వేతనాలు మొదలయినవి ఆ తరవాత నెలలో చెల్లిస్తారు. ఉదాహరణకు ఒక సంస్థ తన పుస్తకాలను డిశంబరు 31న మూస్తుంది. కాని డిసెంబరు నెలకు సంబంధించిన జీతాలు వేతనాలు మొ॥ వాటిని ఇంకా చెల్లించ లేదు కాబట్టి అవి ఆ నెలలో కనిపించవు. అయినా ఆ కాలానికి సంబంధించిన వర్తక లాభ నష్టాల ఖాతాలలో, ఆ డిశంబరు 31 తో అంతమయ్యే కాలానికి అవి ప్రాప్తించాయి కాబట్ట అంటే వాటి ప్రయోజనం ఇదివరకే పొందడం జరిగింది. కాబట్టి, అవి ఆ అకౌంటింగ్ కాలానికే సంబంధించినవి కావడం వల్లనూ, వాటిని చూపించవలసిన అవసరం ఉంటుంది. అందువల్ల కింది సర్దుబాటు పద్దును రాస్తారు.

ఆయా ఖర్చుల ఖాతా Dr.
    To చెల్లించవలసిన ఖర్చుల ఖాతా
(ఇంకా చెల్లించవలసిన ఖర్చులకుగాను)

ఈ సందర్భంలో "చెల్లించ వలసిన ఖర్చుల" కూ, "ప్రాప్తించిన ఖర్చుల" కూ, తేడా గమనించడం మంచిది. ప్రస్తుత అకౌంటింగ్ కాలంలో చెల్లించవలసిన అగత్యం ఏర్పడి ఉండి (అంటే గడువు తేది అయి చెల్లించవలసినవయితే), దాన్ని చెల్లించి ఉండకపోతే, అట్లాంటి వాటిని "చెల్లించవలసిన ఖర్చులు" అంటారు. ప్రస్తుత అకౌంటింగ్ కాలానికి సంబంధించిందై ఉండి, వచ్చే అకౌంటింగ్ కాలంలో చెల్లించవలసిన గడువు అయి ఉండి చెల్లించబడితే – వాటిని "ప్రాప్తించిన ఖర్చులు అంటారు". ("ప్రాప్తించిన, కానీ గడువు కాని ఖర్చులు" అనికూడా అంటారు. ఉదాహరణకు ఆగస్టు 1 వ అప్పు తీసుకొన్న రూ. 60,000 పై వడ్డీ సంవత్సరానికి 10 శాతం చొప్పున ప్రతీ 3 నెలలకు చెల్లించవలసి ఉండి, ఆ సంస్థ పుస్తకాలు డిశంబరు 31న ముగిస్తారు అనుకొందాం. అప్పుడు అక్టోబరు 31 తో అంతమైన 3 నెలలకు వడ్డీ రూ. 1,500/- చెల్లించవలసినది. డిసెంబరు 31 తో అంతమైన 2 నెలలకు వడ్డీ రూ. 1,000/- ప్రాప్తించిన వడ్డీ అయిఉంటుంది. (డిసెంబరు వరకు ఏమి చెల్లించి ఉండని పక్షంలో).

ప్రాప్తించిన ఖర్చుకు సర్దుబాటు కింది పద్దు ద్వారా చేస్తారు.
ఆయా ఖర్చుల ఖాతా Dr.
    To ప్రాప్తించిన గడువు కాని ఖర్చు ఖాతా
(ప్రాప్తించిన గడువు కాని ఖర్చు నిమిత్తం.)

B R A O U

ముగింపు లెక్కలలో అవలంబించే విధానం

అంకణా వెలుపల ఇచ్చిన ప్రతీ సర్దుబాటు జంట పద్దు పద్ధతిని తృప్తి పరచేందుకు ముగింపు లెక్కలలో రెండుచోట్ల కనిపిస్తుంది. చెల్లించవలసిన లేదా ప్రాప్తించిన ఖర్చులను మొదట వర్తకపు ఖాతాలో గాని లేదా లాభనష్టాల ఖాతాలోగాని ఒకచోట డెబిట్ వైపున చూపించి (ప్రస్తుత కాలానికి సంబంధించింది కాబట్టి ఆయా ఖర్చుకు కూడ తారు) ఆస్తి అప్పుల పట్టీలో మరొకసారి ప్రత్యేకాంశంగా అప్పుల వైపున (ఆ డబ్బు చెల్లించాలి కాబట్టి) చూపిస్తారు.

**ఉదాహరణ – 1**

డిసెంబరు 31, 1989 న పుస్తకాలను నిల్వ తేల్చే ఒక వర్తకుడు డిసెంబరు 31తో అంతమయ్యే నెలకు జీతాలు రూ. 2,000 చెల్లించలేదు ఆ సంవత్సరంలో చెల్లించిన జీతాలు రూ. 22,000 అవసరమైన సర్దుబాటు రాసి ఆ

సర్దుబాటు అయిన తరవాత ఆవర్జా ఖాతాలు ఏ విధంగా కనిపిస్తాయో చూపండి. ముగింపు లెక్కలలో చెల్లించవలసిన జీతం ఏ విధంగా కనిపిస్తుందో కూడా చూపండి.

**జవాబు**

డిసెంబరు 1989 తో అంతమైన నెలకు చెల్లించవలసిన జీతాన్ని ఖాతాలలోకి తీసుకు వచ్చేందుకు కింది సర్దుబాటు పద్దు రాయవలసి ఉంటుంది.

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1989<br>డిసెం. 31 | జీతాల ఖాతా Dr.<br>చెల్లించవలసిన జీతాల ఖాతా<br>(డిసెంబరు 1989 నెలకు చెల్లించ వలసిన జీతం నిమిత్తమై) | | 2,000 | 2,000 |

పై సర్దుబాటు ప్రభావమేమిటంటే, జీతాల ఖాతాలో ఇప్పుడు ఆ సంవత్సరపు మొత్తం జీతాలు ( చెల్లించినవి, చెల్లించవలసినవి) కనిపిస్తాయి. అంతేకాకుండా డిసెంబరు నెలకు చెల్లించవలసిన జీతాల బాధ్యతను కూడా పుస్తకాలలోకి తీసుకు వచ్చినట్లవుతుంది. పై సర్దుబాటు తరవాత ఆవర్జా ఖాతాలు ఈ విధంగాకనిపిస్తాయి.

**జీతాల ఖాతా**

Dr. Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1989<br>డిసెం.31 | To నగదు ఖాతా<br>" చెల్లించవలసిన జీతాల ఖాతా | | 22,000<br>2,000 | 1989<br>డిసెం.31 | By లాభనష్టాల ఖాతా - మళ్ళింపు | | 24,000 |
| | | | 24,000 | | | | 24,000 |

**చెల్లించవలసిన జీతాల ఖాతా**

Dr. Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1989<br>డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 2,000 | 1989<br>డిసెం. 31 | By జీతాలఖాతా | | 2,000 |

చెల్లించ వలసిన జీతాల మొత్తం ముగింపు లెక్కలలో ఈ విధంగా కనిపిస్తుంది.

1. లాభ నష్టాల ఖాతాలో చెల్లించిన జీతాలకు (అంకణాలో ఇవ్వడమైంది) కూడికగా, డెబిట్ వైపుకి

**లాభ నష్టాల ఖాతా**

Dr. Cr.

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To జీతాల ఖాతా<br>కూ : చెల్లించవలసినవి | 22,000<br>2,000 | | | | |
| | | 24,000 | | | |

2. ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు ప్రత్యేక అంశంగా

ఆస్తి అప్పుల పట్టీ

| | రూ | రూ | | రూ | రూ. |
|---|---|---|---|---|---|
| చెల్లించవలసిన జీతాలు | 2,000 | | | | |

చెల్లించవలసిన జీతాల ఖాతాలో నిల్వను ముందుకు తీసుకువెడతారు. వచ్చే అకౌంటింగ్ సంవత్సర ప్రారంభంలో ఈ ఖాతాను డెబిట్ చేసి జీతాల ఖాతాను క్రెడిట్ చేస్తూ ఒక చిట్టా పద్దు రాసి ఈ ఖాతాను మూసివేస్తారు. పైన చూపించిన పద్ధతి అవి చెల్లించ వలసిన ఖర్చులకు వర్తిస్తుంది.

**అవగాహన ప్రశ్న – 1**

ఈ కింది వ్యవహారానికి సర్దుబాటు పద్దును రాయండి. డిసెంబరు నెలకు వేతనాలు రూ.1500 చెల్లించలేదు.

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

## 16.3 రావలసిన ఆదాయం

చెల్లించవలసిన ఖర్చులు ఉండి చెల్లించనట్లుగానే రావలసిన ఆదాయాలుండి రాకుండా కూడా ఉంటాయి. ప్రస్తుత అకౌంటింగ్ కాలంలో ఆర్జితమై ఆ కాలంలో ఇంకా రాకుండా ఉన్న ఆదాయాన్ని రావలసిన ఆదాయం అంటాం. ఉదాహరణకు ఒక వ్యాపారస్తుడు తన పుస్తకాలను ప్రతీ సం॥ర డిసెంబరు 31న ముగిస్తూ ఉంటాడు. 1989, జనవరి 1న అతడు రూ. 10,000ల మొత్తాన్ని సం॥కి 6 శాతం వడ్డీ చొప్పున ప్రతీ అర్థసంవత్సరానికి చెల్లించే పద్ధతిలో ఉన్న ప్రభుత్వపు సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టాడు. 1989 జూన్ 30న రావలసిన వడ్డీ వచ్చిందనుకొని డిసెంబరు 31, 1989న రావలసిన వడ్డీ ఇంకా రాలేదనుకొందాం అప్పుడు డిసెంబరు 31, 1989న గడువై రావలసిన వడ్డీని "రావలసినవడ్డీ" అంటారు. ముగింపు లెక్కలను తయారు చేసే ముందు రావలసిన వడ్డీని పుస్తకాలలోకి తీసుకురావలసి ఉంటుంది. అప్పుడే ప్రస్తుత కాలానికి సంబంధించిన మొత్తం ఆదాయాన్ని ఖాతాలలో చూపించడానికి వీలుంటుంది.

రావలసిన ఆదాయానికి రాయ వలసిన సర్దుబాటు పద్దు ఈ విధంగా ఉంటుంది.

రావలసిన ఆదాయం ఖాతా Dr.
To ఆయా ఆదాయపు ఖాతా
(రావలసిన ఆదాయం నిమిత్తమై)

అదే విధంగా ప్రస్తుత అకౌంటింగ్, కాలానికి సంబంధించిన ఆదాయం అయిఉండి, వచ్చే అకౌంటింగ్ కాలంలో చెల్లించవలసిన గడువు అయిఉండి రావలసి ఉన్నట్లయితే, దాన్నికూడా ఖాతా లోకి తీసుకురావాలి – దాన్ని "ప్రాప్తిస్తున్న ఆదాయం" లేదా "ప్రాప్తిస్తున్నా గడువుకాని ఆదాయం" అంటారు. దీనికి రాయవలసిన చిట్టా పద్దు ఏమిటంటే.

ప్రాప్తిస్తున్నా కానీ గడువు కాని ఆదాయం ఖాతా Dr.
To ఆయా ఆదాయపు ఖాతా
(ప్రాప్తిస్తున్న కానీ, గడువు కాని ఆదాయం నిమిత్తమై)

ముగింపు లెక్కలలో అవలంబించే విధానం.

రావలసిన లేదా ప్రాప్తిస్తున్న ఆదాయపు మొత్తాన్ని (1) లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు ఆయా ఆదాయానికి కూడికగాను (ప్రస్తుత కాలానికి సంబంధించిన దవడంవల్ల) మరోసారి (2) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు ప్రత్యేక అంశం (రావలసి ఉంది కాబట్టి) గానూ చూపిస్తారు.

B R A O U

ఉదాహరణ –2

1989లో వచ్చిన వడ్డీ రూ.300/- సంవత్సరాంతంలో రూ. 300/- రావలసి ఉంది. అవసరమైన సర్దుబాటు పద్దు రాసి సర్దుబాటు తరవాత ఖాతాల స్థితిని చూపించండి ముగింపు లెక్కలలో రావలసిన వడ్డీ ఏవిధంగా కనిపిస్తుందో కూడా చూపండి.

జవాబు

రావలసిన వడ్డీని పుస్తకాలలోకి తీసుకురావడానికి అవసరమైన సర్దుబాటు పద్దు :

| | | | రూ | రూ |
|---|---|---|---|---|
| 1989 డిసెం.31 | రావలసిన వడ్డీ ఖాతా Dr.<br>To వడ్డీ ఖాతా<br>(రావలసిన వడ్డీకిగాను) | | 300 | 300 |

పై సర్దుబాటు ప్రభావమేమిటంటే, వడ్డీ ఖాతా ఇప్పుడు వాస్తవంగా వచ్చిన వడ్డీనే కాకుండా రావలసిన వడ్డీనికూడా చూపుతుంది. 'వడ్డీ రావలసి ఉంది' అనే విషయాన్ని ఖాతాలోకి తీసుకురావడం జరిగింది రావలసిన వడ్డీ అనే అంశం సంస్థకు ఆస్తి

ఆయా ఖాతాల స్థితి ఈ విధంగా ఉంటుంది

వడ్డీ ఖాతా

Dr. Cr.

| | | | రూ | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1989 డిసెం. 21 | To లాభనష్టాల ఖాతా | | 600 | 1989 డిసెం.31 | By నగదు<br>" రావలసిన వడ్డీ ఖాతా | | 300<br>300 |
| | | | 600 | | | | 600 |

రావలసిన వడ్డీ ఖాతా

Dr. Cr.

| | | | రూ | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1989 డిసెం. 21 | To వడ్డీ ఖాతా | | 300 | 1989 డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 300 |

BRAOU

రావలసిన వడ్డీని ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు :

(1) లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు ఇదివరకే వచ్చిన వడ్డీకి కూడికగా -

లాభనష్టాల ఖాతా

Dr. Cr.

| | రూ | రూ | | | రూ. | రూ |
|---|---|---|---|---|---|---|
| | | | By వడ్డీ<br>కూ. రావలసింది | | 300<br>300 | 600 |

(2) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపు ప్రత్యేక అంశంగా -

ఆస్తి అప్పుల పట్టీ

| | రూ | రూ | | రూ | రూ. |
|---|---|---|---|---|---|
| | | | By రావలసిన వడ్డీ | | 300 |

రావలసిన వడ్డీ నిల్వను ముందుకు తీసుకువెడతారు. వచ్చే సంవత్సరం ప్రారంభంలో తల కిందుల (reverse) పద్దు రాసి, వడ్డీ ఖాతాకు మళ్ళించి మూసి వేస్తారు.

పైన చూపిన విధానాన్ని అన్ని రావలసిన ఆదాయాలకు అవలంభించ వలసి ఉంటుంది.

అవగాహన ప్రశ్న –2
కింది వ్యవహారానికి సర్దుబాటు పద్దు రాయండి.
సంవత్సరాంతంలో రావలసిన అద్దె రూ. 1,000

---

---

---

విలంబితాలు :

## 16.4 ముందుగా చెల్లించిన ఖర్చులు

ఒకొక్కప్పుడు భీమా ప్రీమియం వంటి కొన్ని, ప్రస్తుత కాలంలో చెల్లించిన ఖర్చుల ప్రయోజనాలు ఆ కాలం నుంచి మరో కాలానికి కొంతదూరం వ్యాపించి ఉంటాయి. ఆ ఖర్చు, ఇంకా ప్రయోజనం పొందవలసిన భాగాన్ని ముందుగా చెల్లించిన ఖర్చు అంటాం. అట్లాంటి సమయాల్లో ఆ ఖర్చు ఖాతాలకు సర్దుబాటు చేసి లాభ నష్టాల ఖాతాకు ప్రస్తుత కాలానికి సంబంధించిన అనుపాతపు (Proportionate) మొత్తాన్నే ఖర్చుగా రాయవలసి ఉంటుంది. ముందుగా చెల్లించిన ఖర్చును ఆస్తిగా పరిగణించడం జరుగుతుంది. ఉదాహరణకు ఖాతాలు డిసెంబరు 31న ముగిస్తారు అని, 'భీమా ప్రీమియం రూ 1200/- ఏప్రిల్ 1, 1989 నాడు తదుపరి సంవత్సర కాలానికి చెల్లించారు అనుకొందాం. మొదట 9 నెలలకు ప్రీమియం రూ. 900/-, (ఏప్రిల్ 1, 1989 నుంచి డిసెంబరు 31, 1989 వరకు ) ప్రస్తుత సంవ్సరానికి సంబంధించింది మిగతా 3 నెలలకు ప్రీమియం రూ. 300- (జనవరి 1, 1990 నుంచి మార్చి 31, 1990 వరకు ) వచ్చే సంవత్సరానికి సంబంధించింది అయి ఉంటుంది. అందువల్ల మూడు నెలల ప్రీమియంను ముందుగా చెల్లించిందిగా భావించవలసి ఉంటుంది. ప్రస్తుత సంవత్సరపు లాభనష్టాల ఖాతాలో దీన్ని తీసుకోరాదు.

ముందుగా చెల్లించిన ఖర్చుకు కింది చిట్టా పద్దు ద్వారా సర్దుబాటు చేస్తారు.

| | | | | |
|---|---|---|---|---|
| 1989<br>డిసెం.31 | ముందుగా చెల్లించిన ఖర్చు ఖాతా Dr.<br>To ఆయా ఖర్చు ఖాతా<br>(ముందుగా చెల్లించిన ఖర్చుకు సర్దుబాటుకుగాను) | | రూ<br>300 | రూ<br><br>300 |

ముగింపు లెక్కలలో అనుసరించే పద్ధతి

ముందుగా చెల్లించిన ఖర్చు మొత్తాన్ని (1) ఆయా ఖర్చులనుంచి వర్తక, లాభ నష్టాల ఖాతాలలో తగ్గింపుగా చూపించి (అది తదుపరి కాలానికి సంబంధించిందై ఉండటం వల్ల) (2) ఆస్తి అప్పుల పట్టీలో ప్రత్యేక అంశంగా ఆస్తుల వైపు చూపాలి. (అది ప్రయోజనం ఇంకా పొందవలసిన ముందు చెల్లింపును సూచిస్తున్న ఆస్తి కాబట్టి).

ఉదాహరణ – 3

1989 అక్టోబరు 1 న, సెప్టెంబరు 30, 1990 తో అంతమయ్యే సంవత్సరానికి గాను అగ్ని భీమాపాలసీపై రూ. 600/- ప్రీమియం చెల్లించడమైంది – వ్యాపార సంస్థ పుస్తకాలను ప్రతీ సంవత్సరం డిసెంబరు 31న ముగిస్తారు. డిసెంబరు 31 1989న అవసరమైన సర్దుబాటును చెప్పూ, ఆ సర్దుబాటును తరవాత ఆవర్జా ఖాతాలు ఏవిధంగా చూపిస్తాయో చూపించండి. ముగింపు లెక్కలలో ముందుగా చెల్లించిన భీమా ఏవిధంగా కనిపిస్తుందో కూడా చూపించండి.

B R A O U

**జవాబు**

9 నెలలకు ( జనవరి 1, 1990 నుంచి, సెప్టెంబరు 30 1990 వరకు ) భీమా ప్రీమియం రూ.450 లు అడ్వాన్సుగా చెల్లించడమైంది. అందువల్ల ఈ మొత్తాన్ని ముందుగా చెల్లించిందిగా పరిగణించాలి. కింది చిట్టా పద్దులో ఆ సర్దుబాటు చేస్తారు.

| | | | రూ | రూ |
|---|---|---|---|---|
| 1989<br>డిసెం.31 | ముందుగా చెల్లించిన భీమా<br>To భీమా ఖాతా<br>(ముందుగా చెల్లించిన భీమాకు సర్దుబాటుకుగాను) | Dr. | 450 | 450 |

పై సర్దుబాటు ప్రభావం ఏమిటంటే భీమా ప్రీమియం సమాప్తంకాని భాగపు మొత్తానికి తగ్గిపోతుంది. ఈ మొత్తం ముందుగా చెల్లించిన భీమా ఖాతాకు డెబిట్ అయి ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు కనిపిస్తుంది.

పై సర్దుబాటు తరవాత ఆయా ఖాతాలు ఈ విధంగా కనిపిస్తాయి.

**భీమా ఖాతా**

Dr. Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1989<br>అక్టో. 1 | To నగదు ఖాతా | | 600 | 1989<br>డిసెం31 | By ముందుగా చెల్లించిన భీమా ఖాతా<br>" లాభనష్టాల ఖాతా | | 450<br>150 |
| | | | 600 | | | | 600 |

**ముందుగా చెల్లించిన భీమా ఖాతా**

Dr. Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1989<br>డిసెం.31 | To భీమా ఖాతా | | 450 | 1989<br>డిసెం31 | By తేల్చిన నిల్వ | | 450 |

ముందుగా చెల్లించిన భీమా ముగింపు లెక్కలలో ఈ విధంగా కనిపిస్తుంది.

1. లాభనష్టాల ఖాతాలో డెబిట్ వైపు అంకణాలో ఇచ్చిన భీమా అంశం నుంచి తగ్గింపు గాను

**లాభనష్టాల ఖాతా**

Dr. Cr.

| | రూ. | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To భీమా ఖాతా<br>తీ: ముందుగా చెల్లించినది | 600<br>450 | 150 | | | |

BRAOU

2. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు ప్రత్యేక అంశంగానూ :

Dr. ఆస్తి అప్పుల పట్టీ Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | రూ. | ముందుగా చెల్లించిన భీమా | రూ. | రూ. 450 |

ముందుగా చెల్లించిన భీమా ఖాతాను, తదుపరి సంవత్సరంలో తల క్రిందుల (reverse) పద్దు రాసి మళ్ళిస్తారు. పైన చెప్పిన విధానాన్ని ముందుగా చెల్లించిన ఖర్చులకు అనుసరించాలి.

అవగాహన ప్రశ్న – 3
కింది వ్యవహారానికి సర్దు బాటు పద్దు రాయండి.

మూడు నెలలకు వేతనాలు రూ. 500 అడ్వాన్సుగా చెల్లించడమైంది.

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

## 16.5 ముందుగా వచ్చిన ఆదాయం

ఒక్కొక్కప్పుడు ఒక కాలంలో వసూలైన ఆదాయం పూర్తిగా ఆకాలానికే చెందకుండా, కొంత భాగం తరవాత కాలానికి చెందిందై ఉండవచ్చు. అట్లాంటి భాగాన్ని ఆర్జించని లేదా సమాప్తి పొందని ఆదాయం అంటారు. ఈ మొత్తాన్ని ఆ కాలపు లాభ నష్టాల ఖాతాలో చూపించ కూడదు. ఎందుకంటేఆ ఆదాయానికి సంబంధించిన సేవలను ఖాతా అందించవలసి ఉండవచ్చు. ఉదాహరణకు ఒక వ్యాపారస్తుడు 1989 జూలై 1 న తన భవనాన్ని సాంవత్సరిక అద్దె రూ. 6,000 ముందుగా చెల్లించే పద్ధతిపై కిరాయికి యిచ్చాడని అనుకొందాం. అతడు తన పుస్తకాలను డిసెంబరు 31న మూసేటట్లయితే మొదటి ఆరు నెలల (జూలై 1, 1989 నుంచి 1989 డిసెంబరు 31 వరకు) అద్దె మాత్రమే ఆర్జించినదై ఉండి మిగిలిన మొత్తం ముందుగా వచ్చిందై ఉంటుంది. అందువల్ల డిసెంబరు 31, 1989న ఆర్జించని ఆదాయం రూ. 3,000/- ఈ ఆర్జించని ఆదాయాన్ని ప్రస్తుత కాలపు ఆదాయంగా తీసుకోకూడదు. అందువల్ల దానికి సర్దుబాటు అవసరం.

ఆర్జించని ఆదాయాన్ని కింది చిట్టా పద్దుతో సర్దుబాటు చేస్తారు.

| | | | | |
|---|---|---|---|---|
| 1989 డిసెం.31 | అద్దె ఖాతా Dr.<br>To ముందుగా వచ్చిన ఆదాయం ఖాతా<br>(ముందుగా వచ్చిన ఆదాయానికి సర్దుబాటుకు గాను) | | రూ.<br>3,000 | రూ.<br>3,000 |

ముగింపు లెక్కలలో అనుసరించే పద్ధతి

ఆర్జించని ఆదాయాన్ని ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు.

1. లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు ఆయా ఆదాయపు ఖాతా నుంచి తగ్గింపుగా (అది ప్రస్తుతకాలానికి సంబంధించింది కాక పోవడం వల్ల)
2. ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు ఒక ప్రత్యేకాంశంగా (ఆర్జించని ఆదాయానికి ఇంకా సేవలు అందించని కారణం వల్ల.

**ఉదాహరణ – 4**

1989 లో వసూలైన అద్దె రూ. 6,000లలో, వచ్చే సంవత్సరపు రూ. 3,000– కలిసి ఉన్నాయి. అవసరమైన సర్దుబాటు పద్దు రాసి, దానికవసరమైన ఖాతాలను చూపండి. ముగింపు లెక్కలలో ముందుగా వచ్చిన అద్దెను ఏవిధంగా చూపిస్తారో కూడా తెలపండి.

**జవాబు**

ఆర్జించని అద్దె రూ. 3,000/– లకు సర్దుబాటు కింది చిట్టా పద్దు ద్వారా చేయడం జరుగుతుంది.

| | | | | |
|---|---|---|---|---|
| 1989 డిసెం.31 | అద్దె ఖాతా Dr.<br>To ముందుగా వచ్చిన అద్దె ఖాతా<br>(ముందుగా వచ్చిన అద్దెకు సర్దుబాటుకు గాను) | | రూ.<br>3,000 | రూ.<br>3,000 |

పై చిట్టా పద్దు ప్రభావం ఏమిటంటే, పరిసమాప్తి పొందని భాగం వరకూ అద్దెను తగ్గించడం జరుగుతుంది. ఈ మొత్తం ముందుగా వచ్చిన అద్దె ఖాతాకు క్రెడిట్ అయి ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు కనిపిస్తుంది.

Dr. **అద్దె ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989 డిసెం.31 | To ముందుగా వచ్చిన అద్దె ఖాతా | | రూ.<br>3,000 | 1989 | By నగదు ఖాతా | | రూ.<br>6,000 |
| " | " లాభ నష్టాల ఖాతా | | 3,000 | | | | |
| | | | 6,000 | | | | 6,000 |

Dr. **ముందుగా వచ్చిన అద్దె ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989 డిసెం.31 | To తేల్చిన నిల్వ | | రూ.<br>3,000 | 1989 | By అద్దె ఖాతా | | రూ.<br>3,000 |

ముందుగా వచ్చిన అద్దె మొత్తాన్ని ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు.

1. లాభ నష్టాల ఖాతాలో క్రెడిట్ వైపున అంకెలలోని అద్దె అంశం నుంచి తగ్గింపుగా

Dr. **లాభ నష్టాల ఖాతా** Cr.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | రూ. | రూ. | By అద్దె ఖాతా<br>తీ ముందుగా వచ్చింది | రూ<br>6,000<br>3,000 | రూ.<br><br>3,000 |

2. ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు ప్రత్యేకాంశంగా :

**ఆస్తి అప్పుల పట్టీ**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ముందుగా వచ్చిన అద్దె | రూ. | రూ<br>3,000 | | రూ. | రూ |

ముందుగా వచ్చిన అద్దె ఖాతాను, తరవాత సంవత్సర ప్రారంభంలో తలకిందుల (reverse) పద్దుతో మళ్ళిస్తారు

BRAOU

ఈ పద్ధతిని ఇతర అన్ని ముందుగా వచ్చిన ఆదాయాలకు అనుసరిస్తారు.

అభ్యాస ప్రశ్న – 4

కింది వ్యవహారానికి సర్దుబాటు పద్దును రాయండి.

ఆ సంవత్సరానికి ముందుగా వచ్చిన అద్దె రూ. 2,000

---

---

---

## 16.6 రాని బాకీలు

అరువుపై సరుకులు అమ్మినప్పుడు కొన్నవారి వ్యక్తిగత ఖాతాకు ఆ వ్యవహారం మొత్తంలో ఖర్చు రాయడం జరుగుతుంది. అతడు ఋణగ్రస్తుడు అవుతాడు. తరవాత ఆ ఋణగ్రస్తుడు గడువు తేదీన సకాలంలో చెల్లించినప్పుడు ఆ ఋణం పరిష్కృతమై అతని ఖాతా ముగుస్తుంది. కొన్ని సమయాల్లో, ఖాతాదారుని నుంచి రావలసిన ఋణం వసూలు కాకపోవచ్చు. (సాధారణంగా ఖాతాదారుడు దివాలా తీయడంవల్ల) ఏ ఋణమైతే వసూలు కాకుండా పోతుందో ఆ ఋణాన్ని "రానిబాకీ" అంటారు. వ్యాపారానికి ఇది నష్టం. ఆ బాకీ వసూలు చేసే సూచన ఏమీ లేక పోవడంవల్ల అతని వ్యక్తిగత ఖాతాను మూసి, నష్టం వాటిల్లిందని చెప్పి పుస్తకాలలో రాసుకోవలసి ఉంటుంది. లేకపోతే లాభ నష్టాల ఖాతా చూపే లాభం, ఆస్తి అప్పుల పట్టీ చూపే ఋణగ్రస్తులు (అంటే అరువు అమ్మకాల వల్ల వివిధ ఖాతా దారులనుంచి రావలసిన బాకీలు) సరయినవి కావు. ఆ రాని బాకీని కింది పద్ధతిలో రాస్తారు.

రాని బాకీల ఖాతా Dr.
 To ఋణగ్రస్తుల ఖాతా
 (రాని బాకీని మళ్ళించడానికి)

పై పద్దు ప్రభావం ఏమిటంటే, ఋణగ్రస్తుని వ్యక్తిగత ఖాతాను మూసి వేయడం జరుగుతుంది. ఆ నష్టాన్ని నామమాత్రపు ఖాతా అయిన రాని బాకీల ఖాతాకు ఖర్చు రాయడం జరుగుతుంది. ఈ పద్దు అకౌంటింగు కాలంలోనే లాభ నష్టాలను లెక్కించే అంకెలలో (మిగతా అంశంతో బాటు) రాని బాకీల ఖాతాను కూడా చూపడం జరుగుతుంది. అంతేకాక అంకెలలో ఉన్న ఋణగ్రస్తులు తగ్గించిన బాకీలను మాత్రమే చూపిస్తాయి. ఇట్లా అయినప్పుడు రాని బాకీల ఖాతాను లాభ నష్టాల ఖాతాకు కింది ముగింపు పద్దుతో మళ్ళిస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
 To రాని బాకీల ఖాతా
 (రాని బాకీలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడానికి)

ఋణగ్రస్తులను, ఆస్తి అప్పుల పట్టీలో తక్కువ చేసి చూపించడం జరుగుతుంది.

రాని బాకీలను తీసివేయక ముందు అంకెలను తయారుచేసి ఉన్నట్లయితే రాని బాకీలను అంకెల వెలుపల సర్దుబాట్లలో చూపడం జరుగుతుంది. అట్లాంటి సందర్భంలో రాని బాకీలకు ఒక పద్దు రాయవలసిన అవసరం ఉంది. ఆ తరవాత ముగింపు లెక్కలను తయారు చేసేటప్పుడు పై పద్దు ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. అప్పుడు తీసి వేసిన ఆ రాని బాకీలను ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు.

BRAOU

1. లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ఒక ప్రత్యేక అంశంగా :-

లాభ నష్టాల ఖాతా

| | రూ. | రూ | | రూ. | రూ |
|---|---|---|---|---|---|
| To రాని బాకీలు (ఇదివరకే తీసివేయడమైంది. | ... | | | | |
| కూ. ఇంకా రాని బాకీలు | ... | ... | | | |

2. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు ఋణగ్రస్తులనుంచి తగ్గింపుగా :-

ఆస్తిఅప్పుల పట్టీ

| | రూ. | రూ | | రూ. | రూ |
|---|---|---|---|---|---|
| | | | వివిధ ఋణగ్రస్తులు | ... | |
| | | | తీ. ఇప్పుడు తీసివేసిన రాని బాకీలు | ... | ... |

సూచన : 1)అంకణాలో ఇచ్చిన రాని బాకీలకు(అకౌంటింగు కాలంలోనే తీసి వేసిన రాని బాకీలు), అంకణా వెలుపల సర్దుబాటులలో ఇచ్చిన రాని బాకీలకు అనుసరించే విధానంలో గల తేడా గమనించవలసి ఉంటుంది. అంకణాలో ఇచ్చిన రాని బాకీలను ఆస్తి అప్పుల పట్టీలో ఋణగ్రస్తుల నుంచి తీసి వేయరాదు. ఎందువల్లనంటే ఋణగ్రస్తులు అప్పటికే తగ్గింపబడి ఉంటారు. అయితే సర్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీలను మాత్రం ఆస్తి అప్పుల పట్టీలో ఋణగ్రస్తుల నుంచి తగ్గించవలసి ఉంటుంది. కారణం ఋణగ్రస్తులలో కొంత మందిని ఇప్పుడు రద్దు చేయడం జరిగింది కాబట్టి అయితే రాని బాకీలను మాత్రం రెండు పరిస్థితులలోనూ లాభ నష్టాల ఖాతాలో చూపించవలసి ఉంటుంది.

రాని బాకీల విషయంలో పైన చెప్పిన విధానాన్ని (లాభ నష్టాల ఖాతాలో ) పుస్తకాలలో
2. సంశయాత్మక బాకీలకు ఏర్పాటు లేనప్పుడు మాత్రమే అవలంబించాలి. అట్లాంటి ఏర్పాటు ఉన్నప్పుడు రాని బాకీల కోసం అనుసరించవలసిన పద్ధతిని తరవాత వివరించడం జరుగుతుంది.
కొన్ని సమయాలలో, ఇది వరలో రానిబాకీగా రద్దుచేసిన బాకీ, తరవాత వసూలు (పూర్తిగానో
3. కొంత భాగమో) కావచ్చు. అప్పుడు ఖాతాదారుని ఖాతా ఇది వరకే మూసి వేయడం జరిగింది కాబట్టి అతని ఖాతాకు, క్రెడిట్, చేయకూడదు ఆ మొత్తాన్ని నగదు ఖాతాకు డెబిట్ చేసి, "తిరిగి వసూలు చేసిన రాని బాకీలు" ఖాతాకు క్రెడిట్ చేయాలి. ఇది వ్యాపారంలో లాభం కాబట్టి దీన్ని లాభ నష్టాల ఖాతాకు క్రెడిట్ వైపుకు మళ్ళించడం జరుగుతుంది.

BRAOU

అవగాహన ప్రశ్న - 5

కింది వాటికి అవసరమైన పద్దులు రాయండి.

i) ఋణగ్రస్తులు రూ. 50,000 - ఉన్నారు. వీరిలో రూ. 1,000 - రాని బాకీలుగా రద్దు చేయవలసి ఉంటుంది.

ii) పైన పేర్కొన్న రాని బాకీల ఖాతాను లాభనష్టాల ఖాతాకు మళ్లించండి.

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

## 16.7 సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు

వర్తకపు కాలాంతానికి, వ్యాపారస్తుడు తనకు రావలసిన బాకీలలో ఋణగ్రస్తుడు దివాలా సూచనలుండటం వల్ల లేదా ఋణగ్రస్తుడు ఇది వరకే దివాలా దారుడుగా ప్రకటితమై కొద్ది భాగం మాత్రమే వసూలు కాగల అవకాశముండటం వల్ల , కొన్ని బాకీలు సంశయాత్మకమైనవిగా భావించవచ్చు. అట్లాంటి బాకీలను సంశయాత్మక

బాకీలు (రాని బాకీలు అయ్యే) అని అనవచ్చు. అట్లాంటి ఆగంతుక (anticipated) నష్టాలను భరించేందుకు ప్రస్తుత వర్తకపు కాలానికి కొంత ఏర్పాటు చేస్తారు. దీన్ని సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు లేదా రాని బాకీలకోసం ఏర్పాటు అంటారు. కింది పద్ధతిలో ఆ ఏర్పాటు చేస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా
(సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేసినందుకుగాను)

సాధారణంగా, ఒక వర్తకపు కాలాంతంలో ఉన్న ఋణగ్రస్తుల నుంచి రావలసిన విల్వలో (అంటే మొత్తం ఋణగ్రస్తులలో నుంచి రాని బాకీలు తీసివేసిన తరవాత ) నిర్ణీతమైన శాతాన్ని సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటుగా తీసుకొంటారు.

ప్రస్తుత కాలంలో, వాస్తవికంగా నష్టాలు ఏమీ జరగినప్పటికీ, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయడానికి రెండు కారణాలున్నాయి. మొదటగా, రాని బాకీల వల్ల నష్టం (వాస్తవికమైన లేదా అంచనా కట్టిన) అరువు అమ్మకాల వల్ల జరుగుతుంది. అందువల్ల అట్లాంటి నష్టం అరువు అమ్మకాలు జరిగిన కాలానికి సంబంధించిందై ఉండటం వల్ల ఆ కాలపు లాభ నష్టాల ఖాతాకే ఖర్చు రాయవలసి ఉంటుంది. రెండోది ఏమిటంటే ఆస్తి అప్పుల పట్టీలో ఋణగ్రస్తులను వారి నుంచి వసూలవగల మొత్తానికి మాత్రమే చూపాలి. అందువల్ల కొన్ని బాకీల నుంచి వసూలు సంశయాత్మకమైనట్లయితే, ఋణగ్రస్తులను అంచనా కట్టే నష్టాన్ని తీయకుండా, వాటి పుస్తకపు విలువకు చూపడం సబబైంది కాదు.

సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటును ఆర్థిక ఖాతాలలో ఈ విధంగా చూపిస్తారు.

1. లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ఒక ప్రత్యేక అంశంగా :

Dr. లాభనష్టాల ఖాతా Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | రూ. | రూ. |
| To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు | | . . . | | | |

2. ఆస్తి అప్పుల పట్టీలో, ఆస్తులవైపు ఋణగ్రస్తుల నుంచి తగ్గింపుగా –

ఆస్తి అప్పుల పట్టీ

| | | | | | |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | రూ. | రూ. |
| | | | వివిధ ఋణగ్రస్తులు | . . . | |
| | | | తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | . . . | . . . |

సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు నిల్వను తరవాత కాలానికి ముందుకు తీసుకు వెళతారు.

అవగాహన ప్రశ్న – 6

సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దును రాయండి.

----------------------------------------------------------------------------------------------------
----------------------------------------------------------------------------------------------------
----------------------------------------------------------------------------------------------------
----------------------------------------------------------------------------------------------------

BRAOU

## 16.8 రాని బాకీల ఖాతా, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాలకు అవలంబించే పద్ధతి

పుస్తకాలలో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేసినప్పుడు రాని బాకీలను లాభనష్టాల ఖాతాకు మళ్ళించాలని మనం తెలుసుకొన్నాం. ఇప్పుడు రాని బాకీల ఖాతా సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా రెండూ ఉన్నప్పుడు ఏం చేయాలో తెలుసుకొందాం.

### 1. ఒక వర్తకపు కాలానికి ప్రథమంగా సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేస్తున్నప్పుడు :

ఇట్లాంటప్పుడు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయవలసి ఉంటుందని, పద్దుల్లో ఇవ్వటం జరుగుతుంది. ఏర్పాటును చేస్తున్నప్పుడు కింది విధానాన్ని అవలంబించవలసి ఉంటుంది.

(a) పద్దుల్లో ఇచ్చిన రానిబాకీలను కింది పద్దు ద్వారా రద్దు చేయవలసి ఉంటుంది.

రాని బాకీల ఖాతా Dr.
To ఋణగ్రస్తుల ఖాతా
(రాని బాకీలను రద్దు చేసినందువల్ల)

(b) రాని బాకీల ఖాతాను (అంకణా లోపల, వెలుపల రెండుచోట్ల ఇచ్చిన రాని బాకీలతో కూడింది) లాభ నష్టాల ఖాతాకు కింది ముగింపు పద్దు ద్వారా మళ్ళిస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
To రాని బాకీల ఖాతా
(రాని బాకీలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడానికి)

(c) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఇప్పుడు అంకణా వెలుపల పద్దుల్లో ఇచ్చిన రాని బాకీలను తీసిన తరవాత ఉండే ఋణగ్రస్తుల నిల్వపై లెక్కిస్తారు. ఏర్పాటు చేయడానికి కింది పద్దును రాస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా
(సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేసినందుకు)

“రాని బాకీలు” “సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ” అనే అంశాలను ముగింపు లెక్కలలో కింది విధంగా చూపిస్తారు.

1) లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపు

Dr. లాభనష్టాల ఖాతా Cr.

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To రాని బాకీలు | ... | | | | |
| కూ. ఇంకనూ రాని బాకీలు | .... | | | | |
| To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు | | ... | | | |

BRAOU

2. ఆస్తి అప్పుల పట్టీలో, అమరిక

ఆస్తి అప్పుల పట్టీ

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| | | | ఋణగ్రస్తులు | ... | |
| | | | తీ. పద్దుభాగాల్లో ఇచ్చిన రాని బాకీలు | ... | |
| | | | | ... | |
| | | | తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | ... | ... |

**2. కిందటి కాలానికి సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు విభ్యను అంకణాలో ఇచ్చినప్పుడు, ప్రస్తుత కాలానికి కూడా ఏర్పాటు అవసరమైనప్పుడు.**

ఒక వర్తకకాలంలో చేసిన ఏర్పాటును (సంశయాత్మక బాకీల ఏర్పాటు) తరువాత కాలానికి ముందుకు తీసుకు వెళతారని మనం తెలుసుకొన్నాం. అందువల్ల ఏర్పాటు ఉన్నప్పుడు, వాస్తవికంగా ప్రస్తుత సంవత్సరం రద్దు అయిన రాని బాకీలను సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతాకు మళ్లించాలి. ( ఆ ఏర్పాటు అట్లాంటి నష్టాలను భరించేందుకే ఉద్దేశించబడింది.) కాని లాభ నష్టాల ఖాతాకు మళ్లించరాదు. అప్పుడు ప్రస్తుత సంవత్సరానికి కావలసిన ఏర్పాటు చేయాలి.

రెండు ఏర్పాటులను (అంటే అంకణాలో కిందటి కాలం నుంచి తీసుకువచ్చిన ఏర్పాటును, పద్దుభాగాల్లో ప్రస్తుత కాలానికి అవసరమైన ఏర్పాటును) ప్రశ్నలో ఇచ్చినప్పుడు.

(a) పద్దు భాగాల్లో ఇచ్చిన రాని బాకీలను కింది పద్దు ద్వారా తీసివేయవలసి ఉంటుంది.

రాని బాకీల కోసం ఖాతా Dr.
To ఋణగ్రస్తుల ఖాతా
(రాని బాకీలను రద్దు చేసినందుకు)

(b) రాని బాకీలను (అంకణా లోపల, వెలుపల ఇచ్చిన రెండింటినీ) సంశయాత్మక బాకీల ఏర్పాటుకు మళ్ళించాలి. దీనికి అవసరమైన చిట్టా పద్దు ఏమంటే.

సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.
To రాని బాకీల ఖాతా
(రాని బాకీలను సంశయాత్మక బాకీల ఏర్పాటుకు మళ్ళించడానికి)

(c) ఇప్పుడు కిందటి కాలపు ఏర్పాటు (సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాలో క్రెడిట్ వైపున కనిపిస్తున్నది ) రాని బాకీల వల్ల కలిగిన నష్టాన్ని (సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతాలు డెబిట్ వైపున కనిపిస్తున్నది) భర్తీ చేసుకోడానికి సరిపోతుందేమో చూడాలి. రాని బాకీల వల్ల నష్టం కిందటి కాలపు ఏర్పాటు కంటె ఎక్కువ ఉన్నట్లయితే ఎక్కువగా ఉన్న నష్టాన్ని లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేస్తారు. కొత్తగా ఏర్పాటు చేయవలసిన మొత్తాన్ని కూడా లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేస్తారు. ఎక్కువ అయిన నష్టం, కొత్త ఏర్పాటుల మొత్తం సొమ్ముకు కింది పద్దును రాస్తారు.

లాభ నష్టాల ఖాతా Dr.
To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా
(అదనపు ఏర్పాటు చేసినందుకు)

అట్లా కాకుండా కిందటి కాలపు ఏర్పాటు రాని బాకీల వల్ల కలిగే నష్టం కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు, మిగులుగా ఉన్న ఏర్పాటును కొత్త ఏర్పాటుతో పోల్చి చూసి తేడాను మాత్రమే లాభ నష్టాల ఖాతాలో పద్దుభాగు చేస్తారు. ఒకవేళ ఆ మిగులు కొత్త ఏర్పాటు కంటె తక్కువగా ఉంటే, రెండింటి తేడాను లాభ నష్టాల ఖాతాకు, పై



BRAOU

చిట్టా పద్దు ద్వారా డెబిట్ చేస్తారు. అయితే ఆ మిగులు కొత్త ఏర్పాటు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు ఆ అధిక మొత్తాన్ని (కొత్త ఏర్పాటు కంటె ఆ మిగులు ఎంత ఎక్కువ ఉంటుందో) లాభ నష్టాల ఖాతాకు క్రెడిట్ చేస్తారు. దానికి పద్దు :

సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.
To లాభ నష్టాల ఖాతా
(ఎక్కువగా ఉన్న సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును లాభ నష్టాల ఖాతాకు మళ్ళించడానికి)

ఈ భాగాన్ని చక్కగా అర్థం చేసుకొనేందుకు, రాని బాకీలకు, సంశయాత్మక బాకీల ఏర్పాటుకు సంబంధించిన ముఖ్యాంశాలను సంగ్రహంగా ఇక్కడ ఇవ్వడం జరిగింది.

i) రాని బాకీల వల్ల జరిగిన వాస్తవిక నష్టాన్ని తెలుసుకోవాలి. (అంటే అంకణా బయట ఇచ్చిన రాని బాకీలు కలిపి)

ii) సర్దుబాట్లలో చెప్పిన విధంగా సంశయాత్మక బాకీల కోసం కొత్త ఏర్పాటు ఎంత ఉండాలో (జరగబోయే నష్టానికి సరిపడే ఏర్పాటు) లెక్కించాలి.

iii) పైన ఇచ్చిన i) (ii) లను కలిపి ఆ వచ్చిన ఫలితపు మొత్తం నష్టాన్ని కిందటి సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుతో పోల్చండి (కిందటి సంశయాత్మక బాకీల ఏర్పాటు అంకణాలో కనిపిస్తుంది)

iv) (a) ఆ మొత్తం నష్టం కిందటి ఏర్పాటు కంటె ఎక్కువ ఉన్నట్లయితే ఆ రెండింటి మధ్య తేడాను లాభ నష్టాల ఖాతాకు ఈ విధంగా డెబిట్ చేయవలసి ఉంటుంది :

Cr. లాభనష్టాల ఖాతా Cr.

| | రూ. | రూ. | | రూ | రూ. |
|---|---|---|---|---|---|
| To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | ... | | | | |
| కావలసిన ఏర్పాటు (కొత్తది) | | | | | |
| కూ. రానిబాకీలు | ... | | | | |
| (మొత్తం రాని బాకీలు) | ... | | | | |
| తీ. ప్రస్తుతం ఉన్న ఏర్పాటు (పాతది) | ... | | | | |

(b) మొత్తం నష్టం కిందటి ఏర్పాటు కంటె తక్కువగా ఉంటే ఆ రెండింటి మధ్య తేడాను, లాభ నష్టాల ఖాతాకు ఈ విధంగా క్రెడిట్ చేయాలి

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

| | రూ. | రూ. | | రూ | రూ. |
|---|---|---|---|---|---|
| | | | By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు : | ... | |
| | | | ప్రస్తుతపు ఏర్పాటు : (పాతది) | | |
| | | | తీ. రాని బాకీలు | | |
| | | | (మొత్తం రాని బాకీలు) | ... | |
| | | | తీ. కావలసిన ఏర్పాటు | ... | |
| | | | (కొత్తది) | ... | ... |

BRAOU

ఆస్తి అప్పుల పట్టీలో సంశయాత్మక బాకీలకు కొత్త ఏర్పాటును (పద్దుబాట్లలో చూపిన రాని బాకీలతో సహా) మాత్రమే ఋణగ్రస్తుల నుంచి తీసి వేయాలి. కాని లాభనష్టాల ఖాతాలో చూపిన మొత్తం మాత్రం కాదు.

ఆస్తి అప్పుల పట్టీ

| | రూ. | రూ. | | రూ | రూ. |
|---|---|---|---|---|---|
| | | | వివిధ ఋణగ్రస్తులు | . . . | |
| | | | తీ. రాని బాకీలు (పద్దు బాట్లలో చూపించినవి) | . . . | |
| | | | తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | . . . | . . . |

**ఉదాహరణ – 5**

1988 జనవరి 1 న సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు రూ. 1,800/- ఉంది. ఈ సంవత్సరం రాని బాకీలు రు. 500/- అయ్యాయి. 1988 డిసెంబరు 31 న ఋణగ్రస్తులు రూ. 41,000/- ఉన్నారు. వీరిలో రూ. 1,000/- రాని బాకీలుగా రద్దు చేయవలసి ఉంటుంది. 1989 డిసెంబరు 31 న ఋణగ్రస్తులు రూ. 26,400/- ఉన్నారు. వీరిలో రూ. 400 లు రాని బాకీలుగా తీసివేయవలసి ఉంటుంది. ఈ సంస్థ ఋణగ్రస్తులపై 5 శాతం సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేస్తూ ఉంటుంది.
చిట్టా పద్దులు రాసి 1988, 1989 సంవత్సరాలకు రాని బాకీల ఖాతాను లాభనష్టాల ఖాతాను చూపించండి. లాభ నష్టాల ఖాతాలోను, ఆస్తి అప్పుల పట్టీలోనూ ఈ అంశాలు ఎట్లా కనిపిస్తాయో కూడా చూపండి.

జవాబు

చిట్టా

| | | | రూ. | రూ. |
|---|---|---|---|---|
| 1988 డిసెంబరు,31 | రాని బాకీల ఖాతా Dr.<br>To ఋణగ్రస్తుల ఖాతా<br>(రాని బాకీలు రద్దు చేసినందుకుగాను) | | 1,000 | 1,000 |
| " | సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To రాని బాకీల ఖాతా<br>(రాని బాకీలను సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతాకు మళ్ళించినందుకు) | | 1,500 | 1,500 |
| " | లాభ నష్టాల ఖాతా Dr.<br>To సంశయాత్మక బాకీల కోసంఏర్పాటు ఖాతా<br>(అదికంగా ఏర్పాటు చేయడానికగాను) | | 1,700 | 1,700 |
| 1989 డిసెంబరు,31 | రాని బాకీల ఖాతా Dr.<br>To ఋణగ్రస్తుల ఖాతా<br>(రాని బాకీలు రద్దు చేసినందుకుగాను) | | 400 | 400 |
| " | సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To రాని బాకీల ఖాతా<br>(రాని బాకీలను సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతాకు మళ్ళించినందుకు) | | 400 | 400 |
| " | సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతా Dr.<br>To లాభ నష్టాల ఖాతా<br>( సంశయాత్మక బాకీల ఏర్పాటులో మిగులును లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | 300 | 300 |

BRAOU

అవర్జా

### రావిబాకీల ఖాతా

| Dr. | | | Cr. | | |
|---|---|---|---|---|---|
| | | రూ | | | రూ. |
| 1988 డిసెం.31 | To ఋణగ్రస్తులు | 500 | 1988 డిసెం.31 | By సంశయాత్మక బాకీల ఏర్పాటు ఖాతా | 1,500 |
| | To ఋణగ్రస్తులు | 1,000 | | | |
| | | 1,500 | | | 1,500 |
| 1989 డిసెం.31 | To ఋణగ్రస్తులు | 400 | 1989 డిసెం.31 | By సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా | 400 |

### సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా

| Dr. | | | Cr | | |
|---|---|---|---|---|---|
| | | రూ | | | రూ. |
| 1988 డిసెం.31 | To రావిబాకీలఖాతా | 1,500 | 1988 జనవరి.1 | By తెచ్చిన నిల్వ | 1,800 |
| " | To తేల్చిన నిల్వ | 2,000 | డిసెం.31 | By లాభనష్టం ఖాతా | 1,700 |
| | | 3,500 | | | 3,500 |
| 1989 డిసెం.31 | To రావిబాకీలఖాతా | 400 | 1989 జనవరి1 | By తెచ్చిన నిల్వ | 2,000 |
| " | To లాభనష్టం ఖాతా | 300 | | | |
| " | To తేల్చిన నిల్వ | 1,300 | | | |
| | | 2,000 | | | 2,000 |
| | | | 1989 జనవరి1 | By తెచ్చిన నిల్వ | 1,300 |

### 1988 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి లాభ నష్టాల ఖాతా

| Cr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | రూ | రూ. |
| To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు : | | | | | |
| కావలసిన ఏర్పాటు | 2,000 | | | | |
| కూ. రావిబాకీలు | 1,500 | | | | |
| | 3,500 | | | | |
| తీ. ప్రస్తుతపు ఏర్పాటు | 1,800 | 1,700 | | | |

BRAOU

### 1988 డిసెంబరు 31న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

| | రూ. | రూ. | | రూ | రూ. |
|---|---|---|---|---|---|
| | | | వివిధ ఋణగ్రస్తులు | 41,000 | |
| | | | తీ. రాని బాకీలు | 1,000 | |
| | | | | 40,000 | |
| | | | తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 2,000 | 38,000 |

### Dr. 1988 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి లాభ నష్టాల ఖాతా Cr.

| | రూ. | రూ. | | | రూ | రూ. |
|---|---|---|---|---|---|---|
| | | | By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ప్రస్తుతపు ఏర్పాటు | | 2,000 | |
| | | | తీ. రాని బాకీలు | 400 | | |
| | | | తీ. కావలసిన ఏర్పాటు | 1,300 | | |
| | | | | | 1,700 | |
| | | | | | | 300 |

### 1989 డిసెంబరు 31న ఉండే ఆస్తి అప్పుల పట్టీ

| | రూ. | రూ. | | రూ | రూ. |
|---|---|---|---|---|---|
| | | | వివిధ ఋణగ్రస్తులు | 26,400 | |
| | | | తీ. రాని బాకీలు | 400 | |
| | | | | 26,000 | |
| | | | తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 1,300 | 24,700 |

BRAOU

## 16.9 ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు

అరువుపై అమ్మకాలు జరిగినప్పుడు వ్యాపారస్తుడు, సాధారణంగా తన ఋణగ్రస్తులకు నగదు డిస్కౌంట్‌ను ఇస్తాడు. వారి నుంచి నగదు సకాలంలో వచ్చినపుడు ఈ డిస్కౌంట్ ఇస్తాడు. అకౌంటింగు కాలంలో ఇచ్చిన డిస్కౌంట్‌ను, నగదుపుస్తకంలో రికార్డుచేసి అక్కడి నుండి ఋణగ్రస్తుల వ్యక్తిగత ఖాతాలలో క్రెడిట్‌వైపు నమోదు చేస్తారు. అకౌంటింగ్ కాలాంతానికి వ్యాపారస్తుడు, ఋణగ్రస్తులు చెల్లించవలసిన సొమ్ముపై తమ బకాయిలను సకాలంలో చెల్లించడానికి(వచ్చే సంవత్సరంలో) ఎంత మొత్తం డిస్కౌంట్లుగా ఇవ్వవలసి ఉంటుందో అంచనా కట్టడానికి అవసరమైన ఏర్పాటు చేస్తాడు. ఆ ఏర్పాటును "ఋణగ్రస్తుల డిస్కౌంట్ల కోసం ఏర్పాటు" అంటారు. ఇట్లా ఇవ్వవలసిన డిస్కౌంట్ల మొత్తాన్ని సాధారణంగా, సంశయాత్మక బాకీల ఏర్పాటు తీసిన తరవాత ఉండే ఋణగ్రస్తుల విలువపై ఒక నిర్ణీతమైన శాతంగా లెక్కిస్తారు. అప్పుడు కింది పద్ధతిలో అవసరమైన ఏర్పాటును చేస్తారు.

లాభ నష్టాల ఖాతా . . . . . . . . . .Dr.

To ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా

(ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు చేసినందులకుగాను)

ఈ డిస్కౌంట్, ప్రస్తుత కాలంలో జరిగిన అరువు అమ్మకాల పైనే ఇస్తారు. కాబట్టి దాన్ని ప్రస్తుత కాలపు నష్టంగా భావించి, లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తారు. కాని ఋణగ్రస్తుల వ్యక్తి గత ఖాతాలకు మాత్రం క్రెడిట్, చెయ్యరు ఎందువల్లనంటే అదివారికి ఇంకాయివ్వలేదు కాబట్టి

డిస్కౌంట్ కొసం ఏర్పాటును ముగింపు లెక్కలలో ఈ విధంగా చూపిస్తారు.

i) లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపున ప్రత్యేక అంశంగా –

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | రూ | రూ | | రూ | రూ |
| To ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు | ........ | | | | |

ii) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపు వివిధ ఋణగ్రస్తుల నుంచి తగ్గింపుగా

ఆస్తి అప్పుల పట్టీ

| | | | | | |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | రూ | రూ. |
| | | | వివిధ ఋణగ్రస్తులు | .... | |
| | | | తీ. డిస్కౌంట్ కోసం ఏర్పాటు | ........ | .......... |

ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటును తరవాత కాలానికి ముందుకు తీసుకు వెడతారు. తరవాత కాలంలో ఇచ్చిన డిస్కౌంట్లకు, ఋణగ్రస్తులపై డిస్కౌంట్ల కోసం ఏర్పాటుకు అవలంబించవలసిన పద్ధతి రాని బాకీలకు, సంశయాత్మక బాకీల ఏర్పాటుకు అవలంబించిన పద్ధతిలాగానే ఉంటుంది.

అవగాహన ప్రశ్న – 7

ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దు ఏమిటి?

-----------------------------------------------

-----------------------------------------------

-----------------------------------------------

-----------------------------------------------

## 16.10 ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు

ఋణగ్రస్తులకు సకాలంలో చెల్లింపుకు డిస్కౌంట్ ఇచ్చినట్లుగానే సకాలంలో చెల్లించినందుకుగాను ఋణదాతల నుంచి కూడా డిస్కౌంట్ లభిస్తుంది. అకౌంటింగ్ కాలంలోవచ్చిన డిస్కౌంట్ను నగదు పుస్తకంలో రాసి అక్కడ నుంచి ఋణదాతల వ్యక్తిగత ఖాతాలకు డెబిట్ చేస్తారు. అకౌంటింగ్ కాలంతంలో, వ్యాపారస్తుడు, వచ్చేకాలంలో ఋణదాతల నుంచి లభించబోయే డిస్కౌంటుకు, ఋణగ్రస్తులపై డిస్కౌంట్కు ఏర్పాటు చేసినట్లుగానే ఏర్పాటు చేయవచ్చు. దీన్ని ఈ క్రింది పద్దు ద్వారా చేస్తారు.

ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.
To లాభ నష్టాల ఖాతా
(ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు చేసినందుకుగాను)

వర్తకపు కాలాంతంలో ఉన్న ఋణదాతల విలువలపై ఒక నిర్ణీత శాతంగా, ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు చేస్తారు. ముగింపు లెక్కలలో అది ఈ విధంగా కనిపిస్తుంది.

i) లాభ నష్టాల ఖాతా క్రెడిట్ వైపున ప్రత్యేక అంశంగా –

Dr. **లాభ నష్టాల ఖాతా** Cr.

| | రూ | రూ | | రూ | రూ |
|---|---|---|---|---|---|
| | | | By ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు | ........ | |

ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు ఋణదాతల నుంచి తగ్గింపుగా

**ఆస్తి అప్పుల పట్టీ**

| | రూ. | రూ. | | రూ | రూ. |
|---|---|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | ........ | | | | |
| తీ. డిస్కౌంట్ కోసం ఏర్పాటు | ........ | ........ | | | |

ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటును తరవాత కాలానికి ముందుకు తీసుకు వెళతారు. తరువాత కాలంలో వచ్చిన డిస్కౌంట్లు అప్పుడు ఉన్న ఏర్పాటు సెట్ ఆఫ్ చేస్తారు.

**అవగాహన ప్రశ్నలు – 8**

i) ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దును రాయండి?

ii) కింది వాటిని వ్యక్తిగత ఖాతా, వాస్తవిక ఖాతా, నామమాత్రపు ఖాతాల కింద వర్గీకరించండి.

a) వర్తకపు ఖాతా b) లాభనష్టాల ఖాతా

c) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా

d) ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా

e) సమాప్తంకాని బీమా ఖాతా

f) డిస్కౌంట్ ఖాతా

g) కొనుగోలు ఖాతా

h) అమ్మకాల ఖాతా

i) వసూలు బిల్లుల ఖాతా

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

## 16.11 సారాంశం

ముగింపులెక్కలు తయారు చేసేటప్పుడు చేయాల్సిన సర్దుబాట్లు చెల్లించాల్సిన ఖర్చులు, రావలసిన ఆదాయాలు, ముందుగా చెల్లించిన ఖర్చులు, ముందుగా వచ్చిన ఆదాయాలు, రానిబాకీలు, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఋణగ్రస్తులపై, ఋణదాతలపై డిస్కౌంట్ల కోసం ఏర్పాట్లు – ఈ భాగంలో వివరంగా చర్చించడమైంది.

BRAOU

పైన చెప్పిన సర్దుబాట్ల సారాంశాన్ని కింద పట్టిక ద్వారా చూపడమైంది.

| | అంశం | వర్తకపు ఖాతా లేదా లాభనష్టాల ఖాతా | ఆస్తి అప్పుల పట్టీ. |
|---|---|---|---|
| 1 | చెల్లించవలసిన లేదా ప్రాప్తించిన ఖర్చులు | వర్తకపు ఖాతాలో లేదా లాభనష్టాల ఖాతాలో సందర్భాను సారంగా డెబిట్ వైపు దానికి సంబంధించిన ఖర్చు అంశానికి కూడాలి. | ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు చూపాలి |
| 2 | రావలసిన లేదా ప్రాప్తించిన ఆదాయం | లాభనష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు చూపాలి | ఆస్తుల వైపు చూపాలి |
| 3 | ముందుగా చెల్లించిన లేదా ప్రాప్తించిన ఖర్చులు | వర్తకపు ఖాతాలో లేదా లాభనష్టాల ఖాతాలో డెబిట్ వైపు దానికి సంబంధించిన అంశం నుంచి తీసివేయాలి. | ఆస్తుల వైపు చూపాలి |
| 4 | ముందుగా వచ్చిన లేదా అసంపాదిత ఆదాయం | లాభనష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు దానికి సంబంధించిన ఆదాయం అంశం నుంచి తీసివేయాలి. | అప్పులవైపు చూపాలి |
| 5 | రాని బాకీలు | లాభనష్టాల ఖాతాలో డెబిట్ వైపు చూపాలి | ఆస్తుల వైపు ఋణగ్రస్తుల నుంచి తీసివేయాలి |
| 6 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు (మొదటిసారిగా ఏర్పాటు) | లాభనష్టాలఖాతాలో డెబిట్ వైపు చూపాలి | ఆస్తుల వైపు ఋణగ్రస్తుల నుంచి సర్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీలను తీసివేసిన తరవాత సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు తీసివేయాలి. |
| 7 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు (ఇంతకు ముందే ఏర్పాటు చేసి - నిల్వ ఉన్నప్పుడు) | (i) పాత నిధి, రాని బాకీల మొత్తం (అంకణాలో నల,వెలుపల ఇచ్చిన) కంటే తక్కువగా ఉన్నట్లయితే ఆ తక్కువ మొత్తాన్ని ,కొత్తగా ఏర్పాటు చేసిన నిధితో పాటు లా.న. ఖాతాలో డెబిట్ వైపు చూపాలి.<br>(ii)పాత నిధి, మొత్తం రాని బాకీల కంటే ఎక్కువగా ఉండి,ఈ ఎక్కువగా ఉన్న మొత్తం కొత్తగా ఏర్పాటుచేసిన నిధి కంటే తక్కువగా ఉన్నట్లయితే ఆ తక్కువ మొత్తాన్ని లా.న. ఖాతాకు డెబిట్ చేయాలి.<br>(iii)పాత నిధిలోని మిగులు - కొత్తగా ఏర్పాటు చేసిన నిధికంటే ఎక్కువగా ఉన్నట్లయితే - ఆ ఎక్కువ మొత్తాన్ని లా.న. ఖాతాకు క్రెడిట్ చేయాలి. | |
| 8 | ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు | లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపు చూపాలి | ఆస్తుల వైపున ఋణగ్రస్తుల నుంచి తీసి వేయాలి |
| 9 | ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు | లాభనష్టాల ఖాతాలో క్రెడిట్ వైపు చూపాలి | అప్పులవైపున ఋణదాతల నుంచి తీసి వేయాలి |

## 16.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

| | | | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| 1 | | వేతనాల ఖాతా | Dr. | 1,500 | |
| | | To చెల్లించవలసిన వేతనాల ఖాతా | | | 1,500 |
| | | (డిసెంబరు నెలకు చెల్లించ వలసిన వేతనాల నిమిత్తమై) | | | |
| 2 | | రావలసిన అద్దె ఖాతా | Dr. | 1,000 | |
| | | To అద్దె ఖాతా | | | 1,000 |
| | | (రావలసిన అద్దె నిమిత్తమై) | | | |
| 3 | | ముందుగా చెల్లించిన వేతనాల ఖాతా | Dr. | 500 | |
| | | To వేతనాల ఖాతా | | | 500 |
| | | (ముందుగా చెల్లించిన వేతనాల సర్దుబాటుకు గాను) | | | |
| 4 | | అద్దె ఖాతా | Dr. | 2,000 | |
| | | To ముందుగా వచ్చిన అద్దె ఖాతా | | | 2,000 |
| | | (ముందుగా వచ్చిన అద్దె సర్దుబాటుకుగాను) | | | |
| 5 | i) | రాని బాకీల ఖాతా | Dr. | 1,000 | |
| | | To వివిధ ఋణగ్రస్తులఖాతా | | | 1,000 |
| | | (రాని బాకీలను రద్దు చేసినందుకుగాను) | | | |
| | ii) | లాభ నష్టాల ఖాతా | Dr. | 1,000 | |
| | | To రాని బాకీల ఖాతా | | | 1,000 |
| | | ( రాని బాకీలను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | | |
| 6 | | లాభ నష్టాల ఖాతా .......... | Dr. | | |
| | | To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా | | | |
| | | (సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దు) | | | |
| 7 | | లాభ నష్టాల ఖాతా | | | |
| | | To ఋణగ్రస్తులమీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా | | | |
| | | (ఋణగ్రస్తులమీద డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దు) | | | |
| 8 | i) | ఋణదాతలమీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా | | | |
| | | To లాభ నష్టాల ఖాతా | | | |
| | | (ఋణదాతలమీద డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు సర్దుబాటు పద్దు) | | | |
| | ii) | వ్యక్తిగత ఖాతా - e | | | |
| | | వాస్తవిక ఖాతా - g, h, i. | | | |
| | | నామమాత్రపు ఖాతా - a, b, c, d, f., | | | |

BRAOU

## 16.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. కింది వాటి గురించి క్లుప్తంగా రాయండి.
    a) చెల్లించవలసిన ఖర్చులు
    b) రావలసిన ఆదాయం.

2. కింది వాటిని వివరించండి
    a) ముందుగా చెల్లించిన ఖర్చులు
    b) ముందుగా వచ్చిన ఆదాయం.

3. చెల్లించవలసిన ఖర్చులకు, ముందుగా చెల్లించిన ఖర్చులకు గల భేదం తెలపండి.
4. రావలసిన ఆదాయానికి, ముందుగా వచ్చిన ఆదాయానికి గల వ్యత్యాసం ఏమిటి?
5. కింది వాటిని వివరించండి.
    a) రాని బాకీలు
    b) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు
    c) వసూలైన రాని బాకీలు
6 ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు మధ్య ఉన్న వ్యత్యాసం తెలపండి.

B వ్యాస రూప ప్రశ్నలు

7. కింది సర్దుబాట్లను వివరించి, వాటిని ముగింపు లెక్కలలో ఎట్లా చూపిస్తారో తెలపండి.
    a) చెల్లించవలసిన ఖర్చులు.
    b) ముందుగా చెల్లించిన ఖర్చులు.
8. కింది వాటిని వివరించి, వాటిని ముగింపు లెక్కలలో ఎట్లా చూపుతారో తెలపండి.
    a) రాని బాకీలు
    b) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు.

అభ్యాసాలు

1. జనవరి 1, 1989 న సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు రూ.1,000 ఉంది. 1989 డిసెంబరు 31న మొత్తం ఋణగ్రస్తులు రూ. 23,500 కాని వీటిలో రూ. 500 రాని బాకీ అవడంవల్ల రద్దు పరచవలసి ఉంది. ఋణగ్రస్తులపై 5% చొప్పున ఏర్పాటును ఉంచ వలసి ఉంది. చిట్టా పద్దులను రాసి సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాను చూపండి.
(జవాబు : లాభ నష్టాల ఖాతాను రూ. 650 తో డెబిట్ చేయాలి)

2. జనవరి 1, 1987 న సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా రు. 1,800 క్రెడిట్ నిల్వను చూపిస్తున్నది. ఆ సంవత్సరం రాని బాకీలు రు. 1,500 అయ్యాయి. 1987 డిసెంబరు 31న ఋణ గ్రస్తులు రూ.40,000 ఉన్నారు. వారిపై 5% చొప్పున సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఉంచవలసి ఉంది. 1988 సంవత్సరంలో రాని బాకీలు రూ. 1,900 అయ్యాయి. 1988 డిసెంబరు 31న ఋణగ్రస్తులు 45,000 ఉన్నారు. వారిపై 5% సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఉంచవలసి ఉంది. 1989 లో రాని బాకీలు రూ. 750 సంవత్సరాంతంలో ఋణగ్రస్తులు రూ. 24,000 వీరిపై సంశయాత్మక బాకీల కోసం 5% ఏర్పాటు, డిస్కౌంట్ కోసం 2% ఏర్పాటు ఉంచవలసి ఉంది.

అవసరమైన ఖాతాలను చూపి, మూడు సంవత్సరాలూ లాభనష్టాల ఖాతాలోనూ, ఆస్తి అప్పుల పట్టీలోనూ ఈ అంశాలు ఎట్లాకనిపిస్తాయో చూపండి.



B R A O U

(1987 లో లాభనష్టాల ఖాతాకు డెబిట్ రూ. 1,7.00, 1988లో లాభ నష్టాల ఖాతాకు డెబిట్ రూ. 2,150, 1989లో డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు లాభనష్టాల ఖాతాకు డెబిట్ రూ. 456, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ రూ. 300).

## 16.14 పదకోశం.

| | |
|---|---|
| 1. సర్దుబాటు | • తగు మార్పులు చేసి ఆయా విషయాలను ఉండవలసిన రీతికి తేవడాన్ని, సర్దుబాటు అంటారు. |
| 2. సర్దుబాటు పద్దులు | • ముగింపు లెక్కలను తయారు చేసే సమయంలో తగిన సర్దుబాట్లను చేయడానికి సర్దుబాటు పద్దులు రాస్తారు. |
| 3. రాని బాకీ | • కొన్ని సమయాల్లో ఖాతాదారు నుంచి రావలసిన ఋణం వసూలుకాక పోవచ్చు. (సాధారణంగా ఖాతాదారుడి దివాలా వల్ల) ఏ ఋణమైతే వసూలు కాకుండా పోతుందో దాన్ని "రాని బాకీ" అంటారు. |
| 4. సంశయాత్మక బాకీలు | • వర్తకపు కాలాంతానికి, వ్యాపారస్థుడు తనకు రావలసిన బాకీలలో ఋణగ్రస్తుడు దివాలా తీసే సూచనలుండటం వల్ల లేదా ఋణగ్రస్తుడు ఇది వరకే దివాలా దారుడుగా ప్రకటితమై కొద్ది భాగం మాత్రమే వసూలు కాగల అవకాశం ఉండటం వల్ల కొన్ని బాకీలనీ సంశయాత్మకమైనవిగా భావించవచ్చు. ఈ బాకీలను "సంశయాత్మక బాకీలు" అంటారు. |

రచయిత : శ్రీ యం. సత్యనారాయణ
అనువాదం : శ్రీ వి.వి. శాస్త్రి

BRAOU

# భాగం – 17 : సర్దుబాట్లు – II

విషయక్రమం


17.0 ఉద్దేశాలు
17.1 పరిచయం
17.2 ముగింపు సరుకు
17.3 తరుగుదల
17.4 మూలధనం మీద వడ్డీ
17.5 సొంతవాడకాల మీద వడ్డీ
17.6 ప్రమాదాలవల్ల నష్టాలు
17.7 రిజర్వుకు బదిలీ
17.8 నికర లాభం మీద చెల్లించే కమీషన్
17.9 సర్దుబాటు పద్దుల సారాంశం
17.10 సూచనలు
17.11 సారాంశం
17.12 అభ్యాస ప్రశ్నలకు జవాబులు
17.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు
17.14 సిఫార్సు చేసిన పుస్తకాలు
17.15 పదకోశం


## 17.0 ఉద్దేశాలు

ఈ భాగంలో మిగతా సర్దుబాట్లేగాక, సర్దుబాట్లతో బాటు ఇచ్చే కొన్ని ఇతర అంశాలను కూడా వివరించడం జరిగింది.

ఈ భాగం చదివి ఇందులో ఇచ్చిన ఉదాహరణల సహితం అర్థం చేసుకొన్న తరువాత మీరు :

- అభ్యాసంలో ఇచ్చిన సర్దుబాట్లను చేస్తూ ముగింపు లెక్కలను తయారు చేస్తారు.
- అవసరమైన సర్దుబాటు పద్దులను రాయగలుగుతారు.

BRAOU

## 17.1 పరిచయం

గత 5 భాగాలలో (1) ఒక సంస్థ ముగింపు లెక్కలను తయారు చేసే విధానాన్ని (2) కొన్ని సర్దుబాట్లు – వాటిని ముగింపు లెక్కలలో చూపించే విధానాల గురించి తెలుసు కొన్నారు. ఈ భాగంలో (1) మిగతా సర్దుబాట్లు (2) సర్దుబాట్లతో బాటు ఇచ్చే కొన్ని ఇతర అంశాలను గురించి తెలుసు కొంటారు.

## 17.2 ముగింపు సరుకు

గణక కాలాంతంలో అమ్ముడు పోకుండా లేదా ఉపయోగించకుండా మిగిలి ఉన్న సరుకును ముగింపు సరుకు (Closing Stock) అంటారు. ఇంతకు ముందే 13వ పాఠ్య భాగంలో చెప్పినట్లుగా, యథార్థమైన స్థూల లాభాన్ని లేదా స్థూల నష్టాన్ని కనుక్కోడానికి గాను ముగింపు సరుకును లెక్కలోకి తీసుకోడం అవసరం. కింది సర్దుబాటు పద్దు రాస్తూ దీన్ని లెక్కలోకి తీసుకొంటారు.

ముగింపు సరుకు ఖాతా          Dr.
    To. వర్తకపు ఖాతా
(లెక్కలోకి తీసుకొన్న ముగింపు సరుకు విలువకుగాను)



ముగింపు లెక్కలలో ముగింపు సరుకు కింది విధంగా కనబడుతుంది.

(i) వర్తకపు ఖాతా క్రెడిట్ వైపున ప్రత్యేక అంశంగా కనబడుతుంది.

Dr. వర్తకపు ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| | | By ముగింపు సరుకు | ... |

(ii) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపున ప్రత్యేక అంశంగా కనబడుతుంది.

ఆస్తి అప్పుల పట్టీ

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| | | ముగింపు సరుకు | ... |

కొన్నిసార్లు, అంకణాలోనే మిగతా అంశాలతో బాటు, స్థూల లాభం/స్థూల నష్టం, ముగింపు సరుకు కూడా ఉండవచ్చు. ఇట్లా ఉన్నప్పుడు వర్తకపు ఖాతాను ఇంతకు ముందే తయారు చేశారని గమనించాలి. అట్లాంటప్పుడు విద్యార్థి లాభ నష్టాల ఖాతాను, ఆస్తిఅప్పుల పట్టీని మాత్రమే తయారు చేయాలి. కాబట్టి, ముగింపు సరుకును వేరుగా ఆస్తి అప్పుల పట్టీలో చూపాలి.

## 17.3 తరుగుదల (Depreciation)

ఒక ఆస్తి (స్థిరాస్తి) నిరంతరం వాడడం వల్లగాని లేదా మరే ఇతర కారణం వల్లగాని దాని విలువలో సంభవించే శాశ్వత తగ్గుదలను తరుగుదల (లేదా అంతమైన వ్యయం) అంటారు. యదార్థమైన లాభాన్ని లేదా నష్టాన్ని కనుక్కోడానికి తరుగుదలను ఖర్చుగా భావించి ఆ కాలపు ఆదాయమ్నుంచి తీసివేయడం అవసరం. తరుగుదలను రికార్డు చేయడానికి కింది పద్దు రాయాలి.

తరుగుదల ఖాతా Dr.
To ఆస్తి ఖాతా
(తరుగుదలను తీసివేసినందుకు)

BRAOU

ఈ పద్దువల్ల ఆస్తి విలువ తగ్గుతుంది. ఖర్చు (తరుగుదల)ను లెక్కలోకి తీసుకోవడమవుతుంది. తరుగుదల అంశం ముగింపు లెక్కలలో కింది విధంగా కనబడుతుంది.

(i) లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ప్రత్యేక అంశంగా -

లాభ నష్టాల ఖాతా

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To (ఆస్తి పేరు) మీద తరుగుదల | ... | | |

(ii) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపున సంబంధిత ఆస్తినుంచి తగ్గింపుగా చూపుతారు.

ఆస్తి అప్పుల పట్టీ

| | రూ. | | | రూ. |
|---|---|---|---|---|
| | | ఆస్తి ప్రారంభ విలువ | ... | |
| | | తీ. తరుగుదల | ... | ... |

గమనిక - 1

తరుగుదలను, కాలాన్ని బట్టి, అంటే ఆస్తిని ఉపయోగించిన కాలాన్ని బట్టి లెక్క కడతారు. ఉదాహరణకు, జనవరి 1, 1989 నాడున్న యంత్రాల విలువ రూ. 60,000 అని, అదనంగా జూలై 1 న కొన్న యంత్రాల విలువ రూ. 40,000అని అనుకోండి. తరుగుదలను సంవత్సరానికి 10 శాతం చొప్పున తీసివేయాలి. ఖాతాలు డిసెంబరు 31, 1989 నాడు ముగిస్తున్నట్లయితే, ఆ సంవత్సరానికి తరుగుదల రూ.. 8,000. దీన్ని ఈ విధంగా లెక్క కట్టాలి.

| | |
|---|---|
| రూ. 60,000 మీద సంవత్సరానికి | రూ. 6,000 |
| రూ. 40,000 మీద 6 నెలలకు | 2,000 |
| | 8,000 |

అదనంగా కొన్న ఆస్తులకు సంబంధించి అవి కొన్న తేదీలను ఇవ్వనట్లయితే, అదనంగా కొన్న ఆస్తుల మీద తరుగుదలను వదిలివేసి, ఆస్తుల ప్రారంభ నిల్వ మీద మాత్రమే విద్యార్థి తరుగుదలను లెక్కకట్టమని సలహా.

2. కొన్నిసార్లు తరుగుదల అంశాన్ని అంకణాలోనే ఇవ్వడం జరుగుతుంది. అట్లాంటప్పుడు తరుగుదలకు సంబంధించిన పద్దును ఇంతకు ముందే రాయడం జరిగిందని, ఆస్తి పుస్తక విలువను తగ్గించడం జరిగిందని గమనించాలి. అట్లాంటప్పుడు , తరుగుదలను లాభనష్టాల ఖాతాలో మాత్రమే చూపాలి.

3. ఒక్కొక్కసారి కొన్ని ఆస్తుల విలువ పెరగవచ్చు.పెరుగుదల ఉదా : భూమి ఆస్తివిలువ పెరగడాన్ని పెంపుదల, (appreciation) అంటారు. పెరుగుదలను లెక్కలోకి తీసుకోడానికి కింది పద్దు రాయాలి.

ఆస్తి ఖాతా Dr.
To పెంపుదల ఖాతా
(ఆస్తి విలువలో పెరుగుదలకుగాను)

పెరుగుదలను లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయవచ్చు

**అవగాహన ప్రశ్నలు - 1.**

కిందివాటికి సర్దుబాటు పద్దులు రాయండి.
(i) ముగింపు సరుకు
(ii) భవనం మీద తరుగుదల

---

## 17.4 మూలధనం మీద వడ్డీ

కొన్ని సందర్భాల్లో వ్యాపారస్తుడు తన మూలధనం మీద వడ్డీ లెక్క కట్టిన తరవాత లాభాన్ని తెలుసుకోవాలనుకొంటాడు. మూలధనం మొత్తాన్ని వ్యాపారంలో కాకుండా వేరెక్కడైనా పెట్టుబడి పెట్టినట్లయితే వడ్డీ వచ్చి ఉండేది కదా ! మూలధనం మీద వడ్డీ కంటే ఎక్కువ మొత్తాన్ని వ్యాపారం నిజంగా లాభంగా ఆర్జించిందా లేదా అని తెలుసుకోడానికి వ్యాపారస్తుడు మూలధనం మీద వడ్డీ లెక్క కట్టి లాభనష్టాల ఖాతాకు చార్జి చేస్తాడు. మూలధనం మీద వడ్డీని లెక్కలోకి తీసుకోడానికి కింది చిట్టా పద్దు రాయాలి.

B R A O U

మూలధనం మీద వడ్డీ ఖాతా Dr.
To మూలధనం ఖాతా
(మూలధనం మీద వడ్డీకి గాను )

మూలధనం ఖాతాకు ఇచ్చిన క్రెడిట్ వల్ల వ్యాపారస్తుని మూలధనం పెరుగుతుంది.

మూలధనం మీద వడ్డీని ముగింపు లెక్కలలో కింది విధంగా చూపుతారు.

(i) లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ప్రత్యేక అంశంగాను

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| To మూల ధనం మీద వడ్డీ | | రూ. ... | | | రూ. |

(ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున మూలధనానికి కలిపి చూపుతారు.

ఆస్తి అప్పుల పట్టీ

| | | | | | |
|---|---|---|---|---|---|
| మూలధనం<br>కూ. మూలధనం మీద వడ్డీ | ...<br>... | రూ.<br>.... | | | రూ. |

గణక సంవత్సరం ప్రారంభంలో మూలధనం ఖాతాలో ఉన్న నిల్వమీద 'మూలధనం మీద వడ్డీ'ని లెక్కకడతారు. ఆ సంవత్సరకాలంలో అదనంగా మూలధనాన్ని తెచ్చి ఉన్నట్లయితే, అట్లాంటి అదనపు మూలధనం మీద వడ్డీని, ఆ మూలధనం ప్రవేశపెట్టిన తేదీ నుంచి గణక సంవత్సరాంతం వరకు గల కాలానికి లెక్క కట్టాలి.

అవగాహన ప్రశ్న - 2

(i) మూలధనం మీద వడ్డీకి పద్దు రాయండి.

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

## 17.5 సొంతవాడకాల మీద వడ్డీ

మూలధనం మీద వడ్డీని అనుమతించినప్పుడు వ్యాపారస్తుని సొంతవాడకాల మీద కూడా వడ్డీని అనుమతించడం సాధారణంగా జరుగుతుంది. ఎందుకంటే వ్యాపారస్తుడు సొంతానికి వాడుకొన్న మొత్తం మీద వ్యాపారానికి వడ్డీ నష్టం కదా! సొంతవాడకాలమీద వడ్డీకి కింది పద్దు రాస్తారు.

మూలధనం ఖాతా లేదా సొంతవాడకాల ఖాతా Dr.
To సొంతవాడకాలమీద వడ్డీ ఖాతా
(సొంత వాడకాలమీద వడ్డీకిగాను)

సొంతవాడకాలమీద వడ్డీ వ్యాపారస్తుని మూలధనాన్ని తగ్గిస్తుంది. దీన్ని ముగింపు లెక్కలలో కిందివిధంగా చూపుతారు.



BRAOU

i లాభ నష్టాల ఖాతా క్రెడిట్‌వైపున ప్రత్యేక అంశంగాను

Dr. లాభ నష్టాల ఖాతా Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | By సొంతవాడకాలంమీద వడ్డీ | | ... |

ii) ఆస్తి అప్పుల పట్టీ అప్పుల వైపున మూలధనం నుంచి తగ్గింపుగా చూపుతారు

ఆస్తి అప్పుల పట్టీ

| | | | | | |
|---|---|---|---|---|---|
| మూలధనం<br>తీ. సొంతవాడకాలంమీద వడ్డీ | ...<br>... | <br>... | | | |

గమనిక

సొంతవాడకాలం మీద వడ్డీని వాడుకొన్న తేదీనుంచి గణక సంవత్సరాంతం వరకుగల కాలానికి లెక్కకట్టాలి. కాని వాడుకొన్న తేదీలు ఇవ్వనప్పుడు సంవత్సరం పొడుగునా సమానంగా వాడుకొన్నాడని భావించుకొని సొంతవాడకాలం మొత్తం మీద 6 నెలల కాలానికి వడ్డీ కట్టాలి.

అవగాహన ప్రశ్న - 3

సొంతవాడకాలం మీద వడ్డీకి పద్దు ఏమిటి ?

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

## 17.6 ప్రమాదాలవల్ల నష్టాలు

1. సరుకు నష్టం : కొన్నిసార్లు అగ్నిప్రమాదం వల్ల సరుకులు నాశనంగావచ్చు లేదా నష్టం జరగవచ్చు లేదా వాటిని దొంగిలించవచ్చు. ఫలితంగా ముగింపు సరుకు తగ్గిపోతుంది. స్థూల లాభం కూడా తగ్గుతుంది. కాబట్టి వర్తక కార్యకలాపాల ఫలితాన్ని వాస్తవంగా ఉండేటట్లు తేల్చడానికి అట్లా నష్టపోయిన సరుకుల విలువను వర్తకపు ఖాతాకు క్రెడిట్ చేయాలి. అంతే కాక ఆ నష్టాన్ని లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయాలి. ఒకవేళ సరుకులను బీమా చేసి ఉన్నట్లయితే బీమా కంపెనీ అంగీకరించిన క్లెయిమ్ మొత్తాన్ని నష్టం మొత్తం నుంచి తగ్గించి నికర నష్టాన్ని మాత్రమే లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేయాలి. ఇందుకు అవసరమైన చిట్టాపద్దులు.

(a) సరుకులను బీమా చేసి ఉండకపోతే :

i) అగ్ని ప్రమాదంవల్ల/ దొంగతనంవల్ల నష్టం ఖాతా Dr.
To వర్తకపు ఖాతా
(అగ్ని ప్రమాదంవల్ల / దొంగతనం వల్ల నష్టపోయిన సరుకు విలువ)

ii) లాభనష్టాల ఖాతా .......... Dr
To అగ్ని ప్రమాదంవల్ల నష్టం/దొంగతనంవల్ల నష్టం ఖాతా
(అగ్ని ప్రమాదం వల్ల/దొంగతనం వల్ల నష్టపోయిన మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళింపు)

(b) సరుకులను బీమాచేసి ఉన్నప్పుడు :

(i) అగ్ని ప్రమాదంవల్ల / దొంగతనంవల్ల నష్టం ఖాతా Dr.
To వర్తకపు ఖాతా
(అగ్ని ప్రమాదంవల్ల / దొంగతనం వల్ల నష్టపోయిన సరుకు విలువ)



BRAOU

ii) బీమా క్లెయిమ్ ఖాతా Dr.
(బీమా కంపెనీ అంగీకరించిన మొత్తంతో)
లాభ నష్టాల ఖాతా (నికర నష్టంతో) Dr.
To అగ్ని ప్రమాదం వల్ల నష్టం / దొంగతనంవల్ల నష్టం ఖాతా
(బీమా కంపెనీ చెల్లించడానికి అంగీకరించిన మొత్తానికి, నికర నష్టాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్లించినందుకు)

గమనిక : 1. నష్టపోయిన సరుకు విలువ మొత్తాన్ని బీమా చేసినా, చేయకపోయినా సరే, సరుకు ఖాతాకు క్రెడిట్ చేయాలి.

2. అగ్ని ప్రమాదం వల్ల, దొంగతనం వల్ల సంభవించిన నష్టాన్ని విలంబితరాబడి నష్టంగా భావించి మూడు లేదా నాలుగు సంవత్సరాలలో రద్దు చేయవచ్చు.

3. బీమా క్లెయిమ్ ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిగా కనబడుతుంది.

2 ఇతర ఆస్తుల నష్టం : అగ్ని ప్రమాదం వల్ల గానిలేదా మరొక విధమైన ప్రమాదం వల్లగాని సంస్థ స్థిరాస్తులు నాశనం కావచ్చు. అట్లాంటప్పుడు కింది పద్దులను రాస్తారు.

a) అగ్ని ప్రమాదం వల్ల నష్టం ఖాతా /
ప్రమాదం వల్ల నష్టం ఖాతా Dr.
To ఆస్తి ఖాతా
(ప్రమాదం వల్ల నష్టానికి గాను )

(b) బీమా క్లెయిమ్ ఖాతా Dr. (ఉన్నట్లయితే)
లాభ నష్టాల ఖాతా Dr.
To అగ్ని ప్రమాదం వల్ల నష్టం ఖాతా/
ప్రమాదం వల్ల నష్టం ఖాతా
(ప్రమాదం వల్ల సంభవించిన నష్టాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు)

## 17.7 రిజర్వ్‌కు బదిలీ

కొన్నిసార్లు, ఊహించని, ఆగంతుకమైన పరిణామాలను ఎదుర్కోడానికి నికరలాభంలో కొంత మొత్తాన్ని పక్కన పెడతారు. దీన్ని "సాధారణ రిజర్వ్" అంటారు. అట్లాంటప్పుడు రిజర్వ్‌కు బదలాయించిన మొత్తం పోగా మిగిలిన నికరలాభాన్ని మాత్రమే మూలధనం ఖాతాకు మళ్లించాలి. రిజర్వ్‌కు బదిలీ చేయడానికి అవసరమైన చిట్టాపద్దు :

లాభనష్టాలఖాతా Dr.
To సాధారణ రిజర్వ్ ఖాతా
(సాధారణ రిజర్వును మళ్లించిన మొత్తానికి గాను)

సాధారణ రిజర్వును ముగింపు లెక్కలలో కింది విధంగా చూపుతారు.

(i) లాభ నష్టాల ఖాతాలో డెబిట్ వైపున ప్రత్యేక అంశంగాను –

సాధారణ రిజర్వ్ ఖర్చు అంశం కాదని గమనించడం అవసరం. అందువల్ల దీన్ని లాభనష్టాల ఖాతాలో మిగతా ఖర్చులు, నష్టాలతో పాటు కలిపి చూపరాదు. నికర లాభాన్ని మామూలుగానే తేల్చిన తరవాత, దాన్ని మూలధనం ఖాతాకు మళ్ళించి లాభనష్టాల ఖాతాను మూసివేయక, ఆ నికరలాభాన్ని తెచ్చిన నిల్వగా చూపిస్తూ, కొనసాగించాలి. ఆ తరవాత రిజర్వ్‌కు బదిలీ చేసిన మొత్తాన్ని ఈ విధంగా చూపాలి.

BRAOU

| Dr. | లాభనష్టాల ఖాతా | | Cr. |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| To ఖర్చులు, నష్టాలు | ... | By తెచ్చిన స్థూల లాభం | ... |
| To తేల్చిన నికర లాభం | ... | By ఆదాయాలు | ... |
| To సాధారణ రిజర్వుకు మళ్లింపు | ... | By తెచ్చిన నికర లాభం | ... |
| To నికర లాభం (మూలధనం ఖాతాకు మళ్ళింపు) | ... | | |

(ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున ప్రత్యేక అంశంగా కనబడుతుంది.

ఆస్తిఅప్పుల పట్టీ

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| సాధారణ రిజర్వు | ... | | ... |

గమనిక: అంకణాలో సాధారణ రిజర్వు ఇచ్చినట్లయితే నేరుగా ఆస్తి అప్పుల పట్టీలో చూపించాలి. ప్రస్తుత సంవత్సరపు లాభంలో కొంత మొత్తాన్ని సాధారణ రిజర్వుకు మళ్లించాలని సర్దుబాట్లలో చెప్పినట్లయితే, అట్లా మళ్ళించిన మొత్తాన్ని ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున సాధారణ రిజర్వు ప్రారంభ నిల్వకు కలిపి చూపించాలి.

## 17.8 నికర లాభం మీద చెల్లించవలసిన కమీషను

BRAOU

కొన్ని సందర్భాల్లో, సంస్థ మేనేజరుకు జీతానికి అదనంగా, లాభాల మీద కమీషన్ తీసుకునే హక్కు ఉండవచ్చు. అట్లాంటి కమీషన్ నికరలాభం మీద కొంత శాతంగా ఉండవచ్చు. ఇది రెండు విధాలుగా ఉండవచ్చు (i) కమీషన్ తీసివేయకముందున్న నికరలాభం మీద కొంత శాతంగాను లేదా (ii) కమీషన్ తీసి వేసిన తరవాత ఉన్న నికర లాభం మీద కొంతశాతంగాను ఉండవచ్చు.

(i) కమీషన్ తీసివేయక ముందున్న నికరలాభం మీద కొంత శాతం కమీషన్‌గా చెల్లించవలసి ఉన్నప్పుడు, అట్లాంటి కమీషన్‌ను కనుక్కోడానికి కింది సూత్రాన్ని ఉపయోగించాలి.

$$\text{కమీషన్} = \frac{(\text{కమీషన్ తీసివేయక ముందున్న})\ \text{లాభం} \times \text{రేటు}}{100}$$

గమనిక: ఆ సంవత్సరపులాభాన్ని, కమీషన్ తప్ప మిగతా ఖర్చులన్నింటిని లెక్కలోకి తీసుకొన్న తరవాత, తేలుస్తారు.

(ii) కమీషన్ తీసివేసిన తరవాత ఉన్న లాభం మీద కొంతశాతం కమీషన్‌గా చెల్లించవలసి ఉన్నప్పుడు, కమీషన్ మొత్తాన్ని కనుక్కోడానికి కింది సూత్రాన్ని ఉపయోగించాలి.

$$\text{కమీషన్} = \frac{(\text{కమీషన్ తీసివేయక ముందున్న})\ \text{లాభం} \times \text{రేటు}}{100+\text{రేటు}}$$

గమనిక: పైపద్ధతి (ii) లో కమీషన్‌తో సహా అన్ని ఖర్చులను చార్జ్ చేసిన తరవాత ఉన్న లాభం మీద కమీషన్‌ను లెక్కించాలి. ఉదాహరణకు కమీషను 10 శాతమైతే, అట్లాంటి కమీషన్ పోగా మిగిలే లాభం రూ. 100 ఉండాలి. కాబట్టి అట్లాంటి కమీషన్ తీసివేయక ముందు ఉండవలసిన లాభం రూ. 110. (లాభం 100+ కమీషన్ 10 )

చెల్లించవలసిన కమీషన్‌ను ముగింపు లెక్కలలో కింది విధంగా చూపుతారు.

(i) లాభ నష్టాల ఖాతా డెబిట్ వైపున ప్రత్యేక అంశంగాను –

| Dr. | లాభ నష్టాల ఖాతా | | Cr. |
|---|---|---|---|
| To మేనేజరు కమీషన్ | రూ. | | రూ. |

(ii) ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపున ప్రత్యేక అంశంగా (ఇంతవరకు చెల్లించలేదు కాబట్టి అప్పుగా) కనబడుతుంది.

ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| మేనేజరుకు చెల్లించవలసిన కమీషన్ | రూ.<br>... | | రూ. |

ప్రతి సర్దుబాటు కూడా ముగింపు లెక్కలలో రెండుసార్లు కనిపిస్తుందని నేర్చుకొన్నాంగదా ! కొన్నిసార్లు, కొన్ని సర్దుబాట్లు అంకణాలో కనిపించవచ్చు. అట్లాంటప్పుడు, అందుకు సంబంధించిన సర్దుబాటు పద్దును ఇంతకుముందే రాయడమైందనీ తత్సంబంధమైన ఖాతాలను సర్దుబాటు చేయడమైందనీ గమనించాలి. అందువల్ల, కలపడానికి లేదా తీసివేయడానికి గాను మళ్ళీ సర్దుబాటు పద్దు రాయవలసిన అవసరం లేదు. ఉదాహరణకు – అంకణాను తయారు చేయడానికి ముందే తరుగుదలను తీసివేసినట్లయితే, అంకణాలో తరుగుదల అంశం ఉంటుంది. అట్లాంటప్పుడు, తరుగుదలను లాభనష్టాల ఖాతాలో చూపిస్తే చాలు. ఇందుకు సంబంధించిన ఆస్తివిలువను ఇంతకు ముందే తగ్గించారు కాబట్టి ఆస్తి అప్పులపట్టీలో ఆస్తి ఖాతా నికర విలువతో (అంకణాలో చూపిన విలువతో) కనబడుతుంది. మళ్ళీ ఆస్తివిలువ నుంచి తరుగుదలను తీసివేయరాదు.

అదేవిధంగా, అంకణాను తయారుచేయడానికి ముందే సర్దుబాటుచేసి ఉన్నట్లయితే చెల్లించవలసిన ఖర్చులు, ముందుగా చెల్లించిన ఖర్చులు, రావలసిన ఆదాయాలు, ముందుగా వచ్చిన ఆదాయాలు అంకణాలో కనబడతాయి. అట్లాంటప్పుడు 'చెల్లించవలసిన ఖర్చులు', 'ముందుగా వచ్చిన ఆదాయాం'ను నేరుగా ఆస్తిఅప్పుల పట్టీలో అప్పుల వైపున చూపాలి. అట్లాగే, 'ముందుగా చెల్లించిన ఖర్చులు', 'రావలసిన ఆదాయాం'కు సంబంధించిన అంశాలను ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపున నేరుగా చూపించాలి.

ఉదాహరణ

ఈ కింది సర్దుబాట్లకు చిట్టాపద్దులు రాయండి.

i) చెల్లించవలసిన వేతనాలు రూ. 3,000
ii) రావలసిన అద్దె రూ. 500
(iii) సంవత్సరానికి రూ 1,200 చొప్పున రెండునెలలకు ముందుగా చెల్లించిన భీమా
(iv) మొత్తం ఋణగ్రస్తులు రూ . 42,500ల నుంచి రద్దు చేయవలసిన రానిబాకీలు రూ. 2,500, సంశయాత్మక బాకీల కోసం 5% ఏర్పాటు చేయాలి. ఇంకా ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసంఏర్పాటు 2 1/2% చొప్పున చేయాలి.

(v) ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు (ఋణదాతల మొత్తం రూ. 30,000) 2% చొప్పున చేయాలి.



Dr. BRAOU LIBRARY
Acc. No: CM-0341
Class No: 657

(vi) సంవత్సర ప్రారంభంలో ఉన్న మూలధనం రూ. 60,000 లు మూలధన మీద వడ్డీ సంవత్సరానికి 6% చొప్పున కట్టాలి.

జవాబు

| వివరం | | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|
| | | రూ | రూ |
| i) వేతనాల ఖాతా Dr.<br>To చెల్లించవలసిన వేతనాల ఖాతా<br>(చెల్లించవలసిన వేతనాలు లెక్కలలోకి తెచ్చినందుకు) | | 3,000 | 3,000 |
| ii) రావలసిన అద్దె ఖాతా Dr.<br>To అద్దె ఖాతా<br>(రావలసిన అద్దెను లెక్కలోకి తీసు కొన్నందుకు) | | 500 | 500 |
| iii) ముందుగా చెల్లించిన బీమా ఖాతా Dr.<br>To బీమా ఖాతా<br>(ముందుగా చెల్లించిన బీమాను సర్దుబాటు చేసినందుకు) | | 200 | 200 |
| iv) రాని బాకీల ఖాతా Dr.<br>To వివిధ ఋణగ్రస్తుల ఖాతా<br>(రద్దు చేసిన రాని బాకీలకు గాను) | | 2,500 | 2,500 |
| లాభ నష్టాల ఖాతా Dr.<br>To సంశ బాకీల కోసం ఏర్పాటు ఖాతా<br>(సంశయాత్మక బాకీల కోసం చేసిన ఏర్పాటు) | | 2000 | 2000 |
| లాభ నష్టాల ఖాతా Dr.<br>To ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా<br>(ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్‌కు గాను చేసిన ఏర్పాటు) | | 950 | 950 |
| v) ఋణదాతలమీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To లాభ నష్టాల ఖాతా<br>(ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు) | | 600 | 600 |
| vi) మూలధనం మీద వడ్డీ ఖాతా Dr.<br>To మూలధనం ఖాతా<br>(మూలధనం మీద వడ్డీకి గాను) | | 3,600 | 3,600 |

BRAOU

## 17.9 సర్దుబాటు పద్దుల సారాంశం

16,17 యూనిట్ల సర్దుబాటు పద్దుల సారాంశాన్ని కింద ఇవ్వడమైంది.

భాగం –16

1. చెల్లించవలసిన ఖర్చులకు :
   ఖర్చుల ఖాతా Dr.
   To చెల్లించవలసిన ఖర్చుల ఖాతా

---

2. రావలసిన ఆదాయానికి గాను :
   రావలసిన ఆదాయం ఖాతా Dr.
   To ఆదాయం ఖాతా

---

3. ముందుగా చెల్లించిన ఖర్చులకు :
   ముందుగా చెల్లించిన ఖర్చుల ఖాతా Dr.
   To ఖర్చుల ఖాతా

---

4. ముందుగా వచ్చిన ఆదాయానికి గాను :
   ఆదాయం ఖాతా Dr.
   To ముందుగా వచ్చిన ఆదాయం ఖాతా

---

5. రాని బాకీలకు :
   రాని బాకీల ఖాతా Dr.
   To ఋణగ్రస్తుల ఖాతా

---

6. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు :
   లాభనష్టాల ఖాతా Dr.
   To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా

---

7. ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు :
   లాభనష్టాల ఖాతా Dr.
   To ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా

---

8. ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటుకు :
   ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.
   To లాభనష్టాల ఖాతా

---

భాగం –17

9. ముగింపు సరుకుకు :
   ముగింపు సరుకు ఖాతా Dr.
   To వర్తకపు ఖాతా

---

10. తరుగుదలకు :
    తరుగుదల ఖాతా Dr.
    To ఆస్తి ఖాతా

---

11. మూలధనం మీద వడ్డీకి గాను :
    మూలధనం మీద వడ్డీ ఖాతా Dr.
    To మూలధనం ఖాతా

---

12. సొంత వాడకాల మీద వడ్డీకి గాను :
    మూలధనం లేదా సొంత వాడకాల ఖాతా Dr.
    To సొంత వాడకాల మీద వడ్డీ ఖాతా

BRAOU

## 17.10 సూచనలు

ముగింపు లెక్కలకు సంబంధించిన లెక్కలను చేస్తున్నప్పుడు ఉపయోగపడే ఆచరణాత్మక సూచనలు కొన్ని కింద పొందుపరిచాం :

1 లెక్కను జాగ్రత్తగా చదివి మీరు చేయవలసిన దాన్ని రాసుకోండి. సాధారణంగా ముగింపు సర్దుబాటు పద్దులను రాయమని లెక్కలో అడగక పోవచ్చు. అట్లాంటప్పుడు నీవు పద్దులను రాయనక్కరలేదు.
2. అంకణాలో ఇచ్చిన అంశాల కెదురుగా వర్తకపు ఖాతాలో వచ్చే అంశాల కెదురుగా 'వ' (లేదా T) అని, లాభ నష్టాల ఖాతాలో వచ్చే అంశాల కెదురుగా 'లా.న.' ( లేదా P) అని, ఆస్తి అప్పుల పట్టీలో వచ్చే అంశాల కెదురుగా 'ఆ.అ' (లేదా B) అని గుర్తించండి.
3. అంకణా బయట ఇచ్చిన సర్దుబాట్లను చదివి, అందుకు సంబంధించి (అంటే సర్దుబాటు చేయవలసిన) అంకణాలోని అంశాలవద్ద 'స' (లేదా A) అని, అంటే సర్దుబాటు అవసర మున్నదని గుర్తించండి.
4. ముగింపు లెక్కలలో అంశాలను చూపవలసిన క్రమాన్ని గుర్తుంచుకోండి. వర్తకపు ఖాతాను, లాభనష్టాల ఖాతాను, ఆస్తి అప్పుల పట్టీని ఒక్కదాని తరవాత ఒకటి తగిన శీర్షికలు ఇస్తూ తయారు చేయండి. అంకణాలో కనిపించే అంశాలను ముగింపు లెక్కలలో ఒకచోట మాత్రమే అంటే వర్తకపు ఖాతాలో గాని లేదా లాభనష్టాల ఖాతాలో గాని లేదా ఆస్తి అప్పుల పట్టీలో గాని చూపాలి. అంకణాలోని ఒక అంశాన్ని ముగింపు లెక్కలలో అది ఉండవల్సిన స్థానానికి తీసుకుపోగానే దాన్ని "టిక్" (√) వేయండి.
5. సర్దుబాటు అవసరమైన అంశాలకు ఎదురుగా, రెండు చోట్ల సర్దుబాటు చేసిన తరవాత, అందుకు గుర్తుగా రెండు టిక్ మార్కులు పెట్టండి.
6. కొన్నిసార్లు డెబిట్ నిల్వలను, క్రెడిట్ నిల్వలను కలిపి అంకణాలో ఒకే మొత్తం వరసలో ఇవ్వవచ్చు. అట్లాంటప్పుడు, ఇతర విధంగా చెప్తే తప్ప, నామమాత్రపు ఖాతాలన్నింటిని ఖర్చుల ఖాతాలుగానే భావించండి.

## 17.11 సారాంశం

ఈ భాగంలో – ముగింపు సరుకు, తరుగుదల, మూలధనం మీద వడ్డీ, సొంతవాడకాల మీద వడ్డీ, ప్రమాదాల వల్ల నష్టాలు, రిజర్వుకు బదిలీ, నికర లాభం మీద చెల్లించే కమీషన్‌లకు సంబంధించిన సర్దుబాట్లను గురించి వివరించడమైంది. వాటి సారాంశాన్ని కింద ఇవ్వడమైంది.

| | అంశాలు | వర్తకపు, లాభనష్టాల ఖాతా | ఆస్తి అప్పుల పట్టీ |
|---|---|---|---|
| 1. | ముగింపుసరుకు | వర్తకపు ఖాతాలో క్రెడిట్ వైపు చూపాలి. | ఆస్తులవైపు చూపాలి. |
| 2. | తరుగుదల | లా.న. ఖాతాలో డెబిట్ వైపు చూపాలి | ఆస్తుల వైపు దానికి సంబంధించిన ఆస్తినుంచి తీసివేయాలి. |
| 3. | మూలధనం మీద వడ్డీ | లా.న.ఖాతాలో డెబిట్ వైపు చూపాలి. | అప్పుల వైపు మూలధనానికి కూడాలి. |
| 4. | సొంతవాడకాల మీద వడ్డీ | లా.న. ఖాతాలో క్రెడిట్ వైపు చూపాలి | అప్పుల వైపు మూలధనం నుంచి తీసివేయాలి. |
| 5. | ప్రమాదాలవల్ల నష్టాలు | a) బీమా చేయనట్లయితే : i) వర్తకపు ఖాతాకు క్రెడిట్ (ఆస్తి అయినట్లయితే ఆస్తి ఖాతాకు చేయాలి). | —— |

BRAOU

| | | | |
|---|---|---|---|
| | | ii) లా.న.ఖాతాకు డెబిట్ చేయాలి | — |
| | | b) బీమా చేసినట్లయితే : <br> i) నష్టపోయిన సరుకు మొత్తంతో వర్తకపు ఖాతాకు (ఆస్తి అయినట్లయితే ఆస్తి ఖాతాకు) క్రెడిట్ చేయాలి. | |
| | | ii) లాభ నష్టాల ఖాతాకు నికర నష్టాన్ని (బీమా చేయని సరుకు నష్టాన్ని) డెబిట్ చేయాలి. | ఆస్తుల వైపు బీమా క్లెయిమ్ ను చూపాలి. |
| 6. | రిజర్వుకు బదిలీ | లా.న.ఖాతాలో డెబిట్ వైపు చూపాలి | అప్పుల వైపు చూపాలి |
| 7. | నికరలాభం మీద చెల్లించే కమీషన్ | లా.న. ఖాతాలో డెబిట్ వైపు చూపాలి | అప్పుల వైపు చూపాలి |

## 17.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. i) ముగింపు సరుకు ఖాతా. Dr.
   To వర్తకపు ఖాతా ...

---

ii) తరుగుదల ఖాతా Dr.
   To భవనం ఖాతా ...

---

2 మూలధనం మీద వడ్డీ ఖాతా. Dr.
   To మూలధనం ఖాతా ...

---

3. మూలధనం లేదా సొంతవాడకాల ఖాతా. Dr.
   To సొంతవాడకాల మీద వడ్డీ ఖాతా ...

---

BRAOU

## 17.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A) చిన్న ప్రశ్నలు

1. కింది వాటిని వివరించండి.
   a) ముగింపు సరుకు
   b) తరుగుదల
2. కింది వాటిని గురించి క్లుప్తంగా రాయండి.
   a) ప్రమాదాలవల్ల నష్టం.
   b) కమీషన్
3. అగ్ని ప్రమాదం వల్ల నష్టమయిన సరుకు అంటే ఏమిటో వివరించండి.
4. మూలధనం మీద వడ్డీ, సొంతవాడకాల మీద వడ్డీ అంటే మీకు ఏమి అర్థమైంది.

B) వ్యాస రూప ప్రశ్నలు

5. క్రింది వాటిని వివరించండి.

a) రిజర్వుకు బదిలీ
b) మేనేజర్‌కు చెల్లించవలసిన కమీషన్
c) ఆస్తి మీద తరుగుదల
d) అగ్ని ప్రమాదం వల్ల నష్టం అయిన సరుకు

6. క్రింది వాటిని వివరించి వాటిని ముగింపు లెక్కలలో ఎట్లా చూపుతారో తెలపండి.

a) అగ్ని ప్రమాదం వల్ల నష్టం అయిన సరుకు
b) మూలధనం మీద వడ్డీ, సొంతవాడకాల మీద వడ్డీ.
c) నికర లాభం మీద మేనేజర్‌కు చెల్లించవలసిన కమీషన్.

**అభ్యాసాలు**

1. క్రింది సర్దుబాట్లకు చిట్టాపద్దులు రాయండి.

a) చెల్లించవలసిన వేతనాలు రు. 2,000
b) రావలసిన అద్దె రూ. 1,000
c) సొంతవాడకాలపై వడ్డీ రూ. 250
d) రూ 20,000 ల ఋణదాతలపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు రూ. 2% చొప్పున చేయాలి.
e) రూ 30,000ల ఆఫీసు ఫర్నీచరు పై 5% తరుగుదల కట్టాలి.
f) మూలధనం పై వడ్డీ సంవత్సరానికి 6% కట్టవలసి ఉంది. (సంవత్సర ప్రారంభంలో మూలధనం రూ. 50,000 ఉంది.)

## 17.14 సిఫార్సు చేసిన పుస్తకాలు


1. శ్రీ యం. లింగ భూమారావు & శ్రీ యం.వి.యస్. ప్రసాదరావు — "వ్యాపార గణక శాస్త్రము" (తెలుగు అకాడమి, హైదరాబాదు)
2. R.L. Gupta and V.K. Gupta : Principles and Practice of Accountancy" (Sultan Chand & Sons, New Delhi - 110 002.
3. T.S.. Grewal : "Introduction to Accountancy" (S. Chand & Co., New Delhi).
4. V.S. Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy". (C.R. Chand & Co. Delhi).
5. S.N. Maheswari : " Advanced Accountancy " Volume one, (Vani Educational Books, New Delhi)


## 17.15 పదకోశం

1. తరుగుదల : ఒక ఆస్తి (స్థిరాస్తి) నిరంతరం వాడడం వల్లగాని లేదా మరే ఇతర కారణం వల్లగాని దాని విలువలో సంభవించే శాశ్వత తగ్గుదలను తరుగుదల అంటారు.


రచయిత : శ్రీ యం. సత్యనారాయణ
అనువాదం : ఆచార్య డి. ఓబుల్ రెడ్డి

# భాగం – 18 సమగ్ర అభ్యాసాలు

విషయక్రమం

18.0 ఉద్దేశాలు
18.1 పరిచయం
18.2 సమగ్ర ఉదాహరణా అభ్యాసాలు
18.3 సారాంశం
18.4 అవగాహన ప్రశ్నలకు జవాబులు
18.5 మాదిరి పరీక్షాప్రశ్నలు
18.6 సహాయ్య చేసిన పుస్తకాలు

## 18.0 ఉద్దేశాలు

ఈ భాగాన్ని పద్దుబాట్లతో సహా కొన్ని సమగ్రమైన అభ్యాసాలను చేసి చూపడానికి ఉద్దేశించడమైంది.
ఈ భాగం చదివి ఇందులో ఇచ్చిన సమగ్రమైన అభ్యాసాలను పూర్తిగా అవగాహన చేసుకొన్న తరవాత-మీరు :

— ముగింపు లెక్కలకు సంబంధించిన అభ్యాసాలను తప్పులు లేకుండా చేయగలుగుతారు.

## 18.1 పరిచయం

మీరు ఇంతవరకు, గత 6 భాగాలలో, ముగింపు లెక్కల (వర్తకపు, లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ) ను తయారు చేసే పద్ధతిని, వివిధ పద్దుబాట్ల ఆవశ్యకతను గురించి తెలుసుకొన్నారు. ఈ భాగంలో పద్దుబాట్లతో సహా కొన్ని సమగ్రమైన అభ్యాసాలను చేసి చూపడమైంది. ఈ భాగం చివరలో ఇచ్చిన ముగింపులెక్కలు చేయడానికి ఈ సమగ్ర అభ్యాసాలు మీకు ఎంతగానో సహాయపడతాయి.

BRAOU

## 18.2 సమగ్ర ఉదాహరణా అభ్యాసాలు

**ఉదాహరణ – 1**

క్రింద ఇచ్చిన ఆర్. రామారావు అంకణాలనుంచి, డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాను, ఆనాటి ఆస్తిఅప్పుల పట్టీని తయారు చేయండి :

| | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|
| | రూ. | రూ. |
| మూలధనం | -- | 60,000 |
| సొంతవాడకాలు | 7,200 | -- |
| సరుకు, జనవరి 1, 1989 | 20,500 | -- |
| కొనుగోళ్ళు | 68,000 | -- |
| కొనుగోలు రవాణా | 1,500 | -- |
| అమ్మకాలు | -- | 1,40,500 |
| వివిధ ఋణగ్రస్తులు | 23,500 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 14,300 |
| చేతిలోని నగదు | 500 | -- |
| బాంకులోని నగదు | 2,200 | -- |
| అమ్మకాల రవాణా | 1,700 | -- |
| జీతాలు | 16,000 | -- |
| కర్మాగారపు అద్దె | 4,000 | -- |
| వసూలు హుండీలు | 5,300 | -- |
| చెల్లింపు హుండీలు | -- | 4,200 |
| భీమా | 1,200 | -- |
| ఫర్నీచరు | 10,000 | -- |
| యంత్రాలు | 28,000 | -- |
| కార్యాలయపు అద్దె | 2,000 | -- |
| ఉత్పాదక వేతనాలు | 21,500 | -- |
| సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు | -- | 1,000 |
| ఉత్పత్తి ఖర్చులు | 1,500 | -- |
| సాధారణ ఖర్చులు | 5,400 | -- |
| | 2,20,000 | 2,20,000 |

ఈ కింది సర్దుబాట్లను చేయాలి.

(a) డిసెంబరు 31, 1989 నాడున్న సరుకు విలువ రూ. 27,000.

(b) రానిబాకీలుగా రూ. 500లు రద్దు చేయాలి. వివిధ ఋణగ్రస్తుల మీద 5 శాతంగా సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఉండాలి.

(c) ముందుగా చెల్లించిన లేదా కాలం తీరని భీమా రూ. 300.

(d) జనవరి 1, 1989 నాడు కొన్న కొత్త యంత్రాన్ని ప్రతిష్ఠించడానికయిన ఖర్చులు రూ. 2,000లు ఉత్పాదక వేతనాలలో కలిసి ఉన్నాయి.

(e) యంత్రాల మీద 5 శాతం, ఫర్నీచరు మీద 10 శాతం చొప్పున తరుగుదల తీసివేయాలి.

(f) డిసెంబరు 24, 1989 నాడు అగ్నిప్రమాదం జరిగి రూ. 10,000ల విలువలగల సరుకు నాశనమైంది. భీమాకంపెనీ రూ. 6,000ల విలువైన సరుకు నష్టానికి మాత్రమే క్లెయిమ్‌ను అంగీకరించి, ఆ మొత్తాన్ని జనవరి 15, 1990 నాడు చెల్లించింది.

BRAOU

జవాబు

### డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి ఆర్ రామదాసు వర్తకపు ఖాతా

Dr. | Cr.

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | | 20,500 | By అమ్మకాలు | | 1,40,500 |
| " కొనుగోళ్ళు | | 68,000 | " ముగింపు సరుకు | | 27,000 |
| " కొనుగోలు రవాణా | | 1,500 | " అగ్నిప్రమాదంవల్ల నాశనమైన సరుకులు | | 10,000 |
| " ఉత్పాదక వేతనాలు | 21,500 | | | | |
| " తీ. యంత్రాల ఖాతాకు చార్జ్ చేయవలసినవి | 2,000 | | | | |
| | ------ | 19,500 | | | |
| " కర్మాగారపు అద్దె | | 4,000 | | | |
| " ఉత్పత్తి ఖర్చులు | | 1,500 | | | |
| " తేల్చిన స్థూలలాభం | | 62,500 | | | |
| | | 1,77,500 | | | 1,77,500 |

### డిసెంబరు 31, 1989 న ఉన్న రామదాసు లాభనష్టం ఖాతా

Dr. | Cr.

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To జీతాలు | | 16,000 | By తెచ్చిన స్థూలలాభం | | 62,500 |
| " కార్యాలయపు అద్దె | | 2,000 | | | |
| " భీమా | 1,200 | | | | |
| తీయండి : ముందుగా చెల్లించింది | 300 | | | | |
| | ------ | 900 | | | |
| " సాధారణ ఖర్చులు | | 5,400 | | | |
| " అమ్మకాల రవాణా | | 1,700 | | | |
| " సంశయ బాకీలకోసం ఏర్పాటు: కావలసిన ఏర్పాటు | 1,150 | | | | |
| కూడండి : రానిబాకీలు | 500 | | | | |
| | 1,650 | | | | |
| తీయండి : ప్రస్తుతమున్నఏర్పాటు | 1,000 | | | | |
| | ------ | 650 | | | |
| " తరుగుదల : యంత్రాలమీద @ 5% | 1,500 | | | | |
| ఫర్నిచరుమీద @ 10% | 1,000 | | | | |
| | ------ | 2,500 | | | |
| " అగ్నిప్రమాదం వల్లనష్టం | | 4,000 | | | |
| " నికరలాభం – (మూలధనం ఖాతాకు మళ్ళింపు) | | 29,350 | | | |
| | | 62,500 | | | 62,500 |

BRAOU

**డిసెంబరు 31, 1989 నాటి రామదాస్, ఆస్తిఅప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | రూ. | ఆస్తులు | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| ప్రస్తుతపు అప్పులు: | | | ప్రస్తుతపు ఆస్తులు: | | |
| చెల్లింపు హుండీలు | | 4,200 | చేతిలోని నగదు | | 500 |
| వివిధ ఋణదాతలు | | 14,300 | బ్యాంకులోని నగదు | | 2,200 |
| | | | వసూలు హుండీలు | | 5,300 |
| మూలధనం: | | | వివిధ ఋణగ్రస్తులు | 23,500 | |
| జనవరి 1, 1989 నాటి నిల్వ | 60,000 | | తీ. రానిబాకీలు | 500 | |
| కూ: నికరలాభం | 29,350 | | | 23,000 | |
| | 89,350 | | తీ. సంశయ బాకీలకోసం ఏర్పాటు | 1,150 | 21,850 |
| తీ: సొంత వాడకాలు | 7,200 | 82,150 | రావలసిన భీమా క్లెయిమ్ | | 6,000 |
| | | | ముగింపు సరుకు | | 27,000 |
| | | | ముందుగా చెల్లించిన భీమా | | 300 |
| | | | స్థిరాస్తులు: | | |
| | | | ఫర్నిచరు | 10,000 | |
| | | | తీ. తరుగుదల | 1,000 | 9,000 |
| | | | యంత్రాలు | 28,000 | |
| | | | కూ: ప్రతిష్ఠాపన ఖర్చులు | 2,000 | |
| | | | | 30,000 | |
| | | | తీ. తరుగుదల | 1,500 | 28,500 |
| | | 1,00,650 | | | 1,00,650 |

B R A O U

ఉదాహరణ – 2

క్రింద ఇచ్చిన అంకణానుంచి డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాలను, ఆనాటి ఆస్తిఅప్పుల పట్టీని తయారుచేయండి.

| | Dr. రూ. | Cr. రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 1,28,500 |
| సరుకు | 25,000 | -- |
| కొనుగోళ్ళు | 1,30,500 | -- |
| అమ్మకాలు | -- | 2,45,000 |
| అమ్మకాలు, కొనుగోళ్ళ వాపసులు | 3,000 | 2,000 |
| సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | -- | 1,000 |
| వసూలు, చెల్లింపు హుండీలు | 50,000 | 5,000 |
| కొనుగోలు రవాణా | 7,500 | -- |
| ప్లాంటు, యంత్రాలు | 60,000 | -- |
| ఆఫీసు ఫర్నీచరు | 3,500 | -- |
| వివిధ ఋణగ్రస్తులు, వివిధ ఋణదాతలు | 70,000 | 46,000 |
| బొగ్గు, వాయువు, నీరు | 1,600 | -- |
| వేతనాలు | 12,500 | -- |
| రుసుము, ప్రింటింగ్ ఛార్జీలు | 1,500 | -- |
| ఆఫీసు అద్దె | 4,800 | -- |
| ముద్రణ, స్టేషనరీ | 1,000 | -- |
| బీమా | 400 | -- |
| అమ్మకం రవాణా | 6,200 | -- |
| జీతాలు | 27,000 | -- |
| కార్మాగారపు అద్దె | 2,400 | -- |
| వివిధ ఖర్చులు | 1,290 | -- |
| సొంతవాడకాలు | 12,000 | -- |
| చేతిలోని నగదు | 1,610 | -- |
| బ్యాంకులోని నగదు | 5,800 | -- |
| | 4,27500 | 4,27,500 |

ఈ కింది సర్దుబాట్లను లెక్కల్లోకి తీసుకోవాలి.

(a) ముగింపు సరుకు రూ. 50,000.

(b) చెల్లించవలసివున్న ఖర్చులు – జీతాలు రూ. 4,800, కర్మాగారపు అద్దె రూ. 2,400.

(c) రూ. 4,000లను రానిబాకీలుగా తీసివేసిన తరవాత, వివిధ ఋణగ్రస్తులపైన సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును 2.5% గా ఉంచాలి.

(d) ఇంటికి వాడుకొన్న సరుకుల విలువ రూ. 3,000.

(e) ప్లాంటు యంత్రాలపై 10%, ఫర్నీచర్‌పై 10% చొప్పున తరుగుదల తీసివేయాలి.

(f) మూలధనం మీద సంవత్సరానికి 5% చొప్పున వడ్డీ కట్టాలి.

BRAOU

జవాబు

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి హరిదాసు

Dr. వర్తకపు ఖాతా Cr.

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | | 25,000 | By అమ్మకాలు | 2,45,000 | |
| " కొనుగోళ్ళు | 1,30,500 | | తీ: అమ్మకాల వాపసులు | 3,000 | |
| తీ:సొంతానికి వాడుకొన్న సరుకులు | 3,000 | | | | 2,42,000 |
| | 1,27,500 | | " ముగింపు సరుకు | | 50,000 |
| తీ: కొనుగోలువాపసులు | 2,000 | | | | |
| | | 1,25,500 | | | |
| " డ్యూటీ, క్లియరింగ్ ఛార్జీలు | | 1,500 | | | |
| " కొనుగోలు రవాణా | | 7,500 | | | |
| " వేతనాలు | | 12,500 | | | |
| " బొగ్గు, వాయువు, నీరు | | 1,500 | | | |
| " కర్మాగారపు అద్దె | 2,400 | | | | |
| " కూ: చెల్లించవలసింది | 2,400 | | | | |
| | | 4,800 | | | |
| " తేల్చిన స్థూలలాభం | | 1,13,700 | | | |
| | | 2,92,000 | | | 2,92,000 |

డిసెంబరు 31, 1989 నాటి హరిదాసు

Dr. లాభ నష్టం ఖాతా Cr.

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To జీతాలు | 27,000 | | By తెచ్చిన స్థూల లాభం | | 1,13,700 |
| " కూ: చెల్లించవలసినవి | 4,800 | | | | |
| | | 31,800 | | | |
| " ఆఫీసు అద్దె | | 4,800 | | | |
| " ముద్రణ, స్టేషనరీ | | 1,000 | | | |
| " భీమా | | 400 | | | |
| " " వివిధ ఖర్చులు | | 1,290 | | | |
| " అమ్మకాల రవాణా | | 6,200 | | | |
| " సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు: | | | | | |
| కావలసిన ఏర్పాటు | 1,650 | | | | |
| కూ: రానిబాకీలు | 4,000 | | | | |
| | 5,650 | | | | |
| తీ: ప్రస్తుతమున్న ఏర్పాటు | 1,000 | | | | |
| | | 4,650 | | | |
| " తరుగుదల: | | | | | |
| ప్లాంటు, యంత్రాలమీద | 6,000 | | | | |
| ఆఫీసు ఫర్నీచరుమీద | 350 | | | | |
| | | 6,350 | | | |
| " మూలధనంమీద వడ్డీ | | 6,425 | | | |
| " నికరలాభం - మూలధనం ఖాతాకు మళ్ళింపు | | 50,785 | | | |
| | | 1,13,700 | | | 1,13,700 |

BRAOU

## డిసెంబరు 31, 1989 నాటి హరిదాస్, ఆస్తిఅప్పుల పట్టీ

| అప్పులు | రూ. | రూ. | ఆస్తులు | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| | | | ప్రస్తుతపు ఆస్తులు : | | |
| చెల్లించవలసిన ఖర్చులు : | | | చేతిలోని నగదు | | 1,610 |
| జీతాలు | 4,800 | | బాంకులోని నగదు | | 5,800 |
| కర్మాగారపు అద్దె | 2,400 | | వసూలు హుండీలు | | 50,00 |
| | | 7,200 | వివిధ ఋణగ్రస్తులు | 70,000 | |
| చెల్లింపు హుండీలు | | 5,000 | తీ : రాని బాకీలు | 4,000 | |
| వివిధ ఋణదాతలు | | 46,000 | | | |
| | | | | 66,000 | |
| మూలధనం : | | | తీ : సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 1,650 | |
| జనవరి 1, 1989 నాటినిల్వ | 1,28,500 | | | | |
| కూ : మూలధనంమీద వడ్డీ | 6,425 | | | | 64,350 |
| " నికరలాభం | 50,785 | | ముగింపు సరుకు | | 50,000 |
| | | | స్థిరాస్తులు : | | |
| | 1,85,710 | | ఆఫీసు ఫర్నీచరు | 3,500 | |
| తీ : సొంతవాడకాలు (ఇంటికివాడు కొన్న సరుకులతో కలుపుకొని) | 15,000 | | తీ : 10% తరుగుదల | 350 | |
| | | | | | 3,150 |
| | | | ప్లాంటు, యంత్రాలు | 60,000 | |
| | | 1,70,710 | తీ : 10% తరుగుదల | 6,000 | |
| | | | | | 54,000 |
| | | 2,28,910 | | | 2,28,910 |

**ఉదాహరణ – 3**

యస్.కుమార్‌కు చెందిన డిసెంబర్ 31, 1989 నాటి కింది అంకణా నుంచి డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాను, ఆనాటి ఆస్తిఅప్పుల పట్టీని తయారు చేయండి :

**అంకణా**

| | Dr<br>రూ. | Cr.<br>రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 40,000 |
| సొంతవాడకాలు | 6,000 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 20,000 |
| 10% ఋణం(1-7-89)నాడు తీసుకొన్నది | -- | 10,000 |
| చేతిలోని నగదు | 2,500 | -- |
| బాంకులోని నగదు | 6,000 | -- |
| వివిధ ఋణగ్రస్తులు | 25,500 | -- |
| సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | -- | 2,000 |
| ఫర్నీచరు | 6,000 | -- |
| యంత్రాలు | 14,000 | -- |
| సరుకు, 1-1-1989 | 40,000 | -- |
| కొనుగోళ్ళు | 90,000 | -- |
| అద్దె, పన్నులు | 3,400 | -- |
| జీతాలు | 9,000 | -- |
| ఉత్పత్తి వేతనాలు | 12,500 | -- |
| అమ్మకాలు | -- | 1,40,400 |
| వివిధ ఖర్చులు | 1,000 | |
| బీమా (సంవత్సరానికి రూ. 300 చొప్పున 30-6-1990 వరకు చెల్లించిన ప్రీమియమ్‌తో కలుపుకొని) | 400 | -- |
| కమీషను | -- | 700 |
| రవాణా | 2,000 | -- |
| ప్రయాణపు ఖర్చులు | 8 00 | -- |
| వసూలు హుండీలు | 4,000 | -- |
| సాధారణ రిజర్వు | -- | 10,000 |
| | 2,23,100 | 2,23,100 |



B R A O U

ఈ క్రింది సర్దుబాట్లను చేయాల్సి ఉంది :

(a) డిసెంబరు 31, 1989 నాడున్న సరుకు విలువ రూ. 38,000.

(b) రానిబాకీలుగా రూ. 500లు తీసి వేయండి. సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటును వివిధ ఋణగ్రస్తుల మీద 5 శాతంగా ఉంచాలి.

(c) యంత్రాలమీద 5 శాతము, ఫర్నీచరుమీద 10 శాతం చొప్పున తరుగుదల తీసివేయాలి.

(d) 5 శాతం నికరలాభాన్ని సాధారణ రిజర్వుకు మళ్ళించాలి.

జవాబు

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి యస్. కుమార్

Dr. వర్తకపు ఖాతా Cr.

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To ప్రారంభ సరుకు | | 40,000 | By అమ్మకాలు | | 1,40,400 |
| " కొనుగోళ్ళు | | 90,000 | " ముగింపు సరుకు | | 38,000 |
| " రవాణా | | 2,000 | | | |
| " ఉత్పత్తి వేతనాలు | | 12,500 | | | |
| " స్థూల లాభం | | 33,900 | | | |
| | | 1,78,400 | | | 1,78,400 |

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి యస్. కుమార్

Dr. లాభనష్టాల ఖాతా Cr.

| | రూ. | రూ. | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| To జీతాలు | | 9,000 | By తెచ్చిన స్థూలలాభం | | 33,900 |
| " అద్దె, పన్నులు | | 3,400 | " కమీషను | | 700 |
| " బీమా | 400 | | " సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు : | | |
| తీ : ముందుగా చెల్లించింది | 150 | 250 | ప్రస్తుతమున్న ఏర్పాటు | 2,000 | |
| " వివిధ ఖర్చులు | | 1,000 | తీ : రానిబాకీలు 500 | | |
| " ప్రయాణపు ఖర్చులు | | 800 | కావలసిన ఏర్పాటు 1,250 | | |
| " తరుగుదల : | | | | 1,750 | |
| యంత్రాలమీద | 700 | | | | 250 |
| ఫర్నీచరుమీద | 600 | | | | |
| | | 1,300 | | | |
| " ఋణంమీద వడ్డీ | | 500 | | | |
| " నికరలాభం - తేల్చిన నిల్వ | | 18,600 | | | |
| | | 34,850 | | | 34,850 |
| To సాధారణ రిజర్వుకు బదిలీ | | 930 | By నికరలాభం - తెచ్చిన నిల్వ | | 18,600 |
| " నికరలాభం - మూలధనం ఖాతాకుమళ్ళింపు | | 17,670 | | | |
| | | 18,600 | | | 18,600 |

BRAOU

## డిసెంబరు 31, 1989 నాటి యస్.కుమార్
## ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | రూ. | ఆస్తులు | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| వివిధ ఋణదాతలు | | 20,000 | | | |
| 10% ఋణం | | 10,000 | ప్రస్తుతపు ఆస్తులు : | | |
| ఋణంమీద చెల్లించవలసిన వడ్డీ | | 500 | చేతిలోని నగదు | | 2,500 |
| | | | బ్యాంకులోని నగదు | | 6,000 |
| సాధారణ రిజర్వు : | | | వసూలు హుండీలు | | 4,000 |
| ప్రారంభ నిల్వ | 10,000 | | వివిధ ఋణగ్రస్తులు | 25,500 | |
| కూ : ఈ సంవత్సరపు లాభం | | | తీ : రానిబాకీలు | 500 | |
| నుండి మళ్ళించింది | 930 | | | ------ | |
| | ------ | 10,930 | | 25,000 | |
| మూలధనం : | | | తీ : సంశయాత్మక | | |
| | | | బాకీల ఏర్పాటు | 1,250 | |
| 1-1-1989 నాడు నిల్వ | 40,000 | | | ------ | 23,750 |
| కూ : నికరలాభం | 17,670 | | ముగింపు సరుకు | | 38,000 |
| | ------ | | ముందుగా చెల్లించిన బీమా | | 150 |
| | 57,670 | | స్థిరాస్తులు : | | |
| తీ : సొంతవాడకాలు | 6,000 | | ఫర్నిచర్ | 6,000 | |
| | ------ | 51,670 | తీ : 10% తరుగుదల | 600 | |
| | | | | ------ | 5,400 |
| | | | యంత్రాలు | 14,000 | |
| | | | తీ : 5% తరుగుదల | 700 | |
| | | | | ------ | 13,300 |
| | | ------ | | | ------ |
| | | 93,100 | | | 93,100 |

**గమనిక :**

ఋణంమీద వడ్డీని గురించి సర్దుబాట్లలో చెప్పలేదు. అయినప్పటికీ, అంకణాలో ఋణంతోబాటు వడ్డీరేటుకూడా ఇచ్చినట్లయితే పూర్తి సంవత్సరానికి వడ్డీని లెక్కకట్టాలి. ఒక వేళ, ఏతేదీన ఋణము తీసుకొన్నదీ ఇచ్చినట్లయితే, ఆతేదీ నుంచి వడ్డీ లెక్కకట్టాలి. ఇట్లాలెక్కకట్టగా వచ్చిన వడ్డీ మొత్తాన్ని, అంకణాలో ఇచ్చిన ఇంతకుముందే చెల్లించిన వడ్డీ మొత్తం (ఉన్నట్లయితేనే) తో పోల్చి చూడాలి. ఈ రెండింటిమధ్య వ్యత్యాసముంటే దాన్ని చెల్లించవలసిన వడ్డీగా భావించాలి. చెల్లించవలసిన అట్లాంటి వడ్డీని లెక్కలోకి తీసుకోడానికి వడ్డీఖాతాకు డెబిట్, చెల్లించవలసిన వడ్డీ ఖాతాకు క్రెడిట్ చేయాలి. లాభనష్టాల ఖాతాలో ఇంతకుముందే చెల్లించిన వడ్డీకి కలిపి చెల్లించవలసిన వడ్డీని చూపాలి. అంతేగాక, దీన్ని ఇంకా చెల్లించలేదు కాబట్టి ఇది ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు కూడా కనబడుతుంది. ప్రశ్నలో స్పష్టంగా చెప్పని ఇట్లాంటి సర్దుబాట్లను ప్రచ్ఛన్నమైన సర్దుబాట్లంటారు. కాని, ప్రశ్నలో వడ్డీరేటు ఇవ్వనట్లయితే, విద్యార్థి వడ్డీని కట్ట నవసరంలేదు.

పై ప్రశ్నలో, ఋణంమీద వడ్డీ (రూ. 10,000 మీద 6 నెలలకు) రూ. 500లు అవుతుంది. అంకణాలో ఇందుకు సంబంధించి ఏమీలేదు. అంటే వడ్డీ చెల్లించవలసి ఉందని తెలుస్తుంది. కాబట్టి, వడ్డీని లాభ నష్టాలఖాతాలోనూ, ఆస్తి అప్పుల పట్టీలోనూ చూపడం జరిగింది.

అదేవిధంగా, అంకణాలో ఇచ్చినబీమాలో సంవత్సరానికి రూ. 300 చొప్పున 30-6-1990 వరకు చెల్లించిన బీమాకూడా కలిసి ఉంది. ప్రశ్నలో గణక సంవత్సరం 31-12-1989 తో అంతమవుతుంది. కాబట్టి ఆరునెలల కాలానికి (1-1-1990 నుంచి 30-6-1990 వరకు) ముందుగా చెల్లించిన బీమా రూ. 150 అను సర్దుబాటు చేయబడుతుంది.

ఉదాహరణ – 4

రఘువీరుకు సంబంధించిన కింది అంకణానుంచి, అతని 1989 కు సంబంధించిన ముగింపు లెక్కలను తెయారు చేయండి.

| | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|
| | రూ. | రూ. |
| మూలధనం | -- | 50,000 |
| అమ్మకాలు | -- | 3,40,000 |
| సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు | 2,89,200 | -- |
| జీతాలు | 12,000 | -- |
| కొనుగోలు రవాణా | 400 | -- |
| అమ్మకాల రవాణా | 300 | -- |
| వెలుతురు | 400 | -- |
| రేట్లు, భీమా | 600 | -- |
| డిస్కౌంట్లు | 1,000 | 900 |
| భవనం | 30,000 | -- |
| చెల్లించవలసిన ఖర్చులు | -- | 700 |
| ఫర్నీచరు | 7,000 | -- |
| ముందుగా చెల్లించిన భీమా | 200 | -- |
| వివిధ ఋణగ్రస్తులు | 7,000 | -- |
| తరుగుదల | 1,200 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 21,200 |
| చిల్లర నగదు | 50 | -- |
| బాంకులో ఉన్న నగదు | 3,200 | -- |
| 31 డిసెంబరు 1989 నాడున్న సరుకు | 60,250 | -- |
| | 4,12,800 | 4,12,800 |

జవాబు

డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి రఘువీర్
వర్తకపు, లాభ నష్టాల ఖాతా

| Dr. | రూ. | రూ. | | రూ. | Cr. రూ. |
|---|---|---|---|---|---|
| To సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు | | 2,89,200 | By అమ్మకాలు | | 3,40,000 |
| " కొనుగోలు రవాణా | | 400 | | | |
| " తేల్చిన స్థూలలాభం | | 50,400 | | | |
| | | 3,40,000 | | | 3,40,000 |
| " జీతాలు | | 12,000 | " తెచ్చిన స్థూలలాభం | | 50,400 |
| " రేట్లు, భీమా | | 600 | " డిస్కౌంట్ | | 900 |
| " వెలుతురు | | 400 | | | |
| " అమ్మకాల రవాణా | | 300 | | | |
| " డిస్కౌంట్ | | 1,000 | | | |
| " తరుగుదల | | 1,200 | | | |
| " నికర లాభం – మూలధనం ఖాతాకు మళ్ళింపు | | 35,800 | | | |
| | | 51,300 | | | 51,300 |

BRAOU

### డిసెంబరు 31, 1989 న రఘువీర్, ఆస్తిఅప్పుల పట్టీ

| అప్పులు | రూ. | రూ. | ఆస్తులు | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| చెల్లించవలసిన ఖర్చులు | | 700 | ప్రస్తుతపు ఆస్తులు : | | |
| వివిధ ఋణదాతలు | | 21,200 | చిల్లర నగదు | | 50 |
| | | | బాంకులోని నగదు | | 3,200 |
| మూలధనం : | | | వివిధ ఋణగ్రస్తులు | | 7,000 |
| 1-1-89 న నిల్వ | 50,000 | | ముగింపు సరుకు | | 60,250 |
| కూ : నికరలాభం | 35,800 | | ముందుగా చెల్లించిన బీమా | | 200 |
| | | 85,800 | | | |
| | | | స్థిరాస్తులు : | | |
| | | | ఫర్నీచరు | | 7,000 |
| | | | భవనం | | 30,000 |
| | | 1,07,700 | | | 1,07,700 |

గమనిక :
అంకణాలో ఇచ్చిన సమాచారం ప్రకారం సర్దుబాట్లన్నీ ఇంతకుముందే చేయడమైందని స్పష్టమవుతుంది. కాబట్టి ఆయా అంశాలన్నింటినీ ముగింపు లెక్కలలో ఒక్కచోటమాత్రమే చూపించడమైంది.

ఉదాహరణ – 6

మార్చి 31, 1990 నాటి జి. గణేశ్ అంకణాను కింద ఇవ్వడమైంది.

| | Dr. రూ. | Cr. రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 1,50,000 |
| సొంతవాడకాలు | 10,000 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 30,000 |
| చెల్లింపు హుండీలు (బిల్లులు) | -- | 10,000 |
| సరుకు 1-4-1989 | 26,500 | -- |
| కొనుగోళ్ళు | 95,000 | -- |
| కొనుగోలు రవాణా | 5,000 | -- |
| అమ్మకాలు | -- | 1,88,000 |
| అమ్మకాల రవాణా | 6,000 | -- |
| జీతాలు | 20,000 | -- |
| పోస్టేజి, టెలిగ్రామ్‌లు | 500 | -- |
| ముద్రణ, స్టేషనరీ | 1,200 | -- |
| చేతిలోని నగదు | 600 | -- |
| బాంకులోని నగదు | 4,800 | -- |
| ప్రయాణపు ఖర్చులు | 1,300 | -- |
| వివిధ ఖర్చులు | 2,100 | -- |
| డిస్కౌంట్లు | 1,200 | 900 |
| వివిధ ఋణగ్రస్తులు | 38,000 | -- |
| వసూలు బిల్లులు | 6,000 | -- |
| కౌలుదారీ ఆవరణలు (1-4-1989 నుంచి నాలుగు సంవత్సరాల కౌలు) | 40,000 | -- |

BRAOU

| | | |
|---|---|---|
| ఉపకరణాలు (furniture), బిగింపులు ................ | 24,000 | -- |
| తరుగుదల ........................ | 3,600 | -- |
| ప్లాంటు, యంత్రాలు. ........................ | 47,500 | -- |
| వేతనాలు ........................ | 28,000 | -- |
| గుడ్‌విల్ ........................ | 50,000 | -- |
| రానిబాకీలు ........................ | 1,200 | -- |
| సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ........................ | -- | 1,600 |
| కమీషను ........................ | -- | 2,000 |
| సాధారణ రిజర్వు ........................ | -- | 30,000 |
| | 4,12,500 | 4,12,500 |

కింది విషయాలను పరిగణించిన తరవాత మార్చి 31, 1990 నాటితో అంతమైన సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాను, ఆనాటి ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

(i) 31 మార్చి, 1990 న ఉన్న సరుకుకురూ. 31,000 మూల్యాంకనం చేయడమైంది.

(ii) రూ. 2,200ల ఖరీదుగల సరుకులను ఒక ఖాతాదారుకు అమ్మకం లేదా వాపసు పద్ధతిమీద పంపడం జరిగింది .ఆ ఖాతాదారుకు ఆ సరుకులను వాపసు పంపే హక్కు ఇంకా ఉంది. ఈ సరుకుల ఇన్‌వాయిస్ ధర రూ. 4,000 అమ్మకాల పుస్తకంలో రాయడం జరిగింది.

(iii) రూ. 5,000ల విలువైన సరుకులు మార్చి 29, 1990 నాడు వచ్చాయి. కాని కొనుగోలు ఇన్‌వాయిస్‌ను కొనుగోళ్ళ పుస్తకంలో రాయడం మరిచారు.

(iv) యజమాని సొంతానికి వాడుకొన్న రూ. 500ల సరుకులు అమ్మకాంలో కలిసి ఉన్నాయి.

(v) శ్రీ రమణగారి నుంచి వసూలైన రూ. 3,000 అతని ఖాతాకు క్రెడిట్ చేయగా ఆ మొత్తం వివిధ ఋణదాతలలో కలిసిఉంది. ఈ మొత్తం ఇంతకుముందు సంవత్సరం రానిబాకీగా భావించి రద్దు చేసింది.

(vi) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఋణగ్రస్తులమీద 5% గా ఉంచాలి.

(vii) ఋణగ్రస్తులమీద,ఋణదాతలమీద డిస్కౌంట్ కోసం 2% ఏర్పాటు చేయాలి.

(viii) ఆర్జించినప్పటికీ ఇంకా వసూలుకాని కమీషన్ రూ. 400.

BRAOU

జవాబు

1990 మార్చి 31తో అంతమైన సంవత్సరానికి జి. గణేశ్
వర్తకపు ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | రూ. | రూ. |
| To ప్రారంభ సరుకు | | 26,500 | By అమ్మకాలు | 1,88,000 | |
| " కొనుగోళ్ళు | 95,000 | | తీ : అమ్మకం లేదా వాపసుమీద పంపిన సరుకులు | 4,000 | |
| " కూ : రాయని కొనుగోళ్ళు | 5,000 | | | | |
| | 1,00,000 | | | 1,84,000 | |
| తీ : సొంతానికి వాడు కొన్న సరుకులు | 500 | | తీ : సొంతానికి వాడు కొన్న సరుకులు | 500 | |
| | | 99,500 | | | |
| " కొనుగోలు రవాణా | | 5,000 | | | 1,83,500 |
| " వేతనాలు | | 28,000 | " ముగింపు సరుకు | 31,000 | |
| " స్థూలలాభం-తేల్చిన నిల్వ | | 57,700 | కూ : అమ్మకం లేదా వాపసుమీద పంపిన సరుకుల ఖరీదు | 2,200 | |
| | | | | | 33,200 |
| | | 2,16,700 | | | 2,16,700 |

మార్చి 31, 1990 తో అంతమైన సంవత్సరానికి జి.గణేశ్
లాభ నష్టాల ఖాతా

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | | రూ. | రూ. |
| To జీతాలు | | 20,000 | By తెచ్చిన స్థూల లాభం | | 57,000 |
| " పోస్టేజి, టెలిగ్రామ్‌లు | | 500 | | | |
| " ముద్రణ, స్టేషనరీ | | 1,200 | " కమీషను | 2,000 | |
| " వివిధ ఖర్చులు | | 2,100 | కూ : రావలసింది | 400 | |
| " అమ్మకాల రవాణా | | 6,000 | " డిస్కౌంట్ | | 900 |
| " ప్రయాణపు ఖర్చులు | | 1,300 | " ఋణదాతల డిస్కౌంట్ ఏర్పాటు | | 640 |
| " సంశయాత్మక బాకీల ఏర్పాటు : | | | " వసూలైన రానిబాకీలు | | 3,000 |
| కావలసిన ఏర్పాటు | 1,700 | | | | |
| కూ : రానిబాకీలు | 1,200 | | | | |
| | 2,900 | | | | |
| తీ : ప్రస్తుతమున్న ఏర్పాటు | 1,600 | | | | |
| | | 1,300 | | | |
| " డిస్కౌంట్ | | 1,200 | | | |
| " ఋణగ్రస్తుల డిస్కౌంట్ ఏర్పాటు | | 646 | | | |
| " తరుగుదల | | 3,600 | | | |
| " కౌలుదారీ ఆవరణలు – నాలుగో వంతు రద్దు | | 10,000 | | | |
| " నికర లాభం – మూలధనం ఖాతాకు మళ్ళింపు | | 16,794 | | | |
| | | 64,640 | | | 64,640 |

BRAOU

### మార్చి 31, 1990 నాటి జి. గణేశ్,
### ఆస్తిఅప్పుల పట్టీ

| అప్పులు | రూ. | రూ. | ఆస్తులు | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| చెల్లింపు బిల్లులు | | 10,000 | చరాస్తులు : | | |
| వివిధ ఋణదాతలు | 30,000 | | చేతిలోని నగదు | | 600 |
| కూ : రాయని కొనుగోళ్ళు | 5,000 | | బాంకులోని నగదు | | 4,800 |
| | | | వసూలు బిల్లులు | | 6,000 |
| | 35,000 | | వివిధ ఋణగ్రస్తులు | 38,000 | |
| తీ : వసూలైన రానిబాకీల | | | తీ : అమ్మకం లేదా | | |
| సర్దుబాటు | 3,000 | | వాపసు సరుకుల | 4,000 | |
| | | | సర్దుబాటు | 34,000 | |
| | 32,000 | | | | |
| తీ : ఋణదాతల డిస్కౌంట్ | | | | | |
| ఏర్పాటు | 640 | | తీ సంశయాత్మక | | |
| | | 31,360 | బాకీల కోసం ఏర్పాటు | 1,700 | |
| సాధారణ రిజర్వు | | 30,000 | | | |
| మూలధనం : | | | | 32,300 | |
| | | | తీ : ఋణగ్రస్తుల | | |
| 1-4-1989 న నిల్వ | 1,50,000 | | డిస్కౌంట్ ఏర్పాటు | 646 | |
| కూ : నికరలాభం | 16,794 | | | | 31,654 |
| | | | రావలసిన కమీషన్ | | 400 |
| | 1,66,794 | | ముగింపు సరుకు | | 33,200 |
| తీ : సొంతవాడకాలు | 10,000 | | స్థిరాస్తులు : | | |
| | | 1,56,794 | ఉపకరణాలు, బిగింపులు | | 24,000 |
| | | | ప్లాంటు, యంత్రాలు | | 47,500 |
| | | | కౌలుదారీ ఆవరణలు | 40,000 | |
| | | | తీ : నాలుగోవంతు రద్దు | 10,000 | |
| | | | | | 30,000 |
| | | | గుడ్‌విల్ | | 50,000 |
| | | 2,28,154 | | | 2,28,154 |

B R A O U

గమనిక :

1. ఇంతకుముందే చెప్పినట్లు అమ్మకం లేదా వాపసు పద్ధతిమీద పంపిన సరుకులను అమ్మకాలుగా భావించరాదు. కాబట్టి సరుకుల ఇన్‌వాయిస్ ధరను (రూ 4,000) అమ్మకాలనుంచి, వివిధ ఋణగ్రస్తులనుంచి తగ్గించడమైంది. ఆసరుకుల ఖరీదు రూ. 2,200 ను ముగింపు సరుకుకు కలపడమైంది.

2. ఒడంబడిక ప్రకారం ఆవరణలను 1-4-1989 నాడు నాలుగు సంవత్సరాలకు కౌలుకు తీసుకోవడమైంది. ఒక సంవత్సరం కౌలు తీరింది కాబట్టి నాలుగోవంతు మొత్తాన్ని రద్దుచేసి లాభనష్టాల ఖాతాకు చార్జిచేసి మిగతా నిల్వను ఆస్తి అప్పుల పట్టీలో చూపడమైంది.

3. యజమాని సొంతానికి వాడుకొన్న రూ, 500ల విలువగల సరుకులు అమ్మకాలలో కలసి ఉన్నాయని సర్దుబాట్లలో చెప్పడం జరిగింది. అంటే కొనుగోళ్ళ ఖాతాకు బదులు అమ్మకాల ఖాతాను క్రెడిట్ చేయడం జరిగిందన్నమాట. కాబట్టి, ఇప్పుడు ఆ మొత్తాన్ని వర్తకపు ఖాతాలో అమ్మకాలనుంచి, కొనుగోళ్ళ నుంచి తగ్గించడం జరిగింది.

అవగాహన ప్రశ్నలు - 1

(i) ఒక కంపెనీ ఆస్తులు = 40,000
అప్పులు = రూ. 10,000 అయితే
యజమానుల క్లెయిమ్, ఎంత ? . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

(ii) ఒక కంపెనీ అప్పులు రూ. 50,000 .
యజమానుల ఈక్విటీ రూ. 80,000 అయినట్లయితే
(ఆస్తుల ) నికర మూల్యం ఎంత? . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

(iii) యాజమానుల ఈక్విటీ రూ. 60,000, కంపెనీ ఆస్తులు రూ. 1,00,000 ఉన్నట్లయితే బయట క్లెయిమ్‌లు ఎంత ఉంటుంది?

---

## 18.3 సారాంశం

ఈ యూనిట్, మీరు ముగింపు లెక్కలు తయారు చేయడానికి పూర్తి అవగాహనను ఇస్తుంది. మీరు 12 నుంచి 17 యూనిట్లలో నేర్చుకొన్న సూత్రాలను, పద్ధతులను ఇక్కడ అనువర్తింపచేయడమైంది. సంస్థ ఆర్థిక ఫలితాన్ని (అంటే సంస్థ లాభం, ఆర్థిక స్థితి) ఎట్లాకనుక్కోవాలో ఈ యూనిట్ (భాగం) లో చూపడమైంది.

## 18.4 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1) (i) యజమానుల క్లెయిమ్ రూ. 30,000లు
(ii) (ఆస్తుల ) నికర మూల్యం . . . రూ. 80,000 లు
(iii) బయటి క్లెయిమ్‌లు రూ. 40,000లు

## 18.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు
1. ఊహించిన ఖాతాలు, అంకెలతో వర్తకపు ఖాతాను తయారు చేయండి.
2. ఊహించిన ఖాతాలు, అంకెలతో లాభనష్టాల ఖాతాను తయారు చేయండి.

B. వ్యాస రూప ప్రశ్నలు
3.. ఊహించిన ఖాతాలు, అంకెలతో వర్తకపు, లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

అభ్యాసాలు

1. కింద ఇచ్చిన ఎ. ఆనంద్ 1989 డిసెంబరు 31 నాటి అంకెలనుంచి 1989 డిసెంబరు 31 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు, లాభనష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

BRAOU

| | Dr. రూ. | Cr. రూ. |
|---|---|---|
| మూలధనం | | 80,000 |
| సొంతవాడకాలు | 10,000 | -- |
| జనవరి 1, 1989న ఉన్న సరుకు | 22,000 | -- |
| కొనుగోళ్ళు | 75,000 | -- |
| రవాణా | 1,400 | -- |
| అమ్మకాలు | -- | 1,35,500 |
| వివిధ ఋణగ్రస్తులు | 38,000 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 28,000 |
| సాధారణ నిధి | -- | 10,000 |
| సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు | -- | 800 |
| 10% ఋణం | -- | 20,000 |
| ఋణంపై వడ్డీ | 1,000 | -- |
| చేతిలో నగదు | 600 | -- |
| బాంకులో నగదు | 14,800 | -- |
| జీతాలు | 24,000 | -- |
| చెల్లించవలసిన జీతాలు | -- | 2,000 |
| ఫర్నిచరు | 18 ,000 | -- |
| భవనాలు | 6 0,000 | -- |
| వసూలైన రాని బాకీలు | -- | 200 |
| తరుగుదల | 1,200 | -- |
| వివిధ ఖర్చులు | 8,500 | -- |
| మరమ్మతులు | 2,000 | -- |
| | 2,76,500 | 2,76,500 |

కింది సర్దుబాట్లు వేయవలసి ఉంది

a. డిసెంబరు 31 1989న సరుకుల విల్వ రూ. 26,000.

b. 1989 డిసెంబరు 24న ఒక అగ్ని ప్రమాదం జరిగి రూ. 6,000 విలువ గల సరుకలు పాడైపోయాయి. బీమా కంపెనీవారు. రూ. 4,000లకు మాత్రమే పాడైపోయిన సరుకుల నష్టంగా క్లైయిమ్‌ను అంగీకరించి ఆ మొత్తాన్ని 1990 జనవరి 10వ తేదీన చెల్లించారు.

c. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును రూ. 500 ఉంచవలసి ఉంది.

d. సంవత్సరానికి 5% చొప్పున మూలధనం పై వడ్డీ.

e. సొంతవాడకాలపై వడ్డీ రూ. 300

(స్థూల లాభం : రూ. 69,100 నికరలాభం : 26,200, ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 1,60,900)

BRAOU

2. యం. శ్రీనివాస్‌కు చెందిన డిసెంబరు 31, 1989 నాటి అంకణా నుంచి 1989 డిసెంబరు 31 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారుచేయండి.

| | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 90,000 |
| 1989 జనవరి 1 న సరుకు | 46,000 | -- |
| కొనుగోళ్ళు | 2,44,000 | -- |
| అమ్మకాల వాపసులు | 8,600 | -- |
| ఫ్రైట్ (Freight) | 19,500 | -- |
| అమ్మకాలు | -- | 2,90,000 |
| కొనుగోలు వాపసులు | -- | 6,800 |
| అద్దె | 5,700 | -- |
| జీతాలు | 9,300 | -- |
| చెల్లించవలసిన జీతాలు | -- | 700 |
| వివిధ ఋణగ్రస్తులు | 24,000 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 19,800 |
| బ్యాంకులో నగదు | 8,200 | -- |
| ముద్రణ, స్టేషనరీ | 14,500 | -- |
| పెట్టుబడులు | 5,000 | -- |
| పెట్టుబడులపై వడ్డీ | -- | 300 |
| ఫర్నీచరు | 5,000 | -- |
| బీమా | 500 | -- |
| పోస్టేజీ, తంతి | 950 | -- |
| డిస్కౌంట్ | 3,300 | 1,600 |
| చేతిలో నగదు | 350 | -- |
| సొంతవాడకాలు | 10,000 | -- |
| విద్యుత్ ఖర్చులు | 4,300 | -- |
| | 4,09,200 | 4,09,200 |

క్రింది సర్దుబాట్లు చేయవలసి ఉంది.

1. డిసెంబరు 31, 1989న సరుకు విల్వ రూ. 80,000 అయిఉంది.
2. ఫర్నీచరుపై తరుగుదలకు సంవిక 5% చొప్పున ఏర్పాటుచేయండి.
3. పెట్టుబడులపై రావలసిన వడ్డీ రూ. 100.
4. ఋణగ్రస్తులలో రూ. 500 రాని బాకీలుగా రాయాలి.
5. మేనేజరుకు 5% కమీషను, ఆ కమీషను తీసుకోకముందు నికరలాభంపై ఇయ్యవలసి ఉంది.

(స్థూలలాభం : రూ. 58,700 , నికరలాభం : రూ. 20,330, ఆస్తి అప్పులపట్టీ : రూ. 1,21,900)

BRAOU

3. కింద ఇచ్చిన కె. కిషన్ లాల్ అంకణామంచి 1988 డిసెంబరు 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 98,600 |
| సొంతవాడకాలు | 12,000 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 60,000 |
| చెల్లింపు హుండీలు | -- | 12,500 |
| 9% ఋణం (1-1-88న తీసుకొన్నది) | -- | 10,000 |
| ఋణంపై వడ్డీ | 450 | -- |
| చేతిలో నగదు | 1,100 | -- |
| బ్యాంకులో నగదు | 17,500 | -- |
| సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | -- | 2,000 |
| ఫర్నీచరు | 18,000 | -- |
| ప్లాంటు యంత్రాలు | 30,000 | -- |
| ప్రారంభ సరుకు | 60,000 | -- |
| కొనుగోళ్ళు (వాపసులు తగ్గించి) | 2,31,000 | -- |
| ఉత్పత్తి వేతనాలు | 30,000 | -- |
| అమ్మకాలు (వాపసులు తగ్గించి) | -- | 3,28,000 |
| జీతాలు | 17,300 | -- |
| అద్దెపన్నులు | 4,800 | -- |
| ఇచ్చిన డిస్కౌంట్ | 6,800 | -- |
| వచ్చిన డిస్కౌంట్ | -- | 5,100 |
| భీమా | 600 | -- |
| మరమ్మతులు, నవీకరణాలు | 1,800 | -- |
| రాని బాకీలు | 4,100 | -- |
| చిల్లర ఖర్చులు | 4,800 | -- |
| వివిధ ఋణగ్రస్తులు | 68,000 | -- |
| వసూలు హుండీలు | 7,950 | -- |
| | 5,16,200 | 5,16,200 |

సర్దుబాట్లు :

1. ముగింపుసరుకు రూ. 1,18,500
2. సంశయాత్మక బాకీల కోసం ఋణగ్రస్తులపై 5% ఏర్పాటు ఉంచాలి.
3. ముందుగా చెల్లించిన భీమా రూ.300
4. మూలధనం పై 5% వడ్డీ కట్టాలి.
5. ప్లాంటు యంత్రాలపై 10 శాతం ఫర్నీచరుపై 15 శాతం తరుగుదల కట్టాలి.
6. మేనేజరుకు 10 శాతం కమీషను, ఆ కమీషను తరవాత ఉండే నికరలాభంపై ఇవ్వాలి.

( జవాబు : స్థూల లాభం : రూ. 1,25,500, నికరలాభం : రూ. 70,700; ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 2,52,250)

BRAOU

4. ఆర్. రాఘవన్ కు చెందిన కింది అంకెలు నుంచి డిసెంబరు 31, 1989తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | డెబిట్<br>రూ. | క్రెడిట్<br>రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 60,000 |
| అమ్మకాలు | -- | 3,30,000 |
| సర్దుబాటు చేసిన కొనుగోళ్ళు | 2,65,400 | -- |
| సొంతవాడకాలు | 12,000 | -- |
| భవనాలు | 40,000 | -- |
| కొనుగోలు రవాణా | 800 | -- |
| అమ్మకాల రవాణా | 400 | -- |
| ఫర్నీచరు | 8,000 | -- |
| తరుగుదల | 1,400 | -- |
| డిస్కౌంట్లు | 1,000 | 800 |
| జీతాలు | 15,000 | -- |
| వివిధ ఋణగ్రస్తులు | 9,000 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 18,200 |
| రేట్లు, బీమా | 700 | -- |
| ముందుగా చెల్లించిన బీమా | 100 | -- |
| ఆఫీసు ఖర్చులు | 500 | -- |
| చెల్లించవలసిన ఖర్చులు | -- | 300 |
| చేతిలో నగదు | 200 | -- |
| బ్యాంకులో నగదు | 5,800 | -- |
| 1989 డిసెంబరు 31న సరుకు | 49,000 | -- |
| | 4,09,300 | 4,09,300 |

(జవాబు స్థూల లాభం రూ. 63,800, నికరలాభం : రూ. 45,600, ఆస్తి అప్పులపట్టీ మొత్తం రూ. 1,12,100)

5. యం. ఆదిత్యకు చెందిన కింది అంకెలు నుంచి 1989 డిసెంబరు 31తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభ నష్టాల ఖాతాను ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | Dr.<br>రూ. | Cr.<br>రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 70,000 |
| వర్తకఋణదాతలు | -- | 41,800 |
| జనవరి1, 1989న ఉన్న సరుకు | 25,000 | -- |
| కొనుగోళ్ళు | 80,000 | -- |
| సాధారణనిధి | -- | 20,000 |
| సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | -- | 1,000 |
| రవాణా | 1,500 | -- |
| అమ్మకాలు | -- | 1,32,500 |
| డిస్కౌంట్లు | 1,200 | 900 |
| వాపసులు | 3,000 | 4,000 |
| ఫర్నీచరు | 10,000 | -- |
| భవనాలు | 60,000 | -- |

BRAOU

| | | |
|---|---|---|
| ఋణగ్రస్తులు | 52,000 | -- |
| ప్రయాణపు ఖర్చులు | 900 | -- |
| జీతాలు | 24,000 | -- |
| చెల్లించని జీతాలు | -- | 2,000 |
| చిల్లర ఖర్చులు | 5,500 | -- |
| మరమ్మతులు | 1,300 | -- |
| వసూలైన రానీ బాకీలు | -- | 300 |
| బాంకులో నగదు | 8,000 | -- |
| చిల్లర నగదు | 100 | -- |
| | 2,72,500 | 2,72,500 |

కింది సర్దుబాట్లు చేయాలి.

1. 1989 డిసెంబరు 31న రూ. 30,000ల విలువయిన సరుకుఉంది.
2. ఫర్నీచరుపై 10%, భవనాలపై 5% తరుగుదల తీయాలి.
3. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు రూ. 800 ఉండాలి.
4. మూలధనంపై 5 శాతం వడ్డీ కట్టాలి
5. 1989 డిసెంబరు 25న ఒక అగ్ని ప్రమాదం జరిగి రూ. 5,000 విలువగల సరుకు ధ్వంసమైంది (భీమాచేయలేదు)
6. నికర లాభంలో 5% సాధారణనిధికి క్రెడిటు చెయ్యాలి.

( జవాబు : స్థూల లాభం : రూ. 62,000; నికరలాభం రిజర్వుకు ముందు : రూ. 18,000 ; ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 1,55,300)

6. యం. ముఖర్జీకి చెందిన కింది అంకణా నుంచి 1989 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి వర్తక, లాభనష్టాల ఖాతాను, ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | Dr. రూ. | Cr. రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 1,00,000 |
| సొంతవాడకాలు | 12,000 | -- |
| వివిధ ఋణదాతలు | -- | 40,000 |
| 1-10-1989 న తీసుకొన్న అప్పు | -- | 10,000 |
| చేతిలో నగదు | 1,200 | -- |
| బ్యాంకులో నగదు | 11,400 | -- |
| వివిధ ఋణగ్రస్తులు | 50,500 | -- |
| సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | -- | 4,000 |
| ఫర్నీచరు | 12,000 | -- |
| యంత్రాలు | 28,400 | -- |
| సరుకు (1989 జనవరి 1) | 75,000 | -- |
| కొనుగోళ్ళు | 1,80,000 | -- |
| అమ్మకాల వాపసులు | 2,000 | -- |
| అద్దె, పన్నులు | 6,800 | -- |
| జీతాలు | 18,000 | -- |
| ఉత్పత్తి వేతనాలు | 30,000 | -- |
| ప్రయాణపు ఖర్చులు | 1,600 | -- |



BRAOU

| | | |
|---|---|---|
| అమ్మకాలు | -- | 2,80,800 |
| ఆఫీసు ఖర్చులు | 2,500 | -- |
| బీమా (సంవత్సరానికి రూ. 600 చొప్పున 1990 మార్చి 31 వరకు చెల్లించిన (ప్రీమియంతో కలిపి) | 800 | -- |
| వచ్చిన కమీషను | -- | 1,000 |
| డిస్కౌంట్లు | 1,600 | 2,000 |
| రవాణా | 4,000 | -- |
| | 4,37,800 | 4,37,800 |

కింది సర్దుబాట్లు చేయాలి

1. 1989 డిసెంబరు 31న సరుకు రూ. 68,500
2. రానిబాకీలు రూ. 500 రద్దుచేసి ఋణగ్రస్తులపై సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును 5% ఉంచాలి.
3 ఋణగ్రస్తులపై, ఋణదాతలపై 2% డిస్కౌంట్ కోసం ఏర్పాటును చేయాలి.
4. ఉత్పత్తి వేతనాలలో రూ. 1,600లు జనవరి 1, 1989 న కొన్న కొత్త యంత్రం స్థాపనకయినవి కలిసి ఉన్నాయి.
5. యంత్రాలపై 5% ఫర్నీచరు పై 10% తరుగుదల కట్టాలి.
6. ఆర్జించిన, ఇంకా వసూలుకాని కమీషను రూ. 500

(జవాబు : స్థూల లాభం : రూ. 59,900, నికర లాభం : 30,150, ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 1,67,600)

7. కిందిచ్చిన ఎ. రాఘవన్ అంకెల నుంచి 1989 డిసెంబరు 31 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తక, లాభ నష్టాల ఖాతాను, ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | Dr. రూ. | Cr. రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 50,000 |
| వర్తక ఋణదాతలు | -- | 25,500 |
| సాధారణనిధి | -- | 30,000 |
| సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | -- | 1,000 |
| 1989, జనవరి 1 న ఉన్న సరుకు | 21,000 | -- |
| కొనుగోళ్ళు | 70,000 | -- |
| రవాణా | 1,600 | -- |
| అమ్మకాలు | -- | 1,21,000 |
| ఇచ్చిన డిస్కౌంట్ | 1,200 | -- |
| ఫర్నీచరు | 12,000 | -- |
| భవనాలు | 50,000 | -- |
| ఋణగ్రస్తులు | 39,500 | -- |
| చేతిలో నగదు | 400 | -- |
| బాంకులో నగదు | 2,400 | -- |
| జీతాలు | 24,000 | -- |
| చెల్లించవలసిన జీతాలు | -- | 2,000 |
| సాధారణ ఖర్చులు | 5,200 | -- |
| మరమ్మతులు | 1,100 | -- |
| వచ్చిన డిస్కౌంట్ | -- | 1,000 |
| వసూలైన రాని బాకీలు | -- | 300 |
| తరుగుదల | 2,400 | -- |
| | 2,30,800 | 2,30,800 |

కింది సర్దుబాట్లు చేయాలి :

1. 1989 డిసెంబరు 31న ఉన్న సరుకు 24,500
2. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు రూ. 400 ఉండాలి.
3. రూ. 4,000లకు ఇన్వాయిస్ పుస్తకాలలో రాయలేదు.
4. సొంతకొనుగోళ్ళు రూ. 500 కొనుగోలు పుస్తకంలో రాయడం జరిగింది.

(జవాబు : స్థూల లాభం రూ. 49,400 ;నికర లాభం : రూ. 17,400
ఆస్తి అప్పుల పట్టీ మొత్తం రూ. 1,28,400)

8. యస్.సురేష్‌కు చెందిన కింది అంకణా నుంచి 1989 డిసెంబరు 31తో అంతమైన సంవత్సరానికి వర్తక, లాభ నష్టాల ఖాతాను, ఆ తేదీన ఉండే ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

| | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|
| మూలధనం | -- | 1,28,500 |
| జనవరి 1, 1989న ఉన్న సరుకు | 25,000 | -- |
| కొనుగోళ్లు | 1,30,500 | -- |
| అమ్మకాలు | -- | 2,45,000 |
| వాపసులు అమ్మకం, కొనుగోళ్ళు | 3,000 | 2,000 |
| సంశయాత్మక బాకీ కోసం ఏర్పాటు | -- | 1,000 |
| వసూలు, చెల్లింపు హుండీలు | 50,000 | 5,000 |
| కొనుగోలు రవాణా | 7,500 | -- |
| ప్లాంటు యంత్రాలు | 60,000 | -- |
| ఆఫీసు ఫర్నీచర్ | 3,500 | -- |
| వివిధ ఋణగ్రస్తులు, ఋణదాతలు | 70,000 | 46,000 |
| బొగ్గు, వాయువు, నీరు | 1,500 | -- |
| వేతనాలు | 12,500 | -- |
| సుంకం, క్లియరింగు చార్జీలు | 1,500 | -- |
| ఆఫీసు అద్దె | 4,800 | -- |
| ముద్రణ, స్టేషనరీ | 1,000 | -- |
| బీమా | 400 | -- |
| అమ్మకపు రవాణా | 6,200 | -- |
| జీతాలు | 27,000 | -- |
| ఫాక్టరీ అద్దె | 2,400 | -- |
| విద్యుచ్ఛక్తి టెలిఫోన్ | 1,200 | -- |
| బాంక్ చార్జీలు | 90 | -- |
| సొంతవాడకాలు | 12,000 | -- |
| చేతిలో నగదు | 1,610 | -- |
| బాంకులో నగదు | 5,800 | -- |
| | 4,27,500 | 4,27,500 |

కింది సర్దుబాట్లను దృష్టిలో ఉంచుకోవాలి :

1. ముగింపు సరుకు రూ. 50,000.
2. చెల్లించవలసిన ఖర్చులకై ఏర్పాటు చేయవలసినవి : జీతాలు రూ. 4,800 ఫాక్టరీ అద్దె రూ. 2,400
3. రూ. 4,000 రాని బాకీలు తీసివేసిన తరవాత, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఋణగ్రస్తులపై 2 1/2 శాతానికి సర్దుబాటు చేయవలసి ఉంటుంది

BRAOU

5. ప్లాంటు యంత్రాలపై 10%, ఫర్నీచరుపై 10% తరుగుదల లెక్కించాలి.
6. సంవత్సరానికి 5% చొప్పున మూలధనం పై వడ్డీ లెక్క కట్టాలి.
*7. అమ్మకం లేదా వాపసు ప్రాతిపదికపై రూ. 5,000 సరుకులు అమ్మకాలలో కలిసి ఉన్నాయి. ఖాతాదారులకు ఇంకా సరుకులను వాపసుచేసే హక్కు ఉంది. అమ్మకాలపై 20% లాభం కనిపించేటట్లుగాఆ సరుకులను ఇన్వాయిస్ చేయడం జరిగింది.

* సూచన :

7 (i) అమ్మకాల ఖాతా Dr. 5,000

To వివిధ ఋణగ్రస్తుల ఖాతా 5,000

(ii) రూ. 5,000 లను ముగింపు సరుకుకు కూడాలి.

(iii) స్టాకు రిజర్వు రూ. 1,000

(స్థూల లాభం : రూ, 1,12,700, నికరలాభం : రూ. 49,785, ఆస్తి అప్పులపట్టి మొత్తం : 2,27,910.)

## 18.6 సిఫార్సు చేసిన పుస్తకాలు


1. శ్రీ యం. లింగభూషణరావు & శ్రీ యం.వి.యస్. ప్రసాదరావు — "వ్యాపార గణక శాస్త్రము" (తెలుగు అకాడమీ, హైదరాబాద్)

2. R.L. Gupta and V. K. Gupta — "Principles andPractice of Accountancy" Sultan Chand & Sons, New Delhi -110 002.

3. T.S Grewal : " Introduction to Accountancy" (S.Chand & Co., New Delhi).

4. V.S. Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy " (C.R. Chand & Co. Delhi).

5 S.N. Maheswari : "Advanced Accountancy " Volume one, (Vani Educational Books, New Delhi).



రచయిత : శ్రీ యం. సత్యనారాయణ.

అనువాదం : ఆచార్య. డి. ఓబుల్ రెడ్డి.


BRAOU

# భాగం – 19 దోషాలు, వాటి సవరణ

విషయక్రమం

19.0 ఉద్దేశాలు
19.1 పరిచయం
19.2 దోషాల సవరణ
19.2.1. ఒకే వైపు దోషాల సవరణ
19.2.2 రెండు వైపుల దోషాల సవరణ
19.3 సారాంశం
19.4 అవగాహన ప్రశ్నలకు జవాబులు
19.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు
19.6 పదకోశం

## 19.0 ఉద్దేశాలు

ఈభాగం ఉద్దేశాలు (i) దోషాలను వివిధ రకాలైన దోషాలుగా వర్గీకరించడం. (ii) వాటిని ఏ విధంగా సవరించాలో వివరించడం.

ఈ భాగం చదివిన తరవాత మీరు :

- దోషాలను వివిధ రకాలైన దోషాలుగా వర్గీకరించగలుగుతారు;
- దోషాలను సవరించే పద్ధతులను వివరించగలుగుతారు.

## 19.1 పరిచయం

ఒక అకౌంటింగ్ కాలానికి ముగింపు లెక్కలు తయారు చేయడానికి ముందు, ఆ కాలాంతంలో ఉండే అంకణాను తయారుచేస్తారని మనం ఇంతకు ముందు తెలుసుకొన్నాం. అంకణాను తయారు చేయడంలో ముఖ్యోద్దేశం అకౌంటింగ్ పుస్తకాల గణిత ఖచ్చితత్వాన్ని సరిచూడడం. ఒక్కొక్కప్పుడు అంకణా సరిపోదు. అంటే దానిలో కొన్నిదోషాలు ఉన్నాయన్న మాట. వాటిని కనుగొని, సవరించి అంకణా సరిపోయేటట్లు చేయాలి. దోషాలను ఏవిధంగా కనుక్కోవాలో కూడా 11వ పాఠ్య భాగంలో వివరించడమైంది.

అంకణా సరితూగడం వైపునుంచి చూస్తే, దోషాలను రెండు తరగతులుగా వర్గీకరించవచ్చు

(i) అంకణా సరితూగకుండా చేసే దోషాలు.
(ii) అంకణా సమానతతో సంబంధంలేని దోషాలు.

దోషాలను మరొకవైపు నుంచి కింది విధంగా కూడా వర్గీకరించవచ్చు.

(i) సిద్ధాంత దోషాలు.
(ii) రాతపొరపాటు దోషాలు.

భాగం - 11 లో సిద్ధాంత దోషాల గురించి, రాత పొరపాటు దోషాల గురించి ఉదాహరణలతో విశదీకరించడమైంది.

## 19.2 దోషాల సవరణ

అంకణా సరిపోనప్పుడు దోషాల ఉనికిని తెలుసుకోడానికి కొన్ని చర్యలు తీసుకొంటారని ఇదివరలో చెప్పడమైంది. ఈ దోషాలను ఇప్పుడు సవరించాలి. కొన్ని దోషాల వల్ల ఆవర్జా ఖాతాలో రెండు వైపుల్లో ఏదో ఒక వైపు మాత్రమే తప్పు జరుగుతుంది. అంటే డెబిట్ వైపో లేదా క్రెడిట్ వైపో అన్నమాట. వీటిని 'ఒకేవైపు దోషాలు' అనవచ్చు. ఈ ఒకేవైపు దోషాలు తప్పనిసరిగా అంకణా సరిపోకుండా చేస్తాయి.

కొన్ని దోషాల వల్ల రెండు వైపులా తప్పు జరగవచ్చు. అంటే ఆదేమొత్తానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఖాతాల డెబిట్, క్రెడిట్ వైపులలో తప్పు జరుగుతుందన్నమాట. ఇట్లాంటి దోషాలను 'రెండు వైపులాదోషాలు' అనవచ్చు.

ఈ విధంగా 'ఒకే వైపు దోషాలు', 'రెండు వైపుల దోషాలు' అని వర్గీకరణ చేయడం వల్ల వాటిని సవరించడానికి అవలంబించవలసిన పద్ధతి సులభమవుతుంది. ఒకే వైపు దోషాలను సంబంధిత ఖాతాలో ఏ వైపు తప్పు జరిగిందో ఆ వైపున మాత్రమే, సరిదిద్దడంతో, సవరించవచ్చు. వీటిని సవరించడానికి చిట్టా పద్దు అవసరం లేదు. ఆదేమొత్తానికి, రెండు గాని అంతకంటె ఎక్కువ ఖాతాల్లో కాని రెండు వైపుల (అంటే డెబిట్ వైపు, క్రెడిట్ వైపు) సరిదిద్ద వలసి వచ్చినప్పుడు మాత్రమే, ఆ సవరణ చిట్టాపద్దు రాస్తాం. అట్లాంటి సందర్భంలో ఆ చిట్టా పద్దును సవరణ పద్దు అంటాము. సంస్థలో వ్యవహారం ఏమి జరగకపోయినా దోషాలను సవరించడానికి ఇట్లాంటి సవరణ చిట్టా పద్దులు రాస్తాం. 'రెండు వైపుల దోషాల, సవరణకు సవరణ చిట్టా పద్దు అవసరమవుతుంది.

ఒక దోషాన్ని సవరించేముందు అది 'ఒకే వైపు దోషమా', 'రెండు వైపుల దోషమా' అని తెలుసుకోవడం అవసరం. ఎందుకంటే పైన తెలుసుకొన్నట్లుగా, కేవలం 'రెండువైపుల దోషాలకు మాత్రమే సవరణ చిట్టా పద్దు రాస్తాం. దోషాలను సవరించడానికి ప్రయత్నించే ముందు కింది సూచనలు ఉపయోగపడవచ్చు.

i) దోషమున్న అంశాన్ని జాగ్రత్తగా చదవాలి. జరిగిన వ్యవహారాన్ని, ఆ జరిగిన వ్యవహారాన్ని రాసే సరైన విధానాన్ని తెలుసుకోవాలి.

ii) ఆ ఇచ్చినఅంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి తప్పుగా రాసిన ప్రస్తుత స్థితిని జాగ్రత్తగా రాయవలసిన సరైన స్థితిలో పోల్చి చూసి, వాస్తవంగా జరిగిన దోషాన్ని గుర్తించాలి. రెండింటికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవాలి. ఉదా॥ ఆ తేడా ఖాతాపేరును గురించికావచ్చు, ఖాతాలో రాయవలసిన వైపు గురించి కావచ్చు, (అంటే క్రెడిట్ వైపుకు బదులుగా డెబిట్ వైపు లేదా డెబిట్ వైపుకు బదులుగా క్రెడిట్ వైపు) వ్యవహారానికి సంబంధించిన మొత్తాన్ని గురించి కావచ్చు, (అంటే ఎక్కువమొత్తం రాసి ఉండవచ్చు లేదా తక్కువ మొత్తం రాసి ఉండవచ్చు) మొదలైనవి.

iii) సరయిన స్థితికి తప్పు స్థితికి తేడాను గుర్తించిన తరువాత ఆ దోషం ఒకే వైపు దోషమో, రెండు వైపుల దోషమో నిర్ణయించాలి. ఇట్లా ఏ రకమైన దోషమో నిర్ణయించడం వల్ల ఆ దోషాన్ని సవరించడానికి చిట్టా పద్దు అవసరమేమో నిశ్చయించవచ్చు.

iv) దోషాన్ని సవరించడంలో ఉద్దేశమేమిటంటే తప్పు స్థితిలో ఉన్న దోషాన్ని తొలగించి దాని స్థానే సరయిన స్థితిని ఉంచడం. మరి అవలంబించిన సవరణ విధానం వల్ల ఈ లక్ష్యం నెరవేరిందో లేదో చూడాలి.

ఇప్పుడు ఒకే వైపు దోషాలను ఎట్లా సవరించాలో తెలుసుకొందాం.

## 19.2.1 ఒకే వైపు దోషాల సవరణ

1. డిసెంబరు నెల అమ్మకాల పుస్తకం రూ. 10,000 తక్కువ కూడటమైంది.

ఈ దోషం కూడటంలో జరిగిందన్న విషయం తెలిసింది కదా. అట్లాగే అమ్మకాల పుస్తకంలోని నియత కాలిక మొత్తం ఆవర్జాలో అమ్మకాల ఖాతా, క్రెడిట్ వైపు నమోదు చేస్తారని కూడా మనకు తెలుసు. ఈ కూడటంలో దోషం వల్ల అమ్మకాల ఖాతాలో కూడా మార్పు సంభవిస్తుంది. ఖాతాలో ఒక వైపు మాత్రమే దోషముండటం వల్ల దీన్ని 'ఒకే వైపు దోషం' అంటాం. అమ్మకాల ఖాతాకు రూ 10,000లు తక్కువ క్రెడిట్ చేయడం వల్ల ఈ దోషాన్ని అమ్మకాల ఖాతాకు రూ. 10,000 లు క్రెడిట్ చేయడంతో సవరించవచ్చు. ఈ సవరణ అమ్మకాల ఖాతాలో ఈ విధంగా కనిపిస్తుంది.

Dr. అమ్మకాల ఖాతా Cr.

| | | | | రూ. |
|---|---|---|---|---|
| | | | By డిసెంబరు నెలలో అమ్మకాల పుస్తకం తక్కువ కూడటంవల్ల | 10,000 |

ఏ తేదీనైతే దోషాన్ని సవరించాలో ఆ తేదీని, తేదీ కాలంలో రాయాలి. అంతేకాకుండా అమ్మకాల పుస్తకంలో

తప్పుగా కూడిన మొత్తానికి ఎర్రసిరాతో ఒక వృత్తాన్ని చుట్టి సరయిన మొత్తాన్ని దాని ఎగువన రాసి, తేదీ వేస్తూ ఒక చిన్న సంతకం చేయాలి. అమ్మకాల పుస్తకం కూడటంలో మాత్రం దోషముండటంవల్ల, అమ్మకాల పుస్తకం నుంచి, ఋణగ్రస్తులవ్యక్తిగత ఖాతాలకు సరిగానే నమోదు అయిందని మనం భావించవచ్చు. అంతేకాకుండా ఈ దోషం వల్ల డెబిట్, క్రెడిట్ సమానంగా లేకపోవడం వల్ల అంకణా సరిపోదు. ఈ దోషాన్ని రాయడంలో జరిగిన దోషమని అకార్యకరణ దోషమని పరిగణించవచ్చు.

2. కొనుగోలు పుస్తకంలో జనవరి నెల మొత్తం రూ. 1,000 ఎక్కువగా కూడటమైంది.

ఈ దోషం కూడా, కూడటంలో జరిగిన దోషమే కొనుగోలు పుస్తకంలో నియత కాలిక మొత్తాన్ని కొనుగోలు ఖాతాకు డెబిట్ వైపున నమోదు చేయడం జరుగుతుంది. కొనుగోలు పుస్తకం ఎక్కువగా కూడటంవల్ల కొనుగోలు ఖాతాకు రూ. 1,000 ఎక్కువగా డెబిట్ చేయడం జరుగుతుంది. కొనుగోలు ఖాతాకు రూ. 1,000 క్రెడిట్ చేయడం ద్వారా ఈ అధిక డెబిట్‌ను సవరించవచ్చు.

కొనుగోలు ఖాతా

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| | | | రూ. |
| | | By జనవరి నెలలో కొనుగోలు పుస్తకం అధికంగా కూడినందువల్ల | 1,000 |

దోషం - 1, సవరించడం కోసం వివరించిన కొన్ని చర్యలు దీనికి కూడా వర్తిస్తాయి. అంటే

(i) కొనుగోలు పుస్తకం తప్పుడు మొత్తానికి ఎర్రసిరాతో వృత్తంగీయాలి.
(ii) సరయిన మొత్తాన్ని ఆ వృత్తం పైన రాయాలి.
(iii) తేదీ వేస్తూ చిన్న సంతకం చేయాలి.

అట్లాగే, ఋణదాతల వ్యక్తిగత ఖాతాకు సరిగా నమోదు అయిందని అనుకోవచ్చు. ఈ దోషం కూడటం వల్ల జరిగిన తప్పు కాబట్టి డెబిట్‌లు క్రెడిట్‌లు సరిపోక, అంకణా సరిపోదు.

B R A O U

3. అద్దెకై చెల్లించిన రూ. 500, లను అద్దె ఖాతాకు రెండుసార్లు నమోదు చేయడమైంది.

ఇందులో అద్దె ఖాతాకు రూ. 500 లను రెండుసార్లు డెబిట్ చేయడం జరిగింది. అధికంగా జరిగిన రూ. 500ల డెబిట్, అద్దెఖాతాకు కింది విధంగా క్రెడిట్ చేయడం ద్వారా సవరించవచ్చు:

అద్దె ఖాతా

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| | | | రూ. |
| | | By --- (తేదీ)న జరిగిన రెండో నమోదు సవరించడమైంది | 500 |

పై తప్పులో, రెండుసార్లు నమోదు అయిందని మాత్రమే చెప్పడమైంది. అంటే ఈ వ్యవహారాన్ని నగదు పుస్తకంలో రాసేటప్పుడు ఏమీ తప్పు జరగలేదన్నమాట, ఆ రెండో నమోదును మాత్రమే ఇప్పుడు సవరించడమైంది. ఈ దోషం ఒకేవైపు దోషం కాబట్టి అంకణా సరిపోదు.

4. వచ్చిన వడ్డీ రూ. 100 లు అసలు నమోదు కాలేదు.

నమోదు అసలు జరగక పోవడం వల్ల డెబిట్, క్రెడిట్‌లు సరిపోవు నగదు పుస్తకంలో రూ. 100/- ల డెబిట్‌కు, వడ్డీ ఖాతాలో అనుగుణమైన క్రెడిట్ లేకపోవడం ఇది కూడా ఒకేవైపు దోషం. ఈ దోషాన్ని కింది విధంగా ఇప్పుడు నమోదు చేయడంతో సవరించవచ్చు.

Dr. **వడ్డీ ఖాతా** Cr.

| | | | | రూ. |
|---|---|---|---|---|
| | | | By విడిచిపెట్టిన నమోదు ఇప్పుడు సవరించినందుకు | 100 |

5. చెల్లించిన జీతాలు రూ. 5,400లను రూ. 4,500లుగా నమోదు చేయడమైంది.

ఈ దోషం నమోదు చేయడంలో జరిగింది. అంటే వ్యవహారాన్ని నగదు పుస్తకంలో రాయడంలో దోషం ఏమీ లేదన్న మాట. అందువల్ల క్రెడిట్ వైపు సరిగానే రాయడం జరిగింది కాని డెబిట్ వైపు రూ. 900 తక్కువ రాయడం జరిగింది. ఎందువల్లనంటే జీతాల ఖాతాలో రూ. 5,400 డెబిట్ చేయడానికి బదులుగా రూ. 4,500 మాత్రమే డెబిట్ చేయడమైంది. కాబట్టి జీతాల ఖాతాలో తక్కువగా రాసిన డెబిట్‌ను, ఆ తేడా మొత్తానికి ఇప్పుడు డెబిట్ చేయడం ద్వారా ఈ విధంగా సవరించవచ్చు.

Dr. **జీతాల ఖాతా** Cr.

| | రూ. | | | |
|---|---|---|---|---|
| To---- (తేదీన) తక్కువ డెబిట్ చేసిన మొత్తం | 900 | | | |

6. శ్రీ రావు నుంచి అరువుపై కొనుగోళ్ళు రూ. 5,000లు అతని ఖాతాకు డెబిట్ చేయడమైంది.

శ్రీ రావు నుంచి చేసిన కొనుగోళ్ళు అతని వ్యక్తిగత ఖాతాకు క్రెడిట్ చేయాలి. కాని అతని ఖాతాకు పొరపాటున డెబిట్ చేయడం జరిగింది. దీన్ని సవరించడానికి శ్రీ రావు ఖాతాను ఇప్పుడు రెండింతల మొత్తానికి అంటే రూ. 10,000 లకు క్రెడిట్ చేయాలి. ( రూ. 5,000లు ఇదివరలోని తప్పు డెబిట్‌ను రద్దు చేసేటందుకు, మరొక రూ. 5,000లు అసలు జరిగిన కొనుగోళ్ళను రాసేందుకు ) సవరణ ఈ విధంగా చేయాలి.

Dr. **శ్రీ రావు ఖాతా** Cr.

| | | | | రూ. |
|---|---|---|---|---|
| | | | By ---- క్రెడిట్‌కు బదులుగా తేదీన చేసిన డెబిట్ సవరించడమైంది. | 10,000 |

7. శ్రీ వెంకట్ నుంచి వచ్చిన డిస్కౌంట్ రూ. 150/- లను నగదు పుస్తకం డిస్కౌంట్ వరుసలో రాయలేదు. కాని అతని వ్యక్తిగత ఖాతాకు నమోదు చేయడమైంది.

అతని వ్యక్తిగతఖాతాకు నమోదు చేయడం తప్పు ఏమీ లేకపోవడం వల్ల ఒక్క వచ్చిన డిస్కౌంట్‌లో మాత్రమే పొరపాటు జరిగింది. నగదు పుస్తకంలో డిస్కౌంట్ వరుసలో వచ్చిన డిస్కౌంటును రాయకపోవడం వల్ల వచ్చిన డిస్కౌంట్ ఖాతా రూ. 150/-లకు క్రెడిట్ పొందదు. అంటే ఆఖాతాను తక్కువగా క్రెడిట్ చేయడంవల్ల, ఈ విధంగా సవరించవచ్చు.

Dr. **వచ్చిన డిస్కౌంట్ ఖాతా** Cr.

| | | | | రూ. |
|---|---|---|---|---|
| | | | By నగదు పుస్తకంలో ...... తేదీన విడిచిన నమోదు సవరించడానికి | 150 |

BRAOU

8. నగదు పుస్తకం డిస్కౌంట్ వరుస డెబిట్ వైపు మొత్తం రూ. 549-00ను తరవాత పుటకు రు. 459-00గా తీసుకు వెళ్ళడమైంది.

ఈ దోషం నగదు పుస్తకంలో డెబిట్ వైపు డిస్కౌంట్ వరుస మొత్తాన్ని ముందుకు తీసుకొని పోవడంలో జరిగింది. ముందుకు తీసుకుపోయిన మొత్తం రూ 90 తక్కువగా ఉంది. దీన్ని కింద చూపిన విధంగా ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాకు డెబిట్ చేయడం ద్వారా సవరించవచ్చు

**ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా**

| Dr. | | Cr. |
|---|---|---|
| | రూ. | |
| To నగదు పుస్తకంలో ...... తేదీన ముందుకు తీసుకు పోయిన మొత్తం లోని తప్పును సవరించడానికి | 90 | |

9. రాఘవ నుంచి వచ్చిన రూ. 1,000/- ను రఘువీర్ ఖాతాకు డెబిట్ చేయడమైంది. ( నగదు పుస్తకంలో సరిగానే రాయడమైంది.)

నగదు పుస్తకం నుంచి రూ. 1000 /- మొత్తాన్ని రాఘవ ఖాతాకు క్రెడిట్ చేసి ఉండవలసి ఉంది. అట్లా కాకుండా రఘువీర్ ఖాతాకు డెబిట్ చేయడమైంది. ఈ విధంగా ఇందులో రెండు తప్పులు దొర్లాయి.

(i) సంబంధంలేని రఘువీర్ ఖాతాను ఇందులోకి తీసుకురావడమైంది. అందు వల్ల ఇదివరలో డెబిట్ చేసినా, క్రెడిట్ చేసినా, దాన్ని రద్దుపర్చవలసి ఉంటుంది.

(ii) అసలు సంబంధం ఉన్న రాఘవ ఖాతాకు క్రెడిట్ చేయలేదు కాబట్టి దాన్ని ఇప్పుడు క్రెడిట్ చేయాలి

ఈ రెండు తప్పులను, ఈ విధంగా సవరించవచ్చు.

(i) రఘువీర్ ఖాతాకు చేసిన డెబిట్ ను అతని వ్యక్తిగత ఖాతాకు క్రెడిట్ చేయటం ద్వారా రద్దు చేయవచ్చును.

**రఘువీర్ ఖాతా**

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| | | | రూ. |
| | | By --- ( తేదీన) పొరపాటున చేసిన డెబిట్ సవరించడమైంది. | 1,000 |

(ii) రాఘవ ఖాతాకు క్రెడిట్ చేయనందువల్ల కింద చూపిన విధంగా ఇప్పుడు క్రెడిట్ చేయడం జరుగుతుంది.

**రాఘవ ఖాతా**

| Dr. | | | Cr. |
|---|---|---|---|
| | | | రూ. |
| | | By --------- (తేదీ)న విడిచిన సమోదును సవరించడానికి | 1,000 |

ఒకే వైపు దోషాలకు ఉదాహరణలను కొన్నింటిని, పైన చూశాం. పైన చెప్పిన విధంగా, ఈ దోషాలు డెబిట్ - క్రెడిట్ సమానతకు అడ్డు తగులుతాయి. అందువల్ల అంకణా సరిపడదు. ఈ దోషం ఒకే వైపు జరగడం వల్ల వీటిని సవరించడానికి చిట్టాపద్దు అవసరం లేదు. ఆ సంబంధిత ఖాతాలో రాయడం ద్వారా సవరణను సాధించవచ్చు. ఇప్పుడు రెండు వైపులా దోషాలను తీసుకొందాం.

B R A O U

## 19.2.2 రెండు వైపులా దోషం సవరణ

సవరించడానికి రెండుకాని అంతకంటె ఎక్కువ ఖాతాలలో కాని డెబిట్ వైపు, క్రెడిట్ వైపు రెండు వైపులా సరిదిద్ద వలసి వస్తే వాటిని రెండు వైపులా దోషాలు అంటారు. ఒక వ్యవహారాన్ని పూర్తిగా విడిచిపెట్టడం, ఒక వ్యవహారాన్ని రెండు సార్లు రాయడం, వ్యవహారపు మొత్తాన్ని తప్పు ఖాతాకు (అనుబంధిత ఖాతాకు) నమోదు చేయడం, రెండు వైపులా దోషాలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. ఈ రెండు వైపులా దోషాలను సవరించడానికి చిట్టాపద్దులు అవసరమవుతాయి. ఇప్పుడు కొన్ని రెండు వైపులా దోషాలను తీసుకొని విశ్లేషణ చేద్దాం.

1. గోద్రెజ్ కంపెనీ నుంచి రూ. 4,500లకు కొన్న టైపు రైటరును కొనుగోలు పుస్తకంలో రాయడం జరిగింది.

ఈ కొనుగోలు ఒక ఆస్తి కొనుగోలు కాబట్టి ఆ ఆస్తి ఖాతాను డెబిట్ చేయాలి. కొనుగోలు పుస్తకంలో సరుకుల కొనుగోళ్ళు మాత్రమే రాయాలి కాని, ఆస్తుల కొనుగోళ్ళు కాదు. దీనికి సరయిన చిట్టా పద్దు ఈ విధంగా చేయవలసి ఉంది.

| | | | | |
|---|---|---|---|---|
| | టైపు రైటరు ఖాతా Dr.<br>To గోద్రెజ్ కంపెనీ ఖాతా | | 4,500 | 4,500 |

కొనుగోలు పుస్తకంలో రాయడం వల్ల కింద చూపిన విధంగా చిట్టాపద్దు జరుగుతుంది.

| | | | | |
|---|---|---|---|---|
| | కొనుగోళ్ళు ఖాతా Dr.<br>To గోద్రెజ్ కంపెనీ ఖాతా | | 4,500 | 4,500 |

ఇట్లా తప్పుగా రాయడం వల్ల జరిగినదేమంటే, డెబిట్ చేయవలసిన టైపు రైటరు ఖాతాలో పద్దు రాయలేదు. కాని ఒక సంబంధంలేని ఖాతా - కొనుగోళ్ళు ఖాతాకు డెబిట్ చేయడమైంది. గోద్రెజ్ కంపెనీని క్రెడిట్ చేయవలసినంతవరకూ దోషం ఏమీ లేదు. దాన్ని సవరించడానికి కొనుగోలు ఖాతాకు తప్పుగా చేసిన డెబిట్‌ను, ఇప్పుడు క్రెడిట్ చేయడంద్వారా, తొలగించాలి.
టైపురైటరు ఖాతాను ఇప్పుడు డెబిట్ చేయాలి, దీన్ని సవరించడానికి రెండు ఖాతాలు, రెండువైపులు, అదే మొత్తం సరిదిద్ద వలసి ఉన్నందువల్ల ఈ దోషాన్ని సవరించడానికి కింద చూపిన విధంగా ఒక చిట్టా పద్దు రాయవచ్చు.

| | | | | |
|---|---|---|---|---|
| | టైపు రైటరు ఖాతా Dr.<br>To కొనుగోలు ఖాతా<br>(టైపు రైటరు కొన్నందుకు పొరబాటున కొనుగోలు ఖాతాకు చేసిన డెబిట్‌ను సవరించడానికి) | | 4,500 | 4,500 |

BRAOU

ఈ దోషం పుస్తకాలలో ఉన్నప్పుడు, డెబిట్ - క్రెడిట్ సమానత దెబ్బతినలేదని గుర్తించాలి. అందువల్ల అట్లాంటి దోషాలున్నప్పటికీ అంకణా సరిపోతుంది. ప్రతీ డెబిట్‌కు అనుగుణంగా క్రెడిట్ ఉన్నప్పుడు అంకణా సరిపోతూనే ఉంటుంది. డెబిట్, క్రెడిట్‌లు సరయిన ఖాతాలకు జరిగాయా లేదా అన్న విషయంతో అంకణాకు సంబంధం లేదు. ఉదాహరణకు శాస్త్రి నుంచి కొన్న సరుకులకు అమ్మకాల పుస్తకంలో రాసినా అంకణా సరిపోతూనే ఉంటుంది.

2. రీగన్‌కు అరువుపై చేసిన అమ్మకాలు రు. 2,000 లను అమ్మకాల పుస్తకంలో రాయలేదు.

ఈ వ్యవహారాన్ని పుస్తకాలలో అసలు రాయలేదు కాబట్టి దీనికి సంబంధించిన డెబిట్, క్రెడిట్‌లు రెండూ కూడా ఉండవు. ఇది పూర్తిగా విడిచి పెట్టబడడానికి ఒక ఉదాహరణ. ఈ దోషాన్ని కింద చూపిన విధంగా, వ్యవహారాన్ని ఇప్పుడు రాయడం ద్వారా సవరించవచ్చు.

| | | | | |
|---|---|---|---|---|
| | రీగన్ ఖాతా Dr.<br>To అమ్మకాల ఖాతా<br>(ఇదివరలో విడచిపెట్టిన అరువు అమ్మకాలను నమోదుచేయడానికి ) | | 2,000 | 2,000 |

3. అహ్మదు నుంచి చేసిన అరువు కొనుగోళ్ళు రూ. 1,500 లను రూ. 5,100 గా రాయడమైంది.

ఈ వ్యవహారంలో కేవలం వ్యవహారపు మొత్తం మాత్రమే తప్పు అంటే రూ. 1,500 లకు రూ. 5,100గా రాయడమైంది. కొనుగోలు ఖాతా డెబిట్ పొందడంలోనూ, అహ్మదుఖాతా క్రెడిట్ పొందడంలోనూ దోషంలేదు. నమోదు చేసిన మొత్తం సరయిన మొత్తం కంటె ఎక్కువ కావడంవల్ల, ఆ తేడాకు (మొత్తంలో) ఒక తలక్రిందుల (reverse) చిట్టా పద్దు రాయడం ద్వారా ఈ దోషాన్ని సవరించవచ్చు.

| | | | | |
|---|---|---|---|---|
| | అహమదు ఖాతా Dr.<br>To కొనుగోళ్ళు ఖాతా<br>(అరువు కొనుగోళ్ళు రూ. 1,500 లను, రూ. 5,100 గా రాయడాన్ని సవరించడానికి ) | | 3,600 | 3,600 |

4. రెడ్డి నుంచి చేసిన అరువు కొనుగోళ్ళు రూ. 4,000 లను అమ్మకాల పుస్తకంలో రాయడమైంది.

ఈ వ్యవహారం అరువు కొనుగోళ్ళు అవడం వల్ల, దీన్ని కొనుగోలు పుస్తకంలో రాసిఉండవలసింది. అంటే కింది చిట్టా పద్దు జరిగి ఉండేదన్నమాట.

| | | | | |
|---|---|---|---|---|
| | కొనుగోళ్ళు ఖాతా Dr.<br>To రెడ్డి ఖాతా | | 4,000 | 4,000 |

ఈ వ్యవహారాన్ని అమ్మకాల పుస్తకంలో రాయటం వల్ల జరిగిన చిట్టాపద్దు ఏమంటే :

| | | | | |
|---|---|---|---|---|
| | రెడ్డి ఖాతా Dr.<br>To అమ్మకాల ఖాతా | | 4,000 | 4,000 |

BRAOU

ఈ తప్పు పద్దు ఫలితం ఏమంటే, కొనుగోలు వ్యవహారాన్ని అసలు రాయనేలేదు. కాగా అసలు జరగని అమ్మకం ఒకటి నమోదు అయింది. అందువల్ల ఆతప్పు అమ్మకపు పద్దును ఒక తలక్రిందుల పద్దు ద్వారా రద్దు చేయవచ్చు.

| | | | | |
|---|---|---|---|---|
| | అమ్మకాల ఖాతా Dr.<br>To రెడ్డి ఖాతా<br>(తప్పుగా చేసిన అమ్మకాల పద్దును రద్దుచేయడానికి) | | 4,000 | 4,000 |

పై తలక్రిందుల పద్దు కేవలం తప్పుగా జరిగిన అమ్మకాలపద్దును రద్దు చేస్తుంది. కాని అసలు జరిగిన కొనుగోలు వ్యవహారాన్ని పుస్తకాలలోకి తీసుకురాదు. అందువల్ల అరువు కొనుగోళ్ళు చేసినప్పుడు రాసేపద్దును కూడా ఈ విధంగా రాయవలసి ఉంటుంది :

| | | | | |
|---|---|---|---|---|
| కొనుగోలు ఖాతా Dr.<br>To రెడ్డి ఖాతా<br>(విడచి వేసిన కొనుగోలు వ్యవహారం రాయడానికి) | | | 4,000 | 4,000 |

పై రెండు చిట్టా పద్దులలో క్రెడిట్ చేయవలసిన ఖాతా ఒకటేనని గమనించండి. అందువల్ల, రెండు విడి చిట్టా పద్దులకు బదులుగా కింది ఒకే ఒక (సంయుక్త) చిట్టా పద్దును కూడా రాయవచ్చు.

| | | | | |
|---|---|---|---|---|
| కొనుగోలు ఖాతా Dr.<br>అమ్మకాల ఖాతా Dr.<br>To రెడ్డి ఖాతా<br>(అరువు అమ్మకంగా రాసిన అరువు కొనుగోలును సవరించడానికి) | | | 4,000<br>4,000 | 8,000 |

5. రామమ్ నుంచి వచ్చిన రూ. 100 ను పొరబాటున రామన్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

పై మొత్తం రామమ్ ఖాతాకు క్రెడిట్ చేసి ఉండవలసింది కాని పొరబాటున రామన్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది. ఈ దోషాన్ని, రామన్ ఖాతాకు ఇచ్చిన తప్పు క్రెడిట్‌ను రద్దు చేయడానికి అతని ఖాతాను డెబిట్ చేస్తూనూ, రామమ్ ఖాతాకు ఇప్పుడు క్రెడిట్ చేస్తూనూ సవరించవచ్చు. సవరణ చిట్టా పద్దు ఇల్లా ఉంటుంది.

| | | | | |
|---|---|---|---|---|
| | రామన్ ఖాతా Dr.<br>To రామమ్ ఖాతా<br>(పొరబాటున రామమ్ ఖాతాకు బదులుగా రామన్ ఖాతాకు ఇచ్చిన క్రెడిట్‌ను సవరించడానికి) | | 100 | 100 |

BRAOU

6. భవనాల మరమ్మతులు రూ. 150 ను భవనాల ఖాతాకు డెబిట్ చేయడమైంది.

మరమ్మతులకై ఖర్చు చేసింది, రాబడి వ్యయం కాబట్టి, ఈ మొత్తాన్ని మరమ్మతుల ఖాతాకు డెబిట్ చేయాలి. భవనాల ఖాతాకు డెబిట్ చేయడంవల్ల రాబడి వ్యయం మూలధనీకరణ జరుగుతుంది. ఇది సిద్ధాంతదోషానికి ఒక ఉదాహరణ. భవనాల ఖాతాకు పొరబాటున చేసిన డెబిట్‌ను రద్దుచేసి, మరమ్మతుల ఖాతాను డెబిట్ చేయాలి. ఈ సవరణపద్దు ఇల్లా ఉంటుంది :

| | | | | |
|---|---|---|---|---|
| | మరమ్మతుల ఖాతా Dr.<br>To భవనాల ఖాతా<br>(మరమ్మతులను భవనాల ఖాతాకు డెబిట్ చేయడాన్ని సవరించడానికి) | | 150 | 150 |

7. సంజయ్ నుంచి రావలసిన రూ. 200/- ను ఇదివరలో రాని బాకీగా రద్దుచేయడమైంది. ఈ మొత్తం తరవాత వసూలు కాగా అతని వ్యక్తిగత ఖాతాకు నమోదు చేయడమైంది.

వ్యక్తిగత ఖాతాను ఇదివరకే మూసి వేయడమైంది. కాబట్టి, అల్లాంటి రానిబాకీ తరవాత వసూలైతే, వసూలైన మొత్తాన్ని "వసూలైన రానిబాకీల ఖాతా" కు క్రెడిట్ చేయాలి. సంజయ్ ఖాతాకు ఇచ్చిన తప్పు క్రెడిట్‌ను, అతని ఖాతాకు డెబిట్ చేస్తూ రద్దు చేస్తూ, దానికి అనుగుణమైన క్రెడిట్‌ను ఇప్పుడు 'వసూలైన రాని బాకీల ఖాతా'కు ఇవ్వాలి.

| | | | | |
|---|---|---|---|---|
| | సంజయ్ ఖాతా Dr.<br>To వసూలైన రానిబాకీల ఖాతా<br>(తిరిగి వసూలైన రానిబాకీకి చేసిన తప్పు క్రెడిట్ సవరించడానికి) | | 150 | 150 |

ఈ విధంగా, రెండుకాని అంతకంటె ఎక్కువఖాతాలలో కాని డెబిట్, క్రెడిట్ రెండు వైపులా, అదే మొత్తానికి పొరబాటు జరిగితే, వాటి సవరణకు చిట్టా పద్దు అవసరమవుతుంది.

కింద ఇచ్చిన ఉదాహరణలో, ఒకేవైపు దోషాలు, రెండువైపులాదోషాలు రెండూకలసి ఉన్నాయి. విద్యార్థులు ముందుదోషాన్ని అర్థంచేసుకుని తరవాత పైన ఉదాహరించిన చర్యలను అనుసరించినప్పుడు ఉదాహరణ లోని సవరణలను సులభంగా గ్రహించగలరు.

ఉదాహరణ – 1

మదన్ అండ్ కో., లోని కింది దోషాలను ఎట్లా సవరిస్తారు ?

a. అమ్మకం వాపసుల పుస్తకాన్ని రూ. 300 లకు తక్కువగా కూడటమైంది.

b. వసూలు హుండీల పుస్తకం మొత్తం రూ. 3,900 లు వసూలు హుండీల ఖాతా క్రెడిట్ వైపున నమోదు చేయడమైంది.

c. కొనుగోలు పుస్తకం నుంచి ఆవర్జాలోకి నమోదు చేసేటప్పుడు రామన్ లాల్ వ్యక్తిగత ఖాతాకు రూ. 219/-లకు బదులుగా రూ. 291 లుగా క్రెడిట్ చేయడమైంది.

d. యజమాని కోసం కొన్న టి.వి సెట్ కు చెల్లించిన మొత్తం రూ. 5,000/- లను సాధారణ ఖర్చుల ఖాతాకు డెబిట్ చేయడమైంది.

e. కేవల్ ఖన్నా చెల్లించిన మొత్తం రూ. 500లను కన్వార్ ఖన్నా ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

f. మెసర్స్ మహేందర్ అండ్ భూషన్ కు అమ్మిన సరుకులు రూ. 700లను కొనుగోలు పుస్తకంలో రాసి, అక్కడ నుంచి ఆవర్జాకు నమోదు చేయడమైంది.

జవాబు

a. ఆవర్జాలో, అమ్మకపు వాపసుల ఖాతాలో, డెబిట్ వైపున రూ. 300లు ఈ విధంగా రాయడంవల్ల ఈ దోషాన్ని సవరించవచ్చు.

"To --(నెల)లో అమ్మకపు వాపసుల పుస్తకం
తక్కువగా కూడటాన్ని సవరించడానికి రూ. 300

b. వసూలు హుండీల ఖాతాలో డెబిట్ వైపున రూ. 7,800 లను కింది విధంగా రాయడంవల్ల ఈ దోషాన్ని సవరించవచ్చు.

"To --వసూలు హుండీల పుస్తకపు మొత్తాన్ని -- (తేదీ)న పొరబాటున
వ.హు.ఖాతా క్రెడిట్ వైపున రాయడాన్ని, సవరించడానికి రూ. 7,800"

c. రామన్ లాల్ యొక్క వ్యక్తిగత ఖాతా రూ. 72 అధికంగా క్రెడిట్ చేయడమైంది. ఈ దోషాన్ని సవరించడానికి అతని ఖాతాను కింది విధంగా రూ. 72/- డెబిట్ చేయాలి.

BRAOU

"To --తేడా క్రెడిట్ చేసిన మొత్తంలోని తేడాను సవరించడానికి రూ. 72"

d. దీని సవరణకు కింది చిట్టా పద్దు అవసరమవుతుంది.

| | | | | |
|---|---|---|---|---|
| | సొంతవాడకం ఖాతా Dr.<br>To సాధారణ ఖర్చుల ఖాతా<br>(సాధారణ ఖర్చుల ఖాతాకు తప్పుగా డెబిట్ చేసిన దాన్ని సవరించడానికి) | | 5,000 | 5,000 |

e. కింది చిట్టా పద్దు రాయవలసి ఉంటుంది.

| | | | | |
|---|---|---|---|---|
| | ఖన్యర్ ఖన్నా ఖాతా Dr.<br>To కేవల్ ఖన్నా ఖాతా<br>(కేవల్ ఖన్నా ఖాతాకు బదులు, ఖన్యర్ ఖన్నా ఖాతాకు చేసిన క్రెడిట్‌ను సవరించడానికి) | | 500 | 500 |

f. కింది చిట్టా పద్దులు రాయాలి :

| | | | | |
|---|---|---|---|---|
| | మెసర్స్ మహేందర్ అండ్ థామస్ ఖాతా Dr.<br>To కొనుగోళ్ళ ఖాతా<br>To అమ్మకాల ఖాతా<br>(మెసర్స్ మహేందర్ అండ్ థామస్‌కు చేసిన అమ్మకం కొనుగోలు పుస్తకంలో రాయడాన్ని సవరించడానికి) | | 1,400 | <br>700<br>700 |

ఉదాహరణ – 2.

కింది దోషాల నెట్లు సవరిస్తారో తెలపండి ?

a. పాత యంత్రాలను అమ్మగా వచ్చిన రూ. 2,600/- లను అమ్మకాల ఖాతాకు నమోదు చేయడమైంది.

b. ఒక గదిలో నేలను మరమ్మతు చేయడానికయిన ఖర్చులు రూ. 490/- లను భవనాల ఖాతాకు ఖర్చు రాయడమైంది.

c. గిల్ బ్రదర్స్ నుంచి కొనుగోలు చేసిన సరుకులు రూ. 255/- లను పొరబాటున ఫర్నిచర్ ఖాతాకు డెబిట్ చేయడమైంది.

d. రూ. 821/- ల అమ్మకాలను ఖాతాదారుని ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

e. అద్దెకై చేసిన చెల్లింపు రూ. 200/- అద్దె ఖాతాకు రెండు సార్లు నమోదు చేయడమైంది.

f. ఒక రూ. 175/- ల అంశాన్ని వ్యక్తిగత ఖాతాకు రూ. 157/- గా డెబిట్ చేయడమైంది.

BRAOU

జవాబు

a కింది చిట్టా పద్దు రాయాలి :

| | | | | |
|---|---|---|---|---|
| | అమ్మకాల ఖాతా Dr.<br>To యంత్రాల ఖాతా<br>(అమ్మకాల ఖాతాకు చేసిన తప్పు క్రెడిట్‌ను సవరించడానికి) | | 2,600 | 2,600 |

b. కింది చిట్టా పద్దు అవసరం :

| | | | | |
|---|---|---|---|---|
| | మరమ్మతుల ఖాతా ఖాతా Dr.<br>To భవనాల ఖాతా<br>(మరమ్మతుల ఖాతాకు బదులుగా భవనాల ఖాతాకు ఖర్చు రాయడంవల్ల జరిగిన దోషాన్ని సవరించడానికి) | | 490 | 490 |

c. కింది చిట్టా పద్దు అవసరం:

| | | | | |
|---|---|---|---|---|
| | కొనుగోలు ఖాతా Dr.<br>To ఫర్నీచరు ఖాతా<br>(కొనుగోలు చేసిన సరుకులకు ఫర్నీచరు ఖాతాకు చేసిన డెబిట్‌ను సవరించడానికి) | | 255 | 255 |

d. ఖాతాదారుని వ్యక్తిగత ఖాతాను రూ. 1642 (రూ. 821 కు రెట్టింపు) డెబిట్ చేయడం ద్వారా ఈ దోషాన్ని సవరించవచ్చు. దాన్ని ఈ విధంగా రాయాలి :

To . . . . . .తేదీన పొరబాటున క్రెడిట్ వైపున
రాయడానికి సవరించడానికి . . . . . . రూ. 1642

ఒక రూ. 821ల మొత్తం తప్పు క్రెడిట్‌ను రద్దుచేయడానికి మరొక రూ. 821 మొత్తం అమ్మకాన్ని నమోదు చేయడం అవసరం.

BRAOU

e. అద్దె ఖాతాలో క్రెడిట్ వైపున రూ. 200 లను కింది విధంగా రాయడం ద్వారా, ఈ దోషాన్ని సవరించవచ్చు.

"By -- తేదీన డెబిట్ వైపున రెండు సార్లు నమోదు
చేయడాన్ని సవరించడానికి రూ.200"

f. వ్యక్తి గత ఖాతాను రూ. 18/- తక్కువ (రూ. 175 - రూ. 157) డెబిట్ చేయడం జరిగింది.

ఈ దోషాన్ని సవరించడానికి వ్యక్తిగత ఖాతాను ఆ మొత్తాలలోని తేడాతో డెబిట్ వైపున ఈ విధంగా రాసి సవరించాలి :

"To -- తేదీన నమోదు చేసిన మొత్తంలోని తేడా రూ. 18/- "

**అవగాహన ప్రశ్నలు - 1**

(i) కింది దోషాలను సవరించండి.

a. రూ. 450/- అమ్మకాలను ఖాతాదారుని ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

b. భవనాల మరమ్మతులు రూ. 500/- భవనాలఖాతాకు డెబిట్ చేయడమైంది.

(ii) యంత్రాలపైన భారి మరమ్మతుల ఖర్చులను, మరమ్మతుల ఖాతాకు డెబిట్ చేయడమైంది. ఇది కింద ఇచ్చిన ఏరకమైన దోషానికి సంబంధించింది.

a. అకార్యాకరణదోషం b. సిద్ధాంతదోషం c. ఏదోషం లేదు.

(iii) శ్యాంసుందర్ ఖాతా రూ. 76 కు బదులుగా రూ. 276 లను డెబిట్ చేయడమైంది. ఈ దోషం

a. అంకణా సరితూగడాన్ని ప్రభావితం చేస్తుంది.
b. అంకణా సరితూగడాన్ని ప్రభావితం చేయదు.

------------------------------------------------------------
------------------------------------------------------------
------------------------------------------------------------
------------------------------------------------------------
------------------------------------------------------------

## 19.3 సారాంశం

ఈ భాగంలో ఒకే వైపు దోషాలు, రెండువైపులా దోషాల గురించి వివరించడమైంది. ఆవర్జాఖాతా లోని రెండువైపులలో ఏదో ఒక వైపునే - అంటే డెబిట్ వైపుగాని లేదా క్రెడిట్ వైపుగాని తప్పుజరిగితే వాటిని ఒకేవైపు దోషాలు అంటారు. ఇట్లాంటి ఒకే వైపు దోషాల సవరణను ఏ ఆవర్జాఖాతాలో దోషాన్ని సవరించాలో, ఆ ఖాతాలో తగిన వైపున ఆ సవరణను చేస్తారు.

ఒకే మొత్తానికి రెండూ లేదా అంతకంటే ఎక్కువ ఖాతాల డెబిట్, క్రెడిట్ వైపులలో తప్పు జరిగితే అట్లాంటి తప్పులను రెండువైపులా దోషాలు అంటారు. ఇట్లాంటి రెండువైపులా దోషాలను సవరణ చిట్టాపద్దు ద్వారా సరిచేస్తారు.

## 19.4 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. (i) a) ఇది ఒకే వైపు దోషం. ఈ దోషాన్ని సవరించడానికి ఖాతాదారుని వ్యక్తిగత ఖాతాను రూ. 900 (రూ. 450 లకు రెట్టింపు) తో డెబిట్ చేయడాలి.

b) ఇది రెండు వైపులదోషం-- దీన్ని ఈ చిట్టాపద్దు ద్వారా సవరించవచ్చు.



B R A O U

| | | | | | |
|---|---|---|---|---|---|
| | మరమ్మతుల ఖాతా<br>To భవనాల ఖాతా | Dr. | | 500 | 500 |

(ii) b) సిద్ధాంత దోషం.

(iii) a) అంకణా సరితూగడాన్ని ప్రభావితం చేస్తుంది.

## 19.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

1. సవరణ పద్దు అంటే ఏమిటి ?
2. అకార్యాకరణ దోషానికి, సిద్ధాంత దోషానికి మధ్యగల భేదాన్ని తెలపండి.
3. కింది వాటిని వివరించండి

   a) అకృత (వదిలిపెట్టే) దోషం
   b) అకార్యాకరణ దోషాలు

4. కింది వాటిని వివరించండి.
   a) ఒకే వైపు దోషాలు b) రెండు వైపులాదోషాలు

5. ఒకే వైపు దోషానికి, రెండువైపులాదోషానికి గల వ్యత్యాసాన్ని తెలియజేయండి.
6. అంకణా అన్ని రకాల తప్పులను వెల్లడి చేస్తుందా ?

(B) వ్యాసరూప ప్రశ్నలు.

7. అంకణా ఏయే తప్పులను చూపిస్తుంది ? ఏ తప్పులను చూపించదు?
8. విడిచిపెట్టుడం వల్ల (అకృత) దోషాలు, అకార్యాకరణ దోషాలు అంటే ఏమిటి ? అవి ఏవిధంగా జరుగుతాయి.
9. ఒకే వైపు దోషాలకు, రెండు వైపులా దోషాలకు ఒక్కొక్క దానికి మూడు ఉదాహరణలివ్వండి. వాటిని ఎట్లా సవరిస్తారు ?

**అభ్యాసాలు**

1. కింది దోషాలను సవరించండి.

   a. జాన్ పేరకు అమ్మకాల పుస్తకం రూ. 300 లు తక్కువగా కూడడమైంది.
   b. నవంబరు నెలకు కొనుగోలు పుస్తకం రూ. 400 అధికంగా కూడడమైంది.
   c. వడ్డీ కోసం రూ. 250 చెల్లింపు, వడ్డీఖాతాకు రెండుసార్లు నమోదు చేయడమైంది.
   d. మోహన్ దాసుకు చెల్లించిన రూ. 1,080, అతని ఖాతాకు నమోదు కాలేదు.
   e. దేవి దాస్ నుంచి వచ్చిన రూ. 245 అతని ఖాతాకు డెబిట్ చేయడమైంది.
   f. నగదు పుస్తకంలో, ఇచ్చిన డిస్కౌంట్ వరుస మొత్తం రూ. 68, మరుసటి పుటలోకి రూ. 86 గా తీసుకొనిపోయారు.

BRAOU

2. కింది దోషాలను సవరించండి.

a. మురళికి చేసిన అరువు అమ్మకం రూ. 1,200 లను అమ్మకం పుస్తకంలో రాయలేదు.
b. కపిల్ నుండి అరువుపై కొన్న సరుకులు రూ. 12,000 లను పొరబాటున అమ్మకం పుస్తకంలో రాయడమైంది.
c. సొంతవాడకం కోసం తీసుకొన్న రూ. 300, లను సాధారణ ఖర్చుల ఖాతాకు డెబిట్ చేయడమైంది.
d. రూ. 1,400 లకు కొనుగోలు చేసిన చెక్క అల్మారాను కొనుగోలు పుస్తకం ద్వారా రాయడమైంది.
e. పాత టైప్‌రైటర్ అమ్మకం రూ. 1,200 లను అమ్మకాల పుస్తకం ద్వారా రాయడమైంది.
f. మోహనకృష్ణ నుంచి వచ్చిన రూ. 354 లను క్రిష్ణమోహన్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

3. కింది దోషాలను సవరించండి.

a. ఒకగది కట్టడానికి చెల్లించిన వేతనాలు రూ. 980/- లను వేతనాల ఖాతాకు డెబిట్ చేయడమైంది.
b. గృహయజమానికి చెల్లించిన అద్దె రూ. 1,200/- లను అతని వ్యక్తిగత ఖాతాకు డెబిట్ చేయడమైంది.
c. ప్రొప్రయిటరు సొంత ఉపయోగం కోసం కొన్న సరుకులు రూ. 400 లను కొనుగోలు ఖాతాకు డెబిట్ చేయడమైంది.
d. ఇచ్చిన డిస్కౌంట్ రూ. 200/- లను వచ్చిన డిస్కౌంట్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
e. కొనుగోలు పుస్తకంలో ఒక పుట మొత్తం రూ. 896 కు బదులుగా తదుపరి పుటలోకి రూ. 986 గాతీసుకొని వెళ్ళబడింది.
f. అమ్మకాల పుస్తకంలో ఒక పేజీలోని మొత్తం రూ. 865/- బదులుగా రూ. 685గా తదుపరి పుటలోకి తీసుకొనివెళ్ళడమైంది.

4. కింది దోషాలను సవరించండి.

a. మనోహర్‌కు అమ్మినసరుకులురూ. 770/- లను అతని ఖాతాకు రూ. 707గా నమోదు చేయడమైంది.
b. కొనుగోలు వాపసుల పుస్తకంలో ఒక పుట మొత్తం రూ. 331 లను రూ. 313/-గా ముందుకు తీసుకు వెళ్ళడమైంది.
c. అమ్మకాల వాపసులు రూ. 500/- లను పొరబాటున అమ్మకాల పుస్తకంలో రాసి అక్కడనుంచి ఖాతాదారు వ్యక్తి గత ఖాతాకు పొరబాటున క్రెడిట్ చేయడమైంది.
d. ఒక ఖాతాదారుని నుంచి డిస్కౌంట్ రూ. 185/- ఇచ్చిన తరవాత, పూర్తి పరిష్కారంగావచ్చిన మొత్తంరూ.2,100 లను నగదు పుస్తకంలో రాసేటప్పుడు వచ్చిన మొత్తాన్ని ఇచ్చిన డిస్కౌంట్‌ను వరుసలోనూ, ఇచ్చిన డిస్కౌంట్ నగదు వరుస లోనూ రాయడమైంది.
e. నగదు అమ్మకాలు రూ. 515 లను అమ్మకాల ఖాతాకు రూ. 551/- గా నమోదు చేయడమైంది..
f. చెల్లించిన కమీషను రూ. 345/- లను ఖాతాకు రెండుసార్లు నమోదు చేయడమైంది.

5. కింది దోషాలను సవరించండి.

a. ఇదివరలో రాని బాకీగా రద్దుచేసిన బాకీ రూ. 448/- వసూలు కాగా ఖాతాదారునివ్యక్తిగతఖాతాకుక్రెడిట్ చయడమైంది.
b. ముకేష్ వాపసు చేసిన సరుకులు రూ. 123 లను కొనుగోలు వాపసుల పుస్తకంలో రాయడమైంది.
c. ప్రొప్రయిటరు సొంతవాడకంకోసం తీసుకొన్న రూ. 200 లను సాధారణ ఖర్చుల ఖాతాకు డెబిట్ చేయడమైంది.
d. కిషోర్‌కు ఇచ్చిన డిస్కౌంట్ రు. 12, నగదు పుస్తకంలో డిస్కౌంట్ వరుసలో రాయలేదు కాని, అతని వ్యక్తిగత ఖాతాకు నమోదు చేయడమైంది.
e. రావుకు నగదు అమ్మకం రూ.880లను, నగదు పుస్తకంలోనూ, అమ్మకం పుస్తకంలోనూ రాసి, రెండు పుస్తకాలనుంచి నమోదు చేయడమైంది.
f. నగదు పుస్తకం చెల్లింపులవైపు బ్యాంకు వరుస రూ. 80 లు ఎక్కువగా కూడడమైంది.

6. కింది దోషాలను సవరించండి.

a. రమేష్ నుంచి అరువుపై కొన్న సరుకులు రూ. 800 లను పొరబాటున అమ్మకాల పుస్తకంద్వారా రాయడమైంది.

b. రాకేష్‌కు అరువుపై అమ్మిన సరుకులు రూ. 450 అను కొనుగోలు వాపసుల పుస్తకంలో రాయడమైంది.

c. ప్రొప్రయిటరు వివాహానికి చెల్లించిన అద్దె రూ. 500/- అను అద్దె ఖాతాకు డెబిట్ చేయడమైంది.

d. కొనుగోలు వాపసుల చిట్టా రూ. 1,500/- అను ఎక్కువగా కూడటమైంది.

e. చెల్లించిన వడ్డీ రూ. 850/- అను కమీషను ఖాతాకు డెబిట్ చేయడమైంది.

f. ఆనంద్‌కు అరువు అమ్మకం రూ. 400/- అమ్మకాల ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

## 19.6 పదకోశం

1. **ఒకవైపు దోషాలు** : ఆవర్జా ఖాతాలోని రెండు వైపులలో ఏదో ఒకవైపునే అంటే డెబిట్ వైపు మాత్రమే గాని, లేదా క్రెడిట్ వైపు మాత్రమే గాని, తప్పు జరిగితే వాటిని ఒకవైపు దోషాలు అంటారు.

2. **రెండువైపులా దోషాలు** : రెండు గాని అంతకంటే ఎక్కువ గాని ఖాతాలలో, అదే మొత్తానికి, రెండు వైపులా అంటే డెబిట్ వైపు, క్రెడిట్ వైపు దోషం సంభవిస్తే ఆ దోషాన్ని రెండు వైపులా దోషాలు అంటారు.

రచన, అనువాదం : ఆచార్య వి. విశ్వనాథం

BRAOU

# భాగం – 20 అనామతు ఖాతా, సవరణల వల్ల లాభాలపై ప్రభావం

విషయ క్రమం


20.0 ఉద్దేశాలు
20.1 పరిచయం
20.2 అనామతు ఖాతా, దోషాల సవరణ
20.3 సవరణల వల్ల నికర లాభంపై ప్రభావం
20.4 సారాంశం
20.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు
20.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు
20.7 సిఫార్సు చేసిన పుస్తకాలు


## 20.0 ఉద్దేశాలు

ఈ భాగంలో (i) అనామతు ఖాతా అర్థం, దీన్ని తెరవడంలో ఉద్దేశం, ఆ ఖాతా అమలులో ఉన్నప్పుడు దోషాల సవరణ చేసే విధానం (ii) దోషాల సవరణల వల్ల వర్తకపు లాభాలలో జరిగే మార్పుల గురించి తెలుసు కొంటారు.

ఈ భాగం చదివిన తరవాత మీరు :

-- అనామతు ఖాతా అంటే ఏమిటో తెలుసుకొంటారు.
-- అనామతు ఖాతా అమలులో ఉన్నప్పుడు దోషాల సవరణ చేసే విధానం ఏమిటో తెలుసుకొంటారు.
-- దోషాల సవరణల వల్ల వర్తకపు లాభాలలో జరిగే మార్పు ఏమిటో తెలుసుకొంటారు.

## 20.1 పరిచయం

అంకణా సరిపోకపోయినట్లయితే, అది కొన్ని దోషాల ఉనికిని సూచిస్తుందనీ, వ్యాపారస్తుడు తన లెక్కల పుస్తకాలను తనిఖీ చేసి, దోషాల ఉనికిని తెలుసుకొని వాటిని సవరించడానికి ప్రయత్నిస్తాడనీ మనం ఇంతకు ముందు తెలుసుకొన్నాము. ఆ దోషాలను సవరించిన తరవాత, తిరిగి అంకణాను తయారు చేస్తాడు. ఇంకా లెక్కల పుస్తకాలలో దోషాలు ఏమీలేక పోయినట్లయితే ఆ తిరిగి రాసిన అంకణా సరిపోతుంది. అయితే ఒక్కొక్కప్పుడు, తిరిగి తయారు చేసిన అంకణా కూడా సరిపోదు. దీన్ని బట్టి ఇందులో కూడా ఇంకా కొన్ని దోషాలు కలసి ఉన్నాయని తెలుస్తుంది. అయితే వ్యాపారస్తుడు ముగింపు లెక్కలు తయారు చేసే తొందరలో ఉండవచ్చు. అట్లాంటి పరిస్థితులలో అంకణాలో రెండు మొత్తాల వరుసలలోని తేడాను, అనామతుఖాతా (కు ఎదురుగా) గా చూపించి అంకణాను కృత్రిమంగా సరిపోయేటట్లు చేస్తారు. అంకణా సరిపోకపోతే ఆస్తి అప్పుల పట్టీ కూడా సరిపోదు. అందువల్ల అనామతు ఖాతా సహాయంతో అంకణాను సరిపోయేటట్లు చేయడం అవసరం. అంకణాలోని డెబిట్ వరుసలోని అంశాల మొత్తం, అంకణాలోని క్రెడిట్ అంశాల మొత్తం కంటే ఎక్కువ ఉన్నట్లయితే, ఆ తేడాను అనామతు ఖాతాకు ఎదురుగా అంకణాలోని క్రెడిట్ వరుసలో రాస్తారు. అంటే అనామతు ఖాతాను క్రెడిట్ నిల్వతో సృష్టించడం జరుగుతోందన్నమాట. ఈ అనామతు ఖాతాను ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున చూపించి, అది కూడా సరిపోయేటట్లు చేస్తారు.

ఇదే విధంగా క్రెడిట్ అంశాల మొత్తం, డెబిట్ అంశాల మొత్తం కంటె ఎక్కువగా ఉన్నట్లయితే, అనామతు ఖాతా డెబిట్ నిల్వతో ప్రారంభమై, ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు కనిపిస్తుంది. అనామతు ఖాతాను 'పుస్తకాలలో తేడా ఖాతా' అని కూడా అంటారు.

లెక్కల పుస్తకాలలో అనామతు ఖాతాను తరవాత లెక్కల కాలానికి ముందుకు తీసుకు వెడతారు. దోషాలు దొరికినప్పుడు సవరణ పద్దులు రాస్తారు. కిందటి భాగంలో వివరించిన 'రెండు వైపుల దోషాలు' అంకణా సరిపోకపోవటానికి ఏ విధంగానూ బాధ్యతవహించవు. దోహదం చెయ్యవు. 'ఒకే వైపు దోషాలు' మాత్రమే అంకణా సరిపోకుండా ఉండటానికి బాధ్యత వహిస్తాయి. అందువల్ల ఇవే అనామతు ఖాతా తెరవడానికి కారణమని చెప్పవచ్చు

BRAOU

అనామతు ఖాతా తెరిచిన తరవాత, 'ఒకేవైపు దోషాలు' కనుగొన్నప్పుడు వాటి సవరణలో అనామతు ఖాతా కూడా అవసరమవుతుంది. కారణం ఏమిటంటే, వివిధ ఖాతాలలో వివిధ డెబిట్ క్రెడిట్‌ల ఒకే వైపు దోషాల నికర తేడావే తెరిచిన అనామతు ఖాతా (ప్రారంభ) నిల్వ. అందువల్ల అనామతు ఖాతాను కనుక తెరిస్తే 'ఒకే వైపు దోషాల' సవరణకు కూడా చిట్టా పద్దులు అవసరమవుతాయి. వీటి సవరణ అనామతు ఖాతా (డెబిట్ క్రెడిట్ చేయడం) ద్వారా జరుగుతుంది. 'రెండు వైపుల దోషాలను' మామూలు పద్ధతిలోనే సవరించడం జరుగుతుంది. అయితే వీటి సవరణకు అనామతు ఖాతా అవసరంలేదు. అనామతు ఖాతాద్వారా జరగదు.

మొత్తం అన్ని దోషాలనూ సవరించినప్పుడు అనామతు ఖాతా (తనంతటతానే) ఆటోమాటిక్‌గా ముగిసి పోతుంది. అనామతు ఖాతాలో ఇంకా నిల్వ మిగిలినట్లయితే, అది ఇంకాకొన్ని దోషాలు దాగి ఉన్నాయని సూచిస్తుంది. పరీక్షలలో లెక్కలకు సంబంధించి సంతవరకు, ఇచ్చిన దోషాల సవరణవల్ల, సాధారణంగా అనామతు ఖాతా ముగిసిపోతుంది.

## 20.2 అనామతు ఖాతా – దోషాల సవరణ

ఇప్పుడు మనం, అనామతు ఖాతా ఉన్నప్పుడు, ఒకేవైపు దోషాలను ఎట్లాసవరించాలో తెలుసుకొందాం. ఒక వ్యాపారస్తుడు ఉన్నాడని అనుకొందాం. అతడు అంకణాను సరిపెట్టలేక అంకణాలోని డెబిట్, క్రెడిట్ వరుస మొత్తాలలోని తేడా రూ. 1/– ని అనామతు ఖాతాకు ఎదురుగా క్రెడిట్ వైపున వేశాడని అనుకొందాం. ఈ అనామతు ఖాతా తరవాత లెక్కల కాలానికి ముందుకు తీసుకొని పోయాడు. అతడు కింద ఉదహరించిన దోషాలను తరవాత కనుక్కొన్నాడు.

1. కొనుగోలు పుస్తకం మొత్తం రూ. 1,000 లను ఎక్కువగా కూడటమైంది.

ఈ దోషం వల్ల కొనుగోలు ఖాతా రూ. 1,000 లు ఎక్కువ డెబిట్ పొంది ఉంటుంది. ఇది ఒకే వైపు దోషం. ఇంతకుముందు మనం, దీనికి, కొనుగోలు ఖాతా రూ.1000/– లు క్రెడిట్, చేస్తూసవరిస్తామని తెలుసుకొన్నాం.ఇప్పుడు అనామతు ఖాతా ఉండటం వల్ల కొనుగోలు ఖాతాను క్రెడిట్ చేసేంత వరకు ఏమీ తేడాలేదు కాని, దానికి అనుగుణమైన డెబిట్‌ను మాత్రం అనామతు ఖాతాకు ఇవ్వాలి. కారణం ఏమంటే ఈ దోషం ఉండటం వల్లే అనామతు ఖాతా తెరవడానికి దోహదమయింది. ఖావించాలి. అందువల్ల ఈ ఒకే వైపు దోషానికి ఇప్పుడు చిట్టా పద్దు అవసరం. సవరణపద్దు ఇట్లా ఉంటుంది :

| | | | | |
|---|---|---|---|---|
| | అనామతు ఖాతా Dr.<br>To కొనుగోలు ఖాతా<br>(కొనుగోలు పుస్తకం మొత్తాన్ని ఎక్కువ కూడినందుకు) | | 1,000 | 1,000 |

ఇంతకు ముందు మనం కొనుగోలు ఖాతాలో సవరించడమే కాకుండా, కొనుగోలు పుస్తకం మొత్తాన్ని కూడా సవరిస్తామని తెలుసుకొన్నాం. ఇప్పుడు పద్ధతి కొంచెం తేడాగా ఉంటుంది. కారణం ఏమంటే ఆ సంబంధిత సంవత్సరం లెక్కల పుస్తకాలు ఎప్పుడో మూసేసి, కొత్త పుస్తకాలను తెరచి ఉంటారు. అందువల్ల, ఎప్పుడో మూసివేసిన గత సంవత్సరం పుస్తకాలను ఇప్పుడు తిరిగి తెరవ వలసిన పనిలేదు. దానికి బదులుగా పైన వివరించిన చిట్టా పద్దును, అనామతు ఖాతాను తీసుకొంటూ, రాస్తారు.

2. ఒక ఖాతాదారునికి ఇచ్చిన డిస్కౌంట్ రూ. 25 లను, 52/–లుగా క్రెడిట్ చేయడమైంది.

ఈ ఒకే వైపు దోషంలో, ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాలోని రూ. 25/– డెబిట్‌కు, ఖాతాదారుని ఖాతాలో రూ. 52/ – క్రెడిట్‌కు కనిపిస్తోంది. ఈ రూ. 27/– ల అధిక క్రెడిట్, అంకణా సరిపోకుండా చేసి ఉండవచ్చు. అందువల్ల అనామతు ఖాతా తెరవడానికి బాధ్యత వహించి ఉండవచ్చు. ఈ దోషం వల్ల ఖాతాదారుని ఖాతాలోని ఎక్కువ క్రెడిట్‌ను సవరించడానికి. అతని ఖాతాను రూ. 27/–తో డెబిట్ చేయవలసిన అవసరం ఉంది. ఖాతా దారుని

BRAOU

ఖాతాను డెబిట్ చేయడం వరకు తేడా ఏమీ లేదు, కాని, అనామతు ఖాతా అన్ని ఒకే వైపు దోషాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటుంది కాబట్టి పై డెబిట్‌కు అనుగుణమైన క్రెడిట్‌ను ఇప్పుడు అనామతు ఖాతాకు ఇవ్వాలి. సవరణకు పద్దు ఇట్లా ఉంటుంది.

| | | | | |
|---|---|---|---|---|
| | ఖాతాదారుని ఖాతా Dr.<br>To అనామతు ఖాతా<br>(ఖాతాదారునికిచ్చిన అధిక క్రెడిట్‌ను సవరించడానికి) | | 27 | 27 |

3) అరువుపై కొన్న రూ. 972/- లను సప్లయరు ఖాతాకు రెండు సార్లు నమోదు చేయడమైంది.

ఈ దోషంలో, సప్లయరు ఖాతాలో రెండు సార్లు నమోదు చేయడాన్ని, అతని ఖాతాను రూ. 972/- తో డెబిట్ చేయడం ద్వారాను, అదేమొత్తంతో అనామతు ఖాతాను క్రెడిట్ చేయుట ద్వారాను సవరించవచ్చు. ఈ సవరణ పద్దు ఈ విధంగా ఉంటుంది.

| | | | | |
|---|---|---|---|---|
| | సప్లయరు ఖాతా Dr.<br>To అనామతు ఖాతా<br>(సప్లయరు ఖాతాలో ద్వంద క్రెడిట్‌ను రద్దు చేయడానికి) | | 972 | 972 |

పైన వివరించిన చిట్టా పద్దులు నమోదు చేసిన తరవాత అనామతు ఖాతా ఈ విధంగా కనిపిస్తుంది.

Dr. **అనామతు ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | To కొనుగోలు ఖాతా | | 1,000 | | By అంకణాలో తేడా | | 1 |
| | | | | | By ఖాతాదారుని ఖాతా | | 27 |
| | | | | | By సప్లయరు ఖాతా | | 972 |
| | | | 1,000 | | | | 1,000 |

పై వివరణలనుంచి, దోషాలను సవరించిన తరవాత అనామతు ఖాతా ముగిసిందని విశదమవుతోంది. అంకణా సరిపోనప్పుడు తేడా రూ. 1/- మాత్రమే. తేడా పరిమాణం, దోషాల సంఖ్యను గాని, దోషాలలో ఇమిడి ఉన్న మొత్తం సొమ్మునుకాని, తనంతటతానే తెలపదు. పై ఉదాహరణ నుంచి, నికర తేడా రూ. 1/- ఉన్నా, మొత్తం మూడు దోషాలున్నాయని విశదమయింది.

అనామతు ఖాతా ముగిసిపోతే, పుస్తకాలలో ఇంకా దోషాలేమీ లేవని సూచిస్తుంది. కాని దాంట్లో సరిపెట్టే తప్పులుండి కూడా అనామతు ఖాతా ముగియడానికి అవకాశముంది. అట్లాంటి సమయాల్లో, ఆయాదోషాలు వెల్లడి అయినప్పుడు, సవరించి, అనామతు ఖాతాకు నమోదుచేస్తారు. అనామతు ఖాతాలో కొంత నిల్వ ఉన్నంతవరకు, ఇంకా కొన్నిదోషాలు లెక్కల పుస్తకాలలో దాగి ఉన్నాయని మనం గ్రహించాలి.

కింది ఉదాహరణలు అనామతు ఖాతా అమలులో ఉన్నప్పుడు దోషాలను ఎట్లా సవరించాలో ఇంకా విశద పరుస్తాయి.



BRAOU

**ఉదాహరణ – 1**

శ్రీ రమేష్ పుస్తకాలలో కనిపించిన కింది దోషాలను సవరించండి. అంకాణా రూ. 2,804.60 ల అధిక క్రెడిట్‌తో బయటపడింది ఆతేడాను అనామతుఖాతాకు నమోదు చేశారు.

a) నగదు పుస్తకంలో, డెబిట్, వైపున డిస్కౌంట్ వరస మొత్తాన్ని రూ. 20 లను అధికంగా కూడటమైంది.
b) రామాకు చేసిన అరువు అమ్మకం రూ. 1,000లు అతనిఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
c) కొనుగోలు వాపసుల పుస్తకం మొత్తాన్ని రూ. 200లతో అధికంగాకూడటమైంది.
d) నారాయణ నుంచి వచ్చిన రూ. 69.40 అతని ఖాతాకు రూ. 694 గా నమోదు చేయడమైంది.

**జవాబు**

చిట్టా

| తేదీ | వివరాలు | | L.F | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|---|
| | | | | రూ. | రూ. |
| a) | అనామతు ఖాతా | Dr. | | 20 | |
| | To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా | | | | 20 |
| | (నగదు పుస్తకంలో డెబిట్ వైపున డిస్కౌంట్ వరస అధికంగా కూడటాన్ని సవరించడానికి) | | | | |
| b) | రామా ఖాతా | Dr. | | 2000 | |
| | To అనామతు ఖాతా | | | | 2000 |
| | (రామాకు ఇచ్చిన తప్పు క్రెడిట్‌ను సవరించడానికి) | | | | |
| c) | కొనుగోలు వాపసుల ఖాతా | Dr. | | 200 | |
| | To అనామతు ఖాతా | | | | 200 |
| | (కొనుగోలు వాపసుల పుస్తకంలో అధికంగా కూడిన మొత్తాన్ని సవరించడానికి) | | | | |
| d) | నారాయణ ఖాతా | Dr. | | 624.60 | |
| | To అనామతు ఖాతా | | | | 624.60 |
| | (నారాయణ ఖాతాకు ఇచ్చిన అధిక క్రెడిట్‌ను సవరించడానికి ) | | | | |

Dr. **అనామతు ఖాతా** Cr.

| | | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|---|
| | To నిల్వ | | 2804.60 | By రామా ఖాతా | | 2000.00 |
| | " ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా | | 20.00 | " కొనుగోలు వాపసుల ఖాతా | | 200.00 |
| | | | | " నారాయణ ఖాతా | | 624.60 |
| | | | 2824.60 | | | 2824.60 |

BRAOU

**ఉదాహరణ – 2**

శంకర్, లెక్కలు రాసే ఒక వ్యక్తి, తన పుస్తకాలలో కొన్ని తప్పులు చేశాడు. అంకణాలోని తేడాను, అనామతు ఖాతాలో క్రెడిట్ వైపుకు మళ్ళించాడు. తరవాత కింది దోషాలు వెల్లడి అయ్యాయి. ఆ దోషాల సవరణకు అవసరమైన చిట్టా పద్దులు రాసి అనామతు ఖాతాను చూపండి.

a) చెల్లించిన బీమా ప్రీమియం రూ. 120/- లను బీమా ప్రీమియం ఖాతాకు నమోదు చేయలేదు.

b) జీతాలకై చెల్లించిన రూ. 250/- లను జీతాల ఖాతాలో రూ 2,500/-లుగా రాయడమైంది.

c) నగదు పుస్తకంలో ఇచ్చిన డిస్కౌంట్ వరుస రూ.100/-లను అధికంగా కూడటమైంది.

d) నగదు అమ్మకాలు రూ. 700లను అమ్మకాల ఖాతాలో రాయలేదు.

సూచన

ఈ ఉదాహరణలో అనామతు ఖాతా తెరవడమైందని మాత్రమే తెలపడమైందిగాని ఎంత మొత్తంతో ప్రారంభించడమైందో తెలపలేదు. అట్లాంటి సందర్భాలలో విద్యార్థులే అనామతు ఖాతా ఎంతమొత్తంతో ప్రారంభమైందో తెలుసుకోవాలి. సవరణ పద్దులు మామూలుగానే రాసి, అనామతు ఖాతాకు నమోదు చేస్తారు. రెండు వైపులా తేడా అంటే నిల్వ తేల్చే మొత్తాన్ని వాస్తవంగా అనామతు ఖాతా తెరచినప్పటి నిల్వగా తీసుకొంటారు.

చిట్టా

| | | | | |
|---|---|---|---|---|
| | | | రూ. | రూ. |
| a) | బీమా ప్రీమియం ఖాతా Dr.<br>To అనామతు ఖాతా<br>(బీమా ప్రీమియం ఖాతాకు విడచి వేసిన నమోదును, ఇప్పుడు చేయడానికి) | | 120 | 120 |
| b) | అనామతు ఖాతా Dr.<br>To జీతాల ఖాతా<br>(జీతాల ఖాతాకు వేసిన అధిక డెబిట్‌ను ఇప్పుడు సవరించడానికి) | | 2,250 | 2,250 |
| c) | అనామతు ఖాతా Dr.<br>To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా<br>(నగదు పుస్తకంలో ఇచ్చిన డిస్కౌంట్ వరుసలో అధికంగా కూడిన మొత్తాన్ని సవరించడానికి) | | 100 | 100 |
| d) | అనామతు ఖాతా Dr.<br>To అమ్మకాల ఖాతా<br>(అమ్మకాల ఖాతాకు నమోదు చేయకుండా విడచి వేసిన పద్దును ఇప్పుడు సవరించడానికి) | | 700 | 700 |

BRAOU

Dr. **అనామతు ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| To జీతాల ఖాతా | | 2250 | By నిల్వ | | 2,930 |
| To ఇచ్చిన | | | By బీమా ప్రీమియం ఖాతా | | 120 |
| To డిస్కౌంట్ ఖాతా | | 100 | | | |
| To అమ్మకాల ఖాతా | | 700 | | | |
| | | 3,050 | | | 3,050 |

**ఉదాహరణ – 3**

అనామతు ఖాతా తెరవడమైందని ఊహించుకొని కింది దోషాలను సవరించండి.

1. ఆంధ్రా స్టోర్సు నుంచి చేసిన కొనుగోలు రూ. 5,000 అను కొనుగోలు పుస్తకంలో రాయలేదు.
2. రాజారాం నుంచి వచ్చిన మొత్తం రూ. 200 అను రఘురాం ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
3. గోపాల్‌కు చేసిన అమ్మకం రూ. 250 అను అతని ఖాతాలో రూ. 520గా డెబిట్ చేయడమైంది.
4. చెల్లించిన వేతనాలు రూ. 750అను పొరపాటున జీతాల ఖాతాకు డెబిట్ చేయడమైంది.
5. వచ్చిన వడ్డీ బాపతు రూ. 100అను పొరపాటున కమీషను ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
6. కొనుగోలు వాపసులు పుస్తకం మొత్తం రూ. 220 అను అవర్జాలో నమోదు కాలేదు.
7. రాకేష్‌కు చేసిన అరువు అమ్మకం రూ. 100అను అతని ఖాతాకు పొరపాటున క్రెడిట్ చేయడమైంది.
8. గుప్తాకు చేసిన అరువు అమ్మకం రూ. 140 అను అతని ఖాతాకు రూ. 104 గా డెబిట్ చేయడమైంది.
9. శైలాను నుంచి అరువు కొనుగోలు రూ. 250 అను అతని ఖాతాకు డెబిట్ చేయడమైంది.
10. నగదు పుస్తకంలో డిస్కౌంట్ వరస (డెబిట్) మొత్తం రూ. 102 అను రూ. 201 గా ముందుకు తీసుకు పోవడమైంది.

సూచనలు

1. ఈ ఉదాహరణలో అనామతు ఖాతా నిల్వను ఇవ్వలేదు. అంతేకాకుండా అది డెబిట్ నిల్వో లేదా క్రెడిట్ నిల్వో కూడా తెలపలేదు. ఇంతకు ముందు చెప్పిన విధంగా, సవరణ చిట్టా పద్దులను అనామతు ఖాతాకు నమోదు చేసి, నిల్వ తేల్చే మొత్తాన్ని అనామతు ఖాతా ప్రారంభ నిల్వగా తీసుకోవాలి.
2. కొన్ని సమయాల్లో రెండు వైపులా దోషాలను కూడా ఇవ్వడం జరుగుతుంది. ఒకవైపు దోషాల, రెండు వైపులా దోషాల భేదాన్ని విద్యార్థులు తెలుసుకోవాలి. రెండు వైపులా దోషాల సవరణ అనామతు ఖాతా ద్వారా జరగదని గమనించాలి.

జవాబు

**చిట్టా**

| తేదీ | వివరాలు | L.F | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|
| | | | రూ. | రూ. |
| 1. | కొనుగోలు ఖాతా Dr.<br>To ఆంధ్రా స్టోర్సు ఖాతా<br>(విడిచివేసిన అరువు కొనుగోళ్ళను ఇప్పుడు రాయడానికి ) | | 5000 | 5000 |
| 2. | రఘురాం ఖాతా Dr.<br>To రాజారాం ఖాతా<br>(రాజారాం ఖాతాకు బదులుగా, రఘురాంఖాతాకు చేసిన క్రెడిట్‌ను సవరించడానికి) | | 200 | 200 |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | అనామతు ఖాతా Dr.<br>To గోపాల్ ఖాతా<br>(గోపాల్ ఖాతాకు ఇచ్చిన అధిక డెబిట్‌ను సవరించడానికి ) | | 270 | 270 |
| 4. | వేతనాల ఖాతా Dr.<br>To జీతాల ఖాతా<br>(వేతనాల ఖాతాకు బదులుగా జీతాల ఖాతాకు చేసిన డెబిట్‌ను సవరించడానికి) | | 750 | 750 |
| 5. | కమీషను ఖాతా Dr.<br>To వడ్డీ ఖాతా<br>(వడ్డీఖాతాకు బదులుగా, కమీషను ఖాతాకు ఇచ్చిన క్రెడిట్‌ను సవరించడానికి ) | | 100 | 100 |
| 6. | అనామతు ఖాతా Dr.<br>To కొనుగోలు వాపసుల ఖాతా<br>(కొనుగోలు వాపసుల పుస్తకం నుంచి విడచిన వాటి మొత్తం నమోదును, ఇప్పుడు చేయడానికి) | | 220 | 220 |
| 7. | రాకేష్ ఖాతా Dr.<br>To అనామతు ఖాతా<br>(డెబిట్ బదులుగా క్రెడిట్‌ను సవరించడానికి) | | 2000 | 2000 |
| 8. | గుప్తా ఖాతా Dr.<br>To అనామతు ఖాతా<br>(గుప్తా ఖాతాకు తక్కువగా డెబిట్ చేసిన దాన్ని సవరించడానికి) | | 36 | 36 |
| 9. | అనామతు ఖాతా Dr.<br>To శైలాను ఖాతా<br>(క్రెడిట్ చేయడానికి బదులు, శైలానుకు చేసిన డెబిట్‌ను సవరించడానికి) | | 500 | 500 |
| 10. | అనామతు ఖాతా Dr.<br>To డిస్కౌంట్ ఖాతా<br>(నగదు పుస్తకంలో డిస్కౌంట్, డెబిట్ వరుసలో అధిక మొత్తాన్ని సవరించడానికి) | | 99 | 99 |

BRAOU

| Dr. | ఆనామతు ఖాతా | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| | To విక్రయ (విక్రయ తేల్చిన మొత్తం) | 947 | | By రాకేష్ ఖాతా | 2,000 |
| | To గోపాల్ ఖాతా | 270 | | By గుప్తా ఖాతా | 36 |
| | To కొనుగోలు వాపసుల ఖాతా | 220 | | | |
| | To జీతాలు ఖాతా | 500 | | | |
| | To డిస్కౌంట్ ఖాతా | 99 | | | |
| | | 2,036 | | | 2,036 |

## 20.3 నికర లాభంపై సవరణ ప్రభావం

అంకణాను, ఆనామతు ఖాతా తెరవడం ద్వారా, తాత్కాలికంగా సమానం అయ్యేలా చేస్తారనీ, ముగింపు లెక్కలను తయారుచేస్తారనీ మనం తెలుసుకొన్నాం. అట్లా తయారు చేసిన లాభ నష్టాల ఖాతా, సహజంగా ఎంతో కొంత లాభాన్నో నష్టాన్నో చూపిస్తుంది. ఆ లాభం/నష్టం పై ఈ దోషాల ప్రాబల్యం ఉంటుంది. దోషాల సవరణ వల్ల ఇదివరకే లెక్కించిన లాభం / నష్టం మార్పు చెందవచ్చు.

వ్యక్తిగత ఖాతాలకు, వాస్తవిక ఖాతాలకు సంబంధించిన దోషాలవల్ల ఆస్తి అప్పుల పట్టీలో అంశాలు మాత్రమే మార్పు చెందు తాయి. కాని కిందటి కాలానికి సంబంధించిన వర్తక ఫలితాలపై ప్రభావం ఉండదు. కాని నామమాత్రపు ఖాతాలకు సంబంధించిన ఖాతాలవల్ల లాభ నష్టాలపై ప్రభావం ఉంటుంది.

వర్తక ఫలితాలపై అంటే లాభ నష్టాలపైదోషాలవల్ల ఎట్లాంటి ప్రభావం ఉంటుందో కింద సంగ్రహంగా చూపడమైంది.

| నామమాత్రపు ఖాతాలోని దోషం | దోష ప్రభావం | |
|---|---|---|
| | లాభం | నష్టం |
| 1. తక్కువ డెబిట్ | పెంచుతుంది | తగ్గిస్తుంది |
| 2. తక్కువ క్రెడిట్ | తగ్గిస్తుంది. | పెంచుతుంది. |
| 3. అధిక డెబిట్ | తగ్గిస్తుంది | పెంచుతుంది. |
| 4. అధిక క్రెడిట్ | పెంచుతుంది. | తగ్గిస్తుంది. |
| 5. తప్పు డెబిట్ | తగ్గిస్తుంది | పెంచుతుంది. |
| 6. తప్పు క్రెడిట్ | పెంచుతుంది. | తగ్గిస్తుంది |
| 7. విడచి వేసిన డెబిట్ | పెంచుతుంది. | తగ్గిస్తుంది. |
| 8. విడచి వేసిన క్రెడిట్ | తగ్గిస్తుంది | పెంచుతుంది. |

అందువల్ల ఆ దోషాలను సవరించినప్పుడు, లాభ నష్టాలపై ఆ సవరణ ప్రభావం పై పట్టీలో చెప్పిన దానికి ప్రతికూలంగా (Reverse) ఉంటుంది.

కింద ఇచ్చిన కొన్ని వివరణలు విశదపరుస్తాయి



BRAOU

(i) డిసెంబరు నెల జీతాలు రూ. 2000 లకు జీతాల ఖాతాకు రూ. 200గా నమోదు చేయడమైంది.

ఇది నామ మాత్రపు ఖాతాలో తక్కువ డెబిట్‌కుదాహరణ.
తక్కువ డెబిట్ ఆ సంవత్సరంలో లాభ నష్టాల ఖాతాకు రాసే ఖర్చులను తక్కువగా చూపిస్తుంది. కాబట్టి లెక్కించిన లాభం ఎక్కువగా ఉంటుంది. (నష్టం అయితే తక్కువ డెబిట్, నష్టాన్ని తక్కువగా చూపిస్తుంది.) ఈ తక్కువ డెబిట్‌ను సవరిస్తే ఆసవరణల వల్ల వ్యతిరేక మార్పులు వస్తాయి. అంటే కిందటి సంవత్సరా లాభాలు రూ. 1800 తగ్గుతాయి. (ఆ సంవత్సరంలో నష్టం ఉంటే నష్టం రూ 1800 లతో పెరుగుతుంది. ) సవరణ పద్దు మాత్ర ం అట్లాగే ఉంటుంది. అంటే :

| | | | | |
|---|---|---|---|---|
| | జీతాల ఖాతా Dr.<br>To అనామతు ఖాతా<br>(జీతాల ఖాతాకు తక్కువ డెబిట్‌ను సవరించడానికి) | | 1800 | 1800 |

(ii) డిసెంబరు 31 తో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వడ్డీ రూ. 180లను వచ్చిన వడ్డీ ఖాతాకు రూ. 80గా నమోదు చేయడమైంది.

నామామాత్రపు ఖాతాలో తక్కువ క్రెడిట్‌కు ఇదోక ఉదాహరణ. ఇది ఆదాయపు ఖాతా అవడం వల్ల తక్కువ క్రెడిట్ లాభ నష్టాల ఖాతాలో కనిపించే ఆదాయాన్ని తక్కువగా చూపుతుంది. అందువల్ల లాభం తక్కువగా ఉంటుంది. ఈ తక్కువ క్రెడిట్‌ను సవరించినప్పుడు సహజంగా ఆ సవరణంవల్ల వ్యతిరేక మార్పు ఉంటుంది. అంటే గత సంవత్సరపు లాభం, ఇప్పుడు రూ. 100తో పెరుగుతుందన్నమాట. సవరణ పద్దు మాత్రం మామూలుగానే ఉంటుంది. అంటే :

| | | | | |
|---|---|---|---|---|
| | అనామతు ఖాతా Dr.<br>To వచ్చిన వడ్డీ ఖాతా<br>(వచ్చిన వడ్డీ ఖాతాలో తక్కువ క్రెడిట్‌ను సవరించడానికి) | | 100 | 100 |

అధిక డెబిట్ ప్రభావం తక్కువ డెబిట్‌కు వ్యతిరేకమని, అదేవిధంగా అధిక క్రెడిట్ ప్రభావం తక్కువ క్రెడిట్‌కు వ్యతిరేకమని గ్రహించండి. నామ మాత్రపు ఖాతా ఖర్చు ఖాతా అయినా, ఆదాయపు కాతా అయినా పైన చూపించిన పట్టీలో వివరించిన మార్పు (వర్తిస్తుంది). అదే విధంగా తప్పు డెబిట్ ఫలితాన్ని, ఎక్కువ డెబిట్ మార్పుతోను తప్పు క్రెడిట్ ఫలితాన్ని ఎక్కువ క్రెడిట్ తోను పోల్చవచ్చు. అదే విధంగా విడచివేసిన డెబిట్ ఫలితం తక్కువ డెబిట్ మార్పుతోను, విడచివేసిన క్రెడిట్ ఫలితాన్ని తక్కువ క్రెడిట్ తోను పోల్చవచ్చు.

పైన వివరించిన విషయాలు కొనుగోలు ఖాతాకు అమ్మకాల ఖాతాకు, కొనుగోలు వాపసుల ఖాతాకు, అమ్మకాల వాపసుల ఖాతాకు వర్తిస్తాయి. కొనుగోలు ఖాతాకు తప్పుగా డెబిట్ చేస్తే, అది లాభాలను తగ్గిస్తుంది. అట్టి తప్పు డెబిట్‌ను సవరించినప్పుడు అది లాభాన్ని పెంచుతుంది. ఇదే విధంగా కొనుగోలు వాపసుల పైనా, అమ్మకాల పైనా అమ్మకపు వాపసుల పైనా మార్పు ఉంటుందని గమనించండి.

కింది ఉదాహరణ, సవరణ వల్ల లాభాలపై కలిగే మార్పును ఇంకా విశదపరుస్తుంది.

**ఉదాహరణ – 4**

ఒక వ్యాపారస్తుడు తన అంకణాను అనామతు ఖాతా తెరచి మాత్రమే సరిచేయగలుగుతాడు. తరువాత సంవత్సరంలో అతడు కింది దోషాలను కనుక్కొంటాడు.

a) నగదు పుస్తకం డెబిట్ వైపు డిస్కౌంట్ వరుసలో మొత్తం రూ. 20 ఎక్కువగా కూడటమైంది.
b) పాత ఫర్నీచరును అమ్మగా వచ్చిన మొత్తం రూ. 200లను అమ్మకాల ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.



BRAOU

c) సామీదుకు చేసిన అమ్మకం రూ. 670 ను అతని ఖాతాకు రూ. 760 గా డెబిట్ చేయడమైంది.
d) డిసెంబరు నెల చెల్లింపు హుండీల పుస్తకం మొత్తం రూ. 2500 లు నమోదు కాలేదు.

పై దోషాలను సవరించి అనామతు ఖాతా తయారు చేయండి. ఆ సవరణవల్ల లాభాలపై ప్రభావాన్ని వివరించండి.

చిట్టా

| తేదీ | వివరాలు | L.F | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|
| | | | రూ. | రూ. |
| a) | అనామతు ఖాతా Dr. | | 20 | |
| | To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా | | | 20 |
| | (అధికంగా కూడిన మొత్తాన్ని సవరించటానికి) | | | |
| b) | అమ్మకాల ఖాతా Dr. | | 200 | |
| | To ఫర్నీచరు ఖాతా | | | 200 |
| | (అమ్మకాల ఖాతాకు తప్పు క్రెడిట్‌ను సవరించటానికి) | | | |
| c) | అనామతు ఖాతా Dr. | | 90 | |
| | To సామీదు ఖాతా | | | 90 |
| | (అధిక డెబిట్‌ను సవరించటానికి) | | | |
| d) | అనామతు ఖాతా Dr. | | 2,500 | |
| | To చెల్లింపు హుండీల ఖాతా | | | 2,500 |
| | (విడిచి వేసిన దాన్ని నమోదు చేయటానికి) | | | |

Dr. అనామతు ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా | | 20 | | By నిల్వ (నిల్వ తేల్చిన మొత్తం) | | 2,610 |
| | To సామీదు ఖాతా | | 90 | | | | |
| | To చెల్లింపు హుండీల ఖాతా | | 2500 | | | | |
| | | | 2,610 | | | | 2,610 |

BRAOU

| నికర లాభంపై సవరణ ప్రభావం | | పెంచుతుంది | తగ్గిస్తుంది |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| a) | ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాకు క్రెడిట్ | 20 | --- |
| b) | అమ్మకాల ఖాతాకు డెబిట్ | --- | 200 |
| c) | నామమాత్రపు ఖాతా ఏదీలేదు కాబట్టి తేడా ఏమీ ఉండదు. | --- | --- |
| d) | నామమాత్రపు ఖాతా ఏమీ లేదు కాబట్టి తేడా ఏమీ ఉండదు. | --- | --- |
| | | 20 | 200 |

లాభంలో నికర తగ్గుదల రూ.180 (రూ.200–రూ.20) ఉంటుంది.

సూచన

పైన ఇచ్చిన ఉదాహరణలో సందర్భాన్ని బట్టి నామమాత్రపు ఖాతాను డెబిట్ చేస్తూనో క్రెడిట్ చేస్తూనో నామమాత్రపు ఖాతాలో దొర్లిన దోషాలను సవరించడానికి చిట్టాపద్దులు ఇవ్వడమైంది. కానీ ఆ నామమాత్రపు ఖాతాలు గత సంవత్సరానికి సంబంధించినవి. వాటిని గత సంవత్సరమే లాభనష్టాల ఖాతాకు మళ్ళించి మూసివేయడమైంది. మరి ప్రస్తుత సంవత్సర నామమాత్రపు ఖాతాలో పద్దులు వేస్తే అనవసరంగా ప్రస్తుత సంవత్సర పరిస్థితి మారిపోతుంది. అయితే లాభనష్టాల సర్దుబాటు ఖాతా తెరవడం ద్వారా ఈ ఇబ్బంది నుంచి బయట పడగలం. సవరణలలోని నామమాత్రపు ఖాతాల డెబిట్ లను, క్రెడిట్ లను ఈ లాభనష్టాల సర్దుబాటు ఖాతా తీసుకుంటుంది. చివర, లాభనష్టాల సర్దుబాటు ఖాతాలోని నిల్వను ప్రస్తుత సంవత్సర లాభనష్టాల ఖాతాకు మళ్ళిస్తారు. ఈ పద్ధతిని అనుసరించదలచుకుంటే (a), (b) దోషాలకు కింది చిట్టా పద్దులు అవసరమౌతాయి.

| | | | | |
|---|---|---|---|---|
| a) | అనామతు ఖాతా Dr.<br>To లాభనష్టాల సర్దుబాటు ఖాతా<br>(ఇచ్చిన డిస్కౌంట్ ఖాతాకు అధికంగా కూడిన మొత్తాన్ని సవరించడానికి) | | 20 | 20 |
| b) | లాభనష్టాల సర్దుబాటు ఖాతా Dr.<br>To సస్పెన్సు ఖాతా<br>(అమ్మకాల ఖాతాకు ఇచ్చిన తప్పు క్రెడిట్ ను సవరించడానికి) | | 200 | 200 |

(c), (d) దోషాలకు సంబంధించినంతవరకు, చిట్టాపద్దులలో తేడా ఏమీ ఉండదు.

లాభనష్టాల సర్దుబాటు ఖాతా ఈ విధంగా కన్పిస్తుంది.

Dr. లాభ నష్టాల సర్దుబాటు ఖాతా Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | To అనామతు ఖాతా | | రూ. 200 | | By అనామతు ఖాతా<br>By లాభ నష్టాల ఖాతా | | రూ. 20<br>180 |
| | | | 200 | | | | 200 |

• లాభ నష్టాల సర్దుబాటు ఖాతాలో డెబిట్ నిల్వ దోషాల సవరణవల్ల లాభం. రూ. 180 తగ్గినట్టుగా కనబరుస్తుంది. లాభ నష్టాల సర్దుబాటు ఖాతాలోని నిల్వను, లాభ నష్టాల ఖాతాకు కింది చిట్టా పద్దు ద్వారా మళ్ళిస్తారు.

| | | | | |
|---|---|---|---|---|
| | లాభనష్టాల ఖాతా Dr.<br>To లాభనష్టాల సర్దుబాటు ఖాతా<br>(దోషాలు సవరణల వల్ల తగ్గిన లాభాలను మళ్ళించడానికి) | | 180 | 180 |

**అవగాహన ప్రశ్నలు – 1**

బ్రాకెట్ల లో ఇచ్చిన ప్రత్యామ్నాయాలలో సరయిన పదాన్ని తీసుకొని ఖాళీలను పూరించండి

i) ---------------------------------- ఖాతాలకు సంబంధించిన దోషాలు లాభం లేదా నష్టం (వ్యక్తిగత/ వాస్తవిక/నామమాత్రం) పై మార్పులు కలిపిస్తాయి.

ii) నామ మాత్రపు ఖాతాలో తక్కువ మొత్తం డెబిట్ చేయడం వల్ల, లాభం --------------- (తగ్గుతుంది/ పెరుగుతుంది)

iii) నామమాత్రపు ఖాతాలో తప్పుగా డెబిట్ చేయడం వల్ల లాభం ------------------------ (తగ్గుతుంది/పెరుగుతుంది)

iv). నామ మాత్రపు ఖాతాలో డెబిట్ అంశాన్ని వదిలి పెట్టడం వల్ల -------------తగ్గుతుంది (లాభం / నష్టం)

B R A O U

## 20.4 సారాంశం

ఈ భాగంలో అనామతు ఖాతా అమలులో ఉన్నప్పుడు దోషాలను సవరించే విధానాన్ని గురించి వివరించడమైంది. అంతేగాక, దోషాల సవరణల వల్ల వర్తకపు లాభాలలో జరిగే మార్పు గురించి కూడా వివరించడమైంది.

అనామతు ఖాతాను తెరచిన తరువాత, దోషాల సవరణ ఈ విధంగా చేస్తారు.

(a) ఇదివరలో చిట్టాపద్దు అవసరంలేని ఒకే వైపు దోషాలకు ఇప్పుడు చిట్టాపద్దు అవసరమవుతుంది. అనామతు ఖాతా ద్వారా వాటిని రాస్తారు. అంటే సవరణ కోసం ఒక ఖాతాను డెబిట్ చేయవలసి వస్తే, దానికి అనుగుణంగా క్రెడిట్‌ను అనామతు ఖాతాకు రాస్తారు. అదే విధంగా ఒక ఖాతాకు క్రెడిట్ ఇవ్వవలసి వస్తే, దానికి అనుగుణంగా అనామతు ఖాతాను డెబిట్ చేస్తారు.

(b) రెండు వైపులా దోషాల విషయంలో సవరణ పద్ధతిలో మార్పు ఏమీ ఉండదు. అనామతు ఖాతా లేనప్పుడు ఏ సవరణ చిట్టాపద్దు రాస్తారో, ఇప్పుడు కూడా రెండు వైపులా దోషాల సవరణకు అదే చిట్టాపద్దు రాస్తారు.

అనామతు ఖాతా, దాన్ని తెరవడానికి బాధ్యతవహించే అన్ని దోషాలు సవరణ పొందగానే, ముగుస్తుంది. ఆ ఖాతాలో ఇంకా నిల్వ ఉన్నట్లయితే ఇంకా కనుక్కోనే దోషాలు ఉన్నాయని అనుకోవచ్చు.

దోషాల సవరణ చేసేటప్పుడు, వర్తక లాభ నష్టాల ఖాతాలలో కనిపించే ఏ ఖాతానైనా సవరించవలసి వస్తే అట్లాంటి దోషాల సవరణలవల్ల వర్తక ఫలితాలు మారుతాయి. సవరణ వల్ల ఖర్చు అంశం పెరిగితే, లాభం తగ్గుతుంది. ఖర్చు అంశం తగ్గితే, లాభం పెరుగుతుంది. అదే విధంగా సవరణ వల్ల ఒక ఆదాయ అంశం పెరిగితే లాభం పెరుగుతుంది. ఆదాయపు అంశం తగ్గితే, లాభం తగ్గుతుంది.

సూచన : ఆ వర్తకపు కాలానికి, నికర లాభం కాక, నికర నష్టం కనుక వచ్చినట్లయితే, సవరణల వల్ల కలిగే ప్రభావం పైన చెప్పిన దానికి వ్యతిరేకంగా ఉంటుంది.

## 20.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. (i) నామ మాత్రపు ఖాతాలు : లాభం లేదా నష్టంలో మార్పు కలిగిస్తాయి.
   (ii) నామ మాత్రపు ఖాతాలో తక్కువ డెబిట్ చేయడం వల్ల లాభం పెరుగుతుంది.
   (iii) నామా మాత్రపు ఖాతాలో తప్పుగా డెబిట్ చేయడం వల్ల లాభం తగ్గుతుంది.
   (iv) నామ మాత్రపు ఖాతాలో డెబిట్ అంశాన్ని వదిలిపెట్టడం వల్ల నష్టం తగ్గుతుంది.

## 20.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

1. అనామతు ఖాతా అంటే ఏమిటి ? అది ఎప్పుడు ముగుస్తుంది?
2. కింది వాటిని గురించి నీకేమి తెలియును?
   (a) అధికంగా కూడటం.
   (b) తక్కువగా కూడటం
3. తక్కువ డెబిట్‌కు, ఎక్కువ క్రెడిట్‌కు మధ్య తేడాను వివరించండి?
4. అనామతు ఖాతా అంటే ఏమిటి ? దాన్ని ఎప్పుడు ఉపయోగిస్తారు?
5. అంకణా అన్ని రకాల తప్పులను (దోషాలను ) వెల్లడి చేస్తుందా?

(B) వ్యాస రూప ప్రశ్నలు

6. అనామతు ఖాతా తెరిచినప్పుడు దోషాలను ఎట్లా సవరిస్తారో వివరించండి
7. వ్యాపారంలోని వర్తక ఫలితాలపై దోషాల సవరణ ఎట్లాంటి ప్రభావాన్ని చూపిస్తుందో వివరించండి.

అభ్యాసాలు

1. శ్రీకాంత్ పుస్తకాలలో కనుక్కొన్న కింది దోషాలను సవరించండి. అతని అంకణా రూ. 582/-ఎక్కువ డెబిట్ చూపించగా తేడాను అనామతు ఖాతాకు నమోదు చేశారు.
   a అమ్మకాల పుస్తకం రూ. 50 లను తక్కువగా కూడటమైంది.
   b కొనుగోలు పుస్తకం లో రూ. 50 ఎక్కువగా కూడటమైంది.
   c రూ. 250 లకు కొన్న సరుకులు, సప్లయరు శ్రీరాములుఖాతాకు డెబిట్ వైపున నమోదు చేయడమైంది.
   d. అమ్మకపు వాపసుల పుస్తకంలో రూ. 18 తక్కువగా కూడటమైంది.
2. అంకణాను తయారు చేసేటప్పుడు లెక్కలు రాసే ఒక వ్యక్తి రూ. 615 లు ఎక్కువ క్రెడిట్ ఉన్నట్లు కనుక్కొంటాడు. ఆ తేడాను అనామతు ఖాతాకు రాసి ముందుకు తీసుకువెళతాడు . ఆ తరువాత కాలంలో కింది దోషాలనుకనుక్కొంటాడు.



BRAOU

a అమ్మకాల పుస్తకంలో రూ. 1000 ల తక్కువగా కూడటమైంది.

b యంత్రాలపై రద్దు చేసిన తరుగుదల మొత్తం రూ. 1200లను తరుగుదల ఖాతాకు నమోదు చేయలేదు.

c ఒక ఖాతా దారునికి ఇచ్చిన డిస్కౌంట్ రూ. 250 లను అతని వ్యక్తిగత ఖాతాకు రూ. 25గా నమోదు చేయడమైంది.

d. అమ్మకాల వాపసుల పుస్తకం మొత్తంలో రూ. 100లు తక్కువగా కూడటమైంది.

e. రూ. 390 అమ్మకం, అమ్మకాల ఖాతాలో రూ. 930 గా రాయడమైంది.

సవరణ చిట్టాపద్దులు ఇచ్చి అనామతు ఖాతాను తయారు చేయండి.

3. లెక్కలు రాసే ఒక వ్యక్తి అంకణాను సరిచేయలేక పోతాడు. దానిలో తేడాను కొత్తగా తెరిచిన అనామతు ఖాతాకు రాసి ముందుకు తీసుకు వెళతాడు. తరవాత కింది దోషాలను కనుక్కోడం జరుగుతుంది

a మూర్తి వాపసు చేసిన సరుకులు రూ. 1000 లను కొనుగోలు వాపసుల పుస్తకంలో రాయడం జరిగింది. కాని మూర్తి ఖాతా నమోదు సరిగానే ఉంది.

b కొనుగోలు పుస్తకం మొత్తంలో రూ. 100 లు తక్కువగా కూడటమైంది.

c గాద్రెజ్ అండ్ కంపెనీ నుంచి అరువుపై కొన్న టైపురైటరు రూ. 4,800 లను కొనుగోలు పుస్తకంలో రాయడమైంది.

d. మోజెస్ నుంచి వచ్చిన చెక్కు రూ 4,080 లను నగదు పుస్తకంలో రాయడమైంది. గానీ జంటపద్దు పూర్తి కాలేదు.

e. సుభాష్‌కు నగదు అమ్మకం రూ. 1250 లను నగదు పుస్తకంలో సరిగానే రాయడమైంది. గాని అతని వ్యక్తిగత ఖాతాకు క్రెడిట్ వైపున నమోదు చేయడమైంది.

అవసరమైన చిట్టా పద్దులు రాసి అనామతు ఖాతాను చూపండి.

(జవాబు : అనామతు ఖాతాను రూ. 1980 క్రెడిట్ నిల్వతో తెరవడమైంది)

4. ఒక సంస్థలో లెక్కలు రాసే వ్యక్తి అంకణా రూ. 1,844 ల తేడాతో (అధిక క్రెడిట్) ఉన్నట్లు కనుక్కొంటాడు. ఆ మొత్తాన్ని అనామతు ఖాతాకు రాసి, తరువాత కింది దోషాలను కనుక్కొంటాడు.

a నగదు పుస్తకంలో క్రెడిట్ వైపు డిస్కౌంట్ వరుస మొత్తంలో రూ. 156 లను ఆవర్జాలో నమోదు చేయలేదు.

b కొనుగోలు పుస్తకంలో రూ. 2,000 లు తక్కువగా కూడటమైంది.

c రమేష్‌కు చేసిన అమ్మకాలు రూ. 567. అమ్మకాల పుస్తకంలో రూ 765 గా రాయడమైంది.

d. రామాకు అమ్మిన సరుకులు రూ. 1,040 లను కొనుగోలు పుస్తకంలో రాయడం జరిగింది.

పై దోషాలను సవరించడానికి చిట్టాపద్దులు రాసి అనామతుఖాతాను చూపండి.

5. తేడా ఉన్న ఒక అంకణాను మీకు నివేదించారు. ఆ తేడాను అనామతు ఖాతాకు తీసుకు వెళ్లారు. ఆ తరువాత కింది దోషాలు వెల్లడి అయ్యాయి.

a ఫర్నిచరు నగదు కొనుగోలుకు చెల్లించిన రూ.4,068 లను ఫర్నిచరు ఖాతాకు నమోదు చేయలేదు.

b మార్చి నెలకు అమ్మకాల పుస్తకంలో రూ. 2,000లు తక్కువగా కూడటమైంది.

c పరమేశ్వర్‌కు అమ్మిన సరుకులు రూ. 1,200 లను అమ్మకాల పుస్తకంలో సరిగానే రాశారు. కాని అతని ఖాతాకు రూ. 2,100 గా రాయడం జరిగింది.

BRAOU

d. అరువు కొనుగోళ్ళు రూ. 7,500 పరమహంస నుంచి చేసింది. అమ్మకాల పుస్తకంలో రాయడం జరిగింది

పై దోషాలను సవరించి, అనామతు ఖాతాను చూపండి.

(జవాబులు : అనామతు ఖాతాను రూ. 1,188 డెబిట్ నిల్వతో తెరవడమైంది.

6. దివాకర్ చేసిన అంకణా సరిపోని కారణం వల్ల తేడాను అనామతు ఖాతాకు రాస్తాడు. తరవాత కింది దోషాలు తెలిసాయి. ఆ దోషాలను సవరించి అనామతు ఖాతాను చూపండి.

a కామల్‌కు చేసిన అమ్మకం రూ. 500 లను కమల్‌కు నమోదు చేయడమైంది.
b చెల్లించిన బీమా రూ. 130 లను రెండుసార్లు నమోదు చేయడమైంది.
c కృష్ణనుంచి చేసిన కొనుగోళ్ళు రూ. 470 లను పుస్తకాలలో రాయలేదు.
d. పాత యంత్రాల అమ్మకం రూ. 300/- అమ్మకాల పుస్తకంలో రాయడమైంది.
e. కొనుగోలు వాపసుల పుస్తకం మొత్తంలో నవంబరు నెలకు, రూ. 375 తక్కువగా కూడటమైంది.
f. కమీషన్ ఖాతాలో డెబిట్ నిల్వ రూ. 35 లను అంకణాలోకి తీసుకోలేదు.

పై సవరణల వల్ల లాభాలపై ప్రభావాన్ని కూడా చూపండి.

(జవాబు : అనామతు ఖాతాను రూ. 470 క్రెడిట్ నిల్వతో తెరవడమైంది. లాభం రూ. 300/- తగ్గుతుంది.)

7. ఒక వర్తకుడు అనామతు ఖాతాను తెరిచాడు. తరవాత కింది దోషాలు తెలిసాయి.
a కొనుగోలు పుస్తకం మొత్తంలో రూ. 100లు తక్కువగా కూడటమైంది.
b నగదు పుస్తకంలో డెబిట్ వైపు డిస్కౌంట్ వరుస మొత్తం రూ. 20/- లను డిస్కౌంట్ ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.
c ఫర్నీచరు మరమ్మతులు రూ. 76/- లను ఫర్నిచరు ఖాతాకు డెబిట్ చేయడమైంది.
d. మూర్తి నుండి వచ్చిన చెక్కు రూ. 39/- నగదు పుస్తకంలో డెబిట్ చేయడమైంది. కాని జంట పద్దు పూర్తి కాలేదు.
e. కొనుగోలు వాపసుల పుస్తకంలో రూ. 50 లను ఎక్కువగా కూడటమైంది.

పై దోషాలను సవరించి, అనామతు ఖాతానుతెరచి దోషాల సవరణవల్ల లాభాలపై కలిగే ప్రభావాన్ని వివరించండి.

(జవాబు : అనామతు ఖాతా డెబిట్ నిల్వ రూ. 151/- లాభం రూ. 266 తగ్గుతుంది.)

BRAOU

## 20.7 సిఫార్సు చేసిన పుస్తకాలు


1. శ్రీ యం. లింగభూషణ రావు & శ్రీ యం. వి.యస్ ప్రసాదరావు : "వ్యాపారగణక శాస్త్రము" తెలుగు అకాడమీ, హైదరాబాదు
2 R.L. Gupta and V.K. Gupta : "Principles and Practice of Accountancy". (Sultan Chand & Sons, New Delhi-110 002.
3. T.S. Grewal : "Introduction to Accountancy".(S.Chand & Co., New Delhi).
4. V.S.Patil & J.S. Korlahalli : "Principles and Practice of Accountancy". (C.R. Chand & Co., Delhi)
5. S.N. Maheswari : "Advanced Accountancy" Volume one, (Vani Educational Books, New Delhi).


రచన, అనువాదం : ఆచార్య వి. విశ్వనాథం.

# ఖండం – IV ఇతర అకౌంటింగ్ అంశాలు

## భాగం – 21 : ఏర్పాటులు రిజర్వులు

విషయక్రమం

21.0 ఉద్దేశాలు
21.1 పరిచయం
21.2 రిజర్వుల, నిధుల వర్గీకరణ
21.3 ఏర్పాటులు
21.4 రిజర్వు
21.5 ఏర్పాటుకు, రిజర్వుకు తేడా
21.6 రిజర్వుల వర్గీకరణ
21.7 సింకింగ్ ఫండ్‌లు
21.8 రహస్య రిజర్వులు
21.9 సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు
21.10 ఋణగ్రస్తుల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు
21.11 ఋణదాతల మీద డిస్కౌంట్ కోసం ఏర్పాటు
21.12 మరమ్మతుల, నవీకరణాల కోసం ఏర్పాటు
21.13 సారాంశం
21.14 అవగాహన ప్రశ్నలకు జవాబులు
21.15 మాదిరి పరీక్షా ప్రశ్నలు
21.16 పదకోశం

BRAOU

## 21.0 ఉద్దేశాలు

ఈ భాగంలో (i) ఏర్పాటులు, రిజర్వులు (ii) ఏర్పాటులకు, రిజర్వులకు మధ్యగల వ్యత్యాసాలను వివరించి వాటిని అకౌంటింగ్ పుస్తకాలలో రాసే పద్ధతిని, గురించి వివరించడం జరిగింది.

ఈ భాగం చదివిన తరవాత మీరు:

- ఏర్పాటు, రిజర్వు అనే పదాలను వివరించగలుతారు.
- రిజర్వుల, నిధులను వర్గీకరించగలుగుతారు.
- ఏర్పాటుకు, రిజర్వుకు మధ్యగల తేడాను గుర్తించగలుగుతారు.
- రిజర్వులను వర్గీకరించగలుగుతారు.
- అభ్యాసాలను చేయగలుగుతారు.

## 21.1 పరిచయం

కొన్ని ఋణాలను, ఆగంతుకలను, బాధ్యతలను చెల్లించడానికి ప్రత్యేకించి తీసి ఉంచిన పంపిణీ చేయని లాభాలను రిజర్వులు అనవచ్చు. రిజర్వులను కల్పించడం వల్ల, యజమానులకు పంపిణీ చేయడానికి ఉండే లాభాలు తగ్గిపోతాయి. రిజర్వులు ఉండటం వల్ల సంస్థ ఆర్థికస్థితి బలపడుతుంది. లాభాలనుంచి సృష్టించినవి కావడం వల్ల ఈ రిజర్వులు క్రెడిట్ నిల్వను చూపిస్తాయి. ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు కనిపిస్తాయి.

రిజర్వుకు అనుగుణంగా, వ్యాపారం వెలుపల ఏవైన ప్రత్యేకమైన పెట్టుబడులున్నట్లయితే, వాటిని సూచించేందుకు 'ఫండ్' అనే పదాన్ని రిజర్వుకు కలుపుతారు. అంటే రిజర్వు ఫండ్ అంటారు. అయితే అట్లాంటి బయట

పెట్టుబడులేమీ లేనప్పుడు దాన్ని రిజర్వు అని మాత్రమే అంటారు. 'ఏర్పాటులు' అంటే లాభాలకు ఎదురుగా ఖర్చు రాసి తీసి పెట్టిన మొత్తాలు.

రిజర్వులు అన్నా, రిజర్వు ఫండ్ లు అన్నా, సాధారణంగా లాభాలు నుంచి ప్రత్యేకించి తీసిఉంచిన మొత్తాలు. వీటిని కల్పించడానికి కారణాలు క్రింది వాటిలో ఏవైనా కావచ్చు.

i) ముందుగా తెలుసు కొన్నా లేదా తెలుసు కోని అప్పులు గాని, నష్టాలను గాని చెల్లించేందుకు. ఉదా॥ మరమ్మతుల కోసం ఏర్పాటు; సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు మొ॥వి.
ii) ప్రత్యేక ఉపయోగార్థం. ఉదా॥ డివిడెండ్ల సమీకరణ కోసం
iii) ఒక అప్పును విమోచనం చేయడానికి , ఉదా॥ ఆధిక్యపు వాటాలను, డిబెంచర్లను మొ॥ వి మోచనం చేయడానికి
iV) ఆస్తుల పునఃస్థాపన కోసం. ఉదా॥ యంత్రాలు, లీజు మొ॥ పునఃస్థాపించడానికి
v) సంస్థ ఆర్థిక స్థితిని బలపరచడానికి. ఉదా॥ సాధారణ రిజర్వు

## 21.2 రిజర్వుల, ఫండ్ల వర్గీకరణ

రిజర్వులు, ఫండ్ లు ఒక నిర్దిష్టమైన కాలానికి, కల్పించినవి కావచ్చు. లేదా అవిచ్ఛిన్నంగా చాలా కాలం సంస్థలో ఉండవచ్చు. అట్లాంటి రిజర్వును తెలిసిన బాధ్యతను లేదా తెలియని బాధ్యతను అంటే ఆగంతుక బాధ్యతను చెల్లించడానికి కూడా కల్పించిఉండవచ్చు. అంతే కాకుండా అట్లా కల్పించిన రిజర్వులు లెక్కల పుస్తకాలో కనిపిస్తూ ఉండవచ్చు లేదా కనిపించకుండా ఉండవచ్చు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని రిజర్వులను, ఫండ్ లను ఈ విధంగా వర్గీకరించవచ్చు.

- రిజర్వులు, ఫండ్ లు
  - కనిపించేవి
    - రిజర్వులు ఏర్పాటులు
      - నిర్దిష్ట రిజర్వులు
      - సాధారణ రిజర్వులు
    - ఫండులు
      - రిజర్వు ఫండ్
      - నిరిష్ట ఫండ్
      - సింకింగ్ ఫండ్
  - కనిపించనివి
    - రహస్య రిజర్వులు

BRAOU

రిజర్వులను, ఏర్పాటులను చేయడంలో ముఖ్యోద్దేశం వ్యాపారంలో సహజంగా ఉండే అనిశ్చిత పరిస్థితులను గట్టి నమ్మకంతో ఎదుర్కోడానికి అని చెప్పవచ్చు.

## 21.3 ఏర్పాటు

'ఏర్పాటు' అంటే తెలిసిన అప్పునుగాని, నష్టాన్నిగాని చెల్లించడానికి ఉంచిన మొత్తం అనవచ్చు. ఆ బాధ్యత మొత్తం ఖచ్చితంగా తెలియకపోవచ్చు. ఆ బాధ్యత మొత్తాన్ని ఖచ్చితంగా లెక్కించగలిగినట్లయితే దాన్ని ఖర్చు అనవచ్చు గాని ఏర్పాటు అనకూడదు. మొత్తం ఎంతో అనిశ్చయంగా ఉన్నప్పుడు, కొంత ఏర్పాటు చేయవలసిన అవశ్యకత ఏర్పడుతుంది. ఎందుకంటే ఆ బాధ్యతను వాస్తవికంగా చెల్లించవలసి వచ్చినప్పుడు దాన్ని ఈ కల్పించిన అంచనా ఏర్పాటునుంచి చెల్లించవచ్చు. అందువల్ల ఏర్పాటు చేసిన మొత్తం, ఏ ఉద్దేశం కొరకైతే చేశామో దానికంటె ఎక్కువ ఉండవచ్చు, తక్కువ ఉండవచ్చు. అయితే ఏర్పాటులను గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చేయడం జరుగుతుంది కాబట్టి ఆ బాధ్యతలను, నష్టాలను చెల్లించడానికి సరిపోతాయి అని ఆశించవచ్చు. ఏర్పాటులకు కింది వాటిని ఉదాహరణలుగా పేర్కొనవచ్చు.

తరుగుదలకు ఏర్పాటు
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు
పన్నుల కోసం ఏర్పాటు
మరమ్మతులు, నవీకరణల కోసం ఏర్పాటు
ఆగంతుకాల కోసం ఏర్పాటు.

## 21.4 రిజర్వు

ఒక ఆగంతుకాన్నిగాని, బాధ్యతనుగాని చెల్లించేనిమిత్తమై లాభాన్ని వినియోగిస్తూ కొంతమొత్తాన్ని కల్పిస్తే దాన్ని రిజర్వు అనవచ్చు. రిజర్వును కల్పించడం వల్ల సాధారణంగా సంస్థ ఆర్థిక స్థితి మెరుగవుతుంది. రిజర్వుగా సూచిస్తూన్న మొత్తం సంస్థలోనే ఉండటంవల్ల, సంస్థ నిర్వహణ మూలధనానికి కలిసి వ్యాపారాన్ని నడపడానికి దోహదపడుతుంది. కొన్ని సమయాలలో రిజర్వు మొత్తాన్ని సంస్థలోనే ఉపయోగించకుండా దాన్ని సంస్థ వెలుపల మదుపు పెడతారు. అంటే కొన్ని పెట్టుబడులను కొంటారు. ఇట్లా సంస్థ వెలుపల మదుపు పెట్టడంలో ఉద్దేశమేమిటంటే, ఆ సొమ్ము నిజంగా అవసరమైనప్పుడు ఆ సెక్యూరిటీలను అమ్మి వెంటనే ధనాన్ని సమకూర్చుకోవచ్చు. అట్లా కాకుండా ఆ మొత్తాలను సంస్థలోనే తిరిగి పెట్టుబడి పెట్టుకొంటే, ఆ రిజర్వు కల్పించుకొన్న కార్యానికి ధనం అవసరమైనప్పుడు వెంటనే సమకూర్చుకోవడం కష్టం కావచ్చు. రిజర్వుగా చూపుతున్న మొత్తాన్ని సంస్థ వెలుపల మదుపు పెట్టినట్లయితే దాన్ని "రిజర్వు ఫండ్" అనవచ్చు. అట్లా వెనుక చేర్చిన పదం "ఫండ్" సాధారణంగా నిర్దిష్టమైన వ్యాపారేతర పెట్టుబడులను సూచిస్తూ ఉంటుంది.

## 21.5 ఏర్పాటుకు, రిజర్వుకు తేడా

BRAOU

ఏర్పాటుకు, రిజర్వుకు ముఖ్యమైన బేధాంశాలను కింద పేర్కొనడమైంది.

1. ఏర్పాటుకు లాభనష్టాలఖాతాకు ఖర్చు రాయడం జరుగుతుంది లాభాలు ఉన్నా లేకపోయినా. కానిరిజర్వుకు మాత్రం, అట్లాకాకుండా యజమానులకు పంపిణీచేయడానికి ఉండే లాభాలనుంచి వినియోగించడం జరుగుతుంది. లాభం, నష్టం కనుక్కోకముందే, లాభ నష్టాల ఖాతాకు డెబిట్, చేయవలసివస్తుంది. ఏర్పాటు విషయంలో రిజర్వులు మాత్రం లాభనష్టాల వినియోగపు ఖాతాకు డెబిటు చేస్తూ కల్పిస్తారు. అంటే లాభాలు ఉన్నప్పుడే రిజర్వులను కల్పించవచ్చు.

2. ఏర్పాటులను కల్పించవలసిన అవసరం ఉంది. కాని రిజర్వులను మాత్రం వ్యాపార జాగరూకతతో కల్పిస్తారు.

3. ఏర్పాటులను, ఆస్తి అప్పుల పట్టీలో ఆయాసంబంధిత ఆస్తి అంశం నుంచి తగ్గింపుగా చూపిస్తారు. దీని వల్ల ఆస్తి అంశాన్ని వసూలు కాదగిన విలువకు చూపించడానికి వీలు పడుతుంది. అయితే రిజర్వులను ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు చూపిస్తారు. కాని దీన్ని బాధ్యతగా తీసుకోకూడదు. రిజర్వులు విభాజనీయ లాభాల నుంచి సంచయనాలు, లేకపోతే ఈ లాభాలు యజమానులకు చెందినవి. అందువల్ల ఈ రిజర్వులు నికర మూల్యంలో ఒక భాగం.

## 21.6 రిజర్వుల వర్గీకరణ

రిజర్వులను (i) శాసనాత్మక రిజర్వులుగాను (ii) మూలధన రిజర్వులుగాను (iii) రాబడి రిజర్వులుగాను విభజించవచ్చు.

(i) **శాసనాత్మక రిజర్వులు**
శాసనాలలోని నియమాలప్రకారం రిజర్వులను కల్పించవలసిన అవసరముంటే అట్లాంటి వాటిని శాసనాత్మక రిజర్వులు అంటారు. ఉదా। బాంకింగు కంపెనీల చట్టం, 1949 లో సెక్షన్ 17 ప్రకారం ఏర్పాటు చేయవలసిన రిజర్వు.

**(ii) మూలధన రిజర్వులు**

ఒక్కొక్కప్పుడు సంస్థకు మూలధన లాభాలు వస్తాయి. ఈ లాభాలను నిత్యం జరిగే వర్తక వ్యవహారాల వల్ల వచ్చిన లాభాలుగా పరిగణించడానికి వీలులేదు. అందువల్ల ఈ లాభాలను వాటాదారులకు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నవిగా తీసుకోడానికి వీలు లేదు. రిజర్వులను మూలధన లాభాలనుంచి కల్పించినట్లయితే వాటిని మూలధనం రిజర్వులంటారు. మూలధన రిజర్వులకు ఉదాహరణలు : వాటాలు, డిబెంచర్ల జారీపై ప్రీమియం, జప్తు చేసిన వాటాల పునః జారీపై వచ్చిన లాభం ; సమోదు కాకముందు వచ్చిన లాభాలేమైనా వుంటే అవీ ; వ్యాపారంలో కొంత భాగం అమ్మగా వచ్చిన లాభం ; డిబెంచర్ల విమోచనపై వచ్చిన లాభాలు, మొదలయినవి.

**(iii) రాబడి రిజర్వులు**

ఈ రిజర్వులు రాబడి మిగుళ్ళ నుంచి ఏర్పాటు చేసేవి. అట్లా ఏర్పాటు చేయకపోతే ఆ మిగుళ్ళు వాటాదారులకు డివిడెండ్ల పంపిణీ చేయడానికి మిగిలి ఉండేవి. రాబడి రిజర్వులకు ఉదాహరణలు : సాధారణ రిజర్వు, డిబెంచరు విమోచన రిజర్వు, పెట్టుబడుల అస్థిర రిజర్వు, అగంతుక రిజర్వు, డివిడెండ్ల సమానీకరణ రిజర్వు మొదలయినవి.

రిజర్వులను (a) సాధారణ రిజర్వులు (b) ప్రత్యేక రిజర్వులు, అని కూడా వర్గీకరించవచ్చు.

(a) సాధారణ రిజర్వులు

పేరులోనే ఉన్నట్లుగా, సాధారణ రిజర్వులు, ఏ ప్రత్యేకమైన ఉపయోగం కోసం కల్పించినవికావు. అందువల్ల ఎదురు చూడని భవిష్యత్తు నష్టాలకు, ఇతర ఆగంతుకాలకు ఉన్నవిగా భావించవచ్చు. వీటిలో డబ్బు ఉన్నంత వరకు, దాన్ని వ్యాపారాన్ని విస్తరించడానికి కూడా ఉపయోగించవచ్చు, అందువల్ల సాధారణంగా ఈ రిజర్వులు అదనపు నిర్వహణ మూలధనాన్ని సూచిస్తూ వ్యాపారపు ఆర్థిక స్థితిని పటిష్టం చేసేందుకు సహాయం చేస్తాయి. ఉదా : సాధారణరిజర్వు.

(b) ప్రత్యేక రిజర్వులు

ప్రత్యేక రిజర్వులు ఒక నిశ్చితమైన లేదా ప్రత్యేక ఉపయోగం కోసం కల్పించినవి. సాధారణంగా వీటిని నిశ్చితమైన ఆ ఉపయోగానికే వినియోగిస్తారు. నిజానికి, ప్రత్యేక రిజర్వులలోని వినియోగించబడని నిల్వలను యజమానులు ఇతర ఉపయోగాలకు వినియోగించడానికి ఎట్లాంటి అభ్యంతరం ఉండదు. అయితే ఇది, తమకు తామే విధించుకొన్న కట్టుబాటుగా భావించడం అలవాటు. ఈ కట్టుబాటు ఆ నిధులను మొదట నిశ్చయించిన పనికి తప్ప వేరే వాటికి ఉపయోగపడకుండా పనిచేస్తుంది. ఉదా : డివిడెండ్ల సమానీకరణ రిజర్వు, డిబెంచరు విమోచన రిజర్వు.

## 21.7 సింకింగ్ ఫండ్‌లు

కొంత నిర్దిష్ట కాలం తరవాత, ఒక ఆస్తి పునఃస్థాపనకుగాని, ఒక బాధ్యతను విమోచనం చేయడానికి గాని అవసరమైన మొత్తాన్ని సిద్ధం చేసుకొనే ఉద్దేశంతో కల్పించే ఫండ్‌ను సింకింగ్ ఫండ్ అంటారు. వచ్చే భాగంలో వీటి గురించి వివరంగా తెలుసుకొందాం.

BRAOU

## 21.8 రహస్య రిజర్వులు

ఆస్తి అప్పుల పట్టీలో తన ఉనికి కనిపించని రిజర్వును రహస్య రిజర్వు అంటారు. అందువల్ల ఎంత మొత్తంతో ఆ రహస్య రిజర్వు ఉందో కూడా ఆస్తి అప్పుల పట్టీలో తెలియదు. కంపెనీల చట్టం, 1956 ప్రకారం (బాంకు విషయంలో తప్ప) రహస్య రిజర్వులను కల్పించడాన్ని నిషేధించడమైంది. ఈ నిషేధ ముఖ్యోద్దేశం, ముగింపు లెక్కలలో, సంస్థ ఆర్థిక స్థితిని పూర్తిగా కనబరచడమే.

రహస్య రిజర్వులను కింది పద్ధతుల ద్వారా కల్పించ వచ్చు :

1. అపరిమితమైన తరుగుదలను కట్టడం ద్వారా : ఆ ఆస్తి అతి తక్కువ విలువతో లేదా నామ మాత్రపు విలువతో కనిపిస్తున్నా వ్యాపారం దాని నుంచి పూర్తి ప్రయోజనాన్ని పొందుతూ ఉంటుంది.

2. గుడ్‌విల్‌ను గాని, వర్తకంలో ఉన్న సరుకునుగాని అల్ప మూల్యాంకనం చేయడం ద్వారా : దీనివల్ల లాభాలను తక్కువగా చూపించడం జరుగుతుంది. సంస్థ వాస్తవికమైన బలం/ఫలితం దాగి ఉంటుంది.

3. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు వంటి కొన్ని ఖాతాలను అవసరమైన మొత్తాల కంటె అత్యధిక మొత్తాలకు కల్పించడం ద్వారా : దీని వల్ల కూడా లాభాలనే అణచి వేయడం జరుగుతుంది.

4. లాభనష్టాల ఖాతాకు, పెట్టుబడి ఖర్చులను రాబడి ఖర్చులుగా రాయడం ద్వారా : యంత్రాల ఖర్చుతో బాటు, ప్రతిష్టాపన ఖర్చులు కూడా పెట్టుబడి వ్యయంగా రాయాలి కాని వీటిని లాభనష్టాల ఖాతాను రద్దు చేయడం వల్ల లాభాలు తగ్గిపోతాయి. ఈ చర్యవల్ల ఆస్తులను తక్కువగా చూపి, రహస్య రిజర్వులనే కల్పించడం జరుగుతుంది. ఇవి కాకుండా రహస్య రిజర్వులు కల్పించడానికి అవలంబించే మార్గాలు :

a. అమ్మకాలను అణచి పెట్టడం

b. ఆగంతుక బాధ్యతను, వాస్తవిక బాధ్యతగా చూపడం

c. కొన్ని స్వేచ్ఛా రిజర్వులను ఋణదాతలతో కలిపి చూపడం.

రహస్య రిజర్వుల వల్ల ప్రయోజనాలు

సంస్థకు నిలకడతో కూడిన గట్టి ప్రజానమ్మకం అవిచ్ఛిన్నంగా అవసరమైనప్పుడు మాత్రమే రహస్య రిజర్వులను అనుమతిస్తారు. రహస్య రిజర్వులు ఉండటం వల్ల కింది ప్రయోజనాలు సమకూరుతాయి.

1. సంస్థ ఆర్థిక స్థితి బలపడుతుంది.

2. లాభాలను, ఆర్థికస్థితిని తక్కువగా చూపడం వల్ల, సంభావ్య పోటీదారులను ఈ రహస్య రిజర్వులు అధైర్య పరుస్తాయి. దీని వల్ల మార్కెటు వాటా, లాభాలు నిశ్చయంగా ఉంటాయి.

3. ఇది ప్రతికూల సమయాలలో గట్టెక్కడానికి సహాయ పడుతుంది. అంటే ఏ సంవత్సరంలోనైనా తక్కువ లాభాలు ఉంటే అభిసంధానం ద్వారా (అంటే ఎక్కువగా ఉన్నట్లు చూపించి) నియతమైన డివిడెండ్లు చెల్లించడానికి దోహదం చేస్తుంది.

రహస్య రిజర్వులు కల్పించడానికి ఆక్షేపణలు

1. రహస్య రిజర్వులను కల్పించడం వల్ల ఆస్తులను తక్కువగా చూపడం గాని, వదలి పెట్టడం గాని లేదా అప్పులను ఎక్కువగా చూపడం గాని జరుగుతుంది కాబట్టి ఆస్తి, అప్పుల పట్ల సంస్థ ఆర్థిక స్థితిని వాస్తవంగాను, న్యాయంగాను చూపడంలో విఫలమవుతుంది.

2. తరుగుదల ఎక్కువగా చూపడం, రహస్య రిజర్వులను కల్పించడంలో ఒక పద్ధతి కాబట్టి దీని వల్ల లాభ నష్టాల ఖాతా వాస్తవమైన లాభాన్ని చూపదు. వెల్లడించిన లెక్కలు సరైన స్థితిని చూపవు.

3. రహస్య రిజర్వుల ఉనికి దుర్నిర్వహణకు, ఆ సామర్థ్యాలను దాచడానికి, యజమాన్యం చేసిన అభిసంధానాలను కనిపించకుండా చేయడానికి ప్రోత్సాహమిస్తుంది. ఎందువల్లనంటే రహస్య రిజర్వుల ఉనికి వాటి పరిమాణం వారికే తెలిసి ఉంటుంది కాబట్టి.

ఇప్పుడు (i) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటులకు (ii) ఋణగ్రస్తులపై ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటులకు ఉదాహరణలను తీసుకొందాం.



BRAOU

## 21.9 సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు

సరుకులను అరువుపై అమ్మినప్పుడు, సంవత్సరాంతానికి ఇంకా కొన్ని మొత్తాలు వసూలు కాక, ఋణగ్రస్తులుగా కనిపిస్తూ ఉండవచ్చు. నగదు అమ్మకాలు, అరువు అమ్మకాలు (అరువు అమ్మకాలలో వసూలు కాని భాగం కూడా కలిసి) రెండూ కూడా వర్తక లాభనష్టాల ఖాతా క్రెడిట్ వైపుకు తీసుకు వెళ్ళడం వల్ల లాభాన్ని పెరుగుదల ప్రాతిపదికపై నిర్ణయిస్తారు. అంటే ఇంకా లాభం నగదు రూపంలో వసూలు అయి ఉండకపోవచ్చు. అది సూచించే లాభం, 'ఆర్జించిన లాభం' కాని 'వచ్చిన లేదా వసూలైన లాభం' మాత్రం కాదు. అంతేకాకుండా ఋణగ్రస్తులు చెల్లించవలసిన మొత్తం అంతా చెల్లించక పోవచ్చు. కొంత మంది దివాలా తీసినట్లయితే మొత్తం సొమ్ముకు నష్టం జరగవచ్చు లేదా కొంత భాగం మాత్రమే వసూలు అయినట్లయితే మిగతా భాగం రాని బాకీగా భావించవలసి ఉంటుంది. ప్రస్తుత సంవత్సరంలోని లాభాలు ఇంకా వసూలు కాని అరువు అమ్మకాలను కూడా దృష్టిలోకి తీసుకొని లెక్కిస్తారు కాబట్టి, వ్యాపార అనుభవం ప్రకారం ప్రస్తుత సంవత్సరంలోని కొంత లాభాలను సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయడం మంచిది. ఇట్లా చేయడం వల్ల కొన్ని బాకీలు వసూలు కానివిగా అయినట్లయితే దాని వల్ల తరవాతి కాలంలో జరిగే నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చు.

ఇట్లా ఒక అకౌంటింగ్ కాలంలోని లాభాలనుంచి, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయడం వల్ల ఏక కాలంలో కింద పేర్కొన్న రెండు కార్యాలు నెరవేరతాయి.

(i) లాభాలను, మరింత న్యాయమైన స్థాయికి దించుతుంది.

(i) ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపు, ఋణగ్రస్తులను ఆశించిన న్యాయమైన స్థాయిలో కనబడేటట్లు చేయడానికి సహాయ పడుతుంది.

వచ్చే అకౌంటింగ్ కాలంలో ఎంత నష్టం జరుగుతుందో ఎవరూ ఖచ్చితంగా లెక్కించలేరన్న విషయం నిజమే. అందువల్లనే అంచనా కడతారు. ఋణగ్రస్తులను పూర్తిగా వసూలయ్యేవిగాను, సంశయాత్మకమైనవి గాను వర్గీకరించవచ్చు. ఈ సంశయాత్మక బాకీల పైనే రాని బాకీల వల్ల అయ్యే నష్టాన్ని అంచనా కడతారు. అయితే ఆచరణలో సాధారణంగా, మొత్తం ఋణగ్రస్తుల సంఖ్యపై ఒక నిర్దిష్ట శాతంగా, ఏర్పాటును కల్పించమని ఇస్తారు.

**అకౌంటింగ్ విధానం**

సంశయాత్మక బాకీల ఖాతా ఏర్పాటు చేసి, నిర్వహించడానికి సాధారణంగా కింది చిట్టా పద్దులు రాస్తారు :

1. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు కల్పించడానికి

| | | | | |
|---|---|---|---|---|
| | లాభనష్టాల ఖాతా Dr.<br>To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా<br>(సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేసినందుకు) | | | |

2. ఎప్పుడైనా రాని బాకీ సంభవిస్తే కింది చిట్టా పద్దు రాస్తారు.

| | | | | |
|---|---|---|---|---|
| | రానిబాకీల ఖాతా Dr.<br>To సంబంధిత ఋణగ్రస్తుని ఖాతా<br>(రానీ బాకీలను రద్దు చేయడానికి) | | | |

3. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఉన్నట్లయితే, రాని బాకీల ఖాతాలోని డెబిట్ నిల్వను ఆ ఏర్పాటు ఖాతాకు మళ్ళిస్తారు. దీనికి పద్దు :



BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To రాని బాకీల ఖాతా<br>(రాని బాకీలను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి) | | | |

రాని బాకీల ఖాతాలో ఆ సంవత్సరం రాని బాకీలకైన మొత్తం నష్టం డెబిట్ నిల్వను చూపిస్తూ ఉంటుంది. అయితే ఏర్పాటు మాత్రం, గత సంవత్సరం, సంవత్సరాంతాన ఉన్న ఋణగ్రస్తుల వల్ల కలిగే రాని బాకీలను భర్తీ చేసుకొనేందుకు కల్పించి ఉంటారు. అందు వల్ల ప్రస్తుత సంవత్సరపు ఋణగ్రస్తులు కూడా కొన్ని రాని బాకీలుగా అయితే, ఆ రాని బాకీల వల్ల నష్టాలను కూడా సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాకు మళ్ళించడం జరుగుతుంది. 'రాని బాకీలను' 'సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు' ఖాతాకు మళ్ళించిన తరవాత, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా :

(a) క్రెడిట్ నిల్వను చూపించ వచ్చు. అంటే గత సంవత్సరం కల్పించిన ఏర్పాటు ప్రస్తుత సంవత్సరంలో సంభవించిన నష్టం కంటె ఎక్కువ అని అర్థం.

లేదా

(b) డెబిట్ నిల్వను చూపించ వచ్చు. అంటే రాని బాకీల వల్ల నష్టం, కల్పించిన ఏర్పాటు కంటె ఎక్కువ అని అర్థం.

4. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాలో నిల్వ ఎంత ఉందో తెలుసు కొన్న తరవాత, డెబిట్ నిల్వ అయినా-క్రెడిట్ నిల్వ అయినా, మరుసటి సంవత్సరానికి ముందుకు తీసుకొని వెళ్ళడానికి సంవత్సరాంతంలో ఎంత మొత్తం ఏర్పాటు కల్పించాలో అంచనా కడతారు. ఈ కొత్తగా కల్పించ వలసిన ఏర్పాటు మొత్తానికి, సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాలోని నిల్వను సర్దుబాటు చేస్తారు. ఎట్లా అంటే

(a) రాని బాకీల నష్టాలను మళ్ళించిన తరవాత, ఏర్పాటు ఖాతాలో క్రెడిట్ నిల్వ ఉన్నట్లయితే, వచ్చే సంవత్సరానికి అవసరమైన ఏర్పాటు మొత్తంతో పోల్చి చూస్తారు. సాధారణంగా, కొత్తగా కావలసిన ఏర్పాటు మొత్తం కంటే, ఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వ తక్కువగా ఉంటుంది. అందువల్ల ఆ తేడా మొత్తానికి పైన వివరించిన చిట్టా పద్దు నెం. 1ను రాస్తారు.

(b) ఏర్పాటు ఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వ, వచ్చే సంవత్సరానికి అవసరమైన ఏర్పాటు మొత్తం కంటె ఎక్కువ ఉన్నట్లయితే అది మిగులును సూచిస్తుంది. అంటే గత సంవత్సరం ఏర్పాటు చేసిన మొత్తం, ఈ సంవత్సరం జరిగిన రాని బాకీల నష్టాల - సంవత్సరాంతంలో అవసరమైన కొత్త ఏర్పాటుల కలిసిన మొత్తం కంటె ఎక్కువ ఉందన్నమాట. ఈ మిగులు మొత్తాన్ని కింది చిట్టా పద్దు ద్వారా లాభ నష్టాల ఖాతాకు వెనకకు బదలాయింపు చేస్తారు.

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To లాభ నష్టాల ఖాతా<br>(మిగులు మొత్తాన్ని వెనకకు క్రెడిట్ చేయడానికి) | | | |

మిగులు మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు వెనకకు క్రెడిట్ చేసినప్పటికీ, కొత్తగా ఏర్పాటుకు కావలసిన మొత్తం ఉందనీ, ఈ క్రొత్త ఏర్పాటు మొత్తాన్ని ఆస్తి అప్పుల పట్టీలో, ఆస్తులవైపు ఋణగ్రస్తుల నుంచి తగ్గించి చూపాలనీ గ్రహించాలి.

కింది ఉదాహరణ, పైన చెప్పిన అన్ని రకాల పరిస్థితులను చక్కగా వివరిస్తుంది.

**ఉదాహరణ – 1**

డిసెంబరు 31, 1986న ఒక వర్తకుని పుస్తకాలు రూ. 1,00,000/- ఋణగ్రస్తుల నిల్వను చూపిస్తున్నాయి. ఋణగ్రస్తులపై 5% సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాను తెరవాలని నిర్ణయించుకొన్నాడు.

1987 సంలో రానిబాకీలు రూ. 8,000 ఉంటాయి. డిసెంబరు 31, 1987 న ఋణగ్రస్తులు రూ. 3,00,000 ఉంటారు. ఋణగ్రస్తులపై 5% సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును కొనసాగించాలని అభిలషిస్తాడు.

1988 సంలో రాని బాకీలు రూ.3,000 అవుతాయి. డిసెంబరు 31, 1988న ఋణగ్రస్తులు రూ. 2,00,000 ఉంటారు. ఋణగ్రస్తులపై 5%తో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును కొనసాగించాలని కోరతాడు.

మూడు సంవత్సరాలకూ చిట్టాపద్దులు చూపుతూ, అవసరమైన ఆవర్జాఖాతాలను రాసి ఆ అంశాలు ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తాయో చూపండి.

జవాబు

చిట్టా

| తేది | వివరాలు | LF | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|
| | | | రూ. | రూ. |
| 1986 డిసెం.31 | లాభనష్టాల ఖాతా Dr.<br>To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా<br>(సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుచేయడానికి) | | 5,000 | 5,000 |
| 1987 | రానిబాకీల ఖాతా Dr.<br>To ఋణగ్రస్తుల ఖాతా<br>(రాని బాకీలను రద్దు చేయడానికి) | | 8,000 | 8,000 |
| డిసెం.31 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To రాని బాకీల ఖాతా<br>(రాని బాకీలను మళ్ళించడానికి) | | 8,000 | 8,000 |
| డిసెం.31 | లాభనష్టాల ఖాతా Dr.<br>To సంశయాత్మక బాకీలకోసం ఏర్పాటు ఖాతా<br>(పాత ఏర్పాటు మొత్తం నుంచి రానిబాకీలను తీసిన తరవాత, ఈ సంవత్సరాంతంలో కొత్త ఏర్పాటుకు అవసరమైన అధిక మొత్తానికి) | | 18,000 | 18,000 |
| 1988 | రాని బాకీల ఖాతా Dr.<br>To ఋణగ్రస్తుల ఖాతా<br>(రాని బాకీలను రద్దు చేయడానికి) | | 3,000 | 3,000 |
| డిసెం.31 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To రాని బాకీల ఖాతా<br>(రాని బాకీలను మళ్ళించడానికి) | | 3,000 | 3,000 |
| డిసెం.31 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To లాభ నష్టాల ఖాతా<br>(ఏర్పాటు ఖాతాలో ఉన్న పాత మొత్తం నుంచి రాని బాకీలను, కొత్తగా కావలసిన ఏర్పాటు మొత్తాన్ని తీసిన తరవాత, మిగులు మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి) | | 2,000 | 2,000 |

BRAOU

ఆవర్జా

Dr. రాని బాకీల ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1988 | To ఋణగ్రస్తుల ఖాతా | | 8,000 | 1988 డిసెం.31 | By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా | | 8,000 |
| | | | 8,000 | | | | 8,000 |
| 1989 | To ఋణగ్రస్తుల ఖాతా | | 3,000 | 1989 డిసెం.31 | By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా | | 3,000 |
| | | | 3,000 | | | | 3,000 |

Dr. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1986 డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 5,000 | 1986 డిసెం.31 | By లాభనష్టాల ఖాతా | | 5,000 |
| | | | 5,000 | | | | 5,000 |
| 1987 | To రానిబాకీలు | | 8,000 | 1987 | | | |
| డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 15,000 | జన.1 | By తెచ్చిన నిల్వ | | 5,000 |
| | | | | డిసెం.31 | " లాభనష్టాల ఖాతా | | 18,000 |
| | | | 23,000 | | | | 23,000 |
| 1988 | To రానిబాకీల ఖాతా | | 3,000 | 1988 జన.1 | By తెచ్చిన నిల్వ | | 15,000 |
| డిసెం.31 | To లాభనష్టాల ఖాతా | | 2,000 | | | | |
| " | To తేల్చిన నిల్వ | | 10,000 | | | | |
| | | | 15,000 | | | | 15,000 |
| | | | | 1989 జన.1 | By తెచ్చిన నిల్వ | | 10,000 |

BRAOU

Dr. లాభనష్టాల ఖాతా Cr.

| | రూ. | రూ. | | |
|---|---|---|---|---|
| 1986 | | | | |
| To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా | | 5,000 | | |
| 1987 | | | | |
| To రానిబాకీలు | 8,000 | | | |
| అవసరమైన ఏర్పాటు | 15,000 | | | |
| | 23,000 | | | |
| తీ. ప్రారంభంలో ఉన్న ఏర్పాటు | 5,000 | 18,000 | | |

| | | | |
|---|---|---|---|
| | 1988 | రూ | రూ. |
| | By ప్రారంభంలో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 15,000 | |
| | తీ. రానిబాకీలు | 3,000 | |
| | తీ. అవసరమైన ఏర్పాటు | 10,000 | |
| | | 13,000 | 2,000 |

**డిసెంబరు 31, 1986 న ఉండే ఆస్తి అప్పుల పట్టీ**

| | | | |
|---|---|---|---|
| | | | రూ. |
| | ఋణగ్రస్తులు | 1,00,000 | |
| | తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 5,000 | 95,000 |

**డిసెంబరు 31, 1987 న ఉండే ఆస్తి అప్పుల పట్టీ**

| | | | |
|---|---|---|---|
| | | | రూ. |
| | ఋణగ్రస్తులు | 3,00,000 | |
| | తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 15,000 | 2,85,000 |

**డిసెంబరు 31, 1988 న ఉండే ఆస్తి అప్పుల పట్టీ**

| | | | |
|---|---|---|---|
| | | | రూ. |
| | ఋణగ్రస్తులు | 2,00,000 | |
| | తీ. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 10,000 | 1,90,000 |

సూచన

రాని బాకీలకు చిట్టా పద్దు, ఎప్పుడు రాని బాకీలు సంభవిస్తే అప్పుడు రాస్తారు. అందువల్ల అంకణాలో కనిపించే రాని బాకీలు, ఋణగ్రస్తుల నుంచి ఇది వరకే రద్దు అయ్యాయన్న మాట. ఒక్కొక్కప్పుడు, అంకణాలో ఇచ్చిన రాని బాకీలు కాకుండా, అంకణాకు దిగువగా సర్దుబాట్లలో అదనపు రాని బాకీలు కూడా ఇవ్వడం జరుగుతుంది. అంటే ఈ అదనపు రాని బాకీలకు, అవసరమైన చిట్టా పద్దును ఇప్పుడు రాయవలసి ఉంటుందన్నమాట. అందువల్ల ఆ చిట్టాపద్దు రాసినప్పుడు అంకణాలో ఇచ్చిన రాని బాకీలు, సర్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీల మొత్తంతో పెరుగుతాయి. అల్లాగే అంకణాలో ఇచ్చిన ఋణగ్రస్తుల మొత్తం, సర్దుబాట్లలో ఇచ్చిన రాని బాకీల మొత్తంతో తగ్గుతుంది. అవసరమైన కొత్త ఏర్పాటును ఈ తగ్గించిన ఋణగ్రస్తుల మొత్తంపై అంచనా కట్టాలి.

పై ఉదాహరణలో ఇచ్చిన ఋణగ్రస్తుల మొత్తం రాని బాకీలు రద్దు చేసిన తరవాత అని ఊహించుకోవడమైంది.

BRAOU

అయితే రాని బాకీలు రద్దు చేయడానికి, వాటిని ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి అవసరమైన చిట్టాపద్దులను కూడా సవివరంగా చూపించాలనే ఉద్దేశంతో, వాటికి కూడా చిట్టా పద్దులు ఇవ్వడమైంది.

అవగాహన ప్రశ్న – 1

సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఉన్నట్లయితే, రాని బాకీల ఖాతాలోని డెబిట్ నిల్వను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి పద్దు ఏమిటి ?

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

## 21.10 ఋణగ్రస్థులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు

ఒక సంవత్సరం లోని ఆశించిన రాని బాకీల నష్టాన్ని ఆ సంవత్సరపు లాభాల నుంచి భర్తీ చేసుకొన్నట్లు గానే, ఋణగ్రస్తులకు సకాలంలో చెల్లింపు చేసేందుకు ప్రోత్సాహకరంగా ఇచ్చే నగదు డిస్కౌంట్ వల్ల వచ్చే అంచనా కట్టిన నష్టాన్ని భర్తీ చేసుకోడానికి కూడా "ఋణగ్రస్తులపై డిస్కౌంటు ఏర్పాటు" ఖాతాని కల్పిస్తారు. ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును లెక్కించే పద్ధతి కొంచెం యించు మించు సంశయాత్మక బాకీలపై ఏర్పాటు లెక్కించే పద్ధతి లాగానే ఉంటుంది. కొన్ని పుస్తకాలలో దీన్ని సాధారణంగా, 'ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం రిజర్వ్' అని వ్యవహరిస్తారు. కాని దీన్ని 'ఏర్పాటు'గా వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమంటే సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు మొత్తాన్ని తీసిన తరువాత ఉండే ఋణగ్రస్తులపైనే 'ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు' మొత్తాన్ని లెక్కించాలి. కింది చిట్టా పద్దులు రాయవలసి ఉంటుంది.

(i) ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును కల్పించడానికి

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| | లాభనష్టాల ఖాతా Dr.<br>To ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా<br>(డిస్కౌంట్ కోసం ఏర్పాటు కల్పించడానికి) | | |

(ii) ఋణగ్రస్తులు సకాలంలో చెల్లించడానికి నగదు డిస్కౌంటును ఇస్తారని మీకు తెలుసు నగదు వచ్చినప్పుడు పద్దు ఈ విధంగా రాస్తారు ,

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| | నగదు ఖాతా Dr.<br>డిస్కౌంటు ఖాతా Dr.<br>To ఋణగ్రస్తుల ఖాతా<br>(నగదు వసూలైనందుకు, డిస్కౌంట్ ఇచ్చినందుకు) | | |

(iii) ఒక సంవత్సరంలో ఇచ్చిన మొత్తం డిస్కౌంట్ లు, నగదు పుస్తకం నుంచి ఆవర్జాలలోని "ఇచ్చిన డిస్కౌంటు" ఖాతాకు డెబిట్, అవుతాయి. ఇప్పుడు ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఉంది కాబట్టి ఇచ్చిన డిస్కౌంట్ మొత్తాన్ని ఏర్పాటు ఖాతాకు కింది చిట్టా పద్దు ద్వారా మళ్ళిస్తారు.

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| | ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To ఇచ్చిన డిస్కౌంటుఖాతా<br>(ఇచ్చిన డిస్కౌంట్‌ను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి) | | |

(iv) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు సందర్భంలో వివరించినట్లుగా "ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు" ఖాతా అధిక ఏర్పాటును సూచిస్తూ క్రెడిట్ నిల్వనైనా చూపించవచ్చు లేదా ఏర్పాటు చేసిన మొత్తం

BRAOU

పై రెండు సంవత్సరాలకు, చిట్టాపద్దులు రాసి, అవసరమైన ఖాతాలను చూపి ముగింపు లెక్కల్లో ఆయా అంశాలు ఎట్లా కనిపిస్తాయో చూపండి.

జవాబు

చిట్టా

| తేదీ | వివరాలు | LF | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|
| 1988 | | | రూ. | రూ. |
| డిసెం.31 | రాని బాకీల ఖాతా Dr. | | 2,000 | |
| | To ఋణగ్రస్తుల ఖాతా | | | 2,000 |
| | (అదనపు రాని బాకీలు రద్దుచేయడానికి) | | | |
| డిసెం.31 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr. | | 6,000 | |
| | To రాని బాకీల ఖాతా | | | 6,000 |
| | (రాని బాకీలను,ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి | | | |
| డిసెం.31 | లాభనష్టాల ఖాతా Dr. | | 8,000 | |
| | To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా | | | 8,000 |
| | (మొత్తం రాని బాకీలను రద్దుచేయడానికి, ఋణగ్రస్తులపై 5% ఏర్పాటు ఉంచడం కోసం, అవసరమైన మొత్తాన్ని సమకూర్చుకోడానికి) | | | |
| డిసెం.31 | ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr. | | 1,200 | |
| | To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా | | | 1,200 |
| | (ఇచ్చిన డిస్కౌంట్‌ను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి) | | | |
| డిసెం.31 | లాభనష్టాల ఖాతా Dr. | | 2,100 | |
| | To ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా | | | 2,100 |
| | (గత సంవత్సరం ఏర్పాటుకు అధికంగా ఉన్న ఇచ్చిన డిస్కౌంట్‌కు,కొత్తగా ఈ సంవత్సరం ఏర్పాటుకు, అవసరమైన మొత్తాన్ని సమకూర్చు కోడానికి) | | | |
| 1989 | | | | |
| డిసెం.31 | రాని బాకీల ఖాతా Dr | | 500 | |
| | To ఋణగ్రస్తుల ఖాతా | | | 500 |
| | (ఇంకనూ అయిన రాని బాకీలను, రద్దుచేయడానికి) | | | |
| డిసెం.31 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr. | | 2,100 | |
| | To రాని బాకీల ఖాతా | | | 2,100 |
| | (రాని బాకీలను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి) | | | |
| డిసెం.31 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr. | | 900 | |
| | To లాభనష్టాల ఖాతా | | | 900 |
| | (ఏర్పాటుఖాతాలో అధికంగా ఉన్న మొత్తాన్ని మళ్ళించడానికి) | | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| డిసెం.31 | ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా<br>(ఇచ్చిన డిస్కౌంట్‌ను, ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి) | | 400 | 400 |
| డిసెం.31 | ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To లాభనష్టాల ఖాతా<br>(ఋణగ్రస్తులపై డిస్కౌంట్ కోసం ఏర్పాటు ఖాతాలో అధికంగా ఉన్న మొత్తాన్ని మళ్ళించడానికి) | | 740 | 740 |

## ఆవర్జా
### రాని బాకీల ఖాతా

Dr. Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1988 | | | రూ. | 1988 | | | రూ. |
| | To ఋణగ్రస్తుల ఖాతా | | 4,000 | డిసెం.31 | By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా | | |
| డిసెం.31 | To ఋణగ్రస్తుల ఖాతా | | 2,000 | | | | 6,000 |
| | | | 6,000 | | | | 6,000 |
| 1989 | To ఋణగ్రస్తుల ఖాతా | | 1,600 | 1989 | By సంశయాత్మక బాకీల | | |
| డిసెం.31 | To ఋణగ్రస్తుల ఖాతా | | 500 | డిసెం.31 | కోసం ఏర్పాటు ఖాతా | | 2,100 |
| | | | 2,100 | | | | 2,100 |

### సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా

Dr. Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1988 | | | రూ. | 1988 | | | రూ. |
| డిసెం.31 | To రాని బాకీల ఖాతా | | 6,000 | జన.1 | By నిల్వ | | 3,000 |
| డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 5,000 | డిసెం.31 | By లాభనష్టాల ఖాతా | | 8,000 |
| | | | 11,000 | | | | 11,000 |
| 1989 | To రాని బాకీల ఖాతా | | 2,100 | 1989 | | | |
| డిసెం.31 | To లాభనష్టాల ఖాతా | | 900 | జన.1 | By తెచ్చిన నిల్వ | | 5,000 |
| డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 2,000 | | | | |
| | | | 5,000 | | | | 5,000 |
| | | | | 1990 | | | |
| | | | | జన. 1 | By తెచ్చిన నిల్వ | | 2,000 |

### ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా

Dr. Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1988 | | | రూ. | 1988 | | | రూ. |
| | To వివిధాలు | | 1,200 | డిసెం.31 | By ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా | | 1,200 |
| | | | 1,200 | | | | 1,200 |
| 1989 | To వివిధాలు | | 400 | 1989<br>డిసెం.31 | By ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా | | 400 |
| | | | 400 | | | | 400 |

BRAOU

Dr. ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1988 | | | రూ. | 1988 | | | రూ. |
| డిసెం.31 | To ఇచ్చిన డిస్కౌంట్ ఖాతా | | 1,200 | జన.1 | By నిల్వ | | 1,000 |
| " 31 | " తేల్చిన నిల్వ | | 1,900 | డిసెం.31 | " లాభనష్టాలఖాతా | | 2,100 |
| | | | 3,100 | | | | 3,100 |
| 1989 | | | | 1989 | | | |
| డిసెం.31 | To ఇచ్చిన డిస్కౌంటుఖాతా | | 400 | జన. 1 | By తెచ్చిన నిల్వ | | 1,900 |
| డిసెం.31 | " లాభనష్టాల ఖాతా | | 740 | | | | |
| " 31 | " తేల్చిన నిల్వ | | 760 | | | | |
| | | | 1,900 | | | | 1,900 |
| | | | | 1990 | | | |
| | | | | జన. 1 | By తెచ్చిన నిల్వ | | 760 |

Dr. ఋణగ్రస్తుల ఖాతా (1988) Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1988 | | | రూ. | 1988 | | | రూ. |
| డిసెం.31 | To నిల్వ | | 1,02,000 | డిసెం.31 | By రాని బాకీలు | | 2,000 |
| | | | | | " తేల్చిన నిల్వ | | 1,00,000 |
| | | | 1,02,000 | | | | 1,02,000 |
| 1989 | | | | | | | |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | | 1,00,000 | | | | |

Dr. ఋణగ్రస్తుల ఖాతా (1989) Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989 | | | రూ. | 1989 | | | రూ. |
| డిసెం.31 | To నిల్వ | | 40,500 | డిసెం.31 | By రాని బాకీలు | | 500 |
| | | | | " 31 | " తేల్చిన నిల్వ | | 40,000 |
| | | | 40,500 | | | | 40,500 |
| 1990 | | | | | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | | 40,000 | | | | |

డిసెంబరు 31, 1988 తో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టాల ఖాతా

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| To సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు : | | | | | |
| రాని బాకీలు | 4,000 | | | | |
| కూ. అదనపు రాని బాకీలు | 2,000 | | | | |
| | 6,000 | | | | |
| కూ. కొత్త ఏర్పాటు | 5,000 | | | | |
| | 11,000 | | | | |
| తీ. పాత ఏర్పాటు | 3,000 | 8,000 | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| To ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు : | | | | | |
| ఇచ్చిన డిస్కౌంట్లు | 1,200 | | | | |
| కూ. కొత్త ఏర్పాటు | 1,900 | | | | |
| | ----- | | | | |
| | 3,100 | | | | |
| తీ. పాత ఏర్పాటు | 1,000 | | | | |
| | ----- | 2,100 | | | |

**డిసెంబరు 31, 1989 తో అంతమయ్యే సంవత్సరానికి లాభ నష్టాల ఖాతా**

| | | | | |
|---|---|---|---|---|
| | By సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు : | రూ. | రూ. | రూ. |
| | పాత ఏర్పాటు | | 5,000 | |
| | తీ. రాని బాకీలు | 1,600 | | |
| | అదనపు రాని బాకీలు | 500 | | |
| | | ----- | | |
| | | 2,100 | | |
| | కొత్త ఏర్పాటు | 2,000 | 4,100 | 900 |
| | | ----- | ----- | ----- |
| | By ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు : | | | |
| | పాత ఏర్పాటు | | 1,900 | |
| | తీ. ఇచ్చినడిస్కౌంట్లు | 400 | | |
| | కొత్త ఏర్పాట్లు | 760 | 1,160 | 740 |
| | | ---- | ----- | |

అవగాహన ప్రశ్న – 3

ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటును కల్పించడానికి పద్దు రాయండి.

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

---------------------------------------------------------------------------

## 21.12 మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటు

యంత్రం చాలా పాతగా అవుతున్న కొద్దీ, మరమ్మతులకు ఎక్కువ మొత్తం కావలసి వస్తుంది. యంత్రపు జీవితకాలంలోని తొలి సంవత్సరాలలో మరమ్మతులకయ్యే ఖర్చు తక్కువ, ఆస్తి జీవితకాలంతో ఆ మొత్తం క్రమంగా పెరుగుతూ వస్తుంది. ఆస్తి ప్రయోజనం జీవితకాలం అంతా, ఇంచుమించు ఒకేమాదిరిగా ఉన్నా, తొలి సంవత్సరాలలో మరమ్మతుల ఖర్చు సాపేక్షంగా తక్కువ ఉండి, తరవాత సంవత్సరాలలో సాపేక్షంగా ఎక్కువ ఉంటుంది. 'మరమ్మతులకు,నవీకరణాలకుఏర్పాటు' కల్పించడంలోని ముఖ్యోద్దేశం ; ఆస్తిపై దాని జీవిత కాలంలో ఖర్చు చేసే మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు, ఒకే మాదిరిగా ఖర్చు రాస్తూ సమానం చేయడమే. ఈ సమానం

చేయడానికి అవలంబించ వలసిన పద్ధతి ఇట్లా ఉంటుంది. ఆస్తి జీవితకాలంలో మరమ్మతులకు నవీకరణాలకు అవసరమయ్యే మొత్తాన్ని అంచనా కట్టి, దాన్ని దాని ప్రయోజన జీవిత కాలంలోని సంవత్సరాలతో భాగిస్తారు. భాగించగా వచ్చిన మొత్తాన్ని ప్రతి సం॥రం లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తూ మరమ్మతులు, నవీకరణాలఏర్పాటు ఖాతాను కల్పిస్తారు. మరమ్మతులకు వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాయక, ఈ ఏర్పాటు ఖాతాకు డెబిట్ చేస్తారు. అంటే తొలి సంవత్సరాలలో ఎక్కువగా ఏర్పాటుచేసిన మొత్తాలు తరువాత సంవత్సరాలలో ఎక్కువగా అయ్యే ఖర్చుకు సరిపోతుందన్నమాట. ఎక్కువగా ఉన్న మొత్తం ఏర్పాటు ఖాతాలో క్రెడిట్ నిల్వను చూపిస్తుంది. ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపు కనిపిస్తుంది. ఆస్తి జీవిత కాలాంతానికి ఏర్పాటు ఖాతా డెబిట్ నిల్వను కాని, క్రెడిట్ నిల్వను గాని చూపించవచ్చు. ఏ సంవత్సరంలోనైనా డెబిట్ నిల్వ ఉంటే, దానర్థం – మరమ్మతులకు ఏర్పాటు ఖాతాలోని మొత్తం సరిపోలేదన్న మాట. ఆ సరిపోని మొత్తాన్ని లాభ నష్టాల ఖాతాకు మళ్ళిస్తారు. క్రెడిట్ నిల్వ ఉంటే అర్థం, ఖాతాలో నిల్వ మిగిలిందన్న మాట. దీన్ని కూడా లాభ నష్టాల ఖాతాకు మళ్ళిస్తారు. అయితే, ఏర్పాటు ఖాతాను అవిచ్ఛిన్న ప్రాతిపదికపై ఉంచుతున్నట్లయితే నిల్వను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించరు.

పై వ్యవహారాలకు కింది చిట్టా పద్దులు అవసరమవుతాయి.

1. అంచనా కట్టిన మొత్తాన్ని ప్రతీ సంవత్సరం ఏర్పాటు చేయడానికి

| | | | | |
|---|---|---|---|---|
| | లాభనష్టాల ఖాతా Dr.<br>To మరమ్మతులకు నవీకరణాలకు ఏర్పాటు ఖాతా<br>(మరమ్మతులకు మొ॥నానికి ఏర్పాటు చేసి నందుకు) | | | |

2. మరమ్మతులకు ఖర్చు చేసినప్పుడు

| | | | | |
|---|---|---|---|---|
| | మరమ్మతుల ఖాతా Dr.<br>To నగదు ఖాతా<br>(మరమ్మతులకు చెల్లించడానికి) | | | |

3. సంవత్సరాంతంలో మరమ్మతుల ఖాతాను మళ్ళించడానికి

| | | | | |
|---|---|---|---|---|
| | మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటుఖాతా Dr.<br>To మరమ్మతుల ఖాతా<br>(మరమ్మతులఖాతాను మళ్ళించడానికి) | | | |

సూచన : 1. ఏర్పాటు ఖాతాలోని నిల్వ ఆస్తి అప్పుల పట్టీలో, అప్పుల వైపు కనిపిస్తుంది.
2. అవలంబిస్తున్న పద్ధతి ననుసరించి, ఏర్పాటుఖాతాలోని అంతిమ నిల్వను లాభ నష్టాల ఖాతాకు మళ్ళించ వచ్చు లేదా అదే ఖాతాలో ఉండనియ్యవచ్చు.

కింది ఉదాహరణ మరమ్మతులకు, నవీకరణాలకు అవలంబించే విధానాన్ని వివరంగా తెలియజేస్తుంది.

**ఉదాహరణ – 4**

ఒక వర్తకుడు ప్రతి సంవత్సరం లాభ నష్టాల ఖాతాకు అదే మొత్తాన్ని, రూ.1,500లను ఖర్చు రాస్తూ మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతాను నిర్వహిస్తాడు. వాస్తవంగా చేసిన ఖర్చులు మొదటి సం॥ రం – రూ. 500 లు రెండో సంవత్సరం – రూ. 900 లు, మూడోవ సంవత్సరం – రూ. 2,000 లు, నాలుగో సంవత్సరం – రూ. 2,600లు. చిట్టా పద్దులు రాసి మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతాను చూపెండి.

BRAOU

## చిట్టా

| తేదీ | వివరాలు | LF | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|
| | | | రూ. | రూ. |
| మొదటి సం॥ | లాభనష్టాల ఖాతా Dr.<br>To మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా<br>(ఏర్పాటును కల్పించడానికి) | | 1,500 | 1,500 |
| | మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To మరమ్మతుల ఖాతా<br>(వాస్తవంగా అయిన మరమ్మతులను మళ్ళించడానికి) | | 500 | 500 |
| రెండో సం॥ | లాభనష్టాల ఖాతా Dr.<br>To మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా<br>(ఏర్పాటును కల్పించడానికి) | | 1,500 | 1,500 |
| | మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To మరమ్మతుల ఖాతా<br>(మరమ్మతులను మళ్ళించడానికి) | | 900 | 900 |
| మూడో సం॥ | లాభనష్టాల ఖాతా Dr.<br>To మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా<br>(మరమ్మతుల కోసం ఏర్పాటు చేయడానికి) | | 1,500 | 1,500 |
| | మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To మరమ్మతుల ఖాతా<br>(మరమ్మతులను మళ్ళించడానికి) | | 2,000 | 2,000 |
| నాలుగో సం॥ | లాభనష్టాల ఖాతా Dr.<br>To మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా<br>(మరమ్మతుల కోసం ఏర్పాటును కల్పించడానికి) | | 1,500 | 1,500 |
| | మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతా Dr.<br>To మరమ్మతుల ఖాతా<br>(మరమ్మతులను మళ్ళించడానికి) | | 2,600 | 2,600 |

సూచన : మరమ్మతులకు ఖర్చు చేసినప్పుడు మరమ్మతులకు ఖర్చు రాసి, నగదు ఖాతాకు క్రెడిట్ వేస్తారు. మరమ్మతులు సంవత్సరమంతటా జరుగుతాయి కాబట్టి, మరమ్మతులను చెల్లించడానికి చిట్టా పద్దు ప్రత్యేకంగా ఇవ్వలేదు. సంవత్సరాంతంలో ఏర్పాటు ఖాతాకు మొత్తాన్ని మళ్ళించడానికి, మరమ్మతుల ఖాతాను ఏర్పాటు ఖాతాకు మళ్ళించడానికి మాత్రమే - చిట్టా పద్దులు ఇవ్వడమైంది.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| 1వ సం॥ | To మరమ్మతుల ఖాతా | | 500 | 1వ సం॥ | By లాభనష్టాల ఖాతా | | 1,500 |
| | " తేల్చిన నిల్వ | | 1,000 | | | | |
| | | | 1,500 | | | | 1,500 |
| 2వ సం॥ | To మరమ్మతుల ఖాతా | | 900 | 2వ సం॥ | By తెచ్చిన నిల్వ | | 1,000 |
| | " తేల్చిన నిల్వ | | 1,600 | | " లాభనష్టాల ఖాతా | | 1,500 |
| | | | 2,500 | | | | 2,500 |
| 3వ సం॥ | To మరమ్మతుల ఖాతా | | 2,000 | 3వ సం॥ | By తెచ్చిన నిల్వ | | 1,600 |
| | " తేల్చిన నిల్వ | | 1,100 | | " లాభనష్టాల ఖాతా | | 1,500 |
| | | | 3,100 | | | | 3,100 |
| 4వ సం॥ | To మరమ్మతుల ఖాతా | | 2,600 | 4వ సం॥ | By తెచ్చిన నిల్వ | | 1,100 |
| | | | | | " లాభనష్టాల ఖాతా | | 1,500 |
| | | | 2,600 | | | | 2,600 |

సూచన : మరమ్మతుల కోసం ఏర్పాటు ఖాతాలోని నిల్వ, మొదటి మూడు సంవత్సరాలలో, ఆస్తి అప్పుల పట్టీలో అప్పులవైపు కనిపిస్తుంది. నాలుగో సంవత్సరంలో ఖాతాలో నిల్వలేదు కాబట్టి ఆస్తి అప్పుల పట్టీలో కనిపించదు.

## 21.13 సారాంశం

రిజర్వులు అంటే ఒక బాధ్యతనుగాని ఆగంతుకాన్ని గాని భర్తీ చేసుకొనేందుకు తీసి ఉంచిన, పంపిణీ చేయని లాభాలు, రిజర్వుకు సూచనగా, వ్యాపారం బయట నిర్దిష్టమైన పెట్టుబడులున్నట్లయితే, "రిజర్వు" కు "ఫండ్" అనే పదాన్ని చేరుస్తారు. రిజర్వులు, రిజర్వు ఫండ్‌లు లాభాల నుంచి తీసి ఉంచిన మొత్తాలు. ఏర్పాటు అంటే లాభానికి ఎదురుగా రాయవలసిన ఖర్చు. రిజర్వులను బహిరంగ రిజర్వులు, దాగియున్న రిజర్వులుగా వర్గీకరించవచ్చు. బహిరంగ రిజర్వులను ప్రత్యేక రిజర్వులుగాను, సాధారణ రిజర్వులుగాను తిరిగి విభజించవచ్చు. ఫండ్‌లను రిజర్వు ఫండ్ అని, ప్రత్యేక ఫండ్ అని, సింకింగ్ ఫండ్ అని వర్గీకరించవచ్చు.

రిజర్వులను శాసనాత్మక రిజర్వులని, మూలధన రిజర్వులని, రాబడి రిజర్వులని ఇంకా సాధారణ రిజర్వులు, ప్రత్యేక రిజర్వులని వర్గీకరించ వచ్చు.

రహస్య రిజర్వులను కల్పించి, నిర్వహించడానికి బాంకింగు కంపెనీలను మాత్రమే అనుమతించడం జరిగింది.

సంభవించే నష్టాలను భర్తీ చేసుకొనేందుకు 'ఏర్పాటు'లను కల్పిస్తారు. ఉదా : సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు, అదే విధంగా ఋణగ్రస్తులకు సకాలంలో చెల్లింపు చేస్తే డిస్కౌంట్ ఇవ్వ వచ్చు కాబట్టి, 'ఋణగ్రస్తుల డిస్కౌంటు కోసం ఏర్పాటు'ను కూడా కల్పిస్తారు. అదే కారణానికి 'ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు' ను కూడా కల్పిస్తారు.

BRAOU

## 21.14 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా Dr.
   To రాని బాకీల ఖాతా

---

2. లాభ నష్టాల ఖాతా Dr.
   To ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా

---

3. ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా Dr.
   To లాభ నష్టాల ఖాతా

---

## 21.15 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

(1) క్రింది వాటి గురించి క్లుప్తంగా రాయండి.
   a) రిజర్వు b) ఏర్పాటు

(2) క్రింది వాటిని వివరించండి.
   a) శాసనాత్మక రిజర్వు
   b) రహస్య రిజర్వు

(3) క్రింది వాటి గురించి మీకేమి తెలుసు ?
   a) ఋణగ్రస్తుల మీద డిస్కౌంటు కోసం ఏర్పాటు
   b) ఋణదాతల మీద డిస్కౌంటు కోసం ఏర్పాటు

(4) ఏర్పాటుకు, రిజర్వుకు మధ్యగల భేదాన్ని తెలపండి ?

(5) సాధారణ రిజర్వుకు, ప్రత్యేక రిజర్వుకు భేదాలను తెలపండి.

(6) రహస్య రిజర్వుకు, ప్రత్యేక రిజర్వుకు మధ్య ఉన్న తేడా తెలపండి.

(B) వ్యాసరూప ప్రశ్నలు

(7) మూలధన రిజర్వులకు, రాబడి రిజర్వులకు మధ్య ఉన్న తేడాలను తెలపండి.

(8) రహస్య రిజర్వు అంటే ఏమిటి ? దీనినెట్లా కల్పిస్తారు ? వాటి ప్రయోజనాలు, పరిమితు లేమిటి?

(9) ఋణగ్రస్తుల మీద డిస్కౌంటు కోసం ఏర్పాటుకు, ఋణదాతల మీద డిస్కౌంటు కోసం ఏర్పాటుకు మధ్యఉన్న తేడాను తెలపండి.

(10) సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును కల్పించడానికి సంబంధించిన అకౌంటింగ్ విధానాన్ని వివరించండి.

అభ్యాసాలు

1. డిసెంబరు 31, 1987న ఒక వర్తకుని పుస్తకాలలో ఋణగ్రస్తులు రూ. 10,00,000 గా కనిపిస్తున్నాయి. ఆ తేదీన అతడు ఋణగ్రస్తులపై 5% తో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును కల్పించ నిశ్చయించాడు.

1988 సం॥లో అతని రాని బాకీలు రూ 1,00,000. అతని ఋణగ్రస్తులు డిసెంబరు 31, 1988న రూ. 25,00,000 ఉన్నారు. ఋణగ్రస్తులపై 5%తో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును కొనసాగించాలని అతను ఆశిస్తున్నాడు.



BRAOU

1989 వ సంంలో అతని రానిబాకీలు రూ. 25,000. డిసెంబరు 31, 1989న అతని ఋణగ్రస్తులు రూ. 18,00,000 లు ఉన్నారు. 5%తో ఏర్పాటును కొనసాగించ కోరుతున్నాడు.

చిట్టా పద్దులు రాసి అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపి, పై మూడు సంవత్సరాలకు ఆయా సంబంధిత ఖాతాలు ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తాయో తెలపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతాకు 1987లో డెబిట్ చేసిన మొత్తం రూ. 50,000లు, 1988 లో రూ. 1,75,000. లాభనష్టాల ఖాతాకు 1989లో క్రెడిట్ చేసిన మొత్తం రూ. 10,000.)

2. మెస్సర్స్ బి.ఆర్. లిమిటెడ్ వారి పుస్తకాలలో 1987 సం॥ రానికి రాని బాకీలు రూ. 30,000. సంవత్సర ప్రారంభంలో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతా రూ. 40,000ల నిల్వతో ఉంది. సంవత్సరాంతంలో ఋణగ్రస్తులు రూ. 2,90,000 లు ఉన్నారు. 5% సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఉంచే నియమాన్ని సంస్థ పాటిస్తోంది.

1988వ సంంలో రాని బాకీలు రూ. 40,000 లు అయ్యాయి. ఆ సం॥ డిసెంబరు 31న ఋణగ్రస్తులు రూ.5,00,000ఉన్నారు.

1989 లో రానిబాకీలు రూ. 10,000 లు. సంవత్సరాంతంలో ఋణగ్రస్తులు రూ. 1,00,000. ఉన్నారు. ఏర్పాటు ఖాతాను కల్పించే నియమాన్ని కొనసాగించారు.

పై మూడు సంవత్సరాలకు సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాను చూపి లాభనష్టాల ఖాతాలోనూ, ఆస్తి అప్పుల పట్టీలోను అది ఎట్లా కనిపిస్తుందో తెలపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేసిన మొత్తం : 1987 - రూ. 4,800; 1988 రూ. 50,500 ; లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేసిన మొత్తం : 1989 రూ. 10,000)

3. కింద ఇచ్చిన భాగం గ్రండ్‌లె ప్లాస్టిక్స్ వారి అంకణా నుంచి తీసుకోవడమైంది.

| | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|
| ఋణగ్రస్తులు | 3,20,000 | |
| రాని బాకీలు | 3,000 | |
| సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | | 9,000 |

అంకణా వెలుపల సర్దుబాట్లు ఈ విధంగా ఇవ్వడమైంది.

1. ఇంకనూ రాని బాకీలు రూ. 3,000 రద్దు చేయండి.
2. ఋణగ్రస్తులపై 5%తో సంశయాత్మక బాకీలపై ఏర్పాటు చేయండి.
3. ఋణగ్రస్తులపై డిస్కౌంటుకోసం ఏర్పాటును 2%తో కల్పించండి.

అవసరమైన ఆవర్జా ఖాతాలు రాసి వాటి స్థితిని లాభ నష్టాల ఖాతాలోనూ, ఆస్తి అప్పుల పట్టీలోనూ చూపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతకు డెబిట్ చేసినమొత్తం - సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు రూ.17,850 ; ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు రూ. 6,023.)

4. వివి బ్రదర్స్ వారి పుస్తకాలలో కింది వివరాలు కనిపిస్తున్నాయి

| | | |
|---|---|---|
| 1989 జనవరి 1 | ఋణగ్రస్తులపై డిస్కౌంటుకోసం ఏర్పాటు | రూ. 1,200 |
| డిసెంబరు 31 | ఈ సంవత్సరంలో ఇచ్చిన డిస్కౌంటు | 3,000 |
| " 31 | ఋణగ్రస్తులు | 80,000 |

ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును 2% తో ఉంచాలని కోరుతున్నారు.
ఏర్పాటు ఖాతాను చూపి, అది ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తుందో తెలపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేసింది రూ. 3,400)

5. ఒక వర్తకుని పుస్తకాలలో జనవరి 1, 1988న ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు ఖాతా రూ. 1,000 లతో కనుపిస్తుంది. 1988లో రూ. 900 ల వరకు అతనికి డిస్కౌంట్లు వచ్చాయి. డిసెంబరు 31, 1988న అతని ఋణదాతలు రూ. 2,00,000 ఉన్నారు. ఋణదాతలపై 2%తో డిస్కౌంటు కోసం ఏర్పాటు ఉంచాలని అతను కోరుతున్నాడు.

అవసరమైన చిట్టా పద్దులు రాసి, ఆవర్జాలో ఏర్పాటు ఖాతా ఎట్లా కనిపిస్తుందో ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తుందో చూపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతాకు క్రెడిట్ చేయడమైంది. రూ. 3,900)

6. ఒక వర్తకుని పుస్తకాలనుంచి కింది నిల్వలు తీసుకోవడమైంది.

| | | | రూ. |
|---|---|---|---|
| 1989 జనవరి | 1 | సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 10,000 |
| " | 1 | ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు | 3,000 |
| " | 1 | ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు | 2,000 |
| 1989 డిసెంబరు | 31 | ఆ సంవత్సరంలో రాని బాకీలు | 16,000 |
| " | 31 | ఆ సంవత్సరంలో ఇచ్చిన డిస్కౌంటు | 5,000 |
| " | 31 | ఆ సంవత్సరంలో వచ్చిన డిస్కౌంటు | 2,800 |
| " | 31 | ఋణగ్రస్తులు | 5,06,000 |
| " | 31 | ఋణదాతలు | 2,00,000 |

కింది అంశాలను పాటించాలి.

(i) ఇంకా రాని బాకీలు రూ. 6,000 రద్దు చేయాలి.

(ii) ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటును 2%తో ఉంచాలి.

(iii) ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటును 1% తో ఉంచాలి.

(iv) ఋణగ్రస్తులపై 5%తో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటును ఉంచాలి.

చిట్టా పద్దులు రాసి, ఆవర్జా ఖాతాలు చూపి పై అంశాలు ముగింపు లెక్కలలో ఎట్లా కనిపిస్తాయో తెలపండి.

(జవాబు : లాభనష్టాల ఖాతా డెబిట్ చేసింది :
సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు రూ. 37,000
ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు రూ. 11,500
లాభనష్టాల ఖాతాకు ఋణదాతలపై డిస్కౌంటు కోసం క్రెడిట్ చేసింది. రూ. 2,800)

7. అట్లాస్ ఇండస్ట్రీస్ వారు ఋణగ్రస్తులపై రాని బాకీల కోసం ఏర్పాటును 5%తోనూ, డిస్కౌంట్ కోసం ఏర్పాటును 2%తోనూ నిర్వహిస్తారు. ఋణదాతలపై డిస్కౌంటుకోసం ఏర్పాటును కూడా 2%తో నిర్వహిస్తారు. కింది వివరాలనుంచి అన్ని ఏర్పాటు ఖాతాలను మూడు సంవత్సరాలకు చూపండి. జనవరి 1, 1988 నాటి నిల్వలు ఇట్లా ఉన్నాయి :

BRAOU

| | రూ. |
|---|---|
| సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు | 9,000 |
| ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటు | 8,000 |
| ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటు | 6,000 |

మిగతా వివరాలు ఇట్లా ఉన్నాయి.

| సంవత్సరం | ఋణగ్రస్తులు | ఋణదాతలు | రద్దుచేసిన రాని బాకీలు | ఇచ్చిన డిస్కౌంట్లు | వచ్చిన డిస్కౌంట్లు |
|---|---|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. | రూ. | రూ. |
| 1988 | 2,00,000 | 2,00,000 | 5,000 | 6,000 | 5,000 |
| 1989 | 1,40,000 | 1,78,000 | 2,000 | 3,500 | 2,000 |
| 1990 | 1,70,000 | 1,52,000 | 6,000 | 7,000 | 4,600 |

ముగింపు లెక్కలలో పై అంశాలెట్లా కనిపిస్తాయో కూడా చూపండి.

**జవాబు**

| | 1988 లాభనష్టాలఖాతా | | 1989 లాభనష్టాల ఖాతా | | 1990 లాభనష్టాల ఖాతా | |
|---|---|---|---|---|---|---|
| | డెబిట్ | క్రెడిట్ | డెబిట్ | క్రెడిట్ | డెబిట్ | క్రెడిట్ |
| | రూ. | రూ. | రూ. | రూ. | రూ. | రూ. |
| 1. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు | 6,000 | -- | 18,000 | -- | 7,500 | -- |
| 2. ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు | 1,800 | -- | 2,360 | -- | 7,570 | -- |
| 3. ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు | -- | 3,000 | -- | 1,560 | -- | 4,080 |

8. మెసర్స్ నిర్మాణ్ ఎరెక్టర్స్ లి॥ వారి పుస్తకాలలో సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు జనవరి 1, 1987న రూ. 4,000 ఉన్నది. ఆ కంపెనీ సంశయాత్మక బాకీల కోసం ఋణగ్రస్తులపై 5%తో ఏర్పాటును, ఋణగ్రస్తులపైనా, ఋణదాతలపైనా డిస్కౌంటుల కోసం ఏర్పాటులను వరుసగా ఋణగ్రస్తుల, ఋణదాతలపై 2% ఉంచాలని నిశ్చయించింది. కింది అదనపు సమాచారం కూడా లభించింది.

| | 1987 | 1988 | 1989 |
|---|---|---|---|
| | రూ. | రూ. | రూ. |
| రద్దు చేసిన రాని బాకీలు | 500 | 2,000 | 4,000 |
| అంతంలోని ఋణగ్రస్తులు | 60,000 | 80,000 | 1,00,000 |
| అంతంలోని ఋణదాతలు | 50,000 | 75,000 | 80,000 |
| ఇచ్చిన డిస్కౌంట్ | 600 | 1,000 | 1,800 |
| వచ్చిన డిస్కౌంట్ | 5,000 | 1,100 | 1,600 |

సంశయాత్మక బాకీలకు, ఋణగ్రస్తులపై డిస్కౌంటుకు, ఋణదాతలపై డిస్కౌంటుకు ఏర్పాటు ఖాతాలను చూపి, లాభనష్టాల ఖాతాలలోనూ, ఆస్తి అప్పుల పట్టీలలోనూ ఆ అంశాలెట్లా కనుపిస్తాయో చూపండి.

BRAOU

జవాబు

| | 1987 లాభనష్టాలఖాతా | | 1988 లాభనష్టాల ఖాతా | | 1989 లాభనష్టాల ఖాతా | |
|---|---|---|---|---|---|---|
| | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
| 1. సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటుకు | -- | 500 | 3,000 | -- | 5,000 | -- |
| 2. ఋణగ్రస్తులపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు | 1,740 | -- | 1,380 | -- | 2,180 | -- |
| 3. ఋణదాతలపై డిస్కౌంటు కోసం ఏర్పాటుకు | -- | 6,000 | -- | 1,600 | -- | 1,700 |

9. ఒక కంపెనీ లాభ నష్టాల ఖాతాకు ప్రతీ సంవత్సరం రూ. 15,000 ఖర్చు రాస్తూ మరమ్మతులకు నవీకరణాలకు, ఏర్పాటు ఖాతాను కల్పిస్తున్నది. వాస్తవంగా దానికి అయిన ఖర్చులు ఇట్లా ఉన్నాయి. మొదటి సంవత్సరం రూ.14,000; 2వ సంవత్సరం రూ.8,000, 3వ సంవత్సరం -రూ.14,000, 4వ సంవత్సరం -రూ.20,000, 5వ సంవత్సరం రూ.30,000 /-
చిట్టా పద్దులు రాసి మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటు ఖాతాను చూపుము.

(జవాబు : రూ.1000 మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటు ఖాతానుంచి , 5వ సంవత్సరాంతంలో లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయడమైంది).

10. ఒక వర్తకుడు మరమ్మతులకు, నవీకరణాలకు ఏర్పాటు ఖాతాను నిర్వహిస్తాడు. ప్రతీ సంవత్సరం స్థిరంగా రూ. 2,000 లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తాడు.

మరమ్మతులకై వాస్తవంగా అయిన ఖర్చులు :

| | రూ. |
|---|---|
| 1వ సం॥రం | 800 |
| 2 వ " | 1,200 |
| 3 వ " | 1,900 |
| 4 వ " | 2,600 |
| 5 వ " | 3,400 |

చిట్టా పద్దులు ఇచ్చి, ఏర్పాటు ఖాతా చూపండి.

(జవాబు : 5వ సం॥ అనంతరం మరమ్మతుల, నవీకరణాల ఏర్పాటు ఖాతా నుంచి లాభ నష్టాల ఖాతాకు రూ. 100 క్రెడిట్ చేయడమైంది).

## 21.16 పదకోశం

1. మూలధన రిజర్వులు : మూలధన లాభాలనుంచి కల్పించిన రిజర్వులు. సాధారణంగా డివిడెండ్ల చెల్లింపుకు లభ్యం కావు.

2. ఏర్పాటు : లాభనష్టాల ఖాతాకు ఖర్చురాసే మొత్తం.

3. రిజర్వులు : ఒక అప్పునుగాని, ఆగంతుక బాధ్యతను గాని చెల్లించడం కోసం భర్తీ చేసుకొనే నిమిత్తమై తీసి ఉంచిన పంపిణీ చేయని లాభాలు.

4. రిజర్వు ఫండు : లాభాలనుంచి తీసి ఉంచిన మొత్తాలు, వ్యాపారం బయట పెట్టుబడి పెట్టినట్లుగా బహిరంగ పరుస్తారు.

5. రాబడి రిజర్వులు : రాబడి లాభాలనుంచి కల్పించిన రిజర్వులు.

6. రహస్య రిజర్వు : ఈ రిజర్వు ఉనికి పుస్తకాలలో వెల్లడికాదు. బ్యాంకింగ్ కంపెనీలు మాత్రమే ఈ రిజర్వులను కల్పించవచ్చు.

7. ప్రత్యేక రిజర్వులు : ప్రత్యేక ఉపయోగాల కోసం కల్పించిన రిజర్వులు.

8. శాసనాత్మక రిజర్వు : శాసనాలలోని సంబంధిత నియమాలననుసరించి కల్పించ వలసిన బాధ్యత ఉన్న రిజర్వు.

9. సాధారణ రిజర్వు : ఇవి ప్రత్యేకించి ఏ ఉద్దేశంతోనూ కల్పించినవి కావు. సంస్థ ఆర్థిక స్థితిని పటిష్టం చేసుకొనేందుకు ఉపయోగిస్తారు.

రచన, అనువాదం : ఆచార్య వి.విశ్వనాథం.

BRAOU

# భాగం – 22 : సింకింగ్ ఫండ్‌లు

విషయక్రమం

22.0 ఉద్దేశాలు
22.1 పరిచయం
22.2 సింకింగ్ ఫండ్‌లలోని రకాలు
22.3 అకౌంటింగ్ విధానం
22.4 సారాంశం
22.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు
22.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు
22.7 పదకోశం

## 22.0 ఉద్దేశాలు

ఈ భాగంలో సింకింగ్ ఫండ్‌ల అర్థాన్ని, వాటి అవసరాన్ని, వాటిని నిర్వహించే పద్ధతిని వివరించడమైంది.

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- సింకింగ్ ఫండ్‌లలోని రకాలను వివరిస్తారు;
- సింకింగ్ ఫండ్ అకౌంటింగ్ విధానాన్ని తెలుసుకొంటారు;
- అభ్యాసాలను చేయగలుగుతారు.

## 22. 1 పరిచయం

ఇంతకు ముందు పాఠ్య భాగంలో చెప్పినట్లుగా, వెనుక చేర్చిన పదం "ఫండ్" వ్యాపారం బయట కొన్ని సెక్యూరిటీలలో మదుపు పెట్టడాన్ని స్ఫురింప చేస్తుంది. ఒక అప్పును విమోచనం చేయడానికో, తరుగుతున్న ఆస్తి పునః స్థాపనకో, ఏదో ఒక నిర్దిష్టమైన ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని సింకింగ్ ఫండ్‌ను ప్రారంభిస్తారు. అందువల్ల సింకింగ్ ఫండ్ సాధారణ ఫండ్ కాదు. నిర్ణీతమైన కాలం తరవాత, నిర్దిష్టమైన మొత్తం కావాలి కాబట్టి, సాధారణంగా ప్రతీ సంవత్సరం ఒక స్థిరమైన మొత్తాన్ని తీసి ఉంచి, వెంటనే వ్యాపారం బయట సులభంగా వసూలు కాగలిగే శ్రేష్ఠమైన సెక్యూరిటీలలో మదుపు పెడతారు. ఆ మొత్తాన్ని వ్యాపారంలో పెట్టుబడి పెట్టక పోవడం వల్ల, వ్యాపార కార్యాలు దెబ్బతినకుండా కావలసిన సొమ్మును సిద్ధం చేసుకోడానికి వీలవుతుంది. ప్రతీ సంవత్సరం పక్కకు తీసి పెట్టిన మొత్తాలపై వడ్డీ, వాస్తవంగా చక్రవడ్డీ వస్తుంది కాబట్టి, ప్రతీ సంవత్సరం అవసరమైన పెట్టుబడిని కింది విషయాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయిస్తారు.

(i) నిర్ణీత కాలానంతరం, కావలసినమొత్తం.

(ii) ఆ మొత్తం ఎంత కాలం తరవాత అవసరమవుతుంది.

(iii) ప్రతీ సంవత్సరం మొత్తాల (పెట్టుబడుల) మీద ఎంత వడ్డీ వస్తుంది.

వీటిని సింకింగ్ ఫండ్ పట్టీలను చూసి నిర్ణయిస్తారు.

BRAOU

## 22.2 సింకింగ్ ఫండ్‌లలోని రకాలు

సింకింగ్ ఫండ్ సంచిత మయ్యేది కావచ్చు, సంచితం కానిది కావచ్చు. సంచితం కాని సింకింగ్ ఫండ్ లలో వడ్డీని లెక్కలోకి తీసుకోము, నిర్ణీతకాలానంతరం కావలసిన మొత్తాన్ని ఎన్ని సంవత్సరాలలో ఏర్పాటు చేయాలో ఆ సంఖ్యతో భాగించి సాంవత్సరిక మొత్తాన్ని నిర్ణయిస్తారు. ఈ మొత్తాన్ని వ్యాపారం బయట పెట్టుబడి పెట్టినట్లయితే, కొంత వడ్డీని ఆర్జించడం జరుగుతుంది. అయితే, ఈ వడ్డీని ఫండ్‌కు కలపరు. ఇందువల్లనే సింకింగ్ ఫండ్ పద్ధతిని సంచితం కాని పద్ధతి అంటారు. ఈ వడ్డీని లాభనష్టాల ఖాతాకైనా క్రెడిట్ చేస్తారు, లేదా కొన్ని సమయాలలో తరవాత సంవత్సరం మొత్తాలను తగ్గించడానికైనా వినియోగిస్తారు. ఈ పద్ధతిని సాధారణంగా అవలంబించరు. సంచిత పద్ధతిలోనే సింకింగ్ ఫండ్ లను నిర్వహిస్తారు.

సంచిత పద్ధతిలో సింకింగ్ ఫండ్‌ను నిర్వహించడంలో ముఖ్య లక్షణాలేమంటే, సాంవత్సరిక మొత్తాన్ని నిర్ణయించడంలో వడ్డీని కూడా లెక్కలోకి తీసుకొంటారు. సాధారణంగా సింకింగ్ ఫండ్ నిధులతో ఏ సెక్యూరిటీలు కొనాలో ముందే నిర్ణయిస్తారు. కాబట్టి దానిపై లభించే వడ్డీ రేటెంతో కూడా ముందే తెలుస్తుంది. ఇంతకు ముందే చెప్పినట్లుగా సింకింగ్ ఫండు పట్టీలను చూసి సాంవత్సరిక మొత్తాలను నిర్ణయిస్తారు. వడ్డీ వసూలు అయినప్పుడు, ఆ మొత్తాన్ని సింకింగ్ ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేసి, అదే రేటు వడ్డీని సంపాదించే సెక్యూరిటీలలో తిరిగి పెట్టుబడి పెడతారు. ఈ పద్ధతి కొంచెం క్లిష్టమయినదైనా దీన్నే సాధారణంగా అవలంబిస్తారు. వడ్డీ ఫండ్‌లో సంచితమవుతూ ఉంటుంది కాబట్టి దీన్ని సంచిత సింకింగ్ ఫండ్ అనవచ్చు. అన్యథా చెప్పక పోతే అన్ని సింకింగ్ ఫండ్ లు సంచిత సింకింగ్ ఫండ్ లు అని భావించ వచ్చు. ప్రతీ సాంవత్సరిక మొత్తాలను వసూలైన వడ్డీతో పాటు అవిచ్ఛిన్నంగా తిరిగి పెట్టుబడి పెడతారు. కాబట్టి నిర్దిష్ట కాలానంతరం అవసరమైన సొమ్ము సిద్ధంగా ఉంటుంది.

**సింకింగ్ ఫండ్‌ను కల్పించడంలో ఉద్దేశం**

సింకింగ్ ఫండ్ కల్పించడం ఉద్దేశం తరిగే ఆస్తి పునః స్థాపనకు కావచ్చు లేదా ఒక బాధ్యత విమోచనకు కావచ్చు. రెండు సందర్భాలలోనూ నిర్ణీతకాలానంతరం కొంతస్థిరమైన మొత్తం అవసరమవుతుంది. తరిగే ఆస్తి పునఃస్థాపనకు, సింకింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేసిఉన్నట్లయితే (దీన్ని తరుగుదల ఫండ్ అనికూడా అంటారు) కావలసిన మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేయడంద్వారా కల్పిస్తారు. ఇట్లా ఎందుకు చేస్తారంటే ఆస్తి వాడుతూ ఉండటంవల్ల తరుగుతూ ఉంటుంది కాబట్టి ఆ తరుగుదల మొత్తం లాభనష్టాల ఖాతాలో కనిపించాలి. సింకింగ్ ఫండ్ ఏర్పాటు చేయడానికి మరొక కారణం అప్పును చెల్లించడానికి అప్పును చెల్లించడం ఖర్చుకాదు కాబట్టి, దీనికి కావలసిన మొత్తాలు లాభాలనుంచి లభిస్తాయని తలచి, దీనికోసం లాభనష్టాల వినియోగపు ఖాతాను డెబిట్ చేయవలసి ఉంటుంది.

రెండురకాల సింకింగ్ ఫండ్ లకు మరొక ముఖ్యమైన తేడా కూడా ఉంది. ఆస్తి పునఃస్థాపన కోసం ఏర్పాటు చేసిన సింకింగ్ ఫండ్ విషయంలో, సింకింగ్ ఫండ్‌ను, చివరలో, ఆస్తిఖాతాకు మళ్ళించి మూసివేస్తారు. ఎందుకంటే ఫండ్ ఖాతా తరుగుదల మొత్తాలను సూచిస్తూ ఉంటుంది కాబట్టి కాని అప్పును చెల్లించడానికి నిర్దేశించిన సికింగ్ ఫండ్ విషయంలో, ఫండ్ ఖాతాకు మూలధన విమోచన రిజర్వ్ ఫండు ఖాతాకు మళ్ళిస్తూ ముగిస్తారు. కారణం ఈ ఫండ్ లో మొత్తాలు పంపిణీ కాకుండా అట్టే పెట్టిన లాభాలు కాబట్టి.

అవగాహన ప్రశ్న – I

సింకింగ్ ఫండ్‌ను ఎందుకు కల్పిస్తారు ?

----------------------------------------------------------------------

----------------------------------------------------------------------

----------------------------------------------------------------------

----------------------------------------------------------------------

## 22.3 అకౌంటింగ్ విధానం

సింకింగ్ ఫండ్ వ్యవహారాలకు చిట్టా పద్దులను తెలుసుకొనేముందు, సింకింగ్ ఫండ్ పట్టీ ఒక భాగాన్ని చూద్దాం.

| సంవత్సరాలు | 3% | 4% | 5% |
|---|---|---|---|
| 3 | 0.323530 | 0.320349 | 0.317208 |
| 4 | 0.239027 | 0.235490 | 0.232012 |
| 5 | 0.188350 | 0.184627 | 0.180975 |

4 సంవత్సరాల తరవాత ఒక రూపాయి కావలసిఉంటే, అట్లాంటి పెట్టుబడులు సం॥నికి 4 శాతం వడ్డీ ఆర్జించేటట్లయితే, ప్రతీ సంవత్సరం పెట్టుబడి పెట్టవలసిన మొత్తం సింకింగ్ ఫండు పట్టీలను చూసి తెలుసుకొవచ్చు. అంటే రూ. 0.235490 అన్నమాట. అంటే ప్రతీ సంవత్సరం రూ. 0.235490, సం॥నికి 4 శాతం వడ్డీకి, నాలుగు సంవత్సరాలు పెట్టుబడి పెడితే నాలుగు సంవత్సరాల తరవాత ఆ మొత్తం రూ. 1/–కి సంచితమవుతుంది. ఇందులో ప్రతి సంవత్సరం వసూలయ్యే వడ్డీనికూడా అదే 4 శాతం రేటు వడ్డీకి వెంటనే తిరిగి పెట్టుబడి పెడుతూ ఉండాలి. ఉదాహరణకు నాలుగు సంవత్సరాల తరవాత ఒక లక్షరూపాయలు అవసరమవుతాయనుకొందాం. సాంవత్సరిక మొత్తాన్ని రూ. 0.235490 ను రూ.1,00,000 తో గుణించి తెలుసుకొంటారు. అంటే రూ. 23,549 అన్నమాట. ఆర్జించే వడ్డీరేటు ఎక్కువగా ఉన్నా, లేదా ఏకాలం తరవాత మొత్తంకావాలో అవి దీర్ఘంగా ఉన్నా, ప్రతీ సంవత్సరం పెట్టుబడి పెట్టవలసిన మొత్తం తక్కువగా ఉంటుంది. ఉదాహరణకు పెట్టుబడులు 5శాతం వడ్డీని ఆర్జించేటట్లయితే, 5 సంవత్సరాల అనంతరం మొత్తం (ఒక రూపాయి) కావలసివస్తే, సాంవత్సరిక మొత్తం రూ. 0.180975, రూ.1,00,000 5 సంవత్సరాల తరువాత కావలసి ఉంటే రూ. 0.180975×1,00,000= రూ. 18,097=50లు ప్రతీ సంవత్సరం, 5 శాతం వడ్డీకి, 5 సంవత్సరాలు పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

మొదటి సంవత్సరం చివరలో కింది చిట్టాపద్దులు అవసరమవుతాయి:

(a) ప్రతీ సంవత్సరం, మొత్తాన్ని తీసిఉంచడానికి

| | | | | |
|---|---|---|---|---|
| | లాభనష్టాల వినియోగపు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(సాంవత్సరిక మొత్తాన్ని తీసి ఉంచడానికి) | | | |

(b) తీసిఉంచిన మొత్తాన్ని పెట్టుబడి పెట్టినప్పుడు

| | | | | |
|---|---|---|---|---|
| | సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(పెట్టుబడులు కొన్నందుకు) | | | |

రెండో సంవత్సరం, తరువాత సంవత్సరాల చివర:

(a) పెట్టుబడులపై వడ్డీ వసూలయినప్పుడు

| | | | | |
|---|---|---|---|---|
| | బాంకు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ ఖాతా<br>(వడ్డీ వసూలైనందువల్ల) | | | |

BRAOU

(b) వడ్డీని సింకింగ్ ఫండ్ ఖాతాకు మళ్ళించడానికి

| | | | | |
|---|---|---|---|---|
| | సింకింగ్ ఫండ్ పెట్టుబడుల వడ్డీ పై ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(వడ్డీని మళ్ళించడానికి) | | | |

కొన్ని సమయాల్లో పై (a), (b) పద్దులకు బదులుగా, ఒకే పద్దును కూడా రాస్తారు. అది ఈ విధంగా ఉంటుంది.

| | | | | |
|---|---|---|---|---|
| | బాంకు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ వసూలుకు) | | | |

(c) సాంవత్సరిక మొత్తాన్ని తీసిఉంచడానికి

| | | | | |
|---|---|---|---|---|
| | లాభనష్టాల వినియోగపు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(సాంవత్సరిక మొత్తాన్ని తీసిఉంచడానికి) | | | |

(d) సాంవత్సరిక మొత్తం వసూలైన వడ్డీ రెండూ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి

| | | | | |
|---|---|---|---|---|
| | సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(పెట్టుబడులు కొన్నందుకు) | | | |

ఆఖరి సంవత్సరం తరవాత డిబెంచర్లు (లేదా ఆధిక్యపు వాటాలు) విమోచన చేయడానికి

పై నుదహరించిన (a), (b), (c) చిట్టాపద్దులు రాయాలి. (d) చిట్టాపద్దు అవసరం లేదు. ఎందుకంటే ఇక ఉన్న పెట్టుబడులను అమ్మి నగదు వసూలు చేసుకొని, విమోచన చేయాలి.

(a) పెట్టుబడుల పై నగదు వసూలైనప్పుడు

| | | | | |
|---|---|---|---|---|
| | బాంకు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా<br>(పెట్టుబడులు అమ్మగా నగదు వసూలుకు) | | | |

(b) పెట్టుబడుల అమ్మకం పై లాభం ఉంటే

| | | | | |
|---|---|---|---|---|
| | సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(లాభాన్నిమళ్ళించడానికి) | | | |

పెట్టుబడుల అమ్మకంపై నష్టం జరిగితే :

| | | | | |
|---|---|---|---|---|
| | సింకింగ్ ఫండ్ ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా<br>(నష్టాన్ని మళ్ళించడానికి) | | | |

BRAOU

(c) డిబెంచరుదారులకు మొత్తాన్ని చెల్లించడానికి

| | | | | |
|---|---|---|---|---|
| | డిబెంచర్ దారుల ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(డిబెంచర్లను విమోచన చేయడానికి) | | | |

పైన వివరించిన ఒక పద్దుకు బదులుగా, చెల్లింపును రాయడానికి కింద రెండు చిట్టా పద్దులను కూడా రాయవచ్చు:

| | | | | |
|---|---|---|---|---|
| | డిబెంచరు ఖాతా Dr.<br>To డిబెంచరు దారుల ఖాతా<br>(విమోచనకు డిబెంచరులను మళ్ళించడానికి) | | | |
| | డిబెంచరు దారుల ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(డిబెంచరు దారుల చెల్లింపుకు) | | | |

(d) సింకింగ్ ఫండ్ ఖాతాలోని నిల్వను మూలధన విమోచన రిజర్వు ఖాతాకు మళ్ళించడానికి:

| | | | | |
|---|---|---|---|---|
| | సింకింగ్ ఫండ్ ఖాతా Dr.<br>To మూల ధన విమోచన రిజర్వు ఖాతా<br>(డిబెంచర్ల విమోచనంపై, సింకింగ్ ఫండ్ నిల్వను మళ్ళించడానికి) | | | |

కింది ఉదాహరణ, సింకింగ్ ఫండ్‌కు సంబంధించి అకౌంటింగ్ విధానాన్ని సవివరంగా తెలియపరుస్తుంది.

**ఉదాహరణ – 1**
జనవరి 1, 1987 టి.డి.పి లిమిటెడ్, 3 సంవత్సరాల తరవాత సమ మూల్యానికి విమోచన చేసే, డిబెంచర్లను రూ. 1,00,000 లకు జారీ చేసింది. దీనికి ఒక సింకింగ్ ఫండ్ కల్పించి ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడిపెట్టే ఏర్పాటు ఉంది.

సింకింగ్ ఫండ్ పట్టీ ప్రకారం ప్రతి సంవత్సరం, 4 శాతం చక్రవడ్డీతో, రూ. 0.320349 పెట్టుబడి పెడితే, మూడు సంవత్సరాల తరవాత అది రూ. 1/- అవుతుంది.

కింది వాటిని ఊహించుకొని, చిట్టా పద్దులు ఇచ్చి సికింగ్ ఫండ్ ఖాతాను సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతాను చూపండి.

(a) వడ్డీ సంవత్సరానికొకసారి వసూలు అవుతుంది. ఆ మొత్తాన్ని సాంవత్సరిక, మొత్తంతో, వెంటనే తిరిగి పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.

(b) పెట్టుబడులు వేల రూపాయిలలో చేస్తారు (లభ్యమవుతాయి)

(c) పైనపేర్కొన్న కాలం తరవాత పెట్టుబడులను రూ. 100/- లాభానికి అమ్మి డిబెంచర్లను విమోచనం చేశారు.

4 శాతం వడ్డీతో, మూడు సంవత్సరాల తరవాత ఒక రూపాయి పొందడానికి అవసరమైన సాంవత్సరిక మొత్తం రూ. 0.320349.

రూ. 1,00,000 లకు సాంవత్సరిక మొత్తం రూ. 0.320349 × 1,00,000 = రూ. 32,034=90. దీన్ని దగ్గర రూపాయకు రూ.32,035/–గా సవరించడమైంది.

చిట్టా పద్దులు రాసేముందు, వాటిని ఆవర్జా ఖాతాలలో నమోదుచేసేముందు, అవసరమైన లెక్కింపులు చేసుకొంటే వీలుగా ఉంటుంది. లెక్కింపులను చేసి కింది పట్టీలో పొందు పరచడమైంది.

| తేదీ | సాంవత్సరిక మొత్తం | వడ్డీ | పెట్టుబడికి లభ్యంగా ఉన్న మొత్తం సొమ్ము | వాస్తవికంగా పెట్టుబడి పెట్టిన మొత్తం | పెట్టుబడి పెట్టని మిగిలిఉన్న మొత్తం | చేసిన పెట్టుబడుల సంచిత మొత్తం |
|---|---|---|---|---|---|---|
| | రూ. పై. | రూ. పై. | రూ. పై. | రూ. పై. | రూ. పై. | రూ. పై. |
| 31.12.1987 | 32,035 | -- | 32,035-00 | 32,000 | 35-00 | 32,000 |
| 31.12.1988 | 32,035 | 1,281-40 | 35-00<br>33,316-40 | 33,000 | 351-40 | 65,000 |
| 31.12.1989 | 32,035 | 2,600-00 | 351-40<br>34,635-00 | -- | 34,986-40 | -- |

సూచన

1. పెట్టుబడులు అమ్మతారు కాబట్టి, చివరి సాంవత్సరిక మొత్తాన్ని తిరిగి పెట్టుబడి పెట్టరు. లెక్కలో పెట్టుబడులు రూ. 100/– లాభానికి అమ్మినట్లుగా ఇచ్చారు. అంటే రూ. 65,000 ముద్రిత విలువగల పెట్టుబడులను రూ. 65,100కు అమ్మారు.

2. పెట్టుబడి పెట్టిన మొత్తం రూ. 65,000, పెట్టుబడి చేయకుండా చివరలో ఉన్న మొత్తం రూ. 34,986=40 కలిసి రూ. 99,986=40 మాత్రమే కాని ఆశించినట్లుగా రూ. 1,00,000 కాదు. కేవలం వేల రూపాయలలోనే పెట్టుబడి పెట్టడంవల్ల, మొత్తం సొమ్ము పెట్టుబడి కాకుండా ఉండి, కొద్ది తేడాకు ఆస్కారమిచ్చింది. ప్రతిరూపాయి క్రమంగా పెట్టుబడి పెడితే ఆ మొత్తం రూ. 1,00,000కు సంచితమయి ఉండేది.

BRAOU

చిట్టా

| తేదీ | వివరాలు | | | డెబిట్ | క్రెడిట్ |
|---|---|---|---|---|---|
| | | | | రూ. పై. | రూ. పై |
| 1987<br>జన. 1 | బాంకు ఖాతా<br>To డిబెంచర్ల ఖాతా<br>(డిబెంచర్లు జారీ చేయడానికి) | Dr. | | 1,00,000-00 | 1,00,000-00 |
| డిసెం. 1 | లాభనష్టాల వినియోగపు ఖాతా<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(డిబెంచర్ల విమోచనానికి, సాంవత్సరిక మొత్తాన్ని తీసి ఉంచడానికి) | Dr. | | 32,035-00 | 32,035-00 |

| | | | |
|---|---|---|---|
| " 31 | సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(వేల రూపాయలలో పెట్టుబడి పెట్టడానికి) | 32,000-00 | 32,000-00 |
| 1988<br>డిసెం. 31 | బాంకు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ ఖాతా<br>(రూ. 32,000ల పెట్టుబడులపై 4% చొప్పున వసూలైన వడ్డీకి) | 1,281-40 | 1,281-40 |
| " 31 | సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>( వడ్డీని సింకింగ్ ఫండుకు మళ్ళించడానికి) | 1,281-40 | 1,281-40 |
| " 31 | లాభనష్టాల వినియోగపు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(రెండో సాంవత్సరిక మొత్తాన్ని తీసి ఉంచడానికి) | 32,035-00 | 32,035-00 |
| " 31 | సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(వేల రూపాయలలో, సాంవత్సరిక మొత్తాన్ని వడ్డీని పెట్టుబడి పెట్టినందుకు) | 33,000-00 | 33,000-00 |
| 1989<br>డిసెం.31 | బాంకు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీఖాతా<br>(రూ. 65,000ల పెట్టుబడులపై 4% చొప్పున సంవత్సరాని వడ్డీ) | 2,600-00 | 2,600-00 |
| " 31 | సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(వడ్డీనిసింకింగ్ ఫండ్ ఖాతాకు మళ్ళించడానికి) | 2,600-00 | 2,600-00 |
| " 31 | లాభనష్టాల వినియోగపు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>(మూడోసారి ఆఖరి సాంవత్సరిక మొత్తాన్ని తీసి ఉంచడానికి) | 32,035-00 | 32,035-00 |
| " 31 | బాంకు ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా<br>(పెట్టుబడులను అమ్మగా వసూలైన మొత్తానికి) | 65,100-00 | 65,100-00 |
| " 31 | సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr.<br>To సింకింగ్ ఫండ్ ఖాతా<br>( పెట్టుబడులపై లాభాన్ని మళ్ళించడానికి) | 100-00 | 100-00 |
| " 31 | డిబెంచర్ల ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(డిబెంచర్ల విమోచనం చేయడానికి) | 1,00,000-00 | 1,00,000-00 |
| " 31 | సింకింగ్ ఫండ్ ఖాతా Dr.<br>To మూల ధన విమోచన రిజర్వ్ ఫండ్ ఖాతా<br>( సింకింగ్ ఫండ్‌లోని నిల్వను, మూలధన విమోచనరిజర్వు ఫండ్ ఖాతాకు మళ్ళించడానికి) | 1,00,086-40 | 1,00,086-40 |



B R A O U

ఆవర్జా

**సింకింగ్‌ఫండ్ ఖాతా**

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ. పై | | | రూ. పై. |
| 1987 డిసెం.31 | To తేల్చిననిల్వ | 32,035=00 | 1987 డిసెం.31 | By లాభనష్టాల వినియోగపు ఖాతా | 32,035=00 |
| | | 32,035=00 | | | 32,035=00 |
| 1988 డిసెం.31 | To తేల్చిన నిల్వ | 65,351=40 | జన. 1 | By తెచ్చిన నిల్వ | 32,035=00 |
| | | | డిసెం.31 | " సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ | 1,281=40 |
| | | | | " లాభనష్టాల వినియోగపుఖాతా | 32,035=00 |
| | | 65,351=40 | | | 65,351=40 |
| 1989 డిసె. 31 | మూలధన విమోచన రిజర్వు ఫండ్ ఖాతా | 1,00,086=40 | 1989 జన. 1 | తెచ్చిన నిల్వ | 65,351=40 |
| | | | డిసెం.31 | "సింకింగ్ ఫండ్ పెట్టుబడులపై వడ్డీ | 2,600=00 |
| | | | " 31 | "లాభనష్టాల వినియోగపుఖాతా | 32,035=00 |
| | | | " 31 | " సింకింగ్ ఫండ్ ఖాతా | 100=00 |
| | | 1,00,086=40 | | | 1,00,086=40 |

**సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా**

| Dr. | | | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| 1987 డిసెం.31 | To బాంకు ఖాతా | 32,000 | 1987 డిసెం.31 | By తేల్చిన నిల్వ | 32,000 |
| | | 32,000 | | | 32,000 |
| 1988 జన. 1 | "తెచ్చిన నిల్వ | 32,000 | 1988 డిసెం.31 | "తేల్చిన నిల్వ | 65,000 |
| డిసెం.31 | "బాంకు ఖాతా | 33,000 | | | |
| | | 65,000 | | | 65,000 |
| 1989 జన. 1 | "తెచ్చిన నిల్వ | 65,000 | 1989 డిసెం.31 | " బాంకు ఖాతా | 65,100 |
| డిసెం.31 | "సింకింగ్ ఫండ్ ఖాతా | 100 | | | |
| | | 65,100 | | | 65,100 |

సూచన

సింకింగ్ ఫండ్‌ను ప్రత్యేకంగా డిబెంచర్లను విమోచన చేయడం కోసం ప్రారంభిస్తే దాన్ని "డిబెంచర్ల విమోచననిధి" అని కూడా పిలవ వచ్చు. అట్లాంటప్పుడు "సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతా"ను "డిబెంచరు విమోచన నిధి పెట్టుబడుల ఖాతా" అని పిలవవలసి ఉంటుంది. అకౌంటింగ్ విధానంలో వేరే తేడా ఏమీలేదు.

## 22.4 సారాంశం

ఒక ప్రత్యేకమైన ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని సింకింగ్ ఫండ్‌ను కల్పిస్తారు. ఇది సాధారణమైన ఫండ్ కాదు. సింకింగ్ ఫండ్‌ను (i) ఒక ఆస్తి పునః స్థాపనకు అవసరమయ్యే మొత్తాలను సమకూర్చుకోడానికి గాని, (ii)ఒక అప్పు (ఉదా, డిబెంచర్లు)ను విమోచన చేసే నిమిత్తమై నిధులను సంచితం చేసుకోడానికి గాని కల్పిస్తారు. ప్రత్యేకించిన మొత్తాన్ని వ్యాపారం బయట పెట్టుబడి పెడుతారు. దీని వల్ల వ్యాపారానికి ఇబ్బంది ఏర్పడకుండా అవసరమైనప్పుడు నిధులను రాబట్టుకో వచ్చు.

సింకింగ్ ఫండ్ సంచితమయ్యేది కావచ్చు, సంచితంకానిది కావచ్చు. సంచితం కాని సింకింగ్ ఫండ్ లలో వడ్డీని లెక్కలోకి తీసుకోరు. సాధారణంగా సింకింగ్ ఫండ్ ను సంచిత పద్ధతిలోనే నిర్వహిస్తారు. సంచిత పద్ధతిలో సింకింగ్ ఫండ్‌ను నిర్వహించడంలో ముఖ్య లక్షణమేమిటంటే, సాంవత్సరిక మొత్తాన్ని నిర్ణయించడంలో వడ్డీని కూడా లెక్కలోకి తీసుకొంటారు. వడ్డీ వసూలు అయినప్పుడు, ఆమొత్తాన్ని సింకింగ్ ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేసి, అదే రేటు వడ్డీని సంపాదించే సెక్యూరిటీలలో తిరిగి పెట్టుబడి పెడతారు.

## 22.5 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. ఒక అప్పును విమోచనం చేయడానికి గాని, తరుగుతున్న ఆస్తిపునః స్థాపనకు గాని ఏదో ఒక నిర్దిష్టమైన ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని సింకింగ్ ఫండ్‌ను ప్రారంభిస్తారు.

## 22.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

(1) కింది వాటిని వివరించండి
  a) సింకింగ్ ఫండ్
  b) సింకింగ్ ఫండ్ లలోని రకాలు
(2) సింకింగ్ ఫండ్ అంటే ఏమిటి? దానినెందుకు కల్పిస్తారు?
(3) కింది వాటిని గురించి నీకేమి తెలుసు ?
  a) సింకింగ్ ఫండ్
  b) రిజర్వు ఫండ్

(B) వ్యాసరూప ప్రశ్నలు

(4) ఒక ఆస్తి పును స్థాపన కోసం కల్పించిన సింకింగ్ ఫండ్‌కు, ఒక బాధ్యతను తీర్చడానికి కల్పించిన దానికి గల భేదాన్ని తెలపండి.

**అభ్యాసాలు**

1. జనవరి 1, 1987న నిర్మాణ్ & నిర్మాణ్ లిమిటెడ్ వారు 4 సం॥ల తరువాత సమ మూల్యానికి విమోచన పద్ధతిలో, రూ. 10,00,000లకు డిబెంచర్లను జారీ చేశారు. దీనికోసం సింకింగ్ ఫండ్‌ను ఏర్పాటు చేసి, 5% వడ్డీ నిచ్చే ఆమోదించిన ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

   సింకింగు ఫండ్ పట్టిల ప్రకారం, 4 సం॥ల తరవాత రూ 1/- పొందడానికి 5% చక్ర వడ్డీతో ప్రతీ సంవత్సరాంతంలోనూ రూ. 0.232012 పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

   చిట్టా పద్దులు రాసి ఆవర్జాలో సింకింగ్ ఫండ్ ఖాతాను, సింకింగ్ ఫండ్ పెట్టుబడుల ఖాతాను కింది అంశాలను ఊహించుకొంటూ చూపండి.



B R A O U

(i) ప్రతీ సం॥ నికి వడ్డీ వసూలవుతుంది. వెంటనే సాంవత్సరిక మొత్తంతో బాటు తిరిగి పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.

(ii) ఆ పెట్టుబడులను, కాలాంతంలో రూ. 2,000/– ల నష్టానికి అమ్మి డిబెంచరులను విమోచనం చేశారు.

(జవాబు : పెట్టుబడులపై వసూలైన మొత్తం రూ. 7,29,417/- సింకింగ్ ఫండ్‌నుంచి మూలధన విమోచన రిజర్వునిధికి మళ్ళించింది రూ. 9,98,000-65).

2. జనవరి 1, 1986 న డి.జి.ఆర్.ఐ లిమిటెడ్ వారు, 5 సం॥ల తరవాత సమమూల్యానికి విమోచనం చేసే పద్ధతిపై రూ. 10,00,000 కు డిబెంచర్లను జారీ చేశారు. సింకింగ్‌ఫండ్ ఏర్పాటు చేయాలని నమ్మలేని సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టాలని తీర్మానించారు.

పెట్టుబడుల ధరపై 5% వడ్డీ వస్తుందని, వడ్డీ ప్రతీ సం॥నికి వస్తుందనీ, వెంటనే వందల రూపాయలలో పెట్టుబడి పెడతారనీ, 5 సం॥ల అనంతరం పెట్టుబడులను అమ్మగా రూ.3,000 లాభం వచ్చిందనీ ఊహించుకొని, చిట్టా పద్దులను రాసి, 5 సం॥లకు అవర్జా ఖాతాలను చూపండి.

సింకింగ్ ఫండ్ పట్టీల ప్రకారం, 5 సం॥ల తరవాత రూ.1/– పొందడానికి 5% చక్రవడ్డీతో, ప్రతీ సం॥ చివర రూ. 0.180975 పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

(జవాబు : పెట్టుబడులు అమ్మగా వసూలైన మొత్తం రూ. 7,83,000/– మూలధన విమోచన రిజర్వు ఖాతాకు మళ్ళించిన మొత్తం రూ. 10,02,990).

3. అరిహంత్ ప్రొడక్ట్సు లిమిటెడ్ వారి పుస్తకాల నుంచి జనవరి 1, 1989 న కింది నిల్వలు తీసుకోవడం జరిగింది.

| | రూ. |
|---|---|
| డిబెంచర్లు | 1,00,00,000 |
| డిబెంచరు విమోచన ఫండ్ | 90,12,065 |
| డిబెంచరు విమోచన ఫండ్, పెట్టుబడులు | 90,12,000 |

కింది అదనపు సమాచారం కూడా లభించింది :

(i) వ్యాపారం బయట పెట్టుబడి పెట్టడానికి ప్రతీ సం॥రం తీసి ఉంచే మొత్తం రూ. 5,35,000.

(ii) పెట్టుబడులను రూ. 4,000/– నష్టానికి అమ్మారు.

అమ్మకపు వసూళ్ళతో డిబెంచర్లను విమోచనం చేశారు. చిట్టా పద్దులు రాసి అవర్జా ఖాతాలను చూపండి.

(జవాబు : మూలధన విమోచన రిజర్వు ఫండ్ ఖాతాకు మళ్ళించిన మొత్తం రూ. 99,93,665/-).

## 22.7 పదకోశం

1. సింకింగ్ ఫండ్ : ఒక ఆస్తి పునఃస్థాపనకు గాని, ఒక అప్పును విమోచనం చేయడానికి గాని ప్రారంభించిన ఒక ప్రత్యేక ఫండ్.

రచన, అనువాదం : ఆచార్య వి.విశ్వనాధం

BRAOU

# భాగం – 23 : తరుగుదల

విషయక్రమం

23.0 ఉద్దేశాలు
23.1 పరిచయం
23.2 స్థిరాస్తులలో రకాలు
23.3 తరుగుదల–అర్థం
23.4 తరుగుదల, తత్సంబంధమైన భావనలు
  23.4.1 తరుగుదల – లాభాలు
  23.4.2 తరుగుదల – హెచ్చు తగ్గులు
  23.4.3 తరుగుదల – ఋస్తత
  23.4.4 మరమ్మతులు – పునఃస్థాపన, తరుగుదల
  23.4.5 తరుగుదల, తగ్గింపు ఎమార్టైజేషన్, శిథిలాలు
23.5 తరుగుదలను ఏర్పాటు చేయడంలో ఉద్దేశాలు
23.6 తరుగుదలకు కారణాలు
23.7 తరుగుదలను ప్రభావితం చేసే ముఖ్యాంశాలు
23.8 సారాంశం
23.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు
23.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
23.11 పదకోశం

## 23.0 ఉద్దేశాలు

ఈ భాగంలో తరుగుదల అర్థాన్ని, కారణాలను, ఇతర సంబంధిత విషయాల గురించి వివరించడమైంది.

ఈ భాగం చదివిన తరవాత మీరు :

- తరుగుదల అర్థాన్ని వివరిస్తారు
- తరుగుదలకు కారణాలను గుర్తిస్తారు.
- తరుగుదలకు కొన్ని ఇతర అకౌంటింగ్ భావనలకు గల సంబంధాన్ని గురించి తెలుసు కొంటారు.

BRAOU

## 23.1 పరిచయం

పునః స్థాపనకు ఏర్పాటుకోసం సాంప్రదాయిక అభిప్రాయం ప్రకారం తరుగుదలను, తరుగుదల పొందే ఆస్తుల పునః స్థాపనకు ఏర్పాటుకోసం ఉద్దేశించడం జరిగింది. అందువల్ల ఎప్పుడు ఏర్పాటు చేయాలో, ఎప్పుడు అవసరంలేదో, యాజమాన్యానికి వదిలివేయడమైంది. సహజంగా వారు, లాభాలున్నప్పుడు తరుగుదల ఏర్పాటు చేసేవారు. నష్టాలున్న సంవత్సరాలలో చేసేవారు కారు. 1956 వ సంవత్సరపు కంపెనీ చట్టం కూడా డివిడెండ్లను చెల్లించేముందు మాత్రం, తరుగుదల ఏర్పాటు చేయాలని ఆదేశించింది. తరుగుదల ముందు లాభాలు, తరుగుదల తరవాత లాభాలు అని చూపే అకౌంటింగ్ అలవాటు కూడా, కొంతమంది దాన్ని లాభాల వినియోగంగా అభిప్రాయపడే వారనే విషయాన్ని ధృవపరుస్తోంది. ఆధునిక కాలంలోని అభిప్రాయం పూర్తిగా విరుద్ధంగా ఉంది. అన్ని స్థిరాస్తులను 'భవిష్యత్ సేవలు'గా తీసుకొని, వాటిని ఆ ఆస్తుల ఆర్థిక జీవిత కాలంలో (అంచనా కట్టిన ఉపయోగపడేకాలం) ఆ సంస్థ ఉపయోగించుకోవాలి. అందువల్ల పెట్టుబడి మొత్తాన్ని ఆర్థిక జీవిత కాలంలో క్రమపద్ధతిలో విభజించాలి. ప్రతీ సంవత్సరానికి ఖర్చు రాసే ఆ మొత్తాన్ని తరుగుదల అంటారు. (ఆస్తి ఖరీదులో ముగిసిన భాగం) గణకులు స్థిరాస్తుల వ్యయాన్ని రాబట్టుకోడానికి ఉపయోగించే పద్ధతి.

లెక్కలలో తరుగుదల రాయడం జరిగే మార్పులు.

(i) స్థిరాస్తి విలువను, దాన్ని ఉపయోగించిన మేరకు తగ్గిస్తుంది.
(ii) సంస్థ లాభాలను తగ్గిస్తుంది. (నష్టాలున్నట్లయితే, అంతమేరకు నష్టాన్ని పెంచుతుంది)
(iii) ఆస్తి అప్పుల పట్టీలో స్థిరాస్తి న్యాయమైన, నిజమైన విలువను చూపడానికి వీలవుతుంది.
(iv) ఆస్తి జీవితకాలానంతరం, పునఃస్థాపన కవసరమైన మొత్తాలను సమకూరుస్తుంది.

## 23.2 స్థిరాస్తులలోని రకాలు

స్థిరాస్తుల వ్యయాన్ని వాటి నుంచి పొందే ప్రయోజన కాలానికి విస్తరించాలనే దృక్పథంతో, స్థిరాస్తులను కింది రకాలుగా వర్గీకరించవచ్చు.

a. కనిపించే స్థిరాస్తులు : ఈ ఆస్తులకు ఒక రూపం ఉంటుంది.

ఉదా: భూమి, భవనాలు, యంత్రాలు మొ॥. (భూమి అపరిమితకాలం ఉంటుంది. కాబట్టి దానికి తరుగుదల కట్టరు).

b. కనిపించని స్థిరాస్తులు : ఈ ఆస్తులకు స్థూలమైన రూపం లేదు. ఉదా: పేటెంట్లు, కాపీరైట్లు, ట్రేడు మార్కులు, గుడ్ విల్ మొ॥.

## 23.3 తరుగుదల - అర్థం

తరుగుదల విషయం గణకుల చేతులలో ఆలోచనలతో కూడిన విధానం పొందినట్లు లేదు. వారు ఎక్కువగా అభ్యాసకర విషయములపై కేంద్రీకరించారుగాని, సిద్ధాంత రీత్యా అంత ఆలోచించలేదు. అందువల్లనే సాధారణంగా వారందరూ అసంతృప్తి కరమైన నిర్వచనాలనే ఇచ్చారు. వారు ఇచ్చిన కొన్ని నిర్వచనాలను పరిశీలిద్దాం.

ఎల్.సి. క్రాపర్ తరుగుదలను ఈ విధంగా నిర్వచించారు :
"వాడుకలో అరగడం వల్ల, కాలం గడవడం వల్ల, లుప్తత వల్ల, అట్లాంటి ఇతర కారణాల వల్ల ఆస్తి ఆర్థిక విలువలో కలిగే తగ్గింపే తరుగుదల. ఇది క్రమంగా జరిగే తగ్గింపు కాని హఠాత్తుగా జరిగే నష్టంగాని, విలువలో తగ్గింపుగాని కాదు".

పై నిర్వచనంలో 'ఆర్థిక విలువ' అంటే స్పష్టంగా లేదు. అది కొన్న ధరో, మార్కెటు విలువో పుస్తక విలువో అర్థంకాదు.

జె.ఎన్.కార్టర్ నిర్వచనం ఇట్లా ఉంది :
"ఏ కారణం వల్లనైనా ఒక ఆస్తి విలువలో జరిగే క్రమమైన తగ్గింపే తరుగుదల".

తరుగుదల అంటే శాశ్వతంగా క్రమంగా, నిరంతరం పుస్తక విలువ పడుతూ ఉండాలి. పై రెండు నిర్వచనాలు దీన్ని దృష్టిలోకి తీసుకోలేదు. అంతేకాకుండా, విలువలో జరిగే ప్రతీ సంకోచమూ తరుగుదల అనిపించుకోదు.

హార్న్‌గ్రేన్ ఈ విధంగా నిర్వచించారు :

"ఆస్తుల ఉపయోగం వల్ల ప్రయోజనం పొందే కాలాలకు ప్లాంటు, ఆస్తి, ఉపకరణాలకు కేటాయించిన మూలధరే తరుగుదల. (....ఎకౌంటింగ్ ఫర్ మేనేజిరియల్ కంట్రోల్)

ఈ నిర్వచనంలో మూలధరను తీసుకోవడమైంది, పుస్తక విలువను తీసుకోలేదు.

తరుగుదల లెక్కించడంలో ఉద్దేశం ఆస్తి అసలు విలువను మార్కెటు ధరస్థాయికి తగ్గించటం కాదు. నిజానికి ఒక స్థిరాస్తి సహజంగా తిరిగి అమ్మడానికుద్దేశించింది కాదు. అందువల్ల మార్కెటు విలువతో సంబంధంలేదు. ఆస్తి పుస్తక

B R A O U

విలువ ఒక్కొక్కప్పుడు మార్కెటు విలువకంటె ఎక్కువగా ఉంటుంది. ఒక్కొక్కప్పుడు తక్కువగా ఉంటుంది. తరుగుదలకు స్థిరాస్తి కొన్న ధరతోనూ, ఇతర సేకరణ, స్థాపన మొ॥ వ్యయాలతో ప్రత్యక్ష సంబంధముంది. ఒక్క పునర్మూల్యాంకన పద్ధతిలో తప్ప, తరుగుదలను స్థిరాస్తులపై స్వాభావిక తగ్గుదలగా తీసుకోవలసిన అవసరం లేదు. కొన్న ధర, మార్కెటు విలువ స్వాభావిక అరుగుదల వంటి వాస్తవిక విషయాలతో తరుగుదలకు ప్రత్యక్ష సంబంధంలేదు. స్థిరాస్తి పుస్తక విలువతో దానికి ప్రత్యక్ష సంబంధముంది. అందువల్ల సులభమైన పదాలలో తరుగుదల అంటే స్థిరాస్తి పుస్తక విలువలో శాశ్వతమైన అవిచ్ఛిన్నమైన క్రమమైన తగ్గింపుగా నిర్వచించవచ్చు.

## 23.4 తరుగుదల తత్సంబంధమైన భావనలు

ఇప్పుడు తరుగుదలకు, కొన్ని ఇతర అకౌంటింగ్ భావనలకు గల సంబంధం గురించి తెలుసుకొందాం.

### 23.4.1 తరుగుదల–లాభాలు

తరుగుదల స్థిరాస్తి పుస్తక విలువలో ఒక భాగం. దీన్ని ఆ కాలానికి సంబంధించిన లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తారు. దీన్ని బట్టి తరుగుదలను ఖర్చు రాస్తే తప్ప, నికర లాభాన్ని లెక్కించలేమని అర్థమవుతోంది.

### 23.4.2 తరుగుదల – హెచ్చుతగ్గులు

తరుగుదలను హెచ్చుతగ్గులుగా భ్రమపడే అవకాశముంది. హెచ్చుతగ్గులు అంటే మార్కెటు ధరలో తాత్కాలికంగా జరిగే మార్పులు, తరుగుదలకూ వీటికీ కింది విధంగా స్పష్టమైన తేడా ఉంది.

i) తరుగుదల శాశ్వతమైనది. హెచ్చుతగ్గులు తాత్కాలికమైనవి.

ii) తరుగుదల అవిచ్ఛిన్నంగా జరిగే లక్షణం కలది. హెచ్చు తగ్గులు అలాంటివి కావు.

iii) తరుగుదల విలువలో ఏర్పడే తగ్గింపు, కాని మార్పులు (హెచ్చు తగ్గులు) పెరుగుదలా కావచ్చు, తగ్గింపూ కావచ్చు.

iv) తరుగుదలకు పుస్తక విలువతో సంబంధముంటే, హెచ్చుతగ్గులకు మార్కెటు విలువతో సంబంధముంది.

BRAOU

### 23.4.3 తరుగుదల – లుప్తత

ఒక వస్తువుతో స్వాభావికమైన సంబంధం లేకుండా, తరవాత కొత్త వస్తువులు కనుక్కోడం వల్ల, పద్ధతులలో మార్పు వల్ల, శాసనాల వల్ల ఉపయోగం లోపించినట్లయితే దాన్ని లుప్తత అంటాం. ఉదాహరణకు, యూనిటుకు ఉత్పత్తి ఖర్చు తగ్గించే ఒక కొత్త ఆస్తిని మార్కెటులో ప్రవేశపెట్టారనుకోండి. ఆ ఆస్తి పాత రూపానికి విలువ హఠాత్తుగా పడి పోతుంది. పాత రూపానికి హఠాత్తుగా పడిపోయిన విలువను లుప్తత అంటారు. దీనికి తరుగు దలకు తేడా ఉంది. తరుగుదల వాడుకలో సంభవించే నష్టం.

### 23.4.4 మరమ్మతులు, పునఃస్థాపన, తరుగుదల

ఒక స్థిరాస్తిని కొన్నప్పుడు తరుగుదలకు, మరమ్మతులకు, పునఃస్థాపనకు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఈ భావనల మధ్య తేడా తెలియకపోవడం వల్ల తరచుగా పొరపాట్లు దొర్లడం జరుగుతుంది.

మరమ్మతులను, నవీకరణాలను నిర్వహణ అంటారు. ఆస్తిని పనిచేసే స్థితిలో ఉంచాలి. అందుకోసం మరమ్మతులకు, నవీకరణాలకు కొంత మొత్తం ఖర్చు చేయవలసి వస్తుంది. ఆ మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాయవలసి ఉంటుంది. మరమ్మతులకు తరుగుదలకు సంబంధంలేదు. ఈ రెండు భావనలు వేరు. తరుగుదల అంటే ఆస్తి విలువలో అదృశ్యమైపోయిన భాగం. మరమ్మతుల విషయంలో మూడో వ్యక్తికి నగదు చెల్లించవలసివస్తే, తరుగుదలకు కేవలం పుస్తకాలలో పద్దు మాత్రమే అవసరం. మరమ్మతులు, తరుగుదలా రెండూ వేరు. ఒక దానితో ఒకటి కలవవు. తరుగుదల వల్ల, మరమ్మతుల అవసరం తొలగదు.

ఆస్తి కొన్ని సంవత్సరాలు ఉపయోగించిన తరవాత నిరుపయోగమైంది అవుతుంది. ఒక కొత్త ఆస్తితో దాన్ని పునఃస్థాపన చేయాలి. పాత ఆస్తి నిరుపయోగమైనప్పుడు కొత్త ఆస్తిని కొనేందుకు తగిన ఏర్పాటు చేయాలి. దీన్ని పునఃస్థాపన ఏర్పాటు అంటారు. కేవలం తరుగుదల తీసివేసినంత మాత్రాన పునఃస్థాపనకేమీ ఏర్పాటు అవదు.

ఆస్తిని సరిగ్గా పనిచేసే స్థితిలో ఉంచడానికి మరమ్మతులు అవసరమవుతాయి. అదృశ్యమైన మూలధనాన్ని లెక్కలోకి తీసుకొనేందుకు తరుగుదలను రద్దు చేయవలసి ఉంటుంది. భవిష్యత్తులో అవసరమైన మొత్తానికు పునఃస్థాపన ఏర్పాటు చేయవలసి ఉంటుంది. మరమ్మతులకు వర్తమానంతోనూ, తరుగుదలకు గతంతోనూ, పునఃస్థాపనకు భవిష్యత్తుతోనూ సంబంధం ఉంది.

### 23.4.5 తరుగుదల, తగ్గింపు, ఎమార్టైజేషన్, శిథిలాలు

ఒక ఆస్తి విలువను కేటాయించడానికి సాధారణంగా తరుగుదల అని వాడతారు. కాని వాడుకలో వివిధ రాకలైన ఆస్తులను వివరించడంలో వివిధ పదాలు ఉపయోగంలో వచ్చాయి. స్వాభావికమైన ఆస్తి అంతమైన ఉపయోగాన్ని నమోదు చేయడానికి "తరుగుదల" అంటారు. (ఉ : భవనాలు, యంత్రాలు మొ॥)

'తగ్గింపు'(Depletion) సహజ వనరులు ఖాళీ అవడాన్ని కొలవడానికి వాడతారు. ఉదా : నూనె బావులు, రాతిగనులు, బొగ్గుగనులు మొ॥. తరుగుదలకు తగ్గింపుకు భేదముంది. మొదటిది ఆస్తి సేవాశక్తిలో తగ్గింపును వివరించగా రెండోది తగ్గిపోయిన పరిమాణాన్ని వివరిస్తుంది.

దీర్ఘకాలిక కనిపించని ఆస్తులలో పెట్టుబడిని రద్దు చేసే విధానాన్ని ఎమార్టైజేషన్ అంటారు. ఉదా: కౌలుదారీలు, పేటెంట్లు, కాపీరైట్లు, భారీ వ్యవస్థా ఖర్చులు.

ఒక్కొక్కప్పుడు ఆస్తులను కొంత ప్రత్యేక కాలానికి లీజుపై తీసుకొంటారు. ఆ లీజు కాలం ముగిసిన తరువాత ఆ ఆస్తిని యజమానికి తిరిగి అప్పగించాలి. వాపసు చేసే టప్పుడు ఆ యజమాని, కౌలుకు ఇచ్చినప్పుడు ఆస్తి ఏ స్థితిలో ఉందో, ఆ స్థితిలోనే వాపసు చేయమని కోరవచ్చు. ఆస్తిని తిరిగి సరియైన స్థితికి తీసుకురావడానికి అవసరమైన మొత్తాన్ని శిథిలాలు అంటారు. అట్లాంటి వ్యయాలను భర్తీ చేసుకొనేందుకు కౌలు దారులు ప్రతీ సంవత్సరం కొంత మొత్తాన్ని తీసి వేరుగా ఉంచుతారు. లేదా యథాస్థితికి తీసుకురావడానికి అవసరమయ్యే మొత్తాన్ని కౌలుదారీ ఆస్తి వ్యయానికి కలిపి, ఆ కలిపిన మొత్తంపై ప్రతి సంవత్సరం తరుగుదల లెక్కిస్తారు.

**అవగాహన ప్రశ్నలు – 1**

(i) కింది వాటిలో ఏ కారణం వల్ల తరుగుదల సంభవిస్తుంది

a) ద్రవ్యం విలువ తగ్గడం వల్ల
b) భౌతికమైన అరుగుల తరుగులు
c) ఆస్తి మార్కెట్ విలువ పడిపోవడం వల్ల

(ii) తరుగుదలను ఖాతా పుస్తకాలలో చూపించడం వల్ల లాభం పై ఎలాంటి ప్రభావం ఉంటుంది .

a) లాభం తగ్గుతుంది
b) నష్టం తగ్గుతుంది
c) లాభాలలో మార్పు ఏమీ ఉండదు

(iii) తరుగుదలను ఏ రకమైన ఆస్తిపైన ఏర్పాటు చేస్తారు

a) స్థిరాస్తులు
b) కృత్రిమ ఆస్తులు
c) ప్రస్తుత ఆస్తులు

BRAOU

(iv) తరుగుదలకు, తగ్గింపుకు మధ్య గల భేదాన్ని తెలపండి.

------------------------------------------------------------

------------------------------------------------------------

------------------------------------------------------------

## 23.5 తరుగుదలను ఏర్పాటు చేయడంలో ఉద్దేశాలు

ఇంతకు ముందే చెప్పినట్లుగా ప్రతీ సంవత్సరం స్థిరాస్తిపై న్యాయమైన మొత్తాన్ని, కింది కారణాలవల్ల తరుగుదలగా ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

i) ఒక కాలానికి సంబంధించిన లాభాలను తెలుసుకోడానికి.
ii) ఆస్తి అప్పుల పట్టీలో సరయిన ఆర్థిక స్థితిని చూపించడానికి.
iii) సరయిన ఉత్పత్తి ఖర్చును తెలుసుకోడానికి, ఉత్పత్తి ఖర్చులో తరుగుదలను కూడా తీసుకోడానికి.
iv) ఆస్తి జీవిత కాలానంతరం, ఆ ఆస్తి పునఃస్థాపన కోసం అవసరమైన నిధులను సమకూర్చుకోడానికి.
v) మూలధనం సడలకుండాఉండటానికి, స్థిరాస్తి వ్యయాన్ని దాని ఉపయోగకర జీవితంపై రాబట్టుకోడానికి.
vi) సంస్థ నగదు వనరులను (తరుగుదల మొత్తం వరకు) డివిడెండ్లుగా పంపిణీకాకుండా భద్రపరచుకోడానికి (తరుగుదలను ఖర్చు రాసినప్పుడు లాభాలు తగ్గుతాయి).
vii) లాభాలపై చెల్లించవలసిన పన్నును ఆదా చేసుకోడానికి (తరుగుదల మొత్తానికి లాభాలు తగ్గుతాయి కాబట్టి, ఆదాయపు పన్ను చట్టం ప్రకారం తరుగుదలను తగ్గింపుగా అనుమతిస్తారు.)
viii) ఉపయోగించిన ఆస్తిని అమ్మితే ఇంచుమించు ఎంత మొత్తం వస్తుందో అవగాహన చేసుకోడానికి.

## 23.6 తరుగుదలకు కారణాలు

తరుగుదల ఏర్పడటానికి ముఖ్యకారణాలు :

i) భౌతిక కారణాలు : యంత్రాలు, భవనాలు మొదలయిన కనిపించే ఆస్తులను గాలి, వర్షం, సూర్యుడు వంటి ప్రకృతి శక్తులకు తెరచి ఉంచడం వల్ల, ఉపయోగించడం వల్ల, హరించడవల్ల, త్రుప్పుపట్టడం వల్ల, నశించడంవల్ల, చెడిపోవడం వల్ల అరుగుదల సంభవిస్తుంది.

ii) ఆర్థిక కారణాలు : ఒక్కొక్కప్పుడు ఆస్తి మంచి భౌతిక స్థితిలో ఉన్నప్పటికి కొంత కాలం ఉపయోగించక పోవచ్చు. దీనిక కారణం లుప్తత కావచ్చు, చాలక పోవచ్చు. లుప్తత వల్ల ఆస్తి పనికి రాకుండా పోవచ్చు. చాలక పోవడం వల్ల బారీ పరిమాణపు ఆస్తిని సేకరించడం వల్ల పాత ఆస్తిని ఉపయోగించక పోవచ్చు. ఆస్తిని పనికి రానిదిగా రద్దు చేయనప్పటికి నిరుపయోగమవుతుంది.

iii) కాలానికి సంభందించిన కారణాలు : కాలం గతించిన కొద్దీ కొన్ని కనిపించని కారణాలు ఆస్తుల విలువ తగ్గిపోతూ ఉండవచ్చు. కొంత స్థిరమైన కాలానికి కౌలుకు తీసుకోవచ్చు. ఆ ఆస్తి విలువ (కౌలు కు చెల్లించిన మొత్తం) కాలం గతించిన కొద్దీ ప్రతీ సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. ఈ ఆస్తులు ఉపయోగానికై చేసే ఏర్పాటును తరుగుదల అనకపోవచ్చు. ఎమార్టైజేషన్ అనవచ్చు.

vi) తగ్గింపు (డిప్లేషన్) : కొన్ని ఆస్తులకు తగ్గే లక్షణాలు ఉంటాయి. గనులు, రాతి గనులు, నూనె బావులు, వంటి సహజ వనరులు వాటి నుంచి వస్తువులను త్రవ్వి తీసుకోవటం వల్ల తగ్గిపోతూ ఉంటాయి. తరిగిపోయే లక్షణం ఉన్న ఈ ఆస్తుల ఉపయోగానికై చేసే ఏర్పాటును తగ్గింపులకై ఏర్పాటు అనవచ్చు.



BRAOU

**అవగాహన ప్రశ్న - 2**

**తరుగుదలకు గల కారణాలను తెలపండి :**

## 23.7 తరుగుదలను ప్రభావితం చేసే ముఖ్యాంశాలు

తరుగుదల లెక్కింపు విధానంలో మొట్టమొదట తెలుసుకోవలసింది తరుగుదల రాయవలసిన మొత్తం సొమ్ము. తరవాత ఆ మొత్తం తరుగుదలను ఆ ఆస్తి ఆర్థిక జీవిత కాలంపై రాబట్టుకోవడం. ఈ రెండో విషయాన్ని తరవాత భాగంలో వివరించడమైంది. మొట్టమొదటి విషయంలో తరుగుదల మొత్తాన్ని ఈ క్రింది అంశాలు ప్రభావితం చేస్తాయి.

i) స్థిరాస్తి అసలు ధర (అంటే కొన్న ధర, ఫ్రైట్, స్థాపన ఖర్చులు మొదలైనవి).

ii) ఒక్కొక్కప్పుడు ఆస్తి ఉపయోగకర జీవితకాలంపై మరమ్మతులకయ్యే ఖర్చును అంచనా వేసి, దాన్ని కూడా లెక్కలోకి తీసుకొంటారు.

iii) ఆస్తి సమర్థవంతమైన లేదా ఉపయోగకరమైన జీవిత కాలం, (ఆ కాలం తరవాత ఆ ఆస్తిని పనికి రానిదిగా నిర్ణయించడమవుతుంది)

iv) అంచనా కట్టిన శేష విలువ : ఆస్తి మంచి ఉపయోగకరమైన జీవితకాలం ముగిసిన తరవాత కొంతమొత్తం వసూలు అవుతుంది. దీన్ని తుక్కు విలువ, శేష విలువ అంటాం.

v) పెట్టుబడిపై వడ్డీ: ఆస్తిని కొనడానికి పెట్టిన మొత్తాన్ని వేరే పెట్టుబడులలో ఉంచితే కొంత ఆదాయాన్ని సంపాదించేది. ఈ స్థిరాస్తిలో పెట్టుబడి పెట్టడం వల్ల ఆ ఆదాయాన్ని కోల్పోయాం. కొన్ని తరుగుదల పద్ధతులలో దీన్ని కూడా లెక్కలోకి తీసుకొంటారు.

vi) లుప్తత : కొత్త వస్తువులు కనుక్కోవడం వల్ల ఆస్తి లుప్తత పొందే అవకాశాన్ని కూడా దృష్టిలోకి తీసుకోవాలి. ఆస్తి ఉపయోగకరకాలంలో ఎంత తరుగుదల రాయాలంటే అట్టి కాలం ముగిసిన తరువాత ఏర్పాటు చేసిన తరుగుదల, శేష విలువ రెండూ కలిపి అసలు వ్యయానికి సమానమవ్వాలి. అంటే ఉపయోగ కర జీవిత కాలాంతానికి ఆస్తి విలువ శేష విలువకు తగ్గిపోయేంత మొత్తాన్ని తరుగుదలగా తీసుకోవాలి.

అయితే ఆస్తి ఉపయోగకర జీవిత కాలాన్ని లెక్కించడం చాలా కష్టం. అంతే కాకుండా అది ఆస్తిని ఉపయోగించడం పై ఆధారపడి ఉంటుంది. యంత్రాన్ని నడిపేవారు కూడా జాగ్రత్తగా నడిపేవారుండవచ్చు. అజాగ్రత్తగా నడిపేవారుండవచ్చు. మూడో విషయమేమిటంటే తరుగుదల, ఆస్తిని ఎంత జాగ్రత్తగా నిర్వహించామో దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. అంటే నిర్వహణకు, మరమ్మతులకు ఖర్చు చేసిన మొత్తంపై కూడా ఆధారపడి ఉంటుంది. నాలుగో విషయమేమిటంటే ఆస్తి ఉపయోగకర కాలానంతరపు శేషవిలువను సరిగా అంచనా కట్టలేం. అందువల్ల తరుగుదలమొత్తం కొన్ని ఊహలపై, అంచనాలపై ఆధారపడి ఉంటుంది.

BRAOU

## 23.8 సారాంశం

తరుగుదల శాశ్వతంగా, అవిచ్ఛిన్నంగా, క్రమంగా స్థిరాస్తి పుస్తకవిలువలో జరిగే తగ్గుదల.

ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులను వాటి నిజమైన, న్యాయమైన విలువకు చూపించాలి. అదేవిధంగా ఒక సంస్థ ఆ కాలపు వ్యయాలకు, నష్టాలకు ఖర్చు రాయాలి. అందువల్ల ప్రతీ సంవత్సరం తరుగుదలను ఆ సంబంధిత లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాయాలి.

ఆస్తిని బాగా పనిచేసే స్థితిలో ఉంచడానికి ఆ ఆస్తి మరమ్మతుల కోసం కొంత సొమ్ము ఖర్చు చేయవలసి ఉంటుంది. ఆ మొత్తాన్ని ఆ లాభనష్టాల ఖాతకు, తరుగుదలే కాకుండా, ఖర్చు రాయాలి.

ఒక ఆస్తి చాలా పాతదైనప్పుడు(వయస్సు మీరినప్పుడు) కొత్త ఆస్తితో పునఃస్థాపన చేయవలసి ఉంటుంది. అయితే దీని వల్ల ఆర్థిక వనరులపై యిబ్బంది ఉండకూడదు. సాధారణంగా పనిజరిగే తీరు దెబ్బతినకూడదు.

తరుగుదలకు ముఖ్య కారణాలు : భౌతిక కారణాలు, ఆర్థిక కారణాలు, కాలం కారణాలు, తగ్గింపు కారణాలు, మొదలైనవి.

తరుగుదలపై ఆస్తి ధర, దాని ఉపయోగకర జీవితకాలం అంచనా కట్టిన తుక్కు విలువ, ఉప్పెత ప్రభావం ఉంటుంది.

## 23.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

(1) (i) భౌతిక అరుగులు తరుగులు
(ii) లాభం తగ్గుతుంది.
(iii) స్థిర ఆస్తులు
(iv) ఆస్తి సేవాశక్తిలో తగ్గింపును తరుగుదల అంటారు. సహజ వనరులు ఖాళీ అవడాన్ని 'తగ్గింపు' అంటారు.
ఉదా :– మానెబావులు, బొగ్గు గనులు మొదయినవి.

(2) (a) భౌతిక కారణాలు (b) ఆర్థిక కారణాలు
(c) కాలానికి సంబంధించిన కారణాలు (d) తగ్గుదల (డిప్లెషన్) కారణాలు

## 23.10 మాదిరి పరీక్షాప్రశ్నలు

A) చిన్న ప్రశ్నలు

(1) తరుగుదల అంటే నిర్వచించండి.
(2) కింది వాటిని వివరించండి
(a) ఎమర్టైజేషన్
(b) ఉప్పెత
(3) తరుగుదలకు గల కారణాలేమిటి?
(4) కనిపించే స్థిరాస్తులు, కనిపించని స్థిరాస్తులు అంటే ఏమిటి?
(5) తరుగుదలను ఏర్పాటు చేయడంలో గల ఉద్దేశాలేమిటి?
(6) తరుగుదలకు, తగ్గుదలకు మధ్యగల భేదాన్ని తెలపండి.

BRAOU

(B) వ్యాసరూప ప్రశ్నలు

(7) కింది వాటిని వివరించండి.
(a) హెచ్చు తగ్గులు
(b) ఎమార్టైజేషన్
(c) లుప్తత
(d) తగ్గుదల
(8) తరుగుదల అంటే ఏమిటి? తరుగుదలను ప్రభావితం చేసే ముఖ్యాంశాలేవి?
(9) తరుగుదలకు, లుప్తతకు తేడాఏమి? అవి ఎట్లా జరుగుతాయి ?
(10) తరుగుదలను నిర్వచించి కింది వాటితో దాని సంబంధాన్ని తెలపండి.
(a) లాభాలు (b) హెచ్చు తగ్గులు (c)మరమ్మతులు

## 23.11 పదకోశం

| | | | |
|---|---|---|---|
| 1. | ఎమార్టైజేషన్ | : | దీర్ఘకాలపు కనిపించని ఆస్తులు (కౌలు దారీ భూములు, పేటెంట్లు మొ॥)ను రద్దు చేసే పద్ధతి. |
| 2. | తగ్గింపు | : | అంచనా కట్టిన మొత్తం యూనిట్లు, ఉత్పత్తి ఆధారంలో లెక్కిస్తే తరిగి పోయిన ఆస్తి (ఉదా. గనులు) |
| 3. | తరుగుదల | : | శాశ్వతమైన, అవిచ్ఛిన్నమైన క్రమమైన స్థిరాస్తుల పుస్తక విలువలో ఏర్పడే తగ్గుదల. |
| 4. | శిథిలాలు | : | ఆస్తిని దాని పూర్వ స్థితిలో ఉంచడానికి ఖర్చు చేయవలసిన మొత్తం. |
| 5. | హెచ్చు తగ్గులు | : | మార్కెటు విలువలో ఏర్పడే మార్పులు |
| 6. | కనిపించని ఆస్తులు | : | భౌతిక రూపం లేని ఆస్తులు |
| 7. | లుప్తత | : | తరవాత కొత్తవస్తువులను కనుక్కోవడం వల్ల, పద్ధతులలో మార్పువల్ల, శాసనాల వల్ల లోపించిన ఉపయోగం. |
| 8. | మరమ్మతులు, నవీకరణాలు | : | ఆస్తిని బాగా పనిచేసే తీరులో ఉంచడానికి ఖర్చు చేసే మొత్తం – నిర్వహణ. |
| 9. | కనిపించే ఆస్తులు | : | భౌతిక రూపమున్న ఆస్తులు. |
| 10. | వాడుకవల్ల అరుగడం | : | రాపిడి వల్ల, రసాయనిక చర్య వల్ల, వాతావరణం వల్ల, ఉపయోగం సాంద్రత వల్ల, వాడుకలో స్థిరాస్తి విలువలో ఏర్పడే తగ్గుదలకు ఒక కారణం. |

రచన, అనువాదం : శ్రీ ఏ.బి. శాస్త్రి

BRAOU

# భాగం – 24 : తరుగుదల పద్ధతులు

విషయ క్రమం

24.0 ఉద్దేశాలు
24.1 పరిచయం
24.2 తరుగుదల రాసే పద్ధతులు
24.3 తరుగుదల ఖర్చురాసే పద్ధతులు
24.4 స్థిరవాయిదాల పద్ధతి
24.5 తగ్గుతున్న నిల్వల పద్ధతి
    24.5.1 తగ్గింపు విలువ పద్ధతి
    24.5.2 రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతి
    24.5.3 సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతి
24.6 పద్ధతిలో మార్పు
24.7 వార్షిక పద్ధతి
24.8 తరుగుదల ఫండు పద్ధతి
24.9 భీమా పాలసీ పద్ధతి
24.10 ఇతర పద్ధతులు
    24.10.1 పునర్మూల్యాంకన పద్ధతి
    24.10.2 తగ్గింపు పద్ధతి
    24.10.3 యంత్రపు గంట పద్ధతి
    24.10.4 మైళ్ళ పద్ధతి
    24.10.5 సామూహిక తరుగుదల
24.11 సారాంశం
24.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు
24.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు
24.14 పదకోశం.

BRAOU

## 24.0 ఉద్దేశాలు

ఈ భాగాన్ని తరుగుదల అకౌంటింగ్ విధానాన్ని, వివిధ తరగుదల పద్ధతులను వివరించడానికి ఉద్దేశించడమైంది. ఈ భాగాన్ని ఉదాహరణల సహితంగా చదివి అర్థం చేసుకున్న తరవాత మీరు :

-తరుగుదల అకౌంటింగ్ విధానాన్ని తెలుసు కొంటారు.
-వివిధ తరగుదల పద్ధతులను వివరించగలుగుతారు.
- వివిధ పద్ధతులలో ఇచ్చిన అభ్యాసాలను చేయ గలుగుతారు.

## 24.1 పరిచయం

గత భాగంలో తరుగుదల అర్థం, తత్సంబంధమైన కొన్ని భావనల గురించి తెలుసుకొన్నారు. ఈ భాగంలో తరగుదల అకౌంటింగ్ విధానాన్ని, వివిధ తరుగుదల పద్ధతులను వివరంగా తెలుసుకొంటారు.

## 24.2 తరుగుదలను రాసే పద్ధతులు

ప్రతి అకౌంటింగ్ కాలంలో తరుగుదల ఖర్చు రాయవలసిన అవసరం ఉందని కిందటి పాఠ్యభాగంలో నేర్చుకొన్నాం. తరుగుదల రాసే పద్ధతులు ముఖ్యంగా రెండు అని చెప్పవచ్చు.

**మొదటి పద్ధతి :** తరుగుదను రాసే మొదటి పద్ధతిలో ఆస్తి పైన తరుగుదలకు, తరుగుదల ఖాతాకు డెబిట్ రాసి ఆ సంబంధిత ఆస్తిఖాతాకు క్రెడిట్‌రాస్తారు.ఇందువల్ల ఆస్తి తగ్గిన విల్వలో కనుపిస్తూంటుంది మొదటి పద్ధతిలో కింది చిట్టా పద్దులు అవసరం :

ప్రతి సంవత్సరం – అకౌంటింగ్ కాలం తరవాత :

| | | | | |
|---|---|---|---|---|
| 1. | తరుగదల ఖాతా Dr.<br>To ఆస్తి ఖాతా<br>(తరుగుదల రద్దు చేయడానికి) | | | |
| 2. | లాభనష్టాల ఖాతా Dr.<br>To తరుగుదల ఖాతా<br>(తరుగుదలను లాభనష్టాల ఖాతకు మళ్ళించడానికి) | | | |

ఆస్తిని అమ్మిన సంవత్సరంలో :

| | | | | |
|---|---|---|---|---|
| 3. | బాంకు ఖాతా Dr.<br>To ఆస్తి ఖాతా<br>(ఆస్తిని అమ్మగా వసూలైన మొత్తానికి) | | | |
| 4. | తరుగుదల ఖాతా Dr.<br>To ఆస్తి ఖాతా<br>(అమ్మిన తేదీ వరకు తరుగుదలకు) | | | |
| 5. | లాభనష్టాల ఖాతా Dr.<br>To తరుగుదల ఖాతా<br>(తరుగుదలను లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి) | | | |
| 6. a) | ఆస్తి ఖాతా Dr.<br>To ఆస్తి అమ్మకంపై లాభం ఖాతా<br>( ఆస్తిని అమ్మగా వచ్చిన లాభానికి) | | | |
| | ఆస్తి అమ్మకంపై లాభం ఖాతా Dr.<br>To లాభనష్టాల ఖాతా<br>(లాభం మళ్ళించడానికి)<br>–లేదా– | | | |
| b) | ఆస్తి అమ్మగా నష్టం ఖాతా Dr.<br>To ఆస్తి ఖాతా<br>(ఆస్తి అమ్మగా నష్టం వచ్చినందుకు) | | | |
| | లాభనష్టాల ఖాతా Dr.<br>ఆస్తి అమ్మగా నష్టం ఖాతా<br>(ఆస్తి అమ్మగా వచ్చిన నష్టాన్ని మళ్ళించడానికి) | | | |

BRAOU

రెండో పద్ధతి : ఈ రెండో పద్ధతిలో ప్రతీ సంవత్సరం తరుగుదల వేరే " తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా" లో పెరుగుతూ ఉంటుంది. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తి అసలు ధరనుంచి ఈ ఏర్పాటు ఖాతాలో కూడ బెట్టిన మొత్తాన్ని తీసి నికరంగా చూపిస్తారు. మొదటి పద్ధతిలో రాసిన పద్దులకు అనుగుణంగా, రెండోవ పద్ధతిలో ఈ కింది చిట్టా పద్దులు రాస్తారు :

ప్రతి సంవత్సరం – అకౌంటింగ్ కాలం తరవాత :

| | | | | |
|---|---|---|---|---|
| 1. | తరుగదల ఖాతా Dr.<br>To తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా<br>(తరుగుదల రద్దు చేయడానికి) | | | |
| 2. | లాభనష్టాల ఖాతా Dr.<br>To తరుగుదల ఖాతా<br>(తరుగుదలను లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి) | | | |
| 3. | బాంకు ఖాతా Dr.<br>To ఆస్తి ఖాతా<br>(ఆస్తిని అమ్మగా వసూలైన మొత్తానికి) | | | |
| 4. | తరుగుదల ఖాతా Dr.<br>To తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా<br>(అమ్మిన తేదీ వరకు ఆస్తిపై తరుగుదలను రద్దు చేసినందుకు) | | | |
| 5. | లాభనష్టాల ఖాతా Dr.<br>To తరుగుదల ఖాతా<br>(లాభనష్టాల ఖాతాకు తరుగుదలను మళ్ళించడానికి) | | | |
| 6. | తరుగుదల కోసం ఏర్పాటు ఖాత Dr.<br>To ఆస్తి ఖాతా<br>(ఏర్పాటు చేసిన మొత్తాన్ని ఆస్తి ఖాతాకు మళ్ళించడానికి) | | | |
| 7 a) | ఆస్తి ఖాతా Dr.<br>To ఆస్తి అమ్మకంపై లాభం ఖాతా<br>(ఆస్తి అమ్మకంపై వచ్చిన లాభానికి) | | | |
| | ఆస్తి అమ్మకంపై వచ్చిన లాభం ఖాతా Dr.<br>To లాభనష్టాల ఖాతా<br>(లాభాన్ని మళ్ళించడానికి)<br>– లేదా – | | | |
| b) | ఆస్తి అమ్మకంపై వచ్చిన నష్టం ఖాతా Dr.<br>Toఆస్తి ఖాతా<br>(ఆస్తి అమ్మకంపై వచ్చిన నష్టానికి) | | | |
| | లాభనష్టాల ఖాతా Dr.<br>To ఆస్తి అమ్మకంపై వచ్చిన నష్టం ఖాతా<br>(నష్టాన్ని మళ్ళించడానికి) | | | |

BRAOU

తరుగుదలను పుస్తకంలో నమోదు చేయడంలో రెండుపద్ధతులమధ్య ఉన్న భేదాలను కింద వివరించడం జరిగింది.

| తరుగుదలను ఆస్తి ఖాతాకు చేసినప్పుడు | తరుగుదలను " తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా" లో కూడబెడుతున్నప్పుడు |
|---|---|
| 1. ఆస్తి ఖాతాలో ఆస్తి తగ్గించిన పుస్తక విలువకు కనిపిస్తుంది. అంటే సంవత్సర ప్రారంభంలోఉన్న పుస్తక విలువ నుంచి ఆ సంవత్సరపు తరుగుదలను తీసిన తరువాత విలువకు. | 1. ఆస్తి ఖాతాలో ఆస్తి దాని జీవిత కాల పర్యంతం దాని అసలు ధరకు కనిపిస్తుంది. |
| 2. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిని సంవత్సర ప్రారంభం లోని విలువకు చూపించి, ఆ సంవత్సరపు తరుగుదలను తీస్తూ సంవత్సరాంతపు నికర విలువను చూపిస్తారు. | 2. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తిని ప్రతి సంవత్సరం దాని తరుగుదలను తీస్తూ అసలు ధరకు చూపించి అంతవరకు 'తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా'లో కూడబెట్టిన మొత్తాన్ని తీసి నికర విలువను చూపిస్తారు. |
| 3. ఆస్తి పురాతనమైందో, ఈ మధ్యనే కొన్నదో తెలుసుకోలేము. | 3. ఆస్తి అసలు ధరనుబట్టి, 'తరుగుదల కోసం ఏర్పాటు ఖాతా' లో కూడబెట్టిన మొత్తాన్ని బట్టి ఆస్తి ఎంత పాతదో ఊహించవచ్చు. |

## 24.3 తరుగుదల ఖర్చు రాసే పద్ధతులు

ఒక ఆస్తి జీవితకాలంలో రద్దు చేయవలసిన తరుగుదల మొత్తం ఆ ఆస్తి అసలు ధరనుంచి శేష విలువను తీసివేయగా వచ్చిన మొత్తమని ఇంతకు ముందు తెలుసుకున్నాం. అయితే ప్రతీ సంవత్సరం ఎంత మొత్తానికి తరుగుదల రద్దు చేయాలో లెక్కించడానికి వివిధ పద్ధతులున్నాయి. ఇవి ఆస్తి నుంచి ఆస్తికి స్వభావాన్ని బట్టి, సంస్థ నుంచి సంస్థకు మారుతూ ఉంటాయి. కింది పద్ధతులు ముఖ్యమైనవి :

1. స్థిర వాయిదాల (సరళ రేఖా) పద్ధతి
2. క్రమక్షీణ విల్వల (తగ్గుతున్న విల్వల) పద్ధతి
   (a) తగ్గింపు విలువ పద్ధతి
   (b) రెట్టింపు క్షీణింపు విల్వల పద్ధతి
   (c) సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతి
3. వార్షిక పద్ధతి
4. సింకింగ్ ఫండ్, లేదా తరుగుదల ఫండ్ పద్ధతి
5. బీమా పాలసీ పద్ధతి
6. ఇతర పద్ధతులు

ఈ పాఠ్య భాగంలో మొదటి రెండు పద్ధతులను వివరించడం జరిగింది.

## 24.4 స్థిర వాయిదాల పద్ధతి

ఈ పద్ధతిని సమాన వాయిదాల పద్ధతి, సరళరేఖా పద్ధతి అని కూడా అనవచ్చు. ఆస్తి జీవిత పర్యంతం, ప్రతీ సంవత్సరం స్థిరమైన సమానమైన మొత్తాన్ని తరుగుదలగా రద్దు చేస్తారు. ఈ తరుగుదలను గ్రాఫ్ గీసినప్పుడు సరళరేఖ ఏర్పడుతుంది. ఈ తరుగుదల మొత్తం ఎంత ఉంటుందంటే ఆస్తి ఉపయోగకర జీవిత కాలానంతరానికి ఆ ఆస్తి విలువ "సున్న" కైనా లేదా శేష విలువకైనా పడిపోవలసి ఉంటుంది. ఆస్తి వ్యయం నుంచి (స్థాపన ఖర్చులు కలిపిన తరువాత), శేష విలువ తీసి ఆ మిగతా మొత్తాన్ని, ఆ ఆస్తి ఎన్ని సంవత్సరాలు పని చేస్తుందో ఆ సంఖ్యతో

భాగించగా వచ్చిన మొత్తమే తరుగుదల మొత్తం. దీన్ని ఈ కింది సూత్రం ద్వారా లెక్కించ వచ్చును.

$$\text{సాంవత్సరిక తరుగుదల} = \frac{\text{ఆస్తి వ్యయం + స్థాపన ఖర్చులు − శేష విలువ}}{\text{ఆస్తి జీవిత కాలం సంవత్సరాలలో}}$$

ఈ పద్ధతిని పాటించినప్పుడు, అన్ని మరమ్మతులను, నవీకరణాలను లాభ నష్టాల ఖాతాకు వేరేగా ఖర్చు రాస్తారు. ఆస్తి పునః స్థాపన ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అనుసరించే పద్ధతిని బట్టి, అంటే తరుగుదలో లేదా తరుగుదల కోసం ఏర్పాటో; దీన్ని బట్టి "తరుగుదల రాసే పద్ధతులలో" ఇచ్చినట్లుగా అదే చిట్టా పద్దులను రాయవలసి ఉంటుంది. ఈ కింది ఉదాహరణ పై పద్ధతిని ఇంకా వివరిస్తుంది.

**ఉదాహరణ – 1**

ఉమానాథ్ అండ్ కంపెనీ వారు జనవరి 1, 1986న రూ.10,500 లకు ఒక శీతల స్టోరేజి ప్లాంటును కొని, రూ.500 ఖర్చు పెట్టి దాన్ని స్థాపించారు. ఆ ఆస్తి 4 సంవత్సరాలు పని చేస్తుంది. ఆ తరువాత దాని శేష విలువ రూ. 1,000గా అంచనా కట్టడమైంది. ప్రతి సంవత్సరం ఎంత తరుగుదల రద్దు చేయాలో లెక్కించి, ఆ ప్లాంటు ఖాతా నాలుగు సంవత్సరాలు ఎట్లా కనిపిస్తుందో చూపండి. ఆ ఆస్తిని చివరలో రూ. 850కు అమ్మినట్లుగా ఊహించుకోండి. ఈ నాలుగు సంవత్సరాలు ఆస్తి అప్పుల పట్టీలో ప్లాంటు ఎట్లా కనిపిస్తుందో కూడా చూపండి.

**జవాబు**

సాంవత్సరిక తరుగుదలను ఈ విధంగా లెక్కిస్తారు:

$$\text{సాంవత్సరిక తరుగుదల} = \frac{\text{ఆస్తి ఖరీదు + స్థాపన ఖర్చులు − శేష విలువ}}{\text{ఆస్తి జీవిత కాలం సంవత్సరాలలో}}$$

$$= \frac{(\text{రూ.}10{,}500 + \text{రూ.}500) - \text{రూ.}1{,}000}{4}$$

$$= \frac{\text{రూ. } 10{,}000}{4}$$

$$= \text{రూ.}2{,}500$$

తరుగుదల పద్ధతిని అవలంబించినట్లయితే :

ప్లాంటు ఖాతా

| Dr. | | | | | | | Cr. |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| 1986 జన.1 | To బాంకు | | 10,500 | 1986 డిసెం.31 | By తరుగుదల | | 2,500 |
| " | To స్థాపన ఖర్చులు | | 500 | " | By తేల్చిన నిల్వ | | 8,500 |
| | | | 11,000 | | | | 11,000 |
| 1987 జన.1 | To తెచ్చిన నిల్వ | | 8,500 | 1987 డిసెం.31 | By తరుగుదల | | 2,500 |
| " | | | | " | By తేల్చిన నిల్వ | | 6,000 |
| | | | 8,500 | | | | 8,500 |
| 1988 జన.1 | To తెచ్చిన నిల్వ | | 6,000 | 1988 డిసెం.31 | By తరుగుదల | | 2,500 |
| " | | | | " | By తేల్చిన నిల్వ | | 3,500 |
| | | | 6,000 | | | | 6,000 |

BRAOU

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1989 జన.1 | To తెచ్చిన విల్వ | 3,500 | 1988 డిసెం.31 | By తరుగుదల | | 2,500 |
| | | | " | By బాంకు | | 850 |
| | | | " | By ఆస్తిఅమ్మకంపై నష్టంఖాతా | | 150 |
| | | 3,500 | | | | 3,500 |

**డిసెంబరు 31, 1986న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ**

| | | | |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| | ప్లాంటు | 10,500 | |
| | కూ: స్థాపన ఖర్చులు | 500 | |
| | | 11,000 | |
| | తీ: తరుగుదల | 2,500 | 8,500 |

**డిసెంబరు 31, 1987న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ :**

| | | | |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| | ప్లాంటు | 8,500 | |
| | తీ. తరుగుదల | 2,500 | 6,000 |

**డిసెంబరు 31, 1988న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ :**

| | | | |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| | ప్లాంటు | 6,000 | |
| | తీ : తరుగుదల | 2,500 | 3,500 |

**డిసెంబరు 31, 1989న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ :**

| | | | |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| | ప్లాంటు | 3,500 | |
| | తీ : తరుగుదల | 2,500 | |
| | | 1,000 | |
| | తీ: అమ్మకంపై వసూలు | 850 | |
| | | 150 | |
| | తీ: రద్దుచేసిన నష్టం | 150 | |

BRAOU

తరుగుదల కోసం ఏర్పాటు పద్ధతిని అవలంభించినప్పుడు:

Dr. ప్లాంటు ఖాతా Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1986 | | | 1986 | | |
| జన.1 | To బ్యాంకు ఖాతా | 10,500 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | 11,000 |
| " | To స్థాపన ఖర్చులు | 500 | | | |
| | | 11,000 | | | 11,000 |
| 1987 | | | 1987 | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | 11,000 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | 11,000 |
| | | 11,000 | | | 11,000 |
| 1988 | | | 1988 | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | 11,000 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | 11,000 |
| | | 11,000 | | | 11,000 |
| 1989 | | | 1989 | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | 11,000 | డిసెం.31 | By తరుగుదల కైఏర్పాటు ఖాతా | 10,000 |
| | | | " | By బ్యాంకు | 850 |
| | | | " | By ఆస్తిఅమ్మకంపైనష్టంఖాతా | 150 |
| | | 11,000 | | | 11,000 |

డిసెంబరు 31, 1986న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| | ప్లాంటు | 10,500 | |
| | కూ: స్థాపన ఖర్చులు | 500 | |
| | | 11,000 | |
| | తీ: తరుగుదల కోసం ఏర్పాటు | 2,500 | 8,500 |

BRAOU

డిసెంబరు 31, 1987న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| | ప్లాంటు | 11,000 | |
| | తీ: తరుగుదల కోసం ఏర్పాటు | 5,000 | 6,000 |

డిసెంబరు 31, 1988న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

| | | | రూ. |
|---|---|---|---|
| రూ. | ప్లాంటు | 11,000 | |
| | తీ: తరుగుదల కోసం ఏర్పాటు | 7,500 | 3,500 |

డిసెంబరు 31, 1989న ఉన్న ఆస్తి అప్పుల పట్టీ

| | | రూ. | రూ. |
|---|---|---|---|
| | ప్లాంటు | 11,000 | |
| | తీ: తరుగుదలం కోసం ఏర్పాటు | 10,000 | |
| | | 1,000 | |
| | తీ: ఆస్తిఅమ్మకంపై వసూలు | 850 | |
| | | 150 | |
| | తీ: ఆస్తి రద్దుచేసిన అమ్మకంపై నష్టం | 150 | |

స్థిర వాయిదాల పద్ధతి లో లాభాలు

1. ఇది చాలా సులభమైంది. సులభంగా అర్థం చేసుకోవచ్చు. సులభంగా లెక్కించవచ్చు
2. కొన్ని మిగతా పద్ధతులలో మాదిరి కాకుండా, ఈ పద్ధతిలో ఆస్తి పుస్తక విలువ "సున్న" వరకు తగ్గవచ్చు.
3. అంచనా కట్టిన దాని జీవిత కాలమంతా సమానంగా ఏర్పాటు జరుగుతుంది. సాధారణంగా ఎక్కువ వాడుకలో ఉండటానికి ఇది తగింది.

స్థిర వాయిదాల పద్ధతిలో లోపాలు

1. ప్రతీ సంవత్సరం తరుగుదల ఖర్చు సమానంగానే ఉంటుంది. కాని మరమ్మతుల నవీకరణాల ఖర్చు ఆస్తి వయస్సు పెరుగుతున్న కొద్దీ పెరుగుతూ ఉంటుంది. దీని వల్ల మొదటి సంవత్సరాలలో (తరుగుదల, మరమ్మత్తులు, నవీకరణాలు కలిపి) లాభ నష్టాల ఖాతాకు మొత్తం ఖర్చు తక్కువగా ఉంటుంది. తరవాత సంవత్సరాలలో ఎక్కువగా ఉంటుంది.
2. ఆస్తులను అదనంగా కొన్నప్పుడు తిరిగి లెక్కింపులు చేయవలసి ఉంటుంది. ఎందుకంటే కొత్త ఆస్తి జీవిత కాలం పాతదాని లాగా ఉండదు కాబట్టి.
3. కొన్ని పద్ధతులలో తీసుకొన్నట్లుగా, ఆస్తి కొనడం కోసం వినియోగించిన సొమ్ముపై వడ్డీని లెక్కలోకి తీసుకోలేదు.

BRAOU

అవగాహన ప్రశ్నలు —— 1

1. స్థిర వాయిదాల పద్ధతి ప్రకారంగా తరుగుదల మొత్తం ప్రతీ సంవత్సరం;
   1) తగ్గుతూ వస్తుంది
   2) పెరుగుతూ ఉంటుంది.
   3) సమానంగా (స్థిరంగా) ఉంటుంది.

ii) స్థిర వాయిదాల పద్ధతి కింద తరుగుదలను లెక్కించే సూత్రాన్ని ఇవ్వండి.

---------------------------------------------------------------

---------------------------------------------------------------

---------------------------------------------------------------

## 24.5 క్రమక్షీణ విల్వల లేదా తగ్గుతున్న విల్వల పద్ధతి

స్థిర వాయిదాల పద్ధతిలో ముఖ్య లోపం ఏమిటంటే (మరమ్మతులు, నవీకరణాలు కలిపి) లాభ నష్టాల ఖాతా వివిధ సంవత్సరాలలో భారం అనుపాత పద్ధతిలో ఉండదు. ఈ లోపాన్ని నివారించడానికి తగ్గుతున్న వాయిదాల పద్ధతిని

కనుక్కొన్నారు. ఈ పద్ధతి వల్ల ప్రతి సంవత్సరం తరుగుదల తగ్గుతూ, మరమ్మతులు నవీకరణాలు పెరుగుతూ ఉంటాయి కాబట్టి లాభ నష్టాల ఖాతాపై భారం ప్రతి సంవత్సరం సమానంగా ఉంటుంది.

ఈ తగ్గుతున్న నిల్వల పద్ధతిలో మరో మూడు పద్ధతులున్నాయి.

i) తగ్గింపు విలువ పద్ధతి.
ii) రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతి.
iii) సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతి.

### 24.5.1 తగ్గింపు విలువ పద్ధతి

ఈ పద్ధతిలో ప్రతి సంవత్సరం ఖర్చు రాయవలసిన తరుగుదలను, సంవత్సర ప్రారంభంలో ఉన్న ఆస్తి డెబిట్ నిల్వపై కొంత శాతంగా తీసుకొంటారు. తరుగుదల లెక్కించవలసిన శాతం స్థిరంగా ఉంటుందని గమనించాలి. అయితే క్రమంగా క్షీణిస్తున్న నిల్వపై తరుగుదలను లెక్కిస్తారు కాబట్టి, సంవత్సరం తరవాత సంవత్సరం తరుగుదల క్షీణిస్తూ ఉంటుంది. ప్రతి సంవత్సరం తరుగుదలను తగ్గిన విలువపై లెక్కిస్తారు కాబట్టి దీన్ని తగ్గింపు విలువ పద్ధతి అంటారు.

ఈ పద్ధతిలో కూడా మరమ్మతులకు, నవీకరణాలకు విడిగా ఖర్చు రాసుకోవలసి ఉంటుంది. అదే విధంగా ఆస్తి పునః స్థాపనకు కూడా విడిగా ఏర్పాటు చేసుకోవాలి.

ఈ పద్ధతిలో అవసరమైన చిట్టా పద్దులు, ఈ భాగం ప్రారంభంలో "తరుగుదల రాసే పద్ధతుల" కింద వివరించినట్లుగానే ఉంటాయి. ప్రతి సంవత్సరం కేవలం తరుగుదల మొత్తం మాత్రమే మారుతూ ఉంటుంది.

B R A O U

**ఉదాహరణ – 2**

ఉదాహరణ – 1లో, స్థిర వాయిదాల పద్ధతి కింద ఇచ్చిన అభ్యాసాన్నే ఇక్కడ లెక్కిద్దాం. ఎందుకంటే రెండు పద్ధతులలో మధ్య ఉన్న ఆస్తి ఖాతాలో కనిపించే తేడాలను గమనించవచ్చు. తరుగుదల రాయవలసిన శాతాన్ని $33\frac{1}{3}$ గా తీసుకోవాలని ఊహించుకొందాం. తగ్గింపు విలువ పద్ధతిపై తరుగుదలను లెక్కించినప్పుడు ఆస్తి ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ (ఆస్తికి సంబంధించినంత వరకు) ఇట్లా కనిపిస్తాయి.

**జవాబు**

**ప్లాంటు ఖాతా**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| 1986 జన.1 | To బ్యాంకు | | 10,500 | 1986 డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 3,667 |
| " | To స్థాపన ఖర్చులు | | 500 | " | " తేల్చిన నిల్వ | | 7,333 |
| | | | 11,000 | | | | 11,000 |
| 1987 జన.1 | To తెచ్చిన నిల్వ | | 7,333 | 1987 డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 2,444 |
| | | | | " | " తేల్చిన నిల్వ | | 4,889 |
| | | | 7,333 | | | | 7,333 |
| 1988 జన.1 | To తెచ్చిన నిల్వ | | 4,889 | 1988 డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 1,630 |
| " | | | | " | " తేల్చిన నిల్వ | | 3,259 |
| | | | 4,889 | | | | 4,889 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989<br>జన.1 | To తెచ్చిన నిల్వ | | 3,259 | 1989<br>డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 1,086 |
| | | | | " | By బాంకు ఖాతా | | 850 |
| | | | | " | By లాభనష్టాల ఖాతా<br>రద్దు చేసిన నష్టం | | 1,323 |
| | | | 3,259 | | | | 3,259 |

డిసెంబరు 31, 1986 న ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| | ప్లాంటు | 10,500 | |
| | కూ : స్థాపన ఖర్చులు | 500 | |
| | | 11,000 | |
| | తీ : తరుగుదల | 3,667 | 7,333 |

డిసెంబరు 31, 1987 న ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| | ప్లాంటు | 7,333 | |
| | తీ : తరుగుదల | 2,444 | |
| | | | 4,889 |

డిసెంబరు 31, 1988 న ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| | ప్లాంటు | 4,889 | |
| | తీ : తరుగుదల | 1,630 | |
| | | | 3,259 |

డిసెంబరు 31, 1989 న ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| | | రూ. | రూ. |
| | ప్లాంటు | 3,259 | |
| | తీ : తరుగుదల | 1,086 | |
| | | 2,173 | |
| | తీ : అమ్మకంపై వసూలు | 850 | |
| | | 1,323 | |
| | తీ : రద్దు చేసిన నష్టం | 1,323 | |
| | | | -- |

పై ఉదాహరణనుంచి 33 1/3 శాతంతో తరుగుదల లెక్కించినప్పటికీ (స్థిర వాయిదాల పద్ధతిలో 25% తీసుకొన్నాం) నాలుగు సంవత్సరాల తరవాత కూడా మొత్తం ధరను తిరిగి రాబట్టుకోలేకపోయామని గమనించాలి.

BRAOU

తరుగుదలను చాలా కాలం లెక్కించినప్పటికీ ఆస్తి విలువను కేవలం శూన్యానికి దగ్గరగా మాత్రమే తగ్గించడమవుతుందని గ్రహించాలి. ఇది కూడా చాలా ఎక్కువ రేటును ఉపయోగించినప్పుడు మాత్రమే సంభవం. అట్లా ఎక్కువ రేటును ఉపయోగించి నప్పుడు మొదటి కొద్ది సంవత్సరాలలో భారం ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, మొదటి సంవత్సరాలలో మరమ్మతుల ఖర్చులు తక్కువ ఉండి తరవాత సంవత్సరాలలో తగినంత ఎక్కువ ఉండే సందర్భాలలో ఈ పద్ధతి మంచి ఫలితాలను ఇస్తుంది. ఎందుకంటే తరుగుదల దీనికి వ్యతిరేకంగా ఉంటుంది. కాబట్టి, దీని వల్ల ఆస్తి జీవిత కాలంలో లాభ నష్టాల ఖాతకు మొత్తం డెబిట్ (అంటే తరుగుదల మరమ్మతులు కలిపి) ఇంచుమించు సమానంగా ఉంటుంది. ఆదాయపు పన్ను అధికారులు కూడా తరుగుదల అలవెన్సును ఈ విధంగానే అనుమతిస్తారు.

**ఈ పద్ధతి వల్ల ప్రయోజనాలు :**

1. తరుగుదల, మరమ్మతులు కలిపినప్పుడు ప్రతి సంవత్సరం లాభ నష్టాల ఖాతాకు మొత్తం ఖర్చు సాధ్యమైనంత వరకు సమానంగా ఉండేటట్లు చేస్తుంది.

2. ఆదాయపు పన్ను చట్టం కింద అనుమతించిన పద్ధతి ఇది.

**ఈ పద్ధతి వల్ల నష్టాలు :**

1. ఈ పద్ధతి ఆస్తి పుస్తక విలువను శూన్యానికిగాని శేష విలువకు గాని తగ్గించలేదు.

2. సరయిన తరుగుదల రేటును నిర్ణయించడం కష్టం. రేటు ఎక్కువగా ఉన్నట్లయితే మొదటి సంవత్సరాలలో ఎక్కువ వ్యత్యాసంతో ఖర్చు రాసే అపాయం ఉంది.

3. ఆస్తిపై పెట్టిన పెట్టుబడిపై రావలసిన వడ్డీని లెక్కలోకి తీసుకోలేదు.

## 24.5.2 రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతి.

ఈ పద్ధతిలో కూడా తరుగుదలను కాల ప్రారంభంలో ఉన్న తగ్గించిన నిల్వపైనే లెక్కిస్తారు. అయితే తరుగుదల రేటును మాత్రం తగ్గింపు నిల్వల పద్ధతిలో మాదిరి కాక, సరళ రేఖా పద్ధతిలోని రేటుకు రెట్టింపుగా తీసుకొంటారు. ఈ పద్ధతిలో రేటును లెక్కించేటప్పుడు శేష విలువ ఏమైనా ఉంటే దాన్ని లెక్కలోకి తీసుకోరు. ఉదాహరణ - 1లోని అభ్యాసానికి రేటును ఈ విధంగా లెక్కించవచ్చు.

తరుగుదల కట్టవలసిన ఆస్తి వ్యయం (స్థాపన ఖర్చులతో కలిపి) = రూ. 11,000

అంచనా కట్టిన జీవితకాలం = 4 సం॥లు

$$\text{సం॥నికి తరుగుదల} = \frac{11,000}{4} = 2,750$$

$$\text{సరళరేఖా పద్ధతిలో తరుగుదల రేటు} = \frac{100\times2750}{11,000} = 25\%$$

రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతిలో తరుగుదల రేటు = 2×25 = 50% (సంవత్సర ప్రారంభంలో ఉన్న నిల్వపైన)

నాలుగు సంవత్సరాల కాలంలో రద్దు చేసే తరుగుదల ఈ విధంగా ఉంటుంది.

| | ప్రారంభంలో నిల్వ రూ. | రేటు | తరుగుదల రూ. |
|---|---|---|---|
| మొదటి సంవత్సరం | 11,000 | 50% | 5,500 |
| రెండో సంవత్సరం | 5,500 | 50% | 2,750 |
| మూడో సంవత్సరం | 2,750 | 50% | 1,375 |
| నాలుగో సంవత్సరం | 1,375 | 50% | 688 |
| ఆస్తి జీవితకాలానంతరం మిగిలిన నిల్వ | 687 | | |

 చిట్టా పద్దులు, తరుగుదల రాసే పద్ధతుల్లో వివరించిన మాదిరిగానే ఉంటాయి. ఆస్తి ఖాతా ఈ విధంగా కనిపిస్తుంది.

B R A O U

ప్లాంటు ఖాతా

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1986 | | | 1986 | | |
| జన.1 | To బ్యాంకు | 10,500 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | 5,500 |
| " | To స్థాపన ఖర్చులు | 500 | " | " తేల్చిన విల్వ | 5,500 |
| | | 11,000 | | | 11,000 |
| 1987 | | | 1987 | | |
| జన.1 | To తెచ్చిన విల్వ | 5,500 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | 2,750 |
| | | | " | " తేల్చిన విల్వ | 2,750 |
| | | 5,500 | | | 5,500 |
| 1988 | | | 1988 | | |
| జన.1 | To తెచ్చిన విల్వ | 2,750 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | 1,375 |
| | | | " | " తేల్చిన విల్వ | 1,375 |
| | | 2,750 | | | 2,750 |
| 1989 | | | 1989 | | |
| జన.1 | To తెచ్చిన విల్వ | 1,375 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | 688 |
| " | " ఆస్తి అమ్మకంపై లాభం ఖాతా | 163 | " | By బ్యాంకు ఖాతా | 850 |
| | | 1,538 | | | 1,538 |

## 24.5.3 సంవత్సరాల సంఖ్యామొత్తపు పద్ధతి

ఈ పద్ధతి తగ్గింపు విలువ పద్ధతి కంటె మెరుగైంది. దీనిలో కూడా తరుగుదల ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. కాని తరుగుదలను సంవత్సర ప్రారంభ విల్వపై లెక్కించరు. దీని రేటు క్రమంగా తగ్గుతూ ఉంటుంది. ఈ రేటును ఆస్తి కొన్న ధరపై లెక్కించడం వల్ల ఆస్తి విలువ శూన్యానికి తగ్గే అవకాశముంది. ఈ పద్ధతిలో వ్యక్తిగత సంవత్సరాలను (ఆస్తి జీవిత కాలంలో) అవరోహణ క్రమంలో లవంగాను, ఆస్తి మొత్తం జీవిత కాలం హారం గాను తీసుకొని, ఈ లబ్ధమూలంతో మూలధరను హెచ్చవేస్తారు (గుణిస్తారు). పైన చెప్పిన ఉదాహరణ - 1లో :

తరుగుదల కట్టవలసిన ఆస్తి ధర = రూ. 10,000 (రూ.10,500+500 - 1000)
ఆస్తి జీవిత కాలం = 4 సం॥లు.
* సంవత్సరాల సంఖ్య మొత్తం = 1 + 2+ 3 + 4 = 10 దీన్ని హారంగా తీసుకొంటారు.

వ్యక్తిగత సంవత్సరాలు అంటే 1,2,3,4, అవరోహణ క్రమంలో లవంగా తీసుకొంటారు.

ప్రతి సంవత్సరం రద్దు చేసే తరుగుదల ఇట్లా ఉంటుంది :

రూ.

మొదటి సం॥ = రూ. $10,000 \times \frac{4}{10} = 4,000$

రెండో సం॥ = రూ. $10,000 \times \frac{3}{10} = 3,000$

మూడో సం॥ = రూ. $10,000 \times \frac{2}{10} = 2,000$

నాలుగో సం॥ = రూ. 10,000 × $\frac{1}{10}$ = 1,000

చిట్టా పద్దులు, "తరుగుదల రాసే పద్ధతులలో వివరించినట్లుగానే ఉంటాయి" ఆస్తి ఖాతా ఇట్లా ఉంటుంది.

---

* సంవత్సరాల సంఖ్యా మొత్తాన్ని కింది సూత్రం ద్వారా కూడా కనుక్కోవచ్చు.

$$S = \frac{n(n+1)}{2}$$

s అంటే సంవత్సరాల సంఖ్యా మొత్తం

n అంటే సంవత్సరాలు (అంచనా కట్టిన జీవిత కాలం)

**ప్లాంటు ఖాతా**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1986 | | | రూ. | 1986 | | | రూ. |
| జన.1 | To బాంకు | | 10,500 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 4,000 |
| " | To స్థాపన ఖర్చులు | | 500 | " | " తేల్చిన నిల్వ | | 7,000 |
| | | | 11,000 | | | | 11,000 |
| 1987 | | | | 1987 | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | | 7,000 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 3,000 |
| | | | | " | " తేల్చిన నిల్వ | | 4,000 |
| | | | 7,000 | | | | 7,000 |
| 1988 | | | | 1988 | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | | 4,000 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 2,000 |
| | | | | " | " తేల్చిన నిల్వ | | 2,000 |
| | | | 4,000 | | | | 4,000 |
| 1989 | | | | 1989 | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | | 2,000 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 1,000 |
| | | | | " | By బాంకు ఖాతా | | 850 |
| | | | | " | " ఆస్తి అమ్మకంపై నష్టం ఖాతా | | 150 |
| | | | 2,000 | | | | 2,000 |

B R A O U

పై మూడు పద్ధతులలో అంటే తగ్గింపు విలువ పద్ధతి, రెట్టింపు క్షీణింపు నిల్వల పద్ధతి, సంవత్సరాల సంఖ్యా పదతులలో తరుగుదలను లెక్కించే విధానం, తరుగుదల మొత్తం మాత్రమే వేరుగా ఉంటాయి. అందువల్ల లాభ నష్టాల ఖాతాకు ఖర్చు రాసే తరుగుదల మొత్తం మాత్రం ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. కొన్ని ఆస్తులు కాలం గడుస్తున్న కొద్దీ క్షీణిస్తున్న సామర్థ్యాన్ని కనబరుస్తాయి. ఈ మూడు తరుగుతున్న నిల్వ పద్ధతులు ఆ ఆస్తులకు ఎక్కువ ఉపయోగకరంగా ఉంటాయి. ఈ పద్ధతులు, ప్రారంభంలో మరమ్మతు ఖర్చులు తక్కువగానూ, తదుపరి సంవత్సరాలలో ఎక్కువగానూ ఉండేటప్పుడు కూడా ఎక్కువ ఉపయోగకరంగా ఉంటాయి.

అవగాహన ప్రశ్న – 2

కింద ఇచ్చిన వాటిలోనుంచి సరియైన సమాధానం రాయండి.

తగ్గుతున్న నిల్వల పద్ధతి ప్రకారం సంవత్సర సంవత్సరానికి. తరుగుదల ఏ విధంగా మార్పు చెందుతుంది.
..............................................................................................

a) ఏర్పాటు చేసిన తరుగుదల మొత్తం తగ్గుతూ ఉంటుంది.

b) తరుగుదల ఏర్పాటు చేసే శాతం తగ్గుతూ ఉంటుంది.

c) తరుగుదల ఏర్పాటు చేసే శాతం, ఏర్పాటు చేసిన తరుగుదల మొత్తం రెండూ తగ్గుతూ ఉంటాయి.

## 24.6 పద్ధతిలో మార్పు

ఈ భాగంలో రెండు ముఖ్య పద్ధతులను గురించి తెలుసుకొన్నాం, అవి :

i) స్థిర వాయిదాల లేదా సరళరేఖా పద్ధతి.
ii) తగ్గుతున్న నిల్వల లేదా తగ్గుతున్న వాయిదాల పద్ధతి.

ఒక్కొక్కప్పుడు స్థిర వాయిదాల పద్ధతి నుంచి తగ్గుతున్న నిల్వల పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతికి (లేదా దీని నుంచి దానికి) గడచిన తేదీ నుంచి మారుస్తారు. ఆ సమయంలో రెండు పద్ధతులలోను విడిగా ఆస్తి సేకరించిన తేదీ నుంచి ఏ తేదీ నుంచి మారుస్తున్నారో ఆ తేదీ వరకు తరుగుదలను లెక్కించాలి. మార్పు చెందిన పద్ధతిలో మార్పు జరిగిన తేదీకి ఆస్తి ఖాతాలో కొత్త విలువకు ఆస్తి కనబడటానికి, లాభనష్టాల ఖాతాకి డెబిట్ లేదా క్రెడిట్ చేస్తూ, తరుగుదలలో లేదా మొత్తాన్ని ఆస్తి ఖాతాలో ప్రస్తుత ఆస్తి విలువకు సర్దుబాటు చేస్తారు.

కింది ఉదాహరణ ఈ విషయాన్ని విశద పరుస్తుంది.

**ఉదాహరణ – 3**

1-1-1986 న మారుతి లి వారు రూ. 60,000 లకు ఒక యంత్రాన్ని కొన్నారు. తగ్గింపు నిల్వల పద్ధతిలో దానిపై 10% చొప్పున తరుగుదల రద్దు చేశారు. 1-1-1989న వారు, తరుగుదల రేటును అట్లాగే ఉంచుతూ తగ్గింపు నిల్వల పద్ధతి నుంచి సరళ రేఖా పద్ధతికి తరుగుదల రాయడం కోసం మార్చడానికి తీర్మానించారు. 1986 నుంచి 1989 వరకు ఆస్తి ఖాతాను చూపండి.

యంత్రం ఖాతా

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1986 | | | రూ. | 1986 | | | రూ. |
| జన.1 | To బ్యాంకు ఖాతా | | 60,000 | డిసెం.31 | By తరుగుదల ఖాతా (రూ. 60,000పై 10%) | | 6,000 |
| | | | | " | " తేల్చిన నిల్వ | | 54,000 |
| | | | 60,000 | | | | 60,000 |
| 1987 | | | | 1987 | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | | 54,000 | డిసెం.31 | By తరుగుదల ఖాతా (రూ. 54,000పై 10%) | | 5,400 |
| | | | | " | " తేల్చిన నిల్వ | | 48,600 |
| | | | 54,000 | | | | 54,000 |
| 1988 | | | | 1988 | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | | 48,600 | డిసెం.31 | By తరుగుదల ఖాతా (రూ. 48,600పై 10%) | | 4,860 |
| | | | | " | " తేల్చిన నిల్వ | | 43,740 |
| | | | 48,600 | | | | 48,600 |
| 1989 | | | | 1989 | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | | 43,740 | డిసెం.31 | By తరుగుదల ఖాతా (రూ. 60,000పై 10%) | | 6,000 |
| | | | | | " లాభ నష్టాల ఖాతా (రూ. 43,740–42,000) | | 1,740 |
| | | | | | " తేల్చిన నిల్వ | | 36,000 |
| | | | 43,740 | | | | 43,740 |
| 1990 | | | | | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | | 36,000 | | | | |

సరళ రేఖా పద్ధతిలో 1.1.1989న యంత్రం విలువ :

| | |
|---|---|
| 1-1-1986 కొన్న ధర | రూ. 60,000 |
| 1986కు తరుగుదల రూ. 60,000 పై 10% | 6,000 |
| 1-1-1987 విల్వ | రూ. 54,000 |
| 1987కు తరుగుదల రూ. 60,000 పై 10% | 6,000 |
| 1-1-1988 న విల్వ | రూ. 48,000 |
| 1988కు తరుగుదల రూ. 60,000 పై 10% | 6,000 |
| 1-1-1989 విల్వ : | 42,000 |

తగ్గింపు విల్వల పద్ధతిలో ఆస్తి విలువ మార్పు చెందవలసిన తేదీకి అంటే 1-1-1989 నాటికిపై ఉదాహరణలో రు.43,740 ఉంది. కాని సరళరేఖా పద్ధతి అవలంబిస్తే ఆ తేదీన దాని విలువ రు.42,000 మాత్రమే ఉండి ఉండేది. ఆస్తి విలువను సరళరేఖా పద్ధతిలో ఉండే విల్వకు తీసుకు రావడానికి లాభనష్టాల ఖాతాకు రు.1,740 డెబిటు చేసి ఆస్తి ఖాతాకు అంత మొత్తాన్ని క్రెడిట్ చేయవలసి ఉంటుంది.

తరుగుదల ఇతర పద్ధతులను తరవాత భాగంలో వివరించండి.

## 24.7 వార్షిక పద్ధతి

ఈ పద్ధతి ఆస్తి ప్రయోజనంలో తగ్గుదలనే కాకుండా ఆ ఆస్తిని కొనడానికి పెట్టుబడి పెట్టిన మొత్తంపై నష్టపోయే వడ్డీని కూడా లెక్కలోకి తీసుకొంటుంది. ఆస్తిపై పెట్టుబడి పెట్టిన మొత్తం ఆ ఆస్తిపై పెట్టుబడి పెట్టకుండా ఉంటే కొంత వడ్డీని ఆర్జించి ఉండేది. అందువల్ల వదులుకున్న వడ్డీని కూడా లెక్కలోకి తీసుకోవాలి. ఈ పద్ధతిలో సంవత్సర ప్రారంభంలో ఉన్న (తగ్గుతున్న) ఆస్తి విలువపై సాంవత్సరిక వడ్డీని లెక్క కట్టి ప్రతీ సంవత్సరం ఆస్తి ఖాతకు ఖర్చు రాసి ఆస్తి విలువను వడ్డీని నిర్ణీతమైన కొంత కాలంలో మొత్తం రద్దు చేస్తారు. ప్రతి సంవత్సరం రద్దు చేసే తరుగుదల సమానంగా ఉంటుంది. కాని డెబిట్ చేసే వడ్డీ మాత్రం ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. ప్రతీ సంవత్సరం తరుగుదల రాయవలసిన స్థిరమైన మొత్తాన్ని వార్షిక పట్టీల నుంచి లెక్కిస్తారు. దాని కొంత భాగాన్ని కింద ఈయడమైంది.

వార్షిక పద్ధతిలో రూ. 1/- రద్దు చేయడానికి అవసరమైన మొత్తం :

| సంవత్సరాలు | 3 శాతం | 4శాతం | 5శాతం |
|---|---|---|---|
| 3 | 0.353530 | 0.360348 | 0.367208 |
| 4 | 0.269027 | 0.275490 | 0.282011 |
| 5 | 0.218354 | 0.224627 | 0.230974 |
| 10 | 0.117230 | 0.123290 | 0.129504 |
| 1E | 0.083766 | 0.089941 | 0.096342 |

రూ. 3,000 కొలుసు 5 సంవత్సరాల కాలంలో వార్షిక పద్ధతిలో తరుగుదల కట్టవలసి ఉంది, సంవత్సరానికి 5% వడ్డీని, లెక్కించవలసివస్తే సాంవత్సరిక తరుగుదల మొత్తం ఈ విధంగా లెక్కించాలి. పైన ఇచ్చిన వార్షిక పట్టీల భాగం నుంచి 5 సంవత్సరల కాలంలో, 5% వడ్డీని ఆర్జించే రూ. 1/- మొత్తాన్ని రద్దుచేయడానికి, ప్రతీ సంవత్సరం రద్దు చేయవలసిన మొత్తం రూ. 0.230974. రూ. 3,000 లను రద్దు చేయడానికి రూ. 3,000లను 0.230974తో గుణించాలి. అంటే సంవత్సరానికి ఖర్చు రాయవలసిన మొత్తం రూ. 692.92 (అంటే 3,000×0.230974).

 ఇప్పుడు ఒక ఉదాహరణను తీసుకొని ఆస్తి ఖాతా ఏ విధంగా కనిపిస్తుందో చూద్దాం.

B R A O U

ఉదాహరణ : 4

జనవరి 1, 1986 న, ఒక వ్యాపారంలో రూ. 10,000 లతో ఒక యంత్రాన్ని కొన్నారు. దాన్ని అంచనా కట్టిన జీవిత కాలం 5 సంవత్సరాలు, సంవత్సరానికి 5 శాతం వడ్డీని లెక్కిస్తూ, వార్షిక పద్ధతిలో తరుగుదల కట్టాలని నిర్ణయించారు. వార్షిక పట్టిక ప్రకారం, 5% వడ్డీతో, 5 సం॥ల కాలంలో రూ. 1/- రద్దుచేయడానికి ప్రతీ సంవత్సరం ఖర్చు రాయవలసిన మొత్తం రూ.0.230974. ఆస్తి పూర్తిగా రద్దు అయ్యేంతవరకూ చిట్టా పద్దులను, యంత్రం ఖాతాను చూపండి.

జవాబు

ప్రతి సంవత్సరం ఖర్చు రాయవలసిన మొత్తం. = 10,000 ×0.230974 = 2309.74
= రూ. 2310 (దగ్గరగా)

చిట్టా

| తేది | వివరాలు | | ఆ.పు | Dr | Cr |
|---|---|---|---|---|---|
| 1986 | | | | రూ. | రూ. |
| జన. 1 | యంత్రం ఖాతా | Dr | | 10,000 | |
| | To బ్యాంకు | | | | 10,000 |
| | (యంత్రం కొన్నందుకు) | | | | |
| డిసెం.31 | యంత్రం ఖాతా | Dr | | 500 | |
| | To వడ్డీ ఖాతా | | | | 500 |
| | (యంత్రం పై పెట్టుబడి పెట్టిన మొత్తంపై వడ్డీకి) | | | | |
| డిసెం.31 | తరుగుదల ఖాతా | Dr | | 2,310 | |
| | To యంత్రం ఖాతా | | | | 2,310 |
| | (యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు) | | | | |
| 1987 | | | | | |
| డిసెం.31 | యంత్రం ఖాతా | Dr | | 410 | |
| | To వడ్డీ ఖాతా | | | | 410 |
| | (సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడి విలువపై వడ్డీ) | | | | |
| డిసెం.31 | తరుగుదల ఖాతా | Dr | | 2,310 | |
| | To యంత్రం ఖాతా | | | | 2,310 |
| | (యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు) | | | | |
| 1988 | | | | | |
| డిసెం.31 | యంత్రం ఖాతా | Dr | | 315 | |
| | To వడ్డీ ఖాతా | | | | 315 |
| | (యంత్రం ఖాతాలో సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడి విలువపై వడ్డీకి) | | | | |
| డిసెం.31 | తరుగుదల ఖాతా | Dr | | 2,310 | |
| | Toయంత్రం ఖాతా | | | | 2,310 |
| | (యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు) | | | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| 1989<br>డిసెం.31 | యంత్రం ఖాతా Dr<br>To వడ్డీ ఖాతా<br>(యంత్రం ఖాతాలో సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడి విల్వపై వడ్డీకి) | | 215 | 215 |
| డిసెం.31 | తరుగుదల ఖాతా Dr<br>To యంత్రం ఖాతా<br>(యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు) | | 2,310 | 2,310 |
| 1990<br>డిసెం.31 | యంత్రం ఖాతా Dr<br>To వడ్డీ ఖాతా<br>(యంత్రం ఖాతాలో సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడి విల్వపై వడ్డీకి) | | 110 | 110 |
| డిసెం.31 | తరుగుదల ఖాతా Dr<br>To యంత్రం ఖాతా<br>(యంత్రం పై తరుగుదలను రద్దు చేసినందుకు) | | 2,310 | 2,310 |

గమనిక : 1. ప్రతీ సంవత్సరం అన్ని స్థిరాస్తుంపైన మొత్తం తరుగుదలను లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తూ, తరుగుదల ఖాతాకు క్రెడిట్ చేస్తూ, లాభనష్టాల ఖాతాకు మళ్ళిస్తారు.

2. ప్రతీ సంవత్సరం వడ్డీ ఖాతాలోని క్రెడిట్ విల్వను లాభనష్టాల ఖాతాకు మళ్ళిస్తారు.

3. వార్షిక మొత్తం రూ. 2309.74ను రూ. 2,310/– గా తీసుకోవడమైంది. అదే విధంగా ప్రతీ సంవత్సరపు వడ్డీ మొత్తాన్ని కూడా దగ్గర రూపాయకు సవరించడమైంది.

4. ఆఖరి సంవత్సరం ఆస్తి ఖాతాలో ఎంత మొత్తం ఉంటే అంత మొత్తాన్ని తరుగుదలగా రద్దుచేయాలి. కొన్ని సమయాల్లో, సవరణవల్ల ఆ మొత్తం వార్షిక మొత్తం కంటే కొంచెం ఎక్కువగానో తక్కువగానో ఉండవచ్చు. ఈ అభ్యాసంలో మాత్రం ఆఖరు సంవత్సరం రాయవలసిన మొత్తం కూడా రూ.2310 లే ఉంది. (రూ.2,200 + 110) ఈ మొత్తం ప్రతీ సంవత్సరం రద్దుచేయవలసిన తరుగుదల మొత్తంతో సమానంగా ఉంది. (యంత్రం ఖాతా చూడండి.).

Dr. యంత్రం ఖాతా Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| 1986<br>జన.1 | To బాంకు ఖాతా | | 10,000 | 1986<br>డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 2,310 |
| డిసెం.31 | To వడ్డీ ఖాతా | | 500 | " | By తేల్చిన విల్వ | | 8,190 |
| | | | 10,500 | | | | 10,500 |
| 1987<br>జన.1 | To తెచ్చిన విల్వ | | 8,190 | 1987<br>డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 2,310 |
| డిసెం.31 | To వడ్డీ ఖాతా | | 410 | డిసెం.31 | By తేల్చిన విల్వ | | 6,290 |
| | | | 11,000 | | | | 11,000 |
| 1988<br>జన.1 | To తెచ్చిన విల్వ | | 6,290 | 1988<br>డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 2,310 |
| డిసెం.31 | To వడ్డీ ఖాతా | | 315 | డిసెం.31 | By తేల్చిన విల్వ | | 4,295 |
| | | | 6,605 | | | | 6,605 |



BRAOU

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1989 | | | 1989 | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | 4,295 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | 2,310 |
| డిసెం.31 | To వడ్డీ ఖాతా | 215 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | 2,200 |
| | | 4,510 | | | 4,510 |
| 1990 | | | 1990 | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | 2,200 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | 2,310 |
| డిసెం.31 | To వడ్డీ ఖాతా | 110 | | | |
| | | 2,310 | | | 2,310 |

వ్యాపారం వెలుపల పెట్టుబడి అవసరం లేనప్పుడు ఈ పద్ధతి చాలా శాస్త్రీయంగా ఉంటుంది. దీని వల్ల నష్టాలు ఏమంటే :

1. ప్రతీ సంవత్సరం తరుగుదల సమానమైనప్పటికీ క్రెడిట్ చేసే వడ్డీ ప్రతీ సంవత్సరం తగ్గుతూ ఉంటుంది. కాబట్టి, లాభనష్టాల ఖాతాకు నికర ఖర్చు (అంటే తరుగుదల డెబిట్ వైపు, వడ్డీ క్రెడిట్ వైపు) ప్రతీ సంవత్సరం పెరుగుతూ ఉంటుంది.
2. ఆస్తికి చేర్పులు ఎప్పుడైనా చేస్తే తిరిగి లెక్కించవలసి ఉంటుంది.
3. ఆస్తి జీవిత కాలంలో అంత మొత్తాన్ని రద్దుచేసినప్పటికీ మొదటి సంవత్సరాలలో పుస్తక విలువ (వడ్డీతో కలిసి) ఆస్తి వాస్తవిక విలువకంటే ఎక్కువ ఉంటుంది.
4. ప్రతీ సంవత్సరం ఆస్తి ఖాతాలో ఉన్న ప్రారంభ నిల్వపై వడ్డీని లెక్కించవలసిన అవసరం ఉండటం వల్ల ఈ పద్ధతిలో ఎక్కువ లెక్కింపులు చేయవలసి ఉంటుంది.

పెట్టుబడిపై నష్టపోయే వడ్డీని ఈ పద్ధతి గుర్తించినప్పటికీ ఆచరణలో ఇది అరుదుగా కనిపిస్తుంది

## 24.7 తరుగుదల ఫండ్ పద్ధతి

ఈ పద్ధతిని సింకింగ్ ఫండ్ పద్ధతి అని కూడా అంటారు. సింకింగ్ ఫండ్ పద్ధతి గురించిసింకింగ్ ఫండ్ అనే యూనిట్ లో ఇది వరకే తెలుసుకొన్నారు. ఆస్తి పునః స్థాపన కోసం ఏర్పాటు చేయవలసి నప్పుడు ఈ పద్ధతిని అవలంబిస్తారు. ఈ పద్ధతిలో కొంత స్థిరమైన మొత్తాన్ని లాభనష్టాల ఖాతాకు ప్రతీ సంవత్సరం ఖర్చు రాస్తూ తరుగుదల ఫండ్ ఖాతాను క్రెడిట్ చేస్తారు. ప్రతీ సంవత్సరం అంతే మొత్తాన్ని బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెడతారు. ఈ పెట్టుబడిలను చక్రవడ్డీతో చేర్చి పెడతారు. ఆస్తి జీవితానంతరం., ఆ సెక్యూరిటీలను అమ్మితే ఉపయోగించిన ఆస్తి పునఃస్థాపనకు అవసరమైన మొత్తం లభిస్తుంది. ఆస్తిఖాతాలో, ఆస్తి జీవితకాలాంతం వరకు మూల విలువకే కనిపిస్తూ ఉంటుంది. చివరలో తరుగుదల ఫండ్ ఖాతాలో ఉన్న నిల్వను ఆస్తిఖాతాకు మళ్ళించి ఆస్తి ఖాతాను మూసివేస్తారు.

సెక్యూరిటీలు కొంత వడ్డీని ఆర్జిస్తాయి కాబట్టి, ఆస్తి పూర్తి మొత్తాన్ని తరుగుదలగా రాయవలసిన అవసరం లేదు. అంతకంటే కొంత తక్కువ మొత్తం సరిపోతుంది. చివరకు, రద్దుచేసిన తరుగుదల మొత్తం, సెక్యూరిటీలపై సంపాదించిన వడ్డీ కలిపి ఆస్తి మూల ధరకు సమానంగా ఉండాలి. అందువల్ల ఈ పద్ధతిలో తరుగుదల మొత్తం మిగతా పద్ధతులలోని తరుగుదల మొత్తం కంటే తక్కువగా ఉంటుంది. అంతే కాకుండా ఆస్తి జీవిత కాలానంతరం, పునః స్థాపనకవసరమైన ధనాన్ని సమకూర్చే అదనపు ప్రయోజనం కూడా ఈ పద్ధతిలో ఉంది.

ప్రతిపాదించిన పెట్టుబడులపై వడ్డీని (స్థిరమైన రేటుతో) తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ప్రతీ సంవత్సరం రద్దు చేయవలసిన తరుగుదల మొత్తాన్ని సింకింగ్ ఫండ్ పట్టీలను చూసి తెలుసుకోవలసిన అవసరముంది. సింకింగ్ ఫండ్ పట్టీ కొంత భాగాన్ని ఇక్కడ ఇవ్వడమైంది.

BRAOU

## సింకింగ్ ఫండ్ పట్టీ

### రూ. 1/- అయ్యేందుకు కాలక్రమంగా చేయవలసిన డిపాజిట్టు

| సంవత్సరాలు | 3 శాతం | 4శాతం | 5శాతం | 6 శాతం |
|---|---|---|---|---|
| 3 | 0.323530 | 0.320348 | 0.317209 | 0.314110 |
| 5 | 0.188355 | 0.184627 | 0.180975 | 0.117396 |
| 8 | 0.112456 | 0.108528 | 0.104722 | 0.101036 |
| 10 | 0.087231 | 0.083291 | 0.079505 | 0.075868 |
| 20 | 0.037216 | 0.033582 | 0.030243 | 0.027185 |

ఉదాహరణకు 3 సంవత్సరాల కాలంలో రూ. 50,000/- రద్దు చేయవలసి ఉంటుందని సాంవత్సరిక తరుగుదల మొత్తాన్ని 3% వడ్డీ ఆర్జించే బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టవలసి ఉంటుందనీ అనుకుంటే ప్రతీ సంవత్సరం ఖర్చు రాయవలసిన తరుగుదల మొత్తాన్ని ఈ విధంగా లెక్కించాలి. పైన ఇచ్చిన పట్టీ భాగం నుంచి పెట్టుబడులు 3% వడ్డీని ఆర్జించినట్లయితే 3 సంవత్సరాలకు, ప్రతీ సంవత్సరం రూ. 0.323530 పెట్టుబడి పెట్టాలని తెలుసుకోవచ్చు. రూ. 50,000లకు, ప్రతీ సంవత్సరం రద్దు చేయవలసిన తరుగుదల
మొత్తం = 50,000 × 0.323530 = రూ.16,176.50.

ఈ పద్ధతిలో రాయవలసిన చిట్టా పద్దులు ఇట్లా ఉంటాయి.

1. మొదటి సంవత్సరాంతంలో:

a) తరుగుదల రద్దు చేయడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(తరుగుదల రద్దు చేయడినికి) | | | |

b) ఆ మొత్తాన్ని సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr<br>To బాంకు ఖాతా<br>(ఆమొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి ) | | | |

2. రెండవ సంవత్సరంతోబాటు తరువాత సంవత్సరాల చివర, చివరి సంవత్సరానికి ముందు సంవత్సరం వరకు :

a) తరుగుదల రద్దు చేయడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(తరుగుదల రద్దు చేయడానికి) | | | |

b) సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడులపై వడ్డీ వసూలుకు :

| | | | | |
|---|---|---|---|---|
| | బాంకు ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(తరుగుదల ఫండు పెట్టుబడులపై వడ్డీ వసూలుకు) | | | |

BRAOU

c) సెక్యూరిటీలలో, మొత్తాన్ని, పెట్టుబడిపెట్టడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr<br>To బ్యాంకు ఖాతా<br>(మొత్తాన్ని పెట్టుబడి పెట్టడానికి ) | | | |

3. ఆస్తి జీవితకాలపు ఆఖరు సంవత్సరాంతంలో :

a) తరుగుదల రద్దు చేయడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(తరుగుదల రద్దు చేయడానికి) | | | |

b) సంవత్సర ప్రారంభంలో ఉన్న పెట్టుబడులపై వడ్డీ వసూలుకు:

| | | | | |
|---|---|---|---|---|
| | బ్యాంకు ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(తరుగుదల ఫండు పెట్టుబడులపై వడ్డీ వసూలుకు) | | | |

c) పెట్టుబడులు అమ్మడానికి:

| | | | | |
|---|---|---|---|---|
| | బ్యాంకు ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా<br>(తరుగుదల ఫండ్ పెట్టుబడులను అమ్మగా వచ్చిన మొత్తానికి) | | | |

d) i)పెట్టుబడుల అమ్మకంపై వచ్చిన లాభానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(తరుగుదల ఫండ్ పెట్టుబడులను అమ్మగా వచ్చిన లాభానికి ) | | | |

(ii) పెట్టుబడుల అమ్మకంపై వచ్చిన నష్టానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా<br>(తరుగుదల ఫండ్ పెట్టుబడులను అమ్మగా వచ్చిన నష్టానికి) | | | |

e. తరుగుదల ఫండ్‌ను, ఆస్తిఖాతాకు మళ్ళించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ ఖాతా Dr<br>To ఆస్తి ఖాతా<br>(ఇంతవరకు తరుగుదలకై ఏర్పాటు చేసిన మొత్తాన్ని మళ్ళించడానికి) | | | |

BRAOU

f. ఏమైనా శేష విలువ ఉంటే ఆస్తిని అమ్మడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | బ్యాంకు ఖాతా Dr<br>To ఆస్తి ఖాతా<br>(ఆస్తిని అమ్మగా వచ్చిన మొత్తానికి) | | | |

g. (i) ఆస్తిఖాతాలో ఏమైనా డెబిట్ నిల్వ ఉంటే మళ్ళించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | లాభనష్టాల ఖాతా Dr<br>To ఆస్తి ఖాతా<br>(ఆస్తిఖాతాలో ఉన్న నష్టాన్ని మళ్ళించడానికి) | | | |

(ii) ఆస్తిఖాతాలో ఏమైనా క్రెడిట్ నిల్వ ఉంటే మళ్ళించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | ఆస్తి ఖాతా Dr<br>To లాభనష్టాల ఖాతా<br>(ఆస్తిఖాతాలో ఉన్న లాభాన్ని మళ్ళించడానికి) | | | |

గమనిక : 1. ప్రతీ సంవత్సరం మొత్తం స్థిరాస్తుల మీధ, తరుగుదల ఖాతాలో ఉన్న తరుగుదల మొత్తాన్ని, లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేస్తూ తరుగుదల ఖాతాకు క్రెడిట్ చేస్తూ మళ్ళిస్తారు.

2. సాధారణంగా, 'పైసలు' వరస కూడా ఉంటే తప్ప, వార్షిక తరుగుదల మొత్తాన్ని, వచ్చిన వడ్డీని దగ్గర రూపాయికి సవరిస్తారు.

3. ప్రతీ సంవత్సరం బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టవలసిన మొత్తాన్ని ఈ విధంగా లెక్కిస్తారు (ఆఖరు సంవత్సరం కొత్త ఆస్తి కొనడంకోసం పెట్టుబడులను అమ్ముతారు కాబట్టి, ఆ సంవత్సరం పెట్టుబడులను కొనరు) :

| | |
|---|---|
| సంవత్సరాంతాన తరుగుదల ఫండ్ ఖాతాలో ఉన్న మొత్తం | xxx |
| తీయండి : ఇంత వరకు పెట్టుబడి పెట్టిన మొత్తం అంటే సంవత్సర ప్రారంభంలో తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతాలో ఉన్ననిల్వ | xx |
| పెట్టుబడిపై ఉన్న నికర మొత్తం | xxx |

సాధారణంగా మార్కెట్ లో సెక్యూరిటీలు వందరూపాయల గుణిజాలలో లభిస్తాయి. అందువల్ల "పెట్టుబడికోసం ఉన్న నికర మొత్తం" అంతా కూడా పెట్టుబడి పెట్టక పోవచ్చు. ముందటి వందరూపాయలకు సవరించిన మొత్తానికి పెట్టుబడి పెట్టవచ్చు ఉదాహరణకు "పెటుబడికోసం ఉన్న నికర మొత్తం" రూ. 1,546.95 అయితే, కేవలం రూ. 1,500 మాత్రమే పెట్టుబడి పెట్టవచ్చు.
ఇప్పుడు ఒక ఉదాహరణను తీసుకొని ఖాతాలు ఏ విధంగా కనిపిస్తాయో చూద్దాం.

**ఉదాహరణ – 5**

1-1-1985 న Z 5 సంవత్సరాలకు రూ. 40,000 లకు ఒక కౌలును తీసుకొంటాడు. ఆ కౌలును నవీకరణ చేయడాని కవసరమైన మొత్తం కోసం ఏర్పాటు చేయడానికి తరుగుదల ఫండ్ పద్ధతిని అవలంబిస్తాడు. వందరూపాయల గుణిజాలలో ఉన్న బయట సెక్యూరిటీల పై 5% వడ్డీ లభిస్తుంది. సింకింగ్ ఫండ్ పట్టీల ప్రకారం ప్రతీ సంవత్సరం, సంవత్సరానికి 5% కు రూ. 0.180975 పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాల తరవాత రూ. 1/- అవుతుంది. 5వ సంవత్సరం తరవాత పెట్టుబడులపై రూ.31,050 నికర మొత్తం వసూలైంది

BRAOU

ఆస్తి ఖాతా, తరుగుదల ఫండ్ ఖాతా, తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా చూపి, కౌలు చివరకు ఆయా అంశాలు ఆస్తి అప్పుల పట్టీలో ఎలా కనిపిస్తాయో తెలపండి.

జవాబు

ప్రతి సంవత్సరం రద్దు చేయవలసిన తరుగుదల మొత్తం
= రూ. 40,000 × 0.180975 = రూ. 7,239/-

Dr. **కౌలు ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1985 | | | రూ. | 1985 | | | రూ. |
| జన.1 | To బాంకు | | 40,000 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 40,000 |
| 1986 | | | | 1986 | | | |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | | 40,000 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 40,000 |
| 1987 | | | | 1987 | | | |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | | 40,000 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 40,000 |
| 1988 | | | | 1988 | | | |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | | 40,000 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 40,000 |
| 1989 | | | | 1989 | | | |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | | 40,000 | డిసెం.31 | By తరుగుదల ఫండ్ ఖాతా | | 39,940 |
| | | | | డిసెం.31 | By లాభనష్టాల ఖాతా | | 60 |
| | | | 40,000 | | | | 40,000 |

Dr. **తరుగుదల ఫండ్ ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1985 | | | రూ. | 1985 | | | రూ. |
| డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 7,239 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 7,239 |
| 1986 | | | రూ. | 1986 | | | రూ. |
| డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 14,838 | జన. 1 | By తెచ్చిన నిల్వ | | 7,239 |
| | | | | డిసెం.31 | " బాంకు (వడ్డీ) | | 360 |
| | | | | డిసెం.31 | " తరుగుదల ఖాతా | | 7,239 |
| | | | 14,838 | | | | 14,838 |
| 1987 | | | రూ. | 1987 | | | రూ. |
| డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 22,817 | జన. 1 | By తెచ్చిన నిల్వ | | 14,838 |
| | | | | డిసెం.31 | " బాంకు (వడ్డీ) | | 740 |
| | | | | డిసెం.31 | " తరుగుదల ఖాతా | | 7,239 |
| | | | 22,817 | | | | 22,817 |

BRAOU

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1988 | | రూ. | 1988 | | రూ. |
| డిసెం.31 | To తేల్చిన నిల్వ | 31,196 | జన. 1 | By తెచ్చిన నిల్వ | 22,817 |
| | | | డిసెం.31 | " బాంకు (వడ్డీ) | 1,140 |
| | | | డిసెం.31 | " తరుగుదల ఖాతా | 7,239 |
| | | 31,196 | | | 31,196 |
| 1989 | | రూ. | 1989 | | రూ. |
| డిసెం.31 | To తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా | 50 | జన. 1 | By తెచ్చిన నిల్వ | 31,196 |
| | | | డిసెం.31 | " బాంకు (వడ్డీ) | 1,555 |
| డిసెం.31 | To కౌలు ఖాతా | 39,940 | డిసెం.31 | " తరుగుదల ఖాతా | 7,239 |
| | | 39,990 | | | 39,990 |

Dr. **తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా** Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1985 | | రూ. | 1985 | | రూ. |
| డిసెం.31 | To బాంకు ఖాతా | 7,200 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | 7,200 |
| 1986 | | రూ. | 1986 | | రూ. |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | 7,200 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | 14,800 |
| డిసెం.31 | To బాంకు ఖాతా | 7,600 | | | |
| | | 14,800 | | | 14,800 |
| 1987 | | రూ. | 1987 | | రూ. |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | 14,800 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | 22,800 |
| డిసెం.31 | To బాంకు ఖాతా | 8,000 | | | |
| | | 22,800 | | | 22,800 |
| 1988 | | రూ. | 1988 | | రూ. |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | 22,800 | డిసెం.31 | By తేల్చిన నిల్వ | 31,100 |
| డిసెం.31 | To బాంకు | 8,300 | | | |
| | | 31,100 | | | 31,100 |
| 1989 | | రూ. | 1989 | | రూ. |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | 31,100 | డిసెం.31 | By బాంకు ఖాతా – అమ్మకపు వసూళ్ళు | 31,050 |
| | | | " 31 | By తరుగుదల ఫండ్ ఖాతా | 50 |
| | | 31,100 | | | 31,100 |

BRAOU

### డిసెంబరు 31, 1985 నాటి ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| | రూ. | | |
| | | కౌలు | 40,000 |
| తరుగుదల ఫండ్ | 7,239 | తరుగుదల ఫండ్ పెట్టుబడులు | 7,200 |

### డిసెంబరు 31, 1986 నాటి ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ. |
| | | కౌలు | 40,000 |
| తరుగుదల ఫండ్ | 14,838 | తరుగుదల ఫండ్ పెట్టుబడులు | 14,800 |

### డిసెంబరు 31, 1987 నాటి ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ |
| | | కౌలు | 40,000 |
| తరుగుదల ఫండ్ | 22,817 | తరుగుదల ఫండ్ పెట్టుబడులు | 22,800 |

### డిసెంబరు 31, 1988 నాటి ఆస్తి అప్పుల పట్టీ

| | | | |
|---|---|---|---|
| | రూ. | | రూ |
| | | కౌలు | 40,000 |
| తరుగుదల ఫండ్ | 31,196 | తరుగుదల ఫండ్ పెట్టుబడులు | 31,100 |

### డిసెంబరు 31, 1989 నాటి ఆస్తి అప్పుల పట్టీ

| | | | | |
|---|---|---|---|---|
| | | | రూ. | రూ. |
| | | కౌలు | 40,000 | |
| | | తీ : తరుగుదల ఫండ్ 39,990<br>తీ : పెట్టుబడులపైనష్టం 50 | | |
| | | | 39,940 | |
| | | | 60 | |
| | | లాభనష్టాల ఖాతాకు రద్దు చేసిన నష్టం | 60 | --- |

B R A O U

గమనిక : 1. 5వ సంవత్సరం తరవాత మొత్తం తరుగుదల ఫండ్ రూ. 40,000 లకు బదులుగా రూ. 39,990 మాత్రమే ఉంది. దీనికి కారణం మొత్తం ఫండ్‌ను పెట్టుబడులలో పెట్టలేదు. కేవలం వందల రూపాయాల గుణిజాలలో మాత్రమే పెట్టడం జరిగింది.

2. ఆస్తి అప్పుల పట్టీలో, ఆస్తి ఖాతా జీవిత కాల పర్యంతం మూలధరకే కనిపిస్తుంది. అంతేకాకుండా ఆస్తి అప్పుల పట్టీలో అప్పుల వైపున తరుగుదల ఫండ్, ఆస్తుల వైపున తరుగుదల ఫండ్ పెట్టుబడులు కనిపిస్తాయి. ఈ పద్ధతిలో తరుగుదల ఫండ్‌ను ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తి నుంచి తీసి చూపించరని విద్యార్థులు గమనించాలి.

**ప్రయోజనాలు – నష్టాలు**

ముఖ్యమైన, ప్రయోజనమేమిటంటే ఆస్తి పునఃస్థాపనకవసరమైన మొత్తానికి ఏర్పాటు జరుగుతుంది. ఇల్లా ప్రత్యేకంగా ఏర్పాటు చేయకపోతే అవసరమైన మొత్తాన్ని మామూలు బాంకు ఖాతా నుంచి తీసుకోవలసి ఉంటుంది. కాని దీని వల్ల వ్యాపారం సాధారణంగా జరిగే తీరును కొంచెం ఆర్థికంగా కుంటుపడేటట్లు చేయవచ్చు. దీని

చెప్పుకోదగ్గ నష్టమేమిటంటే స్థిరవాయిదాల పద్ధతిలో లాగా ఆస్తి జీవిత పర్యంతకాలం లాభనష్టాల ఖాతాకు సాంవత్సరిక ఖర్చు సమానంగా ఉంటుంది. అయితే స్థిరవాయిదాల పద్ధతిలోని మొత్తం కంటె కొంచెం తక్కువ ఉంటుంది. అందువల్ల మరమ్మతులను కూడా కలిపినప్పుడు లాభనష్టాల ఖాతాకు భారం, ఆస్తి ఉపయోగపు నిష్పత్తిలో ఉండదు. మొదటి సంవత్సరాలలో తేలికగానూ తరవాత సంవత్సరాలలో ఎక్కువ భారంగానూ ఉంటుంది. ఈ పద్ధతిలో కూడా ప్రతీ సంవత్సరం కొన్ని లెక్కింపులు అవసరమవుతాయి. అందువల్ల కొంచెం క్లిష్టమైందనే చెప్పాలి.

నష్టాలున్నప్పటికీ ఈ పద్ధతి వ్యాపార సంస్థలలో ఉంది. కారణం దీని వల్ల సంస్థ ఆర్థిక వనరులపై భారం కలుగ చేయకుండా, కొత్త ఆస్తిని కొనడానికి అవసరమైన మొత్తాన్ని సమకూరుస్తుంది.

## 24. 9 భీమా పాలసీ పద్ధతి

ఇంతకు ముందు మనం తరుగుదల ఫండ్ పద్ధతి కొంచెం క్లిష్టమైన పద్ధతని తెలుసు కొన్నాం. అంతేకాకుండా బయట సెక్యూరిటీలలో పెట్టుబడి కొంచెం కాలహరణతో కూడింది. దాంట్లో కొంత నష్ట భయం ఉండటమే కాకుండా, పెట్టుబడి మార్కెటు పూర్తి విజ్ఞానం అవసరమవుతుంది. కొన్ని సమయాలలో పెట్టుబడులను అమ్మినప్పుడు నష్టం వాటిల్ల వచ్చు. అందువల్ల బయట సెక్యూరిటీలలో పెట్టుబడి నష్ట భయంతో కూడింది. మూడో విషయమేమిటంటే నిర్ణీత కాలంలో వడ్డీలు వసూలు చేసుకొనే కొంత పని భారం కూడా ఉంది. ఈ ఇబ్బందిని ఎదుర్కోడానికి, (బయట సెక్యూరిటీలలో పెట్టుబడుల వల్ల జరిగే) నష్టాన్ని తొలగించడానికి, వ్యాపారస్థులు (ఎండోమెంటు) భీమాపాలసీను తీసుకొని, వార్షిక భీమాప్రీమియాన్ని (పెట్టుబడులు కొనడానికి బదులుగా) చెల్లిస్తారు. నిర్ణీత కాలం తరవాత భీమా కంపెనీ పాలసీ మొత్తాన్ని (పెట్టుబడులు అమ్ముకోడానికి బదులుగా) చెల్లిస్తుంది. ఆ మొత్తాన్ని ఆస్తి పునఃస్థాపనకు వినియోగించుకోవచ్చు.

అకౌంటింగ్‌కు సంబంధించినంత వరకూ ఈ పద్ధతి, తరుగుదల ఫండ్ పద్ధతికి చాలా దగ్గరగా ఉంటుంది. అయితే ప్రతీ సంవత్సరం పెట్టుబడులపై వడ్డీ వచ్చే ప్రసక్తిలేదు. నిర్ణీత కాలానంతరం అనుకొన్న మొత్తమంతా భీమా కంపెనీ నుంచి వస్తుంది.

ఈ పద్ధతిలో రాసే చిట్టా పద్దులు ఇట్లా ఉంటాయి.

మొదటి, తరవాతి సంవత్సరాలలో, ఆఖరు సంవత్సరం తప్ప

(a) ప్రీమియం చెల్లించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా Dr<br>To బాంకు ఖాతా<br>(తరుగుదలపాలసీపై ప్రీమియం చెల్లించినందుకు) | | | |

(b) తరుగుదల ఖర్చు రాయడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(ఆస్తిపై తరుగుదలకు) | | | |

ఆఖరు సంవత్సరం

(a) ప్రీమియం చెల్లించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా Dr<br>To బాంకు ఖాతా<br>(తరుగుదల పాలసీపై ప్రీమియం చెల్లించినందుకు) | | | |

B R A O U

(b) తరుగుదల ఖర్చు రాయడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(ఆస్తిపై తరుగుదలకు ) | | | |

(c) బీమా పాలసీపై మొత్తం వసూలైనందుకు *

| | | | | |
|---|---|---|---|---|
| | బాంకు ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా<br>(బీమాపాలసీపై మొత్తం వసూలైనందుకు) | | | |

* సాధారణంగా పాలసీపై వచ్చిన మొత్తం పాలసీపై చెల్లించిన ప్రీమియమ్‌ల మొత్తం కంటె ఎక్కువగా ఉంటుంది.

(d) పాలసీఖాతాలో ఉన్న క్రెడిట్ నిల్వను మళ్ళించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా Dr<br>To తరుగుదల ఫండ్ ఖాతా<br>(పాలసీపై లాభాన్ని మళ్ళించడానికి) | | | |

(c) ఫండ్ ఖాతాలో ఉన్న నిల్వను ఆస్తి ఖాతాకు మళ్ళించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | తరుగుదల ఫండ్ ఖాతా Dr<br>To ఆస్తి ఖాతా<br>(తరుగుదల ఫండ్ ఖాతా నిల్వను మళ్ళించడానికి) | | | |

(f) ఆస్తి అమ్మగా ఏమైనా శేషవిలువ ఉంటే దాని వసూలుకు

| | | | | |
|---|---|---|---|---|
| | బాంకు ఖాతా Dr<br>To ఆస్తి ఖాతా<br>(ఆస్తిని అమ్మగా వసూలైన శేష విలువకు) | | | |

(g) (i) ఆస్తి ఖాతాలో ఏమైనా డెబిట్ నిల్వ ఉంటే మళ్ళించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | లాభనష్టాల ఖాతా Dr<br>To ఆస్తి ఖాతా<br>(ఆస్తి ఖాతాలో నష్టాన్ని మళ్ళించడానికి) | | | |

(ii) ఆస్తి ఖాతాలో ఏమైనా క్రెడిట్ నిల్వ ఉంటే మళ్ళించడానికి :

| | | | | |
|---|---|---|---|---|
| | ఆస్తి ఖాతా Dr<br>To లాభనష్టాల ఖాతా<br>(ఆస్తిలో లాభాన్ని మళ్ళించడానికి) | | | |

BRAOU

తరుగుదల ఫండ్ పాలసీని తీసుకొన్నప్పుడు ఖాతాలు ఏ విధంగా కనిపిస్తాయో కింది ఉదాహరణ వెల్లడి చేస్తుంది.

**ఉదాహరణ – 6**

జనవరి 1, 1986 న, 'B'ఒక భవనాన్ని 3 సంవత్సరాల కౌలుకు రూ. 20,000 లకుకొన్నాడు. ఆ కౌలును పునఃస్థాపనకోసం బీమా పాలసీద్వారా అదే మొత్తానికి ఏర్పాటు చేయడానికి నిశ్చయించాడు. వార్షిక ప్రీమియం (ప్రతీ సంవత్సరం జనవరి 1న చెల్లించాలి) రూ. 6,400/- మూడు సంవత్సరాలకు అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపించండి.

**జవాబు**

Dr. **భవనం కౌలు ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| 1986 జన.1 | To బాంకు ఖాతా | | 20,000 | 1986 డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 20,000 |
| 1987 జన. 1 | To తెచ్చిన నిల్వ | | 20,000 | 1987 డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 20,000 |
| 1988 జన. 1 | To తెచ్చిన నిల్వ | | 20,000 | 1988 డిసెం.31 | By తరుగుదల ఫండ్ ఖాతా | | 20,000 |

Dr. **తరుగుదల ఫండ్ ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| 1986 డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 6,400 | 1986 డిసెం.31 | By తరుగుదల ఖాతా | | 6,400 |
| 1987 డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 12,800 | 1987 జన. 1 | By తెచ్చిన నిల్వ | | 6,400 |
| | | | | డిసెం.31 | " తరుగుదల ఖాతా | | 6,400 |
| | | | 12,800 | | | | 12,800 |
| 1988 డిసెం.31 | To భవనం కౌలు ఖాతా | | 20,000 | 1988 జన. 1 | By తెచ్చిన నిల్వ | | 12,800 |
| | | | | డిసెం.31 | " తరుగుదల ఖాతా | | 6,400 |
| | | | | డిసెం.31 | " తరుగుదల ఫండ్ పెట్టుబడుల ఖాతా | | 800 |
| | | | 20,000 | | | | 20,000 |

BRAOU

Dr. **తరుగుదల ఫండ్ పాలసీ ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| 1986 జన.1 | To బాంకు ఖాతా | | 6,400 | 1986 డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 6,400 |
| 1987 జన. 1 | To తెచ్చిన నిల్వ | | 6,400 | 1987 డిసెం.31 | By తేల్చిన నిల్వ | | 12,800 |
| జన. 1 | To బాంకు ఖాతా | | 6,400 | | | | |
| | | | 12,800 | | | | 12,800 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1988 | | | 1988 | | |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | 12,800 | డిసెం.31 | By బాంకు ఖాతా | 20,000 |
| జన. 1 | To బాంకు ఖాతా | 6,400 | | | |
| డిసెం.31 | To తరుగుదల ఫండ్ ఖాతా | 800 | | | |
| | | 20,000 | | | 20,000 |

## 24.10 ఇతర పద్ధతులు

**తరుగుదల మరమ్మతుల ఫండ్ పద్ధతి**

తరుగుదల ఫండ్ పద్ధతిలో కింద పేర్కొన్న లోపాలున్నాయని ఇంతకుముందు మనం చెప్పుకొన్నాం.

i) మరమ్మతులతో కలిపినప్పుడు, లాభనష్టం ఖాతాకు ఎక్కువ భారమవుతుంది.

ii) ఎక్కువ లెక్కింపులు అవసరమవుతాయి.

బీమాపాలసీ పద్ధతిలో పైనుదహరించిన రెండో లోపాన్ని తొలగించ గలిగాం. అయితే ఇంతకు ముందు మనం చర్చించిన అన్ని పద్ధతులలోనూ పైన ఉదహరించిన లోపం (i) మాత్రం తొలగించ లేదు. అయితే తగ్గింపు నిల్వల పద్ధతిలో పరిస్థితి కొంచెం మెరుగు కానీ పూర్తిగా సంతృప్తికరంగాదు.

అందువల్ల తరుగుదలకు, మరమ్మతులకు కలిపి, లాభ నష్టం ఖాతాకు ఖర్చు సమానం చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల కొంతమంది వ్యాపారస్తులు తరుగుదల మరమ్మతుల ఫండ్ పద్ధతిని పాటిస్తారు. ఇది కొంతవరకు తరుగుదల ఫండ్ పద్ధతిని పోలి ఉంటుంది. తరుగుదల మరమ్మతుల ఫండ్ పద్ధతిలో ఆస్తి జీవితకాలంలో రద్దు చేయవలసిన మొత్తం తరుగుదలను, అంచనా కట్టిన మరమ్మతులు, నవీకరణాల మొత్తాన్ని కూడి, ఆస్తి జీవితకాల సంవత్సరాల సంఖ్యతో భాగిస్తారు. అట్లా వచ్చిన మొత్తంతో ప్రతి సంవత్సరం లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేసి, తరుగుదల మరమ్మతుల ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేయాలి.

ఏ సంవత్సరమైనా మరమ్మతుల కోసం ఏమైనా మొత్తాన్ని ఖర్చు చేస్తే దాన్ని "తరుగుదల, మరమ్మతుల ఫండ్" ఖాతాకు ఖర్చు రాసి మిగిలిన మొత్తాన్ని మాత్రమే బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెడతారు. ప్రతీ సంవత్సరం సాధారణంగా ఖర్చు రాసే మొత్తం మరమ్మతులకు, ఏ సంవత్సరమైనా సరిపోక పోతే దాన్ని ఎదుర్కోడానికి పెట్టుబడులలో కొంత భాగాన్ని అమ్ముతారు.

మిగతా పద్ధతి అంతా తరుగుదల ఫండ్ పద్ధతిలో అవలంబించినట్లుగానే ఉంటుంది.

### 24. 10.1 పునర్మూల్యాంకన పద్ధతి

దీన్ని ఇన్వెంటరీ పద్ధతి అనికూడా అంటారు. తరుగుదల కట్టవలసిన ఆస్తులు, చిన్నవి, తక్కువ యూనిట్ విలువలో వివిధ రకాలైనవి, ఎక్కువ సంఖ్యలో ఉండేవి అయినపుడు ఈ పద్ధతిని పాటిస్తారు. ఉదా॥ విడి పనిముట్లు, గోతాలు, సీసాలు మొదలైనవి కొద్ది విలువలో చాలా పెద్ద సంఖ్యలో ఉన్నప్పుడు వ్యక్తిగత ఖాతాలు నిర్వహించడంలో చాలా రాతపని అవసరమవుతుంది.

ఈ పద్ధతిలో ఆస్తులకు సంవత్సరాంతంలో తిరిగి విలువ కడతారు. సాధారణంగా ఒక కాలంతంలో విలువ, కాల ప్రారంభంలోని విలువ కంటె తక్కువగా ఉంటుంది. ఆ తేడా అంటే విలువలో తగ్గింపును తరుగుదలగా రద్దు చేస్తారు. లాభనష్టాల ఖాతాకు డెబిట్ చేసి ఆస్తుల ఖాతాకు క్రెడిట్ చేస్తారు. తరుగుదల మొత్తాన్ని చేర్చి పెట్టరనీ, తరుగుదల ఫండ్ ఖాతాకు క్రెడిట్ చేయరనీ ఇక్కడ గమనించాలి.

BR AOU

కింది ఉదాహరణ దీని స్థితిని వివరిస్తుంది.

**ఉదాహరణ – 7**

జనవరి 1, 1989 న మోహన్ బ్రదర్స్ వద్ద రూ. 5,000 విలువగల విడి పనిముట్లు ఉన్నాయి. జూలై 1, 1989న మరికొన్ని అదనపు పనిముట్లను రూ. 3,000 లకు కొన్నారు. డిసెంబరు 31, 1989 న మొత్తం పని ముట్ల విలువ రూ. 5,500గా లెక్కించారు. అవసర మైన చిట్టా పద్దులు రాసి 1989 సంవత్సరానికి ఆస్తి ఖాతాను చూపండి.

**జవాబు**

చిట్టా

| | | | | |
|---|---|---|---|---|
| 1989<br>డిసెం.31 | తరుగుదల ఖాతా Dr.<br>To విడి పనిముట్ల ఖాతా<br>(విడి పనిముట్లను తిరిగి విలువ కట్టగా తరుగుదలను రద్దు చేసినందుకు) | | రూ.<br>2,500 | రూ.<br><br>2,500 |
| " 31 | లాభనష్టాల ఖాతా Dr.<br>To తరుగుదల ఖాతా<br>(తరుగుదలను లాభనష్టాలఖాతాకు మళ్ళించడానికి) | | 2,500 | <br>2,500 |

విడి పనిముట్ల ఖాతా

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989<br>జన. 1<br>జూలై.1 | నిల్వ<br>" బ్యాంకు ఖాతా | | రూ.<br>5,000<br>3,000 | 1989<br>డిసెం.31<br>" 31 | తరుగుదల ఖాతా<br>తేల్చిన నిల్వ | | రూ.<br>2,500<br>5,500 |
| | | | 8,000 | | | | 8,000 |

B R A O U

## 24.10.2 తగ్గింపు పద్ధతి

ఈ పద్ధతి గనులకు, క్వారీలకు, నూనెబావులకు, కలప అడితీలకు ఎక్కువగా సరిపడుతుంది. వీటి నుంచి కొంత పరిమాణం ఉత్పత్తిని తీస్తారు. ఉదాహరణకు, ఒక గని విలువ దానిలో ఎంత ఖనిజం లభిస్తుందో ఆ పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల గనులు, వాటినుంచి త్రవ్విన ఖనిజపరిమాణాన్ని బట్టి తరుగుతూ ఉంటాయి అనవచ్చు. అందువల్ల వీటి విషయంలో తరుగుదలను సంవత్సరాలను బట్టి లెక్కించకుండా ఉంటే బాగుంటుంది. అంతకంటె, మొత్తం ఎన్ని యూనిట్లు లభిస్తాయో, మొత్తం ఎంత వ్యయం అవుతుందో తీసుకొని యూనిట్ ధరను లెక్కించాలి. ప్రతీ సంవత్సరం తీసు కొన్న యూనిట్లను బట్టి తరుగుదల లెక్కించాలి. ఉదాహరణకు యూనిట్ ధర రూ. 1/– అనీ, సంవత్సరంలో 1000 యూనిట్లు తీశారనీ అనుకొందాం, దాని తగ్గిన విలువ = రూ.1000 యూనిట్లు × రూ. 1/– = రూ. 1,000/– కింది ఉదాహరణ దీన్ని ఇంకా వివరిస్తుంది.

**ఉదాహరణ – 8**

సాయిటింబరు కంపెనీవారు రూ. 7,500 లకు ఒక కలప ప్రదేశాన్ని కొని, దాన్ని అభివృద్ధి చేయడానికి రూ. 1,500 ఖర్చు పెట్టారు. ఆ ప్రదేశంలో 5 లక్షల బోర్డు అడుగుల కలప ఉంటుందని అంచనావేశారు. నరికి వేసిన తరవాత ఆ ప్రదేశాన్ని రూ. 500 లకు అమ్మ వచ్చని అంచనా కట్టారు.

1989లో 50,000 బోర్డు అడుగులను నరికి ఉంటే, తగ్గింపు ఛార్జీ ఎంతో లెక్కించండి.

$$\text{తగ్గింపు} = \frac{\text{ధర} - \text{శేష విలువ}}{\text{అంచనా కట్టిన యూనిట్లు}}$$

## 24.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. తగ్గింపు విలువ పద్ధతి అంటే ఏమిటి?
2. స్థిరవాయిదాల పద్ధతి కింద సాంవత్సరిక తరుగుదలను ఎట్లా లెక్కిస్తారు ?
3. తగ్గుతున్న విల్వ పద్ధతి అంటే ఏమిటి?
4. క్షీణిస్తున్న (తగ్గుతున్న) విల్వంపై ఆధార పడిన పద్ధతులేవి ?
5. సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతికి, తగ్గింపు విలువ పద్ధతికి గల వ్యత్యాసమేమిటి ?
6. వార్షికం అంటే ఏమిటి ?
7. గంటకు యంత్రపు ఖర్చు రేటు అంటే ఏమిటి ?
8. తరుగుదల ఫండ్ అంటే ఏమిటి ?
9. తగ్గింపు పద్ధతి అంటే ఏమిటి ?
10. గంటకు యంత్రపు ఖర్చు రేటు అంటే ఏమిటి ? మైలేజి పద్ధతికి దీనికి గల తేడా ఏమిటి ?
11. వార్షిక పద్ధతి అంటే ఏమిటి ? తరుగుదల ఫండ్ పద్ధతికి దీనికి గల తేడా ఏమిటి ?

B. వ్యాసరూప ప్రశ్నలు

12. స్థిర వాయిదాలపద్ధతి కంటే క్షీణిస్తున్న విలువల పద్ధతులు ఏవిధంగా శ్రేష్టమైనవి ?
13. సరళా రేఖా పద్ధతి అని ఆ పద్ధతిని ఎందుకు అంటారు ? దాని లాభాలు, లోపాలు ఏవి ?
14. క్షీణిస్తున్న విల్వలపై ఆధారపడిన పద్ధతులేవి ? తరుగుదలను లెక్కించడంలో ఈ పద్ధతుల మధ్య తేడా లేవి ?
15. తరుగుదల ఫండ్ పాలసీ పద్ధతి అంటే ఏమిటి ? తరుగుదల ఫండ్ పద్ధతికి దీనికి తేడాఏమిటి?
16. తరుగుదల ఫండ్ అంటే ఏమిటి ? క్షీణిస్తున్న విల్వల పద్ధతికంటే తరుగుదల ఫండ్ పద్ధతి ఏ విధంగా శ్రేష్టమైంది ?
17. కాలం గతించడం అంటే ఏమిటి ? కాలం గతించడం వల్ల వాడుకలో అరిగిపోయే ఒక ఆస్తిని పునః స్థాపన చేయడానికి ఏపద్ధతిని సూచిస్తారు?
18. కింది ఆస్తులను తరుగుదల కట్టడానికి ఏ పద్ధతులను సిఫారసు చేస్తారు ? ఎందుకు ?
    a) స్వాధీన భవనాలు b) విడిపనిముట్లు
    c) కౌలుదారీ భూమి
19. తరుగుదల ఫండ్ పద్ధతి అంటే ఏమిటి ? దాని లాభాలు, పరిమితులేవి ?
20. వివిధ రకాల తరుగుదల పద్ధతులను వివరించి ఏఏ పరిస్థితులలో ఏఏ పద్ధతులను ప్రయోజన కరంగా ఉపయోగించు కోవచ్చునో తెలపండి?

BRAOU

అభ్యాసాలు

1. జనవరి 1, 1986 న రూ. 50,000లకు ఒక ఆస్తిని కొనడమైంది. ఆస్తి ఖాతాను (1) సరళారేఖా పద్ధతిలోను (2) తగ్గింపు విలువ పద్ధతిలోను 20శాతం చొప్పున తరుగుదల లెక్కిస్తే ఎట్లా ఉంటుందో మొదటి మూడు సంవత్సరాలకు చూపండి
   (జవాబు : సరళ రేఖా పద్ధతిలో 3 సంవత్సరాల తరువాత విల్వ రూ. 20,000 తగ్గింపు విలువ పద్ధతిలో రూ. 25,600)

2. జనవరి 1, 1984న 5 సంవత్సరాలకు 40,000లకు ఒక కౌలును సేకరించారు. అది కాకుండా ప్రతీ సంవత్సరం అద్దె చెల్లించాలి. అది (రూ. 3,000) సంవత్సరానికి రూ.800 చొప్పున పెరుగుతూ ఉంటుంది. మొదటి మూడు సంవత్సరాలలో మీ ఉద్దేశం ప్రకారం ఎంత మొత్తాన్ని రద్దు చేయాలో తెలపండి?

(సూచన : రద్దుచేయవలసిన మొత్తం= 40000+3,000+3,800+4,600+5,400+6,200=63000)

(జవాబు : స్థిర వాయిదాల పద్ధతిలో సాంవత్సరిక తరుగుదల = 63,000/5 = రూ. 12,600/-)

3. జాక్, జిల్ లు జనవరి 1, 1986 న రూ. 12,000లకు ఒక యంత్రాన్ని కొని దాని స్థాపనకై రూ. 500 ఖర్చు పెట్టారు. 5 సంవత్సరాల జీవిత కాలం తరవాత ఆ యంత్రం అంచనా కట్టిన తుక్కు విలువ 2,500 . తరుగుదలను ప్రతి సంవత్సరం సమానంగా లెక్కిస్తే 3 సంవత్సరాల తరవాత యంత్రం ఖాతాలో నిల్వ ఎంత ? యంత్రం ఖాతాను చూపండి .

(జవాబు : రూ. 4,000/- )

4. మధు లిమిటెడ్ వారు మార్చి 1, 1985న రూ. 80,000లకు ఒక యంత్రాన్ని కొని దానిస్థాపన కోసం రూ. 4,000 ఖర్చు పెట్టారు. స్థాపన 31-3-1985న పూర్తి అయింది. యంత్రాన్ని 1-4-1985న వాడకంలో పెట్టారు. ఆ యంత్రాన్ని స్థిర వాయిదాల పద్ధతిలో సంవత్సరానికి రూ. 8,400 చొప్పున తరుగుదల రద్దు చేస్తే ఆస్తి ఖాతా ఎట్లా కనిపిస్తుందో మొదటి నాలుగు సంవత్సరాలకు చూపండి.

(జవాబు : రద్దుచేసిన తరుగుదల 1వ సం॥ రూ. 6,300 ; 2,3,4, సంవత్సరాలు - సం॥నికి రూ. 8,400 చొప్పున)

5. స్మిత్ లిమిటెడ్‌వారు వారి యంత్రాన్ని సరళ రేఖా పద్ధతిలో సం॥నికి 10% చొప్పున తరుగుదల రద్దు చేస్తారు. యంత్రాల ఖాతాలో 31 డిసెంబరు 1979న, ఆ సం॥నికి తరుగుదల రద్దు చేసిన తరవాత, రూ. 19,515 నిల్వ ఉంది. ఆ యంత్రాల మొత్తం కొన్న ధర రూ. 35,800 (1969 లో కొన్న రూ. 8,900ల ప్లాంటుతో కలిపి) జనవరి 1980 లో రూ. 2,950లకు మరో యంత్రాన్ని కొన్నారు. 1966లో రూ. 550 లకు కొన్న యంత్రాన్నొకదాన్ని రూ. 35 లకు అమ్మారు, జనవరి 1981 లో మరొక యంత్రాన్ని రూ. 1,800లకు కొని 1977 లో రూ. 700 లకు కొన్న యంత్రాన్ని రూ. 350 లకు అమ్మారు. యంత్రాల ఖాతాను 1980, 1981 సంవత్సరాలకు చూపండి.

(జవాబు : యంత్రాల ఖాతా నిల్వ : 1980 - రూ. 19,480
1981 - రూ. 17,765)

6. యస్.ఐ.యస్ లి॥వారు వారి ప్లాంటు యంత్రాలను తగ్గింపు నిల్వల పద్ధతిలో 15% తరుగుదల లెక్కిస్తారు. ప్రతీ సం॥ వారి ఖాతాలను సెప్టెంబరు 30 న మూస్తారు. సెప్టెంబరు 30, 1979న ప్లాంటు, యంత్రాల నిల్వ రూ. 8,59,870 ఉంది. డిసెంబరు 31, 1979 న రూ. 8,500లకు మరొక యంత్రాన్ని, డిసెంబరు 31, 1980న రూ. 28,800లకు మరొక యంత్రాన్ని కొన్నారు. జూన్ 30, 1980న ఒక యంత్రాన్ని రూ. 6,850 లకు అమ్మారు. సెప్టెంబరు 30, 1979న ఆ యంత్రపు పుస్తక విలువ రూ. 9,600 ఉంది. సెప్టెంబరు 30, 1981 తో అంతమయ్యే సంవత్సరానికి ప్లాంటు యంత్రాల ఖాతాను రాయండి.

(జవాబు : యంత్రం అమ్మకంపై నష్టం రూ. 1,670 సెప్టెంబరు 30, 1981న నిల్వ రూ. 6,52,928)

7. మోడర్న్ వైన్స్ లిమిటెడ్ వారు జనవరి 1, 1984 న 6 సంవత్సరాలు అంచనా కట్టిన జీవితకాలమున్న ఒక శీతల ప్లాంటును రూ. 8,400లకు కొన్నారు. తరుగుదలను సంవత్సరాల సంఖ్యా మొత్తపు పద్ధతిలో లెక్కించినప్పుడు మొదటి మూడు సంవత్సరాలు ఆస్తి ఖాతాను చూపండి.

(జవాబు : మూడో సంవత్సరం తరవాత నిల్వ రూ. 2,400)

8. *ABC* లిమిటెడ్ వారు జనవరి 1, 1985న యంత్రాన్ని రూ. 50,000లకు కొన్నారు. జూలై 1, 1986న మరొక యంత్రాన్ని రూ. 10,000లకు కొన్నారు. జనవరి 1, 1989 ఇంకా మరొక యంత్రాన్ని రూ. 16,061 లకు కొన్నారు. జూలై, 1, 1986 న రూ, 10,000 లకు కొన్న

యంత్రాన్ని జూన్ 30, 1988న రూ. 5,000లకు అమ్మారు. తగ్గుతున్న నిల్వం పద్ధతిలో 10% తరుగుదలను లెక్కిస్తూ యంత్రాల ఖాతాను చూపండి.

(జవాబు : యంత్రం అమ్మకంపై నష్టం : రూ. 3,122
31-12-1989 న నిల్వ రూ. 43,980)

9. ఆత్మారాం లిమిటెడ్ వారు 5 సం||ల కాలానికి రూ. 30,000 ల ఒక లీజును సేకరించారు. వార్షిక పట్టీల ప్రకారం సంవత్సరానికి 5% వడ్డీతో రద్దు చేయడానికి రద్దు చేయవలసి మొత్తం రూ. 6,929.35 వార్షిక పద్ధతిలో లీజు ఖాతాను 5 సంవత్సరాలకు చూపి, ఆ 5 సంవత్సరాల కాలానికి లాభ నష్టాల ఖాతాకు రాసే నికర ఖర్చును చూపండి.

(జవాబు : లీజు నిల్వ సంవత్సరానికి : 1వ సం||రం - రూ. 24,570.75 ; 2 వ సం|| 18,870.03; 3వ సం|| రూ. 12,884.28 ; 4 వ సం|| రూ. 6,599.25 ; 5వ సం|| - శూన్యం)

10. కావేరీ సేవర్స్ లిమిటెడ్ వారు 1-1-1980 న ఒక యంత్రాన్ని (అంచనా కట్టిన జీవిత కాలం 4 సంవత్సరాలు ) రూ. 50,000 లకు కొన్నారు. ఆ ఆస్తి పునః స్థాపనకై తరుగుదల ఫండ్ పద్ధతిలో ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. పెట్టుబడులు సంవత్సరానికి 4% చొప్పున వడ్డీని ఆర్జిస్తాయి. సింకింగ్ ఫండ్ పట్టీల ప్రకారం ప్రతి సంవత్సరం. రూ. 0.235490 లు 4% వడ్డీకి 4 సంవత్సరాలు పెట్టుబడి చేస్తే రూ. 1/- అవుతుంది
డిసెంబరు 31, 1983న పెట్టుబడులను రూ. 49,699.93 లకు అమ్మి జనవరి 2,1984 న ఒక కొత్త యంత్రాన్ని రూ. 55,000లకు కొన్నారు.

అవసరమైన అన్ని ఖాతాలను చూపండి
(జవాబు : పెట్టుబడుల అమ్మకంపై నష్టం రూ. 300-07)

11. అవినాష్ టింబర్ కంపెనీ వారు రూ. 21,000లకు ఒక కలప ప్రదేశాన్ని కొని దాని అభివృద్ధికోసం 1,000 ఖర్చు చేశారు. ఆ ప్రదేశంలో 5 లక్షల బోర్డు అడుగుల కలప ఉంటుందని అంచనా వేయడమైంది. నరికివేసిన భూమిని రూ. 2,000లకు అమ్మవచ్చు. 100 బోర్డు అడుగులకు తగ్గింపు ఎంతో లెక్కించి 1989 సం||నికి 80,000ల బోర్డు అడుగుల కలప కొట్టినట్లయితే ఎంత తగ్గుదల ఉంటుందో తెలపండి.

(జవాబు : 100 బోర్డు అడుగులకు రూ. 3,200; ఒక్కొక్క బోర్డు అడుగుకు రూ.4.)

12. కిరణ్ లిమిటెడ్ వారు ఒక యంత్రాన్ని జూలై 1, 1985 న రూ. 1,80,000 లకు కొన్నారు. దాని అంచనా కట్టిన జీవిత కాలం 4 సంవత్సరాలు. సంవత్సరానికి రూ. 41,000 ప్రీమియంతో ఒక బీమా పాలసీని (మొదటి ప్రీమియం జూలై 31, 1985 న చెల్లించాలి ). యంత్రం పునః స్థాపన ఏర్పాటు కోసం తీసుకొన్నారు. 4 సంవత్సరాల తరవాత కొత్త యంత్రాన్ని రూ. 2,00,000 లకు సేకరించారు. ఆ కాలానికి ఖాతాలను రాయండి.

(జవాబు : పాలసీ పై లాభం : రూ. 16,000)

13. సురేష్ టెయిలర్స్ లిమిటెడ్ జనవరి 1, 1988 న రూ. 2,000కు కొన్ని పనిముట్లను కొన్నారు. ఆ సంవత్సరంలో రూ. 400 వరకు చేర్పులు చేశారు. డిసెంబరు 31, 1988 న పనిముట్ల విలువ రూ. 2,200 గాను, 1989 అంతంలో రూ. 1800 గాను లెక్కించారు. విడి పనిముట్ల ఖాతాను 1988, 1989 సం||లకు తయారు చేయండి.

(జవాబు : పునర్మూల్యాంకన పద్ధతిలో తరుగుదల -
1- వ సంవత్సరం. రూ. 200/- రెండో సంవత్సరం రూ. 400/-)



BRAOU

14. డెక్కన్ సిమెంట్సు లి॥ వారు జనవరి 1, 1987న మూడు సంవత్సరాల వరకు ఉండే ఒక యంత్రాన్ని రూ. 1,00,000 లకు కొన్నారు. ఆయంత్రపు శేషం విలువ రూ. 12,500 లు ఉంటుందని అంచనా కట్టడమైంది. బయట సెక్యూరిటీలు సం॥నికి 5% వడ్డీని ఆర్జించేటట్లయితే, ప్రతీ సంవత్సరం తరుగుదలకై తీసి ఉంచవలసిన మొత్తంరూ. 27,769. ఆ పెట్టుబడులను రూ. 87,150 కు అమ్మారనుకొని తరుగుదల ఫండ్ పద్ధతిలో అవసరమైన ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : పెట్టుబడుల అమ్మకంపై నష్టం రూ. 350 )

15. రమా పల్ప్ అండ్ పేపర్సు లి॥వారు ఒక యంత్రాన్ని రూ. 10,000/- లకు కొని దాని స్థాపనకు రూ. 500 లు చెల్లించారు. యంత్రాన్ని కొన్నప్పుడు దాని జీవిత కాలం 15 సం॥ లుగా అంచనా కట్టారు. ఆ ఆస్తి పునః స్థాపనకు, తరుగుదల ఫండ్ పద్ధతిలో బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెడుతూ, ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. దాని జీవితకాలం అంతం కాకుండానే, మరొక నూతనమైనదాన్ని స్థాపించే నిమిత్తమై తొలగించారు. తొలగింపు ఖర్చులు రూ. 100 అయ్యాయి. క్రొత్త యంత్రాన్ని 11500/- లకు కొన్నారు. పాత యంత్రంపై రూ. 625/- వసూలైంది. పాత యంత్రాన్ని తొలగించే తేదీనాటికి తరుగుదల ఫండు ఖాతాలో నిల్వ రూ. 8,250/- ఉంది. దానికి అనుబంధంగా ఉన్న సెక్యూరిటీలను రూ. 7,800లకు అమ్మారు.

సంబంధిత ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : తొలగించిన యంత్రంపై నష్టం రూ. 2,175 లను లాభనష్టాల ఖాతాకు ఖర్చురాయాలి)

## 24.14 పదకోశం

| | |
|---|---|
| 1. క్షీణిస్తున్న నిల్వ | : కాలం గడిచిన కొద్దీ తగ్గుతున్న నిల్వ |
| 2. సమాన వాయిదా | : ప్రతీ వాయిదా మొత్తం సమానంగా ఉంటుంది. |
| 3. స్థిరవాయిదాలు | : వాయిదా మొత్తం స్థిరంగా ఉంటుంది. ఇది సంవత్సర సంవత్సరానికి మారదు. |
| 4. తగ్గుతున్న నిల్వ | : కాలం గడిచిన కొద్దీ తగ్గుతున్న నిల్వ. |
| 5. శేష విలువ | : ఆస్తి దాని ఉపయోగకర జీవిత కాలం తరవాత రద్దు చేయగా వసూలయ్యే మొత్తం. |
| 6. తుక్కు విలువ | : తన ఉపయోగకరమైన ఆర్థిక జీవిత కాలం తరవాత ఆస్తినుంచి వసూలు అయ్యే విలువ. |
| 7. సంవత్సరాల మొత్తం | : ఆస్తి జీవితకాలంలోని వ్యక్తిగత సంవత్సరాల మొత్తం. |
| 8. వార్షికము | : ఒక నిర్ణీత వడ్డీ రేటుకు, ప్రతీ సంవత్సరం పెట్టుబడి పెట్టగా కొంతకాలానికి అవసరమైన సొమ్ము చేర్చి పెట్టడం. |

BRAOU

$$1000 \text{ బోర్డు అడుగులకు తగ్గింపు} = \frac{\text{రూ. } 7500 + \text{రూ. } 1,500 - \text{రూ. } 500}{5,00,000} \times 1,000$$

$$= \frac{8,500}{500} = \text{రూ. } 17/-$$

1989 సంవత్సరానికి తగ్గింపు (అంటే తరుగుదల) = రూ. 17 × 50 = రూ. 850/-

### 24.10. 3 యంత్రపు గంట పద్ధతి

ఈ పద్ధతి యంత్రాల విషయంలో ఉపయోగకరం గా ఉంటుంది. యంత్రం జీవితాన్ని ఒక్కొక్కప్పుడు అది ఎన్ని గంటలు పనిచేయగలదో దాన్ని బట్టి నిర్ణయిస్తారు. యంత్రం ధరను యంత్రం పనిచేయగల అంచనా కట్టిన గంటలతో భాగించి గంటకు అయ్యే తరుగుదల రేటును కనుక్కొంటారు. ఒక నిర్ణీత కాలంలో ఎంత తరుగుదల రద్దు చేయాలో లెక్కించడానికి, ఆ కాలంలో ఆ యంత్రం పనిచేసిన గంటలను, యంత్రపు గంట రేటు గుణిస్తారు. ఉదాహరణకు రూ. 25,000విలువగల ఒక యంత్రాన్ని మొత్తం 12,000 గంటలు ఉపయోగించవచ్చు. దాని తుక్కు విలువ రూ. 1,000, అప్పుడు గంటకు అయ్యే తరుగుదల రూ. 2/- (రూ.25,000-రూ.1000/12000 గంటలు) యంత్రము ఒక సంవత్సరములో 1000 గంటలు పనిచేసి ఉన్నట్లయితే ఆ సంవత్సరానికి రద్దు చేయవలసిన తరుగుదల రూ. 2×1000 గంటలకు =2000.

### 24. 10. 4 మైళ్ళ పద్ధతి

ఈ పద్ధతిని బస్సులకు, కారులకు, ట్రక్కులకు, రైలు బోగీలకు మొదలు వాటికి వాడతారు. వీటి జీవిత కాలం ఎన్ని కిలోమీటర్లు నడిచాయో/ నడిపించారో దానిపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు రూ. 75,000తో ఒక కారును కొన్నారనీ దాని ఉపయోగపడే జీవిత కాలం 50,000 కిలో మీటర్లని అనుకొందాం. అప్పుడు తరుగుదల రేటు కిలో మీటరుకురూ. 1.50. ఒక నిర్ణీత కాలంలో ఆ కారును 10,000 కిలో మీటర్లునడిపినట్లయితే ఆ కాలంలో ఖర్చు రాయవలసిన తరుగుదల రూ. 1.50 ×10,000 = 15,000 ఉంటుంది.

### 24. 10. 5 సామూహిక తరుగుదల

ఇంతవరకు మనం వ్యక్తిగత ఆస్తుల తరుగుదల పద్ధతులను గురించి తెలుకొన్నాం. ఒక్కొక్కప్పుడు కొన్ని ఆస్తుల సమూహాన్ని ఒకే యూనిట్ గా తీసుకొని తరుగుదల లెక్కిస్తారు. ఉదాహరణకు ఒకే జాతికి చెందిన, ఒకే రకమైన 10 యంత్రాలు ఉన్నట్లయితే, ఆ పది యంత్రాలకు కలిపి ఒకే ఒక "యంత్రాల ఖాతా"ను నిర్వహించవచ్చు. అట్లాంటప్పుడు అన్ని యంత్రాల మొత్తం ధరను, వాటి శేష విలువను, వాటి జీవిత కాలాన్ని తీసుకొని సగటు తరుగుదల రేటును లెక్కించవచ్చు

ఒకే ఖాతాను నిర్వహించడం వల్ల వ్యక్తిగత ఖాతాలకు ఇక్కడ గుర్తింపు ఉండదు. ఒక వస్తువును అమ్మినట్లయితే ఆ ఆస్తి సమూహపు ఖాతాకు క్రెడిట్ చేస్తారు. అదే విధంగా, అట్లాంటి వస్తువునే మరో దాన్ని కొన్నట్లయితే ఆ విలువను ఆస్తి సమూహపు ఖాతాకు డెబిట్ చేస్తారు.

ఇంతవరకు మనం ఎన్నో రకాల తరుగుదల పద్ధతులను గురించి చర్చించు కొన్నాం. ఏ ఒక్క పద్ధతినీ, అతి శ్రేష్ఠమైన పద్ధతిని గాని, అతి చెడ్డ పద్ధతిని గాని అనడానికి వీలులేదు. ప్రతీ పద్ధతికీ దాని ప్రయోజనాలు, దానిలోపాలు ఉన్నాయి. ఒక తరుగుదల పద్ధతి సరిపడుతుందా లేదా అన్న విషయం ఆస్తి రకం తరుగుదల రాసే ఉద్దేశం మొదలైన వాటిపై ఆధారపడి ఉంటుంది.

ఇప్పుడు అదనపు ఆస్తులు చేకూర్చడం, తరుగుదలలెక్కింపు పద్ధతిలో మార్పును తీసుకొంటూ ఒక సమగ్రమైన ఉదాహరణ తీసుకొందాం.

BRAOU

**ఉదాహరణ – 9**

జనవరి 1, 1986 ఆల్బెర్ట్ అండ్ కంపెనీవారు రూ. 38,000 లకు ఒక యంత్రాన్ని కొని దాని స్థాపన కోసం రూ. 2,000లను ఖర్చు పెట్టారు. జూలై 1, 1987 న వారుమరో యంత్రాన్ని రూ. 1,000 లకు కొన్నారు. 1986లో కొన్న మొదటి యంత్రాన్ని వారు జూలై 1, 1988న రూ. 28,000 లకు అమ్మి అదే తేదీన మరొక యంత్రాన్ని రూ. 25,000 లకు కొన్నారు. జూలై 1, 1989 న రెండో సారి కొన్న యంత్రాన్ని రూ. 2,000లకు అమ్మారు.

తరుగుదలను ప్రతి సంవత్సరం డిసెంబరు 31 న సరళరేఖాపద్ధతిలో మూల ధరపై 10 శాతంగా ఏర్పాటు చేస్తారు. అయితే 1987 నుంచి ఆ కంపెనీ, గడచిన తేదీనుంచి తరుగుదల లెక్కించే పద్ధతిని తగ్గింపు విలువ పద్ధతిగా మార్చింది (తరుగుదల రేటు 15 శాతం). 1989 సం॥రం వరకు యంత్రం ఖాతాను చూపండి.

**జవాబు**

**యంత్రం ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1986 | | రూ. | 1986 | | రూ. |
| జన.1 | To బాంకు ఖాతా | 38,000 | డిసెం.31 | By తరుగుదల ఖాతా | 4,000 |
| " 1 | To బాంకు(స్థాపన)ఖాతా | 2,000 | " 31 | By తేల్చిన నిల్వ | 36,000 |
| | | 40,000 | | | 40,000 |
| 1987 | | | 1987 | | |
| జన.1 | To తెచ్చిననిల్వ | 36,000 | డిసెం.31 | By తరుగుదల[1] | 7,850 |
| జూలై 1 | To బాంకు | 10,000 | "31 | " తేల్చిన నిల్వ | 38,150 |
| | | 46,000 | | | 46,000 |
| 1988 | | | 1988 | | |
| జన.1 | To తెచ్చిననిల్వ | 38,150 | జూలై. 1 | By బాంకు (అమ్మ కపువసూళ్ళు | 28,000 |
| జూలై 1 | To లాభనష్టాల ఖాతాల (లాభం)[3] | 1,268 | " 1 | By తరుగుదల ఖాతా[2] | 2,168 |
| " 1 | To బాంకు ఖాతా | 25,000 | డిసెం.31 | By తరుగుదల ఖాతా[4] | 3,263 |
| | | | " 31 | By తేల్చిన నిల్వ | 30,987 |
| | | 64,418 | | | 64,418 |
| 1989 | | | 1989 | | |
| జన.1 | To తెచ్చిననిల్వ | 30,987 | జూలై.31 | By బాంకు ఖాతా | 2,000 |
| | | | " 1 | By తరుగుదలఖాతా[5] | 590 |
| | | | " 1 | By లాభనష్టాల ఖాతా[6] (ఆస్తి అమ్మకం పై నష్టం) | 5,272 |
| | | | డిసెం.31 | By తరుగుదల[7] | 3,469 |
| | | | " 31 | By తేల్చిన నిల్వ | 19,656 |
| | | 30,987 | | | 30,987 |
| 1990 | | | | | |
| జన.1 | To తెచ్చిననిల్వ | 19,656 | | | |

BRAOU

నోట్సు

| | |
|---|---|
| (1) 1986 సంవత్సరానికి మొదటి యంత్రం పై రద్దు చేయవలసిన తరుగుదల రూ.40,000లపై తగ్గింపు విలువ పద్ధతిపై 15% చొప్పున | 6,000 |
| 1986కు వాస్తవికంగా ఖర్చు రాసిన తరుగుదల | 4,000 |
| 1987 లో మొదటి యంత్రంపై రద్దు చేయవలసిన తేడా | 2,000 |
| రూ.34,000లపై(రూ.40000-6000) మొదటి యంత్రంపై 15% చొప్పున తరుగుదల | 5,100 |
| రెండో యంత్రంపై 1/2 సంవత్సరానికి రూ. 10,000లపై 15% చొప్పున | 750 |
| | 7,850 |
| (2) మొదటి యంత్రంపై తరుగుదల రూ. 28900 పై 15% చొప్పున (40,000-6,000-5,100) 1/2 సంవత్సరానికి | 2,168 |
| (3) మొదటి యంత్రపుతగ్గింపు విలువ (40,000-6,000-5,100-2,168) .............................. | 26,732 |
| అమ్మకపు వసూళ్ళు .............................. | 28,000 |
| మొదటి యంత్రం అమ్మకంపై లాభం | 1,268 |
| (4) రెండో యంత్రంపై తరుగుదల రూ. 9250 పై 15% (10000-750) | 1,388 |
| మూడో యంత్రంపై తరుగుదల రూ. 25000 పై 15% చొప్పున 1/2 సంవత్సరానికి | 1,875 |
| | 3263 |
| (5) రెండో యంత్రంపై తరుగుదల 1/2 సంవత్సరానికి 15% చొప్పున రూ. 7,862 లపై (1,0000-750-1,388) | 590 |
| (6) రెండో యంత్రం తగ్గింపు విలువ (10000-750-1388-590) | 7,272 |
| రెండో యంత్రం అమ్మకపు వసూళ్ళు | 2,000 |
| రెండో యంత్రం అమ్మకంపై నష్టం | 5,272 |
| (7) మూడో యంత్రం పై తరుగుదల 15% చొప్పున రూ. 23,125 లపై (25000-1875) | 3469 |

**అవగాహన ప్రశ్న – 3**

తగ్గింపు పద్ధతి కింద – తగ్గింపువార్షిక లెక్కించడానికి ఉపయోగించే సూత్రాన్ని తెలపండి

---

---

---

---

---

## 24.11 సారాంశం

అకౌంటింగ్ పుస్తకాలలో తరుగుదల రాసే పద్ధతులలో కేవలం రెండే ముఖ్య పద్ధతులున్నాయి. మొదటి పద్ధతి, తరుగుదల పద్ధతిలో, ఆస్తి ప్రతీ సంవత్సరం తరుగుదల తీసిన విలువకు కనిపిస్తుంది. రెండో పద్ధతి, తరుగుదల ఏర్పాటు పద్ధతిలో ప్రతీ సంవత్సరం తరుగుదల మొత్తం చేర్చి పెట్టి, కేవలం ఆస్తి జీవిత కాలానంతరం తరవాతనే ఆ చేర్చి పెట్టిన మొత్తాని ఆస్తి ఖాతాకు మళ్ళించడంజరుగుతుంది. అంతవరకు ఆస్తి ఖాతా దాని మూలధరకే కనిపిస్తుంది తరుగుదల లెక్కించేందుకు వివిధ పద్ధతులున్నాయి. అవి ఆస్తినుంచి ఆస్తికి వాటి రకాలనుబట్టి మారుతూ ఉంటాయి.

స్థిర వాయిదాల పద్ధతిలో ప్రతీ సంవత్సరం సమానమైన మొత్తాన్ని తరుగుదలగా ఖర్చు రాస్తారు. తరుగుతున్న నిల్వ పద్ధతిలో సంవత్సర ప్రారంభంలోని ఆస్తి ఖాతాలో నిల్వపై స్థిరమైన శాతంగా తీసుకొని లాభ నష్టాల ఖాతాకు ఖర్చు రాస్తారు. అందువల్ల ప్రతీ సంవత్సరం రద్దుచేసే తరుగుదల తగ్గుతూ ఉంటుంది. ఈ తరుగుతున్న నిల్వల పద్ధతిలో మూడు పద్ధతులున్నాయి. అవి తగ్గింపు నిల్వ పద్ధతి, రెట్టింపు క్షీణింపు నిల్వ పద్ధతి, సంవత్సరాల సంఖ్యా మొత్తం పద్ధతి.

ఆస్తి జీవితకాలంలో వ్యాపారస్తులు తరుగుదల లెక్కించడాన్ని ఒక పద్ధతినుంచి మరో పద్ధతికి మార్చవచ్చు. దీనివల్ల రెండు పద్ధతులలోనూ తరుగుదలను లెక్కించి, మార్పు చెందిన పద్ధతిలో ఉండవలసిన కొత్త విలువకు తగ్గించవలసిన అవసరం ఉంది.

వార్షిక పద్ధతిలో ఆస్తిపై పెట్టుబడి పెట్టిన మొత్తంపై, వదులుకొన్న వడ్డీని కూడా లెక్కలోకి తీసుకొంటారు.. ఆస్తి జీవిత కాలంలో ప్రతీ సంవత్సరం సమానమైన మొత్తాన్ని రద్దు చేస్తారు. తరుగుదల ఫండ్ పద్ధతిలో ఆస్తి పునః స్థాపనకు కూడా (ప్రస్తుత ఆస్తిని తీసివేయవలసిన సమయం ఆసన్నమైనప్పుడు) బయట సెక్యూరిటీలలో తరుగుదల మొత్తాన్ని పెట్టుబడి పెట్టే ఏర్పాటు చేయడమవుతుంది భీమాపాలసీ పద్ధతిలో బయట సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం ఉండే నష్ట భయాన్ని తొలగించి, తరుగుదల ఫండ్ పద్ధతి కి చెందిన ఇతర ప్రయోజనాలను నిలుపుకోవడం జరుగుతుంది. చిన్న చిన్న అంశాలు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నప్పుడు వాటిపై తరుగుదలకు, పునర్మూల్యాంకనం చేసి పడిపోయిన విలువను కనుక్కొని దాన్ని లాభనష్టాల ఖాతాకు ఖర్చు రాస్తారు. గనులవంటి కొన్ని ఆస్తులు వాటినుంచి తీసిన ఉత్పత్తినిబట్టి హరించుకుపోతాయి. ఆ ఆస్తులపై తీసుకొన్న పరిమాణాన్ని బట్టి తగ్గింపు పద్ధతిలో తరుగుదల లెక్కిస్తారు.

ఒక ఆస్తి జీవితకాలాన్ని పనిగంటల రూపంలో వెల్లడించినప్పుడు గంటకు తరుగుదలను లెక్కించి, ఆ ఆస్తిని ఎన్ని గంటలు ఉపయోగించారో దాన్ని బట్టి తరుగుదలను రద్దుచేస్తారు. ఒక్కొక్కప్పుడు ఆస్తి జీవితాన్ని అది ఎన్ని కిలోమీటర్లు నడపగలదో నడిపించడం జరుగుతుందో అన్ని కిలోమీటర్ల రూపంలో చెపుతారు. అట్లాంటి ఆస్తులను నిర్ణీత కాలంలో నడచిన కిలోమీటర్ల దూరాన్ని బట్టి తరుగుదలను లెక్కిస్తారు.

ఏ పద్ధతిని కూడా శ్రేష్టమైందిగా చెప్పలేము. తీసుకొనే పద్ధతి, ఆస్తి రకాన్ని బట్టి తరుగుధల ఖర్చు రాసే ఉద్దేశాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది.

## 24.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. i, c) తరుగుదల మొత్తం ప్రతీసంవత్సరం సమానంగా (స్థిరంగా) ఉంటుంది.

   ii) $$\text{తరుగుదల} = \frac{\text{ఆస్తివ్యయం} + (\text{స్థాపన ఖర్చులు}) - \text{శేషవిలువ}}{\text{ఆస్తి జీవితకాలం సంవత్సరాలలో}}$$

2. i, a) ఏర్పాటు చేసిన తరుగుదల మొత్తం సంవత్సర సంవత్సరానికి తగ్గుతూ ఉంటుంది.

3. $$\text{తగ్గింపు చార్జీ} = \frac{\text{ధర} - \text{శేషవిలువ}}{\text{అంచనాకట్టిన యూనిట్లు}}$$

| | |
|---|---|
| 9. సాంవత్సరిక ఖర్చు | • ప్రతీ సంవత్సరం లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేసే మొత్తం. |
| 10. తరుగుదల ఫండ్ | • లాభ నష్టాల ఖాతాకు స్థిరమైన మొత్తం తరుగుదలగా ఖర్చు రాసి ఈ ఖాతాలో చేర్చడం. |
| 11. తరుగుదల పాలసీ | • సాంవత్సరిక తరుగుదల మొత్తాలను ప్రీమియంగా పెట్టుబడి పెట్టి ఆస్తి పునః స్థాపన కోసం తీసుకొన్న బీమా పాలసీ. |
| 12. కాలం గతించుట | • కాలం గడవడం. |
| 13. గంటకు యంత్రపు ఖర్చు రేటు | • యంత్ర సామర్థ్య జీవిత కాలాన్ని పని గంటల రూపంలో తీసుకొని గంటకు రేటు కనుక్కోవడం. |
| 14. మైలేజ్ పద్ధతి | • ఆస్తుల ఉపయోగకర జీవిత కాలం నడచిన/ నడిపించిన కిలో మీటర్ల (ఇదివరలో మైళ్ళు అనేవారు) పై ఆధారపడినప్పుడు ఉపయోగించే తరుగుదల పద్ధతి. |
| 15. పునః స్థాపన | • పాత ఆస్తిని రద్దు చేసికాని, తీసివేసికాని వాటి స్థానంలో కొత్త ఆస్తిని స్థాపన చేయడం. |
| 16. పునర్మూల్యాంకన పద్ధతి | • ఒక కాల ప్రారంభంలోని ఆస్తి విలువనుంచి పడిపోయిన విలువను ఖర్చుగా రాసే పద్ధతి. |
| 17. సాల్వేజ్ | • ఆస్తి ఉపయోగకర జీవిత కాలం తరవాత రద్దు చేసిన ఆస్తినుంచివసూలయ్యే మొత్తం. |
| 18. సింకింగ్ ఫండ్ (నిక్షేపనిధి) | • కొంత కాలం తరవాత అవసరమయ్యే సొమ్మును నిర్ణీత కాలంలో మొత్తాలను చేర్చి పెట్టే ఒక నిధి. |

రచన, అనువాదం : శ్రీ వి.బి. శాస్త్రి.

BRAOU

# భాగం – 25 : కన్‌సైన్ మెంట్ ఖాతాలు – I

విషయ క్రమం


25.0 ఉద్దేశాలు
25.1 పరిచయం
25.2 కన్‌సైన్‌మెంట్ అర్థం
25.3 కన్‌సైన్‌మెంట్ ముఖ్యాంశాలు
25.4 కొన్ని పదాల వివరణ
25.5 అకౌంటింగ్ విధానం
25.6 అమ్మకం కాని సరుకును విలువ కట్టడం
25.7 సరుకుల పై నష్టం
25.8 సారాంశం
25.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు
25.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
25.11 పదకోశం.


## 25.0 ఉద్దేశాలు

ఈ పాఠ్య భాగంలో కింది విషయాలు చర్చిద్దాం :

1. కన్‌సైన్ మెంట్ అర్థం, ముఖ్యాంశాలు
2. కన్‌సైన్‌మెంట్, అమ్మకానికి తేడా
3. కన్‌సైనర్ , కన్‌సైనీ పుస్తకాలలో లెక్కలు రాసే పద్ధతి

ఈ పాఠ్య భాగం ఉదాహరణలు సైతం చదివిన తరవాత మీరు :

- కన్‌సైన్‌మెంట్ అర్థాన్ని, ముఖ్యాంశాలను తెలుసుకొంటారు.
- కన్‌సైన్ మెంట్‌కు, అమ్మకాలకు భేదం గుర్తించగలుగుతారు.
- అభ్యాసాలను చేయగలుగుతారు.

## 25.1 పరిచయం

ప్రతి వ్యాపారస్తుడు ఉత్పత్తిదారుడైనా, వర్తకుడైనా, తన వ్యాపారాన్ని తన శక్తి మేరకు విస్తరింప చేయాలని ప్రయత్నిస్తాడు. ఈ ప్రయత్నంలో తన ఉత్పత్తులను గిరాకీ ఉండే ఇతర ప్రదేశాలలో పరిచయం చేస్తాడు. తన ఉత్పత్తులను వివిధ స్థలాల్లో అమ్మడానికి ఒక మార్గం - వివిధ బ్రాంచీలను తెరచి వాటి ద్వారా అమ్మడం. కాని బ్రాంచీలను తెరవడం చాల ఖర్చులతో (పెట్టుబడి , రాబడి ) కూడిన పని, అన్ని వ్యాపార సంస్థలు వివిధ ప్రదేశాలలో బ్రాంచీలను తెరవలేక పోవచ్చు. అందువల్ల బ్రాంచీలను తెరిచే సామర్థ్యం లేని వ్యాపార సంస్థలూ, లేదా తమ ఉత్పత్తులకు ఎంత గిరాకీ ఉంటుందో తెలుసుకోగోరే వారూ, తరచుగా ఇతర ప్రదేశాలలో ప్రతినిధులను నియమించి వారి ద్వారా సరుకులను అమ్ముతారు. వ్యాపారస్థుడు, ఆ సరుకులను తన తరఫున, తన సొంత బాధ్యతపై అమ్మేందుకు ప్రతినిధికి పంపిస్తాడు.

## 5.2 కన్‌సైన్‌మెంట్ అర్థం

సరుకులను పంపే వ్యక్తిని కన్ సైనర్ (యజమాని) అంటారు. ఏ వ్యక్తికైతే సరుకులను పంపారో అతనిని కన్‌సైనీ (ప్రతినిధి) అంటారు. X సరుకులను Y కి అమ్మడానికి పంపిస్తే X ను కన్‌సైనర్ అనీ Y ని కన్‌సైనీ

BRAOU

కన్‌సైనర్, కన్‌సైనీ మధ్య జరిగే వ్యవహారాలను కన్‌సైన్‌మెంట్ వ్యవహారాలు అంటారు. కన్‌సైనీ కేవలం కన్‌సైనర్ యొక్క ఏజెంటు (ప్రతినిధి) కావడం వల్ల ఆ సరుకులను యజమాని (కన్‌సైనర్) తరుపున అమ్మడంవల్ల ఈ వ్యవహారాలను ఏజెన్సీ వ్యవహారాలు అని కూడా అంటారు. ఈ ఏజెంటు, యజమాని ఆదేశాల ప్రకారం సరుకులను అమ్మవలసి ఉంటుంది. ఏజెంటుకు తాను చేసిన సేవలకు కమీషను లభిస్తుంది. అందువల్ల కన్‌సైన్‌మెంట్ అంటే ఒక ప్రత్యేకమైన వ్యాపారం. ఇందులో ఉత్పత్తి దారుడు లేదా వర్తకుడు తన సరుకులను కమీషను పద్ధతిపై తన తరుపున వేరే ప్రదేశాలలో అమ్మకపు ప్రతినిధికి పంపిస్తాడు. అందు వల్ల కన్‌సైన్‌మెంట్, కన్‌సైనర్ తరుపునుంచి చూస్తే అమ్మకమూ కాదు. కన్‌సైనీ తరుపు నుంచి చూస్తే కొనుగోలూ కాదు.

**అవగాహన ప్రశ్న – 1**
కింది వారిలో ఎవరిని కన్‌సైనర్ అంటారు.
a) ప్రిన్సిపాల్ b) కన్‌సైనీ ఋణగ్రస్తుడు
c) ఏజెంట్ (------------------)

## 25.3 కన్‌సైన్‌మెంట్ ముఖ్యాంశాలు

i) సరుకులను లాభానికి అమ్మే ఉద్దేశంతో కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులను పంపిస్తాడు.
ii) కన్‌సైనీ తను ఖర్చు పెట్టిన మొత్తాలను తిరిగి రాబట్టుకోవడమే కాకుండా తాను చేసిన సేవలకు (అంటే సరుకులను నిలవ చేయడం, సరుకులకు గిరాకీ ఏర్పరచడం, వాటిని అమ్మడానికి శ్రమపడటం) కొంత కమీషన్‌ను కూడా పొందుతాడు.
iii) కన్‌సైనీ నిర్ణీత కాలాలలో అమ్మిన సరుకుల వివరాలూ, అయిన ఖర్చులూ, తను తీసుకొన్న కమీషనూ చూపుతూ, అకౌంటు సేల్సును పంపిస్తాడు.
iv) కన్‌సైనీ తన ఖర్చులు, కమీషను మినహాయించుకొని, నికర అమ్మకాల మొత్తాన్ని పంపించవలసిన బాధ్యత ఉంటుంది.

**కన్‌సైన్‌మెంటుకూ, అమ్మకానికీ తేడా**

1. కన్‌సైన్‌మెంట్‌లో కేవలం స్వాధీనం మాత్రమే కన్‌సైనర్ నుంచి కన్‌సైనీకి బదిలీ అయింది కాని సరుకులపై హక్కు మాత్రం కన్‌సైనర్ తోనే ఉంటుంది. అమ్మకంలో స్వాధీనమే కాకుండా సరుకులపై సొంతం కూడా అమ్మకం దారుని నుంచికొనుగోలు దారుకు బదిలీ అవుతుంది.

2. కన్‌సైన్‌మెంట్‌లోని వ్యక్తుల మధ్య సంబంధం యజమాని – ప్రతినిధుల సంబంధం. అమ్మకంలో మాత్రం ఆ బాంధవ్యం అమ్మకపుదారు –కొనుగోలు దారుల మధ్య సంబంధం. అరువుపై అమ్మకంలో ఋణగ్రస్తుడు – ఋణదాతల సంబంధం ఏర్పడుతుంది. కాని కన్‌సైన్‌మెంట్‌లో ఈ బాంధవ్యం ఉద్భవించదు.

3. సరుకులపై ఆస్తిహక్కు కన్‌సైనర్ వద్దనే ఉండటం వల్ల సరుకులకు ఏమైనా చెరుపు, నష్టం వాటిల్లినట్లయితే, ఎక్కడ, ఎప్పుడు జరిగినప్పటికీ దాన్నికన్‌సైనరే భరించవలసిఉంటుంది. కానీ అమ్మకం విషయంలో వ్యవహారం ముగిసిన వెంటనే ఆస్తి హక్కు కొనుగోలు దారుకు బదిలీ అవుతుంది కాబట్టి ఆసమయం నుంచి అన్నిబాధ్యతలను అతనే భరించవలసి ఉంటుంది.

4. సరుకులపై అన్ని ఖర్చులూ వాటి రవాణాలో అయినా లేదా వాటిని కన్‌సైనీవద్ద నిల్వ ఉంచడం తో అయినా వాటిని కన్‌సైనరే భరించవలసి ఉంటుంది. అమ్మకంలో అమ్మకం జరిగిన క్షణంనుంచే అన్ని ఖర్చులనూ కొనుగోలుదారుడే భరించవలసి ఉంటుంది.

5. సరుకులు అమ్ముడు కాకపోతే కన్‌సైనీ, సరుకులను కన్‌సైనర్‌కు తిప్పి పంపవచ్చు. కానీ అమ్మకంలో, ప్రత్యేకమైన కారణాలలో తప్ప అట్లా వాపసు చేయడానికి వీలుండదు.



BRAOU

కొనుగోలు దారుడు, తాను సరుకులను అమ్మగలిగినా లేకపోయినా, మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

## 25.4 కొన్ని పదాల వివరణ

**ప్రొఫార్మాఇన్వాయిస్** : కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులను పంపినప్పుడు దాంతో పాటు ఒక లెటరును గాని నోటును గాని తప్పనిసరిగా పంపిస్తాడు. దీన్ని ప్రొఫార్మాయిన్వాయిస్ అంటారు. ఈ నోటులో సరుకుల స్వభావం, గుణం, ధరల వివరాలుంటాయి. ఇది ముఖ్యంగా కన్‌సైనీ సమాచారం కోసం ఉద్దేశించింది. దీన్ని ఇన్వాయిస్ రూపంలో తయారు చేయడం వల్ల ప్రొఫార్మాయిన్వాయిస్ (నమూనా కోసం యిన్వాయిస్ ) అంటారు.

ప్రొఫార్మాయిన్వాయిస్‌ను కింద ఇవ్వడమైంది.

బ్రాంచీలు
21, మౌంట్ రోడ్డు,
మద్రాసు
34, /స్టేషన్ రోడ్డు
గుంటూరు.

గ్రాములు : హైద్రేడర్స్

హైదరాబాదు ట్రేడర్స్
యం.జి రోడ్డు, హైదరాబాదు -1

తేదీ : జనవరి 1, 1990

సరుకులు పంపినవారు : మహాజన్ & కం. బొంబాయి.

గుర్తులు
A - 1 ఒక్కొక్క కేసులో ఒక డజను
Hy - T A - 1 గుణం జీవితకాలపు
ఒకే బాండు ట్రాన్సిస్టర్లు ఒక్కొక్క
ట్రాన్సిస్టరు రూ. 100 చొప్పున
10 కేసులు రూ. 12,000

హైదరాబాదు ట్రేడర్స్ తరపున
భజన్ లాల్
మేనేజింగు భాగస్తుడు

లోటుపాట్లు మినహా

B R A O U

**కమీషన్** :
ఇది కన్‌సైనీకి తాను చేసిన సేవలకు కన్‌సైనర్ ఇచ్చు వేతనం లేదా ప్రతిఫలము. సాధారణంగా దీన్ని స్థూల అమ్మకాలపై అంటే మొత్తం అమ్మకాలపై వారి ఒప్పందాన్ని బట్టి స్థిరమైన శాతంగా చెల్లిస్తారు. కన్‌సైనీ ఆర్జించే కమీషన్ తాను చేసిన అమ్మకాల పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. ఎక్కువ అమ్మకం చేస్తే, ఎక్కువ కమీషన్ వస్తుంది. కొన్ని సందర్భాలలో పైన వివరించిన సాధారణ కమీషన్ కాక కన్‌సైనీకి అధిక లేదా ప్రత్యేక కమీషన్‌ను కూడా ఇవ్వవచ్చు.

కన్‌సైనీ తాను చేసిన అరువు అమ్మకాలపై సంభవించే రాని బాకీలను భరించడానికి, ఏజంటుకు ప్రత్యేకంగా చెల్లించే కమీషన్. కన్‌సైనీకి ఈ కమీషను ఇచ్చినప్పుడు బాకీలను వసూలు చేసుకోలేకపోవడంవల్ల జరిగే అన్ని నష్టాలను కన్‌సైనీయే భరించవలసి ఉంటుంది. అరువు అమ్మకాలపై మాత్రమే దీన్ని ఇవ్వడానికి ప్రత్యేక ఒప్పందముంటే తప్ప ఈ కమీషన్‌ను స్థూల అమ్మకాలపైనే ఇస్తారు.

**ఓవర్ రైడింగ్ కమీషన్ :**

ఇది సాధారణంగా ఇచ్చే కమీషన్ కాక అదనంగా ఇచ్చే కమీషన్, దీన్ని సాధారణంగా ఏజంటు కొత్త వస్తువును మార్కెటులో ప్రవేశపెట్టడానికి కష్ట పడవలసినప్పుడుగాని, లేదా కొన్ని ప్రత్యేకమైన ప్రదేశాలలో చిన్న ప్రతినిధులను యజమాయిషీ చేయవలసినప్పుడుగాని ఇస్తారు. దీన్ని కూడా మొత్తం అమ్మకాలపైనే లెక్కిస్తారు.

**కన్‌సైన్‌మెంట్ పై అడ్వాన్సు :**

సాధారణంగా కన్‌సైనర్ తాను పంపిన సరుకులకు హామీగా కన్‌సైనీ నుంచి కొంత అడ్వాన్సును కోరతాడు. కన్‌సైనీ తాను చేయబోయే అమ్మకాలను ఆశిస్తూ కన్‌సైన్‌మెంట్ విలువలో కొంతభాగానికి అడ్వాన్సుగా ఒక డిమాండు డ్రాఫ్టునైనా పంపిస్తాడు, లేదా ఒక హుండీనైనా అంగీకరిస్తాడు. అయితే చివరలో కన్‌సైనీ తన స్థూల అమ్మకాల మొత్తం నుంచి ఈ అడ్వాన్సును తగ్గించుకొని మిగిలిన మొత్తాన్ని కన్‌సైనర్‌కు పంపిస్తాడు.

**అకౌంట్ సేల్స్ (A/S).**

ఇది కన్‌సైనీ, కన్‌సైనర్‌కు నిర్ణీత కాలంలో కింది వివరాలను చూపుతూ పంపే పట్టీ.

1. స్థూల అమ్మకాలు,
2. సరుకులను అమ్మడంలోనూ, సరుకులను డెలివరీ తీసుకోవడంలోనూ అయిన ఖర్చులు.
3. కన్‌సైనీ చార్జీచేసే కమీషన్,
4. కన్‌సైనీ ఏమైనా అడ్వాన్సు ఇస్తే ఆ అడ్వాన్సు,
5. అకౌంట్ సేల్స్‌తో బాటు కన్‌సైనీ ఏమైనా డబ్బుపంపినట్లయితే, ఆ మొత్తం,
6. కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న సరుకు విల్వ.

ఉదాహరణకు అది ఈ మాదిరిగా ఉంటుంది.

మహాజన్ అండ్ కం.
పోస్టుబాక్సు నెం.101,బొంబాయి

తేదీ : ఫిబ్రవరి 15, 1990

విషయం : హైదరాబాదు ట్రేడర్సు, హైదరాబాదునుంచి వారి తరఫున, వారి బాధ్యతపై అమ్మకానికి వచ్చిన 120 Hy-T ట్రాన్సిస్టర్ల కన్‌సైన్‌మెంట్

అకౌంట్ సేల్స్

| | రూ. | రూ |
|---|---|---|
| 50 ట్రాన్సిస్టర్లు ఒక్కొక్కటిరూ. 120 చొప్పున | 6,000 | |
| 70 ట్రాన్సిస్టర్లు ఒక్కొక్కటి రూ. 130 చొప్పున | 9,100 | |
| | ------ | 15,100 |
| తీ. చార్జీలు : | | |
| బండి బాడుగ | | |
| హమాలీ | 30 | |
| బీమా | 120 | |
| | 200. | |
| కమీషన్ 10% చొప్పున | 1,510 | |
| | ------ | 1,860 |
| | | 13,240 |
| తీ. అడ్వాన్సు (2-1-1990 తేదీ మా డ్రాఫ్టు) | | 5,000 |
| ఇందులో జతపరిచిన డ్రాఫ్టు ద్వారా పంపిన మిగిలిన మొత్తం | | 8,240 |

మహాజన్ & కో తరఫున
సోహన్ లాల్
మేనేజింగ్ పార్ట్నర్.

లోటుపాట్లు మినహా
జతపరిచినవి : దర్శన డ్రాఫ్టు రూ. 8,240/-

BRAOU

కన్‌సైన్‌మెంట్ వ్యవహారాలను ఇద్దరువ్యక్తులూ, తమ తమ పుస్తకాలలో (వారి పుస్తకాలలో భాగంగా) నమోదు చేసుకొంటారు. అయితే ఉద్దేశాలు వేరుగా ఉంటాయి. కన్‌సైనర్ తాను పంపిన కన్‌సైన్‌మెంట్ పై లాభం వచ్చిందో నష్టం వచ్చిందో తెలుసుకోగోరతాడు. అంతేగాకుండా ఏజంటు నుంచి తనకు ఎంత మొత్తం రావాలో లేదా తాను ఏజంటుకు ఎంత మొత్తం ఇవ్వాలో కూడా కనుక్కోవలసిన ఆవశ్యకతా ఉంది. కన్‌సైనీ కన్‌సైన్‌మెంట్ సరుకుల అమ్మకాలనుంచి తన ఖర్చులు కమీషన్ మినహాయించిన తరవాత యజమానికి ఎంత మొత్తం చెల్లించాలో లేదా యజమాని నుంచి ఎంత మొత్తం రావాలో కనుక్కోగోరతాడు. ఈ ఉద్దేశాలు అకౌంటింగ్ విధానంలో ప్రతిబింబిస్తాయి.

కన్‌సైనర్ పుస్తకాలు

కన్‌సైనర్ కన్‌సైన్‌మెంట్ వ్యవహారాలను నమోదు చేయడానికి తన పుస్తకాలలో కింది ముఖ్యమైన ఖాతాలను తెరుస్తాడు.

(i) కన్‌సైన్‌మెంట్ ఖాతా
(ii) కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా
(iii) కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా

పై ముఖ్యమైన ఖాతాలు గాక అవసరాన్ని బట్టి ఇంకా వసూలు హుండీల ఖాతా కన్‌సైన్‌మెంట్ సరుకు ఖాతా, కన్‌సైన్ మెంట్ సరుకు రిజర్వు ఖాతాలను తెరవవలసి ఉంటుంది.

1. కన్‌సైన్ మెంట్ ఖాతా : ఈ ఖాతా తెరవడం ఉద్దేశం కన్‌సైన్‌మెంట్ వల్ల లాభం వచ్చిందో నష్టం వచ్చిందో తెలుసుకోవడం. ఇది ఒక నామ మాత్రపు ఖాతా, ఇది కన్‌సైన్‌మెంట్ కోసం ప్రత్యేకంగా తెరిచిన వర్తకం లాభనష్టాల ఖాతాలాగా ఉంటుంది. ఈ ఖాతాకు కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ధరను, కన్‌సైనర్ గాని కన్‌సైనీ గాని కన్‌సైన్‌మెంటుపై చేసిన ఖర్చులను డెబిట్ చేస్తారు. చేసిన ఖర్చులకు, మామూలుగా నామ మాత్రపు ఖాతాలకు కాక నేరుగా ఈ ఖాతాకే డెబిట్ చేస్తారు. కన్‌సైన్ మెంట్‌పై ఆదాయాన్ని (కన్‌సైన్‌మెంట్ సరుకుల అమ్మకాల మొత్తాన్ని ), కన్‌సైనీ వద్ద అమ్ముడు కాక మిగిలి ఉన్న సరుకుల విలువను ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఒక్కొక్కప్పుడు కన్‌సైనీ వద్ద ఆ కాలారంభంలో, ప్రారంభ సరుకు ఉండవచ్చు. ఇది ఆ ఖాతాలో డెబిట్ వైపు కనిపిస్తుంది. కన్‌సైనీ వాపసుచేసిన సరుకులు ఏమైనా ఉంటే వాటిని ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఈ వ్యవహారాల నికర ఫలితాన్ని - లాభంకాని నష్టంకాని, లాభనష్టాల ఖాతాకు మళ్ళించి ఈ ఖాతాను మూసివేస్తారు. ఒక కన్‌సైన్‌మెంట్‌కు మరో దానికి తేడా తెలియటానికి సాధారణంగా ఈ ఖాతా పేరుకు ముందు ఆ స్థలం లేదా పట్టణం పేరును చేరుస్తారు. ముఖ్యంగా కన్‌సైనరు వివిధ ప్రదేశాలలో వివిధ ఏజంట్లను నియమించినప్పుడు ఇది అవసరమువుతుంది. ఉదాహరణకు హైదరాబాదులోని ఒక కన్‌సైనర్ బొంబాయిలోని ఒక ఏజంటుకు కన్‌సైన్‌మెంట్ పై సరుకులను పంపిస్తే ఆ ఖాతా పేరును "బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా" గా రాస్తారు. అవసరమైతే కన్‌సైనర్, ఏజంటు పేరును కూడా చేర్చవచ్చు. లేదా ఖాతాకు ఖాతాకు మధ్య తేడా తెలుసుకోడానికి ఒక సంఖ్యను కూడా చేర్చవచ్చు.

2. కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా : కన్‌సైనర్ తెరిచే ముఖ్యమైనా ఖాతాలలో ఇదిరెండోది. దీని ఉద్దేశం ఎప్పటికప్పుడు కన్‌సైనీ నుంచి రావలసిన మొత్తాన్ని కనుక్కోడం. కన్‌సైనీ చేసిన మొత్తం అమ్మకాలను ఈ ఖాతాకు డెబిట్ చేస్తారు. కన్‌సైనీ చేసిన వివిధ ఖర్చులను, అతను చార్జి చేసే కమీషన్‌ను, అతను అడ్వాన్సుగా ఇచ్చిన మొత్తాన్ని ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఈ ఖాతా కన్‌సైనీ ఇవ్వవలసిన మొత్తాన్ని సూచిస్తూ సాధారణంగా డెబిట్ నిల్వను చూపిస్తుంది. అతను చేసిన అమ్మకాలకంటే అతను ఇచ్చిన అడ్వాన్సు ఎక్కువగా ఉన్నట్లయితే కొన్ని సమయాలలో, క్రెడిట్ నిల్వను కూడా చూపించవచ్చు. అవసరమైన డబ్బు పంపడం ద్వారా ఖాతా పరిష్కారమైతే తప్ప, కన్‌సైనర్ ఈ ఖాతాలోని నిల్వను -డెబిట్ నిల్వ అయితే ఆస్తుల వైపు, క్రెడిట్ నిల్వ అయితే అప్పులవైపు - తన ఆస్తి అప్పుల పట్టీలో చూపుతాడు.

3. కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా : ఇది ఒక వాస్తవిక ఖాతా. కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకులను ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. కన్‌సైనీ సరుకులను కొనడంలేదు. కాబట్టి సరుకులను, కన్‌సైనర్ తరపున కేవలం అమ్మే ఉద్దేశంతో, ప్రతినిధిగా మాత్రమే తీసుకొంటున్నాడు. కాబట్టి ఈ మొత్తాన్ని అమ్మకాల ఖాతాకు క్రెడిట్



BRAOU

చేయకూడదు. అందువల్ల ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. కన్‌సైనీ, సరుకులను వాపసు చేసినట్లయితే ఈ ఖాతాకు డెబిట్ చేస్తారు. ముగింపు లెక్కలు తయారు చేసే సమయంలో ఉత్పత్తి సంస్థలైతే వర్తకపు ఖాతాకు, వర్తకపు సంస్థ అయితే కొనుగోలు ఖాతాకు, క్రెడిట్ చేయడంద్వారా ఈ ఖాతాను మూసివేస్తారు. అయితే సాధారణంగా ఈ ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళిస్తారు.

**కన్‌సైనర్ పుస్తకాలలో నమూనా పద్దులు**

i) కన్‌సైన్‌మెంటుపై సరుకులను పంపినప్పుడు :

....... కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.

To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా

(కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల విలువకు)

---

ii) కన్‌సైన్‌మెంటు సరుకులను వాపసు చేసినప్పుడు :

కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Dr.

To కన్‌సైన్‌మెంట్ ఖాతా

(కన్‌సైనీ వాపసు చేసిన సరుకుల విలువతో)

---

iii) సరుకులను కన్‌సైన్‌మెంటుపై పంపినప్పుడు ఖర్చులు అయినట్లయితే :

....... కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.

To నగదు లేదా బ్యాంకు ఖాతా

(ఖర్చులు చెల్లించిన మొత్తానికి)

---

iv) కన్‌సైనీ నుంచి అడ్వాన్సు వచ్చినప్పుడు :

....... బ్యాంకు లేదా వసూలు హుండీల ఖాతా Dr.

To కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా

(బ్యాంకు డ్రాఫ్టు మొత్తానికి గాని లేదా కన్‌సైనీ పై రాసిన హుండీకిగాని)

---

v) కన్‌సైనీ నుంచి వచ్చిన వసూలు హుండీని బ్యాంకువద్ద డిస్కౌంట్ చేసినప్పుడు :

బ్యాంకు ఖాతా Dr.

(వసూలైన మొత్తానికి)

డిస్కౌంట్ ఖాతా Dr.

(బ్యాంకు చార్జిచేసిన డిస్కౌంట్‌కు)

To వసూలు హుండీ ఖాతా

(హుండీ మొత్తానికి)

---

పై పద్దులను కన్‌సైన్‌మెంట్‌పై సరుకులను పంపిన వెంటనే, అడ్వాన్సు వచ్చిన వెంటనే రాస్తారు. కన్‌సైనర్, కన్‌సైనీ సరుకులను అమ్మి అకౌంటు సేల్సు పంపేవరకు కొంతకాలం ఆగవలసి ఉంటుంది. అకౌంటు సేల్సు నుంచి కింది వివరాలను తెలుసుకొని అప్పుడు తన పుస్తకాలలో నమోదు చేయవలసి ఉంటుంది.

(a) కన్‌సైనీ చేసిన స్థూల అమ్మకాలు
(b) కన్‌సైనీ చేసిన ఖర్చులు
(c) కన్‌సైనీ ఛార్జి చేసిన కమీషన్
(d) కన్‌సైనీవద్ద అమ్ముడుకాని సరుకులు ఏమైనా ఉంటే అవి
(e) కన్‌సైనీ ఏమైనా డబ్బు పంపినట్లయితే ఆ మొత్తం

(vi) స్థూల అమ్మకాల మొత్తానికి :

కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా Dr.

To..............కన్‌సైన్‌మెంట్ ఖాతా

BRAOU

(vii) కన్‌సైనీ చేసిన ఖర్చుల మొత్తానికి :
...........కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.
To కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా

(viii) కన్‌సైనీ ఛార్జిచేసిన కమీషన్‌కు :
.........కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.
To కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా

(ix) కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న సరుకు నిల్వకు :
కన్‌సైన్ మెంట్‌పై స్టాకు ఖాతా Dr.
To.........కన్‌సైన్ మెంట్ ఖాతా

(x) అకౌంటు సేల్సుతో కన్‌సైనీ పంపించిన మొత్తానికి :
బాంకు ఖాతా Dr.
To కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా

ఈ స్థితిలో కన్‌సైన్ మెంట్ ఖాతాను నిల్వతేల్చినట్లయితే లాభాన్నో, నష్టాన్నో, వెల్లడిచేస్తుంది. డెబిట్ మొత్తం కంటె క్రెడిట్ మొత్తం ఎక్కువ ఉన్నప్పుడు అది లాభం. డెబిట్ మొత్తం క్రెడిట్ మొత్తం కంటె ఎక్కువ ఉన్నప్పుడు అది నష్టం. లాభాన్ని గాని, నష్టాన్నిగాని లాభనష్టాల ఖాతాకు మళ్ళించి కన్‌సైన్ మెంట్ ఖాతాను మూసివేస్తారు.

(xi) (a) లాభాన్ని మళ్ళించడానికి
........కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.
To లాభనష్టాల ఖాతా

(b) నష్టాన్ని మళ్ళించడానికి
లాభ నష్టాల ఖాతా Dr.
To...........కన్‌సైన్‌మెంట్ ఖాతా.

(xii) ముగింపు లెక్కలు చేసేటప్పుడు కన్‌సైన్‌మెంట్‌పై పంపినసరుకుల ఖాతాను, వర్తకపు ఖాతాకు మళ్ళిస్తూ మూసివేస్తారు. దీనికి అవసరమైన చిట్టా పద్దు.

కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Dr.
To వర్తకపు ఖాతా

కన్‌సైనీ పుస్తకాలు : కన్‌సైనీ పుస్తకాలలో తెరిచే ముఖ్యమైన ఖాతా కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా, కన్‌సైనీ కేవలం కన్‌సైనర్‌కు ఏజంటు మాత్రమే కాబట్టి యజమాని అంటే కన్‌సైనర్ తరపున డబ్బు ను తీసుకొంటూ ఉంటాడు, ఖర్చు చేస్తూ ఉంటాడు. అందువల్ల కన్‌సైన్‌మెంట్‌కు సంబంధించిన అన్ని మొత్తాలను కన్‌సైనర్ ఖాతాలో నమోదు చేస్తాడు. ఈఖాతాను కన్‌సైన్‌మెంట్‌పై కన్‌సైనీ చేసిన అన్నిఖర్చులతోనూ, కన్‌సైనర్‌కు ఇచ్చిన అడ్వాన్సు తోనూ, కన్‌సైనీ కమీషన్‌తోనూ డెబిట్ చేసి, కన్‌సైన్‌మెంట్ సరుకుల అమ్మకంపై వసూలైన మొత్తంతో క్రెడిట్ చేస్తారు. నిర్ణీత కాలానంతరం ఈ ఖాతాను నిల్వ తేల్చినట్లయితే సాధారణంగా ఈ ఖాతా కన్‌సైనర్‌కు ఇవ్వవలసిన మొత్తాన్ని తెలుపుతూ క్రెడిట్ నిల్వను చూపుతుంది. అప్పుడప్పుడు ఈ ఖాతా, చేసిన అమ్మకాలు – ఇచ్చిన అడ్వాన్సు, చేసిన ఖర్చుల కంటె తక్కువ ఉన్నప్పుడు డెబిట్ నిల్వను కూడా చూపించవచ్చు.

పై ఖాతా కాకుండా, కన్‌సైనర్‌కు అంగీకరించి ఇచ్చిన హుండీలను, తాను ఆర్జించిన కమీషన్ నమోదు చేయడానికి కన్‌సైనీ కింది ఖాతాలను కూడా తెరుస్తాడు.

(i) చెల్లింపు హుండీల ఖాతా.
(ii) కమీషన్ ఖాతా

కన్‌సైనీ పుస్తకాలలో నమూనా పద్దులు

(i) కన్‌సైనర్ నుంచి సరుకులు వచ్చినప్పుడు :
తాను సరుకులు కొనడంలేదు కాబట్టి, అమ్మేసరకు తనకు చెల్లించవలసిన బాధ్యత లేదు కాబట్టి అకౌంటు పుస్తకాలో ఏ విధమైన పద్దు రాయరు. వచ్చిన సరుకుల వివరాలను ఒక పుస్తకంలో రాయవచ్చుకాని అది ఆర్థిక పుస్తకాలలో భాగం కాదు.

(ii) బట్వాడా తీసుకొంటున్నప్పుడుగాని, స్టోరేజి చేయడంలో గాని కన్‌సైన్‌మెంట్‌పై వచ్చిన సరుకులపై ఖర్చులు చేసినప్పుడు :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా Dr.
To నగదు/ బ్యాంకు ఖాతా

---

(iii) కన్‌సైనర్‌కు అడ్వాన్సు ఇచ్చినప్పుడు :
కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా Dr. [బ్యాంకు డ్రాఫ్టు మొత్తానికి గాని,
To బ్యాంకు/ చెల్లింపు హుండీల ఖాతా [అంగీకరించిన హుండీ మొత్తానికి గాని

---

(iv) కన్‌సైన్‌మెంట్ సరుకులను అమ్మినప్పుడు :
(a) వాటిని నగదుకు అమ్మినట్లయితే,
నగదు/బ్యాంకు ఖాతా Dr.
To కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా

---

(b) వాటిని అరువుపై అమ్మినట్లయితే :
కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా Dr.
To కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా

---

(v) అమ్మకాలపై కమీషన్‌ను ఛార్జి చేసినప్పుడు :
కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా Dr. [డెల్ క్రెడర్ కమీషన్‌తో సహా
To కమీషను ఖాతా [మొత్తం కమీషన్‌కు.

---

కన్‌సైనీ డెల్ క్రెడర్ కమీషన్‌ను ప్రత్యేకంగా నమోదు చేయదలచినట్లయితే పై పద్దు ఇట్లా ఉంటుంది :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా
To కమీషన్ ఖాతా (సాధారణ కమీషను మొత్తానికి)
" డెల్ క్రెడర్ కమీషన్ ఖాతా (డెల్ క్రెడర్ కమీషన్ మొత్తానికి)

(vi) కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల నుంచి డబ్బు వసూలు చేసినప్పుడు :
బ్యాంకు ఖాతా Dr.
To కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా

(vii) ఏమైనా తిరిగి రాబట్టలేని బాకీలున్నట్లయితే వాటిని రద్దు చేయడానికి
(a) డెల్ క్రెడర్ కమీషన్‌ను ఇచ్చినప్పుడు :

కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా Dr.
To కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా.

---



BRAOU

(b) డెల్ క్రెడర్ కమీషన్ ఇచ్చినప్పుడు :

రాని బాకీల ఖాతా Dr.
To కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా.

---

**గమనిక :**

కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తులపై నష్టాన్ని సూచించే రాని బాకీల ఖాతాను డెల్ క్రెడర్ కమీషన్ ఖాతాకు (లేదా కమీషన్ ఖాతాకు) మళ్ళించి కమీషన్‌పై నికర లాభాన్ని కనుక్కొంటారు. దీనికి పద్దు :

డెల్ క్రెడర్ కమీషన్/కమీషన్ ఖాతా Dr.
To రాని బాకీల ఖాతా.

---

(viii) కన్‌సైనర్‌కు ఇచ్చిన చెల్లింపు హుండీని గడువు తేదీన చెల్లించడానికి.

చెల్లింపు హుండీల ఖాతా Dr.
To బాంకు ఖాతా

---

(ix) కన్‌సైనర్ ఖాతాను పరిష్కరించినప్పుడు లేదా కొంత సొమ్ము పంపించినప్పుడు :
కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా Dr.
To బాంకు ఖాతా

కన్‌సైన్‌మెంట్‌పై లాభానికి లేదా నష్టానికి ఏ పద్దూ రాయడం జరగదు. ఎందుకంటే కన్‌సైనీకి దానితో సంబంధంలేదు కాబట్టి అదే విధంగా, వచ్చిన సరకులకు నమోదుచేయడం జరగదు కాబట్టి అమ్మకం కాకుండా ఉన్న సరుకుకు కూడా ఏమీ పద్దు రాయడం జరగదు.

**ఉదాహరణ – 1**

హైదరాబాదులోని రాంలాల్, బెంగుళూరులోని శ్యాంలాల్‌కు కన్‌సైన్‌మెంట్‌పై ఒక్కొక్క ప్యాకేజికి రూ.200/ చొ॥న 100 ప్యాకేజీల సరుకును పంపించాడు. ఫ్రైట్‌కు, బీమాకు అతడు రూ. 1,400 చెల్లించాడు. రాంలాల్ శ్యాంలాల్‌పై కన్‌సైన్‌మెంట్‌కు అడ్వాన్సుగా రూ. 10,000 లకు ఒక హుండీని రాసి వెంటనే దాన్ని రూ. 9,800 లకు డిస్కౌంట్ చేశాడు. మూడు నెలల తరవాత శ్యాంలాల్ నుంచి కింది అకౌంటు సేల్సు వచ్చింది.

| | రూ. | రూ. |
|---|---|---|
| ప్యాకేజి రూ. 300 చొ॥న 60 ప్యాకేజీల అమ్మకాలు | | 18,000 |
| " 350/- " 40 " | | 14,000 |
| | | 32,000 |
| తీయండి : ఛార్జీలు : | | |
| బండి కూలి | 200 | |
| గోడౌను అద్దె | 300 | |
| బీమా | 100 | |
| కమీషన్ 10% చొ॥న | 3,200 | 3,800 |
| | | 28,200 |
| తీయండి : ఇచ్చిన అడ్వాన్సు (అంగీకరించిన హుండీ) | | 10,000 |
| | | 18,200 |

ఇవ్వవలసిన పైకానికి డ్రాఫ్టు జత చేయడమైంది.

వ్యవహారాలను ఇరువురి వ్యక్తుల పుస్తకాలలోనూ నమోదు చేయండి.

BRAOU

జవాబు

## రాంలాల్ పుస్తకాలు

### చిట్టా

| తేదీ | వివరాలు | ఆ.పు. | Dr. | Cr. |
|---|---|---|---|---|
| | బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా<br>(బెంగుళూరులోని రాంలాల్‌కు ఒక్కొక్కటి రూ. 200 చొప్పున కన్‌సైన్‌మెంట్‌పై పంపిన 100 ప్యాకేజీల సరుకులు) | | 20,000 | 20,000 |
| | బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To నగదు ఖాతా<br>(ఫ్రైయిట్, బీమా, చెల్లించినందుకు) | | 1,400 | 1,400 |
| | వసూలు హుండీల ఖాతా Dr.<br>To శ్యాంలాల్ ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై అడ్వాన్సుగా శ్యాంలాల్ నుంచి వచ్చిన హుండీ) | | 10,000 | 10,000 |
| | బాంకు ఖాతా Dr.<br>డిస్కౌంట్ ఖాతా Dr.<br>To వసూలు హుండీల ఖాతా<br>(బాంకులో వసూలు హుండీ డిస్కౌంట్ చేసినందుకు) | | 9,800<br>200 | 10,000 |
| | శ్యాంలాల్ ఖాతా Dr.<br>To బెంగుళూర్ కన్‌సైన్‌మెంట్ ఖాతా<br>(శ్యామ్‌లాల్ నుంచివచ్చిన అకౌంట్ సేల్స్ ప్రకారం 100 ప్యాకేజీల అమ్మకాలు) | | 32,000 | 32,000 |
| | బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To శ్యాంలాల్ ఖాతా<br>(కన్‌సైనీ శ్యాంలాల్, చెల్లించిన ఖర్చులు) | | 600 | 600 |
| | బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To శ్యాంలాల్ ఖాతా<br>(కన్‌సైనీ చార్జి చేసిన కమీషన్) | | 3,200 | 3,200 |
| | బాంకు ఖాతా Dr.<br>To శ్యాంలాల్ ఖాతా<br>(శ్యాంలాల్ నుంచి రావలసిన సెకం బాంకు డ్రాఫ్టు ద్వారా వచ్చినందుకు) | | 18,200 | 18,200 |
| | బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To లాభ నష్టాల ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై లాభాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | 6,800 | 6,800 |
| | కన్‌సైన్‌మెంట్‌పై పంపినసరుకుల ఖాతా Dr.<br>To వర్తకపు ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై పంపినసరుకుల ఖాతాను వర్తకపు ఖాతాకు మళ్ళించినందుకు) | | 20,000 | 20,000 |

BRAOU

ఆవర్జా

Dr. బెంగుళూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To కన్ సైన్ మెంట్ పైపంపిన సరుకుల ఖాతా | | 20,000 | | By శ్యాంలాల్ ఖాతా | | 32,000 |
| | " నగదు ఖాతా (ఖర్చులు) | | 1,400 | | | | |
| | " శ్యాంలాల్ ఖాతా(ఖర్చులు) | | 600 | | | | |
| | " శ్యాంలాల్ ఖాతా(కమీషన్) | | 3,200 | | | | |
| | " లాభనష్టాలఖాతా(లాభం) | | 6,800 | | | | |
| | | | 32,000 | | | | 32,000 |

Dr. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To వర్తకపు ఖాతా | | 20,000 | | By బెంగుళూరు కన్ సైన్ మెంట్ ఖాతా | | 20,000 |

Dr. వసూలు హుండీల ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To శ్యాంలాల్ ఖాతా | | 10,000 | | By బాంకు ఖాతా | | 9,800 |
| | | | | | " డిస్కౌంట్ ఖాతా | | 200 |
| | | | 10,000 | | | | 10,000 |

Dr. శ్యాంలాల్ ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To బెంగుళూరు కన్ సైన్ మెంట్ ఖాతా | | 32,000 | | By వసూలు హుండీలఖాతా | | 10,000 |
| | | | | | " బెంగుళూరు కన్ సైన్ మెంట్ ఖాతా | | 600 |
| | | | | | " బెంగుళూరు కన్ సైన్ మెంట్ ఖాతా | | 3,200 |
| | | | | | " బాంకు ఖాతా | | 18,200 |
| | | | 32,000 | | | | 32,000 |

BRAOU

## శ్యాంలాల్ పుస్తకాలు

### చిట్టా

| తేదీ | వివరాలు | | ఆ.పు. | Dr. | Cr. |
|---|---|---|---|---|---|
| | రాంలాల్ ఖాతా | Dr. | | 10,000 | |
| | To చెల్లింపు హుండీల ఖాతా | | | | 10,000 |
| | (కన్‌సైన్‌మెంట్ అడ్వాన్సుగా రాంలాల్ వ్రాసిన హుండీని అంగీకరించినందుకు) | | | | |
| | రాంలాల్ ఖాతా | Dr. | | 600 | |
| | To నగదు ఖాతా | | | | 600 |
| | (బండి బాడుగ, గోడౌను అద్దె వగైరా చెల్లించి నందుకు) | | | | |
| | బాంకు ఖాతా | Dr. | | 32,000 | |
| | To రాంలాల్ ఖాతా | | | | 32,000 |
| | (కన్‌సైన్‌మెంట్ సరుకులను అమ్మినందుకు) | | | | |
| | రాంలాల్ ఖాతా | Dr. | | 3,200 | |
| | To బాంకు ఖాతా | | | | 3,200 |
| | (స్థూల అమ్మకాలపై 10% ఛార్జి చేసినందుకు) | | | | |
| | రాంలాల్ ఖాతా | Dr. | | 18,200 | |
| | To బాంకు ఖాతా | | | | 18,200 |
| | (రాంలాల్‌కు చెల్లించ వలసిన ఆస్తి పెకం బాంకు డ్రాఫ్ట్ ద్వారా చెల్లించినందుకు) | | | | |
| | చెల్లింపు హుండీల ఖాతా | Dr. | | 10,000 | |
| | To బాంకు ఖాతా | | | | 10,000 |
| | (గడువు తీరిన హుండీ చెల్లించినందుకు) | | | | |

### ఆవర్జా

#### రాంలాల్ ఖాతా

| Dr. | | | | | | Cr. |
|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | రూ. |
| | To చెల్లింపు హుండీల ఖాతా | | 10,000 | | By బాంకుఖాతా | 32,000 |
| | " నగదు ఖాతా | | 600 | | | |
| | " కమీషన్ ఖాతా | | 3,200 | | | |
| | " బాంకు ఖాతా | | 18,200 | | | |
| | | | 32,000 | | | 32,000 |

#### చెల్లింపు హుండీల ఖాతా

| Dr. | | | | | | Cr. |
|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | రూ. |
| | To బాంకు ఖాతా | | 10,000 | | By రాంలాల్ ఖాతా | 10,000 |

BRAOU

కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా నిల్వ ఉన్న సరుకు : పై ఉదాహరణలో కన్‌సైనీ తనకు పంపిన అన్ని సరుకులను అమ్మగలిగాడు. తరచుగా కన్‌సైనర్ తన పుస్తకాలను మూసే సమయానికి, కన్‌సైనీ వద్దకన్‌సైన్ మెంట్‌లో కొంత భాగం సరుకులు అమ్ముడుపోక, నిల్వ ఉండవచ్చు. కన్‌సైనీ వద్ద ఉన్న ఆ అమ్మకం కాని సరుకు కన్‌సైనర్‌కు చెందిందే, కన్‌సైన్ మెంట్‌పై లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకొనే ముందు దాన్ని లెక్కలోకి తీసుకొంటారు. ఇందుకుగాను "కన్‌సైనర్ పుస్తకాలలో నమూనా పద్దులు"లో 9వ చిట్టా పద్దుకు రాస్తారు.

అవగాహన ప్రశ్నలు – 2

(i) కన్‌సైనీకి 'డెల్‌క్రెడర్' కమీషన్ ఇచ్చినట్లయితే, అమ్మకాల పై సంభవించే రానిబాకీల మొత్తాన్ని ఎవరు భరిస్తారు :

a) కన్‌సైనీ b) కన్‌సైనర్

(ii) కన్‌సైనర్ నుంచి సరుకులు వచ్చినప్పుడు, కన్‌సైనీ పుస్తకాలలో, కింది ఇచ్చిన ఏ పద్దు రాస్తారు :

(a) కన్‌సైన్ మెంట్ ఖాతా Dr.
 To కన్‌సైనర్ ఖాతా

(b) కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.
 To కన్‌సైన్‌మెంట్ మీద పంపిన సరుకుల ఖాతా

(c) పద్దు ఉండదు.

## 25.6 అమ్మకం కాని సరుకుకు విలువ కట్టడం

కన్‌సైనీ వద్ద ఉన్న అమ్మకం కాని సరుకులను, స్టాకు మూల్యాంకనకు అవలంబించే సాధారణ సూత్రాల ప్రకారం, మూల్యాంకనం చేస్తారు. అంటే కొన్నధరగాని లేదా మార్కెటు ధరగాని రెండింటిలో ఏది తక్కువ ఉంటే అది తీసుకొంటారు. ఈ సందర్భంలో 'కొన్నధర' అర్థాన్ని జాగ్రత్తగా గమనించాలి, ఇందులో సరుకుల ఇన్వాయిస్ ధర కాకుండా, కన్‌సైనీ వ్యాపార స్థలాన్ని చేరే వరకు అయ్యే ఖర్చులలో అంటే సరుకులు అమ్మకానికి సిద్ధమయ్యే వరకూ ఉన్న అనుపాతపు ఖర్చుకూడా కలిసిఉంటుంది. ఫ్రైయిట్, రవాణాలో భీమా, కస్టమ్స్ పన్నులు, ఆక్ట్రాయి పన్నులు బండి బాడుగ వంటి అన్ని ఖర్చులను ధరలో భాగంగా తీసుకొంటారు. ఈ ఖర్చులను ప్రత్యక్ష ఖర్చులని, పునరావృత్తం కాని వ్యయమని అంటారు. కన్‌సైనీ స్థలానికి చేరినతరవాత అయ్యే ఖర్చులు అంటే గోడౌను అద్దె, భీమా, ప్రకటన, ఇతర అమ్మకపు ఖర్చులు సరుకుల విలువను పెంచవు. అందువల్ల అమ్మకం కాని సరుకును విలువ కట్టడానికి వీటిని పరిగణించరు. ఈ ఖర్చులనీ పరోక్ష ఖర్చులనీ, పునరావృత్తం అయ్యే ఖర్చులనీ అంటారు. అందువల్ల కన్‌సైనీ, వద్ద ఉన్న అమ్మకం కాని సరుకుకు విలువ కట్టడానికి ప్రత్యక్ష ఖర్చులను మాత్రమే తీసుకోవాలి గాని, పరోక్ష ఖర్చులను తీసుకోరు. ఇక్కడ గమనించవలసిన మరో విషయమేమిటంటే అయిన ఖర్చు స్వభావాన్ని తీసుకోవాలిగాని ఖర్చుచేసిన మనిషినిగాదు. ఇక్కడ కన్‌సైనర్ ఖర్చు చేశాడా కన్‌సైనీ ఖర్చు చేశాడా అన్నది అనవసరం. ఆ ఖర్చు ప్రత్యక్షమైందైతే సరుకుల ఇన్వాయిస్ ధరకు కలిపి, అమ్మకంకాని సరుకుల విలువను లెక్కిస్తారు. కన్‌సైనీ చేసిన ఖర్చుల వివరాలు లేకపోయినట్లయితే అతను చేసిన అన్ని ఖర్చులనూ పరోక్ష ఖర్చుగానే తీసుకొంటారు. ఆ విధంగా లెక్క కట్టిన కొన్న ధరకు మార్కెటు ధరతో పోల్చి చూసి ఏది తక్కువ ఉంటే దాన్ని తీసుకొంటారు ఉదాహరణకు : Bకు రూ. 10,000 విలువగల సరుకులను A కన్‌సైన్‌మెంట్‌పై పంపించాడు. సరుకులను పంపించడానికి, A ప్యాకింగుకు రూ.600. రవాణాలో భీమాకు రూ. 400 – ఖర్చు చేశాడు. B రూ. 1,000 ఫ్రైయిట్ చెల్లించి సరుకులను తీసుకొని, రూ. 200 – దింపడానికి బండి బాడుగకు, రూ. 300లు గోడౌను అద్దెకు, రూ. 200 గోడౌను భీమాకు, రూ. 400 ఇతర అమ్మకపు ఖర్చుకు ఖర్చు చేశాడు. A (కన్‌సైనర్) పుస్తకాలను మూసే సమయానికి B (కన్‌సైనీ) 3/4 వంతు సరుకులను రూ. 18,000 లకు అమ్మినట్లయితే మిగిలి ఉన్న 1/4 వంతు అమ్మకం కాని సరుకులను ఈ విధంగా లెక్కిస్తారు.



BRAOU

| | | |
|---|---|---|
| | | రూ. |
| పంపిన సరుకులలో 1/4 వంతు (10000 × 1/4) = | | 2,500 |
| కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు. | | |
| కన్‌సైనర్ ఖర్చు చేసినవి : ప్యాకింగు | 600 | |
| రవాణా బీమా | 400 | |
| కన్‌సైనీ ఖర్చు చేసినవి : ఫ్రెయిట్ | 1,000 | |
| బండి బాడుగ | 200 | |
| | 2,200 | |
| మొత్తం ప్రత్యక్ష ఖర్చులలో 1/4 వంతు (2200×1/4 = | | 550 |
| మొత్తం కొన్న ధర. | | 3,050 |

కన్‌సైనీ 3/4 వంతు సరుకులను రూ. 18,000 లకు అమ్మాడు కాబట్టి మిగిలిన 1/4 వంతు సరుకుల మార్కెట్టు ధరను 18000/3 = రూ. 6,000లుగా తీసుకోవచ్చు. కొనుగోలు ధర రూ. 3,050 మార్కెట్టు ధర రూ. 6,000ల కంటె తక్కువ ఉండటంవల్ల అమ్మకం కాని సరుకుల విలువను రూ. 3,050గా తీసుకొంటారు.

**ఉదాహరణ – 2**

హైదరాబాదులోని అలి సోదరులు, నెల్లూరులోని రెడ్డి అండ్ కంపెనీ వారికి ఒక్కొక్కటి రూ. 1,000 చొప్పున 100 కేసుల ఆయుర్వేద మందులను పంపించారు. వారు ఫ్రెయిట్ రూ. 3,000, బీమా రూ. 1,000 చెల్లించారు. రెడ్డి అండ్ కం, వారు డెల్ క్రెడర్ ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారు. వారి సాధారణ కమీషన్ 5%, డెల్ క్రెడర్ కమీషన్ 71/2% కన్‌సైన్‌మెంట్ వచ్చిన వెంటనే అడ్వాన్సుగా, రెడ్డి అండ్ కం, వారు అలి సోదరులకు రూ. 50,000 చెక్కు పంపించారు.

అలి సోదరులులెక్కల పుస్తకాలను ముగించేసమయానికి రెడ్డి అండ్ కంపెనీవారి నుంచి కింది సమాచారంతో అకౌంటు సేల్సు అందింది.

(i) అమ్మకపు వసూళ్ళు

| | | | |
|---|---|---|---|
| 60 కేసులు నగదుకు | | 1,20,000 | |
| 15 కేసులు అరువుపై | | 32,000 | 1,52,000 |

(ii) అమ్మకంకాని కేసుల నిల్వ 25

(iii) అంగీకరించిన రేట్ల ప్రకారం కమీషన్ ఛార్జి చేయడమైంది.

(iv) రెడ్డి అండ్ కోవారి అమ్మకపు ఖర్చులు రూ. 1,200

(v) రెడ్డి అండ్ కోవారు, వారు ఇవ్వవలసిన మొత్తానికి,అకౌంటు సేల్సుతో పాటు బాంకు డ్రాఫ్ట్ పంపించారు.

రెడ్డి అండ్ కో వారు తాము సరుకు అరువుపై అమ్మిన ఖాతా దారులలో ఒకరి నుంచి రూ. 750 వసూలు చేసుకోలేక పోయారు. చివరకు అది రాని బాకీగా తేలింది.

అలి సోదరుల, రెడ్డి అండ్ కో వారి పుస్తకాలలో చిట్టా పద్దులను అవర్జా ఖాతాలను చూపండి.

BRAOU

జవాబు

అలీసోదరుల పుస్తకాలు

చిట్టా

| తేదీ | వివరాలు | ఆ. పు | Dr. | Cr. |
|---|---|---|---|---|
| | నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకు ఖాతా<br>(ఒక్కొక్కటి రూ. 1,000 చొప్పున 100 కేసుల ఆయుర్వేద మందులు రెడ్డి అండ్ కో, నెల్లూరువారికి కన్‌సైన్‌మెంట్‌పై పంపినందుకు) | | 1,00,000 | 1,00,000 |
| | నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To బ్యాంకు ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై ఫ్రెయిట్, బీమా చెల్లించినందుకు) | | 4,000 | 4,000 |
| | బ్యాంకు ఖాతా Dr.<br>To రెడ్డి అండ్ కో ఖాతా<br>(కన్‌సైనీ నుంచి అడ్వాన్సు వచ్చినందుకు) | | 50,000 | 50,000 |
| | రెడ్డి అండ్ కో ఖాతా Dr.<br>To నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా<br>(అకౌంటు సేల్సు ప్రకారం 75 కేసుల అమ్మకపు వసూళ్ళు) | | 1,52,000 | 1,52,000 |
| | నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To రెడ్డి అండ్ కో ఖాతా<br>(రెడ్డి అండ్ కో చెల్లించిన ఖర్చులకు) | | 1,200 | 1,200 |
| | నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To రెడ్డి అండ్ కో ఖాతా<br>(కన్‌సైనీ సాధారణ కమీషన్ 5%, డెల్ క్రెడర్ కమీషన్ 71/2% ఛార్జి చేసినందుకు) | | 19,000 | 19,000 |
| | కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా Dr.<br>To నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా<br>(కన్‌సైనీ వద్ద ఉన్న అమ్మకం కాని సరుకు విలువ) | | 26,000 | 26,000 |
| | బ్యాంకు ఖాతా Dr.<br>To రెడ్డి అండ్ కో ఖాతా<br>(రెడ్డి అండ్ కో వారి నుంచి రావలసిన మొత్తానికి డ్రాఫ్టు వచ్చినందువల్ల) | | 81,800 | 81,800 |
| | నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To లాభనష్టాల ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై లాభాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | 53,800 | 53,800 |
| | కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతా Dr.<br>To వర్తకపు ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతాను, వర్తకపు ఖాతాకు మళ్ళించి మూసివేయడానికి) | | 1,00,000 | 1,00,000 |

BRAOU

## ఆవర్జా

Dr. **నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా** Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా | | 1,00,000 | | By రెడ్డి అండ్ కో, ఖాతా | | 32,000 |
| | " బాంకు ఖాతా | | 4,000 | | " కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా | | 26,000 |
| | " రెడ్డి అండ్ కో ఖాతా | | 1,200 | | | | |
| | " రెడ్డి అండ్ కో ఖాతా | | 19,000 | | | | |
| | " లాభ నష్టాల ఖాతా | | 53,800 | | | | |
| | | | 1,78,000 | | | | 1,78,000 |

Dr. **కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతా** Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To వర్తకపు ఖాతా | | 1,00,000 | | By నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 1,00,000 |

Dr. **రెడ్డి అండ్ కో ఖాతా** Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 1,52,000 | | By బాంకు ఖాతా | | 50,000 |
| | | | | | " నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 1,200 |
| | | | | | " నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 19,000 |
| | | | | | " బాంకు ఖాతా | | 81,800 |
| | | | 1,52,000 | | | | 1,52,000 |

Dr. **కన్‌సైన్‌మెంట్ ఖాతా** Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To నెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 26,000 | | By తేల్చిన నిల్వ | | 26,000 |
| | | | 26,000 | | | | 26,000 |
| | To తెచ్చిన నిల్వ | | 26,000 | | | | |

BRAOU

గమనిక :

i) అమ్మకం కాని సరుకు మూల్యాంకనం :

25 కేసులు ఒక్కొక్కటి రూ. 1,000 చొప్పున — 25,000

కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు :

| | |
|---|---|
| ఫ్రెయిట్ | రూ.3,000 |
| బీమా | 1,000 |
| మొత్తం | 4,000 |

$$\frac{4,000 \times 25}{100} = 1,000$$

26,000

ii) కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతాలోని డెబిట్ నిల్వను అలి సోదరుల ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తులవైపు చూపిస్తారు. తదుపరి సంవత్సరం ప్రారంభంలో దీన్ని కింది చిట్టా పద్దు ద్వారా వెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతాకు మళ్ళిస్తారు.

| | | | |
|---|---|---|---|
| వెల్లూరు కన్‌సైన్‌మెంట్ ఖాతా | Dr. | 26,000 | |
| To కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా. | | | 26,000 |

రెడ్డి అండ్ కో, పుస్తకాలు

చిట్టా

| | | | | |
|---|---|---|---|---|
| | అలి సోదరుల ఖాతా | Dr. | 50,000 | |
| | To బాంకు ఖాతా | | | 50,000 |
| | (అలి సోదరులకు అడ్వాన్సుగా చెక్కు పంపినందువల్ల) | | | |
| | బాంకు ఖాతా | Dr. | 1,20,000 | |
| | కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా | Dr. | 32,000 | |
| | To అలి సోదరుల ఖాతా | | | 1,52,000 |
| | (60 కేసులు నగదుకు, 15 కేసులు అరువుపై అమ్మినందుకు) | | | |
| | అలి సోదరుల ఖాతా | Dr. | 19,000 | |
| | To కమీషన్ ఖాతా | | | 19,000 |
| | (సాధారణ కమీషను 5%, డెల్ క్రెడరు కమీషన్ 71/2% ఆర్జించినందుకు) | | | |
| | అలి సోదరుల ఖాతా | Dr. | 1,200 | |
| | To బాంకు ఖాతా | | | 1,200 |
| | (ఖర్చులు చెల్లించినందుకు) | | | |
| | బాంకు ఖాతా | Dr. | 31,250 | |
| | రాని బాకీల ఖాతా | | 750 | |
| | To కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా | | | 32,000 |
| | ( ఋణగ్రస్తుల నుంచి వసూలైన మొత్తానికి, రూ. 750 వసూలు కాని కారణం వల్ల రాని బాకీల ఖాతా మళ్ళించినందుకు) | | | |

BRAOU

| | | | | |
|---|---|---|---|---|
| | కమీషన్ ఖాతా Dr.<br>To రాని బాకీల ఖాతా<br>(రాని బాకీలపై వచ్చిన్న కమీషను ఖాతాకు పద్దులాటు చేసినందుకు) | | 750 | 750 |
| | కమీషన్ ఖాతా Dr.<br>To లాభ నష్టాల ఖాతా<br>కమీషన్ నికర ఆదాయాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు | | 18,250 | 18,250 |
| | అలీసోదరుల ఖాతా Dr.<br>To బాంకు ఖాతా<br>(అలీ సోదరులకు వారికి ఇవ్వవలసిన మొత్తానికి డ్రాఫ్ట్ పంపించినందుకు). | | 81,800 | 81,800 |

ఆవర్జా,

Dr. అలీ సోదరుల ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To బాంకు ఖాతా | | 50,000 | | By బాంకు ఖాతా | | 1,20,000 |
| | " కమీషన్ ఖాతా | | 19,000 | | " కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా | | 32,000 |
| | " బాంకు ఖాతా | | 1,200 | | | | |
| | " బాంకు ఖాతా | | 81,800 | | | | |
| | | | 1,52,000 | | | | 1,52,000 |

Dr. కన్‌సైన్‌మెంట్ ఋణగ్రస్తుల ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To అలీ సోదరుల ఖాతా | | 32,000 | | By బాంకు ఖాతా | | 31,250 |
| | | | | | " రాని బాకీల ఖాతా | | 750 |
| | | | 32,000 | | | | 32,000 |

Dr. కమీషన్ ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To రాని బాకీల ఖాతా | | 750 | | By అలీ సోదరుల ఖాతా | | 19,000 |
| | " లాభ నష్టాల ఖాతా | | 18,250 | | | | |
| | | | 19,000 | | | | 19,000 |

గమనిక :

కన్‌సైనీకి డెల్‌క్రెడర్ కమీషన్ ఇచ్చినందు వల్ల, ఋణగ్రస్తుల నుంచి నగదు వసూలు కాని నష్టాన్ని అతనే భరించవలసి ఉంటుంది. అందువల్ల ఖాతాదారులలో ఒకరి నుంచి వసూలు కాని రూ. 750ల మొత్తాన్ని రానిబాకీల ఖాతాకు డెబిట్ చేసి, అక్కడినుంచి, కమీషన్‌పై నికర ఆదాయాన్ని తెలుసుకోవేందుకు, కమీషన్ ఖాతాకు మళ్ళిస్తారు.

ఉదాహరణ - 3

విజయ అండ్ కం. హైదరాబాదువారు వరంగల్లులోని నరేష్‌కు జనవరి 1, 1989న, ఒక్కొక్కటి రూ. 5,000ల 50 మోటారు సైకిళ్ళను కన్‌సైన్‌మెంట్‌పై పంపారు. కింది ఖర్చులు చేశారు:

ప్యాకింగు రూ. 3,000
ఫ్రెయిట్, భీమా రూ. 2,000

నరేష్ ఆ మోటారు సైకిళ్ళను జనవరి 12న బట్వాడా తీసుకొని కన్‌సైన్‌మెంట్‌కు అడ్వాన్సుగా, వెంటనే 2 నెలలకు రూ. 1,00,000 లకు ఒక హుండీని అంగీకరించి విజయ్ అండ్ కోకు ఇచ్చారు. అతడు 2 మోటరు సైకిళ్ళను లోపమున్నవిగా కనుక్కోవడం వల్ల, వెంటనే వాటిని ఫ్రెయిట్ మొ॥ రూ. 200లు చెల్లించి వాపసు పంపాడు. నరేష్‌కు మోటరు సైకిలు కనిష్ఠ అమ్మకం ధర రూ. 6,000లపై 5% కమీషన్, వసూలైన ఆపై (మిగులు) ధరపై 20 శాతం కమీషన్ లభిస్తుంది. ఒక్కొక్క మోటారు సైకిలు సగటునరూ. 6,200 లకు, మార్చి 31, 1989కు అతడు మొత్తం అన్నిటినీ అమ్మాడు కొంత అమ్మకాలు అరువుపై జరిగాయి. ఒక ఖాతాదారుని నుంచి రూ. 400 వసూలు చేసుకోలేకపోవడం వల్ల రాని బకీగా రద్దు చేశాడు. కింది ఖర్చులు చేశాడు :

| | |
|---|---|
| గోడౌను అద్దె | రూ. 450. |
| ప్రకటన, ఇతర అమ్మకం ఖర్చులు | రూ. 350. |

అతడు తన స్వీకృతిని ఆదరణ చేశాడు.

నరేష్ నుంచి రావలసిన మొత్తం వసూలైందని, విజయ్ అండ్ కం. వారు ప్రతీ సంవత్సరం మార్చి 31న పుస్తకాలను మూస్తారని భావించి, విజయ అండ్ కంపెనీ పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

జవాబు

విజయ అండ్ కంపెనీ పుస్తకాలు

ఆవర్జా

వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా

Dr. Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| 1989 జనవరి 1 | To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా | | 2,50,000 | 1989 జన.12 | By కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా (వాపసు చేసిన మోటరు సైకిళ్ళు) | | 10,000 |
| " | " బాంకు ఖాతా : ఫ్రెయిట్ భీమా 2,000 ప్యాకింగు 3,000 | | 5,000 | | | | |
| " 12 | " నరేష్ ఖాతా (మోటరు సైకిళ్ళను వాపసు చేయడానికి అయిన ఖర్చులు) | | 200 | మార్చి31 | " నరేష్ ఖాతా (ఒక్కొక్కటి రూ.6,200 చొ॥న48 మోటారు సైకిళ్ళపై అమ్మకపు వసూళ్ళు) | | 2,97,600 |
| మార్చి31 | " నరేష్ ఖాతా (ఖర్చులు 450+ 350) | | 800 | | | | |
| " | " నరేష్ ఖాతా (కమీషన్) | | 16,320 | | | | |
| " | " నరేష్ ఖాతా (రాని బాకీలు) | | 400 | | | | |
| " | " లాభనష్టాల ఖాతా (లాభం) | | 34,880 | | | | |
| | | | 3,07600 | | | | 3,07,600 |

Dr. **కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989 | | | రూ. | 1989 | | | రూ. |
| జన.12 | To వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 10,000 | జన.1 | By వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 2,50,000 |
| మార్చి31 | " వర్తకపు ఖాతా | | 2,40,000 | | | | |
| | | | 2,50,000 | | | | 2,50,000 |

Dr. **వసూలు హుండీల ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989 | | | రూ. | 1989 | | | రూ. |
| జన.12 | To నరేష్ ఖాతా | | 1,00,000 | మార్చి15 | By బాంకు ఖాతా | | 1,00,000 |

**నరేష్ ఖాతా**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989 | | | రూ. | 1989 | | | రూ. |
| మార్చి31 | To వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా (అమ్మకపు వసూళ్ళు) | | 2,97,600 | జన 12 | By వసూలు హుండీల ఖాతా | | 1,00,000 |
| | | | | " | " వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా (వాపసుచేసిన మోటారు సైకిళ్ళ పై ఖర్చులు) | | 200 |
| | | | | మార్చి31 | " వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు) | | 800 |
| | | | | 31 | " వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా (కమీషన్) | | 16,320 |
| | | | | 31 | " వరంగల్లు కన్‌సైన్‌మెంట్ ఖాతా (రాని బాకీలు) | | 400 |
| | | | | " | " బాంకు ఖాతా (పరిష్కారంగా వచ్చిన మొత్తం) | | 1,70,880 |
| | | | 2,97,600 | | | | 2,97,600 |

BRAOU

గమనిక :

1. కన్‌సైనీకి చెల్లించవలసిన కమీషన్ ఈ విధంగా లెక్కించడమైంది. అమ్మిన మోటారు సైకిళ్ళు × కనిష్ఠ అమ్మకం ధర = 48×6,000 = రూ. 2,88,000

| | | |
|---|---|---|
| రూ. 2,88,000 లపై 5% కమీషన్ | రూ. | = 14,400 |
| ప్రతి మోటారు సైకిలుపై వసూలైన అపై (మిగులు) మొత్తం = రూ. 200×48 = రూ. 9600 రూ.. 9600×20% | రూ. | = 1,920 |
| మొత్తం కమీషన్ | రూ. | 16,320 |

2. కన్‌సైనీ డెల్‌క్రెడరు కమీషన్‌కు అర్హుడు కాదు కాబట్టి రాని బాకీలకు అతడు బాధ్యుడు కాడు. అతను వసూలు చేయలేకపోయిన మొత్తాన్ని కన్‌సైన్‌మెంట్ ఖాతాకు డెబిట్ చేస్తారు.

## 25.7 సరుకులపై నష్టం

కన్‌సైన్ మెంట్‌పై సరుకులను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి పంపినప్పుడు అప్పుడప్పుడు కొన్ని సరుకులు పోవచ్చు లేదా పాడవ్వచ్చు. ఈ నష్టం రవాణాలో జరగవచ్చు లేదా గిడ్డంగిలో నిల్వ చేసినప్పుడు జరగవచ్చు. ఒక్కొక్కప్పుడు పంపిన సరుకుల స్వతస్సిద్ధమైన నాణ్యత వల్ల నష్టం జరగవచ్చు. కొన్ని సమయాలలో బహిర్గత శక్తుల ప్రభావం వల్ల నష్టం జరగవచ్చు. అందువల్ల సరుకుల నష్టానికి అవలంబించవలసిన అకౌంటింగ్ విధానం నష్టం రకాన్ని బట్టి స్వభావాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. ఈ నష్టం రెండు రకాలు కావచ్చు.

1. సాధారణ నష్టం : నష్టం సహజమైంది తప్పించుకోలేంది, సరుకుల స్వభావ సిద్ధమైన నాణ్యత వల్ల జరిగేది అయినట్లయితే దాన్ని సాధారణ నష్టం అంటారు. కొన్ని సరుకుల విషయంలో కొంత పరిమాణం ఉపయోగించడంలోను ఎక్కించడంలోను దింపడంలోను పోవచ్చు. అట్లాంటి సరుకులకు ఉదాహరణ : బొగ్గు సిమ్మెంటు, మొదలైనవి. కొన్ని సరుకులు ఎక్కువకాలం నిల్వ ఉంచితే చెడిపోవచ్చు. ఉదా : కూరగాయలు నూనెల విషయంలో కారడంవల్ల నష్టం జరగవచ్చు. ఈ నష్టాలు ముఖ్యంగా సరుకులలోని లక్షణాలవల్ల జరుగుతాయి. అందువల్ల అవి సాధారణమైనవి. ఈ నష్టానికి ప్రత్యేకమైన పద్దు రాయవలసిన అవసరం లేదు. కన్‌సైనీ (నష్టపోయిన సరుకులు కాక) అన్ని సరుకులనూ అమ్మగలిగి, అమ్మకం కాని సరుకులేమీ మిగలకపోతే ఈ నష్టాన్ని గురించి ఆలోచించవలసిన అగత్యమేమీ లేదు. అయితే కన్‌సైనీ వద్ద అమ్మకం కాని సరుకుల నిల్వ ఏమైనా ఉంటే ఆ సరుకుల మూల్యాంకనానికి ఈ నష్టాన్ని కూడా లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది. ఇక్కడ మనం మొత్తం ఖర్చులు, సాధారణ నష్టం వల్ల తగ్గించిన మిగిలిన మొత్తం సరుకులపైన్నే జరిగాయని భావిస్తాం. అందువల్ల పరోక్షంగా నష్టాన్ని కూడా లెక్కలోకి తీసుకొన్నట్లవుతుంది. అమ్మకం కాని, సరుకుల విలువను మొత్తం సరుకుల (సాధారణ నష్టం తీసిన తరువాత) మొత్తం ఖర్చుల నిష్పత్తిలో లెక్కిస్తారు. ఉదాహరణకు వెయ్యి టన్నుల బొగ్గును ప్రెయిటుతో కలిపి టన్ను రూ. 100ల ధరకు కన్‌సైన్ మెంట్‌పై పంపించారని అనుకొందాం. సాధారణ నష్టం 2% అయి, కన్‌సైనీ 800 టన్నులను అమ్మగలిగితే, కన్‌సైనీ వద్ద ఉన్న అమ్మకం కాని నిల్వ 180 టన్నులు. [1000–800–20 (1000 పై 2 శాతం)]. మొత్తం వ్యయం రూ. 1,00,000 (1000 టన్నులు × టన్నుకు రూ. 100 ). లను 980 టన్నుల (1000–సాధారణ నష్టం 20 టన్నులు) వ్యయంగా తీసుకొంటారు అప్పుడు 180 టన్నుల అమ్మకంకాని బొగ్గు విలువను లెక్కిస్తారు. అందువల్ల అమ్మకం కాని సరుకుల విలువ = 1,00,000×180/980= రూ. 18,367=34.

3. అసాధారణ నష్టం : నష్టం సహజంకానిదీ, తప్పించుకోగలిగినట్టిదీ , కొన్ని బహిర్గత శక్తుల ప్రభావంవల్ల జరిగేదీ అయితే దాన్ని అసాధారణనష్టం అంటారు. ఈ నష్టం సరుకులలోని స్వభావసిద్ధమైన నాణ్యత వల్ల జరిగేదికాదు. అసాధారణ నష్టం చాలా మటుకు సరుకులు దొంగిలించడంవల్ల, అగ్ని ప్రమాదం వల్ల, సరుకులు నష్టపోవడం వల్ల, అసామాన్యంగా చెడిపోవడంవల్ల మొదలయిన వాటి వల్ల ఏర్పడుతుంది. అందువల్ల కన్‌సైన్‌మెంట్ వ్యాపారానికి ఈ నష్టం అనుషంగికం కాదు కాబట్టి, లెక్కల పుస్తకాలలో దీన్ని ప్రత్యేకంగా చూపించవలసి ఉంటుంది. కాని సాధారణ నష్టం విషయంలో మాదిరిగా అమ్ముడు కాని సరుకుల విలువను పెంచరు. ఈ అసాధారణ నష్టమే లేకపోతే, ముగింపు సరుకు ఎక్కువ ఉండి ఉండేది. అందువల్ల ఈ నష్టాన్ని అసాధారణ నష్టం ఖాతాకు డెబిట్ చేసి కన్‌సైన్‌మెంట్ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. అసాధారణ నష్టాన్ని సంవత్సరాంతాన సరుకు విలువను ఎట్లా లెక్కిస్తారో, అదే విధంగా అను పాతాను ప్రత్యక్షఖర్చులను కలిపి లెక్కిస్తారు. నష్టాన్ని లెక్కించిన తరవాత కన్‌సైనర్ పుస్తకంలో కింది పద్దులు రాస్తారు.

BRAOU

Dr.

1. అసాధారణ నష్టం ఖాతా
   To................కన్‌సైన్‌మెంట్ ఖాతా

2. అసాధారణ నష్టాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి
   Dr.
   లాభనష్టాల ఖాతా
   To అసాధారణ నష్టం ఖాతా

పై రెండు చిట్టాపద్దులకు బదులుగా ఒకే ఒక పద్దును కూడా కింది విధంగా రాయవచ్చు.

Dr.

లాభనష్టాల ఖాతా
To................కన్‌సైన్‌మెంట్ ఖాతా

సరుకును బీమా చేసి ఉండి, బీమా కంపెనీ నష్టాన్ని భర్తీచేస్తే, కింది పద్దులు రాస్తారు.

1. బీమా కంపెనీ క్లెయిమ్ చేసిన మొత్తం సొమ్మును చెల్లించడానికి అంగీకరిస్తే.

బీమా క్లెయిమ్ ఖాతా Dr.
 To..................కన్‌సైన్‌మెంట్ ఖాతా

2. బీమా కంపెనీ క్లెయిమ్ చేసిన మొత్తంలో కొంత భాగమే చెల్లించడానికి అంగీకరిస్తే

బీమా క్లెయిమ్ ఖాతా Dr. (బీమా కంపెనీ చెల్లించడానికి అంగీకరించిన మొత్తానికి)

లాభనష్టాల ఖాతా Dr. (బీమా కంపెనీ చెల్లించడానికి అంగీకరించని మొత్తానికి)

 To..................కన్‌సైన్‌మెంట్ ఖాతా

అయితే పరిస్థితులను బట్టి బీమా క్లెయిమ్ ఖాతాకు గాని లాభనష్టాల ఖాతాకుగాని డెబిట్ చేసి మొత్తం అసాధారణ నష్టాన్ని కన్‌సైన్‌మెంట్ ఖాతాకు క్రెడిట్ చేస్తారు.

ఉదాహరణ – 4.

హైదరాబాదులోని ప్యారేలాల్, బొంబేలోని మాణిక్‌లాల్‌కు రూ. 20,000ల సరుకులను కన్‌సైన్‌మెంట్‌పై పంపిస్తాడు. ప్యారేలాల్ ఫ్రెయిట్ రూ. 1,000 బీమా రు. 600లు చెల్లించాడు. రవాణాలో నాలుగో వంతు కన్‌సైన్‌మెంట్ అగ్ని ప్రమాదంలో పూర్తిగా ధ్వంసమైంది. బీమా కంపెనీ ఆ క్లెయిమ్‌ను రూ. 3,500 లకు పరిష్కరించడానికి అంగీకరించింది. అసాధారణ నష్టాన్ని లెక్కించి దాన్ని నమోదు చేయడానికి అవసరమైన పద్దులను చూపండి.

జవాబు

1. అసాధారణ నష్టాన్ని లెక్కకట్టడం.

| | | | |
|---|---|---|---|
| నాలుగో వంతు కన్‌సైన్‌మెంట్ ధర = 20,000×1/4 | | | = రూ. 5,000 |
| కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు : | | | |
| a) ఫ్రెయిట్ రూ. | 1000 | | |
| b) బీమా రూ. | 600 | | |
| | 1,600 | 1,600×1/4 = | 400 |
| | | మొత్తం నష్టం | 5,400 |

2. నష్టాన్ని నమోదు చేయడానికి పద్దు :

| | | | |
|---|---|---|---|
| బీమా క్లెయిమ్ ఖాతా | Dr. | 3,500 | |
| లాభనష్టాల ఖాతా | Dr. | 1,900 | |
| To బొంబే కన్‌సైన్‌మెంట్ ఖాతా | | | 5,400 |

బీమా కంపెనీ రూ. 3,500 చెల్లించడానికి అంగీకరించినందువల్ల, అధికంగా ఉన్న నష్టాన్ని లాభ నష్టాల ఖాతాకు డెబిట్ చేస్తారు.

ఉదాహరణ – 5

హైదరాబాదు రేడియో కంపెనీ 100 ఒకే బ్రాండు ట్రాన్సిస్టర్లను మద్రాసులోని తమ ఏజెంటుకు కన్‌సైన్‌మెంట్‌పై పంపారు. ఒక్కొక్క ట్రాన్సిస్టరు కొనుగోలు ధర రూ. 75. కన్‌సైనర్లు ఫ్రెయిట్ రూ. 200, బండి బాడుగ 50, బీమా రూ. 400లు చెల్లించారు. రవాణాలో 5 ట్రాన్సిస్టర్లు పూర్తిగా పాడయ్యాయి. కన్‌సైనీ 95 ట్రాన్సిస్టర్లను మాత్రమే బట్వాడా తీసుకొన్నాడు. కన్‌సైనీ కింది ఖర్చులు చేశాడు. క్లియరింగు చార్జీలు రూ 190, బండి బాడుగ రూ. 95, గిడ్డంగి, బీమా రూ. 250, ఇతర అమ్మకం ఖర్చులు. రూ. 150. అతడు 80 ట్రాన్సిస్టర్లను అమ్మగా ఇంకా 15 ట్రాన్సిస్టర్లు అతని వద్ద అమ్మకం కాకుండా ఉన్నాయి. అమ్మకం కాని సరుకు విలువనూ, అసాధారణ నష్టాన్నీ. లెక్కించండి.



B R A O U

జవాబు : (1) అమ్మకంకాని సరుకు విలువను లెక్కించడం.

15 ట్రాన్సిస్టర్ల కొనుగోలు ధర, ఒక్కొక్కటి రు. 75 చొప్పున రూ. 1,125-00

కూడండి : కన్‌సైనర్ చెల్లించిన అనుపాతపు ఖర్చులు.

| | |
|---|---|
| ఫ్రెయిట్ రు. | 200 |
| బండి బాడుగ | 50 |
| భీమా | 400 |
| 100 ట్రాన్సిస్టర్లపై ఖర్చు | 650 |

15 ట్రాన్సిస్టర్లపై ఖర్చులు = 650 × 15/100 = 97-50

కూడండి : కన్‌సైనీ చెల్లించిన అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు :

| | |
|---|---|
| క్లియరింగ్ చార్జీలు | 190 |
| బండి బాడుగ | 95 |
| 95 ట్రాన్సిస్టర్లపై ఖర్చులు | 285 |

15 ట్రాన్సిస్టర్లపై ఖర్చు 285×15/95 = 45=00

అమ్మకం కాని సరుకు విలువ 1,267 =50

2. అసాధారణ నష్టాన్ని లెక్కించడం :

5 ట్రాన్సిస్టర్ల కొనుగోలు ధర, ఒక్కొక్కటి రూ. 75 చొప్పున 375 -00

కూడండి : కన్‌సైనర్ చెల్లించిన అనుపాతపు ఖర్చులు

650×5/100 = 32-50

మొత్తం అసాధారణ నష్టం = 407-50

గమనిక : 1. అనుపాతపు ఖర్చులను లెక్కించడానికి కన్‌సైనర్ తాను చేసిన ఖర్చులను మొత్తం 100 ట్రాన్సిస్టర్ల మీద వేశాడు. కాబట్టి 100చే భాగించి, 15 సెట్లపై ఖర్చులను లెక్కిస్తారు అయితే కన్‌సైనీ 95 ట్రాన్సిస్టర్లను మాత్రమే బట్వాడా తీసుకొన్నాడు. కాబట్టి అతడు ఖర్చులను 95 ట్రాన్సిస్టర్లపైనే చేస్తాడు. అందువల్ల అతని ఖర్చులను 95 చే భాగించి 15 ట్రాన్సిస్టర్లపై ఖర్చులను లెక్కిస్తారు.

2. నష్టాన్ని లెక్కించడానికి కన్‌సైనీ చేసినఖర్చులను లెక్కలోకి తీసుకోరు. ఎందుకంటే ఆనష్టం బట్వాడా తీసుకోకముందే, ఏమీ ఖర్చుచేయకముందే జరిగింది కాబట్టి.

ఉదాహరణ - 6

హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ వారు తమ ఏజంట్లు మద్రాసు కెమికల్స్ ట్రేడర్స్ వారికి 1000 కెజీల ఒక కెమికల్ బాక్స్‌ను కన్‌సైన్‌మెంట్ పై పంపారు. దాని ధర, ఫ్రెయిట్ కె.జి. ఒక్కొంటికి వరుసగా రూ. 35 రూ. 1/-

3 నెలల తరవాత కన్‌సైనీలనుంచి కె.జి రూ. 60 చొప్పున 880 కె.జి.లు అమ్మినట్లు తాము అమ్మకపు ఖర్చులు కె.జికి 1 రూ చేసినట్లు బ్రోకరేజి 2% అయినట్లు అకౌంటు సేల్సు వచ్చింది. వారు రవాణాలో భీమాకుగాను రూ. 1000 చెల్లించి, తమ కమీషన్ 5% చార్జి చేశారు. ఆ కెమికల్‌లు స్వతస్సిద్ధమైన నాణ్యత వల్ల మొత్తం కన్‌సైన్ మెంట్ పై 20 కె.జీల బరువు తగ్గుదల ఉన్నదని తెలియ పరిచారు. కన్‌సైనీలు రూ. 40,000 లకు దర్శన డ్రాఫ్టును జతచేశారు.

అమ్మకం కాని సరుకు మూల్యాంకనం వివరంగా చూపిస్తూ, హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ వారు పుస్తకాంలో ఆవర్జా ఖాతాలను చూపండి. అట్లాగే మద్రాసు కెమికల్ ట్రేడర్స్ పుస్తకాంలో హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ వారి ఖాతాను చూపండి.

జవాబు

### హైదరాబాదు కెమికల్స్ లిమిటెడ్ పుస్తకాలు
### ఆవర్జా

Dr. మద్రాసు కన్సైన్మెంట్ ఖాతా Cr.

| Particulars | రూ. | Particulars | రూ. |
|---|---|---|---|
| To కన్సైన్మెంట్ పై పంపిన సరుకుల ఖాతా | 35,000.00 | By మద్రాసు కెమికల్ ట్రేడర్స్ ఖాతా (880 కె.జీ.లు.కె.జీ ఒక్కొక్కటి రూ. 60 చొప్పున అమ్మకపు వసూళ్ళు) | 52,800.00 |
| " బ్యాంకు (ఫ్రెయిట్) | 1,000.00 | " కన్సైన్మెంట్ స్టాకు ఖాతా $\left(\frac{37000\times100}{980}\right)$ | 3,775.50 |
| " మద్రాసు కెమికల్ ట్రేడర్స్ ఖాతా : అమ్మకపు ఖర్చులు 880; బ్రోకరేజీ 2% 1056; రవాణాలో బీమా 1000; కమీషన్ 2640 | 5,576.00 | | |
| " లాభనష్టాల ఖాతా (లాభం) | 14,999.50 | | |
| | 56,575.50 | | 56,575.50 |

Dr. కన్సైన్మెంట్పై పంపిన సరుకుల ఖాతా Cr.

| Particulars | రూ. | Particulars | రూ. |
|---|---|---|---|
| To కొనుగోలు ఖాతా | 35,000 | By మద్రాసు కన్సైన్మెంట్ ఖాతా | 35,000 |

Dr. కన్సైన్మెంట్ స్టాకు ఖాతా Cr.

| Particulars | రూ. | Particulars | రూ. |
|---|---|---|---|
| To మద్రాసు కన్సైన్మెంట్ ఖాతా | 3,775.50 | By తేల్చిన నిల్వ | 3,775.50 |
| | 3,775.50 | | 3,775.50 |
| To తెచ్చిన నిల్వ | 3,775.50 | | |

BRAOU

Dr. **మద్రాసు కెమికల్ ట్రేడర్స్ ఖాతా** Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To మద్రాసు కన్‌సైన్‌మెంట్ ఖాతా (అమ్మకపు వసూళ్ళు) | | 52,800 | By మద్రాసు కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు, కమీషను) | | 5,576 |
| | | | By బాంకు ఖాతా (దర్శన డ్రాప్టు) | | 40,000 |
| | | | By తేల్చిన నిల్వ | | 7,224 |
| | | 52,800 | | | 52,800 |
| To తెచ్చిన నిల్వ | | 7,224 | | | |

**గమనిక :**

అమ్మకం కాని స్టాకు విలువను లెక్కించడం :

a. అమ్మకం కాని కెమికల్స్ పరిమాణం

| | కె.జి. లు |
|---|---|
| కన్‌సైన్‌మెంట్ పై పంపిన మొత్తం పరిమాణం | 1,000 |
| తీయండి : సాధారణ నష్టం | 20 |
| మిగిలిన పరిమాణం | 980 |
| తీయండి : అమ్మిన పరిమాణం | 880 |
| స్టాకులో ఉన్న పరిమాణం | 100 |

b. స్టాకులో ఉన్న 100 కె.జిల విలువ :

| | రూ. |
|---|---|
| కన్‌సైన్‌మెంట్ పై పంపిన కెమికల్స్ ధర | 35,000 |
| కన్‌సైనార్ చెల్లించిన ఫ్రెయిట్ చార్జీలు | 1,000 |
| కన్‌సైనీ చెల్లించిన రవాణాలో భీమా చార్జీలు | 1000 |
| మొత్తం ధర | 37,000 |

$$\therefore \frac{\text{మొత్తం ధర}}{\text{మొత్తం పరిమాణం — సాధారణ నష్టం}} \times \text{స్టాకులో ఉన్న పరిమాణం}$$

$$= \frac{\text{రూ. } 37,000}{1000 \text{ కె.జి} - 20 \text{ కె.జి}} \times 100 \text{ కె.జి} = \frac{\text{రూ. } 37,000}{980 \text{ కె.జి}} \times 100 =$$

= 3,775-50 (ఉజ్జాయింపుగా)

### మద్రాసు మోటర్ కంపెనీ పుస్తకాలు
### హైదరాబాదు మోటర్స్ లిమిటెడ్ వారి ఖాతా

Dr. | | Cr.

| Dr. | రూ. | Cr. | రూ. |
|---|---|---|---|
| To బాంకు ఖాతా, అమ్మకం ఖర్చులు 880, స్టోరేజి 1,056, బీమా 1,000 | 2,936 | By బాంకు ఖాతా (అమ్మకం సమాచారం) | 52,800 |
| " కమీషన్ ఖాతా (రూ.52,800 పై 5%) | 2,640 | | |
| " బాంకు ఖాతా (దర్శన డ్రాఫ్టు) | 40,000 | | |
| " తేల్చిన నిల్వ | 7,224 | | |
| | 52,800 | | 52,800 |
| | | By తెచ్చిన నిల్వ | 7,224 |

సూచిక : కన్‌సైనీకి నష్టంతో ఏ విధమైన సంబంధం లేదు. అందువల్ల అతని పుస్తకాలలో నష్టం లెక్కించడం జరగలేదు.

**ఉదాహరణ – 7 :**

మహేంద్ర కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై 10 స్కూటర్లను బొంబాయిలోని నరేంద్రకు పంపించాడు. ఒక్కొక్క స్కూటరు ధర రూ. 9,000. మహేంద్ర రూ. 700 ఫ్రెయిట్ కోసం, రూ. 300 లు బీమా కోసం పంపించాడు. దారిలో ఒక స్కూటరు పూర్తిగా పాడయింది. బీమా కంపెనీ వారు ఆ క్లెయిమ్‌ను రూ.8000లకు పరిష్కరించారు. ఈ మొత్తం మహేంద్రకు ముట్టింది. నరేంద్ర 8 స్కూటర్లను ఒక్కొక్కటి రూ. 12,000లకు అమ్మాడు. అతడు రూ. 400 స్టోరేజికు, రూ. 50 గిడ్డంగి బీమాకు, రూ. 450 క్లియరింగు ఛార్జీలకు ఖర్చు పెట్టాడు. నరేంద్రకు 5% కమీషన్ ఇవ్వడానికి అంగీకరించడమైంది. నరేంద్ర రూ.90,000 లకు డ్రాఫ్టును పంపించాడు. మహేంద్ర పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతాను, నరేంద్ర ఖాతాను ఇచ్చి, అసాధారణ నష్టం, అమ్మకం కాని సరుకుల విలువ లెక్కించడాన్ని వివరంగా చూపండి.

**జవాబు**

### మహేంద్ర పుస్తకాలు
### అవర్జా
### బొంబే కన్‌సైన్‌మెంట్ ఖాతా

| Dr. | రూ. | Cr. | రూ. |
|---|---|---|---|
| To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా | 90,000 | By బాంకు ఖాతా (బీమా క్లెయిమ్) | 8,000 |
| " బాంకు ఖాతా (ఖర్చులు) | 1,000 | " అసాధారణ (నష్టం ఖాతా) | 1,100 |
| " నరేంద్ర ఖాతా (ఖర్చులు) | 900 | నరేంద్ర ఖాతా (ఒక్కొక్కటి రూ. 12000 చొప్పున 8 స్కూటర్ల అమ్మకపు రాబడి) | 96,000 |
| " నరేంద్ర ఖాతా (రూ. 96,000పై 5% చొప్పున కమీషన్) | 4,800 | " కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా | 9,150 |
| లాభ నష్టాల ఖాతా (లాభం) | 17,550 | | |
| | 1,14,250 | | 1,14,250 |

B R A O U

**Dr.** నరేంద్ర ఖాతా **Cr.**

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 96,000 | | By బాంబే కన్‌సైన్ మెంట్ ఖాతా (ఖర్చులు) | | 900 |
| | | | | | " బాంబే కన్‌సైన్ మెంట్ ఖాతా | | 4,800 |
| | | | | | " బాంకుఖాతా (డ్రాఫ్టు) | | 90,000 |
| | | | | | " తేల్చిన నిల్వ | | 300 |
| | | | 96,000 | | | | 96,000 |
| | To తెచ్చిన నిల్వ | | 300 | | | | |

లెక్కింపు వివరాలు :

1. అసాధారణ నష్టం లెక్కింపు

| | | రూ. |
|---|---|---|
| పాడయిన ఒక స్కూటరు ధర | | 9,000 |
| కూడండి : 1/10 వంతు ఫ్రెయిట్ | = 700×1/10 = | 70 |
| " 1/10 వంతు భీమా | = 300×1/10= | 30 |
| మొత్తం వ్యయం | | 9,100 |
| తీయండి : వసూలైన భీమా క్లెయిమ్ | | 8,000 |
| అసాధారణ నష్టం | | 1,100 |

2. అమ్మకం కాని సరుకుల విలువ :

| | | |
|---|---|---|
| కన్‌సైన్‌మెంట్ పై పంపిన మొత్తం స్కూటర్లు | 10 | |
| తీయండి : రవాణాలో పాడయిన స్కూటరు | 1 | |
| | 9 | |
| తీయండి : కన్‌సైనీ అమ్మిన స్కూటర్లు | 8 | |
| అమ్మకం కాకుండా ఉన్న స్కూటర్లు | 1 | |
| | రూ. | |
| స్టాకులో ఉన్న స్కూటరు ధర | 9,000 | 9,000 |
| కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు : | | |

1. కన్‌సైనర్ చెల్లించినవి :

| | | | |
|---|---|---|---|
| ఫ్రెయిట్ | 700 | | |
| భీమా | 300 | | |
| | 1000 | 1000×1/10 = 100 | 100 |

2. కన్‌సైనీ చెల్లించినవి :

| | | |
|---|---|---|
| క్లియరింగ్ చార్జీలు | 450 ×1/9 = | 50 |
| అమ్మకం కాని సరుకు విలువ | | 9,150 |

గమనిక : కన్‌సైనీ 9 స్కూటర్లనే బట్వాడా తీసుకొన్నందు వల్ల అతడు చెల్లించిన క్లియరింగు చార్జీలు 9 స్కూటర్లపైనే అయి ఉండాలి.



BRAOU

**ఉదాహరణ – 8**

సూరజ్ ఆయిల్ మిల్స్, హైదరాబాద్ వారు కర్నూలులోని వెంకటేష్ సోదరులకు కన్‌సైన్‌మెంట్ పై 500 డబ్బాల రిఫైనడ్ నూనెను పంపించారు. ఒక్కొక్క డబ్బా ధర కె.జి. రూ.16 చొప్పున రూ. 248/-. సూరజ్ ఆయిల్ మిల్స్ వారు రవాణా రూ. 100 , ఫ్రైయిట్ రూ. 500, రవాణాలో భీమా రూ. 400 చెల్లించారు. రవాణాలో 10 డబ్బాలు ప్రమాదవశాత్తూ చెడిపోయాయి. దానికి భీమా కంపెనీ నేరుగా కన్‌సైన్నార్లకు రూ. 1350 చెల్లించారు. చెడిపోయిన డబ్బాలను వెంకటేష్ సోదరులు రూ. 900లకు అమ్మారు.

కన్‌సైన్‌మెంట్ తేదీనుంచి మూడు నెలల తరవాత, వెంకటేష్ సోదరులు డాబ్బా ఒక్కొంటికి సగటున రూ. 280 లకు 420 డబ్బాలను అమ్మినట్లు, వారి ఖర్చులు : గోడౌను అద్దె రూ. 1200, గోడౌన్ భీమా రూ. 300లుగా తెలియచేశారు. కన్‌సైనీలు కమీషన్ 4% మొత్తం అమ్మకాలపై 1% డెల్‌క్రెడర్ కమీషన్ చార్జి చేశారు. కారడం వల్ల 31 కె.జి ల నూనె నష్టం జరిగిందని కూడా తెలియచేశారు.

కన్‌సైనీలు తాము ఇవ్వవలసిన మొత్తాన్ని బాంకు డ్రాఫ్ట్ ద్వారా పంపించారని ఊహించి, సూరజ్ ఆయిల్ మిల్స్ పుస్తకాలలో అసాధారణ నష్టం ఖాతాతో బాటు అవసరమయిన ఖాతాలను చూపండి. అట్లాగే వెంకటేష్ సోదరుల పుస్తకాలలో సూరజ్ ఆయిల్ మిల్స్ ఖాతాను కమీషను ఖాతాను చూపండి.

**జవాబు**

సూరజ్ ఆయిల్ మిల్స్ పుస్తకాలు

అవర్జా

Dr. కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా | 1,24,000.00 | By అసాధారణ నష్టం ఖాతా (125000×10/500) | 2,500.00 |
| " బాంకు (ఖర్చులు) | 1,000.00 | "వెంకటేశ్ సోదరుల ఖాతా (ఒక్కొక్క డబ్బా రూ.280 చొప్పున 420 డబ్బాలపై అమ్మకపు రాబడి) | 1,17,600.00 |
| " వెంకటేష్ సోదరుల ఖాతా (ఖర్చులు) | 1,500,00 | "కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా | 17,069.67 |
| " వెంకటేష్ సోదరుల ఖాతా (రు. 1,17,600 పై5% కమీషను ) | 5,880.00 | | |
| " లాభనష్టాల ఖాతా (లాభం) | 5,789.67 | | |
| | 1,37,169.67 | | 1,37,169.67 |

Dr. వెంకటేశ్ సోదరుల ఖాతా Cr.

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా | 1,17,600 | By కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు) | 1,500 |
| To అసాధారణ నష్టం ఖాతా (చెడిపోయిన డబ్బాల అమ్మకం) | 900 | కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా (రూ. 117,600 పై 5% చొప్పున కమీషన్ ) | 5,880 |
| | | " అసాధారణ నష్టం ఖాతా (చెడిపోయిన డబ్బాల అమ్మకం పై కమీషన్) | 45 |
| | | " బాంకు ఖాతా | 1,11,075 |
| | 1,18,500 | | 1,18,500 |

BRAOU

| Dr. | కన్సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా | | | | | | Cr. |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To వర్తకపు ఖాతా | | 1,24,000 | | By కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 1,24,000 |

| Dr. | అసాధారణ నష్టం ఖాతా | | | | | | Cr. |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To కర్నూలు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 2,500 | | By బ్యాంకు ఖాతా (బీమా క్లైయిమ్) | | 1350 |
| | To వెంకటేష్ సోదరుల ఖాతా (రూ. 900 పై 5% కమీషను) | | 45 | | By వెంకటేష్ సోదరులఖాతా (చెడిపోయిన డబ్బాల అమ్మకం) | | 900 |
| | | | | | By లాభ నష్టాల ఖాతా (మళ్లించిన నికర అసాధారణ నష్టం) | | 295 |
| | | | 2,545 | | | | 2,545 |

లెక్కింపు వివరాలు :

1. ప్రతీ డబ్బాలోనూ ఉన్న నూనె లెక్కింపు :
   డబ్బా ఖరీదు రూ . 248 . ఒక కె.జీనూనె ధర రూ. 16/-
   అందువల్ల ఒక డబ్బాలో ఉన్న నూనె = 248/16 = 15.5 కె.జీలు

2. అసాధారణ నష్టం లెక్కింపు
   కన్‌సైన్‌మెంట్ పై పంపిన 500 డబ్బాల ధర-500 ×248 = రూ. 1,24,000

కూడండి : ప్రత్యక్ష ఖర్చులు :

| | | |
|---|---|---|
| రవాణా | 100 | |
| ఫ్రెయిటు | 500 | |
| బీమా | 400 | |
| | | 1,000 |
| 500 డబ్బాల మొత్తము ధర, | | 1,25,000 |

అందువల్ల ప్రమాద వశాత్తూ చెడిపోయిన

10 డబ్బాల ధర= $125000 \times \frac{10}{500}$ = 2,500

490 డబ్బాల ధర = 1,22,500

3. అమ్మకం కాని సరుకు విలువ

| | |
|---|---|
| కన్‌సైన్‌మెంట్ పై పంపిన డబ్బాలు | 500 |
| తీయండి : రవాణాలో చెడిపోయిన డబ్బాలు | 10 |
| | 490 |
| తీయండి : సాధారణంగా కారడం వల్ల నష్టపోయిన ఆయిల్ డాబ్బాలు $\left(\frac{31 \text{ కేజీలు}}{15.5. \text{ కె.జి}}\right)$ | 2 |

BRAOU

| | |
|---|---|
| అమ్మకానికి ఉన్న డబ్బాలు | 488 |
| తీయండి : అమ్మిన డబ్బాలు | 420 |
| స్టాకులో ఉన్న డబ్బాలు | 68 |

490 డబ్బాల ఖరీదు రూ. 1,22,500 ను 488 డబ్బాల ఖరీదుగా తీసుకోవాలి.
అందువల్ల స్టాకులోఉన్న 68 డబ్బాల విలువ =

$$\frac{1,22,500}{488} \times 68 = \text{రూ. } 17,069.67$$

వెంకటేష్ సోదరుల పుస్తకాలు

ఆవర్జా

Dr. సూరజ్ ఆయిల్ మిల్స్ ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To బ్యాంకు ఖాతా (ఖర్చులు) | | 1,500 | | By బ్యాంకు ఖాతా (420డబ్బాల అమ్మకం) | | 1,17,600 |
| | To కమీషన్ ఖాతా (రూ.1,17,600 పై 5%) | | 5,880 | | By బ్యాంకు ఖాతా 10 చెడిపోయిన డబ్బాల అమ్మకం | | 900 |
| | To కమీషన్ ఖాతా (రూ. 900 పై 5%) | | 45 | | | | |
| | To బ్యాంకు ఖాతా | | 1,11,075 | | | | |
| | | | 1,18,500 | | | | 1,18,500 |

Dr. కమీషన్ ఖాతా Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To లాభనష్టాల ఖాతా (మళ్ళింపు) | | 5,925 | | By సూరజ్ ఆయిల్ మిల్స్ ఖాతా | | 5,880 |
| | | | | | By సూరజ్ ఆయిల్ మిల్స్ ఖాతా | | 45 |
| | | | 5,925 | | | | 5,925 |

## 25.8 సారాంశం

ఒక వ్యక్తి తన తరఫున, తన బాధ్యతపై మరో వ్యక్తికి, సరుకులను అమ్మకం కోసం పంపే పద్ధతిని కన్‌సైన్‌మెంట్ అంటారు. కన్‌సైన్‌మెంట్ పై సరుకులను పంపిన వ్యక్తిని కన్‌సైనర్ అనీ ఎవరికైతే సరుకు లను పంపారో ఆ వ్యక్తిని కన్‌సైనీ అని అంటారు. ఆ ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న సంబంధం యజమాని – ప్రతినిధుల సంబంధం. ఏజంటుకు కమీషన్ చెల్లింపు ద్వారా ప్రతిఫలం ముడుతుంది.

కన్‌సైన్‌మెంట్‌కు, అమ్మకానికి తేడా ఉంది. కన్‌సైన్‌మెంట్‌లో కన్‌సైనర్ నుంచి కన్‌సైనీకి కేవలం స్వాధీనం మాత్రమేబదిలీ అవుతుంది. అమ్మకంలో కేవలం స్వాధీనమే కాక, సరుకులపై యాజమాన్యపు హక్కులను దానితో చేరిఉన్న అన్ని రిస్కులూ (విపత్తులు), అమ్మకపుదారునినుంచి కొనుగోలుదారునికి బదిలీ అవుతాయి. కన్‌సైనర్ సరుకులను పంపించేటప్పుడు ప్రోఫార్మా ఇన్వాయిస్ అనే ఒక నోటును పంపిస్తాడు, కన్‌సైనీ నిర్ణీత కాలంలో అకౌంటు సేల్సు అనే పట్టీలను పంపిస్తాడు.

కన్‌సైనర్ తెరిచే ముఖ్యమైన ఖాతాలు – కన్‌సైన్‌మెంట్ ఖాతా, కన్‌సైనీ వ్యక్తిగత ఖాతా, కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా మొదలైనవి. కన్‌సైన్‌మెంట్ ఖాతా ఒక నామమాత్రపు ఖాతా కన్‌సైనీ ఖాతా ఒక వ్యక్తిగత ఖాతా కన్‌సైనమెంట్‌పై పంపిన సరుకుల ఖాతా ఒక వాస్తవిక ఖాతా కన్‌సైనీ తెరిచే ఒకే ముఖ్యమైన ఖాతా కన్‌సైనర్ వ్యక్తిగత ఖాతా, దీని వల్ల కన్‌సైనర్‌కు ఎంత ఇవ్వ వలసిఉందో తెలుస్తుంది.

అకౌంటింగ్ సంవత్సరాంతంలో కన్‌సైనీ వద్ద ఉన్న అమ్మకంకాని స్టాకును, కొన్న ధరపై గాని, మార్కెటు ధరపైగాని, ఏది తక్కువ ఉంటే ఆ ధరలో, మూల్యాంకనం చేసి పుస్తకాలలోకి తీసుకు రావలసి ఉంటుంది. కొన్నధర కనుక్కొనేముందు, ఆ సరుకులను అమ్మకానికి సిద్ధంగా చేసే వరకు అయిన అనుపాతపు ఖర్చులను ఏ వ్యక్తి ఖర్చుచేసినా ఇన్వాయిస్ ధరకు కలపాలి.

ఒక్కొకప్పుడు కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకులు నష్టపోవచ్చు. ఆ నష్టం సాధారణం కావచ్చు. అసాధారణం కావచ్చు. సాధారణ నష్టం సరుకులలో స్వతస్సిద్ధంగా ఉన్న వాణ్యతను బట్టి జరుగుతుంది. అసాధారణ నష్టం కొన్ని బహిర్గత శక్తుల ప్రభావం వల్ల జరుగుతుంది. కన్‌సైనర్ పుస్తకాలలో ఈ రెండు రకాల నష్టాలకు ప్రత్యేకమయిన పద్ధతులను అవలంబించ వలసి ఉంటుంది. కన్‌సైనీకి ఈ నష్టాలతో ఏ విధమైన సంబంధంలేదు.

## 25.9 అవగాహన ప్రశ్నలకు మాదిరి జవాబులు

1. ప్రిన్సిపాల్
2. రానిబాకీల మొత్తాన్ని కన్‌సైనీ భరించాల్సి ఉంటుంది.
3. వద్దు ఉండదు.

## 25. 10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

1. కన్‌సైన్‌మెంట్ అంటే ఏమిటి ? కన్‌సైన్‌మెంట్‌లోని పార్టీ లెవరు ?
2. ఓవర్ రైడింగ్ కమీషన్ అంటే ఏమిటి ?
3. కన్‌సైన్‌మెంట్ ఖాతా స్వభావం ఏమిటి ?
4. కన్‌సైనర్ పుస్తకాలలో ఏయే ఖాతాలను తెరుస్తారు ?
5. కన్‌సైన్‌మెంట్ లక్షణాలు తెలపండి ?
6. ప్రొఫార్మా ఇన్వాయిస్ అంటే ఏమిటి ?
7. డెల్‌క్రెడర్ కమీషన్ అంటే ఏమిటి ?
8. అకౌంటు సేల్స్ అంటే ఏమిటి ? అకౌంట్ సేల్స్‌నమూనాను ఇవ్వండి ?
9. కన్‌సైనర్ పుస్తకాలలో తెరిచే ఖాతాలను క్లుప్తంగా వివరించండి ?
10. కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్నసరుకును ఎట్లా విలువ కడతారు ?
11. సాధారణ నష్టం అంటే ఏమిటి ? సాధారణ నష్టాన్ని పుస్తకాలలో ఎట్లా రాస్తారో చర్చించండి ?

(B) వ్యాసరూప ప్రశ్నలు.

12. కన్‌సైన్‌మెంట్‌కు, అమ్మకాలకు మధ్య బేధం తెలపండి ?
13. అసాధారణ నష్టం అంటే ఏమిటి ? కన్‌సైనర్ పుస్తకాలలో అసాధారణ నష్టాన్ని రాసే అకౌంటింగ్ పద్ధతిని తెలపండి ?
14. కన్‌సైన్‌మెంట్‌పై అమ్మకం కాని సరుకుకు విలువకట్టే విధానాన్ని చర్చించండి ?



BRAOU

## అభ్యాసాలు

1) రామ్‌నగర్‌లోని రాము, రూ. 10,000 ల సరుకును రూ. 1,000 లను ఫ్రెయిట్‌కు, రూ. 200 బీమాకు చెల్లించి కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై శ్యామ్‌నగరులోని శ్యాముకు పంపించాడు. శ్యాము రూ. 100 క్లియరింగు ఛార్జీల కోసం, రూ. 100 బండి బాడుగకు చెల్లించి తీసుకొన్నాడు అడ్వాన్సుగా రూ. 6,000 ల హుండీకి స్వీకృతి ఇవ్వగా, రాము దాన్ని రూ. 5,850 లకు డిస్కౌంట్, చేసుకొన్నాడు.

అకౌంటింగ్ సంవత్సరానికి సగం సరుకులు రూ. 8,000 నగదుకు అమ్ముడు పోయాయని మిగతా సరుకుల్లో సగం రూ. 4,200లకు అరువుకు అమ్ముడు పోయాయని అతని అమ్మకపు ఖర్చులు గోడౌను అద్దెతో కలిపి రూ. 250 అయ్యాయని శ్యామ్ తెలియజేశాడు. అతడు కమీషన్ 71/2 శాతం, డెల్ క్రెడర్ కమీషన్, 2.5 శాతం ఛార్జిచేస్తాడు. మిగతా మొత్తానికి ఒక బ్యాంకు డ్రాఫ్టును జతచేసి పంపాడు.

ఇద్దరు పార్టీల పుస్తకాలలో చిట్టా పద్దులు రాసి, ఆవర్జా ఖాతాలను ఇవ్వండి. గడువు తేదీన శ్యాము హుండీని ఆదరణ చేశాడని అనుకోండి.
(జవాబు : కన్‌సైన్‌మెంట్‌పై లాభం = రూ. 2,180).

2) 1-7-1989న మదరాసులోని క్రిష్ణన్, 100 కేసుల సబ్బులను కేసు ఒక్కొంటికి రూ. 180 ధర గలిగినవి, 800 ఫ్రెయిట్, రూ. 100 బీమా చెల్లించి బెంగుళూరులోని కామత్‌కు పంపించాడు. మూడు నెలల రూ. 8,000 ల హుండీకి కామత్ స్వీకృతి తెలపగా క్రిష్ణన్ దాన్ని 5% కి డిస్కౌంట్ చేసుకొన్నాడు.

10 చెడిపోయిన కేసులను రూ. 100 ఖర్చు పెట్టి కామత్ వాపసు చేశాడు. 60 కేసులను కేసు ఒక్కొంటికి రూ. 220 చొప్పున నగదుకు, 20 కేసులను కేసు ఒక్కొంటికి రూ. 225 చొప్పున అరువుకు అమ్మాడు. ఖాతాదారులలో ఒకడు దివాలాతీయడం వల్ల రూ. 150 వసూలు కాలేదు.

కామత్‌కు మొత్తం కేసులమీద 5% కమీషన్, 2.5 శాతం డెల్ క్రెడరు కమీషన్ చెల్లించవలసి ఉంది. 31-12-89 న అతడు అకౌంటు సేల్స్ పంపించి, ఇంకా చెల్లించవలసిన మొత్తానికి ఒక డ్రాఫ్టును జతచేసి పంపాడు. తన స్వీకృతిని కూడా గడువుతేదీన ఆదరణ చేశాడు.

ఇద్దరు పార్టీల పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను ఇవ్వండి.
(జవాబు : కన్‌సైన్‌మెంట్‌పై లాభం. రూ. 1062=50)

3. సేన్ బ్రదర్స్ కలకత్తా వారు తమ ఏజంట్లు లారెన్ అండ్ కం. హైదరాబాదుకు రూ. 20,000ల విలువగల స్పోర్ట్సు వస్తువులను కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై పంపించారు. సేన్ బ్రదర్స్ రూ. 1,000 ఫ్రెయిట్‌కు, రూ 200 బీమా మొదలైనవాటికి చెల్లించారు. కన్‌సైనీలు రూ. 200 పునరావృతంగాని ఖర్చులు చెల్లించి ఆసరుకులను బట్వాడా తీసుకొన్నారు.

సరిగా 3 నెలల తరవాత సరుకులో 40% పై రూ. 10,800 నగదువసూలైందని, 50% సరుకును అరువుపై రూ. 12,400 లకు అమ్మడం జరిగిందనీ చూపుతూ అకౌంట్ సేల్స్ పంపించారు. రూ. 400 బాకీ ఉన్న ఒక ఖాతాదారుడు దివాలా తీయడంవల్ల బాకీలో 50 శాతం వసూలు కాలేదు.

కన్‌సైనీలకు అమ్మకాలపై 5% కమీషన్ ఇవ్వవలసి ఉంటుంది. వారు వారి అమ్మకం ఖర్చులను రూ. 300లు తగ్గించి మిగతా మొత్తాన్ని పంపించారు.
సేన్ బ్రదర్స్ పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతాను కన్‌సైనీ ఖాతాను చూపండి, ముగింపు సరుకు మూల్యాంకాన్ని కూడా చూపండి.

(జవాబు : కన్‌సైన్‌మెంట్ పై లాభం రూ. 2,280)

4.కొచిన్ లోని అనంతన్ కిలో రూ. 20/-ల 1,000 కిలోలకొబ్బరినూనెను బొంబాయిలో భారత్‌కు కన్‌సైన్‌మెంట్ పద్ధతి పై పంపించాడు. అతడు ఫ్రెయిట్, బీమా లకు రూ. 2,000లు ఖర్చుపెట్టాడు.

BRAOU

భారత్ నూనెను బట్వాడా తీసుకుని, రూ. 600 ప్రకటనలకు, రూ. 400 లు అమ్మకం ఖర్చులకు ఖర్చు చేశాడు. అతడు కిలోకు రూ. 26 చొప్పున 800 కిలోలనూనెను అమ్మాడు. అతనికి అమ్మకాల పై 5% శాతం కమీషన్, కిలోకు రూ. 22 పైబడి వసూలైన మొత్తంపై 10% శాతం కమీషన్ ఇవ్వాలి. కారడంవల్ల 50 కిలోల నష్టం జరిగిందని తెలియపరిచాడు. ఇది సాధారణ మైందని భావించవచ్చు. అనంతన్ పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను ఇచ్చి, కన్‌సైనీల వద్ద ఉన్న అమ్మకం కాని సరుకు మూల్యాంకాన్ని వివరంగా చూపండి.

(జవాబు : కనసైన్‌మెంట్ పై నష్టం రూ. 86=32)

5. అస్కాంట్ కంపెనీ పెట్టె ఒక్కొంటికి రూ. 200 ధరగల 500 పెట్టెలను వారి ఏజంట్లు, కింగ్ అండ్ కం. కలకత్తాకు, రూ. 1,500ల ఫ్రైయిట్‌కు, రూ. 500 భీమాకు; రూ. 250 ఇతర ఖర్చులకు చెల్లించి పంపారు. రూ. 25,000 లకు వారి ఏజంట్లు అంగీకరించిన ఒక హుండీ వారికి రాగా దాన్ని రూ. 24,600 లకు డిస్కౌంట్, చేసుకున్నారు.

కింగ్ అండ్ కం. నుంచి పెట్టె రూ. 250 చొప్పున 400 పెట్టెలు అమ్ముడు పోయాయని వారి ఖర్చులు : బండి బాడుగ రూ. 245, చిల్లర అమ్మకం ఖర్చులు రూ. 130 అని తెలుపుతూ అకౌంట్ సేల్స్ పంపించారు. కింగ్ అండ్ కం. కి మొత్తం రాబడిపై 3% కమీషన్ రావలసి ఉంది. వారు జతచేసిన ఉత్తరంలో, 490 పెట్టెలను మాత్రమే బట్వాడా తీసుకోవడం జరిగిందనీ, రవాణాలో 10 పెట్టెలు పోయాయని కింగ్ అండ్ కం వారు తెలియ పరిచారు.అస్కాం ట్‌కంపెనీ భీమా సంస్థ నుంచి ఆ మొత్తాన్ని క్లైయిమ్ చేయగా ఆ క్లైయిమ్ రూ. 1,500 లకు పరిష్కారమైంది. కింగ్ అండ్ కం. వారు చెల్లించవలసిన మొత్తానికి ఒక దర్శన డ్రాఫ్టును పంపించారు. ఇద్దరు పార్టీల పుస్తకాల్లో ఆవర్జా ఖాతాలు ఇవ్వండి.

(జవాబు : కన్‌సైన్‌మెంట్‌పై లాభం : రూ. 14,870 ; అసాధారణ నష్టం భీమా క్లైయిమ్ కాకుండా, రూ. 545; ముగింపు సరుకు విలువ రూ. 18,450)

6.టావూరియా అయిలుమిల్సు జనవరి 1, 1989 మంగుళూరులోని ఆయిల్ ట్రేడర్స్‌వారికి 5,000 కిలోల కొబ్బరి నూనెను కన్‌సైన్‌మెంట్ పద్ధతి పై పంపారు. కిలో ఆయిలు కొన్నధర రూ. 32 కన్‌సైనర్లు ఫ్రైయిట్ రూ. 5,000, రవాణాలో భీమా రూ. 2,500 చెల్లించారు. రవాణాలో 500 కిలోల నూనె దొంగతనం జరగగా భీమా క్లైయిమ్ రూ. 15,000 లకు పరిష్కారమైంది.

మార్చి 31, 1989న, కిలో రూ. 36/- చొప్పున, 3,400 కిలోల నూనె అమ్ముడు పోయిందని, కారడం వల్ల 100 కిలోలనూనె తరుగు ఉందనీ ఆయిలు ట్రేడర్సువారు తెలియ చేశారు. కన్‌సైనీలు గోడౌను అద్దె రూ. 300, ప్రకటనలకు, ఇతర అమ్మకం ఖర్చులకు రూ. 500 ఖర్చు చేశారు. వారు అమ్మకాలపై 4% కమీషన్, డెల్‌క్రెడరు కమీషన్ 2% ఛార్జి చేశారు. మిగిలిన మొత్తాన్ని వారు బాంకు డ్రాఫ్ట్ ద్వారా పంపించారు.

కన్‌సైనర్ల పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను, కన్‌సైనీల పుస్తకాలలో చిట్టా పద్దులను ఇవ్వండి కన్‌సైన్‌మెంట్ స్టాకు, అసాధారణ నష్టపు లెక్కింపులను వివరంగా చూపండి

(జవాబు : కన్‌సైన్‌మెంట్ పై నష్టం; రూ. 2,310=33; భీమాక్లైయిమ్‌కు ముందు అసాధారణ నష్టం = రూ. 16,750; అమ్మకంకాని సరుకు రూ. 34,183=67)

## 25.11 పదకోశం

| | | | |
|---|---|---|---|
| 1. | అసాధారణ నష్టం | : | బహిర్గత శక్తుల ప్రభావంవల్ల కలిగే, తప్పించు కోగల నష్టం. అట్లాంటి నష్టాలకు ఉదాహరణలు – దొంగ తనం వల్ల నష్టం, అగ్నిప్రమాదం వల్ల నష్టం మొ॥వి. |
| 2. | అకౌంట్ సేల్స్ | : | కన్‌సైనీ తాను చేసిన వ్యవహారాల వివరాలను చూపుతు, కన్‌సైనర్‌కు నియమిత కాలంలో పంపించే పట్టీ. |

3. ఏజెంటు : యజమాని తరఫున ప్రాతినిధ్యం వహించి వ్యవహరించే వ్యక్తి.

4. కమీషన్ : యజమాని, ఏజెంటుకు అతను చేసిన సేవలకు చెల్లించే ప్రతిఫలం.

5. కన్‌సైన్‌మెంట్ : కన్‌సైన్‌మెంట్ పై సరుకులను తీసుకొని కన్‌సైనర్ తరఫున వాటిని అమ్మే వ్యక్తి.

6. కన్‌సైన్‌మెంట్ : సరుకులను అమ్మడానికి ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి పంపే ఒక పద్ధతి.

7. కన్‌సైనర్ : సరుకులను అమ్మడానికి కన్‌సైనీకి, కన్‌సైన్‌మెంట్‌పై పంపే వ్యక్తి.

8. డెల్‌క్రెడరు కమీషన్ : సరుకులను అరువుపై అమ్మినపుడు ఋణాలకు పూచీగా ఇచ్చే అధిక కమీషన్.

9. సాధారణ నష్టం : సరుకులలోని స్వతస్సిద్ధమైన గుణం వల్ల జరిగే తప్పించుకోలేని నష్టం.

10. యజమాని : తన ప్రతినిధిగా ఏజెంటును నియమించే వ్యక్తి.

11. ప్రొఫార్మా ఇన్వాయిస్ : కన్‌సైనర్, కన్‌సైనీకి, కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల వివరాలను చూపుతూ పంపే పత్రం ఇన్వాయిస్ మాదిరి ఉంటుంది.

రచన, అనువాదం : శ్రీ ఏ. మల్లికార్జున రావు.

BRAOU

# భాగం – 26 : కన్‌సైన్‌మెంట్ ఖాతాలు – II

విషయక్రమం

26.0 ఉద్దేశాలు
26.1 పరిచయం
26.2 అకౌంటింగ్ విధానం
26.3 లోడింగ్‌ను లెక్కించడం
26.4 సారాంశం
26.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 26.0 ఉద్దేశాలు

కిందటి పాఠ్యభాగం లోని విషయాన్ని ఈ పాఠ్యభాగంలో కూడా కొన సాగించడం జరుగుతుంది. ఈ భాగంలో కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులను కొన్న ధరకంటె ఎక్కువ ధరకు పంపినప్పుడు అవలంబించవలసిన అకౌంటింగ్ విధానాన్ని గురించి తెలుసుకొందాం. ఈ పాఠ్యభాగాన్ని ఉదాహరణల సహితంగా చదివి అర్థం చేసుకొన్న తరవాత – మీరు :

- కన్‌సైనరు, కన్‌సైనీకి సరుకులను కొన్న ధరకంటె ఎక్కువ ధరకు పంపినప్పుడు అవలంబించ వలసిన అకౌంటింగ్ విధానాన్ని తెలుసుకొంటారు.
- లోడింగ్‌ను లెక్కించ గలుగుతారు.
- అభ్యాసాలను చేయగలుగుతారు.

## 26.1 పరిచయం

కొన్ని సమయాలలో కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులు పంపిస్తున్నప్పుడు కన్‌సైనీకి పంపించే ప్రొఫార్మా ఇన్వాయిస్‌లో సరుకులను కొన్న ధరకు కాక అంత కంటె ఎక్కువ ధరకు రాయవచ్చు. కన్‌సైనర్ యొక్క ఉద్దేశం ఆ సరుకుల అసలు ధర కన్‌సైనీకి తెలియకుండా ఉంచడం కావచ్చు లేదా కన్‌సైన్‌మెంట్‌పై తనకు ఎంత లాభం వస్తుందో తెలియకుండా ఉంచడం కావచ్చు. ఒకొక్కప్పుడు కన్‌సైనర్ కన్‌సైనీని ఇన్వాయిస్‌లో చూపించిన ధరకు మాత్రమే సరుకులను అమ్మమని ఆదేశించవచ్చు. అప్పుడు ఆ ధర అమ్మకపు ధర అవుతుంది. అందువల్ల ఇన్వాయిస్ ధర అట్లాంటి సందర్భాలలో అసలు ఖరీదు కంటె ఎక్కువగా ఉంటుంది. కన్‌సైనర్ పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతా తయారు చేసినప్పుడు ఈ ఎక్కువ ధరతోనే డెబిట్ అవుతుంది. ఉదాహరణకు ఒక కన్‌సైనర్ రూ. 10,000 ల సరుకులను కన్‌సైనీకి ఇన్వాయిస్‌లో రూ. 12,000 ఛార్జీచేసి పంపిస్తాడని అనుకొందాం. కన్‌సైన్‌మెంట్ ఖాతా ఈ ఇన్వాయిస్ ధర రూ. 12,000 లతోనే డెబిట్ అవుతుంది. లాభాన్ని కనుక్కొనే ముందు ఏ విధమైన సర్దుబాటు చేయకపోతే, దీని వల్ల లాభం తక్కువగా ఉంటుంది. అదే విధంగా చివరలో కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న సరుకును కన్‌సైన్‌మెంటు ఖాతాకు క్రెడిట్ చేస్తూ పుస్తకాలలోకి ఇన్వాయిస్ ధరకు తీసుకు వస్తారు. ఏ సర్దుబాటూ చేయకపోతే దీని వల్ల లాభం ఎక్కువగా కనిపిస్తుంది.

అందువల్ల ప్రతీ నిల్వ తేల్చే కాలం తరవాత ఇన్వాయిస్ ధరలో ఉన్న లోడింగ్‌కు పంపిన సరుకుల విషయంలోనూ, అమ్మకం కాని సరుకు విషయంలోనూ అవసరమైన సర్దుబాట్లు చేయవలసి ఉంటుంది. కన్‌సైన్‌మెంటుపై పంపిన సరుకుల అసలు ధరకంటె అధికంగా ఉన్న ఇన్వాయిస్ ధరను సాంకేతికంగా లోడింగ్ అంటారు.

B R A O U

## 26.2 అకౌంటింగ్ విధానం

కొన్న ధరకంటె ఎక్కువగా ఉండే ఇన్వాయిస్ ధర ప్రభావాన్ని తొలగించడానికి కన్‌సైనర్ పుస్తకాలలో కింది సర్దుబాటు పద్దులు రాస్తారు.

i) కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకులలో కొన్నధరకంటె అధికంగా ఉన్న యిన్వాయిస్ ధరను సర్దుబాటు చేయడానికి.

| | | |
|---|---|---|
| కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Dr.<br>To .....కన్‌సైన్‌మెంటు ఖాతా | | కన్‌సైన్‌మెంటుపై పంపిన సరుకుల ఇన్వాయిస్ ధరలో ఉన్న లోడింగ్‌కు |

పై పద్దు కన్‌సైనర్ పుస్తకాలలో ప్రప్రథమంగా రాసే పద్దుకు వ్యతిరేకమైన పద్దు. కన్‌సైన్‌మెంట్‌పై సరుకులను పంపినప్పుడు కన్‌సైన్‌మెంట్ ఖాతాకు అధికంగా డెబిట్ చేయడంవల్ల ఆ అధిక డెబిట్‌ను కన్‌సైన్‌మెంటు ఖాతాకు క్రెడిట్ చేయడం ద్వారా తొలగిస్తారు. అదే విధంగా కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతాను ఇదివరలో అధికంగా క్రెడిట్ చేయడం వల్ల ఇప్పుడు దాన్ని అధికంగా ఉన్న మొత్తంతో డెబిట్ చేస్తారు.

ii) కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా మిగిలి ఉన్న సరుకులలో కొన్న ధర కంటె అధికంగా ఉన్న ఇన్వాయిస్ ధరను సర్దుబాటు చేయడానికి.

| | | |
|---|---|---|
| .... కన్‌సైన్‌మెంటు ఖాతా Dr.<br>To స్టాకు అనామతు లేదా రిజర్వు ఖాతా | | కన్‌సైన్‌మెంట్ స్టాకు ఇన్వాయిస్ ధరలో ఉన్న లోడింగ్‌కు. |

ఈ పద్దు ఉద్దేశం, కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న స్టాకు ఇన్వాయిస్ ధరలోని అధిక మొత్తాన్ని తొలగించడం. కన్‌సైన్‌మెంటు ఖాతాకు కన్‌సైన్‌మెంట్ స్టాకు ఇన్వాయిస్ ధరతో అధికంగా క్రెడిట్ చేయడం వల్ల ఇప్పుడు కన్‌సైన్‌మెంట్ ఖాతాను అట్టి అధిక మొత్తంతో డెబిట్ చేసి స్టాకు రిజర్వు ఖాతాకు క్రెడిట్ ఇస్తారు. కన్‌సైన్‌మెంట్‌పై ఉన్న స్టాకు ఆస్తి అప్పుల పట్టీలో ఈ విధంగా కనిపిస్తుంది.

ఆస్తి అప్పుల పట్టీ

| అప్పులు | | ఆస్తులు | |
|---|---|---|---|
| | రూ. | కన్‌సైన్‌మెంట్ స్టాకు xxx<br>తీయండి: స్టాకు రిజర్వు xx<br>----- | రూ. |
| | | | xxx |

ఆవర్జాలో కన్‌సైన్‌మెంటు స్టాకు ఖాతా డెబిట్ నిల్వనూ, స్టాకు రిజర్వు ఖాతా క్రెడిట్ నిల్వనూ చూపిస్తూ ఉంటుంది. మరుసటి కాలం ప్రారంభంలో కన్‌సైన్‌మెంట్ ఖాతాకు, కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతాని మళ్ళిస్తూ కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతాను మూసివేస్తారు.

దీనికి పద్దు

| | | |
|---|---|---|
| .... కన్‌సైన్‌మెంటు ఖాతా Dr.<br>To కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా | | కన్‌సైన్‌మెంట్ స్టాకు ఇన్వాయిస్ ధరతో |

అదే విధంగా స్టాకు రిజర్వుఖాతానుకూడా, లోడింగ్‌ను తొలగించడానికి కన్‌సైన్‌మెంట్ ఖాతాకు మళ్ళించడం ద్వారా అకౌంటింగ్ సంవత్సరాంతంలో కింది పద్దు ద్వారా మూసివేస్తారు.



BRAOU

స్టాకు రిజర్వు ఖాతా Dr.
To .........కన్సైన్‌మెంట్ ఖాతా

అందువల్ల కన్సైనీకి సరుకును ఇన్వాయిస్ ధరకు అంటే కొన్న ధర కంటే ఎక్కువ ధరకు పంపినప్పుడు, కన్సైనీ వద్ద ప్రారంభ సరుకు కూడా ఉన్నట్లయితే, కన్సైన్‌మెంట్‌పై లాభాన్ని కనుక్కొనే ముందు లోడింగ్‌ను తొలగించడానికి మూడు సర్దుబాటు పద్దులు అవసరమవుతాయి.

1) ప్రారంభ సరుకులో లోడింగ్ తొలగించడానికి
2) కన్సైన్‌మెంట్‌పై పంపిన సరుకులలో లోడింగ్‌ను తొలగించడానికి
3) ముగింపు సరుకులో లోడింగ్‌ను, తొలగించడానికి

క్రిందటి పాఠ్యభాగంలో ఇచ్చిన మిగతా పద్దులు అలానే ఉంటాయి. కన్సైనీ సరుకులను వాపసు చేసినట్లయితే పంపిన సరుకుల పైలోడింగ్‌ను, "కన్సైన్‌మెంట్‌పై పంపిన నికర సరుకుల" పై లెక్కించి తొలగించాలి.

కన్సైనీ పుస్తకాలకు సంబంధించినంత వరకు, అతడు సరుకులు వచ్చినప్పుడు, తన వద్ద ఉన్న ముగింపు సరుకుకు ఏ పద్దులూ రాయడు కాబట్టి, అధిక ధర వల్ల అతడు ఏ విధమైన మార్పు చెందడు కాబట్టి సర్దుబాటు పద్దు ఏమీ అవసరం లేదు

## 26.3 లోడింగ్‌ను లెక్కించడం

పరీక్షా పత్రాలలో, ఇన్వాయిస్ ధరలో లోడింగ్‌ను వివిధ పద్ధతులలో ఇవ్వవచ్చు. ఒక్కొక్కప్పుడు కొన్న ధర ఇచ్చి సరుకులను, కొన్న ధరకు కొంత శాతం కలిపి పంపిస్తారని చెప్పవచ్చు. సాధారణంగా ఇన్వాయిస్ ధర ఇచ్చి కొన్న ధరపై కొంత ఇచ్చిన శాతానికి ఎక్కువ ఉందని చెప్పవచ్చు. ఈ విధంగా కింద చెప్పిన పద్ధతులలో ఇవ్వవచ్చు.

1. ప్రశ్నలో కొన్న ధర ఇచ్చినపుడు :
   (a) ఇన్వాయిస్ ధరను కొన్న ధరపై కొంత శాతానికి ఎక్కువగా నిర్ణయించవచ్చు.
   (b) అమ్మకపు ధరపై కొంత శాతం లాభం ఇచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరను నిర్ణయించవచ్చు.

2. ప్రశ్నలో ఇన్వాయిస్ ధర ఇచ్చినప్పుడు :
   (a) ఇన్వాయిస్ ధరను, కొన్న ధరపై కొంత శాతంగా నిర్ణయించ వచ్చు.
   (b) అమ్మకపు, ధరపై కొంత శాతం లాభం వచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరను నిర్ణయించవచ్చు.

BRAOU

వివిధ సందర్భాలలో లోడింగును కనుక్కోవడానికి కింది పద్ధతిని అవలంబించాలి.

1. కొన్న ధర ఇచ్చి, ఇన్వాయిస్ ధరను కొన్న ధరపై కొంత శాతానికి ఎక్కువగా నిర్ణయించినప్పుడు

ఇక్కడ ప్రశ్నలో కేవలం కొన్న ధర మాత్రమే ఇచ్చారు. ఇన్వాయిస్ ధరను తెలుసుకొనేందుకు కొంత శాతాన్ని మనం కలపవలసి ఉంటుంది. ఇట్లా కలిపిన శాతాంశమే లోడింగ్. ఉదాహరణకు ఒక్కొక్కటి రూ. 150 ల 100 సరుకుల పెట్టెలను కొన్నధరపై 20 శాతానికి, ఇన్వాయిస్ ధరకు, పంపించాడు అంటే.

| | |
|---|---|
| కొన్న ధర 100 × 150 = రూ. | 15,000 |
| కూడండి : లోడింగ్, కొన్నధరపై 20%- $\left(\frac{15000 \times 20}{100}\right)$ | 3,000 |
| ఇన్వాయిస్ ధర | 18,000 |

అంటే లోడింగ్ రూ. 18000—రూ. 15,000 = రూ. 3,000 ఇన్వాయిస్ ధరపై ఆరోవంతు

$\frac{3,000}{18,000}$ = 1/6.వంద రూపాయలు కొన్న ధర అయినప్పుడు , ఇన్వాయిస్ ధర కోసం రూ. 20లు కలపగా (20 శాతం ఇన్వాయిస్ ధర రూ. 120 అవుతుంది. రూ. 120 లలో అధిక ధర రూ. 20, అందువల్ల అధిక మొత్తపు అనుపాతం = 20/120 = 1/6.

**1. (b) కొన్నధరఇచ్చి, అమ్మకపుధరపై కొంత శాతం లాభం ఇచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరను నిర్ణయించినప్పుడు**

ఈ విషయంలో ఇన్వాయిస్ ధరను అమ్మకపుధరగా తీసుకోవాలి. కేవలం కొన్నధర మాత్రమే ఇచ్చారు కాబట్టి ఇన్వాయిస్ ధరను తెలుసుకోవలసి ఉంటుంది. అప్పుడు లోడింగ్‌ను లెక్కిస్తారు. ఉదాహరణకు ఒక్కొక్కటి రూ. 150 ల 100 సరుకుల పెట్టెలను, అమ్మకపు ధరపై 20 శాతం, లాభం వచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరకు పంపించాడు, అంటే

అమ్మకపుధర రూ. 100 అయితే లాభం రూ. 20లు అంటే కొన్న ధర 100-20 = రూ. 80. కొన్నధర రూ. 80 అయితే ఇన్వాయిస్ ధరకోసం రూ. 20 లను కలుపుతారు. ఇక్కడ లోడింగ్ 20/80 అంటే కొన్న ధరపై 1/4 వంతు. లేదా ఇన్వాయిస్ ధరపై 20/100 = 1/5 వంతు.

పై ఉదాహరణలో కొన్నధర 100× రూ. 150 = రూ. 15,000. దానిలో 1/4 వంతు (15000 × 1/4) =3,750/- లను ఇన్వాయిస్ ధర తెలుసుకోడానికి కలుపుతారు. ఇన్వాయిస్ ధర రూ. 15,000+3750 = రూ. 18,750 అవుతుంది. ఇన్వాయిస్ ధరలో లోడింగ్ 1/5 వంతు (18750 × 1/5 = 3750)

**2. (a) ఇన్వాయిస్ ధర ఇచ్చి, కొన్న ధరపై కొంత శాతానికి నిర్ణయించినప్పుడు :**

సాధారణంగా అభ్యాసాలలో ఈ పద్ధతే ఇస్తారు. దీంట్లో కేవలం ఇన్వాయిస్ ధర మాత్రమే ఇస్తారు. కొన్న ధరివ్వరు. ఇచ్చిన శాతాన్ని బట్టి లోడింగ్‌ను లెక్కించ వలసి ఉంటుంది. ఉదాహరణకు పెట్టె ఒక్కింటికి రూ. 180/-ల ఇన్వాయిస్ ధరకు 100 పెట్టెలను, కొన్నధరపై 20% లాభానికి పంపించాడు, అంటే :

కొన్నధర రూ. 100 అయితే, 20 రూ॥లను (20%) ఇన్వాయిస్ ధర కోసం కలుపుతారు. అప్పుడు ఇన్వాయిస్ ధర 100+20 = రూ. 120 అవుతుంది. ఇప్పుడు ఇన్వాయిస్ ధరలో లోడింగ్ రూ. 120 – రూ. 100 = రూ. 20. ఇన్వాయిస్ ధరలో లోడింగ్ 20/120 = 1/6వ వంతు. పై ఉదాహరణలో ఇన్వాయిస్ ధర 100 × రూ. 180 = రూ. 18,000 ఈ ఇన్వాయిస్ ధరలో లోడింగ్ రూ. 18,000 లలో 1/6 వంతు అంటే రూ. 3,000 (18000 × 1/6).

BRAOU

**2. (b) ఇన్వాయిస్ ధరను ఇచ్చి, అమ్మకపుధరపై కొంతశాతం లాభం వచ్చేటట్లుగా దాన్ని నిర్ణయించినప్పుడు:**

ఇక్కడ ఇన్వాయిస్ ధరనే అమ్మకపు ధరగా తీసుకోవాలి. ఇక్కడ కూడా ఇన్వాయిస్ ధరనే ఇస్తారు. కొన్నధర ఇవ్వరు. ఇన్వాయిస్ ధరలో ఎంత అనుపాతం ఎక్కువ ఉందో తెలుసుకొని లోడింగ్‌ను లెక్కించాలి. ఉదాహరణకు పెట్టె ఒక్కింటికి రూ. 180 ఇన్వాయిస్ ధరకు 100 పెట్టెలను పంపించాడు. ఇన్వాయిస్ ధరను, అమ్మకపుధరపై 20% లాభం ఇచ్చేటట్లుగా నిర్ణయించారు అంటే.

అమ్మకపు ధర 100 రూ॥లు అయితే లాభం రూ.20/- అప్పుడు కొన్నధర 100-20 = రూ. 80/- అందువల్ల కొన్న ధరలో లోడింగ్ 1/4 వంతు (20/80), ఇన్వాయిస్ ధరలో లోడింగ్, 1/5 వంతు (20/100) పై ఉదాహరణలో ఇన్వాయిస్ ధర = 100 × రూ. 180 = రూ. 18000 లు; లోడింగ్, రూ. 18000లలో 1/5 వంతు =రూ.3,600/-; కొన్నధర =18000-3,600= రూ. 14,400. రూ.14,400లలో 1/4 వంతు=రూ. 3,600 లోడింగ్.

అభ్యాసంలో ఇన్వాయిస్ ధర కొన్నధర రెండూ ఇచ్చినప్పుడు ఇన్వాయిస్ ధర కొన్న ధరల తేడాను లోడింగ్‌గా తీసుకోవాలి.

ఇక్కడ గమనించవలసిన ముఖ్య విషయమేమిటంటే ఏ ధరపై కొంత శాతం లోడింగ్‌గా నిర్ణయిస్తారో, దాన్ని ఎప్పుడూ 100గా తీసుకొని దాన్ని బట్టి లోడింగ్‌ను లెక్కించాలి.

**ఉదాహరణ – 1**

సూయింగు మెషిన్సు, హైదరాబాదు వారు వారి ఏజంటు రాజేష్ అండ్ కం. బొంబాయికి, 100 కుట్టు మిషనులు కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై పంపించారు. మెషిన్ కొన్న ధర రూ. 1,000. కాని కొన్న ధరపై 20 శాతానికి ఇన్వాయిస్ చేశారు. ప్యాకింగు బీమాలకు కన్‌సైనర్లు ఒక్కొక్క మిషన్‌పై రూ. 50 చెల్లించారు.

రాకేష్ & కం, రూ. 2,000 రైల్వే ఫ్రైయిట్, రూ. 200 గోడౌను వరకు రవాణా చెల్లించి బట్వాడా తీసుకొన్నారు, వెంటనే వారు అడ్వాన్సుగా 3నెలలకు రూ. 50,000 లకు హుండికి స్వీకృతి ఇచ్చారు. దీన్ని సూయింగు మెషిన్ లిమిటెడ్ వారు 10 శాతానికి డిస్కౌంట్ చేశారు.

పుస్తకాలను మూసే ముందు, కింది వివరాలతో కన్‌సైనీల నుంచి అకౌంటు సేల్సు కన్‌సైనర్లకు వచ్చింది.
ఒక్కొక్కటి రూ. 1,250 లకు 30 మిషన్లు నగదు అమ్మకం – రూ. 37,500
" రూ. 1,300 లకు 50 " అరువు " 65,000

గోడౌను అద్దె రూ. 600, బీమా రూ. 200, కమీషన్ ఇన్వాయిస్ ధరపై 10%,అంత కంటె అధికంగా వసూలైన మొత్తంపై 20% నిర్ణయించడమైంది.

కన్‌సైనర్ల పుస్తకాలలో, లెక్కింపు వివరాలను ఇస్తూ, చిట్టా పద్దులను, ఆవర్జా ఖాతాలను ఇవ్వండి.

**జవాబు**

**సూయింగ్ మెషిన్ లిమిటెడ్ వారి పుస్తకాలు**

**చిట్టా**

| తేదీ | వివరాలు | | ఆ.పు. సం. | Dr. | Cr. |
|---|---|---|---|---|---|
| | బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా | Dr. | | 1,20,000 | |
| | To కన్‌సైన్‌మెంట్ పై పంపిన పరుకుల ఖాతా | | | | 1,20,000 |
| | (ఒక్కొక్క మిషన్ రూ. 1,200 ఇన్వాయిస్ ధరకు 100 మిషన్లను రాకేష్ అండ్ కం. బొంబాయికి పంపినందుకు ) | | | | |
| | బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా | Dr. | | 5,000 | |
| | To బాంకు ఖాతా | | | | 5,000 |
| | (ప్యాకింగ్ బీమా ఛార్జీలను చెల్లించి నందుకు) | | | | |
| | వసూలు హుండీల ఖాతా | Dr. | | 50,000 | |
| | To రాకేష్ అండ్ కంపెనీ ఖాతా | | | | 50,000 |
| | (అడ్వాన్సుగా 3 నెలలకు రాకేష్ అండ్ కం. హుండీని అంగీకరించినందుకు) | | | | |
| | బాంకు ఖాతా | Dr. | | 48,750 | |
| | డిస్కౌంట్ ఖాతా | Dr. | | 1,250 | |
| | To వసూలు హుండీల ఖాతా | | | | 50,000 |
| | ( హుండీని డిస్కౌంట్ చేసినందుకు ) | | | | |

| | | | |
|---|---|---|---|
| రాకేష్ అండ్ కంపెనీ ఖాతా Dr.<br>To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా<br>(30 మిషన్లు రూ.1,250 చొ॥ 50 మిషన్లు రూ.1,300 చొ॥ మొత్తం 80 మిషన్లపై రాబడి ) | | 1,02,500 | 1,02,500 |
| బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To రాకేష్ అండ్ కంపెనీ ఖాతా<br>(రాకేష్ అండ్ కంపెనీ చెల్లించిన ఖర్చులు-ఫ్రెయిట్, రవాణా, గోడౌన్ అద్దె, బీమాలకు) | | 3,000 | 3,000 |
| బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To రాకేష్ అండ్ కంపెనీ ఖాతా<br>(కన్‌సైనీలు చార్జీ చేసిన కమీషన్‌కు) | | 10,900 | 10,900 |
| కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా Dr.<br>To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా<br>(కన్‌సైనీల వద్ద ఉన్న 20 మిషన్ల విలువ) | | 25,440 | 25,440 |
| కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా Dr.<br>To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఇన్వాయిస్ ధరలో లోడింగ్ సర్దుబాటు చేయడానికి) | | 20,000 | 20,000 |
| బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To స్టాకు రిజర్వు ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై స్టాకు ఇన్వాయిస్ విలువలో లోడింగ్‌ను తొలగించడానికి) | | 4,000 | 4,000 |
| బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా Dr.<br>To లాభనష్టాల ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై లాభాన్ని లాభనష్టాల ఖాతాకు మళ్ళించడానికి) | | 5,040 | 5,040 |
| కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా Dr.<br>To వర్తకపు ఖాతా<br>(కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతాను, వర్తకపు ఖాతాను, వర్తకపు ఖాతాకు మళ్ళించి, మూసివేయడానికి) | | 1,00,000 | 1,00,000 |

BRAOU

Dr. | ఆవర్జా | Cr.

### బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా

| | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|
| | To కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా | 1,20,000 | | By రాకేష్ అండ్ కం.ఖాతా (అమ్మకాల రాబడి) | | 1,02,500 |
| | " బ్యాంకు ఖాతా (ఖర్చులు) | 5,000 | | " కన్‌సైన్‌మెంటు స్టాకు ఖాతా 24,000 కూడండి: అనుపాతపు ఖర్చులు 1,440 | | 25,440 |
| | " రాకేష్ అండ్ కం. ఖాతా (ఖర్చులు) | 3,000 | | " కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా | | 20,000 |
| | " రాకేష్ అండ్ కం. ఖాతా (కమీషన్) | 10,900 | | | | |
| | " స్టాకు రిజర్వు ఖాతా (లోడింగ్) | 4,000 | | | | |
| | " లాభనష్టాల ఖాతా (లాభం) | 5,040 | | | | |
| | | 1,47,940 | | | | 1,47,940 |

**Dr.** కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా **Cr.**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా | 20,000 | By బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా | 1,20,000 |
| To వర్తకపు ఖాతా | 1,00,000 | | |
| | 1,20,000 | | 1,20,000 |

**Dr.** రాకేష్ అండ్ కం. ఖాతా **Cr.**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా | 1,02,500 | By వసూలు హుండీల ఖాతా | 50,000 |
| | | " బాంబే కన్‌సైన్‌మెంట్ ఖాతా | 3,000 |
| | | " బాంబే కన్‌సైన్‌మెంట్ ఖాతా | 10,900 |
| | | " తేల్చిన నిల్వ | 38,600 |
| | 1,02,500 | | 1,02,500 |
| To తెచ్చిన నిల్వ | 38,600 | | |

**Dr.** వసూలు హుండీల ఖాతా **Cr.**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To రాకేష్ అండ్ కం. ఖాతా | 50,000 | By బాంకు ఖాతా | 48,750 |
| | | " డిస్కౌంటు ఖాతా | 1,250 |
| | 50,000 | | 50,000 |

BRAOU

**Dr.** కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా **Cr.**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా | 25,440 | By తేల్చిన నిల్వ | 25,440 |
| | 25,440 | | 25,440 |
| To తెచ్చిన నిల్వ | 25,440 | | |

**Dr.** స్టాకు రిజర్వు ఖాతా **Cr.**

| | రూ. | | రూ. |
|---|---|---|---|
| To తేల్చిననిల్వ | 4,000 | By బొంబాయి కన్‌సైన్‌మెంట్ ఖాతా | 4,000 |
| | 4,000 | | 4,000 |
| | | By తెచ్చిన నిల్వ | 4,000 |

లెక్కింపు వివరాలు :

(i) ముగింపు సరుకు విలువ : రూ.

అమ్మకం కాని 20 మిషన్ల ఇన్వాయిస్ ధర 20×1200 — 24,000

కూడండి : అనుపాతపు ఖర్చులు :

a. కన్‌సైనర్ చెల్లించినవి – ప్యాకేంగు, భీమా 5,000

b. కన్‌సైనీ చెల్లించినవి – ఫ్రెయిటు 2,000

రవాణా 200

మొత్తం పునరావృత్తం కాని ఖర్చులు 100 మిషన్లపై 7,200

20 మిషన్లపై అనుపాతపు ఖర్చులు $\frac{7200 \times 20}{100}$ = 1,440

ముగింపు సరుకు విలువ ఇన్వాయిస్ ధరకు 25,440

ii) కమీషన్ లెక్కించడం :

అమ్మిన 80 మిషన్ల ఇన్వాయిస్ ధర 80×1200 = రూ. 96,000

అమ్మిన సరుకుల ఇన్వాయిస్ ధరపై 10% కమీషన్ $\frac{96,000 \times 10}{100}$ = రూ. 9,600

అధికంగా వసూలైన మొత్తం 1,02,500–96,000 = రూ. 6,500

అధికంగా వసూలైన మొత్తం పై 20% కమీషన్ = $\frac{6500 \times 20}{100}$ = రూ. 1,300

కన్‌సైనీకి చెల్లించవలసిన మొత్తం కమీషన్ రూ. 10,900.

iii) లోడింగ్‌ను లెక్కించడం :

a. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకులలో ,

ప్రతీ కుట్టుమిషను కొన్న ధర రూ. 1,000

ఇన్వాయిస్ ధర, కొన్నధరపై 20% = $\frac{1000 \times 120}{100}$ = రూ. 1200

ఇన్వాయిస్ ధరలో లోడింగ్ = 1200 – 1000 = రూ. 200

లోడింగ్ అనుపాతం లేదా ఇన్వాయిస్ ధరలో అధికం = $\frac{200}{1200}$ =1/6 వంతు

పంపించిన 100 మిషన్ల ఇన్వాయిస్ ధర = 1200 × 100 = 1,20,000

పంపించిన సరుకులలో లోడింగ్ = 1,20,000 × 1/6 = రూ. 20,000

b. కన్‌సైన్‌మెంటు స్టాకుపై :

అమ్మకం కాని 20 మిషన్ల ఇన్వాయిస్ ధర 20 × 1200 = 24,000

లోడింగ్ 24000 × 1/6 = రూ. 4,000.

గమనిక :

లోడింగ్‌ను కన్‌సైన్‌మెంటు స్టాకు ఇన్వాయిస్ ధరపైనే లెక్కించాలి. కాని కన్‌సైన్‌మెంట్ స్టాకువిలువపై మాత్రం కాదు. ఎందుకంటే దాంట్లో అనుపాతపు ఖర్చులు కూడా కలిసి ఉన్నాయి. అనుపాతపు ఖర్చులలో అధికంవసూలేదు.

BRAOU

ఉదాహరణ - 2
హైదరాబాదు టాయస్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీవారు మద్రాస్ లోని పేళ్ళైకు ఒక్కొక్క పెట్టె రూ.20 ఖరీదుగల 100 పెట్టెల ఆట వస్తువులను, అమ్మకపు ధరపై 20% లాభం వచ్చేటట్లుగా ఇన్వాయిస్ చేసి కన్‌సైన్‌మెంట్ పద్ధతిలో పంపారు. వారు ప్యాకింగ్, ఫ్రెయిట్ ల నిమిత్తం రూ.400 చెల్లించారు.

ఖచ్చితంగా 3 నెలల తరవాత కన్‌సైనీల నుంచి కింది వివరాలతో అకౌంటు సేల్సు వచ్చింది.

1. 75 పెట్టెల ఆట వస్తువులు అమ్మగా వసూలు రూ. 2,000
2. విక్రయపై ఖర్చులు వగైరా రూ. 100
3. ఛార్జీ చేసిన కమీషన్ 10%

కన్‌సైనీ వద్ద ఉన్న పెట్టెలలో 5 షాపులో చెడిపోయాయి. వాటికి 50% తరుగుదలతో విలువ కట్టాలి. టాయస్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ పుస్తకాలలో కన్‌సైన్‌మెంట్ ఖాతాను ఇస్తూ వివరాలు చూపండి.

టాయిస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ పుస్తకాలు
మద్రాసు కన్‌సైన్‌మెంట్ ఖాతా

Dr. Cr.

| | రూ. | | | రూ. |
|---|---|---|---|---|
| To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా (ఇన్వాయిస్ ధర) | 2,500 | By పేళ్ళై ఖాతా (అమ్మకాల రాబడి) | | 2,000 |
| " బ్యాంకు ఖాతా (ఖర్చులు) | 400 | " కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా 25 పెట్టెల ఇన్వాయిస్ ధర | 625 | |
| " పేళ్ళై ఖాతా (ఖర్చులు) | 100 | .. తీ. 5 పెట్టెల ధరపై 50% తరుగుదల | 50 | |
| " పేళ్ళై ఖాతా (కమీషన్) | 200 | | 575 | |
| " స్టాకు రిజర్వు ఖాతా (లోడింగ్) | 125 | కూ. అనుపాతపు ఖర్చులు | 100 | 675 |
| | | " కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా (లోడింగ్) | | 500 |
| | | " లాభ నష్టాల ఖాతా (మళ్ళించిన నష్టం) | | 150 |
| | 3,325 | | | 3,325 |

BRAOU

లెక్కింపు వివరాలు
(1) ఇన్వాయిస్ ధరను లెక్కించడం :
ఇన్వాయిస్ ధరను రూ. 100 గా తీసుకోవాలి. లోడింగ్‌ను 20% లోడింగ్ ఇన్వాయిస్ ధరపై నిర్ణయించడం వల్ల ఇన్వాయిస్ ధరను రూ. 100 గా తీసుకోవాలి. లోడింగ్‌ను 20% లోడింగ్ ఇన్వాయిస్ ధరపై నిర్ణయించడం వల్ల ఇన్వాయిస్ ధర రూ. 100 అయినప్పుడు అది రూ. 20 లాభాన్నిస్తుంది. అందువల్ల కొన్న ధర లెక్కించాలి. ఇన్వాయిస్ ధర రూ. 100 అయినప్పుడు అది రూ. 20 లాభాన్నిస్తుంది. అందువల్ల కొన్న ధర లెక్కించాలి. ఇన్వాయిస్ ధర రూ. 100 అయినప్పుడు, ఇన్వాయిస్ ధరకోసం రూ. 20 కూడతారు. కొన్న (100-20) = రూ.80. కొన్న ధర రూ.80 అయినప్పుడు, ఇన్వాయిస్ ధరకోసం రూ. 20 కూడతారు. కొన్న ధరపై లోడింగ్ అనుపాతం =20/80 = 1/4, ఇన్వాయిస్ ధరపై లోడింగ్ అనుపాతం = 20/100 = 1/5.

ప్రతి పెట్టె కొన్న ధర = రూ. 20
లోడింగ్ 20× 1/4 = 5.
ఇన్వాయిస్ ధర = 20+5=25 పెట్టె ఒక్కింటికి.

**(2) అమ్మకం కాని సరుకు విలువను లెక్కించడం :**

| | | రూ. |
|---|---|---|
| స్టాకులోని 25 పెట్టెలు ఇన్వాయిస్ ధర = 25×25 | | = 625 |
| టి. షాపులో పాడయిన 5 పెట్టెలపై కొన్న ధరపై 50% తరుగుదల | | |
| 5×20= 100 ; $\frac{100 \times 50}{100}$ | = | 50 |
| | | 575 |

గమనిక : తరుగుదల ఎప్పుడూ కొన్నధరపైనే లెక్కిస్తారు.

| | | | |
|---|---|---|---|
| కూ. అనుపాతపు ఖర్చులు (ప్రత్యక్ష ఖర్చులు). | | | |
| కన్‌సైనర్ చెల్లించినవి. ఫ్రెయిట్, ప్యాకింగు | | 400 | |
| కన్‌సైనీ చెల్లించినవి | | -- | |
| 100 పెట్టెలపై ఖర్చులు | | 400 | |
| 25 పెట్టెలపై ఖర్చులు | = $\frac{400 \times 25}{100}$ = | | 100 |
| అమ్మకం కాని సరుకు విలువ | | | 675 |

**(3) లోడింగ్‌ను లెక్కించడం :**

a) కన్‌సైన్‌మెంట్‌పై పంపిన 100 పెట్టెల ఇన్వాయిస్ ధర 100 × 25 = 2,500

ఇన్వాయిస్ ధరలో లోడింగ్ అనుపాతము 1/5

లోడింగ్, 2,500 × $\frac{1}{5}$ = రూ. 500/-

b) కన్‌సైన్‌మెంట్ స్టాకుపై

| | | | |
|---|---|---|---|
| 25 పెట్టెల అమ్మకం కాని సరుకు ఇన్వాయిస్ ధర | | = | 625 |
| ఇన్వాయిస్ ధరలో లోడింగ్ | = 625 × 1/5 | = | 125 |

**ఉదాహరణ – 3**

అక్టోబరు 1, 1989న నేషనల్ ట్రాన్సిస్టర్సు లి॥ ఢిల్లీ వారు, ట్రాన్సిస్టరు ఒక్కింటికి రూ. 200 ఇన్వాయిస్ ధరతో తమ ఏజెంట్లు రవి అండ్ కం. హైదరాబాదు వారికి 200 ట్రాన్సిస్టర్లను కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై పంపారు. ఇన్వాయిస్ ధర, కొన్నధరపై 25% అధికంగా ఉంటుంది. కన్‌సైనర్లు రూ. 400 ప్యాకింగుకు, రూ.200 భీమాకు, రూ.400 ఫ్రెయిటుకు చెల్లించారు.

డిశంబరు 31, 1989న నేషనల్ ట్రాన్సిస్టర్సు లి॥ ఢిల్లీవారు పుస్తకాలను మూసే ముందు, రవి అండ్ కం, వారు తమ 180 ట్రాన్సిస్టర్లను రూ. 42,600కు అమ్మినట్లుగాను వారి ఖర్చులు రూ.1240 అయినట్లుగాను తెలియపరిచారు. రవి అండ్ కం. అమ్మకాలపై 5% కమీషన్‌ను, 2 1/2% డెలిక్రెడర్ కమీషన్ చార్జీ చేశారు. రూ. 30,000లకు దర్శన డ్రాఫ్టును పంపారు. కన్‌సైనర్ పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను తయారుచేసి, కన్‌సైన్‌మెంటు వివరాలు డిసెంబరు 31, 1989 నాటి ఆస్తి అప్పుల పట్టీలో ఎట్లా కనిపిస్తాయో చూపండి.

BRAOU

జవాబు

## నేషనల్ ట్రాన్సిస్టర్స్ లి వారి పుస్తకాలు
### ఆవర్జా

**హైదరాబాదు కన్సైన్మెంట్ ఖాతా**

Dr. | Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1989 అక్టో.1 | To కన్సైన్మెంట్పై పంపిన సరుకుల ఖాతా | 40,000 | 1989 డిసెం. 31 | By రవి అండ్ కం. (అమ్మకాల రాబడి) | 42,600 |
| " | " బాంకు ఖాతా (ఖర్చులు) | 1,000 | " | " కన్సైన్మెంట్ స్టాకు ఖాతా (20×200) 4,000 కూ. అనుపాతపు ఖర్చులు 100 | 4,100 |
| డిసెం. 31 | " రవి అండ్ కం. ఖాతా (ఖర్చులు) | 1,240 | " | " కన్సైన్మెంట్పై పంపిన సరుకుల ఖాతా (లోడింగ్ 40000×1/5) | 8,000 |
| | " రవి అండ్ కం. ఖాతా (కమీషన్) | 3,195 | | | |
| " | " స్టాకు రిజర్వు ఖాతా (లోడింగ్ 4000× 1/5) | 800 | | | |
| " | " లాభనష్టాల ఖాతా (మళ్ళించిన లాభం) | 8,465 | | | |
| | | 54,700 | | | 54,700 |

**కన్సైన్మెంట్పై పంపిన సరుకుల ఖాతా**

Dr. | Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1989 డిసెం. 31 | To హైదరాబాదు కన్సైన్మెంట్ ఖాతా (లోడింగ్) | 8,000 | 1989 అక్టో.1 | By హైదరాబాదు కన్సైన్మెంటు ఖాతా | 40,000 |
| | To వర్తకపు ఖాతా | 32,000 | | | |
| | | 40,000 | | | 40,000 |

**రవి అండ్ కంపెనీ ఖాతా**

Dr. | Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| 1989 డిసెం. 31 | To హైదరాబాదు కన్సైన్మెంట్ ఖాతా (అమ్మకాల రాబడి) | 42,600 | 1989 డిసెం.1 | By హైదరాబాదు కన్సైన్మెంట్ ఖాతా (ఖర్చులు) | 1,240 |
| | | | | " హైదరాబాద్ కన్సైన్మెంట్ ఖాతా (కమీషన్) | 3,195 |
| | | | | " బాంకు ఖాతా (వచ్చిన డ్రాఫ్టు) | 30,000 |
| | | | | " తేల్చిన నిల్వ | 8,165 |
| | | 42,600 | | | 42,600 |
| 1990 జన.1 | To తెచ్చిన నిల్వ | 8,165 | | | |

BRAOU

Dr. **కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989 | | | రూ. | 1989 | | | రూ. |
| డిసెం. 31 | To హైదరాబాదు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 4,100 | డిసెం.1 | By తేల్చిన నిల్వ | | 4,100 |
| | | | 4,100 | | | | 4,100 |
| 1990 | | | | | | | |
| జన. 1 | To తెచ్చిన నిల్వ | | 4,100 | | | | |

Dr. **స్టాకు రిజర్వు ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989 | | | రూ. | 1989 | | | రూ. |
| డిసెం.31 | To తేల్చిన నిల్వ | | 800 | డిసెం.31 | By హైదరాబాదు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 800 |
| | | | 800 | | | | 800 |
| | | | | 1990 | | | |
| | | | | జన.1 | By తెచ్చిన నిల్వ | | 800 |

**డిసెంబరు 31, 1989 నాటి ఆస్తి అప్పుల పట్టీ**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | అప్పులు | | | ఆస్తులు | | | |
| | | | | కన్‌సైన్‌మెంట్ స్టాకు | 4,100 | | |
| | | | | తీ. స్టాకు రిజర్వు | 800 | | |
| | | | | | | | 3,300 |
| | | | | రవి అండ్ కంపెనీ | | | 8,165 |

BRAOU

**లెక్కింపు వివరాలు**

**(i) అమ్మకం కాని సరుకు విలువ**

కన్‌సైన్‌మెంట్‌పై పంపిన 200 ట్రాన్సిస్టర్లలో 180 ట్రాన్సిస్టర్లు అమ్ముడు పోయాయి. 20 స్టాకులో ఉన్నాయి.

| | | | | |
|---|---|---|---|---|
| | | | | రూ. |
| 20 ట్రాన్సిస్టర్ల ఇన్వాయిస్ ధర | (20×200) | | = | 4,000 |
| కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు | | | | |
| (a) కన్‌సైనర్ చెల్లించినవి : | | | | |
| ప్యాకింగ్ | 400 | | | |
| భీమా | 200 | | | |
| ఫ్రెయిట్ | 400 | 1,000 | | |
| (b) కన్‌సైనీ చెల్లించినవి | | లేవు | | |
| | | 1,000 | | |
| 20 ట్రాన్సిస్టర్లపై ఖర్చులు | | = 1,000 × 1/10 | | 100 |
| అమ్ముడుకాని స్టాకు విలువ | | | | 4,100 |

(ii) కమీషన్ లెక్కించడం :

కన్‌సైనీకి 5% కమీషన్, 2 1/2 % డెల్ క్రెడర్ కమీషన్ రావలసి ఉంది. అందువల్ల మొత్తం అమ్మకాలపై 7.5% లెక్కించవలసి ఉంటుంది.

కన్‌సైనీ చేసిన మొత్తం అమ్మకాలు రూ. 42,600

$$\text{కమీషన్} = 42600 \times \frac{7\ 1/2}{100} = \frac{42600 \times 15}{200} = \text{రూ. } 3,195$$

(iii) లోడింగ్‌ను లెక్కించడం:

ఇన్వాయిస్ ధర కొన్న ధరకంటె 25% ఎక్కువ, కొన్న ధర రూ. 100 అయితే, 25 కలుపుతారు. ఇన్వాయిస్ ధర (100+25) = 125. ఇన్వాయిస్ ధర 125 అయినప్పుడు, ఇన్వాయిస్ ధరలో అధికం (125–100) = 25. ఇన్వాయిస్ ధరలో లోడింగ్ అనుపాతం 25/125 = 1/5.

(a) కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకులలో లోడింగ్
40,000 × 1/5 = రూ.8,000.

(b) కన్‌సైన్‌మెంట్ స్టాకుపై లోడింగ్ :
4,000 × 1/5 = రూ.800.

**ఉదాహరణ 4**

అహ్మదాబాద్‌లోని మోడీ టెక్స్‌టైల్స్ వారు 100 పెట్టెల కట్‌పీస్ సరుకులను పెట్టెకు రూ.1,000 ఇన్వాయిస్ ధరపై నిజామాబాద్‌లోని చాంద్ మల్‌కు కన్‌సైన్‌మెంటుపై పంపారు. ఇన్వాయిస్ ధరను, అమ్మకపు ధరపై 25% లాభం వచ్చేటట్లుగా నిర్ణయించారు. అదే రోజున వారు రూ.5,000 ఫ్రెయిట్‌కు, రూ.1,000 బీమాకు చెల్లించారు.

మూడు నెలల తర్వాత చాంద్ మల్ కింది వివరాలతో, అకౌంట్ సేల్స్‌ను పంపించారు.

| | | రూ. |
|---|---|---|
| 75 పెట్టెల అమ్మకం | | 97,500 |
| తీయండి : ఖర్చులు | | |
| క్లియరింగ్ ఛార్జీలు | 1,000 | |
| అమ్మకపు ఖర్చులు | 750 | 1,750 |
| | | 95,750 |
| తీయండి : కమీషన్ 10 శాతం | | 9,750 |
| బాంకు డ్రాఫ్టు ద్వారా పంపిన మిగిలిన మొత్తం | | 86,000 |

కన్‌సైనర్ పుస్తకాలలో అవర్జా ఖాతాలను చూపుతూ కన్‌సైన్‌మెంట్‌పై లాభాన్ని కనుక్కోండి.

జవాబు

మోడీ టెక్స్‌టైల్స్ పుస్తకాలు
అవర్జా
నిజామాబాదు కన్‌సైన్‌మెంట్ ఖాతా

Dr. Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా | | 1,00,000 | | By చాంద్ మల్ ఖాతా (అమ్మకం రాబడి) | | 97,500 |
| | " బాంకు ఖాతా (ఖర్చులు) | | 6,000 | | కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా 25,000 | | |
| | " చాంద్ మల్ ఖాతా (ఖర్చులు) | | 1,750 | | కూడండి : అనుపాతపు ఖర్చులు 1,750 | | 26,750 |
| | "చాంద్ మల్ ఖాతా (కమీషన్) | | 9,750 | | " కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా | | 25,000 |
| | " స్టాకు రిజర్వు ఖాతా (లోడింగ్) | | 6,250 | | | | |
| | " లాభనష్టాల ఖాతా (మళ్ళించిన లాభం) | | 25,500 | | | | |
| | | | 1,49,250 | | | | 1,49,250 |

Dr. **కన్‌సైన్‌మెంట్ పై పంపిన సరుకుల ఖాతా** Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To నిజామాబాదు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 25,000 | By నిజామాబాద్ కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 1,00,000 |
| " వర్తకపు ఖాతా | | 75,000 | | | |
| | | 1,00,000 | | | 1,00,000 |

Dr. **చాంద్ మల్ ఖాతా** Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To నిజామాబాదు కన్‌సైన్‌మెంట్ ఖాతా (అమ్మకం రాబడి) | | 97,500 | By నిజామాబాద్ కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు) | | 1,750 |
| | | | " నిజామాబాదు కన్‌సైన్‌మెంట్ ఖాతా (కమీషన్) | | 9,750 |
| | | | " బాంకు ఖాతా | | 86,000 |
| | | 97,500 | | | 97,500 |

Dr. **కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా** Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To నిజామాబాదు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 26,750 | By తేల్చిన నిల్వ | | 26,750 |
| | | 26,750 | | | 26,750 |
| To తెచ్చిన నిల్వ | | 26,750 | | | |

Dr. **స్టాకు రిజర్వు ఖాతా** Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To తేల్చిన నిల్వ | | 6,250 | By నిజామాబాదు కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 6,250 |
| | | 6,250 | | | 6,250 |
| | | | By తెచ్చిన నిల్వ | | 6,250 |

BRAOU

లెక్కింపు వివరాలు :

(i) అమ్ముడు కాని సరుకు విలువ :

పంపిన 100 పెట్టెలలో 75 పెట్టెలు అమ్మారు. ఇంకా 25 పెట్టెలు స్టాకులో ఉన్నాయి.

| | | | |
|---|---|---|---|
| 25 పెట్టెల ఇన్వాయిస్ ధర (25 × 1000) | | = రూ. 25,000 | |
| కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు : | | | |
| (a) కన్‌సైనర్ చెల్లించినవి : | | | |
| ఫ్రెయిట్ | 5,000 | | |
| భీమా | 1,000 | | |
| (b) కన్‌సైనీ చెల్లించినవి. | | | |
| క్లియరింగ్ ఛార్జీలు : | 1,000 | | |
| 100 పెట్టెలపై మొత్తం ఖర్చులు | 7,000 | | |
| 25 పెట్టెలపై అనుపాతపు ఖర్చులు = 7000 × 25/100 = | | | 1,750 |
| అమ్మకం కానిసరుకు విలువ | | | 26,750 |

(ii) లోడింగ్‌ను లెక్కించడం

ఇక్కడ అమ్మకం ధరపై 25% లాభం వచ్చేటట్లుగా ఇన్వాయిస్ ధరను నిర్ణయించారు. అమ్మకం ధరను రూ. 100 గా తీసుకొన్నట్లయితే, లాభం రూ. 25. అంటే కొన్న ధర (100–25) = 75.

ఇన్వాయిస్ ధరలో అధికంగా ఉన్న మొత్తం (100–75) = 25

ఇన్వాయిస్ ధరపై అనుపాతపు అధికమొత్తం = 25/100 = 1/4.

(a) కన్‌సైన్‌మెంటుపై పంపిన సరుకులలో లోడింగ్
= 1,00,000×1/4 = రూ. 25,000

(b) కన్‌సైన్‌మెంట్ స్టాకుపై లోడింగ్ = 25,000 ×1/4 = రూ. 6,250.

ఉదాహరణ 5

రమేష్ అండ్ కో. హైదరాబాదు వారు ముఖేష అండ్ కో. విశాఖపట్నం వారికి కొన్న ధరపై 25% ఇన్వాయిస్ ధరగా ఒక క్రమంలో కన్‌సైన్‌మెంట్లను పంపిస్తూ ఉంటారు. ముఖేష్ అండ్ కో వారు మొత్తం అమ్మకాలపై 5% కమీషన్, అరువు అమ్మకాలపై 2.5% క్రెడర్ కమీషన్ తీసుకొంటారు.

జనవరి 1, 1989 న కన్‌సైనీ వద్ద రూ.10,000 ల ఇన్వాయిస్ ధర గల సరుకులు ఉన్నాయి. డిసెంబరు 31, 1989 తో అంతమైన సంవత్సరానికి కింది వ్యవహారాలు జరిగాయి.

1. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఇన్వాయిస్ ధర రూ. 1,00,000
2. కన్‌సైనర్లు చెల్లించిన ఫ్రెయిట్, భీమా మొ॥ 5,000
3. కన్‌సైనీలు పంపించిన అడ్వాన్సులు 60,000
4. కన్‌సైనీలు చేసిన అమ్మకాలు ప్రారంభ సరుకున్నూ, ఆ సంవత్సరం పంపిన సరుకులలో 3/4 వంతున్నూ రూ. 95,000 లకు అమ్మారు. దీనిలో రూ. 20,000 ల అమ్మకాలు అరువుపై జరిగాయి.
5. కన్‌సైనీలు చేసిన అమ్మకపు ఖర్చులు రూ.1,000 ఖాతాదారులకు ఇచ్చిన డిస్కౌంట్ రూ.300.
6. చేసిన అరువు అమ్మకాలలో రూ.400 తిరిగి రాబట్టలేనివి. ఏజంట్లు దానిని రాని బాకీగా భావిస్తున్నారు.



BRAOU

రమేష్ అండ్ కో పుస్తకాలలో పై వ్యవహారాలకు ఆవర్జా ఖాతాలను వ్రాయండి.

జవాబు

రమేష్ అండ్ కో. పుస్తకాలు

ఆవర్జా

Dr. విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1989 | | రూ. | 1989 | | రూ. |
| జన.1 | To కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా | 10,000 | జన.1 నుంచి డిసెం.31 | By ముఖేష్ అండ్ కో ఖాతా (అమ్మకపు రాబడి) | 95,000 |
| జన.1 నుంచి డిసెం.31 | " కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా | 1,00,000 | డిసెం.31 | " కన్‌సైన్‌మెంట్ స్టాకు ఖాతా (1,00,000పై 1/4 వంతు 25,000 కూడండి: అనుపాతపు ఖర్చులు 1/4×5000= 1,250) | 26,250 |
| " | " బ్యాంకు ఖాతా (ఖర్చులు) | 5,000 | | " స్టాకు రిజర్వు ఖాతా (ప్రారంభ సరుకు లోడింగ్) | 2,000 |
| " | " ముఖేష్ అండ్ కో ఖాతా (అమ్మకం ఖర్చులు, డిస్కౌంటు) | 1,300 | | " కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా (లోడింగ్) | 20,000 |
| " | " ముఖేష్ అండ్ కో (కమీషన్) సాధారణ 4,750, డెల్ క్రెడర్ 500 | 5,250 | | | |
| డిసెం.31 | " స్టాకు రిజర్వు ఖాతా (ముగింపు సరుకుపై లోడింగ్) | 5,000 | | | |
| " | " లాభ నష్టాల ఖాతా (లాభం) | 16,700 | | | |
| | | 1,43,250 | | | 1,43,250 |

Dr. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకుల ఖాతా Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1989 | | రూ. | 1989 | | రూ. |
| డిసెం.31 | To విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా | 20,000 | జన.1 | By విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా | 1,00,000 |
| " | " వర్తకపు ఖాతా | 80,000 | | | |
| | | 1,00,000 | | | 1,00,000 |

Dr. ముఖేష్ అండ్ కో ఖాతా Cr.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1989 | | రూ. | 1989 | | రూ. |
| జన.1 నుంచి డిసెం.31 | To విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా (అమ్మకాల రాబడి) | 95,000 | జన.1 నుంచి | By బ్యాంకు ఖాతా (వచ్చిన అడ్వాన్సు) | 60,000 |
| | | | డిసెం 31 | " విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా (ఖర్చులు) | 1,300 |
| | | | | " విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా (కమీషన్) | 5,250 |
| | | | డిసెం.31 | " తేల్చిన నిల్వ | 28,450 |
| | | 95,000 | | | 95,000 |
| 1990 | | | | | |
| జన.1 | To తెచ్చిన నిల్వ | 28,450 | | | |

**Dr.** **కన్‌సైన్‌మెంట్‌స్టాకు ఖాతా** **Cr.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989<br>జన.1 | To ప్రారంభ నిల్వ | | రూ.<br>10,000 | 1989<br>జన.1 | By విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా | | రూ.<br>10,000 |
| 1989<br>డిసెం.31 | " విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 26,250 | 1989<br>డిసెం.31 | " తేల్చిన నిల్వ | | 26,250 |
| 1990<br>జన.1 | " తెచ్చిన నిల్వ | | 26,250 | | | | |

**Dr.** **స్టాకు రిజర్వు ఖాతా** **Cr.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1989<br>జన.31 | To విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా | | రూ.<br>2,000 | 1989<br>జన.1 | By ప్రారంభ నిల్వ | | రూ.<br>2,000 |
| 1989<br>డిసెం.31 | " తేల్చిన నిల్వ | | 5,000 | 1989<br>డిసెం.31 | " విశాఖపట్టణం కన్‌సైన్‌మెంట్ ఖాతా | | 5,000 |
| | | | | 1990<br>జన.1 | " తెచ్చిన నిల్వ | | 5,000 |

లెక్కింపు వివరాలు :

(i) కమీషన్ లెక్కించడం

కన్‌సైనీ మొత్తం అమ్మకాలపై 5% కమీషన్‌కు, అరువు అమ్మకాలపై 2.5% డెల్ క్రెడరు కమీషన్‌కు అర్హుడు.

కన్‌సైనీ చేసిన మొత్తం అమ్మకాలు రూ. 95,000

∴ సాధారణ కమీషన్ = 95,000×5/100 = రూ. 4,750

డెల్ క్రెడర్ కమీషన్, కన్‌సైనీలు చేసిన అరువు అమ్మకాలపై $\frac{20,000 \times 5}{2 \times 100}$ = 500

5,250

B R A O U

(ii) కన్‌సైన్‌మెంట్ స్టాకు విలువ :

ప్రారంభ సరుకు పూర్తిగా అమ్మడమైంది. ఆ సంవత్సరం కన్‌సైన్ చేసిన సరుకులలో 3/4 వంతు అమ్మారు అందువల్ల కన్‌సైనీ వద్ద అమ్మకం కాకుండా ఉన్న సరుకు నిల్వ. రూ. 1,00,000 లో 1/4 వంతు రూ. 25,000.

| | | |
|---|---|---|
| కన్‌సైన్‌మెంట్ స్టాకు ఇన్వాయిస్ ధర | | రూ. 25,000 |
| కూడండి : అనుపాతపు ప్రత్యక్ష ఖర్చులు ; | | |
| (a) కన్‌సైనర్ చేసినవి 5000× 1/4 | = | 1,250 |
| (b) కన్‌సైనీ చేసింది | | లేవు |
| | | 26,250 |

iii. లోడింగ్‌ను లెక్కించడం :

ఇన్వాయిస్ ధర,కొన్నధరపై25%, కొన్న ధర 100 అయితే 25% కలుపుతారు. అంటే ఇన్వాయిస్ ధర రూ. 125 అవుతుంది. రూ. 125లో అధికం (125-100) = రూ. 25 ఇన్వాయిస్ ధరలో అధిక మొత్తపు అనుపాతం = 25/125 = 1/5.

a. ప్రారంభ సరుకులో లోడింగ్ = 10,000×1/5 = రూ. 2,000

b. కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకులలో లోడింగ్ = 1,00,000 × 1/5 = రూ. 20,000

c. ముగింపు సరుకులో లోడింగ్ = 25,000 × 1/5 = రూ.5,000

## 26.4 సారాంశం

1. ఈ పాఠ్యభాగంలో కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకులను కొన్నధరకంటే ఎక్కువ ధరకు పంపినప్పుడు అవలంబించ వలసిన అకౌంటింగ్ విధానాన్ని గురించి చర్చించడం జరిగింది.

2. ఒక్కొక్కప్పుడు కన్‌సైనర్ సరుకులను కొన్న ధరకంటే ఎక్కువ ధరకు రాయవచ్చు. దీని ఉద్దేశం కన్‌సైనర్‌కు వచ్చే అసలు లాభం ఎంతో కన్‌సైనీకి తెలియకుండా చేయడమే.

3. కన్‌సైనర్, సరుకుల ఇన్వాయిస్ విలువపై లోడింగ్‌కు అవసరమైన సర్దుబాటులను చేయవలసి ఉంటుంది. అంటే కన్‌సైనీవద్ద ఉన్న ప్రారంభ సరుకు, కన్‌సైన్‌మెంటుపై పంపిన సరుకులు, కన్‌సైనీ వద్ద ఉన్న ముగింపు సరుకు వీటిపై కన్‌సైన్‌మెంట్‌పై లాభాన్ని కనుక్కొనే ముందు సర్దుబాటు చేయాలి.

## 26.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

(A) చిన్న ప్రశ్నలు

(1) లోడింగ్ అంటే ఏమిటి?

(2) సరుకులను కొన్నధరకు కాక ఎక్కువ ధరకు ఎందుకు పంపుతారు?

(3) సరుకులను కొన్న ధర కంటె ఎక్కువ ధరకు పంపినప్పుడు అమ్మకం కాని సరుకుకు ఎట్లా విలువ కడతారు?

(B) వ్యాసరూప ప్రశ్నలు

(4) సరుకులను కొన్న ధరకుకాక ఎక్కువ ధరకు పంపినప్పుడు అవసరమైన సర్దుబాటులను చర్చించండి.

B R A O U

**అభ్యాసాలు**

1. జనవరి 1, 1989న భారత్ సైకిల్స్ లి॥ వారు హైదరాబాదులోని రతన్ లాల్‌కు 100 సైకిళ్ళను కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై పంపించారు. సైకిలు ఒక్కింటికి ధర రూ.500 కాగా దాని ఇన్వాయిస్ ధర రూ.600. కన్‌సైనర్లు రూ.2000లను ఫ్రెయిట్ బీమాలకు చెల్లించారు. కన్‌సైనీ నుంచి వారికి రూ.20,000 అడ్వాన్సు వచ్చింది. రతన్ లాల్ ఆక్ట్రాయి, రవాణాలకు రూ.500, బీమాకు రూ.250, గోడౌను అద్దెకు రూ500 లు చెల్లించారు. ఏప్రిల్ 30, 1989న కన్‌సైనర్లు పుస్తకాలు మూసే నాటికి రతన్ లాల్ 80 సైకిళ్ళను రూ.54,000లకు అమ్మాడు. కన్‌సైనీలకు ఇన్వాయిస్ ధరపై 5% వసూలైన మిగిలిన మొత్తంపై 25% కమీషన్ ఇవ్వాలి. వారికివ్వవలసిన మొత్తానికి బాంకు డ్రాఫ్ట్ పంపించారు.
ఇద్దరి పుస్తకాలలో చిట్టా పద్దులను ఆవర్జా ఖాతాలను చూడండి.

(జవాబు : కన్‌సైన్‌మెంటుపై లాభం, రూ.7,350).

2. విజయ ఎలక్ట్రికల్స్ లి॥ హైదరాబాదు పంకా ఒక్కింటికి రూ.500 ఇన్వాయిస్ ధరకు 100 'విజయ' బ్రాండు పంకాలను వారి ఏజంట్లు విజయవాడలోని జ్యోతి ఎంపోరియంకు కన్‌సైన్‌మెంట్ పద్ధతిపై పంపించారు. ఇన్వాయిస్ ధర, కొన్న ధరపై 25% కలపగా వచ్చింది. కన్‌సైనర్ రూ.500 ఫ్రెయిటుకు; రూ.250 బీమాకు చెల్లించారు. అమ్మకాలపై 10% కమీషన్‌కు కన్‌సైనీలు అర్హులు.

రవాణాలో 5 పంకాలు బాగా చెడిపోగా, భీమా కంపెనీ ఆ క్లెయిమ్‌ను రూ1600 కు పరిష్కారం చేసింది ఆ మొత్తం కన్‌సైనర్లకు ముట్టింది. కన్‌సైనీలు మిగిలిన పంకాలను ఐట్వాడా తీసుకొని, రూ.190 క్లియరింగ్, బండి బాడుగకు ఖర్చు చేసారు. సగటున పంకా ఒక్కొంటికి రూ. 530 చొ॥న 80 పంకాలను అమ్మామని, అమ్మకం ఖర్చులు రూ.160 అయ్యాయని కన్‌సైనీలు తెలియ జేశారు. వారి కమీషన్, ఖర్చులు మినహాయించుకొని మిగతా మొత్తానికి ఒక డ్రాఫ్టును పంపించారు.

విజయ ఎలక్ట్రికల్స్ వారి పుస్తకాలలో అవసరమైన చిట్టా పద్దులు ఇచ్చి కన్‌సైనీల వద్ద అమ్మకం కాకుండా ఉన్న పంకాల మూల్యాంకనాన్ని వివరంగా చూపండి.

(జవాబు : కన్‌సైన్‌మెంటుపై లాభం రూ.5,240 ; భీమా క్లెయిమ్ తీసిన తరవాత అసాధారణ నష్టం రూ. 437-50 పై; ముగింపు సరుకు ఇన్వాయిస్ ధర ; రూ. 7,642-50)

3. రాఘవేంద్ర ఫ్లోర్ మిల్స్, ఒక్కొక్క సంచిలో 50 కిలోలున్న, 100 సంచుల పిండిని, ఒక్కొక్క సంచి రూ.250 ఇన్వాయిస్ ధరకు కర్నూలులోని మెసర్స్ జగదీష్ స్టోర్సు వారికి కమీషన్ పద్ధతిపై అమ్మడానికి పంపించారు. అమ్మకపు ధరపై 20% లాభం వచ్చేటట్లుగా, ఇన్వాయిస్ ధరను నిర్ణయించారు. కన్‌సైనర్లు సంచి ఒక్కొంటికి రూ.15 ఫ్రెయిట్, భీమాలకు ఖర్చు పెట్టారు. అమ్మకాలపై 10 శాతం కమీషన్‌ను కన్‌సైనీలకు ఇవ్వాలి.

కన్‌సైనీల నుంచి వచ్చిన అకౌంటు సేల్సును బట్టి సంచి ఒక్కొంటికి రూ.275 చొ॥న 84 సంచులు అమ్ముడు పోయాయని రూ.200 గోడౌను అద్దెకు, రూ.400 అమ్మకం, ఇతర ఖర్చులకు చెల్లించారని తెలుస్తోంది. లోడింగ్, దింపడం తూకాల వల్ల 50 కిలోల పిండి తరుగు ఉందని కూడా వారు తెలియచేశారు. ఇది అసాధారణమైంది కాదు మిగిలిన మొత్తానికి బాంకు డ్రాఫ్టు పంపించారు.

రాఘవేంద్ర ఫ్లోర్ మిల్స్ పుస్తకాలలో ముఖ్యమైన ఆవర్జా ఖాతాలను, కన్‌సైన్‌మెంట్ స్టాకు మూల్యాంకనం వివరంగ చూపించండి.

(జవాబు : కన్‌సైన్‌మెంటుపై లాభం, రూ. 1,955-15, కన్‌సైన్‌మెంట్ స్టాకు విలువ ఇన్వాయిస్ ధరకు రూ.4,015-15)

4. విజయకాటన్ మర్చంట్స్ గుంటూరు వారికి అహ్మదాబాదులోని మెసర్స్ చంపక్‌లాల్ అండ్ కంపెనీ ఏజంట్లుగా వ్యవహరిస్తారు. వీరికి కమీషన్‌పై అమ్మడానికి క్రమంగా ప్రత్తి బేళ్ళ కన్‌సైన్‌మెంట్లను పంపిస్తారు.

జనవరి 1, 1989న కన్‌సైనీల వద్ద నున్న స్టాకు 10 ప్రత్తి బేళ్ళు. దీని ఇన్వాయిస్ ధర బేలు ఒక్కొంటికి రూ.600. ఈ ధర కొన్న ధరకు 20 శాతం కలపగా వచ్చింది. 1989 సం॥లో బేలు ఒక్కొంటికి రూ.660 ఇన్వాయిస్ ధరకు 1,000 బేళ్ళను కన్‌సైనర్‌లు పంపించారు. కన్‌సైనర్‌ల మొత్తం ఖర్చులు ఫ్రెయిటు రూ.15,000, భీమా రూ.5,000, అమ్మకాలపై 5 శాతం కమీషన్‌కు కన్‌సైనీలు అర్హులు.

ఆ సంవత్సరం వారు సంవత్సర ప్రారంభంలోని సరుకుతో సహాకలిపి 980 బేళ్ళను, బేలు ఒక్కొంటికి రూ.675 చొ॥న అమ్మారు. కన్‌సైనీలు ఆ సంవత్సరంపంపించిన మొత్తం రూ.5,50,000 అయింది. గోడౌను అద్దెకు రూ.,5000 ఇతర అమ్మకం ఖర్చులకు మరొక రూ.3,000 వారు ఖర్చు చేశారు. అమ్మకాలు రూ. 5,00,000 పైబడినప్పుడు మొత్తం అమ్మకాలపై 1 శాతం ప్రోత్సాహక కమీషన్ కన్‌సైనీలకు చెల్లించవలసి ఉంటుంది.

ఇద్దరు పార్టీల పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

(జవాబు : కన్‌సైన్‌మెంట్ పై లాభం రూ.55,910 కన్‌సైనీ నుంచి రావలసిన మొత్తం రూ.63,810).

రచన, అనువాదం : శ్రీ పి. మల్లికార్జునరావు.

# భాగం – 27 : ఉమ్మడి వ్యాపార ఖాతాలు

విషయ క్రమం


27. 0 ఉద్దేశాలు
27. 1 పరిచయం
27. 2 ఉమ్మడి వ్యాపార స్వభావం, లక్షణాలు
27. 3 ఉమ్మడి వ్యాపారం, భాగస్వామ్యం
27. 4 ఉమ్మడి వ్యాపారం, కన్‌సైన్‌మెంట్
27. 5 అకౌంటింగ్ విధానం
27.5.1 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ప్రత్యేక ఖాతా పుస్తకాలలో రాయడం
27.5.2 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు, ప్రత్యేక ఖాతా పుస్తకాలు పెట్టకుండా, ఎవరిఖాతా పుస్తకాలలో వారు రాసుకోవడం
27.5.3 ఉమ్మడి వ్యాపార వివేదిక పద్ధతి
27.5.4 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్తుని ఖాతా పుస్తకాల్లో మాత్రమే రాయడం.
27. 6 సారాంశం
27. 7 అవగాహన ప్రశ్నలకు జవాబులు
27. 8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
27. 9 సిఫార్సు చేసిన పుస్తకాలు
27. 10 పదకోశం.


## 27.0 ఉద్దేశాలు

కింది విషయాలు చర్చించడానికి ఈ భాగాన్ని ఉద్దేశించడమైంది.
(i) ఉమ్మడి వ్యాపారస్వభావం, లక్షణాలు, (ii) ఉమ్మడి వ్యాపారానికి భాగస్వామ్య వ్యాపారానికి మధ్యగల వ్యత్యాసం (iii) ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాయడానికి అనుసరించే అకౌంటింగ్ విధానం.

ఈ భాగాన్ని ఉదాహరణల సహితంగా చదివి అర్థం చేసుకున్న తరవాత మీరు :
- ఉమ్మడి వ్యాపార స్వభావాన్ని , లక్షణాలను వివరించగలుగుతారు.
- ఉమ్మడి వ్యాపారానికి, భాగస్వామ్య వ్యాపారానికి మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకుంటారు.
- ఉమ్మడి వ్యాపారానికి, కన్‌సైన్‌మెంట్‌కు మధ్యగల వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.
- ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రికార్డు చేయడానికి అకౌంటింగ్ విధానాన్ని తెలుసుకుంటారు.
- వివిధ పద్ధతులలో ఇచ్చిన అభ్యాసాలను చేయగలుగుతారు.

## 27.1 పరిచయం

ఇంతకుముందు భాగంలో కన్‌సైన్ మెంట్ ఖాతాలను గురించి నేర్చుకొన్నాం ఈ భాగంలో ఉమ్మడి.వ్యాపార ఖాతాలగురించి తెల్సుకొందాం.
ఇద్దరు లేదా అంతకన్న ఎక్కువమంది వ్యక్తులుకలిసి ఏదైనా వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు.వారి కలయిక పూర్తి స్థాయి భాగస్వామ్యం (Partnership) గాగాని లేదా ఉమ్మడి వ్యాపారం (Joint venture)గాగాని రూపుదిద్దుకోవచ్చును. భాగస్వామ్యమైనట్లయితే వారి కలయికకు దీర్ఘకాలం అవిచ్ఛిన్నంగా కొనసాగే స్వభావం ఉంటుంది. కాని ఉమ్మడి వ్యాపారమైనట్లయితే వారి కలయిక (వారి మధ్య ఒప్పందం) స్వల్పకాలానికి, ఒక నిర్దిష్టమైన పనికి లేదా నిర్దిష్టమైన వ్యాపార కార్యానికి మాత్రమే పరిమితమై ఉంటుంది. ఈ భాగంలో ఉమ్మడి వ్యాపారాలను గురించి తెలుసుకుందాం.

## 27.2 ఉమ్మడి వ్యాపార స్వభావం, లక్షణాలు

ఇద్దరులేదా అంతకన్న ఎక్కువమంది వ్యక్తులు కలిసి ఉమ్మడిగా ఒక నిర్దిష్ట కార్యానికిపరిమితమైన వ్యాపారం చేయడం ఉమ్మడి వ్యాపార మంటారు. వారు మూలధనాన్ని సమకూర్చి, ఆవ్యాపారం వల్లవచ్చే లాభనష్టాలను ఒక అంగీకృత నిష్పత్తిలో పంచుకొంటారు. ఆ నిర్దిష్ట వ్యాపార కార్యం పూర్తికాగానే వారికలయిక కూడా ముగుస్తుంది.



BRAOU

వ్యాపారస్తుడు నిధుల కొరతను అనుభవిస్తున్నప్పుడుగాని లేదా నష్టభయాన్ని ఇతరులతో కలిసి పంచుకోవాలనుకోవడం వల్లగాని ఉమ్మడి వ్యాపార ఒప్పందాలు సాధారణంగా జరుగుతుంటాయి. ఉదాహరణకు కాంట్రాక్టులు చేసుకొంటున్న A,Bలనే ఇద్దరు కాంట్రాక్టర్లు ఒకటిగా చేరి వేరువేరుగా ఒక కళాశాల భవనాన్ని నిర్మించేపనిని చేపట్టవచ్చు. భవన నిర్మాణానికయ్యే ఖర్చులు వారు ఉమ్మడిగా భరిస్తారు. భవన నిర్మాణం పూర్తి అయినతర్వాత కాంట్రాక్టు మొత్తాన్ని పుచ్చుకొని ఆ భవన నిర్మాణం వల్ల వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని తేల్చుకొని దాన్ని అంగీకృత నిష్పత్తిలో A,Bలు పంచుకొంటారు. ఇంతటితో ఈ పనికోసం ఏర్పడ్డ ఉమ్మడి వ్యాపారం ముగుస్తుంది భవిష్యత్తులో కూడా ఇద్దరూ కలిసి ఉమ్మడిగా భవన నిర్మాణ కాంట్రాక్టులు కొనసాగించవలసిన అవసరంలేదు. వారి ఉమ్మడి వ్యాపార ఒప్పందం ఒక నిర్దిష్ట భవన నిర్మాణానికి సంబంధించింది కావడంవల్ల , ఆభవన నిర్మాణం పూర్తికాగానే వారి మధ్య వ్యాపార ఒప్పందం కూడా ముగుస్తుంది. ఈ ఒప్పందం తాత్కాలిక మైంది. అనుకొన్న పని పూర్తి అయిన తరవాత వారు ఎవరికీ బాధ్యులు కారు. ఈ విధంగా, ఇద్దరు లేదా అంతకన్న ఎక్కువమంది వ్యక్తులు –ఒక–జాయింట్ స్టాక్ కంపెనీ వాటాలు లేదా డిబెంచర్ల జారీకి చందాపూచీ ఇవ్వడం ఉమ్మడిగా సరుకులను కన్‌సైన్‌మెంట్ పై పంపడం , ఏదైనా ఆస్తిని కొనడం లేదా అమ్మడం మొదలయిన వ్యాపారాలను చేయడానికి చేతులు కలపవచ్చును.

పై చర్చ సారాంశంగా ఉమ్మడి వ్యాపార ఒప్పందం ప్రత్యేక లక్షణాలు కింది వాటిని పేర్కొనవచ్చు.

1. ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువమంది మధ్య ఒక ఒప్పందం ఉంటుంది..
2. ఆ ఒప్పందం ఒక నిర్దిష్ట కార్యాన్ని పూర్తిచేయడానికి సంబంధించిందై వుంటుంది.
3. ఆనిర్దిష్ట కార్యం పూర్తికాగానే ఆ ఒప్పందం కూడా ముగుస్తుంది.
4. ఆ కార్యంవల్ల ఉత్పన్నమైన లాభాన్ని లేదా నష్టాన్ని ఉమ్మడి భాగస్తులు అంగీకరించిన నిష్పత్తిలో పంచుకొంటారు. ఇందుకు సంబంధించిన ఒప్పందం మేదీలేకుండా ఉంటే, ఉమ్మడి భాగస్తులందరూ లాభాలు లేదా నష్టాలను సమానంగా పంచుకోవాలి.

## 27.3 ఉమ్మడి వ్యాపారం, భాగస్వామ్యం

భారతీయ భాగస్వామ్య చట్టం ప్రకారం భాగస్వామ్యమంటే "వ్యాపారం చేయడానికి ఆ వ్యాపారాన్ని అందరూగాని లేదా అందరి తరఫున ఏ ఒక్కరు గాని నిర్వహి[illegible] తదుత్పన్న లాభాలను పంచుకోడానికి అంగీకరించిన వ్యక్తుల మధ్య ఒప్పందం" అంటే సమిష్టిగా వ్యాపారం చేయ[illegible]నికి ఆ వ్యాపారం వల్ల వచ్చే లాభ, నష్టాలను పంచుకోడానికి అంగీకరించిన ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువమంది వ్యక్తుల మధ్య ఒప్పందమే భాగస్వామ్యం. ఈ ఒప్పందపు పార్టీలను వ్యక్తిగతంగా "భాగస్థులు" అని, సమిష్టిగా "భాగస్వామ్యసంస్థ" అని అంటారు. వారు భాగస్వామ్య సంస్థ పేరు మీద వ్యాపారాన్ని సాగిస్తారు.

ఉమ్మడి వ్యాపారాన్ని తాత్కాలిక భాగస్వామ్యంగా భావించవచ్చును. భాగస్వామ్యంలోను, ఉమ్మడి వ్యాపారంలోను కూడా ఏదో ఒక వ్యాపార కార్యకలాపాన్ని నిర్వహించడం, ఆ కార్యకలాపం వల్ల వచ్చే ఫలితాన్ని ఇద్దరు లేదా ఎక్కువ మంది పంచుకోవడం అనేవి సామాన్య విషయాలు ఈ రెండింటిమధ్య ఉన్న వ్యత్యాసాలు ఏమంటే.–

1.భాగస్వామ్యంలో వ్యాపారం భాగస్వామ్య సంస్థపేరు మీద నడుస్తుంది. కాని ఉమ్మడి వ్యాపారంలో సంస్థపేరు అంటూ ఏదీ ఉండదు.

2. భాగస్వామ్యమనే దానికి అవిచ్ఛిన్న స్వభావం ఉండటమేకాక ఏఒక్క పనికో కార్యానికో పరిమితమై ఉండదు. ఇందులోని వ్యవహారాలు దీర్ఘకాలానికి విస్తరించి ఉండవచ్చు. కాని ఉమ్మడి వ్యాపారానికి తాత్కాలిక స్వభావం ఉండటమేకాక, ఏ ఒక్కపనికో కార్యానికో పరిమితమై ఉంటుంది. దీన్ని ఒక పరిమితమైన పనిని ఒక స్వల్పకాలంలో సాధించడంకోసం ఉద్దేశించడమైంది. అందువల్ల ఉమ్మడి వ్యాపారాన్ని 'తాత్కాలిక భాగస్వామ్యం' అని, 'ఒక ప్రత్యేకమైన పనికోసం భాగస్వామ్యం'అని, 'ప్రత్యేక భాగస్వామ్యం' అని కూడా కొన్ని సందర్భాల్లో అంటుంటారు.

3. ఏదైనా ఒక ప్రత్యేకమైన పని, కార్యకలాపము ముగియగానే భాగస్వామ్యం ముగియదు. అది నిచ్ఛిన్నంగా కొనసాగుతుంది. కాని ఉమ్మడి వ్యాపారం అనుకొన్న పని ముగియగానే, సమాప్తమౌతుంది.

4. భాగస్వామ్యంలో ప్రత్యేక ఖాతా పుస్తకాలను తప్పనిసరిగా ఉంచాలి. ఉమ్మడి వ్యాపారం తాత్కాలికమైనందువల్ల అందుకుగాను వేరే ప్రత్యేకఖాతా పుస్తకాలను తప్పని సరిగా ఉంచవలసిన అవసరంలేదు. ఉమ్మడి భాగస్థులు తమ స్వంతపుస్తకాల్లో ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాలనుకూడా రాసుకోవచ్చు. కాని, ఉమ్మడి వ్యాపారం పెద్దమొత్తాలలో కూడినదైనప్పుడు, లేదా ఎక్కువ కాలం నడపటానికి అవకాశమున్నప్పుడు ఉమ్మడి వ్యాపారానికి వేరే ప్రత్యేక ఖాతా పుస్తకాలను ఉంచవచ్చు.



BR AOU

## 27.4 ఉమ్మడి వ్యాపారము కన్‌సైన్‌మెంట్

ఇంతకు ముందు భాగంలో, కన్ సైన్ మెంట్ ఖాతాలను గురించి చర్చించాం ఉత్పత్తి దారుడు కాని లేదా వర్తకుడు కాని సరుకులను ఏజంటుకు పంపడం అట్లా పంపిన సరుకులను ఏజంటు వర్తకుని తరపున అమ్మడం వంటి వ్యవహారాలకు 'కన్ సైన్ మెంట్' అనే పదాన్ని ఉపయోగిస్తారు. సరుకులను పంపిన వ్యక్తిని 'కన్ సైనర్' లేదా యజమాని' (Principal)అని, ఏ వ్యక్తికైతే సరుకులు పంపుతారో అతనిని 'కన్ సైనీ' లేదా 'ఏజంట్' అని అంటారు.

1. ఒక ఉమ్మడి భాగస్థుడు ఇంకొక ఉమ్మడి భాగస్థునికి సరుకులు పంపి, రెండో ఉమ్మడి భాగస్థుడు వాటిని అత్యధికధరకు అమ్మవలసి ఉన్న సందర్భాల్లో ఉమ్మడి వ్యాపారం, కన్ సైన్ మెంట్‌ను పోలిఉంటుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమంటే రెండో ఉమ్మడి భాగస్థుడు కేవలం ఏజంట్ మాత్రమేకాదు. అతను భాగస్థుడు కూడాను. ఉమ్మడి వ్యాపారంలో ఉమ్మడి వ్యాపారస్థుల మధ్యఉన్న సంబంధము భాగస్థుల మధ్యఉన్న సంబంధం లాంటిది.

2. ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని సహభాగస్థులందరు పంచుకొంటారు. కాని కన్ సైన్ మెంట్ లో పార్టీల మధ్యనున్న సంబంధము యజమాని ఏజంటుల మధ్య ఉన్న సంబంధము, ఏజంటు నష్టాన్ని భరించడు. కన్ సైన్ మెంట్ మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని అతడు పంచుకోడు. అతను తాను చేసిన పనికిగాను కేవలం కమీషన్ మాత్రమే పుచ్చుకొంటాడు. కొన్నిసార్లు ఉమ్మడి వ్యాపారంలో కూడా సహభాగస్థునికి కమీషన్ చెల్లించవచ్చు, కాని దాన్ని అతని లాభపు వాటాకు అదనంగా చెల్లించడం జరుగుతుంది.

3. ఉమ్మడి వ్యాపారం సరుకులను అమ్మడానికి కావచ్చు లేదా వాటాలకు డిబెంచర్లకు చందా పూచీ యివ్వడం, ఆస్తిపాస్తులను కొనడం, అమ్మడం వంటి కార్యకలాపాలకు సంబంధించిందై ఉండవచ్చు. కాని కన్ సైన్ మెంట్ సరుకులను అమ్మడానికి మాత్రం సంబంధించిందై ఉంటుంది.

## 27.5 అకౌంటింగ్ విధానం

ఇప్పుడు ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాసే వివిధ పద్ధతులను గురించి తెలుసుకొందాం. ఉమ్మడి వ్యాపార ఖాతాలను రాయడానికి మూడు పద్ధతులున్నాయి.

1. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ప్రత్యేక ఖాతా పుస్తకాల (Separate set of books)లో రాయడం.

ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాలను రాయడానికి ప్రత్యేకంగా వేరే పుస్తకాలను ఉంచుతారు. ఇందులో ఖాతాలను మామూలు గణక పద్ధతి ప్రకారం రాస్తారు. ఈ పద్ధతిలో సహ- భాగస్థులు రికార్డులను వేరుగా రాసుకోరు.

2. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు ప్రత్యేకంగా ఖాతా పుస్తకాలు పెట్టకుండా ఎవరి ఖాతా పుస్తకాలలో వారురాసుకోవడం.

ఈ పద్ధతిలో ప్రతి సహభాగస్థుడు (Co-venturer) ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను తన సాధారణ వ్యాపార వ్యవహారాలలో భాగంగా రాసుకొంటాడు. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకోసం ప్రత్యేకంగా వేరే పుస్తకాలు పెట్టరు.

3. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్థుని ఖాతా పుస్తకాల్లో మాత్రమే రాయడం.

ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన కొనుగోళ్ళు, అమ్మకాలలో అధిక భాగం లేదా వ్యవహారాలలో అధిక భాగం ఒక సహ భాగస్థుని ద్వారా జరుగుతున్నప్పుడు ఈ పద్ధతిని అనుసరిస్తారు. ఇతర సహ భాగస్థులు ఉమ్మడి వ్యాపారానికి తమవంతు పెట్టుబడిని సమకూరుస్తారు. ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపార వ్యవహారాలన్నింటిని ఆ వ్యాపారాన్ని నిర్వహిస్తున్న సహ భాగస్థుడు తన పుస్తకాల్లో రాస్తాడు.

ఇప్పుడు ఒక్కొక్క పద్ధతిని గురించి విపులంగా చర్చించుకొందాం

BRAOU

## 27.5. 1. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ప్రత్యేక ఖాతా పుస్తకంలో రాయడం

ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాలను సహ భాగస్థులు వారివారి స్వంత ఖాతా పుస్తకాలలో ప్రత్యేకంగా రాసుకోరు. ఉమ్మడి వ్యవహారాలను రాయడంకోసం ప్రత్యేకంగా ఖాతా పుస్తకాలను ఏర్పాటు చేస్తారు. ఈ పుస్తకాలలో మిగతా వ్యాపారాలలో మాదిరిగానే జంటపద్దు విధానం ప్రకారం ఖాతాలను రాస్తారు.
ఈ పద్ధతిలో కింది ఖాతాలను తెరుస్తారు:

(i) ఉమ్మడి బాంకు ఖాతా
(ii) ఉమ్మడి వ్యాపార ఖాతా
(iii) భాగస్థుల వ్యక్తిగత ఖాతాలు

ఉమ్మడి బాంకు ఖాతా వ్యక్తిగత ఖాతా. దీన్ని సహ భాగస్థులందరి పేర్లమీద సమిష్టిగా తెరుస్తారు. సహ భాగస్థులు తెచ్చిన మొత్తాలు, ఉమ్మడి వ్యాపారం తరఫున వసూలైన మొత్తాలు (ఉదా: కాంట్రాక్టు మొత్తం , వాటాలు, డిబెంచర్లు మొదలయిన వాటి అమ్మకం, ఈ ఖాతాకు డెబిట్ చేస్తారు. ఉమ్మడి వ్యాపారం తరఫున చెల్లించిన మొత్తాలను ఈ ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఉమ్మడి వ్యాపారపు పనిపూర్తి అయిన తర్వాత సహ భాగస్థులకు తుది చెల్లింపు చేసి ఈ ఖాతాను మూసివేస్తారు.

ఉమ్మడి వ్యాపార ఖాతా మామూలు లాభనష్టాల ఖాతా లాంటిది. ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకోవడానికిగాను దీన్ని తెరుస్తారు. ఇందులో ఖర్చులను డెబిట్ వైపున, ఆదాయాన్ని క్రెడిట్ వైపున రాస్తారు. ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తేల్చి దాన్ని సహ భాగస్థులకు అంగీకృత నిష్పత్తిలో పంచి వారి వ్యక్తిగత ఖాతాలకు బదిలీ చేస్తారు.

ప్రతి సహ భాగస్థుని పేరుమీద వ్యక్తిగత ఖాతాలను కూడా తెరుస్తారు. భాగస్థుడు ఉమ్మడి వ్యాపారంలో పెట్టిన మూలధనం, ఉమ్మడి వ్యాపారం కోసం అతను పెట్టిన ఖర్చులు, లాభంలో అతని వాటా ఇవన్నీ కూడా భాగస్థుని వ్యక్తిగత ఖాతాలో క్రెడిట్ చేస్తారు. అట్లాగే ఉమ్మడి వ్యాపారం నుంచి అతను తీసుకున్న సరుకులు, ఆస్తులు, అతని వాటా నష్టం ఆ ఖాతాకు డెబిట్ అవుతాయి. ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని మళ్ళించిన తరవాత భాగస్థుని వ్యక్తిగత ఖాతాలో మిగిలిఉన్న నిల్వ భాగస్థునికి రావలసిన మొత్తాన్ని, లేదా భాగస్థుడు చెల్లించవలసిన మొత్తాన్ని తెలుపుతుంది. దీన్ని ఉమ్మడి బాంకు ఖాతా ద్వారా పరిష్కరించడం జరుగుతుంది.
ఈ పద్ధతిలో రాయవలసిన చిట్టాపద్దులను కింద చూపడమైంది.

1. ఉమ్మడి వ్యాపారంలో పెట్టుబడి పెట్టడానికి సహ భాగస్థులు నగదు తేగా దాన్ని ఉమ్మడి బాంకు ఖాతాలో డిపాజిట్ చేసినప్పుడు:-

ఉమ్మడి బాంకు ఖాతా Dr
To సహ భాగస్థుల వ్యక్తిగత ఖాతా

2. ఉమ్మడి వ్యాపారానికి గాను నగదు కొనుగోళ్ళు చేసినప్పుడు:-

ఉమ్మడి వ్యాపారం ఖాతా Dr
To ఉమ్మడి బాంకు ఖాతా

గమనిక : ఉమ్మడి వ్యాపారానికి గాను కొనుగోళ్ళు చేసినప్పుడు ఉమ్మడి వ్యాపార ఖాతాను డెబిట్ చేయాలిగాని కొనుగోళ్ళఖాతాను కాదని గమనించాలి. మామూలు వ్యాపారాలలో కొనుగోళ్ళు చేసినప్పుడు వాటిని మొదట కొనుగోళ్ళఖాతాకు డెబిట్ చేసి, సంవత్సరాంతాన వర్తకపు ఖాతాకు మళ్ళిస్తారు. కాని ఉమ్మడి వ్యాపారంలో వ్యవహారాల సంఖ్య తక్కువ కాబట్టి ఉమ్మడి వ్యాపారం కొనుగోళ్ళను నేరుగా ఉమ్మడి వ్యాపారఖాతకు డెబిట్ చేస్తారు.

3. ఉమ్మడి వ్యాపారం కోసం చేసిన అరువు కొనుగోళ్లకుగాను :

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr
To సప్లయిదారుని ఖాతా

4. సహభాగస్థుడు ఉమ్మడి వ్యాపారానికి సరుకులను సప్లయ్‌చేసినప్పుడు లేదా ఖర్చులు పెట్టినప్పుడు:

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr
To సహభాగస్థుని వ్యక్తిగత ఖాతా

BRAOU

5. ఉమ్మడి వ్యాపారంకోసం ఖర్చులు పెట్టినప్పుడు :

ఉమ్మడి వ్యాపారఖాతా Dr
To ఉమ్మడి బాంకు ఖాతా

6. సరుకులను అమ్మినప్పుడు లేదా కాంట్రాక్టు మొత్తం సమకూరినప్పుడు (ఆ మొత్తాన్ని ఉమ్మడి బాంకుఖాతాలో డిపాజిట్ చేసినప్పుడు) :

ఉమ్మడి బాంకు ఖాతా Dr
To ఉమ్మడి వ్యాపార ఖాతా

గమనిక : కాంట్రాక్టు మొత్తంలో కొంత భాగం వాటాల, డిబెంచర్ల రూపంలో సమకూరినట్లయితే, ఉమ్మడి వ్యాపార ఖాతాను క్రెడిట్ చేసి, వాటాల లేదా డిబెంచర్ల ఖాతాను డెబిట్ చేయాలి.

7. అరువు మీద అమ్మిన సరుకులకు గాను :

ఋణగ్రస్తుని (లేదా ఖాతాదారుని) ఖాతా Dr
To ఉమ్మడి వ్యాపార ఖాతా

8. సప్లయ్‌దారులకు నగదు చెల్లించినప్పుడు లేదా వారు రాసిన హుండీలకు స్వీకృతి తెలిపినప్పుడు :

సప్లయ్‌దారుని ఖాతా Dr
To ఉమ్మడి బాంకు ఖాతా/చెల్లింపుహుండీల ఖాతా

9. ఋణగ్రస్తుని వద్ద నుంచి నగదు సమకూరినప్పుడు లేదా వసూలు హుండీవచ్చినప్పుడు :-

ఉమ్మడి బాంకు ఖాతా/వసూలు హుండీల ఖాతా Dr
To ఋణగ్రస్తుని ఖాతా

10. అమ్ముడుపోని సరుకును సహ భాగస్థుడు తీసుకొన్నప్పుడు :-

సహభాగస్థుని వ్యక్తిగత ఖాతా Dr
To ఉమ్మడి వ్యాపార ఖాతా

గమనిక : కాంట్రాక్టు ధర మొత్తంలో భాగంగా వాటాలు/డిబెంచర్లను పుచ్చుకొని ఉన్నట్లయితే, వాటిని అమ్మినప్పుడు అమ్మగా వచ్చిన మొత్తాన్ని ఉమ్మడి బాంకు ఖాతాకు డెబిట్ చేయాలి. ఒక వేళ వాటిని సహభాగస్థుడు తీసుకొన్నట్లయితే, ఏ ధరకు తీసుకొన్నాడో ఆ మొత్తాన్ని ఆ భాగస్థుని వ్యక్తిగత ఖాతాకు డెబిట్ చేయాలి. వాటాల/డిబెంచర్ల ఖాతాను క్రెడిట్ చేయాలి. వాటాలను/ డిబెంచర్లను అమ్మినప్పుడు లాభం లేదా నష్టమున్నట్లయితే దాన్ని ఉమ్మడి వ్యాపార ఖాతాకు మళ్ళించాలి. అందుకు పద్దు:-

లాభాన్ని మళ్ళించడానికి :

వాటాల/డిబెంచర్ల ఖాతా Dr.
To ఉమ్మడి వ్యాపార ఖాతా

నష్టాన్ని మళ్ళించడానికి :

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
To వాటాల / డిబెంచర్ల ఖాతా

11. ఏ సహభాగస్థునికైనా కమీషన్, జీతం, వడ్డీ మొదలైనవి చెల్లించవలసి ఉంటే :-

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
To సహ భాగస్థుని వ్యక్తిగత ఖాతా

12. పై చిట్టా పద్దులను రాసిన తరవాత ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని తేల్చిదాన్ని సహభాగస్థుల వ్యక్తిగత ఖాతాలకు మళ్ళిస్తారు. అందుకు పద్దు :-

లాభమైతే -

ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
To సహభాగస్థుని వ్యక్తిగత ఖాతా

BRAOU

నష్టమైతే

సహ భాగస్థుని వ్యక్తిగత ఖాతా Dr.
To ఉమ్మడి వ్యాపార ఖాతా

13. చివరిగా, సహభాగస్థుల వ్యక్తిగత ఖాతాం నిల్వలను తేల్చాలి. నిల్వ స్వభావాన్ని బట్టి నగదు చెల్లించడం ద్వారాను లేదా పుచ్చుకోవడం ద్వారాను పరిష్కరించడం జరుగుతుంది. భాగస్థుని ఖాతాలో క్రెడిట్ నిల్వ ఉన్నట్లయితే పద్దు -

సహ భాగస్థుని వ్యక్తిగత ఖాతా Dr.
To ఉమ్మడి బాంకు ఖాతా

ఒకవేళ భాగస్థుని ఖాతా డెబిట్ నిల్వ చూపితే ఆ మేరకు అతను వ్యాపారానికి బాకీ ఉన్నాడని అర్థం. అతను ఆ మొత్తాన్ని చెల్లించినప్పుడు :-

ఉమ్మడి బాంకు ఖాతా Dr.
To సహ భాగస్థుని వ్యక్తిగత ఖాతా

గమనిక : పై పద్దు ఫలితంగా ఉమ్మడి బాంకు ఖాతా, సహభాగస్థుల వ్యక్తిగత ఖాతాలు ముగుస్తాయి . ఏ ఖాతాలోను కూడా ఎట్లాంటి నిల్వ ఉండదు.

ఉదాహరణ - 1

రాజగోపాలన్, చినాయ్ వేరు వేరుగా బిల్డింగ్ కాంట్రాక్టులు చేస్తుండేవారు. వారిద్దరు కలిసి కొత్తగా ప్రారంభించిన ఒక కళాశాల భవనాన్ని నిర్మించడానికి అంగీకరించారు. కాంట్రాక్టు ధర మొత్తం రూ.1,25,000. వారిద్దరి పేర్లలో సమిష్టిగా బాంకు ఖాతాను తెరిచి అందులో రాజగోపాలన్ రూ.30,000లు, చినాయ్ రూ.20,000 లు వేశారు. మూలధనం మీద సంవత్సరానికి 10 శాతం చొప్పున వడ్డీ కట్టిన తరవాత ఉండే లాభ నష్టాలను వారు సమానంగా పంచుకోడానికి అంగీకరించారు.

బాంకు ఖాతా నుంచి చెల్లించిన ఖర్చులు – మెటీరియల్స్ రూ.55,000. వేతనాలు రూ.20,000. అంతే కాక, రాజగోపాలన్ రూ.3,000 విలువైన మెటీరియల్స్ సప్లయ్ చేశాడు. చినాయ్ వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు రూ.2,500 లు చెల్లించాడు.

ఈ కాంట్రాక్టు ఆరు నెలల కాలంలో పూర్తి అయింది. కొన్ని లోపాల వల్ల కళాశాల వారు అంగీకరించిన మొత్తంలో నుంచి రూ.5,000 లు తగ్గించారు. కాంట్రాక్టు మొత్తాన్ని వాయిదాలలో చెల్లించడమైంది. ఉపయోగించకుండా మిగిలిన మెటీరియల్స్‌కు చినాయ్ రూ.3,000 లకు తీసుకొన్నాడు.

ఉమ్మడి వ్యాపారపు ప్రత్యేక పుస్తకాలలో చిట్టాపద్దులు రాసి అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.

జవాబు

ఉమ్మడి వ్యాపారపు ప్రత్యేక పుస్తకాల్లో చిట్టా పద్దులు

| తేదీ | వివరాలు | ఆ.పు. | Dr. | Cr. |
|---|---|---|---|---|
| | | | రూ. | రూ. |
| | ఉమ్మడి బాంకు ఖాతా Dr.<br>To రాజగోపాలన్ ఖాతా<br>To చినాయ్ ఖాతా<br>(రాజగోపాలన్, చినాయ్‌లు తెచ్చిన మూలధనం ఉమ్మడి బాంకు ఖాతాలోడిపాజిట్ చేసినందుకు) | | 50,000 | <br>30,000<br>20,000 |

| | | | |
|---|---|---|---|
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To ఉమ్మడి బ్యాంకు ఖాతా<br>(ఉమ్మడి వ్యాపారం కోసం బ్యాంకు ఖాతా నుంచి చెల్లించిన ఖర్చులు) | | 75,000 | 75,000 |
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To రాజగోపాలన్ ఖాతా<br>(ఉమ్మడి వ్యాపారం కోసం రాజగోపాలన్ సప్లయ్ చేసిన మెటీరియల్స్) | | 3,000 | 3,000 |
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To చినాయ్ ఖాతా<br>(ఉమ్మడి వ్యాపారం కోసం చినాయ్ చెల్లించిన వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు) | | 2,500 | 2,500 |
| ఉమ్మడి బ్యాంకు ఖాతా Dr.<br>To ఉమ్మడి వ్యాపార ఖాతా<br>(కళాశాల వారు రూ.5,000 తగ్గించుకొన్న తరవాత వసూలైన కాంట్రాక్టు ధర మొత్తం) | | 1,20,000 | 1,20,000 |
| చినాయ్ ఖాతా Dr.<br>To ఉమ్మడి వ్యాపార ఖాతా<br>(చినాయ్ తీసుకొన్న ఉపయోగించని మెటీరియల్స్‌కు) | | 3,000 | 3,000 |
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To రాజగోపాలన్ ఖాతా<br>To చినాయ్ ఖాతా<br>(రాజగోపాలన్ చినాయ్‌ల మూలధనంపై ఆరునెలల వడ్డీ ఉమ్మడి వ్యాపారానికి ఛార్జీచేసినందుకు) | | 2,500 | 1,500<br>1,000 |
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To రాజగోపాలన్ ఖాతా<br>To చినాయ్ ఖాతా<br>(ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని రాజగోపాలన్, చినాయ్‌ల ఖాతాలకు వారు లాభ నష్టాలు పంచుకొనే నిష్పత్తిలో మళ్ళించినందుకు) | | 40,000 | 20,000<br>20,000 |
| రాజగోపాలన్ ఖాతా Dr.<br>చినాయ్ ఖాతా Dr.<br>To ఉమ్మడి బ్యాంకు ఖాతా<br>(భాగస్థులకు రావలసిన మొత్తాన్ని చెల్లించి ఉమ్మడి వ్యాపారాన్ని ముగించినందుకు) | | 54,500<br>40,500 | 95,000 |

BRAOU

## అవర్జా ఖాతాలు

### ఉమ్మడి బ్యాంకు ఖాతా

Dr. | | | Cr.

| Dr. | రూ. | Cr. | రూ. |
|---|---|---|---|
| To రాజగోపాలన్ ఖాతా (మూలధనం) | 30,000 | By ఉమ్మడి వ్యాపార ఖాతా మెటీరియల్స్ 55,000 వేతనాలు 20,000 | 75,000 |
| To చినాయ్ ఖాతా (మూలధనం) | 20,000 | By రాజగోపాలన్ ఖాతా (తుది పరిష్కారం) | 54,500 |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా (వసూలైన కాంట్రాక్టు మొత్తం) | 1,20,000 | By చినాయ్ ఖాతా (తుది పరిష్కారం) | 40,500 |
| | 1,70,000 | | 1,70,000 |

### ఉమ్మడి వ్యాపార ఖాతా

| Dr. | రూ. | Cr. | రూ. |
|---|---|---|---|
| To ఉమ్మడి బ్యాంకు ఖాతా : మెటీరియల్స్ 55,000 వేతనాలు 20,000 | 75,000 | By ఉమ్మడి బ్యాంకు ఖాతా (కాంట్రాక్టు మొత్తం) | 1,20,000 |
| To రాజగోపాలన్ ఖాతా (మెటీరియల్ సప్లయ్) | 3,000 | By చినాయ్ ఖాతా (తీసుకొన్న మెటీరియల్స్) | 3,000 |
| To చినాయ్ ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞాని ఫీజు) | 2,500 | | |
| To రాజగోపాలన్ ఖాతా (వడ్డీ) | 1,500 | | |
| To చినాయ్ ఖాతా (వడ్డీ) | 1,000 | | |
| To రాజగోపాలన్ ఖాతా 1/2 వంతు వాటా లాభం 20,000 | | | |
| To చినాయ్ఖాతా 1/2 వంతు వాటా లాభం 20,000 | 40,000 | | |
| | 1,23,000 | | 1,23,000 |

### చినాయ్ ఖాతా

| Dr. | రూ. | Cr. | రూ. |
|---|---|---|---|
| To ఉమ్మడి వ్యాపార ఖాతా (తీసుకొన్న మెటీరియల్స్) | 3,000 | By ఉమ్మడి బ్యాంకు ఖాతా (మూలధనం) | 20,000 |
| To ఉమ్మడి బ్యాంకు ఖాతా (తుది పరిష్కారం) | 40,500 | By ఉమ్మడి వ్యాపార ఖాతా (వాస్తు శిల్పి ఫీజు) | 2,500 |
| | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (వడ్డీ) | 1,000 |
| | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (1/2 వంతు వాటా లాభం) | 20,000 |
| | 43,500 | | 43,500 |

BRAOU

Dr. **రాజగోపాల్ ఖాతా** Cr.

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| | To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం) | 54,500 | | By ఉమ్మడి బాంకు ఖాతా (మూలధనం) | 30,000 |
| | | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (సరఫరా చేసిన మెటీరియల్స్) | 3,000 |
| | | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (వడ్డీ) | 1,500 |
| | | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (1/2 వంతువాటాలాభం) | 20,000 |
| | | 54,500 | | | 54,500 |

**ఉదాహరణ – 2**

బిల్డింగ్ కాంట్రాక్టర్లుగా ఉన్న హాషిం అలీ, చంద్రశేఖర్ లు, ఇద్దరుకలిసి కొత్తగా ప్రారంభించిన ఒక జాయింట్ స్టాక్ కంపెనీ కోసం ఒక భవనాన్ని నిర్మించే పనిని చేపట్టారు. కాంట్రాక్టు మొత్తం రూ.2,00,000లు. దాన్ని రూ.1,50,000 నగదు రూపంలో వాయిదాలలోను, రూ.50,000లు ఆ కంపెనీ పూర్తిగా చెల్లించిన వాటాల రూపంలోను చెల్లిస్తారు. వారిద్దరి సమిష్టి పేర్లమీద బాంకు ఖాతాను తెరిచి అందులో హాషిం అలీ రూ.60,000, చంద్రశేఖర్ రూ.40,000 లు వేశారు. వారు లాభ నష్టాలను వరుసగా 2/3, 1/3 నిష్పత్తిలో పంచుకొంటారు. బాంకు ఖాతానుంచి కింది చెల్లింపులు జరిగాయి.

| | | |
|---|---|---|
| మెటీరియల్స్ | రూ. | 75,000 |
| వేతనాలు | రూ. | 35,000 |
| ప్లాంటు | రూ. | 50,000 |

అంతేగాక, హాషిం అలీ రూ.8,000 విలువైన మెటీరియల్స్‌ను సరఫరా చేశాడు. చంద్రశేఖర్ వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు రూ.5,000 చెల్లించాడు.

కాంట్రాక్టు ఒక సంవత్సర కాలంలో పూర్తిఅయింది. కాంట్రాక్టు మొత్తం వసూలైంది. ప్లాంటు మీద 20% తరుగుదలను తీసేయాలి. సగం ప్లాంటును చంద్రశేఖర్ తీసుకొన్నాడు. మిగతా సగాన్ని రూ.23,000లకు అమ్మారు: వాటాలను రూ.40,000 లకు హాషిం అలీ తీసేసుకున్నారు.
ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలను ఉంచినప్పుడు అవసరమయ్యే ఆవర్జా ఖాతాలను చూపండి.

**జవాబు**

**ఆవర్జా ఖాతాలు**

Dr. **ఉమ్మడి వ్యాపార ఖాతా** Cr.

| | | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|---|
| | To ఉమ్మడి బాంకు ఖాతా | | | | By ఉమ్మడి బాంకు ఖాతా (వసూలైన కాంట్రాక్టు మొత్తం) | 1,50,000 |
| | మెటీరియల్స్ | 75,000 | | | | |
| | వేతనాలు | 35,000 | | | | |
| | ప్లాంటు | 50,000 | 1,60,000 | | By వాటాల ఖాతా (వాటాల రూపంలో వచ్చిన కాంట్రాక్టు మొత్తం) | 50,000 |
| | To హాషిం అలీ ఖాతా (మెటీరియల్స్) | | 8,000 | | | |
| | To చంద్రశేఖర్ ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు) | | 5,000 | | By చంద్రశేఖర్ ఖాతా (సగం ప్లాంటు) | 20,000 |
| | To వాటాల ఖాతా (వాటాల మీద నష్టం) | | 10,000 | | By ఉమ్మడి బాంకు ఖాతా (అమ్మిన సగం ప్లాంటు) | 23,000 |
| | To హాషిం అలీఖాతాలాభంలో 2/3 వంతు | 40,000 | | | | |
| | To చంద్రశేఖర్ ఖాతా లాభంలో1/3వంతు | 20,000 | 60,000 | | | |
| | | | 2,43,000 | | | 2,43,000 |

BRAOU

## ఉమ్మడి బ్యాంకు ఖాతా

| Dr. | రూ. | | Cr. | రూ. |
|---|---|---|---|---|
| To హాషీం అలీ ఖాతా (మూలధనం) | 60,000 | | By ఉమ్మడి వ్యాపార ఖాతా :<br>మెటీరియల్స్ 75,000<br>వేతనాలు 35,000<br>ప్లాంటు 50,000 | 1,60,000 |
| To చంద్రశేఖర్ ఖాతా (మూలధనం) | 40,000 | | By హాషీం అలీ ఖాతా (తుది పరిష్కారం) | 68,000 |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా (కాంట్రాక్టు మొత్తం) | 1,50,000 | | By చంద్రశేఖర్ ఖాతా (తుది పరిష్కారం) | 45,000 |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా (సగం ప్లాంటు నగదుకు అమ్మకం) | 23,000 | | | |
| | 2,73,000 | | | 2,73,000 |

## వాటాల ఖాతా

| Dr. | రూ. | | Cr. | రూ. |
|---|---|---|---|---|
| To ఉమ్మడి వ్యాపార ఖాతా (కాంట్రాక్టు ధరలో భాగం) | 50,000 | | By హాషీం అలీ ఖాతా (తీసుకొన్న వాటా) | 40,000 |
| | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (వాటాల మీద నష్టాన్ని ఉ.వ్యా.ఖాతాకు మళ్ళింపు) | 10,000 |
| | 50,000 | | | 50,000 |

BRAOU

## హాషీం అలీ ఖాతా

| Dr. | రూ. | | Cr. | రూ. |
|---|---|---|---|---|
| To వాటాల ఖాతా (తీసుకొన్న వాటాలు) | 40,000 | | By ఉమ్మడి బ్యాంకు ఖాతా (మూలధనం) | 60,000 |
| To ఉమ్మడి బ్యాంకు ఖాతా (తుది పరిష్కారం) | 68,000 | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (సరఫరా చేసిన మెటీరియల్స్) | 8,000 |
| | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (2/3 వంతు లాభం) | 40,000 |
| | 1,08,000 | | | 1,08,000 |

## చంద్ర శేఖర్ ఖాతా

| Dr. | రూ. | | Cr. | రూ. |
|---|---|---|---|---|
| To ఉమ్మడి వ్యాపార ఖాతా (తీసుకొన్న సగం ప్లాంటు) | 20,000 | | By ఉమ్మడి బ్యాంకు ఖాతా (మూలధనం) | 40,000 |
| To ఉమ్మడి బ్యాంకు ఖాతా (తుది పరిష్కారం) | 45,000 | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞని ఫీజు) | 5,000 |
| | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 వంతు లాభం) | 20,000 |
| | 65,000 | | | 65,000 |

గమనిక : 1. ప్లాంటు ఆస్తి అయినప్పటికీ కాంట్రాక్టు వ్యాపారంలో సాధారణంగా చేసినట్లు దాన్ని ఉమ్మడి వ్యాపార ఖాతాకు డెబిట్ చేయడమైంది. కాంట్రాక్టు ఒక సంవత్సరంలో పూర్తయింది. ప్లాంటు మీద 20% తరుగుదల తీసివేయగా దానివిలువ రూ.40,000. దానిముగింపు విలువలో సగం చంద్రశేఖర్ తీసుకొన్నాడు కాబట్టి, చంద్రశేఖర్ ఖాతాను రూ.20,000తో డెబిట్ చేయడం, ఉమ్మడి వ్యాపార ఖాతాను అదే మొత్తంలో క్రెడిట్ చేయడం జరిగింది. మిగతా సగాన్ని నగదుకు రూ.23,000 లకు అమ్మడం జరిగింది. దీనికిగాను ఉమ్మడి బ్యాంకు ఖాతాను డెబిట్ చేయడం, ఉమ్మడి వ్యాపారం ఖాతాను క్రెడిట్ చేయడం జరిగింది. ప్లాంటు మీద తరుగుదలకు దాని అమ్మకం మీద లాభం లేదా నష్టానికి వేరే పద్దు రాయవలసిన అవసరం లేదు. ఎందుకంటే అది ఉమ్మడి వ్యాపార ఖాతాలోదానంతట అదేసర్దుబాటయి పోతుంది.

2. కాంట్రాక్టు ధర మొత్తంలో భాగంగా రూ.50,000ల వాటాలు వచ్చాయి. రూ.50,000 లతోవాటాల ఖాతాను డెబిట్ చేయడం,ఉమ్మడి వ్యాపార ఖాతాను క్రెడిట్ చేయడం జరిగింది. ఈ వాటాలను పోషం అలి రూ. 40,000కు తీసుకొన్నాడు. అందువల్ల రూ. 40,000 లతో పోషం అలి ఖాతాను డెబిట్ చేయడం, వాటాల ఖాతాను క్రెడిట్ చేయడం జరిగింది. వాటాల అమ్మకం మీద రూ.10,000 నష్టం వచ్చింది. దీన్ని ఉమ్మడి వ్యాపార ఖాతాకు డెబిట్ చేయడం, వాటాల ఖాతాకు క్రెడిట్ చేయడం జరిగింది.

**ఉదాహరణ – 3**

పంకజ్, మనోజ్ లు భూములు కొని వాటిని పారిశ్రామిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసేందుకు ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. అందుకోసరం ఒక ఉమ్మడి బ్యాంకు ఖాతాను తెరిచి అందులో పంకజ్ రూ.1,50,000లు. మనోజ్ రూ.1,00,000 లు డిపాజిట్ చేశారు. 25,000 చదరపు గజాల విస్తీర్ణమున్న భూమిని చ॥గ॥ రూ.10 చొ॥న కొని, దాన్ని, అభివృద్ధి చేయడానికి కింది ఖర్చులు చెల్లించారు.

| | రూ. |
|---|---|
| భూమిని చదును చేయడానికయిన ఖర్చులు | 25,000 |
| ఆ భూమిలో నివసిస్తున్న వారికి ఖాళీ చేయడానికి చెల్లించిన పరిహారం | 10,000 |
| చెల్లించిన పురపాలక పన్నులు | 2,000 |
| చుట్టూ కంచె వేయడానికి ఖర్చులు – పంకజ్ చెల్లించాడు | 3,000 |
| వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు – మనోజ్ చెల్లించాడు | 4,000 |
| దస్తావేజులు, న్యాయ సలహా ఖర్చులు – పంకజ్ చెల్లించాడు | 6,000 |

భూమిని 500 చదరపు గజాల ప్లాట్లుగా చేసి అమ్మడానికి నిశ్చయించారు. మొత్తం విస్తీర్ణంలో అయిదో భాగం రోడ్ల కోసం వదిలివేశారు. 15 ప్లాట్లను చ॥గ॥రూ.20 చొప్పున బ్రోకరు ద్వారా అమ్మారు. అందుకుగాను బ్రోకరుకు అమ్మకం ధర మీద 2% కమీషన్ చెల్లించారు. పంకజ్ తన సొంత ఉపయోగం కోసం రెండు ప్లాట్లను రూ.15,000 లకు ఉంచుకొన్నాడు. మిగతా ప్లాట్లను కొనుగోలు దార్లకు నేరుగా రూ.1,80,000 లకు అమ్మారు. ఆ భూమిలో ఉన్న చెట్లను అమ్మడం ద్వారా వచ్చిన ఆదాయం రూ.8,000 లు. పంకజ్, మనోజ్ లు ఉమ్మడి వ్యాపార లాభ నష్టాలను వారు పెట్టుబడి పెట్టిన మొత్తాల నిష్పత్తిలో పంచుకోవడానికి అంగీకరించారు. వ్యవహారాలన్నీ బ్యాంకు ద్వారానే జరిగాయి. ఉమ్మడి వ్యాపార ఖాతాను, ఉమ్మడి బ్యాంకు ఖాతాను పంకజ్, మనోజ్ ల ఖాతాలను, అన్ని ఖాతాలు ముగిసినట్లుగా భావించి, తయారు చేయండి.

### ఉమ్మడి వ్యాపార ప్రత్యేక పుస్తకాలలో అవర్జా ఖాతా
### హౌసిం లాట్ ఖాతా

Dr. | Cr.

| Particulars | | రూ. | Particulars | | రూ. |
|---|---|---|---|---|---|
| To ఉమ్మడి బ్యాంకు ఖాతా | | | By ఉమ్మడి బ్యాంకు ఖాతా : | | |
| భూమి ఖర్చు | 2,50,000 | | (1) చ.గ. రూ. 20 చొప్పున 15 ప్లాట్ల అమ్మకం 15x500x20 | 1,50,000 | |
| భూమి పదునుఖర్చు | 25,000 | | తీ. 2% బ్రోకరేజి | 3,000 | |
| ఖాళీ చేయడానికి పరిహారం | 10,000 | | | 1,47,000 | |
| పురపాలక పన్నులు | 2,000 | 2,87,000 | (2) మిగతా ప్లాట్ల అమ్మకం | 1,80,000 | |
| To పంకజ్ ఖాతా : | | | | 3,27,000 | |
| కంచె వేయడానికి | 3,000 | | (3) చెట్ల అమ్మకం | 8,000 | 3,35,000 |
| దస్తావేజులు, మొ॥ | 6,000 | 9,000 | By పంకజ్ ఖాతా (తీసుకొన్న ప్లాట్ల విలువ) | | 15,000 |
| To మహేశ్ ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు) | | 4,000 | | | |
| To పంకజ్ ఖాతా (లాభంలో 3/5 వంతు వాటా | 30,000 | | | | |
| To మహేశ్ ఖాతా లాభంలో 2/5 వంతు వాటా | 20,000 | 50,000 | | | |
| | | 3,50,000 | | | 3,50,000 |

### ఉమ్మడి బ్యాంకు ఖాతా

Dr. | Cr.

| Particulars | | రూ. | Particulars | | రూ. |
|---|---|---|---|---|---|
| To పంకజ్ ఖాతా (పెట్టుబడి) | | 1,50,000 | By ఉమ్మడి వ్యాపార ఖాతా : | | |
| To మహేశ్ ఖాతా (పెట్టుబడి) | | 1,00,000 | భూమి ఖరీదు | 2,50,000 | |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా (అమ్మకం ఆదాయం) | | | పదును ఖర్చు | 25,000 | |
| (1) 15 ప్లాట్లు | 1,47,000 | | పరిహారం | 10,000 | |
| (2) మిగతా ప్లాట్లు | 1,80,000 | | పురపాలక పన్నులు | 2,000 | 2,87,000 |
| (3) చెట్లు | 8,000 | 3,35,000 | By పంకజ్ ఖాతా (తుది పరిష్కారం) | | 1,74,000 |
| | | | By మహేశ్ ఖాతా (తుది పరిష్కారం) | | 1,24,000 |
| | | 5,85,000 | | | 5,85,000 |

BRAOU

**సంజయ్ ఖాతా**

| Dr. | | రూ. | | Cr. | రూ. |
|---|---|---|---|---|---|
| | To ఉమ్మడి వ్యాపార ఖాతా (తీసుకొన్న స్టాకు విలువ) | 15,000 | | By ఉమ్మడి బ్యాంకు ఖాతా (పెట్టుబడి) | 1,50,000 |
| | To ఉమ్మడి బ్యాంకు ఖాతా (తుది పరిష్కారం) | 1,74,000 | | By ఉమ్మడి వ్యాపార ఖాతా<br>కంపె ఖర్చు 3,000<br>దస్తావేజులు మొ॥ 6,000 | 9,000 |
| | | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (లాభంలో 3/5 వంతు వాటా) | 30,000 |
| | | 1,89,000 | | | 1,89,000 |

**ముకేష్ ఖాతా**

| Dr. | | రూ. | | Cr. | రూ. |
|---|---|---|---|---|---|
| | To ఉమ్మడి బ్యాంకుఖాతా (తుదిపరిష్కారం) | 1,24,000 | | By ఉమ్మడి బ్యాంకు ఖాతా | 1,00,000 |
| | | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (వాస్తు శాస్త్రజ్ఞుని ఫీజు) | 4,000 |
| | | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (లాభంలో 2/5 వంతు వాటా) | 20,000 |
| | | 1,24,000 | | | 1,24,000 |

**ఉదాహరణ – 4**

అజయ్, విజయ్, సంజయ్‌లు సరుకులు కొని అమ్మడానికి లాభనష్టాలను సమానంగా పంచుకోడానికి అంగీకరించి ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. వారు దినేష్ వద్ద రూ. 1,78,000లకు విజయ్ వద్ద రూ. 40,000లకు సరుకులు కొన్నారు. పెట్టుబడిగా అజయ్ 60,000, విజయ్ రూ.50,000, సంజయ్ రూ. 80,000 తెచ్చి ఆ మొత్తాలను ఉమ్మడిబ్యాంకు ఖాతాలో వేసారు దినేష్‌కు ఇవ్వవలసిన మొత్తాన్ని చెక్కు ద్వారా చెల్లించారు. రవాణా మొదలయిన ఖర్చులకు గాను రూ. 8,000 చెల్లించారు. రూ. 1,03,000 లకు సరుకులను నగదుకు అమ్మారు. రూ.2,15,000లకు సరుకులను ఉదయ్‌కి అరువు మీద అమ్మారు. ఉదయ్ ఆ మొత్తానికి హుండీని అంగీకరించారు. ఆ హుండీని రూ. 2,13,000లకు డిస్కౌంట్ చేసారు. వ్యవహారాలను నడిపినందుకుగాను అమ్మకాల మీద 5 శాతం కమీషన్ అజయ్‌కు ఇవ్వాలి.

పార్టీల మధ్య తుది పరిష్కారం చెక్కుల ద్వారా జరిగిందని భావించుకొని, చిట్టాపద్దులను రాసి, ఆవర్జా ఖాతాలను తెరవండి.

**సాధన**

**చిట్టా పద్దులు**

| | | | | రూ. | రూ. |
|---|---|---|---|---|---|
| | ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. | | | 2,18,000 | |
| | To దినేష్ ఖాతా | | | | 1,78,000 |
| | To విజయ్ ఖాతా | | | | 40,000 |
| | (అరువు మీద కొన్న సరుకులకుగాను) | | | | |

BRAOU

| | | | |
|---|---|---|---|
| ఉమ్మడి బాంకు ఖాతా Dr. | | 1,90,000 | |
| To అజయ్ ఖాతా | | | 60,000 |
| To విజయ్ ఖాతా | | | 50,000 |
| To సంజయ్ ఖాతా | | | 80,000 |
| (భాగస్థులు పెట్టుబడిగా తెచ్చిన మొత్తాన్ని ఉమ్మడి బాంకు ఖాతాలో వేసినందుకు) | | | |
| దినేష్ ఖాతా Dr. | | 1,78,000 | |
| To ఉమ్మడి బాంకు ఖాతా | | | 1,78,000 |
| (దినేష్‌కు చెల్లించిన మొత్తానికి గాను) | | | |
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. | | 8,000 | |
| To ఉమ్మడి బాంకు ఖాతా | | | 8,000 |
| (రవాణా మొదలయిన ఖర్చులు చెల్లించినందుకుగాను) | | | |
| ఉమ్మడి బాంకు ఖాతా Dr. | | 1,03,000 | |
| ఉదయ్ ఖాతా Dr. | | 2,15,000 | |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా | | | 3,18,000 |
| (నగదు ఉదయ్‌కి అరువు మీద అమ్మిన సరుకులకు గాను) | | | |
| వసూలు హుండీల ఖాతా Dr. | | 2,15,000 | |
| To ఉదయ్ ఖాతా | | | 2,15,000 |
| (ఉదయ్ స్వీకృతి తెలిపిన హుండీకి గాను) | | | |
| ఉమ్మడి బాంకు ఖాతా Dr. | | 2,13,000 | |
| డిస్కౌంట్ ఖాతా Dr. | | 2,000 | |
| To వసూలు హుండీల ఖాతా | | | 2,15,000 |
| (డిస్కౌంట్ చేసిన హుండీకి గాను) | | | |
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. | | 2,000 | |
| To డిస్కౌంట్ ఖాతా | | | 2,000 |
| (హుండీల మీద డిస్కౌంట్‌ను ఉమ్మడి వ్యాపారానికి మళ్ళించినందుకు) | | | |
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. | | 15,900 | |
| To అజయ్ ఖాతా | | | 15,900 |
| (అజయ్‌కు చెల్లించవలసిన కమీషన్‌కు గాను) | | | |
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. | | 74,100 | |
| To అజయ్ ఖాతా | | | 24,700 |
| To విజయ్ ఖాతా | | | 24,700 |
| To సంజయ్ ఖాతా | | | 24,700 |
| (ఉమ్మడి వ్యాపార లాభాన్ని భాగస్థులందరికి సమానంగా పంచినందుకు) | | | |
| అజయ్ ఖాతా Dr. | | 1,00,600 | |
| విజయ్ ఖాతా Dr. | | 1,14,700 | |
| సంజయ్ ఖాతా Dr. | | 1,04,700 | |
| To ఉమ్మడి బాంకు ఖాతా | | | 3,20,000 |
| (భాగస్థులకు రావలసిన మొత్తాలను చెల్లించి పరిష్కరించినందుకు) | | | |

BRAOU

## అవర్జా ఖాతాలు

Dr. **ఉమ్మడి బాంకు ఖాతా** Cr.

| | | | | |
|---|---|---|---|---|
| | రూ. | | | రూ. |
| To అజయ్ ఖాతా (పెట్టుబడి) | 60,000 | | By దినేష్ ఖాతా (చెల్లింపు) | 1,78,000 |
| " విజయ్ ఖాతా (పెట్టుబడి) | 50,000 | | " ఉమ్మడి వ్యాపార ఖాతా (రవాణా మోసిన ఖర్చులు) | 8,000 |
| " సంజయ్ ఖాతా (పెట్టుబడి) | 80,000 | | " అజయ్ ఖాతా (తుది పరిష్కారం) | 1,00,600 |
| " ఉమ్మడి వ్యాపార ఖాతా (నగదు అమ్మకాలు) | 1,03,000 | | " విజయ్ ఖాతా (తుది పరిష్కారం) | 1,14,700 |
| " వసూలు హుండీల ఖాతా | 2,13,000 | | " సంజయ్ ఖాతా (తుది పరిష్కారం) | 1,04,000 |
| | 5,06,000 | | | 5,06,000 |

Dr. **ఉమ్మడి వ్యాపార ఖాతా** Cr.

| | | | | |
|---|---|---|---|---|
| | రూ. | | | రూ. |
| To దినేష్ ఖాతా (సరుకుల కొనుగోలు) | 1,78,000 | | By ఉమ్మడి బాంకు ఖాతా (నగదు అమ్మకాలు) | 1,03,000 |
| " విజయ్ ఖాతా, (సరుకుల సప్లయ్) | 40,000 | | " ఉదయ్ ఖాతా (అరువు అమ్మకాలు) | 2,15,000 |
| " ఉమ్మడి బాంకు ఖాతా (రవాణా మో। ఖర్చులు) | 8,000 | | | |
| " అజయ్ ఖాతా (5% కమీషను) | 15,900 | | | |
| " డిస్కౌంట్ ఖాతా | 2,000 | | | |
| " లాభం : (మళ్ళింపు) | | | | |
| అజయ్ ఖాతా 24,700 | | | | |
| విజయ్ ఖాతా 24,700 | | | | |
| సంజయ్ ఖాతా 24,700 | 74,100 | | | |
| | 3,18,000 | | | 3,18,000 |

Dr. **దినేష్ ఖాతా** Cr.

| | | | | |
|---|---|---|---|---|
| | రూ. | | | రూ. |
| To ఉమ్మడి బాంకు ఖాతా | 1,78,000 | | By ఉమ్మడి వ్యాపార ఖాతా | 1,78,000 |
| | 1,78,000 | | | 1,78,000 |

Dr. **వసూలు హుండీల ఖాతా** Cr.

| | | | | |
|---|---|---|---|---|
| | రూ. | | | రూ. |
| To ఉదయ్ ఖాతా (రాసిన హుండి) | 2,15,000 | | By ఉమ్మడి బాంకు ఖాతా | 2,13,000 |
| | | | " డిస్కౌంట్ ఖాతా | 2,000 |
| | 2,15,000 | | | 2,15,000 |

BRAOU

Dr. **డిస్కౌంట్ ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To వసూలు హుండీల ఖాతా | | 2,000 | | By ఉమ్మడి వ్యాపార ఖాతా (మల్పింపు) | | 2,000 |
| | | | 2,000 | | | | 2,000 |

Dr. **ఉదయ్ ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To ఉమ్మడి వ్యాపార ఖాతా (అరువు అమ్మకాలు) | | 2,15,000 | | By వసూలు హుండీల ఖాతా | | 2,15,000 |
| | | | 2,15,000 | | | | 2,15,000 |

Dr. **అజయ్ ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం) | | 1,00,600 | | By ఉమ్మడి బాంకు ఖాతా (పెట్టుబడి) | | 60,000 |
| | | | | | " ఉమ్మడి వ్యాపార ఖాతా (కమీషన్) | | 15,900 |
| | | | | | " ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 వంతు లాభం) | | 24,700 |
| | | | 1,06,000 | | | | 1,00,600 |

Dr. **విజయ్ ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం) | | 1,14,700 | | By ఉమ్మడి బాంకు ఖాతా (పెట్టుబడి) | | 50,000 |
| | | | | | " ఉమ్మడి వ్యాపార ఖాతా (సరుకు సప్లయ్) | | 40,000 |
| | | | | | " ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 వంతు లాభం) | | 24,700 |
| | | | 1,14,700 | | | | 1,14,700 |

Dr. **సంజయ్ ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To ఉమ్మడి బాంకు ఖాతా (తుది పరిష్కారం) | | 1,04,700 | | By ఉమ్మడి బాంకు ఖాతా (పెట్టుబడి) | | 80,000 |
| | | | | | " ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 వంతు లాభం) | | 24,700 |
| | | | 1,04,700 | | | | 1,04,700 |

## 27.5.2 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు, ప్రత్యేక ఖాతా పుస్తకాలు పెట్టకుండా, ఏమి ఖాతా పుస్తకాల్లో వారు రాసుకోవడం

ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాయడానికి ప్రత్యేకంగా పుస్తకాలు పెట్టరు. అయినప్పటికీ, భాగస్థులందరూ ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన అన్ని వ్యవహారాలను తమతమ పుస్తకాల్లో తమ మామూలు వ్యాపార వ్యవహారాలతో పాటు రాసుకొంటారు. సహభాగస్థులందరూ ఒకచోట ఉండనప్పుడు ఇట్లాంటి పద్ధతిని అనుసరిస్తారు. ఇట్లాంటప్పుడు ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన ప్రతి భాగస్థుడు తాను పెట్టిన ఖర్చులు, తనకు సమకూరిన ఆదాయాలకు సంబంధించిన సమాచారాన్ని ఇతర సహభాగస్థులకు తెలియపరుస్తాడు. ఈ సమాచారం ఆధారంగా ఉమ్మడి వ్యాపార లాభాన్ని లేదా నష్టాన్ని తేల్చి, తుది పరిష్కారం చేయవచ్చు. ఈ పద్ధతిలో ప్రతి భాగస్థుడు 1. ఉమ్మడి వ్యాపార ఖాతాను 2. ఇతర సహభాగస్థుల ఖాతాలను రాసుకొంటాడు.

ఇంతకు ముందే చెప్పినట్లు ఉమ్మడి వ్యాపార ఖాతా నామమాత్రపుఖాతా ఈ ఖాతాలో ఖర్చులన్నింటినీ డెబిట్ వైపున, ఆదాయాలను క్రెడిట్ వైపున రాస్తారు. గుర్తుంచుకోవలసిన విషయమేమంటే ఉమ్మడి వ్యాపార ఖాతాను ఒక భాగస్థుని పుస్తకంలో డెబిట్ లేదా క్రెడిట్ చేసినట్లయితే, మిగతా భాగస్థుల పుస్తకాల్లోకూడా డెబిట్ లేదా క్రెడిట్ చేయవలసి ఉంటుంది. ఎవరైన భాగస్థుడు ఉమ్మడి వ్యాపారంకోసం ఏదైన ఖర్చుపెడితే అది ఉమ్మడి వ్యాపారానికి ఖర్చుకాబట్టి దాన్ని అందరూ భాగస్థుల పుస్తకాల్లోని ఉమ్మడి వ్యాపార ఖాతాలో డెబిట్ చేయాలి. అట్లాగే ఏ భాగస్థుడు ఆదాయాన్ని వసూలు చేసినా దాన్ని అందరూ క్రెడిట్ చేసుకోవాలి.

ప్రతి భాగస్థుడూ తన పుస్తకాల్లో తన ఖాతా తప్ప మిగతా భాగస్థులందరి ఖాతాలను తెరుస్తాడు. అందువల్ల ఆ భాగస్థునికి ఇతరుల వద్దనుంచి ఎంతరావలసింది లేదా తాను ఇతరులకెంత చెల్లించవలసింది తెలుస్తుంది. ప్రతిభాగస్థుడూ పెట్టిన ఖర్చులను అతనికి రావలసిన లాభాన్ని అతని ఖాతాకు క్రెడిట్ చేస్తారు. అట్లాగే ఉమ్మడి వ్యాపారం నుంచి ఒక భాగస్థుడు తీసుకున్న సరుకులు, నష్టముంటే నష్టంలో అతని భాగం అతని ఖాతాకు డెబిట్ చేస్తారు.

ఈ పద్ధతిలో రాయవలసిన చిట్టా పద్దులను కింది ఉదాహరణ పూర్వకంగా వివరించడం జరిగింది. A,B లు ఉమ్మడి వ్యాపారాన్ని చేస్తున్నారనుకోండి. A తన పుస్తకాల్లో ఉమ్మడి వ్యాపార ఖాతాను, B ఖాతాను తెరుస్తాడు. అట్లాగే B తన పుస్తకాల్లో ఉమ్మడి వ్యాపార ఖాతాను, A ఖాతాను తెరుస్తాడు. వారిద్దరి పుస్తకాల్లో రాయవలసిన చిట్టా పద్దులు ఈ విధంగా ఉంటాయి.

| | A పుస్తకాల్లో | B పుస్తకాల్లో |
|---|---|---|
| 1. | ఉమ్మడి వ్యాపారానికి A ఏదైన ఖర్చు పెట్టినప్పుడు:- | |
| | ఉమ్మడి వ్యాపారం ఖాతా Dr<br>To నగదు/బ్యాంకు<br>To కొనుగోలు ఖాతా (ఒక వేళ A సరుకులను వ్యాపారానికి సప్లయ్ చేసి ఉంటే) | ఉమ్మడి వ్యాపారం ఖాతా Dr<br>To A ఖాతా |
| 2. | ఉమ్మడి వ్యాపారానికి B ఏదైన ఖర్చు పెట్టినప్పుడు :- | |
| | ఉమ్మడి వ్యాపార ఖాతా<br>To B ఖాతా | ఉమ్మడి వ్యాపారం ఖాతా Dr<br>To నగదు/బ్యాంకు<br>To కొనుగోలు ఖాతా (ఒక వేళ B సరుకులను వ్యాపారానికి సప్లయ్ చేసి ఉంటే) |
| 3. | B నుంచి హుండీరూపంలో అడ్వాన్సు వచ్చినట్లయితే:- | |
| | వసూలు హుండీల ఖాతా Dr<br>To B ఖాతా | A ఖాతా Dr<br>To చెల్లింపు హుండీల ఖాతా |
| 4. | B వద్ద నుంచి వచ్చిన హుండీని డిస్కౌంట్ చేసినట్లయితే. | |
| | బ్యాంకు Dr<br>డిస్కౌంట్ ఖాతా Dr<br>To వసూలు హుండీల ఖాతా | పద్దులేదు |

BRAOU

5. హుండీ డిస్కౌంట్‌ను ఉమ్మడి వ్యాపార ఖర్చుగా భావించి ఉమ్మడి వ్యాపార ఖాతాకు ఛార్జిచేయాలి. అందుకు పద్దు:–

| | | | |
|---|---|---|---|
| ఉమ్మడి వ్యాపారం ఖాతా | Dr. | ఉమ్మడి వ్యాపారం ఖాతా | Dr. |
| To డిస్కౌంట్ ఖాతా | | To A ఖాతా | |

6. ఉమ్మడి వ్యాపార ఆదాయం నగదు A వసూలు చేసినప్పుడు :–

| | | | |
|---|---|---|---|
| నగదు ఖాతా | Dr. | A ఖాతా | Dr. |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా | | To ఉమ్మడి వ్యాపార ఖాతా | |

7. ఉమ్మడి వ్యాపార ఆదాయం నగదు B వసూలు చేసినప్పుడు :–

| | | | |
|---|---|---|---|
| B ఖాతా | Dr. | నగదు ఖాతా | Dr. |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా | | To ఉమ్మడి వ్యాపార ఖాతా | |

8. 'B' కి ఉమ్మడి వ్యాపారంకోసం ఏదైనా ప్రత్యేక కమీషన్ చెల్లించవలసి ఉంటే :–

| | | | |
|---|---|---|---|
| ఉమ్మడి వ్యాపారం ఖాతా | Dr. | ఉమ్మడి వ్యాపార ఖాతా | Dr. |
| To 'B' ఖాతా | | To కమీషన్ ఖాతా | |

9. ఉమ్మడి వ్యాపారానికి సంబంధించి A కి వడ్డీ చెల్లించ వలసి ఉంటే :–

| | | | |
|---|---|---|---|
| ఉమ్మడి వ్యాపార ఖాతా | Dr. | ఉమ్మడి వ్యాపార ఖాతా | Dr. |
| To వడ్డీ ఖాతా | | To A ఖాతా | |

10. (i)ఉమ్మడి వ్యాపారం చివరలో అమ్ముడుపోని సరుకులుండి వాటిని భాగస్థులు తీసు కొన్నప్పుడు ఉదా: A తీసుకొన్నప్పుడు :–

| | | | |
|---|---|---|---|
| కొనుగోళ్ళ ఖాతా | Dr. | 'A' ఖాతా | Dr. |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా | | To ఉమ్మడి వ్యాపార ఖాతా | |

(ii) అమ్ముడు పోని సరుకును 'B' తీసుకొన్నట్లయితే :–

| | | | |
|---|---|---|---|
| B ఖాతా | Dr. | కొనుగోళ్ళ ఖాతా | Dr. |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా | | To ఉమ్మడి వ్యాపార ఖాతా | |

11. ఇప్పుడు, ఉమ్మడి వ్యాపార ఖాతా లాభాన్ని గాని లేదా నష్టాన్ని గాని చూపుతుంది. దాన్ని సహభాగస్థులు అంగీకరించిన నిష్పత్తిలో పంచవలసి ఉంటుంది. లాభాన్ని పంచినప్పుడు పద్దు.

| | | | |
|---|---|---|---|
| ఉమ్మడి వ్యాపార ఖాతా | Dr. | ఉమ్మడి వ్యాపార ఖాతా | |
| To B ఖాతా (B వాటాతో) | | To A ఖాతా (A వాటాతో) | |
| To లాభ నష్టాల ఖాతా (A వాటాతో) | | To లాభ నష్టాల ఖాతా (B వాటాతో) | |

నష్టమున్నప్పుడు పద్దు ఇందుకు విరుద్ధంగా ఉంటుంది.

BRAOU

**గమనిక**

A పుస్తకాల్లో లాభపు వాటాను అతని వ్యక్తిగత ఖాతాకు కాకుండా అతని లాభనష్టాల ఖాతాకు ఎందుకు మళ్ళించారు అనే సందేహం కలుగవచ్చు, ఇంతకు ముందే చెప్పినట్లు A పుస్తకాల్లో 'A' ఖాతాను తెరవం. కాబట్టి, లాభాన్ని నేరుగా అతని లాభనష్టాల ఖాతాకు మళ్లించడమైంది. సంవత్సరాంతాన ఉమ్మడి వ్యాపారంతో సహా ఆ సంవత్సరకాలంలో ఆర్జించిన లాభాన్ని అతని మూలధనం ఖాతాకు మళ్లించడం జరుగుతుంది.

పైన తెలిపిన చిట్టాపద్దులు రాసిన తరవాత వారివారి పుస్తకాలలో సహ భాగస్థుల ఖాతాల నిలవలను తేలిస్తే ఎవరెవరు ఎంతెంత చెల్లించ వలసింది లేదా ఎవరెవరికి ఎంతెంత రావలసింది తెలుస్తుంది. ఉదాహరణకు, A పుస్తకాల్లో B ఖాతా రూ. 5,000 డెబిట్ నిల్వ చూపిందనుకోండి. అప్పుడు B పుస్తకాల్లో Aఖాతాకూడా రూ. 5,000 క్రెడిట్ నిలవను చూపాలి. అంటే A పుస్తకాల ప్రకారం B చెల్లించ వలసిన మొత్తం, B పుస్తకాల ప్రకారం A కు రావలసిన మొత్తానికి సమానంగా ఉండాలి. సాధారణంగా ఉమ్మడి వ్యాపారం పూర్తి కాగానే ఇవ్వడం, పుచ్చుకోవడం ద్వారా ఖాతాలను పరిష్కరించుకొంటారు. అందువల్ల వారి వారి పుస్తకాలలోని వ్యక్తిగత ఖాతాలు కూడా మూతపడతాయి.

ఉదాహరణ – 5

ఉమ్మడి వ్యాపార ప్రాతిపదికపై లాభనష్టాలను 2/3, 1/3 నిష్పత్తిలో పంచుకొనే ఒప్పందం మీద 'A' రూ. 8,000 ల సరుకులుకొని, B వాటిని అమ్మేందుకు ఆ సరుకులను B కు పంపాడు. A రూ. 600లు రవాణా, బీమా ఖర్చులు కూడా చెల్లించాడు. అంతే కాక B మీద రూ. 5,000 లకు హుండీని కూడా రాశాడు. ఆ హుండీని 'A' రూ. 4,800 లకు డిస్కౌంట్ చేశాడు. 'B' రూ 300లు డాక్ ఖర్చులు, రూ. 400లు అద్దె చెల్లించాడు. అమ్మకాలపై వసూలైన మొత్తం రూ. 16,000. B అమ్మకాల మీద 5% కమీషన్ మినహా యించుకొని, ఇంకా A కు చెల్లించ వలసిన మొత్తానికి ఒక డ్రాఫ్టును పంపాడు.

A,B పుస్తకాల్లో చిట్టాపద్దులు రాసి, అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

జవాబు

A పుస్తకాలలో చిట్టా పద్దులు

| తేదీ | వివరాలు | | LF | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|---|---|---|
| | ఉమ్మడి వ్యాపార ఖాతా | Dr. | | 8,600 | |
| | To బాంకు ఖాతా | | | | 8,600 |
| | (ఉమ్మడి వ్యాపారంకోసం కొన్న సరుకుల ఖరీదు, పెట్టిన ఖర్చులు) | | | | |
| | వసూలు హుండీల ఖాతా | Dr. | | 5,000 | |
| | To B ఖాతా | | | | 5,000 |
| | (B స్వీకృతి తెలిపిన హుండీకి గాను) | | | | |
| | బాంకు ఖాతా | Dr. | | 4,800 | |
| | డిస్కౌంట్ ఖాతా | Dr. | | 200 | |
| | To వసూలు హుండీల ఖాతా | | | | 5,000 |
| | (హుండీని డిస్కౌంట్ చేసినందుకు) | | | | |
| | ఉమ్మడి వ్యాపార ఖాతా | Dr. | | 200 | |
| | To డిస్కౌంట్ ఖాతా | | | | 200 |
| | ( హుండీ డిస్కౌంట్‌ను ఉమ్మడి వ్యాపారానికి ఛార్జీ చేసినందుకు) | | | | |
| | ఉమ్మడి వ్యాపార ఖాతా | Dr. | | 700 | |
| | To 'B' ఖాతా | | | | 700 |
| | (ఉమ్మడి వ్యాపారంకోసం B పెట్టిన ఖర్చులకు గాను) | | | | |
| | B ఖాతా | Dr. | | 16,000 | |
| | To ఉమ్మడి వ్యాపార ఖాతా | | | | 1,6000 |
| | (B పుచ్చుకొన్న ఉ. వ్యా. అమ్మకాల మొత్తానికి గాను) | | | | |
| | ఉమ్మడి వ్యాపార ఖాతా | Dr. | | 800 | |
| | To B ఖాతా | | | | 800 |
| | (అమ్మకాల మీద 5% చొ॥ న B కి రావలసిన కమీషన్‌కు గాను) | | | | |

BRAOU

| | | | |
|---|---|---|---|
| ఉమ్మడి వ్యాపార ఖాతా Dr. | | 5,700 | |
| To B ఖాతా | | | 1900 |
| To లాభ నష్టాల ఖాతా | | | 3,800 |
| (ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభం రూ. 5,800 1/3 వంతు B ఖాతాకు, A వాటా 2/3 వంతు తన లాభ నష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | | |
| బాంకు ఖాతా Dr. | | 7,600 | |
| To B ఖాతా | | | 7,600 |
| (ఖాతా పరిష్కారంగా B నుంచి వచ్చిన డ్రాఫ్టు కు గాను) | | | |

**ఆవర్జా ఖాతాలు (A పుస్తకాల్లో)**

Dr. **ఉమ్మడి వ్యాపార ఖాతా** Cr.

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| To | బాంకు ఖాతా : | | | | By B ఖాతా | | 16,000 |
| | కొనుగోళ్ళు | 8,000 | | | | | |
| | రవాణా బీమా | 600 | 8,600 | | | | |
| To | డిస్కౌంట్ ఖాతా | | 200 | | | | |
| To | B ఖాతా : | | | | | | |
| | డాక్ ఖర్చులు, | 300 | | | | | |
| | అద్దె | 400 | 700 | | | | |
| To | B ఖాతా : (5% కమీషన్) | | 800 | | | | |
| To | లాభం (మళ్ళింపు) : | | | | | | |
| | B ఖాతా (1/3) | 1,900 | | | | | |
| | లా. న.ఖాతా (2/3) | 3,800 | 5,700 | | | | |
| | | | 16,000 | | | | 16,000 |

Dr. **B ఖాతా** Cr.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | రూ. | | | | రూ. | | |
| To | ఉమ్మడి వ్యాపార ఖాతా (అమ్మకాలు) | | 16,000 | By | B వసూలు హుండీల ఖాతా (అడ్వాన్సు) | | 5,000 |
| | | | | " | ఉమ్మడి వ్యాపార ఖాతా: డాక్ ఖర్చులు 300, అద్దె 400 | | 700 |
| | | | | " | ఉమ్మడి వ్యాపారఖాతా (కమీషన్) | | 800 |
| | | | | " | ఉమ్మడి వ్యాపార ఖాతా (1/3 లాభం) | 1,900 | |
| | | | | " | బాంకు ఖాతా (తుదిపరిష్కారం) | 7,600 | |
| | | | 16,000 | | | | 16,000 |

| తేదీ | వివరాలు | LF | డెబిట్ రూ. | క్రెడిట్ రూ. |
|---|---|---|---|---|
| | ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To A ఖాతా<br>(A కొనుగోలు చేసిన సరుకుల ఖరీదు, పెట్టిన ఖర్చులకుగాను) | | 8,600 | 8,600 |
| | A ఖాతా Dr.<br>To చెల్లింపు హుండీల ఖాతా<br>(A రాసిన హుండీకి స్వీకృతి తెలిపినందుకు) | | 5,000 | 5,000 |
| | ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To A ఖాతా<br>(A డిస్కౌంట్ చేసిన హుండీ మీద డిస్కౌంట్ ఉ. వ్యా. ఖాతాకు ఛార్జి చేసినందుకు) | | 200 | 200 |
| | ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To బ్యాంకు ఖాతా<br>( ఉమ్మడి వ్యాపారానికిగాను పెట్టిన ఖర్చులకుగాను) | | 700 | 700 |
| | బ్యాంకు ఖాతా Dr.<br>To ఉమ్మడి వ్యాపార ఖాతా<br>(ఉమ్మడి వ్యాపారం కోసం వసూలైన అమ్మకం మొత్తం) | | 16,000 | 16,000 |
| | ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To కమీషన్ ఖాతా<br>( ఉ. వ్యా. అమ్మకాలపై రావలసిన కమీషన్ కుగాను) | | 800 | 800 |
| | ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.<br>To A ఖాతా<br>To లాభ నష్టాల ఖాతా<br>( ఉ. వ్యా. లాభం 2/3 వంతు A ఖాతాకు, 1/3 వంతు లాభనష్టాల ఖాతాకు మళ్ళించినందుకు) | | 5,700 | 3,800<br>1,900 |
| | A ఖాతా Dr.<br>To బ్యాంకు ఖాతా<br>(A చెల్లించవలసిన, మొత్తాన్ని Aకి పంపినందుకు) | | 7,600 | 7,600 |
| | చెల్లింపు హుండీల ఖాతా Dr.<br>To బ్యాంకు ఖాతా<br>(A గడువు తేదీనాడు చెల్లింపు హుండీని ఆదరించినందుకు) | | 5,000 | 5,000 |



BRAOU

**B ఖాతా**

| | Dr. | | | | | | Cr. |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To A ఖాతా : | | 16,000 | | By బాంకు ఖాతా (అమ్మకాలు) | | 1,6000 |
| | కొనుగోళ్ళు 8,000 | | | | | | |
| | రవాణా, భీమా 600 | | | | | | |
| | ----- | | 8.600 | | | | |
| | To A ఖాతా (డిస్కౌంట్) | | 200 | | | | |
| | To A బాంకు ఖాతా : | | | | | | |
| | డాక్ ఖర్చులు 300 | | | | | | |
| | అద్దె 400 | | | | | | |
| | ----- | | 700 | | | | |
| | To కమీషన్ | | 800 | | | | |
| | To లాభం (మళ్ళింపు) | | | | | | |
| | A ఖాతా (2/3) 3,800 | | | | | | |
| | లా.న. ఖాతా (1/3) 1,900 | | | | | | |
| | ----- | | 5,700 | | | | |
| | | | 16,000 | | | | 16,000 |

**A ఖాతా**

| | Dr. | | | | | | Cr. |
|---|---|---|---|---|---|---|---|
| | | | రూ. | | | | రూ. |
| | To A చెల్లింపుహుండీల ఖాతా (అడ్వాన్సు) | | 5,000 | | By B ఉ.వ్యా.ఖాతా | | |
| | To బాంకు ఖాతా (తుది పరిష్కారం) | | 7,600 | | కొనుగోళ్ళు 8,000 | | |
| | | | | | రవాణా, భీమా 6,000 | | |
| | | | | | ----- | | 8,600 |
| | | | | | By ఉ.వ్యా. ఖాతా (డిస్కౌంట్) | | 200 |
| | | | | | By ఉ.వ్యా.ఖాతా -2/3 వంతు లాభం | | 3,800 |
| | | | 12,600 | | | | 12,600 |

BRAOU

ఉదాహరణ - 6

రామ్, శ్యామ్‌లు క్రాంతి మిల్స్ లిమిటెడ్ వారి వాటా మూలధనం జారీకి చందా పూచీ ఇచ్చే చట్టా వ్యాపారాన్ని ఉమ్మడిగా చేయడానికి తలపెట్టారు. క్రాంతి మిల్స్ ఒక్కొక్కటి రూ. 10ల 10,000 వాటాలను జారీచేస్తుంది. వారు కేటాయింపు వరకు అయ్యే అన్ని ఖర్చులు భరించాలి. వారు లాభ నష్టాలను 3/5, 2/5 నిష్పత్తిలో పంచుకొంటారు. వారు పూచీ ఇచ్చినందుకు ప్రతిఫలంగా పూర్తిగా చెల్లించిన ఒక్కొక్కటి రూ. 10 వెలగల 1,500 వేరే వాటాలు వారికి జారీ చేయడం జరుగుతుంది.

రామ్ కింది ఖర్చులు చెల్లించాడు - రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 2,000, ప్రకటన ఖర్చులు రూ. 1,500, పరిచయ పత్ర ముద్రణ, పంపిణీ రూ. 1,200, ఇతరఖర్చులు రూ. 500. శ్యామ్ కింది ఖర్చులు చెల్లించాడు - ఆఫీసు అద్దె రూ. 800, న్యాయసలహా ఖర్చులు రూ. 1,800, సిబ్బంది జీతాలు రూ. 2,900.

పరిచయపత్రం జారీఅయింది. జారీచేసిన వాటాలకుగాను 1,000 వాటాలకు దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. రామ్ ఈ వాటాలను ఉమ్మడి ఖాతా మీద తీసుకొని ఆవాటాల పూర్తి మొత్తాన్ని చెల్లించాడు. చందాపూచీ కమీషన్ గా వారు 1,500 పూర్తిగా చెల్లించిన వాటా లను పుచ్చుకొన్నారు. వారికి ఉన్న మొత్తం వాటాలను వాటా ఒకటికి రూ. 12 చొప్పున అమ్మారు.ఈ అమ్మకం మొత్తాన్ని రామ్ 1,500వాటాల మొత్తాన్ని, శ్యామ్ 1,000 వాటాల మొత్తాన్నివసూలుచేసి ఉంచుకొన్నారు. ఇద్దరి పుస్తకాల్లో అవసరమైన ఖాతాలను చూపండి.

### రామ్ పుస్తకాలల్లో అవర్జా ఖాతాలు

### ఉమ్మడి వ్యాపార ఖాతా

Dr. Cr.

| Particulars | | రూ. | Particulars | | రూ. |
|---|---|---|---|---|---|
| To బాంకు ఖాతా : | | | By బాంకు ఖాతా (వాటా ఒక్కొంటికి రూ. 12ల చొప్పున వాటాలను అమ్మిన మొత్తం) | 1,500 | 18,000 |
| రిజిస్ట్రేషన్ ఫీజు | 2,000 | | By శ్యామ్ ఖాతా : (వాటా ఒక్కొంటికి రూ. 12 చొప్పున వాటాలను అమ్మిన మొత్తం) | 1,000 | 12,000 |
| ప్రకటనలు | 1,500 | | | | |
| పరిచయపత్ర ముద్రణ | 1,200 | | | | |
| ఇతర ఖర్చులు | 500 | | | | |
| | ----- | 5,200 | | | |
| To శ్యామ్ ఖాతా : | | | | | |
| ఆఫీసు అద్దె | 800 | | | | |
| న్యాయ సలహా ఖర్చులు | 1,800 | | | | |
| సిబ్బంది జీతాలు | 2,900 | | | | |
| | ----- | 5,500 | | | |
| To నగదు - 1,000 వాటాలకు చెల్లింపు | | 10,000 | | | |
| To లాభం (మళ్ళింపు) | | | | | |
| శ్యామ్ 2/5 వంతు | 3,720 | | | | |
| లాభ నష్టాల ఖాతా 3/5 వంతు | 5,580 | | | | |
| | ----- | 9,300 | | | ----- |
| | 30,000 | | | | 30,000 |

BRAOU

**శ్యామ్ ఖాతా**

| Dr. | | | Cr. | | |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా- (1000 వాటాల అమ్మకం మొత్తం | | 12,000 | By ఉమ్మడి వ్యాపార ఖాతా : ఆఫీసు అద్దె | 800 | |
| | | | వ్యాయం సలహా ఖర్చులు | 1,800 | |
| | | | సిబ్బందిజీతాలు | 2,900 | 5,550 |
| | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా - లాభంలో 2/5 వంతు | | 3,720 |
| | | | By బ్యాంకు ఖాతా - పరిష్కారం | | 2,780 |
| | | 12,000 | | | 12,000 |

**శ్యామ్ పుస్తకాల్లో అవర్జా ఖాతాలు**

**ఉమ్మడి వ్యాపార ఖాతా**

| Dr. | | రూ. | Cr. | | రూ. |
|---|---|---|---|---|---|
| To రామ్ ఖాతా రిజిస్ట్రేషన్ ఫీజు | 2,000 | | By రామ్ ఖాతా వాటా ఒకటికి రూ. 12 చొప్పున 1,500 వాటాల అమ్మకం మొత్తం | | 18,000 |
| ప్రకటనలు | 1,500 | | By బ్యాంకు ఖాతా - వాటా ఒకటికి రూ. 12 చొప్పున 1,000 వాటాల అమ్మకం మొత్తం | | 12,000 |
| పరిచయ పత్ర ముద్రణ | 1,200 | | | | |
| ఇతర ఖర్చులు | 500 | 5,200 | | | |
| To బ్యాంకు : ఆఫీసు అద్దె | 800 | | | | |
| వ్యాయసలహా ఖర్చులు | 1800 | | | | |
| సిబ్బందిజీతాలు | 2900 | 5,500 | | | |
| To రామ్ ఖాతా 1,000 వాటాలకుచెల్లింపు | | 10,000 | | | |
| To లాభం రామ్ఖాతా 3/5 వంతు | 5,580 | | | | |
| లాభనష్టాల ఖాతా 2/5 వంతు | 3720 | 9,300 | | | |
| | | 30,000 | | | 30,000 |

BRAOU

| Dr. | | రామ్ ఖాతా | | | Cr. |
|---|---|---|---|---|---|
| | | రూ. | | | రూ. |
| To ఉమ్మడి వ్యాపార ఖాతా- 1,500 వాటా లను అమ్మిన మొత్తం | | 18,000 | By ఉమ్మడి వ్యాపార ఖాతా : రిజిస్ట్రేషన్ ఫీజు | 2000 | |
| | | | ప్రకటనలఖర్చులు | 1,500 | |
| To బాంకు ఖాతా - పరిష్కారం | | 2,780 | పరిచయ పత్ర ముద్రణ | 1,200 | |
| | | | ఇతర ఖర్చులు | 500 | 5,200 |
| | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా - 1,000 వాటాలకు చెల్లింపు | | 10,000 |
| | | | By ఉమ్మడి వ్యాపార ఖాతా - (లాభంలో 3/5 వంతు వాటా) | | 5,580 |
| | | 20,780 | | | 20,780 |

### 27.5.3 ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతి (Memorandum Joint Venture Method)

ఇంతకు ముందు చర్చించిన పద్ధతికి ఈ పద్ధతి ప్రత్యామ్నాయం. ఈ పద్ధతిలో ప్రతి సహ భాగస్తుడు తన పుస్తకాల్లో (సహభాగస్తుని పేరు ) తో ఉమ్మడి వ్యాపారం ఖాతా ' అనే పేరుతో ఒక ఖాతాను తెరుస్తాడు. ఇది వ్యక్తిగత ఖాతా, దీన్ని జంట పద్దు విధానం ప్రకారం తయారు చేస్తారు. విద్యార్థి గుర్తుంచుకోవలసిన విషయమేమంటే, ఇది నామ మాత్రపు ఖాతాకాదు. ఇది ఇంతకు ముందు పద్ధతులలో తెరచిన ఉమ్మడి వ్యాపార ఖాతా అని భ్రమపడరాదు. ఈ ఖాతావల్ల ఉమ్మడి వ్యాపార లాభంగాని నష్టంగాని తెలియదు. దీని వల్ల తెలిసేదేమంటే రెండో పార్టీనుంచి ఎంతరావాలి లేదా రెండో పార్టీకి ఎంత ఇవ్వాలి అని మాత్రమే.

ఈ పద్ధతిలో ప్రతి భాగస్తుడు ఇతర భాగస్తులు కూడా జరిపిన ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను తమ తమ పుస్తకాల్లో రాసుకోకుండా, కేవలం తాము ఉమ్మడి వ్యాపారంలో జరిపిన వ్యవహారాలను మాత్రమే తమ పుస్తకంలోని ' ....తో ఉమ్మడి వ్యాపార ఖాతా' లో రాసుకొంటారు. ఉదాహరణకు, ఉమ్మడి వ్యాపారానికిగాను A అనే భాగస్తుడు సరుకులు కొంటే ఈ వ్యవహారాన్ని A పుస్తకాల్లో మాత్రమే రాసుకొంటాడు. ఈ వ్యవహారాన్ని ఇంకొక భాగస్తుడైన B తన పుస్తకాల్లో రాసుకోడు. అదే విధంగా B తానుకొన్న సరుకులకు, తాను పెట్టిన ఖర్చులకు సంబంధించిన వివరాలు తనపుస్తకాల్లో మాత్రమే రాసుకొంటాడు. వాటిని A తన పుస్తకాల్లో రాసుకోడు.

ఉమ్మడి వ్యాపారం మీద వచ్చిన లాభాన్ని లేదా నష్టాన్ని కనుక్కోడానికి ఒక 'ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా' ను తయారు చేస్తారు. ఈ ఖాతాను జంటపద్దు విధానం ప్రకారం తయారుచేయరు. ఈ ఖాతాలోని డెబిట్లకు, క్రెడిట్లకు సమానమైన క్రెడిట్లు, డెబిట్లు వేరే ఏ ఖాతాలోను ఉండవు. ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తెల్సుకోడానికి గాను దీన్ని చిత్తు (Rough) తయారు చేస్తారు. అందువల్లనే దీన్ని 'ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా' అని పిలుస్తారు. ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాను తయారుచేయడానికి ప్రతి భాగస్తుడు తనకు ఉమ్మడి వ్యాపారానికి మధ్య జరిగిన వ్యవహారాల ప్రతి (Copy) ని ఇతర భాగస్తులకు పంపుతాడు. ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాలో ఖర్చులను డెబిట్ వైపున, ఆదాయాన్ని క్రెడిట్ వైపున చూపుతారు. ఈ ఖాతాలోని నిల్వ ఉమ్మడి వ్యాపార లాభాన్ని లేక నష్టాన్ని తెలుపుతుంది. ఈ లాభాన్ని లేక నష్టాన్ని తెలుసుకున్న తరవాత ప్రతిభాగస్తుడు తన పుస్తకాల్లో తన వాటా లాభానికి లేదా నష్టానికి పద్దు రాసుకుంటాడు. ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా అందరి భాగస్తులకు ఒకటిగానే ఉంటుంది. దీన్ని ప్రతి భాగస్తుని పుస్తకాల్లోను ప్రత్యేకంగా తయారు చేయవలసిన అవసరం లేదు.



BRAOU

ఉదాహరణకు (A,B) ఉమ్మడి వ్యాపారం ప్రారంభించినట్లయితే, అప్పుడు A పుస్తకాల్లో చిట్టా పద్దులు కింది విధంగా ఉంటాయి.

1. తన సరుకు నుంచి ఉమ్మడి వ్యాపారానికి సరుకులను సప్లయ్ చేసినందుకు –
   B తో ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To కొనుగోళ్ళ ఖాతా

2. ఉమ్మడి వ్యాపారం కోసం A పెట్టిన ఖర్చులకు –
   B తో ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To నగదు/బాంకు ఖాతా

3. అడ్వాన్సు కోసం B మీద A రాసిన హుండీకి –
   వసూలు హుండీ ఖాతా Dr.
   To B తో ఉమ్మడి వ్యాపార ఖాతా

4. A డిస్కౌంట్ చేసిన హుండీ మీద డిస్కౌంట్‌ను చార్జ్ చేయడానికి
   B తో ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To డిస్కౌంట్ ఖాతా

5. A కి వసూలైన నగదుకు లేదా A అమ్మిన అమ్మకాలకు –
   నగదు/బాంకు ఖాతా Dr.
   To B తో ఉమ్మడి వ్యాపార ఖాతా

6. A కి రావలసిన కమీషన్‌కు –
   B తో ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To కమీషన్ ఖాతా

7.(a) A లాభపు వాటా –
   B తో ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To లాభనష్టాల ఖాతా

(b) A వాటా నష్టానికి –
   లాభ నష్టాల ఖాతా Dr.
   To B తో ఉమ్మడి వ్యాపార ఖాతా

ఇదే విధంగా, B కూడా తన పుస్తకాల్లో 'A తో ఉమ్మడి వ్యాపార ఖాతా' అనే ఖాతాను తెరిచి, తనకు ఉమ్మడి వ్యాపారానికి మధ్య జరిగిన వ్యవహారాలను ఆ ఖాతాలో రాసుకొంటాడు. ఉదాహరణ 6 ను ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతి ప్రకారం చేస్తే కింది విధంగా వుంటుంది.

జవాబు ( ప్రశ్నకు ఉదాహరణ 6 చూడండి)
రామ్‌కు శ్యామ్‌కుకూడా ఒకే విధంగా ఉండే ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా కింది విధంగా ఉంటుంది.

**ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా**

| | | | రూ. | | | | రూ. |
|---|---|---|---|---|---|---|---|
| | To రామ్ : | | | | By రామ్– 1,500 వాటాలు అమ్మినమొత్తం | | 18,000 |
| | రిజిస్ట్రేషన్ ఫీజు | 2000 | | | | | |
| | ప్రకటనలు | 1,500 | | | By శ్యామ్ – 1,000 వాటాలు అమ్మిన మొత్తం | | 12,000 |
| | ముద్రణ | 1,200 | | | | | |
| | ఇతర ఖర్చులు | 500 | 5,200 | | | | |
| | To శ్యామ్ : | | | | | | |
| | అద్దె | 800 | | | | | |
| | న్యాయఖర్చులు | 1,800 | | | | | |
| | జీతాలు | 2,900 | 5,500 | | | | |
| | To రామ్ | 1,000 | | | | | |
| | వాటాలకు చెల్లింపు | | 10,000 | | | | |
| | To లాభం : | | | | | | |
| | రామ్ 3/5 | 5580 | | | | | |
| | శ్యామ్ 2/5 | 3720 | 9,300 | | | | |
| | | | 30,000 | | | | 30,000 |

BRAOU

### రామ్ పుస్తకాల్లో

**Dr.** శ్యామ్‌తో ఉమ్మడి వ్యాపార ఖాతా **Cr.**

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To బాంకు ఖాతా : | | | By బాంకు - వాటా | | |
| రిజిస్ట్రేషన్ ఫీజు | 2,000 | | ఒకటికి రూ 12 చొప్పున | | |
| ప్రకటనలు | 1,500 | | 1,500 వాటాలు | | |
| ముద్రణ | 1,200 | | అమ్మిన మొత్తం | | 18,000 |
| ఇతర ఖర్చులు | 500 | 5,200 | By బాంకు - | | |
| To బాంకు ఖాతా - | | | (పరిష్కారం) | | 2,780 |
| 1,000 వాటాలకుచెల్లింపు | | 10,000 | | | |
| To లాభ నష్టాంఖాతా - | | | | | |
| లాభంలో 3/5 వంతు వాటా | | 5,580 | | | |
| | | 20,780 | | | 20,780 |

### శ్యామ్ పుస్తకాల్లో

**Dr.** రామ్‌తో ఉమ్మడి వ్యాపార ఖాతా **Cr.**

| | | రూ. | | | రూ. |
|---|---|---|---|---|---|
| To బాంకు ఖాతా : | | | By బాంకు - వాటా | | |
| అద్దె | 800 | | ఒకటికి రూ 12 | | |
| వ్యాయ సలహా | | | చొప్పున 1,000 | | |
| ఖర్చులు | 1,800 | | వాటాలు అమ్మిన | | |
| జీతం | 2,900 | 5,500 | మొత్తం | | 12,000 |
| To లాభ నష్టాల | | | | | |
| ఖాతా - లాభంలో | | | | | |
| 3/5 వంతు వాటా | | 3,720 | | | |
| To బాంకు ఖాతా - | | | | | |
| (పరిష్కారం) | | 2,780 | | | |
| | | 12,000 | | | 12,000 |

BRAOU

అవగాహన ప్రశ్నలు - 1

(i) ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాను కింది వాటిలో ఏ పద్ధతి ప్రకారంగా తయారు చేస్తారు.
- (a) జంట పద్దు పద్ధతి ప్రకారంగా తయారు చేస్తారు.
- (b) జంట పద్దు పద్ధతి ప్రకారంగా తయారు చేయరు.
- (c) ఒంటి పద్దు పద్ధతి ప్రకారంగా తయారు చేస్తారు.

---

## 27. 5.4 ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్థుని ఖాతా పుస్తకాల్లో మాత్రమే రాయడం

ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక భాగస్తుడు మాత్రమే రాస్తాడు. ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన కొనుగోళ్లు, అమ్మకాలలో అధిక భాగం ఒక భాగస్తుడు చేస్తున్నప్పుడు ఇట్లాంటి పద్ధతిని అనుసరిస్తారు. ఇతర భాగస్తులు ఉమ్మడి వ్యాపారానికి పెట్టుబడిని మాత్రమే సమకూరుస్తారు. ఉమ్మడి వ్యాపారాన్ని నిర్వహించే భాగస్తునికి తన సేవలకు గాను సాధారణంగా అదనపు పారితోషికం అనుమతిస్తారు. అతను కింది ఖాతాలను రాస్తాడు :

1. ఉమ్మడి వ్యాపార ఖాతా
2. ఇతర భాగస్వాముల వ్యక్తిగత ఖాతాలు

ఉమ్మడి వ్యాపార ఖాతా వ్యాపారపు లాభాన్ని లేదా నష్టాన్ని తెలుపుతుంది. ఇతర భాగస్వాముల వ్యక్తిగత ఖాతాలు వారికి ఇతర భాగస్వాముల నుంచి రావలసిన మొత్తాలను లేదా వారు ఇతర భాగస్వాములకు చెల్లించవలసిన మొత్తాలను తెలియజేస్తాయి.

ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన ఖాతాలను రాసే భాగస్వామి పుస్తకాల్లో రాయవలసిన పద్దులు ఈ విధంగా ఉంటాయి :

1. ఇతర భాగస్వాముల నుంచి వారి వాటా పెట్టుబడి సమకూరినప్పుడు :-
   నగదు ఖాతా Dr.
   To ఇతర భాగస్వాముల వ్యక్తిగత ఖాతాలు
   (వారి వారి వ్యక్తి గత మొత్తాలతో)

2. సరుకులు కొన్నప్పుడు : a) నగదు కొనుగోళ్ళకు : ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To నగదు ఖాతా
   b) అరువు కొనుగోళ్లకు : ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To సప్లయర్ ఖాతా

3. ఇతర సహ భాగస్వాములు సరుకులు సప్లయ్ చేసినప్పుడు : ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To ఆ భాగస్వామి వ్యక్తిగత ఖాతా

4. ఖాతాలను రాస్తున్న భాగస్వామి సరుకులు సప్లయ్ చేసినప్పుడు : ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To కొనుగోళ్ళ ఖాతా

5. ఉమ్మడి వ్యాపారానికి ఖర్చులు చెల్లించినప్పుడు : ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To నగదు ఖాతా

6. ఇతర భాగస్వామి ఖర్చులు చెల్లించినప్పుడు : ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
   To ఇతర భాగస్వామి
   వ్యక్తి గత ఖాతా

7. సరుకులు అమ్మినప్పుడు : a) నగదు అమ్మకాలకు – నగదు ఖాతా Dr.
   To ఉమ్మడి వ్యాపార ఖాతా
   b) అరువు అమ్మకాలకు : ఋణగ్రస్తుని ఖాతా Dr.
   To ఉమ్మడి వ్యాపార ఖాతా

8. అమ్ముడుపోని సరుకును ఖాతాలు రాస్తున్న భాగస్వామి తీసుకొన్నప్పుడు : కొనుగోళ్ళ ఖాతా Dr.
   To ఉమ్మడి వ్యాపార ఖాతా

9. అమ్ముడుపోని సరుకులు ఇతర సహ భాగస్వామి తీసుకొన్నప్పుడు : ఇతర సహభాగస్వామి వ్యక్తి గత ఖాతా Dr.
   To ఉమ్మడి వ్యాపార ఖాతా

10. ఖాతాలు రాస్తున్న భాగస్వామికి రావలసిన కమీషను గాను : ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
    To కమీషన్ ఖాతా

11. ఉమ్మడి వ్యాపారంలో వచ్చిన లాభానికి : ఉమ్మడి వ్యాపార ఖాతా Dr.
    To లాభనష్టాల ఖాతా
    (ఖాతాలు రాసే భాగస్వామి వాటాతో)
    To ఇతర భాగస్వాముల
    వ్యక్తిగత ఖాతాలు
    (వారి వారి లాభాల వాటాలతో )

BRAOU

గమనిక : నష్టమొచ్చినప్పుడు పై పద్దు తిరగబడుతుంది.

12. ఉమ్మడి వ్యాపారం పూర్తి అయిన తరువాత ఇతర భాగస్వాములకు రావలసిన మొత్తాలను తిరిగి చెల్లింపు చేయడం జరుగుతుంది. అందుకు పద్దు –

ఇతర భాగస్వాముల వ్యక్తిగత ఖాతాలు Dr.
To నగదు ఖాతా

**ఉదాహరణ – 7**

హైదరాబాద్‌లో సరుకులు కొని బెంగుళూరులో ఉన్న Z కు కన్‌సైన్‌మెంట్ మీద పంపేందుకుగాను X,Y లు ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. Z ఆ సరుకులను అమ్మకాల మీద 10% కమీషన్ తీసుకొని అమ్మిపెట్టాలి. X రూ. 25,000 పెట్టుబడి పెట్టాడు. అంతే మొత్తం Y పెట్టుబడిగా, X కు పంపడమైంది. X రూ. 50,000 ల సరుకులను కొని Z కు పంపాడు. అందుకుగాను రవాణా మొదలయిన ఖర్చులకు రూ. 5,000 చెల్లించాడు. Y కూడా రూ. 10,000 ల సరుకులను Z కు పంపాడు. రూ. 1,500 ఖర్చులు పెట్టాడు.

Z నాలుగింట మూడొంతుల (3/4) కన్‌సైన్‌మెంట్ రూ. 80,000 లకు అమ్మి, తన కమీషన్ మినహాయించుకొని మిగతా మొత్తాన్ని X కు పంపాడు. మిగిలిన సరుకులను కూడా X కు పంపాడు. వాటిలో కొంత భాగాన్ని X రూ. 20,000 లకు అమ్మాడు. X అమ్మిన అమ్మకాల మీద 5% కమీషన్ X కు ఇవ్వడానికి Y అంగీకరించాడు. అమ్ముడు పోకుండా మిగిలిన సరుకును రూ. 6,000 లకు Y తీసుకొన్నాడు. వారిద్దరి మధ్య లావాదేవీలు పరిష్కారమయ్యాయని భావించుకొని X పుస్తకాలలో అవసరమైన ఖాతాలను చూపండి.

**సాధన**

X పుస్తకాలు
ఉమ్మడి వ్యాపార ఖాతా

| Dr. | | రూ. | | | Cr. రూ. |
|---|---|---|---|---|---|
| To నగదు ఖాతా : | | | By నగదు ఖాతా : | | |
| సరుకుల కొనుగోలు | 50,000 | | Z నుంచి వచ్చిన మొత్తం | | |
| రవాణా మొ|| | 5,000 | 55,000 | Z అమ్మింది | 80,000 | |
| To Y ఖాతా : | | | తీ. 10% కమీషన్ | 8,000 | 72,000 |
| సరుకులు | 10,000 | | | | |
| ఖర్చులు | 1,500 | 11,500 | | | |
| To కమీషన్ – | | | By నగదు ఖాతా : | | |
| రూ. 20,000 మీద 5% | | 1,000 | Z వాపసు పంపిన సరుకులలో కొంత భాగం అమ్మకం | | 20,000 |
| To లాభం | | | By Y ఖాతా : | | |
| Y ఖాతా 1/2 వాటా | 15,250 | | అమ్ముడు పోని సరుకు Y తీసుకున్నది | | 6,0000 |
| లాభ ఖాతా – 1/2 వాటా | 15,250 | 30,500 | | | |
| | | 98,000 | | | 98,000 |

## 27.6 సారాంశం

ఉమ్మడి వ్యాపారమనేది ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది మధ్య ఉండే తాత్కాలిక భాగస్వామ్యం. వారు ఒక నిర్దిష్టమైన పనిని చేయడానికి ఉమ్మడి వ్యాపారం ద్వారా కలుస్తారు. ఆ పని పూర్తి కాగానే వారి కలయిక ఉమ్మడి వ్యాపారం అంతమవుతుంది. ఉమ్మడి వ్యాపారంలోని వ్యక్తులను భాగస్వాములంటారు.



BRAOU

ఉమ్మడి వ్యాపార, వ్యవహారాలను కింది పద్ధతుల్లో ఏదైనా ఒక దాని ప్రకారం రాస్తారు. (a) ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలను పెట్టే పద్ధతి (b) ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేకంగా పుస్తకాలు పెట్టకుండా, సహభాగస్తులందరి పుస్తకాల్లో రాసుకొనే పద్ధతి (c) ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్తుని పుస్తకాల్లో మాత్రమే రాసే పద్ధతి.

ఉమ్మడివ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలు పెట్టే పద్ధతి : ఈ పద్ధతిలో కింది ఖాతాలుంటాయి (i) ఉమ్మడి వ్యాపార ఖాతా ఇది నామ మాత్రపు ఖాతా, దీన్ని ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకోడానికి తయారు చేస్తారు. (ii) ఉమ్మడి బ్యాంకు ఖాతా – ఉమ్మడి వ్యాపార వసూళ్ళను, చెల్లింపులను రాయడానికి దీన్ని ఉపయోగిస్తారు. (iii) సహభాగస్తుల వ్యక్తిగత ఖాతాలు – ఈ ఖాతాలలో సహభాగస్తులు పెట్టిన పెట్టుబడిని, ఖర్చులను, వారి వారి లాభనష్టాల వాటాలను రాస్తారు. తుది పరిష్కారం ఉమ్మడి బ్యాంకు ఖాతా ద్వారా జరుగుతుంది.

ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలు పెట్టకుండా సహభాగస్తులందరి పుస్తకాల్లో రాసుకొనే పద్ధతి. ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ప్రతి భాగస్తుడు తన మామూలు వ్యాపార వ్యవహారాలలో భాగంగా రాసుకొంటాడు. ఈ పద్ధతిలో ప్రతి భాగస్తుడు (i) ఉమ్మడి వ్యాపార ఖాతాను (ii) ఇతర సహభాగస్తుల ఖాతాలను తయారు చేస్తాడు.

పై పద్ధతికి ప్రత్యామ్నాయంగా, ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాయడానికి ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతి ' కూడా ఉంది. ఈ పద్ధతిలో (i) ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని లేదా నష్టాన్ని తెలుసుకోడానికి ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా' ను తయారు చేస్తారు.దీన్ని చిత్తు (Rough) గా తయారు చేస్తారు. అందువల్లనే దీన్ని "ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా" అని పిలుస్తారు. ఈ ఖాతా భాగస్తులందరికీ ఒకటిగానే ఉంటుంది. (ii) ప్రతి సహభాగస్తుడు తన పుస్తకాల్లో "... (సహభాగస్తుని పేరు) తో ఉమ్మడి వ్యాపార ఖాతా' అనే ఒక ఖాతాను తెరుస్తాడు. ఇది నామ మాత్రపు ఖాతా కాదు. ఇది వ్యక్తిగత ఖాతా, ఇతర భాగస్తుని నుంచి రావలసిన లేదా అతనికి ఇవ్వవలసిన మొత్తాన్ని తెలుసుకోడానికి మాత్రమే ఈ ఖాతాను తయారు చేస్తారు.

ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను ఒక భాగస్తుని పుస్తకాల్లో మాత్రమే రాసే పద్ధతి : ఈ పద్ధతిలో ఉమ్మడి వ్యాపార వ్యవహారాలన్నీ ఒక భాగస్తుని పుస్తకాల్లో మాత్రమే రాయడం జరుగుతుంది. ఖాతాలను రాసే భాగస్తుని పుస్తకాలలో ఉమ్మడి వ్యాపారానికి సంబంధించిన (i) ఉమ్మడి వ్యాపార ఖాతా (ii) ఇతర సహభాగస్తుల వ్యక్తిగత ఖాతాలు ఉంటాయి.

## 27.7 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. జంట పద్దు పద్ధతి ప్రకారంగా తయారు చేయరు.

## 27.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

A. చిన్న ప్రశ్నలు

1. ఉమ్మడి వ్యాపారం అంటే ఏమిటి ?
2. ఉమ్మడి వ్యాపార ఖాతాను ఎందుకోసం తయారు చేస్తారు ?
3. ఉమ్మడి బ్యాంకు ఖాతా అంటే ఏమిటి ? దాని నెప్పుడు తయారు చేస్తారు ?
4. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు ప్రత్యేక పుస్తకాలను ఉంచడం అంటే ఏమిటి ?
5. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు ప్రత్యేక పుస్తకాలను ఉంచినప్పుడు సాధారణంగా ఏవి ఖాతాలను తెరుస్తారు.
6. ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతా అంటే ఏమిటి ?
7. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు ప్రత్యేక పుస్తకాలను ఉంచకుండా ప్రతి సహభాగస్తుడు ఖాతాలను రాసుకొన్నప్పుడు సహభాగస్తుని పుస్తకాల్లోను ఏవి ఖాతాలను తయారు చేస్తాడు.
8. ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతి అంటే ఏమిటి ?
9. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలకు, ఉమ్మడి వ్యాపార నివేదిక పద్ధతిని అనుసరించినప్పుడు ఉమ్మడి వ్యాపారం మీద లాభాన్ని, ఇతర భాగస్తునికి చెల్లించవలసిన లేదా అతని నుంచి రావలసిన మొత్తాన్ని ఎట్లా తెలుస్తారు.
10. రాము, రంగా ఇద్దరు ఉమ్మడి వ్యాపార ఒప్పందం కుదుర్చుకొన్నారు. ఉమ్మడి వ్యాపారానికి రాము రూ. 10,000 ల సరుకులు కొన్నాడు.

BRAOU

a) ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలు పెట్టినప్పుడు
b) ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక పుస్తకాలు పెట్టనప్పుడు
c) ఉమ్మడి వ్యాపార లెక్కలను రాస్ మాత్రమే రాస్తున్నప్పుడు

పై వ్యవహారాలకు చిట్టా పద్దులు రాయండి.

B వ్యాసరూప ప్రశ్నలు

11. ఉమ్మడి వ్యాపారాన్ని నిర్వచించి, దానికి కన్‌సైన్‌మెంట్‌కు భాగస్వామ్య వ్యాపారానికి వ్యత్యాసాలను తెలపండి.

12. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను రాసే వివిధ పద్ధతులను వివరించండి.

అభ్యాసాలు

1. విశ్వనాథ్, సత్యనారాయణ వేరువేరుగా బిల్డింగు కాంట్రాక్టులు చేస్తుండేవారు. వారిద్దరు ఉమ్మడిగా కలిసి ఒక జాయింట్ స్టాకు కంపెనీకి భవనాన్ని నిర్మించేపనిని చేపట్టారు. కాంట్రాక్టు ధర మొత్తం రూ. 1,20,000 దాన్ని రూ. 90,000 వాయిదాలుగా నగదు రూపంలోను, రూ. 30,000 ఆ కంపెనీ పూర్తిగా చెల్లించిన వాటాల రూపం లోను చెల్లిస్తారు. వారిద్దరి పేర్ల మీద బాంకింగ్ ఖాతా తెరచి విశ్వనాథ్ రూ. 30,000 సత్యనారాయణ రూ. 20,000లు అందులో వేశారు. వారిద్దరు లాభనష్టాలకు 2/3,1/3 నిష్పత్తిలో పంచుకొంటారు. వారి వ్యవహారాలు ఈ విధంగా ఉన్నాయి.

| | రూ. |
|---|---|
| వేతనాలకై చెల్లించింది | 24,000 |
| మెటీరియల్ కొన్నది | 60,000 |
| విశ్వనాథ్ సప్లయ్ చేసిన మెటీరియల్స్ | 6,000 |
| సత్యనారాయణ సప్లయ్ చేసిన మెటీరియల్స్ | 3,000 |
| వాస్తుశిల్పి ఫీజు విశ్వనాథ్ చెల్లించింది | 4,000 |

భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. కాంట్రాక్టు మొత్తం (నగదు, వాటాలు) వసూలైంది. వాటాలన్నింటిని విశ్వనాథ్ రూ. 24,000 లకు, మిగిలిపోయిన మెటీరియల్స్‌ను సత్యనారాయణ రూ. 7,000లకు తీసుకొని ఉమ్మడి వ్యాపారాన్ని ముగించారు.

చిట్టా పద్దులు రాసి అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.
( జవాబు : లాభం రూ. 24,000, విశ్వనాథ్ కు తుది చెల్లింపు రూ. 32,000, సత్యనారాయణకు రూ. 24,000)

2. కృష్ణదత్, సతీష్‌లు ఐడియల్ ఇంజనీరింగ్ కంపెనీ వారికి ఒక భవనాన్ని నిర్మించే పనిని ఉమ్మడిగా చేపట్టారు. కాంట్రాక్టుధర మొత్తం రూ. 9,00,000 దీన్ని రూ. 7,00,000 వాయిదాలలో నగదు రూపంలోను, మిగతా రూ. 2,00,000 కంపెనీ డిబెంచర్ల రూపంలోను చెల్లిస్తారు. వారి ఉమ్మడి పేరుమీద ఉమ్మడి బాంకు ఖాతా తెరిచారు. అందులో కృష్ణదత్ రూ. 2,50,000లు సతీష్ రూ. 1,50,000లు పెట్టుబడిగా వేశారు. వారు లాభ నష్టాలను సమానంగా పంచుకొంటారు. వారి వ్యవహారాలు కింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| మెటీరియల్స్ కొన్నది | 6,50,000 |
| వేతనాలు చెల్లించింది | 2,50,000 |
| కృష్ణదత్ సప్లయ్ చేసిన మెటీరియల్స్ | 45,000 |
| సతీష్ చెల్లించిన వాస్తుశాస్త్రజ్ఞుని ఫీజు | 20,000 |

కాంట్రాక్టు పూర్తి అయింది. కాంట్రాక్టు ధర మొత్తం వసూలైంది. డిబెంచర్లను కృష్ణదత్ రూ. 1,60,000లకు

సతీష్ మెటీరియల్స్‌ను 25,000లకు తీసుకొని ఉమ్మడి వ్యాపారాన్ని ముగించారు.

ఉమ్మడి బ్యాంకు ఖాతా ఉమ్మడి వ్యాపారఖాతా ,కృష్ణదత్, సతీష్‌ల ఖాతాలను తయారు చేయండి.

(జవాబు : నష్టం రూ. 80,000, తుది చెల్లింపు - కృష్ణదత్ కు రూ. 95,000 సతీష్‌కు రూ. 1,05,000)

3. గురురాజ్, వసంతకుమార్‌లు సుదర్శన్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ వారికి రూ. 3,00,000 లకు ఒక భవనాన్ని నిర్మించేటందుకు ఉమ్మడిగా చేపట్టారు. కాంట్రాక్టు మొత్తాన్ని రూ. 2,00,000 లకు వాయిదాలుగా నగదు రూపంలోను మిగతా రూ. 1,00,000 లు కంపెనీ వాటాల రూపంలోను చెల్లించడం జరుగుతుంది. ఉమ్మడి బ్యాంకు ఖాతాను తెరిచి అందులో గురురాజ్ రూ. 70,000, వసంత్ కుమార్ రూ. 40,000 వేశారు. వారు లాభ నష్టాలను సమానంగా పంచుకొంటారు. ఉమ్మడి బ్యాంకు ఖాతానుంచి కింది మొత్తాలు ఖర్చు పెట్టారు.

వేతనాలు రూ. 80,000, మెటీరియల్స్ రూ. 1,60,000, ప్లాంటు రూ 40,000, గురురాజ్ వాస్తు శిల్పి ఫీజు 8,000లు చెల్లించాడు. వసంతకుమార్ రూ. 10,000ల మెటీరియల్స్‌ను సప్లయ్ చేశాడు.

కంట్రాక్టు పూర్తికావడం, కాంట్రాక్టుధర సమూలు కావడం జరిగింది, ఉమ్మడి వ్యాపారం ముగిసింది. గురురాజ్ వాటాలను రూ. 90,000లకు తీసుకొన్నాడు. సగం ప్లాంటును వసంతకుమార్ రూ. 18,000లకు తీసుకొన్నాడు. మిగతా సగాన్ని రూ. 20,000 లకు అమ్మారు. మిగిలిపోయిన మెటీరియల్స్ ను కూడా వసంతకుమార్, రూ 6,000లు వెలకట్టి తీసుకొన్నాడు. సంవత్సరానికి రూ. 12,000 చొప్పున వసంతకుమార్‌కు ఎస్టాబ్లిష్ మెంట్ ఖర్చులకింద చెల్లించాలి. దీన్ని ఉమ్మడి వ్యాపారఖాతాకు మళ్లించాలి. కాంట్రాక్టు 9 నెలల కాలంలో పూర్తి అయింది.

అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి

(జవాబు : లాభం రూ. 47,000, తుది చెల్లింపు - గురురాజ్ రూ. 11,500, వసంతకుమార్ కు రూ. 58,500)

4. అజయ్ శర్మ, ప్రజ్వాల్, నవీన్‌లు లాభనష్టాలను 6:3:1 నిష్పత్తిలో పంచుకొంటూ ఉమ్మడి వ్యాపారం చేయడానికి ఒప్పందం కుదుర్చుకొన్నారు. అజయ్‌శర్మ రూ. 15,000, ప్రజ్వాల్ రూ. 10,000, నవీన్ రూ. 30,000 లు పెట్టుబడి తెచ్చి ఉమ్మడి బ్యాంకు ఖాతాలో వేశారు.

వారు రూ. 30,000లకు సరుకులను కొని ఉమ్మడి బ్యాంకు ఖాతా నుంచి చెల్లించారు. సరుకులలో కొంత భాగాన్ని రూ. 45,000లకు అమ్మారు. కొంతభాగం సరుకు చెడిపోగా వాటిని అజయ్‌శర్మ రూ 800లకు తీసుకొన్నాడు. అజయ్‌శర్మ రూ. 500, ప్రజ్వాల్ రూ. 200, నవీన్ రూ 100 లు ఖర్చులకు గాను చెల్లించారు.

ఉమ్మడి వ్యాపారానికి ప్రత్యేక ఖాతా పుస్తకాలను ఉంచినప్పుడు అవసరమైన ఆవర్జా ఖాతాలను తయారు చేయండి.
(జవాబు : లాభం రూ 15,000, తుది చెల్లింపులు - అజయ్‌శర్మకు 23,700 ప్రజ్వాల్‌కు రూ. 14,700 నవీన్‌కు రూ. 9,600)

5. లాభ నష్టాలను సమానంగా పంచుకొనేటట్లు సంజయ్‌వర్మ, సుభాష్, సురేష్‌లు ఉమ్మడి వ్యాపారం ప్రారంభించారు. వారు దినేష్ వద్ద రూ. 2,00,000ల సరుకులను, సంజయ్‌వర్మ వద్ద రూ. 50,000ల సరుకులను కొన్నారు. సంజయ్‌వర్మ రూ. 90,000,సుభాష్ రూ. 80,000 , సురేష్ రూ. 70,000 పెట్టుబడిగా తెచ్చి ఉమ్మడి బ్యాంకు ఖాతాలో వేశారు. వారు దినేష్ ఖాతాను చెక్కు ద్వారా పరిష్కరించి, రవాణా మొదలయిన ఖర్చులకు గాను రూ. 10,000 చెల్లించారు. వారు సరుకులను రూ. 2,40,000 లకు అమ్మారు, రాకేష్‌కు అరువుమీద రూ. 90,000లకు అమ్మారు. రాకేష్ ఆ మొత్తాన్ని 8 నెలల తరువాత చెల్లించే హుండీకి స్వీకృతి తెలిపాడు. ఆ హుండీ బ్యాంకులో రూ. 89,600లకు డిస్కౌంట్ చేయడమైంది. ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను నిర్వహించినందుకు సంజయ్‌వర్మకు అమ్మకాల మీద 5 శాతం కమీషన్ అనుమతించడమైంది.



BRAOU

లాభం ఎంత ఉమ్మడి వ్యాపారానికి [illegible] చిట్టాపద్దులు రాసి, అవసర ఖాతాలు తెరవండి.

(జవాబు : లాభం రూ. 53,100, [illegible] రూ. 1,74,200, [illegible] రూ. 97,700, [illegible] రూ. 87,700)

6. శ్యామ్, కిరణ్ లు లాభాలను 3/5, 2/5 నిష్పత్తిలో పంచుకోవాలని నిర్ణయించి ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. శ్యామ్ కొంతవరకు సరుకును కొని, ఇన్‌వాయిస్ తో కిరణ్ కు పంపించాడు. శ్యామ్ రూ. 20,000 ల సరుకును కొని రూ. 2,000 లు ఖర్చులుగా చెల్లించాడు. కిరణ్ కు శ్యామ్ పంపిన కన్‌సైన్‌మెంట్ అందింది. అతను వెంటనే శ్యామ్ రూ. 15,000 లకు రాసిన హుండీని అంగీకరించాడు. శ్యామ్ దాన్ని రూ. 14,700 లకు డిస్కౌంట్ చేశాడు. కిరణ్ సరుకును రూ. 35,000 లకు అమ్మాడు. అతను అన్ని రకాల ఖర్చుల కింద రూ. 700, [illegible] రూ. 300 ఖర్చు చెల్లించాడు. ఒప్పందం ప్రకారం [illegible] కమీషన్ చెల్లించాలి.

శ్యామ్, కిరణ్ ల పుస్తకాలలో చిట్టాపద్దులు రాసి, అవసర ఖాతాలు చూపండి.
(జవాబు : లాభం రూ. 9,950; కిరణ్ నుంచి రావలసిన మొత్తం రూ. 13,270)

7. మాధ్యూ లిమిటెడ్ వారికి ఒక్కొక్క రూపాయి విలువగల 5,00,000 వాటాలకు పూచీ ఇవ్వడానికి ప్రదీప్, ప్రకాశ్ లు ఉమ్మడి వ్యాపారం ప్రారంభించారు. వారు లాభ నష్టాలు సమానంగా పంచుకోవాలని అంగీకరించారు. కంపెనీతో ఒప్పందం ప్రకారం ప్రదీప్, ప్రకాశ్ లు కింది విధంగా ఖర్చులు భరించాలి. అందుకు ప్రతిఫలంగా కంపెనీ, వారికి ఒక రూపాయి విలువ, పూర్తిగా చెల్లించిన 1,00,000 వాటాలను జారీ చేస్తుంది. కింది ఖర్చులు చెల్లించడానికి ప్రదీప్ నగదు తెచ్చాడు: అద్దె రూ. 3,000 స్టాంపు [illegible] ఖర్చులు రూ. 5,000

ప్రకాశ్ [illegible] ఖర్చులు రూ. 4,000 ప్రకటనలు రూ. 2,500. [illegible] రూ. 6,000 చెల్లించాడు.

[illegible] వాటాలకు దరఖాస్తులను ఆహ్వానించగా, 20,000 వాటాలకు తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఈ వాటాలను కొనడానికి ప్రదీప్ అదనంగా డబ్బు తెచ్చాడు. ఆ మొత్తాన్ని ఈ వాటాలకు పూర్తిగా కంపెనీకి చెల్లించడం జరిగింది. పూచీదారుల కార్యక్రమం పూర్తి చేయగా మాధ్యూ లిమిటెడ్, వారికి 1,00,000 వాటాలను ఇచ్చివేసింది.
[illegible] వాటాలన్నింటిని అమ్మారు. 90,000 వాటాలను అమ్మగా వచ్చిన రూ. 80,000 లు ప్రదీప్ వద్ద ఉన్నాయి. మిగతా 30,000 వాటాలను అమ్మగా వచ్చిన రూ. 20,500 ప్రకాశ్ వద్ద ఉన్నాయి.

ప్రదీప్, ప్రకాశ్ పుస్తకాలలో అవసరమైన ఆవర్జా ఖాతాలు తయారుచేయండి.
(జవాబు : లాభం రూ. 60,000 ప్రకాశ్ కు రావలసిన మొత్తం రూ. 22,000).

8. రమాకాంత్ రవీందర్ లు భూమి క్రయ, విక్రయదారులుగా జనవరి 1, 1989 నుంచి ఉమ్మడి వ్యాపారం ఆరంభించారు. అదే రోజున రమాకాంత్ రూ. 2,20,000 తెచ్చాడు. ఆ మొత్తంతో 12,000 చదరపు గజాల స్థలాన్ని కొన్నారు. ఈ భూమిని చిన్న స్థలాలుగా విడగొట్టి అమ్మాలని నిర్ణయించి, అందుకుగాను ఒక ప్లాను తయారుచేయించారు. ప్లాను తయారీకి అయిన రూ. 5,200 లు రవీందర్ చెల్లించాడు. ఆ ప్లానులో మొత్తం [illegible] 1/6వ వంతు భూమిని పార్క్ రోడ్లకుగాను వదిలివేసి, మిగతా భూమిని 5 సమాన స్థలాలుగా విభజించారు. ఏప్రిల్ 1, 1989 నాడు రెండు స్థలాలను చదరపు గజం ఒకటికి రూ. 45 చొప్పున అమ్మారు. కాని మిగతా స్థలాల స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఖర్చులు అమ్మకందార్లే భరించడానికి అంగీకరించారు. ఆ స్థలాల కొనుగోలుదారు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఖర్చుల కింద ప్లాటు ఒకటికి 2,000 [illegible] మిగతా మొత్తాన్ని చెల్లించాడు. మిగిలిన స్థలాలను చదరపు గజం ఒక్కొక్కటికి సగటుగా రూ. 40 చొప్పున జూన్ 30, 1989 నాడు అమ్మారు. స్థలాలు అమ్మగా వచ్చిన మొత్తమంతా రమాకాంత్ తీసుకొన్నాడు. స్థలాలను అమ్మగా వచ్చిన నికరమొత్తం మీద 5శాతం కమీషన్ కు రవీందర్ అర్హుడు. ఉమ్మడి వ్యాపార లాభ నష్టాలను రమాకాంత్ 3/4 వంతు, రవీందర్ 1/4 వంతు పంచుకొంటారు.

ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాను, రమాకాంత్, రవీందర్‌ల పుస్తకాలలో ఒకరు ఇంకొకరికి చెల్లించవలసిన మొత్తాన్ని చూపేందుకు వ్యక్తిగత ఖాతాలను రాయండి.

జూన్ 30, 1989 నాడు ఉమ్మడి వ్యాపారం ముగిసిందని భావించండి.

( జవాబు : లాభం రూ. 1,70,000, రవీందర్‌కు రావలసిన మొత్తం రూ. 68,500)

9. లాల్ చంద్, ప్రేమ్‌చంద్‌లు పాత (Second hand) మోటారు కార్లనుకొని, అమ్మే ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించి, లాభనష్టాలను 3:2 నిష్పత్తిలో పంచుకొంటున్నారు. జనవరి 1, 1989 నాడు లాల్ చంద్ 3 కార్లను రూ. 1,60,000లకు కొన్నాడు. జనవరి 5, 1989 నాడు పన్ను, బీమాలకుగాను రూ. 8,000 లు చెల్లించాడు. మార్చి, 15, 1989 నాడు అతనీ కార్లను రూ. 2,10,000 అమ్మి, అందులో రూ. 30,000 ప్రేమ్‌చంద్‌కు పంపి, మిగతా మొత్తాన్ని తన సొంత బాంకు ఖాతాలో వేసుకొన్నాడు.

జనవరి 20, 1989 నాడు ప్రేమ్‌చంద్ 5 కార్లను 2,50,000 లకు కొని, జనవరి 28 నాడు పన్ను, బీమాలకు రూ. 10,000, మరమత్తులకు రూ. 12,000 చెల్లించాడు. అతను మార్చి 2, 1989 నాడు 3 కార్లను రూ. 2,20,000 లకు అమ్మి ఆ మొత్తాన్ని తన సొంత బాంకు ఖాతాలో వేసుకొన్నాడు. మిగతా కార్లను లాల్ చంద్ రూ. 80,00లకు తీసుకొనేటట్లు, ఉమ్మడి వ్యాపారాన్ని మార్చి 31, 1989 నాడు మూసేసేటట్లు అంగీకరించారు.

1) ఉమ్మడి వ్యాపార నివేదిక ఖాతాను 2) లాల్ చంద్ పుస్తకాల్లో 'ప్రేమ్‌చంద్‌తో ఉమ్మడి వ్యాపారఖాతా' ను తయారుచేయండి.
( జవాబు :లాభం రూ. 70,000, ప్రేమ్‌చంద్‌కు చెల్లించిన మొత్తం రూ. 50,000)

## 27.9 సిఫార్సు చేసిన పుస్తకాలు


1. శ్రీ యం. లింగ భూషణరావు, శ్రీ యం.వి.యస్ ప్రసాదరావు : "వ్యాపారగణకశాస్త్రము" ( తెలుగు అకాడమి, హైదరాబాద్)

2. R.L. Gupta and V.K. Gupta : "Principles and practice of Accountancy" (Sultan Chand & Sons, New Delhi 110 002)

3. T.S. Grewal : "Introduction to Accountancy" (S. Chand &Co., New Delhi)

4. V.S. {Ptil & J. S. Korlahalli : "Principles and practice of Accountancy" (C.R.Chand & Co., Delhi).

5. S.N. Maheswari : "Advanced Accountancy" Volume one, (Vani Educational Books, New Delhi).


## 27.10 పదకోశం

1. సహభాగస్తులు : ఉమ్మడి వ్యాపార పార్టీలను సహభాగస్తులని అంటారు.

1. ఉత్పత్తి [illegible] దశ

- ఉత్పత్తి స్వీకారానికి ప్రత్యేక [illegible] [illegible] ఉత్పత్తి స్వీకారానికి [illegible] [illegible] [illegible] [illegible].

3. ఉత్పత్తి స్వీకారం

- ఏదైనా ఒక కొత్త ఉత్పత్తిని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉత్పత్తి స్వీకారం. [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

4. ఉత్పత్తి స్వీకార దశ

- [illegible] ఉత్పత్తి స్వీకారం పైన [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఇది [illegible] దశ అంటారు.

5. ఉత్పత్తి స్వీకార [illegible] దశ

- ఇది [illegible] ఉత్పత్తి స్వీకారం పైన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] దశ. ఇది [illegible] [illegible] ప్రచారం [illegible] [illegible] [illegible].

రచయిత : శ్రీ ఎల్.పి. త్రివేది.
అనువాదం : శ్రీ ఎ.వి. శాస్త్రి

BRAOU

# Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

(బి.కాం. రెండవ సంవత్సరం)

## గణక శాస్త్రం

## పాఠ్య ప్రణాళిక
(Syllabus)

ఖండం - I గణక శాస్త్ర పరిచయం

- భాగం - 1 : అకౌంటింగ్ - ఒక సమీక్ష
- భాగం - 2 : చిట్టా
- భాగం - 3 : ఆవర్జా

ఖండం - II సహాయక పుస్తకాలు

- భాగం - 4 : సహాయక పుస్తకాలు
- భాగం - 5 : నగదు పుస్తకం - I
- భాగం - 6 : నగదు పుస్తకం - II
- భాగం - 7 : బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీ - I
- భాగం - 8 : బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీ - II
- భాగం - 9 : హుండీలు
- భాగం -10 : సర్దుబాటు హుండీలు
- భాగం -11 : అంకణా

ఖండం - III ముగింపు లెక్కలు

- భాగం -12 : పెట్టుబడి, రాబడి
- భాగం - 13 : వర్తకపు ఖాతా, ఉత్పత్తి ఖాతా
- భాగం - 14 : లాభ నష్టాల ఖాతా
- భాగం - 15 : ఆస్తి అప్పుల పట్టీ
- భాగం - 16 : సర్దుబాట్లు - I
- భాగం - 17 : సర్దుబాట్లు - II
- భాగం - 18 : సమగ్ర అభ్యాసాలు
- భాగం - 19 : దోషాలు, వాటి సవరణ
- భాగం - 20 : అనామతు ఖాతా - లాభంపై సవరణ ప్రభావం

ఖండం - IV ఇతర అకౌంటింగ్ అంశాలు

- భాగం - 21 : ఏర్పాట్లు, రిజర్వులు
- భాగం - 22 : సింకింగ్ ఫండ్ లు
- భాగం - 23 : తరుగుదల
- భాగం - 24 : తరుగుదల ఏర్పాటుకు పద్ధతులు
- భాగం - 25 : కన్‌సైన్‌మెంట్ ఖాతాలు - I
- భాగం - 26 : కన్‌సైన్‌మెంట్ ఖాతాలు - II
- భాగం - 27 : ఉమ్మడి వ్యాపార ఖాతాలు

BRAOU

BRAOU

iii

# Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

**UNDERGRADUATE COURSE - II YEAR**

**SUBJECT : COMMERCE**

**COURSE : ACCOUNTANCY**

**ASSIGNMENT - I**

**N.B.**

1. Do not copy the answer directly from any of the books.
2. As far as possible try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source, give the correct reference.
4. Use your Own foolscap pages for writing the assignment.
5. Leave sufficient margin for the comments of the evaluator.
6. Completion of this assignment normally should not take more than two hours time.

---

[illegible] – 'A'

[illegible]

[illegible] 30 [illegible]

1. [illegible] ? [illegible]

2. [illegible] 31-12-1000 [illegible]

| | | |
|---|---|---|
| i | [illegible] | 16,500 |
| ii | [illegible] | 8,750 |
| iii | [illegible] | 10,500 |
| iv | [illegible] | 2,000 |
| v | [illegible] రూ. 3,0000 [illegible] | |
| | [illegible] | |
| vi | [illegible] | 20 |
| vii | [illegible] | 100 |

3. [illegible]

1000

| | | | రూ. |
|---|---|---|---|
| [illegible] | 1 | [illegible] | 3,000 |
| " | " | [illegible] | 10,000 |
| " | 3 | [illegible] | 1,000 |

| | | | |
|---|---|---|---|
| " | 6 | ఫర్నీచర్ కొనుగోలు చేసి జారీ చేసిన చెక్కు ........ | 3,000 |
| " | 10 | నగదుకు కొనుగోలు చేసిన సరుకు ........ | 1,500 |
| " | 13 | గవాస్కర్ నుంచి వచ్చిన నగదు ........ | 970 |
| | | అతనికి ఇచ్చిన డిస్కౌంట్ ........ | 30 |
| " | 15 | నగదు అమ్మకాలు ........ | 5,000 |
| " | 17 | శ్రీకాంత్‌కు చెక్కు ద్వారా చెల్లించిన మొత్తం ........ | 2,450 |
| " | | వచ్చిన డిస్కౌంట్ ........ | 50 |
| " | 18 | బ్యాంకులో వేసిన నగదు ........ | 900 |
| " | 20 | సొంతవాడకాల కోసం బ్యాంకు నుంచి తీసిన నగదు ........ | 800 |
| " | 21 | పండిట్ నుంచి వచ్చిన చెక్కు ........ | 1,480 |
| | | అతనికి ఇచ్చిన డిస్కౌంట్ ........ | 20 |
| " | 25 | పండిట్ నుంచి వచ్చిన చెక్కు బ్యాంకులో వేయడమైంది ........ | |
| " | 27 | ఆఫీస్ కోసం బ్యాంకు నుంచి తీసిన నగదు ........ | 2,500 |
| " | 30 | చెక్కు ద్వారా చెల్లించిన అద్దె ........ | 900 |

## సెక్షన్ – 'B'

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
కింది విషయానుగతమైన ప్రశ్నకు 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. డెబిట్, క్రెడిట్ సూత్రాలను రాయండి.
2. కింది వాటిని వ్యక్తిగత, వాస్తవిక, నామమాత్రపు ఖాతాల కింద వర్గీకరించండి

   i సరుకు      ii లోను

   iii బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్      iv మూలధనం

   v బ్యాంకు      vi సొంతవాడకాలు
3. కింది చిట్టా పద్దులలోని దోషాలను కనుగొని సరియైన చిట్టాపద్దులు రాయండి .

   i "X" ఖాతా ....... Dr.

   To నగదు ఖాతా

   (జీతం రూ. 500 లు 'X' కు చెల్లించినందుకు )

   ii కొనుగోలు ఖాతా .......

   To నగదు ఖాతా

   ( రూ. 1,000 లకు అరుణ్ నుంచి నగదుకు కొనుగోలు చేసిన ఫర్నీచర్ కు గాను )

BRAOU

# Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

**UNDERGRADUATE COURSE - II YEAR**
**SUBJECT : COMMERCE**
**COURSE : ACCOUNTANCY**

## ASSIGNMENT - II

**N.B.**

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your Own foolscap pages for writing the assignment
5. Leave sufficient margin for the comments of the evaluator
6. Completion of this assignment normally should not take more than two hours time

---

### సెక్షన్ – 'A'

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కింది విషయానుగతమైన ప్రశ్నకు 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. దోషం అనగానేమి ? అంకణా వల్ల వెల్లడి అయ్యే దోషాలు వెల్లడి కాని దోషాలను వివరించండి?
2. ఒక వ్యాపారస్తుడు డిసెంబరు 31, 1989న అంకణాను తయారు చేయగా వ్యత్యాసం కన్పించింది. అట్టి అంకణా వ్యత్యాసాన్ని అనామతు ఖాతాకు మళ్లించినాడు. ఆ తరువాత కింది దోషాలను కనుగొనడమైంది.

i నగదు పుస్తకంలో క్రెడిట్ వైపున డిస్కౌంట్ వరుసలో మెహతానుంచి వచ్చిన డిస్కౌంట్ రూ. 12.50 ను మెహతా ఖాతాకు క్రెడిట్ చేయడమైంది.

ii కొనుగోలు పుస్తకంలో ఒక పేజిలో నుంచి రూ.7,075 ను మరొక పేజికి రూ. 7000 లుగా తీసికెళ్లడమైంది.

iii అమ్మకాల వాపసుల పుస్తకంలో రూ. 600 ను తక్కువగా కూడడమైంది.

iv సాగర్ కు నగదు అమ్మకాలు రూ. 185 ను నగదు పుస్తకంలో సరిగానే రాయడమైంది కాని సాగర్ వ్యక్తిగత ఆవర్జా ఖాతాలో డెబిట్ వైపున నమోదు చేయడమైంది.

v భవనాల మీద తరుగుదలగా రద్దుచేసిన రూ. 1000 ను తరుగుదల ఖాతాలో నమోదు చేయలేదు.

vi భవనాలకు అయిన మరమ్మతులు రూ. 850 ను భవనాల ఖాతాలో నమోదు చేయడమైంది.

పై దోషాలను సవరించుటకు అవసరమైన చిట్టాపద్దులను రాసి అనామతు ఖాతాను తయారు చేయండి.

BRAOU

3. క్రింది రామకృష్ణ అంకణా నుండి డిసెంబరు 31, 1989 తో అంతమయ్యే సంవత్సరానికి వర్తకపు, లాభ నష్టాల ఖాతాలను ఆ తేదీన ఆస్తి అప్పుల పట్టీని తయారు చేయండి.

<u>డిసెంబరు 31, 1989 న అంకణా</u>

| | Dr. | Cr. |
|---|---|---|
| | రూ. | రూ. |
| భవనాలు | 5,000 | — |
| మూలధనం | — — | 50,000 |
| ప్లాంటు యంత్రాలు | 10,000 | — |
| సాధారణ ఖర్చులు | 5,000 | — |
| కొనుగోళ్ళు | 80,000 | — |
| [illegible] | 10,000 | — |
| అమ్మకాలు | — | 1,00,000 |
| వాపసులు | 10,000 | 5,000 |
| సరుకు (1-1-1989) | 16,000 | — |
| జీతాలు | 3,000 | — |
| అద్దె | 800 | — |
| పన్నులు, బీమా | 400 | — |
| ఋణగ్రస్తులు, ఋణదాతలు | 15,200 | 12,000 |
| వసూలు హుండీలు, చెల్లింపు హుండీలు | 4,800 | 3,000 |
| కమీషన్ | — | 600 |
| వడ్డీ | — | 200 |
| పెట్టుబడులు | 6,000 | — |
| నగదు | 2,000 | — |
| ప్రింటింగ్, స్టేషనరీ | 1,000 | — |
| ప్రకటనలు | 600 | — |
| బ్యాంక్ నగదు | 4,000 | — |

సర్దుబాటు వివరాలు :

i ముగింపు సరుకు రూ. 25,000లుగా విలువ కట్టడమైనది.
ii ప్లాంటు పైన 5%, భవనాల పైన 2% తరుగుదలగా తీసివేయండి.
iii చెల్లించవలసిన అప్పులు : జీతాలు రూ. 400, అద్దె రూ. 200
iv ముందుగా చెల్లించిన బీమా – రూ. 80
v సందేహాత్మక బాకీల నిధి 5% ఏర్పాటు చేయండి
vi రూ. 200లను రాని బాకీలుగా రద్దు చేయండి.
vii పెట్టుబడుల పైన రావలసిన వడ్డీ రూ. 100 లు

## సెక్షన్ – 'బి'

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
కింది ఇవ్వబడినట్టి ప్రశ్నకు 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. పెట్టుబడి వ్యయానికి, రాబడి వ్యయానికి మధ్యగల వ్యత్యాసాన్ని వివరించండి.
2. కింది వివరాల నుంచి అమ్మిన సరుకుల వ్యయాన్ని కనుగొనుము.

| | |
|---|---|
| ప్రారంభసరుకు | 18,000 |
| కొనుగోళ్ళు | 22,000 |
| కొనుగోలు వాపసు | 3,000 |
| అమ్మకాలు | 28,000 |
| ముగింపు సరుకు | 25,000 |

3. కింది దోషాలను సవరించండి.

i ఉపేంద్ర నుంచి అరువు మీద కొనుగోలు చేసిన సరుకులు రూ. 1000లను పొరపాటున అమ్మకాల పుస్తకంలో రాయడమైనది.

ii అరుణ్‌కు అరువుమీద అమ్మిన సరుకులు రూ. 500లను అతని ఖాతాకు క్రెడిట్ చేయడమైనది.

BRAOU

BRAOU

# Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

**UNDERGRADUATE COURSE - II YEAR**
**SUBJECT : COMMERCE**
**COURSE : ACCOUNTANCY**

**ASSIGNMENT - III**

**N.B.**

1. Do not copy the answer directly from any of the books
2. As far as possible try to answer the questions independently in your own words
3. If it is necessary to quote from any source, give the correct reference
4. Use your Own foolscap pages for writing the assignment
5. Leave sufficient margin for the comments of the evaluator
6. Completion of this assignment normally should not take more than two hours time.

---

## సెక్షన్ – 'A'

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కింది విషయానుగతమైన ప్రశ్నకు 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. రహస్య రిజర్వు అనగా నేమి? దాని నెట్లా సృష్టిస్తారు ? దాని ప్రయోజనాలు పరిమితులేవి ?

2. పరస్పరం తాత్కాలిక డబ్బు సర్దుబాటు చేసుకునేందుకు 'X' జనవరి 1, 1989న 'Y' పై రూ. 18,000 లకు 3 నెలల హుండీని రాసి, 'Y' స్వీకృతి పొందాడు. ఆ హుండీని 'X' బాంకులో 12 శాతానికి డిస్కౌంట్ చేశాడు. సగం మొత్తాన్ని 'Y' కి పంపాడు. 'Y' కూడా అదే రోజున రూ. 9000లకు 3నెలల హుండీని 'X' పై రాసి స్వీకృతి పొందాడు. ఆ హుండీని 12 శాతానికి బాంకులో డిస్కౌంట్ చేసి వచ్చిన మొత్తంలో సగభాగాన్ని 'X' కు పంపాడు. మార్చి 31, 1989న 'Y' దివాలా తీశాడు. గడువు తీదీన తాను చెల్లించవలసిన హుండీని చెల్లించలేకపోయాడు. ఏప్రిల్ 15, 1989న 'Y' ఎస్టేట్ నుంచి రూపాయకు. 50 పైసల చొప్పున డివిడెండ్‌గా లభించింది.

   'X', 'Y' పుస్తకాలలో అవసరమైన చిట్టాపద్దులు, ఖాతాలను చూపండి.

3. A, B అనువారు వేర్వేరుగా వ్యాపారం చేస్తున్న ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు X,Y,Z లిమిటెడ్ వారికి ఫ్యాక్టరి భవనాలను రూ. 6,00,000 లకు నిర్మించి ఇవ్వడానికి ఉమ్మడిగా అంగీకరించారు. ఈ కాంట్రాక్టు మొత్తంలో 75 శాతం నగదు రూపంలోను మిగిలిన మొత్తం కంపెనీ వాటాల రూపంలోనూ చెల్లించబడుతుంది. A రూ. 2,00,000 లు, 'B' రూ. 1,50,000 లను ఉమ్మడి బాంకులో జమచేసినారు. వారు లాభాలను 3 :2 నిష్పత్తిలో పంచుకొనుటకు అంగీకరించినారు. వారి ఇతర వ్యవహారాలు కింది విధంగా ఉన్నాయి :

| | | |
|---|---|---|
| చెల్లించిన సరుకుల ధర ....... | రూ. | 3,00,000 |
| చెల్లించిన వేతనాలు ......... | రూ. | 1,50,000 |
| 'A' సరఫరా చేసిన సరుకులు ..... | రూ. | 20,000 |

'B' సరఫరా చేసిన సరుకులు ..... రూ. 30,000

చెల్లించిన నిర్వహణ ఖర్చులు .....రూ. 50,000

కాంట్రాక్టు పూర్తిచేసి కాంట్రాక్టు మొత్తాన్ని పుచ్చుకొన్నారు. కంపెనీ వాటాలనుంచి, 50 శాతం వాటాలను రూ. 60,00లకు అమ్మి మిగిలిన వాటాలను A,B లు సమానంగా తీసుకొన్నారు. A,B లు తీసుకొన్న వాటాల విలువ రూ.50,000 లుగా నిర్ణయించారు. మిగిలిన సరుకులను రూ.30,000 లుగా లెక్కగట్టి A తీసుకొన్నాడు. ఉమ్మడి వ్యాపార పుస్తకాలలో అవసరమైన అవర్జా ఖాతాలను చూపండి.

## సెక్షన్ - B

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
కింది విషయానుగతమైన ప్రశ్నకు 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. ఏర్పాటుకు, రిజర్వుకు మధ్యగల తేడాను తెలపండి.

2. జనవరి 1989 నాడు ఒక యంత్రాన్ని రూ. 40,000లకు కొన్నారు. స్థాపన ఖర్చులు రూ. 4000. యంత్రం 10 సంవత్సరాలు పని చేస్తుందని అంచనా వేశారు. ఈ యంత్రాన్ని సంవత్సరానికి 10 శాతం చొప్పున క్రమక్షీణ నిల్వల పద్ధతిపై తరుగుదల లెక్కించడానికి నిర్ణయించారు. యంత్రం ఖాతాను మొదటి మూడు సంవత్సరాల కాలానికి చూపండి.

3. హైదరాబాదు లోని అరుణ్, బొంబే లోని రాముకు కన్‌సైన్‌మెంట్‌పై రూ.40,000 లసరుకులను పంపించాడు. అరుణ్ ఫ్రైట్ నిమిత్తమై రూ. 2,000లు, ఇన్సూరెన్స్ నిమిత్తమై రూ. 1,200 లను చెల్లించినాడు. రవాణలో 1/4 వంతు భాగం కన్‌సైన్‌మెంట్ సరుకు అగ్ని ప్రమాదంలో పూర్తిగా ధ్వంసమైంది. బీమా కంపెనీ, క్లైయిమును రూ. 7000 లకు పరిష్కరించడానికి అంగీకరించింది. అసాధారణ నష్టాన్ని లెక్కించి దాన్ని రికార్డు చేయడానికి అవసరమగు చిట్టా పద్దులను రాయండి.

BRAOU

–o : o–

# Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

**MODEL QUESTION PAPER**

**ACCOUNTANCY - B COM. II YEAR**

**GROUP - A : PAPER - II**

## SECTION - A

కిందివాటిలో ఏ రెండింటికైనా సమాధానాలివ్వండి.

ప్రతి ప్రశ్నకు 15 మార్కులు

విషయాత్మకమైన ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. వ్యవహారాలను రికార్డు చేసే దశలో గుర్తుంచుకోవలసిన సూత్రాలేవి ?
2. అంకణా అనగానేమి ? దాని నెందుకు తయారు చేస్తారు ? అంకణా సరియగుట వల్ల ఖాతా పుస్తకాలు ఖచ్చితంగా ఉన్నాయని నిర్ధారించి చెప్పవచ్చా ?
3. నిల్వలు, రిజర్వు, రిజర్వు ఫండ్ లకు మధ్యగల తేడాను ఉదాహరణలతో వివరించండి.
4. కింద ఇచ్చిన అంకణా మరియు అదనపు సమాచారం నుంచి 1989 సంవత్సరానికి సుందర్ ముగింపు లెక్కలను తయారు చేయండి.

| | Dr. | Cr. |
|---|---|---|
| | రూ. | రూ. |
| మూలధనం | -- | 50,000 |
| అమ్మకాలు | -- | 3,50,000 |
| సరుకుల కొనుగోళ్ళు | 3,00,000 | -- |
| జీతాలు | 12,000 | -- |
| డిస్కౌంట్లు | 2,000 | 1,000 |
| చెల్లించవలసిన ఖర్చులు | -- | 2,000 |
| ఫర్నిచర్ | 10,000 | -- |
| ముందుగా చెల్లించిన బీమా | 200 | -- |
| బీమా | 4,000 | -- |
| ఋణగ్రస్తులు, ఋణదాతలు | 25,000 | 10,000 |
| తరుగుదల | 1,000 | -- |
| బాంకు | -- | 2,000 |
| సరుకు (31-12-1989) | 60,000 | -- |
| నగదు | 800 | -- |
| | 4,15,000 | 4,15,000 |

కింది సర్దుబాట్లు చేయవలసి ఉంది :

i) 1989 డిసెంబరు 25 న ఒక అగ్నిప్రమాదం జరిగి రూ.10,000ల విలువగల సరుకులు పాడైపోయాయి. బీమా కంపెనీ వారు రూ. 8000లకు మాత్రమే పాడైపోయిన సరుకుల నష్టాన్నొప్పుకున్నారు

అంగీకరించి ఆ మొత్తాన్ని 2-1-1990 న చెల్లించారు.

ii) యజమాని సొంతానికి వాడుకొన్న సరుకు రూ. 1000 లకు పద్దు రాయలేదు.

iii) మేనేజర్ కు 5% కమీషన్, అట్టి కమీషన్‌ను తదుపరి ఉండే నికర లాభం పై ఇవ్వవలసి ఉంది.

5. కింది ఇవ్వబడిన వివరాల ఆధారంగా డిసెంబర్ 31, 1989 నాడు అగుపడు బాంకు నిల్వల సమన్వయ పట్టీని తయారు చేయండి.

i) డిసెంబరు 31, 1989 నాడు నగదు పుస్తకంలో అగుపిస్తున్న బాంకు ఓవర్ డ్రాఫ్ట్ రూ. 6000లు

ii) డిసెంబర్ 31, 1989తో అంతమయ్యే ఆరు నెలల కాలానికి ఓవర్ డ్రాఫ్ట్ పై వడ్డీ రూ. 200లు పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ చేయడమైంది.

iii) బాంకు ఖర్చులుగా పాస్‌బుక్‌లో డెబిట్ చేసిన మొత్తం రూ.50లు

iv) డిసెంబరు 31, 1989 తేదీకి ముందు జారీ చేయబడినప్పటికీ, చెల్లింపుకు దాఖలు కాని చెక్కులు మొత్తం రూ. 15,000.

v) డిసెంబరు 31, 1989 తేదీకి ముందు బాంకులో జమచేయబడి ఇంకా వసూలు కాని చెక్కుల మొత్తం రూ. 25,000 లు

vi) పెటుబడులపై వసూలైన వడ్డీ మొత్తం రూ. 3000 పాస్‌బుక్‌లో మాత్రమే క్రెడిట్ చేయడమైంది.

vii) ఒక ఖాతాదారు నేరుగా బాంకు ఖాతాలో డిపాజిట్ చేసిన రూ. 4000 లు నగదు పుస్తకంలో ఇంకా నమోదు కాలేదు.

6. రెడ్డి & సన్స్ ఖాతాలలో డిసెంబర్ 31, 1989తో అంతమయ్యే సంవత్సరానికి కింది దోషాలను కనుగొనడమైంది.

i) రాంపూర్ వాపసు పంపిన సరుకులు రూ. 300లకు పుస్తకాలలో పద్దు రాయలేదు.

ii) ప్లాంటు యంత్రాలకు అయిన మరమ్మతులు రూ.875లకు ప్లాంటు, యంత్రాల ఖాతాకు ఖర్చు రాయడమైంది.

iii) అదనపు యంత్రాన్ని పెంచుటకు కార్మికులకు చెల్లించిన వేనాలు రూ.1,860 లను వేతనాల ఖాతాకు నమోదు చేయడమైంది.

iv) రాం మోహన్ నుంచి వచ్చిన చెక్కు రూ. 530లను రాం నివాస్ ఖాతాకు క్రెడిట్ చేసి, బాంకు ఖాతాకు కాకుండా నగదు ఖాతాకు డెబిట్ చేయడమైంది.

v) ప్రొప్రైటర్ సొంతానికి వాడుకొన్న రూ.850 లను ప్రయాణపు ఖర్చుల ఖాతాకు డెబిట్. చేయడమైంది.

BRAOU

7. పరస్పరం డబ్బు సర్దుబాటు చేసుకొనుటకై జనవరి 1, 1989న గిరీశ్, శిరీష్ పై రూ.8,000లకు 3 నెలల హుండీ రాసి స్వీకృతి పొందిన తరవాత 5% డిస్కౌంట్ చేసి సగం మొత్తాన్ని శిరీష్‌కు పంపాడు. శిరీష్ కూడా అదే రోజున రూ. 4,000 లకు 3 నెలల హుండీని గిరీష్ పై రాసి 6% డిస్కౌంట్ చేసి సగం వాటాను గిరీష్‌కు పంపాడు. మార్చి 31 న శిరీష్ దివాలా తీసినాడు. మే 15, 1989న రూపాయకు. 25 పైసల చొప్పున శిరీష్ ఎస్టేట్ నుంచి వసూలైంది.
గిరీష్ పుస్తకాలలో చిట్టాపద్దులు రాసి శిరీష్ ఖాతాను శిరీష్ పుస్తకాలలో గిరీష్ ఖాతాను చూపండి.

8. ABC అను ముగ్గురు లాభాలను సమానంగా పంచుకొనే ఒప్పందంపై ఒక ఉమ్మడి వ్యాపారాన్ని ప్రారంభించారు. వారు D&Co., నుంచి రూ. 12,50,000, లు A నుంచి 2,50,000 ల విలువగల సరుకులను కొనుగోలు చేశారు. 'A' రూ. 3,00,000లు, 'B' రూ. 4,00,000,'C' రూ. 9,00,000 లను తమ తమ పెట్టుబడిగా ఉమ్మడి బాంకు ఖాతాలో జమ చేశారు. D&Co.,కి చెక్కుద్వారా చెల్లింపు చేసి ఖాతా పరిష్కరించారు. వారు రవాణా తదితర ఖర్చులకు చెల్లించిన మొత్తం రూ.75,000లు. . వారు

సరుకులను రూ.6,50,000లు వరకు నగదుపై, రూ. 14,00,000లు, వరకు Q & Co. కి అరువుపై అమ్మారు.Q & Co, అంగీకరించిన బిల్లును డిస్కౌంట్ చేసి రూ. 13,70,000లు పొందినారు. అమ్మకపు వ్యవహారాలను జరిపినందుకు గాను 'A' కు అమ్మకాలపై 5% కమీషన్ ఇవ్వడానికి నిశ్చయించారు.

వ్యక్తుల మధ్య తుది పరిష్కారం చెక్కులద్వారా జరిగిందని భావిస్తూ, అవసరమైన ఆవర్జా ఖాతాలను చూపండి.

## SECTION - B

కింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.

1. వ్యాపారంలో అకౌంటింగ్ ఆవశ్యకతను వివరించండి.
2. డెబిట్, క్రెడిట్ రాసే సూత్రాలను ఉదాహరణలతో వివరించండి.
3. డెబిట్ నోట్, క్రెడిట్ నోట్ లకు మధ్యగ వ్యత్యాసాన్ని తెలపండి.
4. అసలు చిట్టా అనగానేమి? అకౌంటింగ్‌లో దాని ఉపయోగాలను వివరించండి
5. ఏర్పాటుకు, రిజర్వుకు మధ్యగల తేడాను తెలపండి.
6. కింది వివరాలనుంచి అమ్మిన సరుకుల విలువను లెక్కించండి.

| | రూ. |
|---|---|
| ప్రారంభపు సరుకు . . . . . . . . . . . . | 20,000 |
| కొనుగోళ్ళు . . . . . . . . . . . . . . . | 1,75,000 |
| కొనుగోలు రవాణా . . . . . . . . . . . | 5,000 |
| ముగింపు సరుకు . . . . . . . . . . . . | 23,000 |
| అమ్మకాలు . . . . . . . . . . . . . . . | 3,10,000 |

7. కింద ఇచ్చిన వివరాల నుంచి సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు ఖాతాను చూపండి.
   1-1-1989న సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు రూ.3,600 లు ఆ సంవత్సరంలో రాని బాకీలు రూ.600

   31-12-1989 వివిధ ఋణగ్రస్తులు రూ.25,800లు ఇంకనూ తీసి వేయాల్సిన రానిబాకీలు రూ. 1,800లు ఋణగ్రస్తులపై 5 శాతం ఉండేలా సంశయాత్మక బాకీల కోసం ఏర్పాటు చేయాలి.
8. జనవరి 1, 1989 నాడు రూ.1,00,000కు ఒక యంత్రాన్ని కొన్నారు. స్థాపన ఖర్చులకు గాను రూ.10,000లు ఖర్చు చేశారు. ఆ యంత్రపు ఉపయోగకాలాన్ని 10 సంవత్సరాలుగా అంచనా వేసినారు. ఆ యంత్రపు తుక్కు విలువ రూ. 12,000లుగా అంచనా వేసినారు. ఆయంత్రాన్ని 10% చొప్పున క్రమక్షీణ నిల్వల పద్ధతిపై తరుగుదలను లెక్కించాలని నిర్ణయించినారు. మొదటి మూడు సంవత్సరాలకు యంత్రాల ఖాతాను చూపండి.
9. 1989వ సంవత్సరానికి ఒక వ్యాపారసంస్థలోని యజమాని సొంతవాడకాలు రూ.15,000లు సంవత్సరాంతాన మూలధనం రూ.70,000లు ఆ సంవత్సరానికి లాభం రూ. 25,000లు. సంవత్సరారంభాన ఉన్న మూలధనాన్ని లెక్కకట్టండి.
10. జూన్ 1, 1989నాడు P, Q అను అతనికి రూ. 3000ల విలువగల సరుకులు అమ్మాడు. రెండు నెలల తరవాత చెల్లించే పద్ధతిపై 'Q' తన స్వీకృతిని తెలిపాడు. గడువు తేదీకి ముందు 'Q' ఆ బిల్లును నవీకరించమని 'P' ని కోరగా, P అంగీకరించి రూ. 300లు వడ్డీగా కలిపాడు. ఈ నవీకరించిన బిల్లు గడువు తేదీనాడు అనాదరించబడింది. 'Q' పుస్తకాలలో ఆవర్జా ఖాతాలను చూపండి.

B R A O U

BRAOU